GOVERNMENT OF TAMIL NADU



పన్నెండవ తరగతి

HIGHER SECONDARY SECOND YEAR

రాజనీతి శాస్త్రము

POLITICAL SCIENCE

TELUGU MEDIUM

Department of School Education

Untouchability is Inhuman and a Crime

12th_Political Science_Introduction_Telugu_Medium.indd 1 11-03-2023 12:34:19

Government of Tamil Nadu

First Edition - 2021

Revised Edition - 2022, 2023

Reprint - 2024

(Published under New Syllabus)

Content Creation

State Council of Educational
Research and Training

© SCERT 2021

Printing & Publishing

Tamil NaduTextbook and Educational
Services Corporation

www.textbooksonline.tn.nic.in

12th_Chemistry_Telugu_Medium_Introduction_Page.indd 2 16/03/2023 16:14:44

12th_Political Science_Introduction_Telugu_Medium.indd 3

Career Opportunities in Political Science

There are plenty of career opportunities available to the students of political science. The options and opportunities can be detailed in two categories of higher education and employment

POLITICAL SCIENCE

A. Higher Education Opportunities in Political Science

The students can study the following programmes in colleges and universities after the completion of school educations. There are a number of government universities, colleges and aided colleges that provide these programs in Political Science in our state as well as in our country

- Bachelor of Arts (BA)
- Master of Arts (MA)
- Master of Philosophy (MPhil)
- Doctor of Philosophy (PhD).

A.1) Tamil Nadu Government and Aided Colleges

1. Presidency College, Chennai.
2. Government Arts College, Coimbatore.
3. Thiruvalluvar Government Arts College, Rasipuram, Namakkal District.
4. Loganatha Narayanasamy Government Arts College, Ponneri, Thiruvallur District.
5. Periyar Government Arts College, Cuddalore.
6. Government Arts College, Thiruvarambur, Trichy.
7. Government Arts College, Salem-0
8. Rajeswari Vedachalam Government Government Arts College, Chengalpattu.
9. Madras Christain College, Tambaram, Chennai
10. Pasumpon Muthuramalinga Thevar College, Usilampatti, Madhurai –25
11. Pasumpon Thiru Muthuramalinga Thevar Memorial College, Kamuthi, Ramanathapuram
12. SIET College for Women, Teynampet, Chennai.
13. Anna Adarsh College for Women, Chennai

A.2) State Universities

There are manu universities in our state offering political science degrees.

1. University of Madras, Chennai
2. Annamalai University, Chidamparam
3. Madurai Kamaraj University, Madurai
4. Bharathiyar University, Coimbatore (Only Correspondence Course)
5. Alagappa University, Karaikudi (Correspondence course in Public Administration)
6. Tamil Nadu Open University, Chennai
7. Manonmaniam Sundaranar University, Tirunelveli (Correspondence Course)

A.3) Central Universities

There are number of central universities across India where students can learn political science.

1. The University of Delhi
2. Pondicherry University
3. University of Hyderabad
4. Gandhigram Rural Institute (Deemed to be University), Dindugal and
5. Indira Gandhi Open University, New Delhi
6. Jawaharlal Nehru University(JNU), New Delhi

A.4) Integrated program

The Department of Social Sciences and Humanities in Indian Institute of Technology, Madras offers the five year integrated MA Program in two streams of Development Studies and English Studies

11-03-2023 12:34:20

12th_Political Science_Introduction_Telugu_Medium.indd 4



A.5) Jawaharlal Nehru University(JNU), New Delhi

- National Institutional Ranking Framework (NIRF) of the Human Resources Development Ministry has ranked JNU as the second best university in the country.
- It offers Post Graduation, Master of Philosophy (MPhil), Doctor of Philosophy degrees in Political Science.
- While the School of Social Sciences (SSS) provides these programs in Political Science the School of International Studies (SIS) conducts these programs in International Politics.
- The candidates should write the national entrance examination to get admission in post graduation and Master of Philosophy programs. The scholars can get through NET exam with top ranks and avail the Junior Research Fellowship (JRF) for two years and Senior Research Fellowship (SRF) for three more years.

It is overwhelmingly a residential university as the twenty odd hostels provide accommodation to most of the students. The union government provides funds to the university and therefore the cost of education and hostel accommodation is affordable. *Merit cum Means scholarship is available for students.*

The university has a well equipped library consisting of nine floors situated in a lush green environment of the Aravali Hills. It is a central university, with a truly national character as students hail from almost all the states of our country.

A.6) Madras Institute of Development Studies (MIDS)

- The institute was founded by Dr.Malcom S Adiseshiah and Mrs. Elizebeth Adiseshiah in Adayar, Chennai.
- It offers in social research programs sciences including Political Science.
- The thrust areas of Political Science for doctorate programs include Political Institutions, Governance and Decentralisation, Poverty, Inequality and Discrimination, Caste, Gender and Sexuality Studies

A.7) Tata Institute of Social Science (TISS)

- TISS is a multi-campus public funded research university creating human service professionals for the nation.
- It offers several Bachelors, Masters and Doctoral programs in inter disciplinary areas from its Mumbai, Hyderabad, Tuljapur and Guwahati campuses.
- The Political Science students can pursue higher studies in different areas like Development Studies, Law, Rights and Constitutional Governance, Social Work, Public Policy and Governance, Human Resources Management, Gender Studies.
- A IIT-campus Public Funded Research University creating Human Service Professionals for the Nation.

B. Employment Opportunities

The students of Political Science have bright career prospects. They can choose their career in

- Administration
- Politics
- Mass media
- Academics (teaching in schools, teaching and researching in colleges, universities and research institutes)
- Social work
- Police administration
- Judicial service
- Other careers through general competitive exams
- NGO management etc.

B.1) Civil Service Exam of Union Public Service Commission (UPSC)

The Union Public Service Commission conducts numerous competitive exams to recruit officers for union government. The civil services exam is meant to recruit officers for *Indian Administrative Service (IAS), Indian Police Service (IPS), Indian Foreign Service (IFS), and Indian Revenue Service (IRS) etc.*

The *IAS officers* administer the country by working as *Sub Collectors, Collectors, Joint Secretaries, Secretaries, Chief Secretary and Cabinet Secretary.*

The *IPS officers* protect law and order by working as *Assistant Superintendant of Police, Superintendent of Police, Inspector General of Police, and Director General of Police.*

The *Indian Foreign Service* officers shape and serve the foreign policy interests of India as *Third secretary, Second Secretary, First Secretary, High Commissioner and Ambassador etc*

The civil services exam popularly known as IAS/IPS exam is conducted in three stages of

- Preliminary Test
- Main exam and
- Personal Interview.

Political Science – a scoring topic

In Preliminary test:

The General Studies paper of the preliminary test contains approximately twenty questions on Indian Politics and International Relations.

11-03-2023 12:34:20

12th_Political Science_Introduction_Telugu_Medium.indd 5



In Mains Test:

There are seven countable papers in the second stage, Main Exam. The syllabus of the General studies second paper exclusively contains Indian polity and international relations and carries 250 marks. The essay paper normally contains questions from Indian politics and international relations and has 250 marks. The students can choose political science and international relations as their Optional Subject and the two optional subject papers have 250 marks each. Therefore the students with political science optional subject can cover nearly 1000 marks out of the total 1750 marks available in the main test of civil service exam. Even the candidates not choosing political science as optional subject will have to answer around 500 marks (General Studies Second and Essay Paper) in the main exam from political science related topics

In Personality Test:

The final stage of the exam is known as Personality Test or Personal Interview containing 275 marks. As civil servants work in Indian democratic system the interview devotes a greater amount of attention to the topics and issues of political science and international relations.

B.3) TNPSC Exams

The Tamil Nadu Public Service Commission recruits officers and personnel to Tamil Nadu government. It conducts around seventy different exams. The important exams include Group 1 Services Examination, Group 1-A Services Examination, Combined Subordinate Services Examination-1(CSSE-1) and Combined Subordinate Services Examination-2 (CSSE-2) etc. All these exams have a general knowledge paper. Around twenty percent of questions in the question papers will originate from Indian polity and international relations.

The Group One exam is conducted for recruiting officers to the top services in the state like Deputy Collector, Deputy Superintendent of Police, District Employment Officer, District Fire Officer and Assistant Commissioner in Commercial Services. The Deputy Collectors after eight to ten years of service will be promoted as IAS officers. Similarly the Deputy Superintendent of Police will be promoted as IPS officers after eight to ten years of service.

There are three stages in the Group 1 exam. They are preliminary test, main test and personal interview. Indian constitution, politics, international politics and Indian foreign policy are very important in all three stages of the exam and students of political science can attend these questions confidently. The other recruitment tests of TNPSC also contain a certain percent of questions from Political Science

B.4) Teaching Career in Colleges and Universities

There are three kinds of faculty positions in universities available for the aspirants of an academic career in Tamil nadu and India. They are Professor, Associate Professor and Assistant Professor. There are two levels of faculty positions (Assistant Professor and Associate Professor) in the colleges in our state.

The candidates should get through the State Eligibility Test (SET) conducted by the Tamil Nadu government to qualify for these posts in our state. The candidates can become eligible to join as Assistant Professor in any college or university in the country by getting through the National Eligibility Test of the University Grants Commission. The students can write NET and SET exams after completion or in the final semester of the Post Graduation course (M.A in Political Science).

B.5) Teaching Career in Schools

There are two exams for recruiting teachers in the schools of our state. The candidates aspiring to become teachers in primary (class I-V) and upper primary (class VI-VIII) schools should write Tamil Nadu Teachers Eligibility Test (TNTET). The candidates who want to join as the **Postgraduate Assistants** in Government Higher Secondary schools in Tamil Nadu Higher Secondary Educational Service should write the second exam. The Teacher Recruitment Board (TRB) conducts the above mentioned recruitment tests.

B.6) Opportunities in Media

There are plenty of opportunities in mass media for students of Political Science. They can branch into print journalism, television news channels and digital media. The news media preponderantly deals with politics, society, environment, culture and international issues and a good grounding in Political Science and international relations can intellectually empower and enrich a career in media. After graduation in political science the interested students can do a course in media in institutions like

1. Indian Institute of Mass Communication, New Delhi
2. Asian College of Journalism in Chennai and become successful in media.

B.7) Police Service

They can enter police department as Sub Inspectors after getting through the Tamil Nadu Uniformed Services Recruitment Board (TNSURB) exam for the recruitment of Sub Inspectors or as Constables after cracking police constable recruitment exam of TNUSRB.

11-03-2023 12:34:21

12th_Political Science_Introduction_Telugu_Medium.indd 6



B.7) Career in Law

Political Science and Law are closely related disciplines. The students of Political Science after 12th standard can study *the five year integrated law course Bachelor of Arts and Bachelor of Legislative Law (B.A.LL.B) or after graduation can pursue the three year Bachelor of Legislative Laws (LL.B) degree*. The important entrance exams include Common Law Admission Test (CLAT) and All India Law Entrance Test (AILET). There are a large number of colleges and universities offering law courses in our state. *The Government Law Colleges located in places like Coimbatore, Madurai, Tiruchirapalli, Chengalpattu, Tirunelveli, Vellore and Dr.Ambedkar Government Law College, Chennai are affiliated to Dr.Ambedkar Law University, Chennai.*

1. The National Law School of India University, Bangalore
2. National Law School,, Jodhpur
3. NALSAR University of Law, Hyderabad
4. National Law University, Bhopal
5. Government Law College, Mumbai
6. Faculty of Law in Delhi University, are among the top institutions in the country.

After completing the law degree the candidates can practice as lawyers or become judges in courts. They can aspire to become the judges in the District Courts, High Courts and Supreme Court. There are constitutionally prescribed qualifications for judges of High Courts and Supreme Courts.

B.8) Educational and Employment opportunities in International Domain.

There are a great number of reputed universities all over the world that provide courses in Political Science and International Relations

In United States

1. The Harvard University
2. Princeton University
3. University of California,
4. University of Berkeley
5. Yale University

In United kingdom

1. the University of Oxford
2. London School of Economics and Political Science
3. University of Cambridge

In Australia

1. Australian National University

are among the globally reputed educational institutions in Political Science. The students can pursue international careers in media, academics, research bodies, corporate etc. They can seek a career in the administration *of international organizations like United Nations, World Bank, World Trade Organisation, International Court of Justice, and United Nations Framework Conference on Climate Change.*

Political Science is like the skill set of a swimmer. The person with swimming skills can swim in any water body whether it is a pond or a lake or an ocean. A political science student with apt knowledge, attitude and skills can join any career of general nature.

Websites of Political Science institutions:

National	International
1. http://www.jnu.ac.in	1. http://www.columbia.edu
2. http://www.mids.ac.in	2. http://www.yale.edu
3. http://www.tiss.edu	3. http://anu.edu.au
4. http://www.unom.ac.in	4. http://www.cam.ac.uk

11-03-2023 12:34:22

విషయసూచిక

అధ్యాయము	పాఠ్యశీర్షిక	పుట సంఖ్య	నెల
1	భారత రాజ్యాంగము	1	జూన్
2	శాసనశాఖ	17	
3	కార్యనిర్వాహక శాఖ	42	
4	భారత న్యాయశాఖ	63	జూలై
5	భారతదేశంలో సమాఖ్యవ్యవస్థ	84	
6	భారతదేశ పరిపాలనా వ్యవస్థ	106	
7	భారతదేశ నిర్మాణం – సవాళ్ళు	132	ఆగస్టు
8	ప్రణాళిక మరియు అభివృద్ధి రాజకీయాలు	158	అక్టోబరు
9	భారతదేశము మరియు ప్రపంచము	186	
10	భారతదేశము – పొరుగుదేశాలు	211	నవంబరు
11	అంతర్జాతీయ సంస్థలు	256	
12	పర్యావరణ ఆందోళనలు మరియు ప్రపంచీకరణ	287	డిసెంబర్
అనుబంధం	భారతదేశ రాజ్యాంగ చట్ట సవరణలు (1 నుండి 103 చట్టములు వరకు)	314	

SBQIU

అంతర్జాల పుస్తకము

GZFQ6

మూల్యాంకనము

12th_Political Science_Introduction_Telugu_Medium.indd 7 11-03-2023 12:34:22



THE CONSTITUTION OF INDIA

PREAMBLE

WE, THE PEOPLE OF INDIA, having solemnly resolved to constitute India into a SOVEREIGN SOCIALIST SECULAR DEMOCRATIC REPUBLIC and to secure to all its citizen :

JUSTICE, social, economic and political ;

LIBERTY of thought, expression, belief, faith and worship ;

EQUALITY of status and of opportunity ;

and to promote among them all

FRATERNITY assuring the diginity of the individual and the unity and integrity of the Nation ;

IN OUR CONSTITUENT ASSEMBLY this twenty-sixth day of November, 1949, do HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION.

12th_Political Science_Introduction_Telugu_Medium.indd 8 11-03-2023 12:34:22

అధ్యాయము 1

భారత రాజ్యాంగము



అభ్యసన లక్ష్యాలు

ఈ అధ్యాయము .....

- భారత రాజ్యాంగం యొక్క అర్థం మరియు ప్రాముఖ్యతను చర్చిస్తుంది.
- భారత రాజ్యాంగ తత్వపు అంతర్గత ఉద్దేశ్యాలను అందిస్తుంది.
- భారత రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియను వివరించుచున్నది.
- రాజ్యాంగ రూపకర్తలకు మన రాజ్యాంగమును మెరుగుపరచడానికి మరియు చేర్చడానికి ప్రేరేపించిన మూలాలను గుర్తిస్తుంది.
- భారత రాజ్యాంగపు విశిష్ట లక్షణాలను వివరిస్తుంది.
- భారతదేశంలో ఆచరణలో గల పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్యాన్ని వివరిస్తుంది.

1.1 రాజ్యాంగము యొక్క నిర్వచనం, విధులు మరియు ప్రాముఖ్యత



వలస రాజ్యాల కాలంలో జాతీయవాదం రాజకీయ స్వేచ్ఛ కోసం మాత్రమే కాకుండా ప్రాదేశిక సమైక్యత, రాజ్యాంగ భద్రత మరియు ప్రజాస్వామ్యీకరణ కోసం కృషి చేసింది.

భారతదేశం సాంస్కృతికంగా విభిన్నమైన దేశంగా ఉన్నప్పటికీ, భారతీయులందరూ ఒకరిపై ఒకరు అనేక విధాలుగా ఆధారపడుతూ, ఒకరితో ఒకరు సహకరించుచున్నారు. ఈ దేశ ప్రజలు కలిసి జీవించడానికి వీలుగా నిర్దిష్టంగా అంగీకరించిన ప్రాథమిక నియమాలు మరియు నిబంధనలు ఉండాల్సిన అవసరం ఉంది. ప్రాథమిక నియమాలు మరియు నిబంధనలు లేకపోవడం భారతదేశం స్థితిని దెబ్బతీయడమే కాకుండా ప్రజలను అభద్రతా భావానికి గురిచేస్తుంది. వలస రాజ్యాల పాలన శాసనములు, కౌన్సిల్ చట్టాలు మరియు భారత ప్రభుత్వ చట్టం మొదలగువాటిని ఆధారంగా చేసుకొని కొనసాగింది. క్రొత్తగా అభివృద్ధి చెందిన భారతదేశపు ఉద్యమములు మరియు దాని నాయకులు ఒక ఖచ్చితమైన లిఖిత రాజ్యాంగముపై నూతన భారతదేశము ఆధారపడి ఉండవలెనని ఆశించిరి. కేంద్ర శాసనసభ ఒక రాజ్యంగ సభగా మార్చబడింది. రాష్ట్రముల కేంద్రముగాను, పలు విభాగాలకు సమైక్యతను అందించు ఉమ్మడి పాలనను ఇచ్చు ఉద్దేశ్యముతో నూతన రాజ్యాంగమును ఏర్పరచవలసియుండినది.

దేశ సభ్యుల సరియైన సమన్వయంతో ప్రాథమిక సూత్రాల సమితిని అందించడం రాజ్యాంగం యొక్క అత్యంత ముఖ్యమైన పని. రాజ్యాంగం అనేది అవసరమైన సంకేతాల సమూహం. దీని ప్రకారం ఒక దేశం ఏర్పడి పాలించబడుతుంది. రాజ్యాంగం ప్రభుత్వంలోని వివిధ విభాగాల మధ్య అధికారాన్ని

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 1 11-03-2023 12:45:07

కేటాయించడాన్ని నిర్దేశిస్తుంది. భారతదేశంలోని భిన్నత్వానికి రాష్ట్రాల మధ్య ఐక్యత అవసరం మరియు స్వాతంత్ర్య ఉద్యమాలు ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని సమర్థించినవి. దీని ప్రకారం భారతదేశంలోని పార్లమెంటు దేశంలోని చట్టాలను మరియు విధానాలను నిర్ణయిస్తుంది.

కృత్యము

ఆలోచించండి – సమూహములో చర్చించండి

శీర్షిక : రాజ్యాంగం "ఒక దేశపు ప్రాథమిక చట్టం" అని పిలువబడుచున్నది.

విద్యార్థినీ విద్యార్థులను ఈ పాఠ్యాంశము గురించి రెండు లేదా మూడు నిమిషాల పాటు ఆలోచింపజేయడం, తోటి విద్యార్థులతో చర్చించమనడం, తదుపరి ఉపాధ్యాయులు విద్యార్థులను యాదృచ్ఛికంగా ప్రశ్నించడం ద్వారా చర్చలో పాల్గొనడం.

ఒక సమాజము యొక్క ఆకాంక్షలను తీర్చుటకు మరియు సమాజానికి అవసరమైన చట్టములను ఏర్పరచుటకు రాజ్యాంగము ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. భారత రాజ్యాంగములోని నాల్గవ భాగంలో భారతీయ సమాజంలో ప్రబలంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించుటకుగాను ప్రభుత్వము చట్టాలను రూపొందించుటకు కావలసిన నిబంధనలు కలిగి ఉంది. రాజ్యాంగం ఒక దేశంలోని ప్రజల ప్రాథమిక గుర్తింపును తెలియజేస్తుంది. పౌరులు ఉల్లంఘించలేని నిర్ధిష్ట ప్రాథమిక చట్టాలను రాజ్యాంగం ముందుకు తెస్తుంది. ఇది దేశంలో నివసిస్తున్న ప్రజల కొన్ని ప్రాథమిక హక్కులను కూడా రక్షిస్తుంది. ఇది రాష్ట్రాలు లేదా దేశంలోని భాగాల మధ్య ఒకదానితో ఒకటి మరియు కేంద్ర ప్రభుత్వంతో ఉన్న సంబంధాన్ని వివరించే చట్రాన్ని కూడా తయారుచేస్తుంది. ప్రపంచంలోని చాలా రాజ్యాంగాలు అనేక ప్రకరణలు మరియు షెడ్యూళ్ళను కలిగి ఉన్న లిఖిత పూర్వక పత్రాలు. ఇంగ్లాండు వంటి దేశాల రాజ్యాంగముల వలె కాకుండా, కొన్ని రాజ్యాంగాలకు కనీస పత్రాలు లేవు. ఇంగ్లాండు వివిధ ఆచారాలు, ఒప్పందములు మరియు చారిత్రక ఆధారాల సంకలనముగా పలు అంగములను కలిగిన రాజ్యాంగముగా యున్నది.

దైవదత్తాధికార రాజ్యము

మీకు తెలుసా?

లౌకిక రాజ్యానికి వ్యతిరేకమేమిటి?
దైవదత్తాధికార రాజ్యమును తెలుపుము.



లౌకిక రాజ్యం లేని ఏ రాజ్యమైన దైవదత్తాధికార రాజ్యం. సైద్ధాంతిక రాజ్యానికి అధికారిక మతం ఉంది మరియు దేశం యొక్క ఉన్నత పదవులన్నీ మతాధిపతులకు కేటాయించబడినవి. ఉదా॥ పాకిస్తాన్, వాటికన్ సిటీ మొదలైనవి దైవదత్తాధికార రాజ్యాలు.

రాజ్యాంగ రూపకల్పన (Formulation):

రాజ్యాంగ నిర్మాతల ప్రకారం నూత్రీకరణ అనేది రాజ్యాంగం ఎలా ఉనికిలోకి వస్తుందో సూచిస్తుంది. భారతరాజ్యాంగం చట్టబద్ధత కలిగి ఉంది. ఎందుకంటే ఇది ప్రజాస్వామ్య ప్రతినిధులతో కూడిన రాజ్యాంగ సభచేత రూపొందించబడింది. భారతరాజ్యాంగం స్వాతంత్ర్య సమయంలో భారతదేశంలోని చాలామంది ప్రజల ఏకాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుంది. కొన్ని దేశాలు తమ రాజ్యాంగాన్ని పూర్తిస్థాయి ప్రజాభిప్రాయ సేకరణకు గురి చేసిన సందర్భాలున్నాయి.

ప్రజాభిప్రాయ సేకరణ (Referendum)

ప్రజాభిప్రాయ సేకరణ అనేది ఓటర్లకు ఒక ప్రశ్న లేదా ప్రశ్నల సమితిని ప్రత్యక్షంగా అందించుటను సూచించును మరియు శాసన సభలోని ప్రజల ప్రతినిధి ద్వారా పరిష్కరించడానికి అనుమతించకుండా సూచించే పద్ధతి. అనేక పార్టీల సంకీర్ణ ప్రభుత్వాన్ని విభజించే నైతికత యొక్క సమతుల్యతను నిర్ణయించడానికి మరియు స్థానిక

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 2 11-03-2023 12:45:08

విషయాలను పరిష్కరించడానికి ప్రజాభిప్రాయ సేకరణ తరచుగా ఉపయోగించబడుతుంది. ప్రజాభిప్రాయ సేకరణ అనేది ఒక వ్యక్తికి చట్టబద్ధత మరియు ప్రజా ఆమోదం ఇవ్వడం, సంపూర్ణ అధికారానికి ఆంక్షలు ఇవ్వడం.

భారత రాజ్యాంగం లేదా అందులోని సవరణలు ప్రజాభిప్రాయ సేకరణకు నోచుకోలేదు. దీనిని భారత ప్రజాస్వామ్యంలో ఒక ఎదురు దెబ్బగా కూడా చూడవచ్చు. బహుశా రాజ్యాంగ తయారీ సమయంలో ప్రజాభిప్రాయ సేకరణకు పరిస్థితులు అనుకూలంగా ఉండి ఉండకపోవచ్చు. ఈ విషయంలో ప్రజాభిప్రాయ సేకరణను అధ్యయనం చేయడానికి స్విట్జర్లాండు దేశపు ప్రభుత్వ ప్రజాభిప్రాయ సేకరణ ఉపయోగపడుతుంది.

రాజ్యాంగంలోని నిబంధనలు (Provisions of a Constitution):

ఆదర్శవంతమైన రాజ్యాంగం సమాజంలోని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉండాలి. మతం, కులం మరియు భాష ఆధారంగా వివక్ష చూపే రాజ్యాంగం దేశంలోని ప్రతి ఒక్కరి ఆమోదం పొందక పోవచ్చు. రాజ్యాంగ నిర్మాణం యొక్క ప్రాథమిక చట్టాలు, నిర్మాణం యొక్క స్వభావాన్ని తెలుపుతాయి. రాజ్యాంగం దాని పౌరులందరి స్వేచ్ఛ మరియు సమానత్వాన్ని పరిరక్షించినపుడే అది విజయవంతమవుతుంది.

భారతదేశంలో లౌకికవాదం (Secularism in India):

42వ సవరణ భారతరాజ్యాంగపు ప్రవేశికను "సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం" నుండి "సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా విస్తరించింది. "దేశం యొక్క ఐక్యత" అనే పదాలను "దేశం యొక్క ఐక్యత మరియు సమగ్రత" గా మార్చింది. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1976లో జాతీయ అత్యవసర సమయంలో 42వ సవరణను అమలు చేసారు.

ఒక ఉన్నత రాజ్యాంగం అన్ని అధికారాలను ఒక వ్యక్తి లేదా ఒకే సంస్థపై కేంద్రీకరించదు. ఎందుకంటే ఇది అధికార దుర్వినియోగానికి దారితీస్తుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి చేర్చబడిన ఒక పద్ధతి వివిధ అంగాల అధికారాలను సమతుల్యతతో విభజించడం.

భారతరాజ్యాంగం శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థ వంటి సంస్థల మధ్య అధికారాలను విభజించింది. భారత రాజ్యాంగం తన అధికారములను శాసన సభ, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖ మధ్య సమానంగా విభజించినది. భారతరాజ్యాంగం చాలా కఠినమైనది కాదు. లేదా సరళమైనది కాదు. ఇది రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణం మరియు నిబంధనలను సవరించడం పేరిట ఉన్న పరిమితులను మరియు ఆవశ్యకతల నుండి స్పష్టంగా తెలియుచున్నది. చక్కగా రూపొందించిన రాజ్యాంగం ప్రధాన విలువలను కొనసాగిస్తుంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉంటుంది. భారత రాజ్యాంగం నిబంధనలను మార్చటమే కాకుండా అలాంటి మార్పులపై పరిమితులను సమతుల్యం చేస్తుంది. భారత రాజ్యాంగము యొక్క రూపకర్తలు క్లిష్ట సమయంలో కూడా మనుగడను కాపాడే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారు.

భారత రాజ్యాంగ నిర్మాణము (Making of Indian Constitution):

రాజ్యాంగ సభ సభ్యులు భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. 1946 డిసెంబరు 9న రాజ్యాంగ సభ మొదటి సమావేశాన్ని నిర్వహించింది. 1947 ఆగస్టు 14న పాకిస్తాన్ విభజన జరిగిన తర్వాత రాజ్యాంగ సభ మరలా సమావేశమైంది. ఆనాటి మాగాణ శాసన సభల సభ్యులు పరోక్షంగా రాజ్యాంగ సభ సభ్యులను ఎన్నుకున్నారు.

కేబినెట్ మిషన్ అని కూడా పిలువబడే బ్రిటన్ కేబినెట్ కమిటి ప్రతిపాదించిన ప్రణాళిక మేరకు రాజ్యాంగ సభ ఏర్పాటయినది.

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 3 11-03-2023 12:45:08



ఫిబ్రవరి 1948 రాజ్యాంగ ముసాయిదా కమిటీ సభ్యులు వరుసగా (కూర్చొనియుండినవారు – ఎడమ వైపు నుండి) ఎన్. మాధవరావు, సాయిద్ మహమద్ సాయిదుల్లా, డా॥ బి.ఆర్. అంబేద్కర్, సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ మరియు సర్. బి.ఎన్. రావు, (నిలుచున్నవారు – ఎడమ నుండి) ఎన్. ఎన్. ముఖర్జీ, జూగల్ కిషోర్ కన్నా మరియు కేవల్ కృష్ణన్.

ఈ ప్రణాళిక ప్రకారము మాగాణ ప్రాంతాలు మరియు రాచరిక రాజ్యాలు లేదా రాజ్యాల సమూహాలు ఆయా జనాభాకు తగినట్లుగా 10 లక్షల మందికి ఒకరు అను శాతమున సీట్లు కేటాయించబడ్డాయి. దీని ప్రకారం మాగాణ ప్రాంతాల నుండి 292 మంది, రాజరిక రాజ్యాల నుండి 93 మంది సభ్యులు ఎన్నుకొనబడిరి.

ప్రతి మాగాణమునకు హిందువులు, ముస్లిములు మరియు సిక్కులు మొదలగు వర్గముల నుండి జనసంఖ్య ప్రకారము, సీట్లు కేటాయించబడినవి. ఈ సభ్యులు వారి మాగాణమునకు ఒకే బదిలీ ఓటుతో దామాషా ప్రాతినిధ్య పద్ధతి ద్వారా ఎన్నుకొనబడిరి.



రాచరిక రాజ్యాలు తమ ప్రాంతముల నుండి సభ్యులను జనాభా సంఖ్య ఆధారముగా స్వయంగా ఎన్నుకొనుటకు అనుమతించబడినది.

రాజ్యాంగ సభ కూర్పు

1949, నవంబరు 26న 284 మంది సభ్యులు రాజ్యాంగ కమిటీని ఆమోదించి సంతకం చేసిరి.



ఆచార్య జే.బి కృపలానీ



రాజేంద్రప్రసాద్

- రాజ్యాంగ సభ మొదటి సమావేశం న్యూఢిల్లీలోని రాజ్యాంగ హాలులో 1946 డిసెంబరు 9 సోమవారము 11 గంటలకు జరిగింది. మొదటి సమావేశపు శీర్షిక : "తాత్కాలిక అధ్యక్షుని ఎన్నిక" **డా॥ సచ్చిదానంద సిన్హాను** తాత్కాలిక అధ్యక్షునిగా ఉండాల్సిందిగా ఆచార్య జె.బి.కృపలానీ (కేంద్ర ప్రావిన్సుల జనరల్) అభ్యర్థించారు.
- చివరి సమావేశం 1950 జనవరి 24న "రాజ్యాంగమునకు ఆమోదము" తెలియజేయుటకుగాను ఏర్పాటయినది. ఈ సమావేశమునకు **డా॥ రాజేంద్రప్రసాద్** అధ్యక్షునిగా వ్యవహరించారు.
- రాజ్యాంగ రచనా కమిటి చర్చలు 12 సంపుటాలను కలిగి ఉంది. ఈ చర్చలు **1946 డిసెంబరు 9, 1950 జనవరి 24 మధ్య** జరిగినవి.

1.2 భారత రాజ్యాంగము యొక్క ఆధారములు

భారత రాజ్యాంగము యొక్క ప్రాథమిక మూలాలు ఈ క్రింది విధముగా ఉన్నాయి.

రాజ్యాంగము యొక్క రూపకర్తలు భారత రాజ్యాంగము యొక్క లక్షణాలను అనేక మూలాల నుండి స్వీకరించారు. భారత రాజ్యాంగము యొక్క రూపకర్తలను ప్రేరేపించిన ప్రాథమిక వనరులు దిగువ ఇవ్వబడినవి.

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 4 11-03-2023 12:45:08

- సంపుటము I (1946, డిసెంబరు 9 నుండి డిసెంబరు 23 వరకు)
- సంపుటము II (1947, జనవరి 20 నుండి జనవరి 25 వరకు)
- సంపుటము III (1947 ఏప్రిల్ 28 నుండి మే 2 వరకు)
- సంపుటము IV (1947 జూలై 14 నుండి జూలై 31 వరకు)
- సంపుటము V. (1947 ఆగస్టు 14 నుండి ఆగస్టు 30 వరకు)
- సంపుటము VI (1948, జనవరి 27)
- సంపుటము VII (1948 నవంబరు 4 నుండి 1949 జనవరి 8 వరకు)
- సంపుటము VIII (1949 మే 16 నుండి జూన్ 16 వరకు)
- సంపుటము IX (1949 జూలై 30 నుండి సెప్టెంబరు 18 వరకు)
- సంపుటము X (1949 అక్టోబరు 6 నుండి అక్టోబరు 17 వరకు)
- సంపుటము XI (1949 నవంబరు 14 నుండి నవంబరు 26 వరకు)
- సంపుటము XII (1950, జనవరి 24)

భారత రాజ్యాంగము యొక్క మూలాలు

భారత ప్రభుత్వ చట్టం 1935:

సమాఖ్య నిబంధనలు, గవర్నర్ పదవి, న్యాయశాఖ, పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయములు, అత్యవసర కాల నిబంధనలు మరియు పరిపాలనా వివరాలను భారత ప్రభుత్వ చట్టం 1935 నుండి స్వీకరించారు.

దేశము	రాజ్యాంగ మూలాలు
బ్రిటన్	పార్లమెంటరీ ప్రభుత్వము, ఏక పౌరసత్వ నియమం, న్యాయం, మంత్రిమండలి వ్యవస్థ, శాసనసభ విధానం, తాత్కాలిక రిట్‌లు
అమెరికా రాజ్యాంగము	ప్రాథమిక హక్కులు, న్యాయ సమీక్ష, స్వతంత్ర న్యాయ నిర్వహణ, రాష్ట్రపతి అభిశంసన, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులు మరియు ఉపాధ్యక్షుల తొలగింపు.
ఐరిష్ రాజ్యాంగము	ప్రభుత్వ విధానాలకు ఆదేశ సూత్రాలు
కెనడా రాజ్యాంగము	బలమైన కేంద్ర ప్రభుత్వముతో కూడిన సమాఖ్య పరిపాలన, కేంద్రంతో విశిష్ట అధికారాలు, ఉమ్మడి జాబితా, కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర గవర్నర్ల నియామకం మరియు సుప్రీంకోర్టు యొక్క సలహా ఆధికార పరిధి.
ఆస్ట్రేలియా రాజ్యాంగము	స్వేచ్ఛా వాణిజ్యము, వర్తకము మరియు పార్లమెంటు ఉభయసభల సమావేశం
వైమర్ రాజ్యాంగము (జర్మనీ)	అత్యవసర సమయంలో ప్రాథమిక హక్కులను నిలిపివేయడం.
సోవియట్ రాజ్యాంగము	ప్రవేశికలో న్యాయం యొక్క ఆదర్శం (సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ) ప్రాథమిక విధులు USSR యొక్క రాజ్యాంగ నమూనాపై ఆధారపడియున్నాయి. (ప్రాథమిక విధులు 1976వ సం॥ 42వ సవరణ ద్వారా రాజ్యాంగంలో పొందుపరచారు).
ఫ్రెంచ్ రాజ్యాంగము	గణతంత్రం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి ఆదర్శాలను ప్రవేశికలో చేర్చుట.
దక్షిణాఫ్రికా రాజ్యాంగము	రాజ్యాంగ సవరణ విధానం, రాజ్యసభ సభ్యుల ఎంపిక విధానం.

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 5 11-03-2023 12:45:08

1.3 భారత రాజ్యాంగపు విశిష్ట లక్షణాలు

అతి పెద్ద లిఖిత రాజ్యాంగము (Longest Written Constitution): భారత రాజ్యాంగము ప్రపంచములోనే అతిపెద్దదైన లిఖిత రాజ్యాంగముగా పరిగణించబడుతుంది. దీనిలో రాష్ట్రాలు మరియు కేంద్రం, వాటి పరస్పర సంబంధాలు ఉన్నాయి. రాజ్యాంగ రూపకర్తలు అనేక వనరుల నుండి, ప్రపంచములోని అనేక ఇతర రాజ్యాంగముల నుండి నిబంధనలను తీసుకున్నారు. భారత రాజ్యాంగములో వ్యక్తిగత హక్కులు ప్రాథమిక హక్కులుగాను, ప్రభుత్వ విధానం యొక్క ఆదేశ సూత్రాలు మరియు పరిపాలనా విధానాల వివరాలు ఉన్నాయి.



దృఢత్వం మరియు సరళత్వముల సమ్మేళనం: భారతీయ రాజ్యాంగాన్ని దాని సవరణ విధానం ఆధారంగా కఠినమైన మరియు సరళమైనదిగా పిలుస్తారు.

సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య మరియు గణతంత్రదేశము (Sovereign, Socialist, Secular, Democratic and Republic): వయోజన ఓటు హక్కు ద్వారా, ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులే భారతదేశాన్ని పరిపాలించుచున్నారు. భారతదేశం ఒక సార్వభౌమత్వం కలిగిన దేశం. తన అంతర్గత మరియు బాహ్య వ్యవహారాలను ఎటువంటి బాహ్యకారకాల జోక్యం లేకుండా స్వేచ్ఛగా నిర్వహిస్తుంది. 1976లో 42వ సవరణ ద్వారా సామ్యవాదం అనే పదాన్ని భారత రాజ్యాంగంలో చేర్చారు. భారతదేశంలో మనము సామ్యవాద మరియు పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ యొక్క మిశ్రమ నమూనాను అనుసరిస్తాము. భారతదేశములో లౌకికవాదం అంటే ఏ జాతీయ మతం లేకుండా అన్ని మతాలు సమాన హోదాను కలిగియుండుట. భారతదేశంలో గణతంత్రం అంటే ప్రభుత్వాధిపతిని రాచరికముగా కాకుండా ప్రజలే ఎన్నుకుంటారు.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వము: పార్లమెంట్ మంత్రిమండలి యొక్క పనితీరును నియంత్రించుట వలన పార్లమెంటరీ తరహా ప్రభుత్వం అని పిలువబడుచున్నది. పార్లమెంటరీ వ్యవస్థలో కార్యనిర్వహక వర్గం శాసనసభను కట్టడి చేయును. మెజారిటీ శాసన సభ్యుల విశ్వాసాన్ని పొందినంతకాలం ప్రభుత్వం పాలన కొనసాగును.

ఏక పౌరసత్వం: భారత రాజ్యాగంలో యూనియన్ అందించే ఏక పౌరసత్వముపై ఒక నిబంధన కలదు. భారతదేశం అంతటా అన్ని రాష్ట్రాలు దీన్ని గుర్తించాయి.

పౌరసత్వం దేశంలోని చట్టబద్ధమైన సభ్యులను గుర్తిస్తుంది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత పౌరసత్వం అందజేత మరియు నియంత్రణ కొరకు పౌరసత్వ చట్టం, 1955 తీసుకురాబడింది. జననం, వారసత్వం, జనన నమోదు, ప్రాకృతిక సిద్ధి, ప్రాదేశిక చేర్పు వంటి అంశాల ఆధారంగా భారత రాజ్యాంగము పౌరసత్వమును కల్పించును. లొంగుబాటు (శరణు) మరియు ఆక్రమణ వంటి ప్రత్యేక పరిస్థితుల్లో కూడా పౌరసత్వం అందించును. ప్రవాస భారతీయ పౌరుల హక్కుల పరిరక్షణకు కూడా భారత రాజ్యాంగము నిబంధనలను ఏర్పరచియున్నది.

2015 ఫిబ్రవరి 27న పౌరసత్వ చట్టం 1955కు సవరణలు చేయబడి, పౌరసత్వ (సవరణ) ముసాయిదా 2015 లోక్‌సభలో ప్రవేశపెట్టబడింది.

నమోదు మరియు ప్రాకృతిక సిద్ధి ద్వారా భారత పౌరసత్వం పొందగోరు వ్యక్తి, నిర్ణయించబడిన అర్హతలను కలిగియుండినచో అతనికి పౌరసత్వం ఒసగబడును. దీర్ఘకాలముగా భారతదేశములో నివసించుచున్న వారికి లేదా ప్రభుత్వ ఉద్యోగములో ఈ నిబంధనలను 12 నెలలు సేవ చేసినట్లయితే ప్రాకృతిక సిద్ధి ధృవీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అసాధారణ పరిస్థితులు ఉంటే

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 6 11-03-2023 12:45:08

12 నెలల బస లేదా సేవ యొక్క అవసరాన్ని సడలించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తుంది.

సార్వత్రిక వయోజన ఓటు హక్కు (Universal Adult Franchise): "ఒక వ్యక్తి, ఒక ఓటు" సూత్రంతో పనిచేసే సార్వత్రిక వయోజన ఓటు హక్కు ద్వారా 18 సంవత్సరాలు లేదా అంతకన్నా ఎక్కువ వయసున్న భారతీయులందరికీ ఎన్నికలలో ఓటు హక్కు ఉంటుంది. కులం, మతం, లింగ, జాతి లేదా హోదా ఆధారంగా భారత పౌరులకు ఓటు హక్కులో వివక్ష పాటించబడుట లేదు.

స్వతంత్ర మరియు సమగ్ర న్యాయ వ్యవస్థ : భారతదేశములో న్యాయ వ్యవస్థ అనేది స్వయం ప్రతిపత్తి కలిగిన అంగం. దాని విధులను నిర్వర్తించడంలో కార్యనిర్వహక మరియు శాసనసభ యొక్క ప్రభావం మరియు జోక్యం ఉండదు. సంఘటిత భారతీయ న్యాయవ్యవస్థలో సుప్రీంకోర్టు ఆధీనంలో హైకోర్టులు మరియు దిగువ కోర్టులు కలవు.

ప్రాథమిక హక్కులు (Fundamental Rights): భారత రాజ్యాంగం ప్రతి వ్యక్తికి అవసరమైన హక్కులను ఆస్వాదించడానికి అర్హమైన ప్రాథమిక సూత్రాన్ని నొక్కి చెబుతుంది. ప్రాథమిక హక్కులను గూర్చిన నిబంధనలు భారత రాజ్యాంగములోని మూడవ భాగములో పేర్కొనబడ్డాయి.

ప్రాథమిక హక్కులను ఆరు శీర్షికలుగా వర్గీకరించారు. అవి: 1. సమానత్వపు హక్కు 2. స్వేచ్ఛా హక్కు 3. దోపిడిని నిరోధించే హక్కు 4. మత స్వాతంత్రపు హక్కు 5. సాంస్కృతిక మరియు



విద్యా హక్కు 6. రాజ్యాంగ పరిహారపు హక్కు. ప్రారంభంలో ఆర్టికల్ 31 క్రింద ఆస్తి హక్కు కోసం ఒక నిబంధన ఉండినది. ఇది కూడా ప్రాథమిక హక్కుగా ఉండినది. 44వ సవరణ చట్టం 1978 ప్రకారం ప్రాథమిక హక్కుల నుండి ఆస్తి హక్కు తొలగించబడినది మరియు అది ఆర్టికల్ 300 (ఎ) గా మార్చబడింది. అందువల్ల ఆస్తి హక్కు చట్టపరమైన హక్కుగా భావించబడుచున్నది.



మానవులందరూ జన్మతః స్వేచ్ఛా సమానత్వాన్ని కలిగి ఉన్నారు.
అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటన (1948)

భారత రాజ్యాంగంలోని మూడవ భాగంలో అందించబడిన ప్రాథమిక హక్కులు న్యాయబద్ధంగా అమలు చేయబడతాయి. ఈ హక్కులలో ఏదైనా ఉల్లంఘన ఉంటే న్యాయవ్యవస్థను ఆశ్రయించవచ్చును. ప్రాథమిక హక్కుల అమలు కోసం నేరుగా సుప్రీంకోర్టుకు వెళ్ళే హక్కు ఆర్టికల్ 32 ప్రకారం హామీ ఇవ్వబడింది. ఇది రాజ్యాంగ పరిహార హక్కుగా పేర్కొనబడింది. భారతదేశములో ప్రాథమిక హక్కులు సంపూర్ణమైనవికావు. కావున, ప్రభుత్వపు భద్రతా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆంక్షలు విధింపబడవచ్చును.

విద్యాహక్కు (Right to Education): భారత రాజ్యాంగం (86 వ సవరణ ఆర్టికల్ 21-ఎ) 6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలందరికి ఉచిత మరియు నిర్భంద విద్యను అందించుటను ఆర్టికల్ 21ఎ లోని భారత రాజ్యాంగ చట్టం 2002 ప్రాథమిక హక్కుగా నిర్ణయించింది. ఆర్టికల్ 21-ఎ ప్రకారం విద్యాహక్కు చట్టం (RTE) 2009, ప్రతి విద్యార్థి పూర్తి స్థాయిలో ప్రాథమిక విద్యకు సమానంగా, గుణాత్మకంగా విద్యా ప్రమాణాలతో నియత విద్యా విధానంలో గడించాలి."

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 7 11-03-2023 12:45:09

ప్రాథమిక విధులు (Fundamental Duties): భారత రాజ్యాంగంలోని 42వ సవరణ భాగము 4-ఎ ద్వారా ప్రాథమిక విధులను భారత రాజ్యాంగంలో (51A) చేర్చారు. ఇది ప్రాథమిక విధులను నిర్వచించుచున్నది. ఇవి భారతదేశంలోని ప్రతి పౌరుడు నిర్వర్తించవలసిన బాధ్యతలు.

(ఎ) రాజ్యాంగానికి కట్టుబడి దాని ఆదర్శాలను, జాతీయ పతాకమును, జాతీయ గీతాన్ని గౌరవించవలెను.

(బి) స్వాతంత్ర్యము కొరకు మన జాతీయ పోరాటాన్ని ప్రేరేపించిన గొప్ప ఆదర్శాలను అనుసరించవలెను.

(సి) భారతదేశం యొక్క సార్వభౌమత్వం, ఐక్యత మరియు సమగ్రతను రక్షించి అభినందించవలెను.

(డి) దేశాన్ని రక్షించడానికి, జాతీయ సేవలను అందించడానికి ఎప్పుడైనా సిద్ధంగా ఉండవలెను.

(ఇ) మతాతీతమైన సార్వత్రిక సోదర భావాన్ని పెంపొందించి, ప్రాంతీయ, భాష, సాంప్రదాయాలకు అతీతంగా మహిళల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించి, భంగము కలిగించు అవమానకరమైన పద్ధతులను త్యజించవలెను.

ఎఫ్) భిన్న సంస్కృతి యొక్క వారసత్వాన్ని గౌరవించి కాపాడుకొనవలెను.

జి) అడవులు, సరస్సులు, నదులు మరియు వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణమును రక్షించడానికి మరియు మెరుగు పరచడానికి జీవుల పట్ల కనికరం కలిగి యుండవలెను.

హెచ్) శాస్త్రీయ దృక్పథం, మానవతావాదం మరియు సంస్కరణలను అభివృద్ధి చేయవలెను.

ఐ) ప్రభుత్వ ఆస్తులను ధ్వంసము చేయక పరిరక్షించవలెను.

జె) వ్యక్తిగత మరియు సామూహిక కార్యకలాపాల ద్వారా అన్ని రంగాలలో రాణించడానికి నిరంతరం కృషి చేయవలెను. తద్వారా దేశం ఉన్నత స్థాయికి ఎదుగును.

కె) 6-14 సంవత్సరాల వయస్సు గల పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలందరికి విద్యను పొందే అవకాశాన్ని కల్పించవలెను.

సమాఖ్య లేదా ఏకీకృత వ్యవస్థ (Federal or Unitary): భారతదేశం విడదీయలేని ఏకీకృత రాజ్యం. అంటే అత్యవసర సమయంలో ఏకీకృత పాత్రను పోషిస్తుంది. భారత యూనియన్ పూర్తిగా సమాఖ్య కాదు, యూనియన్ యొక్క కొన్ని ముఖ్యమైన అంశాలతో కూడిన పాక్షిక సమాఖ్య. భారత రాజ్యాంగం, ఇతర సమాఖ్య రాజ్యాంగాల మాదిరి కాకుండా సమయ అవసరాలను మరియు పరిస్థితులను బట్టి ఏకీకృత మరియు సమాఖ్య లక్షణాలను కలిగియుంటుంది.

పార్లమెంటరీ ఆధిపత్యాన్ని న్యాయ సమీక్షతో సమతుల్యం చేయడం: పార్లమెంటు ఆమోదించిన ఏదైనా చట్టం యొక్క నిబంధనలు లేదా సుప్రీంకోర్టు యొక్క ఆదేశాలు, రాజ్యాంగం రూపొందించిన ఆర్టికల్ 145 నిబంధనలకు లోబడియుంటుంది. ప్రకటించిన ఏ తీర్పునైనా సమీక్షించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. ఇది భారతదేశ రాజ్యాంగపు విశిష్ట లక్షణాలలో ఒకటి. న్యాయ వ్యవస్థ, పార్లమెంటు సమమైన అధికారమును కలిగియున్నవి. పార్లమెంటుచే అమలు చేయబడిన చట్టము రాజ్యాంగ భావనలకు వ్యతిరేఖముగా ఉన్నచో, దానిని రద్దు చేయు అధికారము న్యాయ సమీక్ష అనబడును.

ఆదేశ సూత్రములు (Directive Principles of State Policy): భారత రాజ్యాంగములోని ప్రత్యేక నిబంధనలలో ఒకటి ఆదేశ సూత్రాలు. ఈ సూత్రాలు భారతదేశములో సామాజిక మరియు ఆర్థిక న్యాయం స్థాపించడానికి ప్రభుత్వాన్ని నిర్దేశిస్తాయి.

ఇవి స్త్రీ, పురుషులకు సమాన వేతనం, ఉచిత మరియు తప్పనిసరి ప్రాథమిక విద్య మరియు పని చేసే హక్కు కోసం ముఖ్యమైన నిబంధనలను కలిగి ఉంటుంది. భారత రాజ్యాంగంలోని 4వ భాగం, వృద్ధాప్యం మరియు ఉపాధి, అనారోగ్య విషయంలో ప్రజల సహాయం కోసం మరియు గ్రామ పంచాయతీల నిర్వహణ బాధ్యతలను, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక హక్కును కల్పించడం మరియు సంపదను పంపిణీ చేయడం మొదలగు వాటిని తెలుపుచున్నది. ఈ సూత్రాలు చాలా వరకు భారతదేశాన్ని సంక్షేమ రాజ్యంగా

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 8 11-03-2023 12:45:09

కృత్యము

పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ మరియు అధ్యక్ష తరహా ప్రభుత్వ వ్యవస్థ కలిగిన కొన్ని దేశాల పేర్లు చెప్పండి.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వము	అధ్యక్ష తరహా ప్రభుత్వము
భారతదేశము	అమెరికా సంయుక్త రాష్ట్రాలు

మార్చడంలో సహాయపడతాయి. ఆదేశ సూత్రాలలో ఇవ్వబడిన నిబంధనలు న్యాయస్థానము ద్వారా పొందతగినవికావు. ఈ సూత్రాలు దేశ పాలనలో చాలా ముఖ్యమైనవిగా పరిగణించబడతాయి.

1.4 భారతదేశములో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

ఆర్టికల్ 79 ప్రకారం భారత యూనియన్ పార్లమెంటు అధ్యక్షుడిని మరియు ఉభయ సభలను కలిగియుంటుంది. రెండు సభలను వరుసగా రాష్ట్రాల కౌన్సిల్ (రాజ్యసభ) మరియు ప్రజల సభ (లోక్ సభ) అని పిలుస్తారు. కేంద్ర శాసన సభ ఒక

చర్చావేదిక

2014, ఆగస్టు 1: తమిళనాడులో తమిళాన్ని కోర్టు భాషగా ఉపయోగించడం.



సి. రాజాజీ



సి. సుబ్రమణ్యం



కామరాజు

ద్విసభా వ్యవస్థ. సమాఖ్య యొక్క ద్విసభ వ్యవస్థ యొక్క అవసరం అంగీకరించబడుతుంది. ఎగువసభ రాష్ట్రముల ప్రాతినిధ్యమును సూచిస్తుంది. దిగువ సభ ప్రజల ప్రాతినిధ్యమును సూచిస్తుంది. రెండు సభలు వరుసగా రాష్ట్రముల సమగ్రతను కాపాడటానికి మరియు యూనియన్ యొక్క ఏకీకరణ పొందటానికి విధులు నిర్వర్తిస్తాయి. రాజ్యసభ నిర్వహణ విధానం మరియు చర్చ యొక్క నియమాలు, దాని సభ్యుల స్పష్టమైన ప్రవర్తన విషయములను బుక్ లెట్ అందించును. ఈ సభలలో, ప్రజా ప్రయోజనాలకు సంబంధించి అరగంట చర్చ, స్వల్పకాలిక చర్చలు ఉంటాయి.

దృష్టాంత వ్యాఖ్య

"భారతదేశం అని పిలువబడు ఇండియా ఒక రాష్ట్రముల సమితి." – ప్రకరణం 1(1).

తమిళనాడు రాష్ట్ర శాసనసభలో నిర్మాణాత్మక చర్చలు

భారత రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన మొదటి శాసన సభలో (1952-1957) రాజాజీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాథమిక విద్యా పథకం. కుల ఆధారిత సామాజిక సోపానక్రమం శాశ్వతంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీలోని కొంతమందితో సహా పలువురు ఈ పథకమును విమర్శించారు. కామరాజు ముఖ్యమంత్రి అయిన తరువాత, విద్యామంత్రి సి.సుబ్రమణ్యం 1954 మే నెలలో ఈ పథకాన్ని విరమించుకుంటున్నామని సభకు తెలియజేశాడు. అదేసమయములో వ్యవసాయ

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 9 11-03-2023 12:45:09

భూముల కౌలుదారులను మరియు భూమిలేని వ్యవసాయదారులను రక్షించడానికి భూచట్టాలను చేసిన రాజాజీగారి రోజులు చిరస్మరణీయం.

మద్రాసు మాగాణపు అధిపతియైన రాజాజీ 1937లో మొదటి ఆర్థిక ప్రణాళికను మద్రాసు శాసనసభ సెనెట్‌హౌస్, మద్రాసు విశ్వవిద్యాలయం యొక్క చేపాక్ ప్రాంగణంలో ప్రవేశపెట్టెను.

1967లో ద్రావిడ మున్నేట్ర కళగం పార్టీ అధికారంలోకి రావటంతో సి.ఎన్.అన్నాదురై ముఖ్యమంత్రి అయ్యారు. 'ఆత్మ గౌరవ వివాహాల'ను లేదా మతపరమైన ఆచారాలు లేని వివాహాలను గుర్తించడానికి హిందూ వివాహ చట్టం సవరించబడింది. అతని రాజకీయ వారసుడు మరియు ఐదుసార్లు ముఖ్యమంత్రిగా ఎంపిక అయిన ఎం. కరూణానిధి అనేక చట్టములను ఆమోదింపజేసారు. తన చివరి బిల్లులో (2006 – 2011) వెనుకబడిన తరగతుల కేటాయింపులో ముస్లింలకు రిజర్వేషన్లు చేయబడ్డాయి. షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్‌లలో అరుంధతియార్స్‌ను చేర్చారు.

అఖిల భారత అన్నా ద్రావిడ మున్నేట్ర కళగం వ్యవస్థాపకుడు ఎం.జి.రామచంద్రన్ నేతృత్వంలోని 10 సంవత్సరాల సుదీర్ఘ పాలన (1977–1987) ఆదాయ శాఖలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా వంశపారంపర్య గ్రామ అధికారులు అయిన 'కరణం' వంటి వ్యవస్థ ఒకే దెబ్బతో రద్దయ్యాయి. అతను మధ్యాహ్న భోజన పథకాన్నీ, పోషకాహార పథకంగా అభివృద్ధి చేసారు.

తమిళనాడు శాసనసభ

మీకు తెలుసా?



- తమిళనాడు శాసనసభలో మొత్తం 234 మంది ఎంపిక కాబడిన సభ్యులు ఉంటారు. వారిలో 189 మంది సాధారణ వర్గముల నుండి 45 మంది రిజర్వేషన్ నియోజక వర్గాల నుండి ఎంపిక కాబడుతారు.
- మొదటి మద్రాసు శాసనసభ సమావేశం 1952, మే 3వ తేదిన, సాధారణ ఎన్నికల తరువాత ఏర్పడింది.
- భారతరాజ్యాంగంలోని ఆర్టికల్ 333 ప్రకారం, గవర్నరు ఆంగ్లో– ఇండియన్ వర్గము నుండి ఒక సభ్యుని శాసనసభకు ప్రతినిధిగా ప్రతిపాదిస్తాడు.
- 2016, మే 16న తమిళనాడు శాసనసభకు సాధారణ ఎన్నికలు జరిగిన తర్వాత, తమిళనాడు యొక్క 15వ శాసనసభ కూర్పు 2016, మే 21న జరిగినది.

పబ్లిక్ అకౌంట్స్ కమిటి

మీకు తెలుసా?

- పబ్లిక్ అకౌంట్స్ కమిటి అధ్యక్షుడిని లోక్‌సభ సభ్యుల నుంచి స్పీకర్ నియమిస్తాడు. మొట్టమొదటిసారిగా 1967– 68లో ప్రతిపక్ష నాయకుడిని పబ్లిక్ అకౌంట్స్ కమిటి అధ్యక్షునిగా నియమించడం జరిగింది.
- ఈ కమిటి జనవరి 1950 నుండి స్పీకర్ నియంత్రణలో పార్లమెంటరీ కమిటీగా మారినప్పటి నుండి, ఏప్రిల్ 2018 వరకు 1596 నివేదికలను సమర్పించింది.

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 10 11-03-2023 12:45:10

విద్య మరియు ఉపాధిలో 50% రిజర్వేషన్ల కోసం నవంబరు 1992లో మండల కమీషన్ సిఫార్సు మేరకు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత వెనుకబడిన తరగతులు, చాలా వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ తరగతులు మరియు షెడ్యూల్ తెగల కోసం ప్రస్తుతం ఉన్న 69% కోటాను పరిరక్షించడం శాసనసభ లక్ష్యంగా ఉండినది.

శంకరలింగనార్


శంకరలింగనార్

శంకరలింగనార్ ఒక తమిళ భారతీయ స్వాతంత్ర్య కార్యకర్త మరియు గాంధేయవాది. ఈయన 1895న విరుదునగర్ జిల్లాలోని మన్మలైమేడు అనే ప్రాంతంలో కరుప్పుస్వామి మరియు వల్లియమ్మాల్ దంపతులకు జన్మించారు. ఈయన భారత జాతీయ కాంగ్రెస్‌లో 1917లో చేరారు. రాజాజీ ప్రభావితం చేత 1930లో ఉప్పు సత్యాగ్రహంలో గాంధీజీతోపాటు పాల్గొన్నాడు. 1952 లో తెలుగు మాట్లాడే ప్రజలకు మద్రాసు రాష్ట్రం నుండి ప్రత్యేక రాష్ట్రం కావాలని, మద్రాసును దాని రాజధానిగా చేయాలని పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష పరిణామాలు మదరాసు పేరును మార్చాలనెడి క్రొత్త ఆందోళనలకు దారితీశాయి.


ఎం.పి. శివజ్ఞానమ్


జీవానందమ్

1956లో శంకరలింగనార్ మద్రాసు పేరును తమిళనాడు రాష్ట్రంగా మార్చాలని కోరుతూ ఉపవాస దీక్ష ప్రారంభించాడు. 1956 జూలై 27న విరుదునగరులో 12 కోరికల కోసం నిరాహార దీక్షను ప్రారంభించారు. సి.ఎన్. అన్నాదురై, ఎం.పి. శివజ్ఞానమ్ మరియు జీవానందమ్ మున్నగు వారి అభ్యర్థన ఉన్నప్పటికి, శంకరలింగనార్ నిరాహార దీక్షను కొనసాగించిరి. నిరాహార దీక్ష చేపట్టిన 76వ రోజు 1956, అక్టోబరు 13న శంకరలింగనార్ మరణించారు.

తమిళనాడు

మీకు తెలుసా?

- త్యాగి శంకరలింగనార్ మద్రాసు మాగాణమును "తమిళగం"గా మార్చడం కోసం 27.7.1956 నుండి 10.10.1956 వరకు 76 రోజులు ఉపవాసం పాటించారు.
- 1969 జనవరి 14న మద్రాసు రాష్ట్రాన్ని తమిళనాడు రాష్ట్రంగా పేరు మార్చారు.
- శంకరలింగనార్ గాంధేయ మార్గంలో ఎక్కువ రోజులు ఉపవాస దీక్ష చేసి, మరణించిన వ్యక్తిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు.

సెలెక్ట్ కమిటి (నిర్ణయ సంఘము)

ప్రత్యేక అంశాలను పరిష్కరించడానికి కొద్ది మంది సభ్యులతో నిర్ధిష్ట కాలము వరకు సెలెక్ట్ కమిటీ రూపొందించబడినది. ఈ వ్యవస్థ వెస్ట్‌మినిష్టర్ పార్లమెంటరీ వ్యవస్థ నుండి గ్రహించబడినది.

రాజ్యసభ నియమాలు మరియు నిబంధనలు 125 ప్రకారం, ఏ సభ్యుడైనా సెలెక్ట్ కమిటీకి బిల్లును తరలించమని కోరవచ్చు మరియు ఆమోదించిన బిల్లు సెలెక్ట్ కమిటీ పరిశీలనకు సూచించబడుతుంది.

ఈ తీర్మానము నెరవేర్చుటకు కమిటీ మొత్తం సభ్యుల సంఖ్యలో మూడింట ఒక వంతు మెజారిటి ఉండాలి. ఏదైనా ఒక విషయంలో అనిశ్చితి ఏర్పడినప్పుడు కమిటీ అధ్యక్షుడు తన ఓటును వినియోగిస్తాడు. అధ్యక్షుడు సూచించే విధానంలో ఏదైనా అంశంపై సందేహాలు తలెత్తితే, బిల్లుతో అనుసంధానించబడిన నిర్ధిష్ట అంశాలను పరిశీలించడానికి సెలెక్ట్ కమిటి ఒక ఉపకమిటీని

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 11 11-03-2023 12:45:10

నియమించవచ్చు. ఈ ప్రక్రియలో ఏదైనా అంశంపై సందేహాలు తలెత్తితే అధ్యక్షుడు ఈ విషయాన్ని రాజ్యసభ అధ్యక్షునికి తెలియజేయవచ్చును. దీనిపై రాజ్యసభ అధ్యక్షుని నిర్ణయమే అంతిమం అవుతుంది.

ముఖ్యమైన ఉమ్మడి సమావేశాలు

మీకు తెలుసా?

- 6 మరియు 9 మే 1961న వరకట్న నిషేధ బిల్లు, 1959.
- 26 మార్చి 2002న ఉగ్రవాద నిరోధక బిల్లు, 2002.

ఒక సభ ఆమోదించిన బిల్లు మరొక సభచే తిరస్కరించబడినప్పుడు లేదా ఏదైనా అసమ్మతి తలెత్తినపుడు లేదా ఆరు నెలలు దాటినప్పుడల్లా భారత రాష్ట్రపతి పార్లమెంట్ ఉభయ సభలను సమావేశపరచి ప్రతిష్టంభన తొలగిస్తాడు. ఉభయ సభలలో మొత్తం సభ్యుల మెజారిటీతో బిల్లు ఆమోదించబడుతుంది. కానీ, ద్రవ్య బిల్లు మరియు రాజ్యాంగ సవరణ బిల్లులకు సంబంధించి ఉభయ సభలను సమావేశ పరచవలసిన నిబంధన రాజ్యాంగమునందు లేదు.

భారతదేశ మొదటి ప్రధానమంత్రి

దృష్టాంత వ్యాఖ్య

"ప్రతి సభకు రాజ్యాంగము యొక్క పరిమితుల్లో దాని విధానాన్ని నియంత్రించడానికి అధికారం ఉంటుంది. భారత పార్లమెంటు రెండు సభల సమ్మేళనం. మన రాజ్యాంగము, ఏ ప్రజాస్వామ్య నిర్మాణమైనా విజయవంతంగా పని చేయడం కొరకు రెండు సభల మధ్య సన్నిహిత సహకారాన్ని కోరుకుంటుంది."

- పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ

పదకోశము (Glossary)

- **చట్టము (Act):** పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి అంగీకరించినప్పుడు, అది చట్టం అవుతుంది.
- **నిబంధనలు (Clauses):** సంఖ్యా ప్రాతిపదికన విభజింపబడిన ముసాయిదాలోని పరిచ్ఛేదము.
- **ప్రతిపాదనలు (Motion):** ఒక సభ్యుడు సభలో చేసిన ఒక అధికారిక ప్రతిపాదన, ఏదైనా విషయానికి సంబంధించి సభ తన అంగీకారాన్ని, నిర్ణయాన్ని, అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తుంది.
- **పదవి ప్రమాణం (Oath or affirmation):** రాజ్యాంగంపై తన విధేయతను మరియు దేశం యొక్క సార్వభౌమత్వాన్ని మరియు సమగ్రతలను నిలబెట్టుకోవాలనే తన సంకల్పాన్ని ధృవీకరిస్తూ సభలో కూర్చునే ముందు శాసనసభ సభ్యుడు తన మనస్సాక్షి మరియు దేవుడి పేరు మీద చేసే గంభీరమైన ప్రకటన.
- **తీర్మానము (Resolution):** శాసనసభ అభిప్రాయం యొక్క అధికారిక వ్యక్తీకరణ. కొన్ని విషయాలకు సూచనగా లేదా ఏదైనా చేయాలనే ఉద్దేశంతో ప్రకటించడం.
- **స్టాండింగ్ కమిటి (Standing Committee):** ప్రతి సంవత్సరం లేదా ఎప్పటికప్పుడు అధ్యక్షునిచే లేదా సభ ద్వారా ఎంపిక చేయబడిన కమిటీ.
- **దేశము (State):** ఇందులో భారత ప్రభుత్వం మరియు పార్లమెంటు, రాష్ట్ర ప్రభుత్వములు మరియు రాష్ట్రాల శాసన సభలు, భారత దేశ భూభాగం లేదా భారత ప్రభుత్వ నియంత్రణలో ఉన్న స్థానిక సంస్థలు ఉంటాయి.
- **పార్లమెంటు రాజ్యాంగం (Constitution of Parliament):** యూనియన్ కోసం ఒక పార్లమెంటు ఉండాలి. ఇందులో అధ్యక్షుడు మరియు లోక్‌సభ మరియు రాజ్యసభ అనబడు ఉభయ సభలు ఉండును.

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 12 11-03-2023 12:45:10

మూల్యాంకనము

I. సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. క్రింద ఇవ్వబడిన వారిలో భారత రాజ్యాంగ ముసాయిదా కమిటి అధ్యక్షుడు ఎవరు?

అ) రాజేంద్ర ప్రసాద్ ఆ) సి. రాజగోపాలాచారి
ఇ) తేజ్ బహదూర్ సప్రూ ఈ) బి.ఆర్. అంబేద్కర్

2. భారతదేశ పార్లమెంటరీ ప్రభుత్వములో క్రింది ఏ సూత్రం/ సూత్రాలు సంస్థాగతంగా సూచించబడతాయి?

అ) కేబినెట్ సభ్యులే పార్లమెంట్ సభ్యులు
ఆ) పార్లమెంటు యొక్క విశ్వాసము పొందే వరకు మంత్రులు పదవిలో ఉంటారు.
ఇ) కేబినెట్‌కు ప్రభుత్వ అధిపతి నాయకత్వం వహిస్తారు.

క్రింది వాటిలో సరియైన సమాధానమును ఎంపిక చేయండి.



అ) 1 మరియు 2 మాత్రమే ఆ) 3 మాత్రమే
ఇ) 2 మరియు 3 మాత్రమే ఈ) 1, 2 మరియు 3

3. భారత రాజ్యాంగాన్ని ఆమోదించడానికి రాజ్యాంగ సభకు ఎంత సమయం పట్టింది?

అ) 1949లో సుమారు 6 నెలలు
ఆ) 1947 ఆగష్టు 15 నుండి సుమారు 2 సంవత్సరములు
ఇ) 1948 నవంబరు 26 నుండి సరిగ్గా ఒక సంవత్సరము
ఈ) 1946 డిసెంబరు 9 నుండి సుమారు 3 సంవత్సరములు

4. మద్రాసు రాష్ట్రం పేరు ఎప్పుడు తమిళనాడుగా మార్చబడినది?

అ) 1968 ఆ) 1971 ఇ) 1969 ఈ) 1970

5. రాజ్యాంగంలోని ఏ భాగం భారతదేశమును సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం అని ప్రకటించింది?

అ) ప్రాథమిక హక్కులు ఆ) ప్రభుత్వ విధాన ఆదేశ సూత్రాలు
ఇ) ప్రవేశిక ఈ) ప్రాథమిక విధులు

6. ప్రవేశికలోని 'మనము' (We) అను పదము ఎవరిని సూచించుచున్నది?

అ) భారత ప్రభుత్వము ఆ) సుప్రీంకోర్టు
ఇ) భారత పార్లమెంటు ఈ) భారత ప్రజలు

7. ప్రవేశికలోని వరుస క్రమము

ప్రజాస్వామ్యము సామ్యవాదము సార్వభౌమత్వం లౌకికత్వం గణతంత్రం

అ) 3, 2, 4, 1, 5 ఆ) 2, 3, 4, 1, 5 ఇ) 3, 2, 1, 4, 5 ఈ) 3, 1, 2, 5, 4

8. రాజ్యసభలోని మొత్తం సభ్యుల సంఖ్య?

అ) 250 ఆ) 235 ఇ) 240 ఈ) 245

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 13 11-03-2023 12:45:10

9. క్రింది వాటిలో అదనపు రాజ్యాంగ అంగము ఏది?

అ) ఆర్థిక కమిటి ఆ) నీతి ఆయోగ్
ఇ) యు.పి.ఎస్.సి. ఈ) ఎన్నికల కమిషన్

10. భారత రాజ్యాంగ కమిటీ చర్చ ఈ కాలము మధ్య జరిగింది.

అ) 9 ఆగష్టు 1946 నుండి 24 జనవరి 1950
ఆ) 10 డిసెంబర్ 1945 నుండి 10 మార్చి 1950
ఇ) 9 డిసెంబర్ 1946 నుండి 24 జనవరి 1950
ఈ) 15 ఆగష్టు 1945 నుండి 20 మార్చి 1950

11. రాజ్యసభను ఇలా కూడా పిలుస్తారు.

అ) ఇండియన్ కౌన్సిల్ ఆ) రాష్ట్రముల మండలి
ఇ) యూనియన్ ఆఫ్ స్టేట్స్ ఈ) రాష్ట్రాల ప్రాతినిధ్యం

12. భారత రాజ్యాంగపు _____ ప్రకారం _____ సభ్యులను గవర్నరు ఆంగ్లో ఇండియన్స్ వర్గము నుండి ప్రతిపాదిస్తాడు.

అ) ప్రకరణ 333 మరియు ఒక సభ్యుడు
ఆ) ప్రకరణ 300 మరియు ఇద్దరు సభ్యులు
ఇ) ప్రకరణ 280 మరియు ఒక సభ్యుడు
ఈ) ప్రకరణ 333 మరియు ఇద్దరు సభ్యులు

13. తమిళనాడు శాసనసభ సభ్యుల సంఖ్య _____

అ) 239 ఆ) 234 ఇ) 250 ఈ)350

14. **కథనం (A):** 42 వ రాజ్యాంగ సవరణను 'ఉప రాజ్యాంగం' గా సూచిస్తారు.

కారణం (R): ఇది అతి పెద్ద మరియు సమగ్ర సవరణ.

అ) కథనము మరియు కారణము రెండూ సరియైనవి; మరియు కారణము కథనము యొక్క సరియైన వివరణ.

ఆ) కథనము మరియు కారణము రెండూ సరియైనవి; కానీ, కారణము కథనము యొక్క సరియైన వివరణ కాదు.

ఇ) కథనము సరియైనది; కానీ, కారణము తప్పు.
ఈ) కథనము సరికాదు; కానీ, కారణము సరియైనది.

15. **కథనం (A):** భారత రాజ్యాంగం అతి సరళమైనది.
కారణము (R): ప్రారంభము నుండి 100 సార్లు సవరించబడింది.

అ) కథనము మరియు కారణము రెండూ సరియైనవి; మరియు కారణము కథనము యొక్క సరియైన వివరణ.

ఆ) కథనము మరియు కారణము రెండూ సరియైనవి; కానీ, కారణము కథనము యొక్క సరియైన వివరణ కాదు.

ఇ) కథనము సరియైనది; కానీ, కారణము తప్పు.
ఈ) కథనము సరికాదు; కానీ, కారణము సరియైనది.

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 14 11-03-2023 12:45:10

II. క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులు వ్రాయుము.

1. ప్రవేశిక (Preamble) అనగా అర్థం ఏమిటి?
2. సెలక్ట్ కమిటి గురించి సంక్షిప్తంగా వ్రాయుము.
3. శంకర్‌లింగనార్ గురించి సంక్షిప్తంగా వ్రాయుము.
4. తమిళనాడు శాసనసభ నిర్మాణం గురించి వ్రాయండి.
5. పబ్లిక్ అకౌంట్స్ కమిటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేయండి.

III. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తముగా జవాబులు వ్రాయుము.

1. రాజ్యాంగ సభ నిర్మాణం గురించి సంక్షిప్తంగా వ్రాయండి.
2. భారత పౌరసత్వం గురించి సంక్షిప్త వివరణ ఇవ్వండి.
3. రాజ్యాంగం యొక్క అర్థం, విధులు మరియు ప్రాముఖ్యతను తెలియజేయండి.
4. భారత రాజ్యాంగ నిర్మాణాన్ని గురించి వ్రాయండి.

IV. క్రింది ప్రశ్నలకు వివరముగా జవాబులు వ్రాయుము.

1. భారతదేశంలోని పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్యాన్ని వివరించండి.
2. భారత రాజ్యాంగం యొక్క మూలాలను వివరణాత్మకంగా వివరించండి.
3. భారత రాజ్యాంగము యొక్క విశిష్ట లక్షణాలను వివరించండి.

పరిశీలనా గ్రంథములు

- P.M. Bakshi, (2014), The Constitution of India, Universal Las Publishing Co., New Delhi.
- Durga Das Basu, (2018), Introduction to the Constitution of India, Wadhwa and Company Las Publishers, New Delhi.
- G.N. Joshi, (1983), The Constitution of India, MacMillan India Limited, New Delhi.
- Rajeev Bhargava, (2008), Politics and Ethics of the Indian Constitution, Oxford University Press, New Delhi.
- Subash C. Kashyap, (2001), Our Constitution: An Introduction to India's Constitution and Constitutional Law, National Book Trust, New Delhi.
- Subash C. Kashyap, (2004), Our Parliament, National Book Trust, New Delhi.
- Arthur Berriedale Keith, (1936), A Constitutional history of India 1600-1935, Low Price Publications, New Delhi.
- H. V. Hande, (2002), Our Constitution: Distortions Done During the Emergency and the need for a review, Chengacherial Printers and Publishers, Chennai.

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 15 11-03-2023 12:45:10



అంతర్జాల కృత్యము

భారత రాజ్యాంగము

ఈ కృత్యము ద్వారా భారత రాజ్యాంగమును గురించి మీరు మరింతగా తెలుసుకొనగలరు.



ఆచరణ విధానము

సోపానము 1 – Play store ని తెరచి CONSTITUTION OF INDIA ని టైపు చేయుము. లేదా QR సంకేతమును స్కాన్ చేయుము.

సోపానము 2 – ఏదైనా ఒక శీర్షికను తాకినచో మీరు ఆర్టికల్ పేజిని చూడవచ్చును. (ఉదా॥ భాగములు)

సోపానము 3 – ఏదైనా ఒక ఆర్టికల్ (ఆర్టికల్ –001)ను తాకినచో దానికి సంబంధించి వివరాలు తెరపై ప్రత్యక్షమగును.

URL:

https://play.google.com/store/apps/details?id=com.boostdevice.coi

*పటములు సూచనకు మాత్రమే.

M8KEY

12th_Political_Science_Telugu_Medium_Unit_1.indd 16 11-03-2023 12:45:11

అధ్యాయము 2

శాసనశాఖ



అభ్యసన లక్ష్యాలు

- విద్యార్థులు ప్రజాస్వామ్య పాలన యొక్క ముఖ్యమైన అంశముల పనితీరు గురించి తెలుసుకోవచ్చు.
- సమాజంలో మరియు రాజకీయాలలో జరుగు రోజువారీ మార్పులలో శాసనశాఖ పాత్రను విద్యార్థులు అర్థం చేసుకోవచ్చు.
- విద్యార్థులు ప్రభుత్వ రాజకీయ నిర్మాణం మరియు రాజ్యాంగ వ్యవస్థ విలువలను విశ్లేషించగలరు.
- విద్యార్థులు ఎన్నికలు మరియు దాని విధానాన్ని గమనించడం ద్వారా ప్రభుత్వ సంస్థల గురించి జ్ఞానాన్ని పెంచుకోవచ్చు.
- విద్యార్థులు న్యాయ నియమం యొక్క అనేక అంశాలను గురించి తెలుసుకోవచ్చు.
- యువ పార్లమెంటును నిర్వహించడం ద్వారా విద్యార్థులు, కేంద్ర మరియు రాష్ట్ర శాసనసభల మధ్య గల వ్యత్యాసాన్ని గుర్తించవచ్చు.

పరిచయము

ప్రజాస్వామ్య ప్రాతినిధ్య పరిపాలనలో శాసనశాఖ చాలా ముఖ్యమైన భాగము. శాసనశాఖ ప్రాథమిక లక్ష్యం దేశంలోని ప్రజల ప్రయోజనాలకు బాధ్యత వహించే దాని ప్రతినిధిని జవాబుదారీగా ఉంచడం. శాసనశాఖను సాధారణంగా అత్యున్నత చట్టాల తయారీ సంస్థగా సూచిస్తారు. దేశంలోని చట్టాలను రూపొందించడానికి లేదా మార్చడానికి రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల నుండి ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ఈ సభలో ప్రాతినిధ్యం కలిగియుంటారు. భారతదేశంలో కేంద్రంలోని శాసనశాఖను పార్లమెంట్ అని పిలుస్తారు. దీనిని జాతీయ శాసనసభ అని కూడా పిలుస్తారు. రాష్ట్రంలోని శాసనసభలాగే కేంద్రపాలిత ప్రాంతంలోను శాసనసభ ఉంటుంది.

పార్లమెంటులో ప్రజల సభ (లోక్ సభ – దిగువ సభ) మరియు కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ (రాజ్యసభ – ఎగువ సభ) అనే రెండు సభలు ఉన్నాయి. దీనిని పార్లమెంటు యొక్క ద్విసభ వ్యవస్థ అని పిలుస్తారు. ఇది బ్రిటీషు పార్లమెంటరీ వ్యవస్థ మరియు అమెరికా యొక్క ద్విసభ వ్యవస్థ నుండి ప్రేరణ పొందింది. అదే విధంగా రాష్ట్రాలకు శాసనసభ మరియు శాసన మండలి ఉన్నాయి. అయితే, చాలా రాష్ట్రాల్లో ఏకసభ శాసనసభలు మాత్రమే ఉంటాయి. శాసన మండళ్లు ఉండవు. భారతదేశంలో పార్లమెంటు తన చట్టాన్ని రూపొందించే పని మరియు అమలు బాధ్యతలను ఇరవై ఎనిమిది రాష్ట్రాలతో పాటు తొమ్మిది కేంద్ర పాలిత ప్రాంతాలతో పంచుకుంటుంది. కేంద్ర పాలిత ప్రాంతాలలో పరిపాలనను నేరుగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 17 06-05-2022 12:35:46

2.1. కేంద్ర శాసనసభ (Union Legislature): పార్లమెంట్

పార్లమెంటును కేంద్ర శాసనసభ లేదా జాతీయ శాసనసభ అని పిలుస్తారు. ఇది నిర్ణయాధికారం మరియు ప్రజాస్వామ్య పాలనకు చిహ్నం. దేశ ప్రజల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించడానికి, చట్టాలను రూపొందించుటకు మరియు రాజ్యాంగంలో మార్పులు చేయడానికి జవాబుదారీతనం కలిగిన పార్లమెంటు అత్యంత శక్తివంతమైనది.

వివిధ చట్టములను గురించి చర్చించడానికి మరియు బిల్లులను ఆమోదించడానికి ఒక ప్రణాళిక ప్రకారము పార్లమెంటు సమావేశపరచబడుటను పార్లమెంటు సమావేశాలు అంటారు. పార్లమెంటు, సంవత్సరములో మూడు సమావేశాలను నిర్వహిస్తుంది. అవి:

1. బడ్జెట్ సమావేశాలు (ఫిబ్రవరి – మే)
2. వర్షాకాల సమావేశాలు (జూలై – ఆగష్టు)
3. శీతాకాల సమావేశాలు (నవంబర్ – డిసెంబర్)

కృత్యము – కార్టూన్ యొక్క వివరణ

మహిళా రిజర్వేషన్లు బిల్లుకు లోక్‌సభ ఆమోదం ఇవ్వాలని రాజ్యసభ మహిళా సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రశాసనసభలలో మహిళలకు 33 శాతము రిజర్వేషన్లు ప్రతిపాదించే ఈ బిల్లును 2010లో రాజ్యసభ ఆమోదించింది. అయితే, ఈ బిల్లును గత తొమ్మిదేళ్ళుగా లోక్‌సభ ఆమోదించలేదు.

సాధారణముగా మహిళల రిజర్వేషన్ బిల్లుగా పిలువబడే రాజ్యాంగ (108వ సవరణ) బిల్లు, చట్టంగా మారడానికి లోక్‌సభ ఆమోదించాల్సిన అవసరం ఉంది.



కార్టూన్ కర్టసీ : ది హిందు 13.3.2010.

ఒక తరగతిగా మీకు ఇప్పటికే తెలిసిన విషయాలను చర్చించండి లేదా క్రింది విషయాల గురించి ఆలోచించండి

అ) మహిళల రిజర్వేషన్ బిల్లు

ఆ) 33% కోటా

ఇ) లోక్‌సభచే ఆమోదించబడాలి.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 18 06-05-2022 12:35:46

శాసనసభకు రెండు ముఖ్యమైన అధికారాలు మరియు విధులు ఉంటాయి. వీటిని శాసన మరియు ఆర్థిక అధికారాలు అని పిలుస్తారు. శాసన ఆధికారాలు చట్ట తయారీకి మరియు ఆర్థిక అధికారాలు బడ్జెట్ అని పిలువబడే ద్రవ్య బిల్లును సిద్ధపరుచుటను తెలియజేయును. అంతేగాక భారత రాష్ట్రపతి మరియు ఉపాధ్యక్షుడిని ఎన్నుకోవటానికి ఎన్నికలు జరిపించు విధులు పార్లమెంటుకు ఉన్నాయి.

అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయమూర్తులను తొలగించే ప్రతిపాదనకు సంబంధించిన విషయాలపై కూడా పార్లమెంటుకు న్యాయపరమైన అధికారాలు కలవు. తొలగింపు ప్రక్రియను అభిశంసన అంటారు. పార్లమెంటును సమావేశపరచడం అధ్యక్షుడి కర్తవ్యం మరియు ఇది సంవత్సరంలో రెండు సెషన్ల కన్నా తక్కువ ఉండకూడదు. ప్రతి సంవత్సరం పార్లమెంటు మొదటి సెషన్ ప్రారంభంలో అధ్యక్షుడు తన ప్రత్యేక ప్రసంగం చేస్తారు. దీనిని క్రొత్త విధాన కార్యక్రమాలు మరియు ప్రభుత్వ కార్యక్రమాలకు ముసాయిదా ఇవ్వడం దృష్ట్యా పార్లమెంటు భవిష్యత్ చర్యగా భావించవచ్చు. భారత పార్లమెంటు విధులలో చట్టాలను చేయడం, పరిపాలనను పర్యవేక్షించడం, బడ్జెట్‌ను ఆమోదించడం, ప్రజల కొరతలను వారి ప్రతినిధుల ద్వారా తెలియచేయడం, జాతీయ విధానాలు మరియు సమస్యలపై చర్చించడం వంటివి ఉన్నాయి. దీనికి కేబినెట్ వ్యక్తిగతంగా మరియు సమిష్టిగా బాధ్యత వహించును మరియు దానిని తొలగించే అధికారం లోక్‌సభకు ఉంటుంది.

లోక్‌సభ విధులు: (Functioning of House of People) (Lok Sabha)

పార్లమెంటుకు రెండు సభలు ఉన్నాయి. రెండు సభలు ఆర్థిక బిల్లులను ఆమోదించడం వంటి కొన్ని మినహాయింపులతో ఒకే విలువ మరియు బాధ్యతలను కలిగియుంటాయి. మొదటిది లోక్‌సభ (దిగువ సభ). లోక్‌సభకు దేశవ్యాప్తంగా 543 పార్లమెంటరీ నియోజకవర్గాల నుండి 18 మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉండి, ఓటర్లుగా నమోదు చేసుకున్న వ్యక్తుల ద్వారా సభ్యులు ప్రత్యక్షంగా ఎన్నుకోబడుతారు. లోక్‌సభకు ఆంగ్లో – ఇండియన్ వర్గము నుండి ఇద్దరు నామినేటెడ్ సభ్యులు ఉంటారు.

సభా సభ్యుల కనీస సంఖ్య : లోక్‌సభ / రాజ్యసభ సమావేశాలు నిర్వహించుటకు మొత్తం సభ్యుల సంఖ్యలో కనీసం పదోవంతు సభ్యులు ఉండవలెను.



12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 19 06-05-2022 12:35:47

లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 545. అయితే, సభలో మెజారిటీ రుజువు చేయు తీర్మానంలో నామినేటెడ్ సభ్యులు ఉండరు. ప్రజల సామాజిక, ఆర్థిక సమస్యలకు సంబంధించిన వివాదములు మరియు విధానాలపై జరుగు చర్చకు లోక్‌సభ అత్యున్నత వేదిక.

ఉభయ సభల సభ్యులను సాధారణంగా పార్లమెంటు సభ్యులుగా ప్రజలు పిలుస్తారు. 6 అసెంబ్లీ నియోజక వర్గాలకు ఒకరు వంతున ప్రజలచే ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు లోక్‌సభలో ఉందురు. లోక్ సభ పదవీకాలం ఐదు సంవత్సరాలు.

స్పీకర్ పాత్ర మరియు బాధ్యతలు: (Roles and Responsibilities of the Speaker)

లోక్‌సభ నాయకుడిని లోక్‌సభ సభ్యులు ఎన్నుకొంటారు. ఈయననే స్పీకర్ అంటారు. సభా కార్యకలాపాలను నిర్వహించడం, చర్చలకు అవకాశం కల్పించడం, సభ్యుల ప్రశ్నలకు తత్సంబంధిత ప్రతినిధుల ద్వారా సమాధానములు ఇప్పించడం, సభ్యుల ప్రవర్తనను నియంత్రించడం, వారి అధికారాలను, హక్కులను కాపాడటం మొదలైన విధులను స్పీకర్ కలిగియుంటాడు. లోక్‌సభ స్పీకర్ పార్లమెంటరీ సచివాలయము యొక్క పరిపాలనాధిపతి.

సభ్యులు తగిన విధానానికి కట్టుబడి ఉన్నారని నిర్ధారించుట మరియు సభ్యులు ప్రశ్నలను లేవనెత్తడానికి అనుమతించడం, మాట్లాడటానికి సమయాన్ని కేటాయించుట మరియు అభ్యంతరకరమైన వ్యాఖ్యలను రికార్డ్ నుండి ఉపసంహరించు కోవడం మరియు అధ్యక్షుడి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలుపు తీర్మానమును ప్రతిపాదించుట మొదలగునవి స్పీకర్ బాధ్యతలు. సభ్యులు సభ నిబంధనలు మరియు నియమాలను ఉల్లంఘిస్తే వారిని బహిష్కరించే అధికారం స్పీకర్‌కు ఉంటుంది.

సవరణలను బిల్లుకు తరలించడానికి స్పీకర్ అనుమతి అవసరం. బిల్లును తరలించాలా, వద్దా అనే విషయాన్ని స్పీకర్ నిర్ణయించాల్సి ఉంటుంది. స్పీకర్ సభా హక్కులకు, సంప్రదింపుల కమిటీ, ప్రత్యేక కమిటీ, సలహా కమిటీ వంటి వివిధ కమిటీలకు సంరక్షకుడి పాత్ర పోషిస్తాడు. స్పీకర్ యొక్క మరొక ముఖ్యమైన అధికారం ఏమిటంటే, ప్రత్యేక హక్కుల ప్రశ్నలను పరిశీలించడానికి, దర్యాప్తు చేయడానికి మరియు నివేదించడానికి ప్రత్యేక హక్కుల కమిటీకి సూచించడం. సభ్యులు లేవనెత్తు ప్రశ్నలు మరియు సమాధానాలు, వివరణ మరియు నివేదికలు స్పీకర్‌కు మాత్రమే సంబంధించి ఉండవలెను.

భారతదేశపు ప్రధాన రాజ్యాంగ నిర్మాతలలో ఒకరైన మరియు భారతదేశ ప్రజాస్వామ్య రాజ్యాంగ తత్వపు సారధియైన జవహర్‌లాల్ నెహ్రూ, భారతదేశంలో స్పీకర్ కార్యాలయాన్ని ఉద్దేశించి క్రింది విధంగా ప్రస్తావించెను. "స్పీకర్ సభకు ప్రాతినిధ్యం వహిస్తారు. అతను/ ఆమె సభా గౌరవానికి, సభా స్వేచ్ఛకు ప్రతినిధిగా ఉండును. ఈ సభ దేశాన్ని సూచించుచున్నది, కాబట్టి ఒక నిర్ధిష్ట మార్గంలో స్పీకర్ ఆ దేశపు స్వాతంత్ర్యం మరియు స్వేచ్ఛకు చిహ్నంగా పరిగణింపబడును. అందువలన ఆ పదవీ గౌరవనీయమైన స్వేచ్ఛా స్థానంగా ఉండాలి మరియు ఆ పదవి అత్యుత్తమ సామర్థ్యం మరియు నిష్పాక్షికత కలిగిన వ్యక్తులచే ఎల్లప్పుడూ నింపబడవలెను".


జవహర్‌లాల్ నెహ్రూ

రాజ్యాంగం ప్రకారం క్రమశిక్షణా సమస్యలపై నిర్ణయం తీసుకునే తుది అధికారం స్పీకర్‌కు ఉంటుంది. రాజ్యాంగం ప్రకారం ప్రత్యేక హోదాను స్పీకర్ అనుభవిస్తారు. ద్రవ్య బిల్లులను ధృవీకరిస్తారు. కొన్ని శాసనశాఖ చర్చలపై రెండు సభల మధ్య

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 20 06-05-2022 12:35:47

విభేదాలు సంభవించినపుడు ప్రత్యేక సందర్భాలలో స్పీకర్ పార్లమెంటు ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేసి దానికి అధ్యక్షత వహించును. ఒక బిల్లు ద్రవ్యబిల్లు అవునా కాదా అని స్పీకర్ నిర్ణయిస్తాడు. మరియు ఈ ప్రశ్నపై అతని నిర్ణయం అంతిమమైనది. ప్రజల సభలో ప్రతిపక్ష నాయకుడి అంగీకారమును స్పీకర్ నిర్ణయిస్తాడు. 52వ రాజ్యాంగ సవరణ ప్రకారం, పార్టీ ఫిరాయింపుల కారణంగా సభ సభ్యులను అనర్హులుగా ప్రకటించే క్రమశిక్షణాధికారాలు స్పీకర్‌కు ఉన్నాయి. స్పీకర్ కూడా సభ సభ్యులలో ఒకరు అయినప్పటికీ తటస్థంగా ఉండి, తన ఓటును వినియోగించరు. నిర్ణయం చివరిలో అనిశ్చితి ఏర్పడిన సందర్భాల్లో తప్ప సభలో ఓటును వినియోగించరు.

రాజ్యసభ (Rajya Sabha) రాష్ట్రమండలి (Council of the States)



రాజ్యసభను రాష్ట్రాల మండలి లేదా ఎగువసభగా పిలుస్తారు. ఇందులో మొత్తం 250 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుండి 238 మంది మరియు రాష్ట్రపతిచే ప్రతిపాదించబడిన 12 మంది సభ్యులు ఉన్నారు. రాష్ట్రాల మండలిగా పిలువబడు రాజ్యసభను భారత పార్లమెంటు యొక్క రెండవ ఛాంబర్‌గా పిలుస్తారు. రాజ్యసభ అమెరికాలోని సెనేట్ వంటిది. ఇది రాష్ట్రాల హక్కులు మరియు ప్రయోజనాలను పరిరక్షించే సంస్థ. ఈ సభ 1952, ఏప్రిల్ 3న నెలకొల్పబడినది.

రాజ్యసభ సభ్యులను ఆయా రాష్ట్ర శాసనసభల సభ్యులు (MLAs) ఎన్నుకుంటారు. రాష్ట్రాల సభ్యులతోపాటు సాహిత్య, విజ్ఞాన, కళ మరియు సామాజిక సేవా రంగాల నుండి 12 మంది విశిష్టత కలిగిన సభ్యులను భారత అధ్యక్షుడు ప్రతిపాదిస్తాడు. లోక్‌సభ వలేకాక రాజ్యసభ రద్దుకు లోబడి ఉండదు. కానీ, మూడవ వంతు సభ్యులు ప్రతి రెండు సంవత్సరములకు పదవీ విరమణ చేస్తారు. వ్యక్తిగత సభ్యుని పదవీకాలం 6 సంవత్సరములు. ఒకే బదిలీ ఓటు ద్వారా, దామాషా ప్రాతినిధ్య విధానానికి అనుగుణంగా రాజ్యసభ సభ్యులను ఆయా రాష్ట్ర శాసనసభల ద్వారా ఎన్నుకుంటారు.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 21 06-05-2022 12:35:47

రాజ్యసభ పనితీరు

(Functioning of Rajya Sabha)

భారత ఉపరాష్ట్రపతి రాజ్యసభకు అధ్యక్షుడు. ఇతను సభ కార్యకలాపాలకు అధ్యక్షత వహించి రాజ్యసభను నియంత్రిస్తారు. ఆర్థిక బిల్లు మినహా మిగతా అన్ని బిల్లులు రాజ్యసభలో చర్చలకు, ప్రశ్నించుటకు మరియు నెరవేర్చుటకు నియమములు కలవు. రాజ్యసభ విధులను విస్తృతంగా శాసన, ఆర్థిక, ఉద్దేశపూర్వక మరియు సమాఖ్యగా వర్గీకరించవచ్చు. చట్టములను ఏర్పరచుట రాజ్యసభ యొక్క అత్యంత ముఖ్యమైన వ్యవహారం. ఇందులో రాజ్యసభ లోక్‌సభతో దాదాపు సమాన అధికారాలను కలిగి ఉంది. అమెరికాలో రాష్ట్రాల కౌన్సిల్ యొక్క ప్రతినిధులను సెనేటర్‌లు అని పిలుస్తారు. ఇక్కడ రాష్ట్రాల పరిమాణం మరియు జనాభాతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రానికి సమాన ప్రాతినిధ్యం ఉంటుంది. కానీ, భారతదేశంలో రాజ్యసభలో ప్రాతినిధ్యం, దాని జనాభా పరిమాణంపై ఆధారపడి ఉంటుంది.

ఉదాహరణకు, అత్యధిక జనాభా కలిగిన ఉత్తరప్రదేశ్ నుండి 31 మంది సభ్యులను రాజ్యసభ ఎన్నుకుంటుంది. మరోవైపు సిక్కిం వంటి, తక్కువ జనాభా కలిగిన రాష్ట్రం నుండి రాజ్యసభకు ఒకే ఒక సభ్యుడిని ఎన్నుకుంటుంది. రాజ్యసభకు తమిళనాడు 18 మంది సభ్యులను ఎన్నుకుంటుంది. ప్రతి రాష్ట్రం నుండి ఎన్నుకొనబడవలసిన సభ్యుల సంఖ్య రాజ్యాంగంలోని నాల్గవ షెడ్యూల్‌లో ప్రస్తావించబడినది. రాజ్యసభ సభ్యులు ఆరు సంవత్సరాల కాలానికి ఎన్నుకోబడతారు. తరువాత వారు తిరిగి ఎన్నుకోబడవచ్చును. రాజ్యసభను పార్లమెంటు యొక్క శాశ్వత సభగా పిలుస్తారు. రాజ్యసభ సభ్యులకు ఈ క్రింది అధికారములు మరియు సౌకర్యములు కలవు.

ఎవరు రాజ్యసభ సభ్యుడు కావచ్చును?

- భారత పౌరుడై ఉండాలి.
- 30 సంవత్సరాల కన్నా తక్కువ ఉండకూడదు.
- ప్రజల ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం, ఒక వ్యక్తి తన రాష్ట్ర పార్లమెంటరీ నియోజక వర్గంలో ఓటర్‌గా ఉండాలి.
- ఏది ఏమైనప్పటికి ప్రజల ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 3ను, ప్రజల ప్రాతినిధ్య (సవరణ) చట్టం 2003న సవరించినది. దీని ప్రకారం, రాజ్యసభకు పోటీ చేయు అభ్యర్థి, దేశంలోని ఏదేని ఒక రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలో నివసిస్తుండాలి.
- ఈ సవరణ ద్వారా రాజ్యసభకు పోటీచేయు వ్యక్తి భారతదేశంలోని ఏ పార్లమెంటరీ నియోజక వర్గం నుంచైనా ఓటరుగా నమోదై ఉండవచ్చు.

కృత్యము :

ఆలోచించుము – జత చేరుము – పంచుకొనుము

అంశము : లోక్‌సభ మరియు రాజ్యసభలలో ఏది శక్తివంతమైనది?

కృత్యము : విద్యార్థి కొన్ని నిమిషాలు వ్యక్తిగతంగా ఆలోచించి, ఆపై తన ప్రతిస్పందనలను భాగస్వామితో చర్చించి, ఇరువురి ఆలోచనలను పోల్చి, పిదప తరగతిలో చర్చించవలెను.

మొత్తం తరగతి చర్చలలో విద్యార్థులను మరింత పూర్తిగా మరియు సమర్థవంతంగా పాల్గొనడానికి సిద్ధం చేయుము.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 22 06-05-2022 12:35:47

పార్లమెంటు సభ్యుని అధికారాలు మరియు విధులు

1. పార్లమెంటులో వాక్ స్వేచ్ఛ మరియు పార్లమెంటులో లేక ఏ కమిటీలలోను అతను తెలియజేసిన వ్యాఖ్యలకు లేక ఓట్ల విషయంలో ఏ న్యాయస్థానములోను చట్టపరమైన నడవడికల కొనసాగింపు నుండి మినహాయింపు పొందవచ్చు.
2. ఉభయ సభల నుండి అధికార పూర్వకంగా వెలువడు ఏదైనా నివేదిక, వ్యాసము, ఓట్లు లేదా కార్యకలాపాల ప్రచురణకు సంబంధించి ఏ కోర్టులోనైనా విచారణ నుండి మినహాయింపు పొందు అధికారం.
3. పార్లమెంటు కార్యకలాపాలను విచారించడానికి కోర్టుకు అనుమతి లేదు.
4. పార్లమెంటు ఉభయ సభల యొక్క ఏదైనా కార్యకలాపాల యొక్క గణనీయమైన వాస్తవ నివేదికను వార్తా పత్రికలో ప్రచురించుటకు మినహాయింపు మరియు ప్రచురణకు సంబంధించి దుర్వినియోగం జరిగిందని నిరూపించబడినచో, దానికెదురైన చట్టచర్యలకు మినహాయింపు కలదు.
5. సభ సమావేశాల కొనసాగింపు సమయంలో, 40 రోజుల ముందు మరియు సమావేశాలు ముగిసిన 40 రోజుల తరువాత సివిల్ కేసులలో సభ్యులను ఖైదు చేయలేము.
6. పార్లమెంటులో ఒక సభ్యుని మీద చట్టపరమైన చర్యల నివేదికను ఇచ్చుటకు మరియు ఖైదు నుండి మినహాయింపు కలదు.

ఆధారం: https://www.india.gov.in/sites/upload_files/npi/files/coi_part_full.pdf

2.2 పార్లమెంటు : లోక్‌సభ, రాజ్యసభ (Parliament: Lok Sabha, Rajya Sabha)



లోక్‌సభ అధికారాలు (Powers of the Lok Sabha) :

1. లోక్‌సభ దేశంలోని రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక పరిస్థితిని ప్రతిబింబించే అత్యంత శక్తివంతమైన రాజకీయ సంస్థ. ఇది అత్యధిక బాధ్యత కలిగి ఉంది. మరియు వాస్తవంగా మొత్తం ప్రజల ప్రతినిధిగా పరిగణించబడినది.
2. ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన సభ్యులతో లోక్‌సభ ఏర్పడుతుంది. ఈ సభ్యులు ప్రజల విభిన్న ఆసక్తుల యొక్క ప్రతినిధులుగా ఉన్నారు. ఇది అత్యున్నత ప్రజాస్వామ్య సంస్థ. ఇక్కడే జాతీయ విధాన కార్యక్రమాలు మరియు చట్టాలు ఏర్పడుచున్నవి.
3. లోక్‌సభ కేంద్ర జాబితా మరియు ఉమ్మడి జాబితా విషయాలపై చట్టాలను చేస్తుంది. దీనికి క్రొత్త చట్టాలను అమలు చేయుటకు మరియు అమలులో ఉన్న చట్టాన్ని రద్దు చేయుటకు లేదా సవరించుటకు అధికారం కలదు. లోక్‌సభకు మాత్రమే ద్రవ్య బిల్లులపై పూర్తి అధికారం ఉంది.
4. లోక్‌సభ యొక్క ప్రత్యేక అధికారం ఏమిటంటే అది బడ్జెట్ లేదా ఇతర ద్రవ్య సంబంధిత చట్టాన్ని ఆమోదించిన తర్వాత, రాజ్యసభ దీనిని తిరస్కరించలేదు. కానీ, ఈ బిల్లు విషయంలో రాజ్యసభ 14 రోజులు మాత్రమే ఆలస్యం చేయగలదు. రాజ్యసభ ఈ చట్టానికి సంబంధించి ఏవైనా మార్పులు సూచించినట్లయితే, దానిని అంగీకరించుటకు మరియు తిరస్కరించుటకు లోక్‌సభకు అధికారం కలదు.
5. లోక్‌సభ యొక్క ప్రత్యేక హక్కులలో బడ్జెట్ మరియు ఆర్థిక నివేదికను తయారు చేసి సమర్పించడం ఒకటి. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రజల నియంత్రణ యొక్క స్పష్టమైన వ్యక్తీకరణ.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 23 06-05-2022 12:35:47

6. లోక్‌సభ కార్యనిర్వాహక అధికారాలకు సంబంధించిన ప్రశ్నలు అడగటం, చట్టములను చేయడం, అనుబంధ ప్రశ్నలను అడగటం, అవిశ్వాస తీర్మానాలను చేయడం ద్వారా పరిపాలనా రంగమును నియంత్రించును.

7. రాజ్యాంగాన్ని సవరించడానికి మరియు అత్యవసర ప్రకటనను ఆమోదించటానికి లోక్‌సభకు అధికారం ఉంది.

8. లోక్‌సభ భారత రాష్ట్రపతి మరియు ఉపాధ్యక్షుడిని ఎన్నుకోవడంలో ముఖ్యపాత్ర వహించును.

9. లోక్‌సభకు క్రొత్త కమిటీలు మరియు కమీషన్లను నియమించడానికి అధికారం కలదు. మరియు వాటికి సంబంధించిన నివేదికలను చర్చించుటకు, వాటి అమలు కోసం పరిగణనలోని తీసుకునే అధికారం లోక్‌సభకు ఉంది.

10. లోక్‌సభ ప్రధానమంత్రి ఆధ్వర్యంలోని మంత్రిమండలిని నియంత్రిస్తుంది. ప్రధానమంత్రి లోక్‌సభ విశ్వాసాన్ని కోల్పోతే మంత్రిమండలి పూర్తిగా రద్దగును మరియు క్రొత్తగా ఎన్నికను ఎదుర్కోవలసి ఉంటుంది.

రాజ్యసభ అధికారాలు:

రాజ్యసభ యొక్క స్థానం:

లోక్‌సభతో పోల్చినపుడు రాజ్యాంగం ప్రకారం రాజ్యసభ అధికారములను మూడు రకములుగా విభజించవచ్చును. అవి:

1. రాజ్యసభ మరియు లోక్‌సభకు సమాన అధికారములు గల అంశములు
2. రాజ్యసభ మరియు లోక్‌సభకు అసమాన అధికారములు గల అంశములు
3. రాజ్యసభ ప్రత్యేక అధికారములు. ఆ అధికారాలు లోక్‌సభకు లేవు.

లోక్‌సభ మరియు రాజ్యసభకు సమాన అధికారములు గల అంశములు: (Equal Status with Lok Sabha)

ఈ క్రింది విషయాలలో రాజ్యసభ యొక్క అధికారాలు మరియు హోదా లోక్‌సభకు సమానం.

1. సాధారణ బిల్లుల పరిచయం మరియు ఆమోదం.
2. రాజ్యాంగ సవరణ బిల్లుల పరిచయం మరియు ఆమోదం.
3. భారత సంఘటిత నిధి నుండి చేయు ఖర్చు సంబంధిత ఆర్థిక బిల్లులను ప్రవేశ పెట్టడం మరియు ఆమోదించడం.
4. అధ్యక్షుడి ఎన్నిక మరియు అభిశంసన.
5. రాజ్యసభ మాత్రమే ఉపరాష్ట్రపతి తొలగింపు తీర్మానమును ప్రారంభించగలదు. ప్రత్యేక మెజారిటీతో రాజ్యసభ ఆమోదించిన తీర్మానం ద్వారా ఆయన తొలగించబడతారు. ఆ తీర్మానమును సాధారణ మెజారిటీతో లోక్‌సభ అంగీకరించును.
6. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయమూర్తులను, హైకోర్టు న్యాయమూర్తులను, ప్రధాన ఎన్నికల కమీషనర్‌ను మరియు కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్‌ను తొలగించడానికి రాష్ట్రపతికి సిపార్సు చేయడం.
7. అధ్యక్షుడు జారీ చేసిన ఆర్డినెన్స్‌ల ఆమోదం.
8. రాష్ట్రపతి యొక్క మూడు రకాల అత్యవసర ప్రకటనలను ఆమోదించడం.
9. రాజ్యాంగం ప్రకారం ప్రధానమంత్రి మరియు సహ మంత్రులను ఎన్నుకోవడం. రాజ్యాంగం ప్రకారం ప్రధానమంత్రి మరియు సహ మంత్రులు ఏదేని ఒక సభలో సభ్యులుగా ఉండవలెను. అయితే వారి సభ్యత్వంతో సంబంధం లేకుండా వారు లోక్‌సభకు మాత్రమే బాధ్యత వహిస్తారు.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 24 06-05-2022 12:35:48

10. ఫైనాన్స్ కమీషన్, యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్, కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వంటి రాజ్యాంగ సంస్థల నివేదికలను పరిశీలించడం.

11. సుప్రీంకోర్టు మరియు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ యొక్క అధికార పరిధిని విస్తరించడం.

లోక్‌సభతో అసమాన స్థితి
(Unequal Status with Lok Sabha) :

ఈ క్రింది విషయాలలో రాజ్యసభ యొక్క అధికారాలు మరియు హోదా లోక్‌సభకు సమానంగా లేదు.

1. ద్రవ్య బిల్లును లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెట్టవచ్చును, రాజ్యసభలో కాదు.

2. రాజ్యసభ ద్రవ్య బిల్లును సవరించదు లేదా తిరస్కరించదు. ఏవైనా మార్పులు సూచించననూ, సూచించక పోయిననూ 14 రోజుల్లోపు బిల్లును లోక్‌సభకు తిరిగి పంపవలెను.

3. లోక్‌సభ రాజ్యసభ యొక్క అన్ని లేదా ఏదైనా సిఫారసును అంగీకరించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. ఏదేమైననూ ద్రవ్య బిల్లును రెండు సభలు ఆమోదించినట్లు భావిస్తారు.

4. ఒక ఆర్థిక బిల్లు ఆర్టికల్ 110లో ప్రస్తావించబడిన విషయములకు సంబంధించకపోయిననూ, దానిని లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెట్టవచ్చు, కానీ, దాని ఆమోదానికి సంబంధించి రెండు సభలకు సమాన అధికారాలు ఉన్నాయి.

5. ఒక నిర్ధిష్ట బిల్లు, ద్రవ్య బిల్లా, కాదా అని నిర్ణయించే తుది అధికారం లోక్‌సభ స్పీకర్‌కు ఇవ్వబడుతుంది.

6. లోక్‌సభ స్పీకర్ ఉభయ సభల ఉమ్మడి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

7. సాధారణంగా, ఉభయ సమావేశాల తీర్మానముల విషయములలో లోక్‌సభదే పైచేయి అవుతుంది. ఎందుకనగా లోక్‌సభ రాజ్యసభ కంటే ఎక్కువ మంది సభ్యులను కలిగియున్నది.

8. రాజ్యసభ బడ్జెట్ గురించి చర్చించగలదు. కానీ, లోక్‌సభ యొక్క ప్రత్యేక హక్కు అయిన గ్రాంట్ల డిమాండ్లపై ఓటు వేయలేదు.

9. అమలులో గల జాతీయ అత్యవసర పరిస్థతిని తొలగించే తీర్మానాన్ని లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెట్టి ఆమోదించనగును.

10. అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించడం ద్వారా రాజ్యసభకు మంత్రిమండలిని తొలగించే అధికారం లేదు. ఎందుకంటే దీనికి కారణం మంత్రిమండలి సమిష్టిగా లోక్‌సభకు మాత్రమే బాధ్యత వహిస్తుంది. కానీ రాజ్యసభ ప్రభుత్వ విధానాలు మరియు కార్యకలాపాలను చర్చించి విమర్శించవచ్చు.

రాజ్యసభ ప్రత్యేక అధికారాలు:
(Special Powers of Rajya Sabha)

ఉమ్మడి పరిపాలనా అంశాల ఆధారముగా రాజ్యసభకు రెండు ప్రత్యేక అధికారములు కలవు. ఈ అధికారాలు లోక్‌సభకు లేవు.

1. రాజ్యసభ రాష్ట్ర జాబితాలో పేర్కొన్న అంశంపై చట్టం చేయడానికి పార్లమెంటుకు అధికారం ఇవ్వగలదు (ఆర్టికల్ – 249)

2. కేంద్ర మరియు రాష్ట్రాల రెండింటికి సాధారణమైన అఖిల భారత సేవలను సృష్టించడానికి ఇది పార్లమెంటుకు అధికారం ఇవ్వగలదు. (ఆర్టికల్ – 312)

పైన పేర్కొన్న అంశాల విశ్లేషణ ద్వారా మన రాజ్యాంగ వ్యవస్థలో రాజ్యసభ యొక్క స్థానం బ్రిటీష్ రాజ్యాంగ వ్యవస్థలోని "హౌస్ ఆఫ్ లార్డ్స్" వలె బలహీనంగాను మరియు అమెరికన్ రాజ్యాంగ వ్యవస్థలోని 'సెనేట్' వలె అతి బలమైనదిగాను లేదని తెలుసుకొనవచ్చును. ఆర్థిక విషయాలలో మరియు మంత్రిమండలిపై నియంత్రణ మినహా మిగతా అన్ని రంగాలలో రాజ్యసభ యొక్క అధికారాలు మరియు హోదా లోక్‌సభకు సమానంగా ఉంటాయి.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 25 06-05-2022 12:35:48

లోక్‌సభతో పోల్చితే రాజ్యసభకు తక్కువ అధికారాలు ఉన్నప్పటికి క్రింది వ్యవహారములలో దాని ప్రయోజనాలు ఆవశ్యకముగా ఉన్నవి.

1. తొందరపాటుతోను, లోపములతోను, అజాగ్రత్తతోను లోక్‌సభచే ఆమోదించబడి, రాజ్యసభకు పంపబడిన బిల్లులను తిరిగి పంపించుటకు మరియు వాటిని సవరించుటకు రాజ్యసభకు అధికారము కలదు.

2. ప్రత్యక్ష ఎన్నికలను ఎదుర్కోలేని ప్రముఖ నిపుణులకు ఇది ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ విధంగా వివిధ రంగాల నుండి 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు ప్రతిపాదిస్తాడు.

3. కేంద్రం యొక్క అనవసరమైన జోక్యానికి వ్యతిరేకంగా ఆ రాష్ట్రాల హక్కులను రక్షించడం ద్వారా సమాఖ్య పరిపాలనను దృఢపరచును.

ప్రకరణ 120

మీకు తెలుసా?

లోక్‌సభ యొక్క కార్యాలయ భాషగా హిందీ మరియు ఆంగ్లమును రాజ్యాంగము ప్రకటించినది. అయినప్పటికి పార్లమెంటు సభ్యులెవరికైనా ఆంగ్లము మరియు హిందీ భాష తెలియకున్నచో, ఆ సభ్యుడు తన మాతృ భాషలో సభను ఉద్దేశించి ప్రసంగించుటకు స్పీకర్ అనుమతించవచ్చునని ఈ ప్రకరణలో ప్రస్తావించబడినది. (ప్రకరణ 120)

2.3 చట్ట తయారీ ప్రక్రియ (Law Making Process)

భారత పార్లమెంటులో చట్టం తయారీ విధానం దాని ప్రజాస్వామ్య తత్వపు నమ్మకమును ప్రతిబింబించునదిగా ఉన్నది. చట్టాన్ని రూపొందించే ప్రక్రియలో ప్రజాస్వామ్య పాలనను క్రమబద్ధీకరించడానికి మరియు దాని సందర్భాన్ని ప్రతిబింబించడానికి ప్రతిపక్ష పార్టీల పాత్ర చాలా ముఖ్యమైనది.

ప్రభుత్వ మరియు ప్రజల సంక్షేమం కోసం సమాజ రాజకీయాలను మరియు ఆర్థిక వ్యవస్థను నియంత్రించడానికి మార్గ నిర్దేశం చేయు శక్తిగా చట్టములు పరిగణించబడుచున్నవి. శాసనశాఖ పరిశీలన కోసం ఈ చట్టం ప్రధానంగా పార్లమెంటులో బిల్లు రూపంలో ప్రవేశపెట్టబడును. పిదప పార్లమెంటులో చర్చ ద్వారా ఈ బిల్లు తీసుకోబడి రాజ్యంగపూర్వకంగా అనుమతించబడును.

ఒక బిల్లు, పార్లమెంటు మరియు రాష్ట్రపతి ఆమోదించిన తరువాత చట్టంగా మారుతుంది. భారత రాష్ట్రపతి నుండి సమ్మతి పొందిన తరువాత మాత్రమే ఈ బిల్లు ఒక చట్టంగా మారుతుంది. పార్లమెంటు యొక్క ప్రాథమిక పని ఏమిటంటే, రాజ్యాంగ విధానానికి అనుగుణంగా తాజా చట్టాలను రూపొందించడం మరియు ప్రస్తుత చట్టాలలో మార్పులు తీసుకురావడం. భారత పార్లమెంటు రెండు రకాల బిల్లులను ఆమోదిస్తుంది.

1. ద్రవ్య వినిమయ బిల్లు
2. ద్రవ్య సంబంధలేని బిల్లులు లేదా సాధారణ లేదా ప్రభుత్వ బిల్లులు



ఒక సాధారణ బిల్లు, ఒక చట్టంగా మారడానికి ముందు వివిధ దశలను దాటాలి. సాధారణ బిల్లులను అమోదించడానికి రాజ్యాంగంలో సూచించిన విధానములు రెండు వేర్వేరు వర్గాలకు చెందినవి. ఇవి ఈ క్రింది విధంగా ఉన్నాయి. పరిశీలనలో ఉన్న ఒక సాధారణ బిల్లు ఈ క్రింది దశలను దాటి ఉభయ సభలలో చర్చా సూచనలు మరియు ఆమోదం పొందవలెను. ఒక సాధారణ బిల్లును ఉభయ సభల్లో దేనిలోలైనా ప్రవేశపెట్టవచ్చు.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 26 06-05-2022 12:35:48

1. మొదటి దశలో బిల్లు ఏదేని ఒక సభలో పరిచయం చేయబడి, అచ్చట ఆ బిల్లు చదవబడును. చాలా బిల్లులను సంబంధిత మంత్రులు ప్రవేశపెడతారు. ఈ బిల్లులను నిర్ధిష్ట రంగంలోని సాంకేతిక నిపుణులు రూపొందించెదరు. ఆ పై మంత్రిమండలి బిల్లును ఆమోదిస్తుంది. సాధారణ పార్లమెంటు సభ్యుడు కూడా 'ప్రైవేట్ సభ్యుల బిల్లు'గా పిలువబడే బిల్లును ప్రవేశపెట్టవచ్చు. బిల్లు ప్రవేశ పెట్టడానికి దీనిని లోక్‌సభ స్పీకర్‌కు లేదా రాజ్యసభ అధ్యక్షునికి ఒక నెల ముందుగానే తెలియజేయాలి. అప్పుడు ప్రైవేట్ సభ్యుల బిల్లును ప్రవేశపెట్టు తేది నిర్ణయించబడుతుంది. పిదప బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టుదురు. సాధారణంగా ఈ పఠన దశలో ప్రతిపాదిత బిల్లుపై ఎటువంటి చర్చ ఉండదు. ఇది అధికారిక వ్యవహారం మాత్రమే.

2. బిల్లు ప్రవేశ పెట్టిన తరువాత ఇది భారత గెజెట్‌లో ప్రచురించబడుతుంది. మొదటి పఠనానికి ముందే స్పీకర్ లేదా అధ్యక్షుడు కొన్ని బిల్లులను గెజెట్‌లో ప్రచురించడానికి అనుమతించవచ్చు. ఆ సమయంలో బిల్లును ప్రవేశపెట్టడానికి ఎటువంటి తీర్మానం అవసరం లేదు.

3. బిల్లు యొక్క రెండవ పఠనం సాధారణంగా మొదటి పఠనం జరిగిన రెండు రోజుల విరామం తర్వాత జరుగుతుంది. ఈ దశలో క్రింది నాలుగు పద్ధతులలో ఏదైనా పద్ధతి స్వీకరించబడును.

   - బిల్లును తక్షణమే సభ పరిశీలన కోసం తీసుకోవచ్చు.
   - బిల్లును సభ ఎంపిక కమిటీకి పంపవచ్చు.
   - దీనిని రెండు సభల ఉమ్మడి ఎంపిక కమిటీకి పంపవచ్చు.
   - ప్రజల అభిప్రాయాలను వెలికి తీసేందుకు ఇది పంపిణీ చేయబడవచ్చు. బిల్లులను చాలా అరుదుగా తక్షణమే పరిగణనలోకి తీసుకుంటారు.

బిల్లును చెలామణి కోసం స్వీకరించినప్పుడు (అనగా 4వ పద్ధతి) స్థానిక సంస్థల నుండి మరియు గుర్తింపు పొందిన సంఘాల నుండి అభిప్రాయాలను ఆహ్వానిస్తూ రాష్ట్ర గెజెట్‌లో బిల్లును ప్రచురించాలని సంబంధిత రాష్ట్ర సచివాలయం రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థిస్తుంది. ఇటువంటి అభిప్రాయాలు సభకు తెలియజేయబడును.

కృత్యము - ప్రవాహిత పటము

ప్రతి బిల్లు ఈ క్రింది దశలను దాటవలెను.



కమిటీ దశ

బిల్లును ఎంపిక కమిటీకి సూచించినట్లయితే, స్పీకర్ కమిటీ సభ్యులను మరియు కమిటీ అధ్యక్షుడిని నియమిస్తాడు. కమిటీ బిల్లును పరిశీలించి సభకు తన నివేదికను సమర్పిస్తుంది.

నివేదిక దశ

నివేదిక దశ అనేది అతి ముఖ్యమైన దశ. ఈ దశలో అసలు బిల్లు, సెలెక్ట్ కమిటీ నివేదికతో పాటు పంపిణీ చేయబడుతుంది. నివేదిక దశ అనునది బిల్లుకు తుది ఆకారం ఇవ్వడమే. పిదప నివేదిక మూడవ పఠనం కోసం సమర్పించబడుతుంది. దీనితో బిల్లు మెజారిటీ ఓట్లతో ఆమోదించబడుతుంది.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 27 06-05-2022 12:35:48

మూడవ పఠనం పిదప ఏదేని ఒక సభలో బిల్లు స్వీకరించబడిన తరువాత అది మరో సభకు పంపబడుతుంది. ఇది అన్ని దశలను దాటవలెను. ఇతర సభ బిల్లును మార్పులేమి చేయక అంగీకరించవచ్చు. అన్ని దశలను దాటిన తరువాత అది అధ్యక్షుడి అంగీకారానికి పంపబడుతుంది.

ఒక సభచే బిల్లు ఆమోదించబడిన తర్వాత దానిని ఇతర సభలో ఆమోదించక పోవచ్చు. లేకపోతే అది అసలు సభలో ఆమోదయోగ్యంకాని సవరణలను ప్రవేశ పెట్టవచ్చు లేదా ఆరు నెలల్లో బిల్లును తిరిగి ఇవ్వకపోవచ్చు. అటువంటి సందర్భంలో ఉభయ సభల మధ్య రాజ్యాంగ ప్రతిష్టంభన అభివృద్ధి చెందుతుంది. ప్రతిష్టంభనను పరిష్కరించడానికి అధ్యక్షుడు రెండు సభల ఉమ్మడి సమావేశాన్ని నిర్వహిస్తారు. స్పీకర్ లేదా (ఆయన లేనప్పుడు) డిప్యూటి స్పీకర్ అటువంటి ఉమ్మడి సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. ప్రతిష్టంభన మెజారిటీ ఓటుతో తొలిగిపోతుంది.

చివరకు బిల్లును ఉభయ సభలు ఆమోదించాలి. పిదప అధ్యక్షుడి అంగీకారం కోసం పంపబడును. బిల్లును అధ్యక్షుడు అంగీకరిస్తే అది చట్టంగా మారుతుంది. అయితే అధ్యక్షుడు ఆ బిల్లును పునఃపరిశీలన కొరకు తిరిగి పంపవచ్చును. ఈ సందర్భములో ఆ బిల్లు సవరించబడి లేదా మార్పులేమి చేయకుండా అధ్యక్షునికి పంపబడినచో, ఆ బిల్లుకు రాష్ట్రపతి ఖచ్చితముగా అంగీకారము తెలుపవలెను.

పార్లమెంటుచే ఆమోదించబడిన ప్రైవేట్ సభ్యుల బిల్లులు

	శీర్షిక	Mp'ల పేరు	సభ	ఆమోదం తేది
1	ముస్లింల వక్ఫ్ బిల్లు 1952	సయ్యద్ మహమ్మద్ అహ్మద్ కాజ్మీ	లోక్‌సభ	21.05.1954
2	ఇండియన్ రిజిస్ట్రేషన్ బిల్లు (సవరణ) 1955	ఎస్.సి. సమంత	లోక్‌సభ	06.04.1956
3	పార్లమెంటరీ కార్యకలాపాల (ప్రొటెక్షన్ ఆఫ్ పబ్లికేషన్)బిల్లు, 1956	ఫిరోజ్‌గాంధీ	లోక్‌సభ	26.05.1956
4	కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సవరణ) బిల్లు, 1953.	రఘునాథ్‌సింగ్	లోక్‌సభ	01.09.1956
5	మహిళలు మరియు శిశువుల సంస్థాపనం (లైసెన్సింగ్) బిల్లు, 1954	కామ్రేడు మతిషా	లోక్‌సభ	30.12.1956
6	కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సవరణ) బిల్లు, 1964	సుభద్రాజోషి	లోక్‌సభ	26.12.1960
7	పార్లమెంటు సభ్యుల జీతభత్యాల (సవరణ) బిల్లు, 1957	రఘునాథ్ సింగ్	లోక్‌సభ	29.09.1964
8	హిందూ వివాహ (సవరణ) బిల్లు, 1968	దివాన్‌చంద్‌శర్మ	లోక్‌సభ	20.12.1964
9	సుప్రీం కోర్టు (ఎన్‌లార్జ్‌మెంట్ ఆఫ్ క్రిమినల్ అప్పీలేట్ జ్యురిస్‌డిక్షన్) బిల్లు, 1968	ఆనంద్ నరేన్ ముల్లా	లోక్‌సభ	09.08.1970
10	ప్రాచీన, చారిత్రక చిహ్నాలు మరియు పురావస్తు ప్రదేశాలు (డిక్లరేషన్ ఆఫ్ నేషనల్ ఇంపార్టన్స్) బిల్లు, 1954.	డా॥ రఘువీర్ సింగ్	రాజ్యసభ	15.12.1956
11	హిందు వివాహ (సవరణ) బిల్లు, 1954	డా॥ సీతా పరమానంద్	రాజ్యసభ	20.12.1956
12	ఆర్ఫనేజస్ అండ్ అదర్ ఛారిటబుల్ హోమ్స్ (పర్యవేక్షణ మరియు నియంత్రణ) బిల్లు, 1960.	కైలాస్ బిహారిలాల్	రాజ్యసభ	09.04.1960
13	మెరైన్ ఇన్సూరెన్స్ బిల్లు, 1960.	ఎం.పి. భార్గవ	రాజ్యసభ	18.04.1963
14	ఇండియన్ పీనల్ కోడ్ (సవరణ) బిల్లు, 1963.	దివాన్ చమన్‌లాల్	రాజ్యసభ	07.09.1969

గత చివరి మూడు లోక్‌సభ సమావేశాల్లో ప్రవేశపెట్టిన మరియు చర్చించిన ప్రైవేటు సభ్యుల బిల్లులు

	ప్రవేశపెట్టినవి	చర్చించినవి
13వ లోక్‌సభ	343	17
14వ లోక్‌సభ	328	14
15వ లోక్‌సభ	372	14

16వ లోక్‌సభ యందు 206 ప్రైవేటు సభ్యుల బిల్లులు ప్రవేశపెట్టబడగా, అందులో 6 బిల్లులపై మాత్రమే చర్చలు జరిగాయి.



12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 28 06-05-2022 12:35:48

ప్రైవేట్ సభ్యుల బిల్లులు

పదవిలోలేని వేరే సభ్యుడు బిల్లును ప్రవేశపెడితే, దానిని ప్రైవేట్ సభ్యుల బిల్లు అంటారు. ఈ బిల్లును పాలక మరియు ప్రతిపక్ష పార్టీ పార్లమెంటు సభ్యులు ప్రవేశపెట్టవచ్చు. ప్రైవేట్ సభ్యుల బిల్లు అనేది క్యాబినెట్ మరియు కార్యనిర్వాహక సభ్యులుకాని వారు ప్రతిపాదించు బిల్లు. ప్రైవేట్ సభ్యుల బిల్లు వివాదములు ప్రత్యామ్నాయ శుక్రవారాలలో మధ్యాహ్నం 2 గం॥ల నుండి 6 గం॥ల వరకు జరుగును.

ఈ బిల్లును ప్రవేశపెట్టుటకు ఒక నెలకు ముందుగా నోటీసు ఇవ్వడం అవసరం: ప్రైవేట్ సభ్యుల బిల్లు తిరస్కరించబడినప్పుడు ఇది ప్రభుత్వ వ్యవస్థపై ఎటువంటి ప్రభావం చూపదు. ఇప్పటి వరకు పార్లమెంటు 14 ప్రైవేట్ సభ్యుల బిల్లులను మాత్రమే ఆమోదించింది. చివరగా 1970లో ప్రైవేటు బిల్లు ఆమోదించబడింది. ఆమోదించిన ఈ బిల్లులో ఎక్కువ భాగం చదవబడడం,చర్చించబడడం మరియు కొట్టి వేయబడుట లేదు. రాజ్యాంగ సవరణ కోరు బిల్లులు కూడా ప్రైవేటు సభ్యుల బిల్లులుగా స్వీకరించబడవచ్చును. కానీ, ద్రవ్య బిల్లులను ప్రైవేటు సభ్యుల బిల్లుగా ప్రవేశపెట్టలేము.

లింగమార్పిడి వ్యక్తుల హక్కుల బిల్లు, 2014 (The Rights of Transgender Persons Bill, 2014)

- లోక్‌సభలో ప్రతి శుక్రవారం చివరి రెండున్నర గంటలు, రాజ్యసభలో ప్రతి ప్రత్యామ్నాయ శుక్రవారం రెండున్నర గంటలు ఉదా॥కు 2.30 నుండి 5.00 గం॥ల వరకు ప్రైవేట్ సభ్యుల బిల్లుల కోసం సమయం కేటాయించబడుతుంది.
- ప్రైవేట్ సభ్యుల బిల్లును చివరిసారిగా 1970లో ఉభయ సభలు ఆమోదించాయి.
- ఇప్పటి వరకు 14 ప్రైవేట్ సభ్యుల బిల్లులను మాత్రమే పార్లమెంటు ఆమోదించింది.

- **లింగ మార్పిడి వ్యక్తుల హక్కుల బిల్లు, 2014:** లింగ మార్పిడి వ్యక్తుల హక్కుల బిల్లు 2014, తమిళనాడు M.P. తిరుచ్చి శివాచే ప్రవేశపెట్టబడిన ప్రైవేటు సభ్యుల బిల్లు. ఇది భారతదేశంలో లింగమార్పిడి ప్రజలు ఎదుర్కొంటున్న వివక్షను అంతం చేయడానికి ప్రవేశపెట్టబడినది. ఈ బిల్లును రాజ్యసభ ఏప్రిల్ 24, 2015న ఆమోదించింది. ఈ బిల్లు 26, ఫిబ్రవరి 2016న లోక్‌సభలో ప్రవేశపెట్టబడింది. ఈ బిల్లు చారిత్రాత్మకంగా పరిగణించబడుతుంది. ఇది 36 సంవత్సరాలలో ఉభయ సభలు ఏకగ్రీవంగా మరియు 45 సంవత్సరాలలో రాజ్యసభ ఆమోదించిన మొదటి ప్రైవేటు సభ్యుల బిల్లు.

2.4 శాసనశాఖ యొక్క అధికారాల పంపిణీ : (Distribution of powers of the legislature)

భారత రాజ్యాంగములోని ఏడవ షెడ్యూల్‌లో కేంద్ర మరియు రాష్ట్రాల శాసన అధికారాలు మరియు విధులు స్పష్టంగా ప్రస్తావించబడినవి. ఇందులో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వముల శాశ్వత అధికారాలు స్పష్టంగా నిర్వచించబడినవి. ఈ అధికారములు మూడు రకములుగా వర్గీకరించబడినవి.

1. కేంద్ర జాబితా 2. రాష్ట్ర జాబితా 3. ఉమ్మడి జాబితా

కేంద్ర జాబితాలో గల శాఖల పాలనా చట్టాలు చేయడానికి మరియు ఉన్న చట్టాలను మార్చడానికి పార్లమెంటుకు ప్రత్యేక అధికారం ఉంది. రాష్ట్ర జాబితాలో పేర్కొన్న విషయాలపై రాష్ట్ర శాసనసభకు ప్రత్యేక అధికారం ఉంది. ఉమ్మడి జాబితాలో పేర్కొన్న విషయాలపై కేంద్ర మరియు రాష్ట్రాల మధ్య వైరుధ్యాలు ఉంటే, కేంద్రం అధికారమే చెల్లుబాటు అవుతుంది.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 29 06-05-2022 12:35:48

సాధారణ బిల్లు మరియు ద్రవ్యబిల్లు మధ్య వ్యత్యాసాన్ని సూచించే పట్టిక		
వ.సంఖ్య	సాధారణ బిల్లు	ద్రవ్య బిల్లు
1	ఈ బిల్లును లోక్‌సభలో లేదా రాజ్యసభలో ప్రవేశపెట్టవచ్చు.	ఈ బిల్లును లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెట్టవచ్చు.
2	ఈ బిల్లును మంత్రి లేదా ప్రైవేట్ సభ్యుడు పరిచయం చేయవచ్చు.	ఈ బిల్లును మంత్రి ద్వారా మాత్రమే పరిచయం చేయవచ్చు.
3	ఈ బిల్లును అధ్యక్షుడి సిఫార్సు లేకుండా ప్రవేశ పెట్టవచ్చును.	ఈ బిల్లును అధ్యక్షుడి సిపారసుపై మాత్రమే ప్రవేశ పెట్టవచ్చు.
4	ఈ బిల్లును రాజ్యసభ సవరించవచ్చు లేదా తిరస్కరించవచ్చు.	ఈ బిల్లును రాజ్యసభ సవరించదు మరియు తిరస్కరించదు. రాజ్యసభ ఈ బిల్లును సవరించి లేదా ఎటువంటి సవరణలు చేయకుండా తిరిగి పంపవచ్చును. దానిని లోక్‌సభ ఆమోదించవచ్చును లేదా తిరస్కరించవచ్చును.
5	ఏ నిర్ణయం తీసుకోకుండా రాజ్యసభ గరిష్టంగా 6 నెలలు ఈ బిల్లును తన దగ్గర ఉంచుకొనవచ్చును.	ఈ బిల్లును రాజ్యసభ గరిష్టంగా 14 రోజులు మాత్రమే అదుపులోకి తీసుకోవచ్చును.
6	ఈ బిల్లు లోక్‌సభ నుండి వచ్చినను దానికి స్పీకర్ యొక్క ధృవీకరణ అవసరం లేదు.	ఈ బిల్లును రాజ్యసభకు పంపినపుడు స్పీకర్ యొక్క ధృవీకరణ అవసరం.
7	ఈ బిల్లు ఉభయ సభల ఆమోదిం పొందిన తరువాత మాత్రమే అధ్యక్షుడి అనుమతి కోసం పంపబడుతుంది. రెండు సభల మధ్య విబేధాల కారణంగా ప్రతిష్టంభన జరిగితే, ఉభయ సభలను ఉమ్మడిగా కూర్చోబెట్టి, ప్రతిష్టంభనను పరిష్కరించడానికి రాష్ట్రపతి పిలుపునిచ్చును.	ఈ బిల్లును లోక్‌సభ మాత్రమే ఆమోదించవలసినప్పటికీ అధ్యక్షుడి అనుమతి కోసం పంపబడుతుంది. రెండు సభల మధ్య ఎలాంటి విభేదాలు వచ్చే అవకాశం లేదు. అందువల్ల ఈ విషయంలో ఉభయ సభలను ఉమ్మడిగా సమావేశపరచవలసిన నిబంధన లేదు.
8	లోక్‌సభలో ఈ తీర్మానము ఓడిపోతే ప్రభుత్వము రాజీనామా చేయవలసివచ్చును.	లోక్‌సభలో ఈ తీర్మానము ఓడిపోతే, ప్రభుత్వ రాజీనామాకు దారి తీస్తుంది.
9	దీనిని అధ్యక్షుడు తిరస్కరించవచ్చు, ఆమోదించవచ్చు లేదా పునఃపరిశీలన కోసం తిప్పి పంపవచ్చు.	ఈ బిల్లును అధ్యక్షుడు తిరస్కరించవచ్చు లేదా ఆమోదించవచ్చు. కానీ, పునఃపరిశీలన కోసం తిరిగి పంపించలేరు.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 30 06-05-2022 12:35:48

అధికారాల జాబితా					
కేంద్ర జాబితా		**రాష్ట్ర జాబితా**		**ఉమ్మడి జాబితా**	
1.	రక్షణ	1.	వ్యవసాయం	1.	విద్య
2.	అణు శక్తి	2.	రక్షకభట శాఖ	2.	వ్యవసాయ భూమి కాకుండా ఇతర ఆస్తుల బదిలీ
3.	విదేశీ వ్యవహారాలు	3.	చెఱశాల	3.	అడవులు
4.	యుద్ధం మరియు శాంతి ఒడంబడికలు	4.	స్థానిక ప్రభుత్వము	4.	వర్తక సంఘములు
5.	బ్యాంకింగ్ సేవలు	5.	ఆరోగ్య సేవలు	5.	కల్తీ
6.	రైల్వేలు	6.	భూమి	6.	దత్తత మరియు వారసత్వం
7.	తంతి మరియు తపాలా	7.	మద్యం		
8.	వాయు రవాణా	8.	వర్తకం మరియు వాణిజ్యం		
9.	నౌకాశ్రయములు	9.	పశువులు, పశుసంవర్ధనము		
10.	విదేశీ వాణిజ్యం	10.	రాష్ట్ర ప్రజాసేవలు		
11.	ద్రవ్యం మరియు నాణెములు				

కృత్యము - విమర్శనాత్మక చర్చ

లోక్‌సభ సభ్యులకు మంచి జీతభత్యములు మరియు సౌకర్యములు కల్పించబడినవి. కానీ, ప్రజాసేవలో వారి భాగస్వామ్యం తక్కువగా ఉన్నది: పౌరుల నివేదిక.



- '2010 – 12 లోక్‌సభలో 227 సమావేశములో 852 గంటలు కార్యాలయ పనులు జరిగినవి. దీని ప్రకారం ఒక రోజుకు సగటున 4 గంటల కన్నా తక్కువ.
- 2013వ సం॥లో 'పాలన మరియు అభివృద్ధి'పై జాతీయ సాంఘిక నిఘా సంస్థ నివేదికను సమర్పించినది. ఆ నివేదిక "భారత పార్లమెంటు సభ్యులు ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమ పారితోషికం తీసుకొనే శాసనసభ్యులలో ఒకరు. కానీ లోక్‌సభలో శాసన కార్యకలాపాలలో వెనుకబడి ఉన్నారు" అని పేర్కొనినది.
- "సింగపూర్, జపాన్ మరియు ఇటలీలోని లోక్‌సభ సభ్యుల చెల్లింపు మరియు ప్రోత్సాహకాల విలువ కంటే భారతీయ లోక్‌సభ సభ్యులు ఎక్కువగా పొందుతున్నారు. ఇది పాకిస్తాన్ లోక్‌సభ సభ్యులు పొందు జీతభత్యాల కంటే నాలుగున్నర రెట్లు ఎక్కువ మరియు దేశ తలసరి ఆదాయం కంటే 68 రెట్లు ఎక్కువ.
- పార్లమెంటు సభ్యుల తక్కువ ఉత్పాదికతను ఎత్తి చూపిస్తూ, 2010–12 లో జరిగిన మొమ్మిది సెషన్లలలో లోక్‌సభ 227 సమావేశాలలో 852 గంటలలో రోజుకు సగటున నాలుగు గంటల కన్నా తక్కువ పనిచేస్తున్నట్లు ఈ నివేదిక పేర్కొనినది. ఇది రోజుకు 6 గంటల షెడ్యూల్‌లో మూడింట రెండు వంతుల కన్నా తక్కువ. ఈ ప్రక్రియలో అంతరాయాలు మరియు బలవంతంగా వాయిదా వేయడంలో సుమారు 577 గంటలు వృథా అయినవి.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 31 06-05-2022 12:35:48

ఆధారం: ది హిందు - 23.12.2013

కృత్యము : ఈ కనెక్షన్ జాబితాలో పార్లమెంటు సభ్యుల (MP) పనితీరును అంచనా వేయడానికి వేర్వేరు పారామితులను జాబితా చేయండి?

2.5. రాజ్యాంగ చట్టముల సవరణ ప్రక్రియ మరియు విధానం: (Amendment Process and Procedure)

భారత రాజ్యాంగము మారుతున్న పరిస్థితులు మరియు అవసరములకు అనువైనదిగా ఉండునట్లు, అదేసమయమున ప్రాథమిక సూత్రములు మారకుండా ఉండు ఒక ప్రత్యేకమైన లక్షణమును కలిగియున్నది. ఆర్టికల్ 368 రాజ్యాంగ సవరణకు సంబంధించినది. ఈ సవరణ ప్రక్రియను చేయుటకు పార్లమెంటుకు పూర్తి అధికారం ఉంది. రాజ్యాంగ సవరణకు సంబంధించిన విధానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. పార్లమెంటు వివిధ మార్పులు మరియు చేర్పులు ద్వారా రాజ్యాంగాన్ని సవరించవచ్చు లేదా ఈ ప్రకరణలో పేర్కొన్న విధానానికి అనుగుణంగా ఈ రాజ్యాంగంలోని ఏదైనా నిబంధనను రద్దు చేయవచ్చు.
2. పార్లమెంటు ఉభయ సభలలో బిల్లును ప్రవేశ పెట్టడం ద్వారా ఈ రాజ్యాంగ సవరణ ప్రక్రియను ప్రారంభించవచ్చు, ప్రతి సభలో బిల్లును సభ మొత్తం సభ్యత్వంలో 50% కంటే ఎక్కువ భాగం ఆదరించినపుడు మరియు ఓటు వేసిన సభ్యులలో మూడింట రెండు వంతుల కంటే తక్కువకాని మెజారిటీ ద్వారా ఆమోదించినప్పుడు, ఆ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కొరకు పంపబడును.
3. ప్రతి సభ, ప్రత్యేక మెజారిటీతో బిల్లును ఆమోదించాలి. ఇది సభ మొత్తం సభ్యత్వంలో 50% కంటే ఎక్కువ ఉండాలి. సభా సభ్యులలో మూడింట రెండువంతుల మంది మెజారిటీ ఉండాలి. ప్రతి సభ విడిగా బిల్లును ఆమోదించాలి. సవరణకు సంబంధించిన సమస్యలపై రెండు సభల మధ్య విభేదాలు ఏర్పడితే, రెండు సభలు ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించడానికి నిబంధన లేదు. ఈ బిల్లు రాజ్యాంగంలోని సమాఖ్య నిబంధనలను సవరించడానికి ప్రయత్నిస్తే, అది సగం రాష్ట్రాల శాసనసభల ప్రత్యేక మెజారిటీతో ఆమోదించబడాలి.
4. పార్లమెంటు ఉభయసభలు నియమముల ప్రకారం ఆమోదించిన తరువాత మరియు అవసరమైన చోట రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన పిదప బిల్లు ఆమోదం కోసం అధ్యక్షుడికి పంపబడుతుంది. అధ్యక్షుడు బిల్లుకు అంగీకారం తెలిపినచో బిల్లు ఒక రాజ్యాంగ సవరణ చట్టం అవుతుంది. (చట్టం యొక్క నిబంధనలకు అనుగుణంగా రాజ్యాంగం సవరించబడుతుంది.)

రాజ్యాంగ సవరణల రకాలు: (Types of Amendment)

రాజ్యాంగాన్ని మూడు విధాలుగా సవరించవచ్చు.

1. పార్లమెంటులో సాధారణ మెజారిటీ ద్వారా
2. పార్లమెంటులో ప్రత్యేక మెజారిటీ ద్వారా
3. లోక్‌సభలో ప్రత్యేక మెజారిటీ మరియు సగం రాష్ట్ర శాసనసభల ఆమోదం ద్వారా

1. పార్లమెంటులో సాధారణ మెజారిటీ ద్వారా: (Simple Majority of Parliament):

ఆర్టికల్ 368 ప్రకారం, రాజ్యాంగములోని అనేక నిబంధనలను పార్లమెంటు ఉభయ సభల మెజారిటీ ద్వారా సవరించవచ్చు.

- క్రొత్త రాష్ట్రాలను అనుమతించడం, క్రొత్త రాష్ట్రాల ఏర్పాటు మరియు ప్రస్తుత రాష్ట్రాల సరిహద్దులను మార్చడం లేదా వాటి పేర్లను మార్చడం.
- రాష్ట్రాల్లో శాసన మండలని రద్దు చేయడం లేదా సృష్టించడం.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 32 06-05-2022 12:35:49

- భారత రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్, స్పీకర్, న్యాయమూర్తులు మొదలగువారికి రాజ్యాంగములోని రెండవ షెడ్యూల్‌లో పేర్కొనబడిన జీతభత్యములు మరియు ప్రత్యేక సౌకర్యములను నిర్ణయించుట.
- పార్లమెంటులో కనిష్ట సభ్యుల సంఖ్యను నిర్ణయించడం.
- పార్లమెంటు సభ్యుల జీతభత్యాలు నిర్ణయించడం.
- పార్లమెంటు విధి విధానాలను నిర్ణయించడం.
- పార్లమెంటు సభ్యులు మరియు దాని కమిటీల మరియు సభ్యుల ప్రత్యేక హక్కులు.
- పార్లమెంటులో ఆంగ్లభాష వాడకం.
- సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య.
- సుప్రీంకోర్టు అధికార పరిధిని మరింత విస్తరించడం.
- కార్యాలయాల భాషల వాడకం.
- పౌరసత్వ సముపార్జన మరియు రద్దు
- పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభల ఎన్నికలు.
- నియోజక వర్గాల పరిమితి
- కేంద్ర పాలిత ప్రాంతాలు
- 5 వ షెడ్యూల్ – షెడ్యూల్డ్ ప్రాంతాలు మరియు షెడ్యూల్డ్ తెగల పరిపాలన
- 6 వ షెడ్యూల్ – గిరిజన ప్రాంతాల పరిపాలన

పార్లమెంటు ప్రత్యేక మెజారిటీ ద్వారా (By Special Majority of Parliament):

రాజ్యాంగంలోని మెజారిటీ నిబంధనలను పార్లమెంటు యొక్క ప్రత్యేక మెజారిటీతో సవరించాల్సిన అవసరం ఉంది. ఆ మెజారిటీ 50% కంటే ఎక్కువ ఉండవలెను. ప్రతి సభ మొత్తం సభ్యత్వం మరియు ప్రతి సభ సభ్యులలో మూడింట రెండు వంతుల మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనాలి. సభ మొత్తం సభ్యత్వం యొక్క వ్యక్తీకరణకు సభ్యుల ఖాళీలకు, గైర్హాజరుకు సంబంధం లేదు. బిల్లు యొక్క మూడవ పఠన దశలో ఓటు వేయడానికి మాత్రమే ప్రత్యేక మెజారిటీ అవసరం.

(i) ప్రాథమిక హక్కులు (ii) రాష్ట్ర విధానం యొక్క నిర్దేశక సూత్రాలు మరియు (iii) మొదటి మరియు మూడవ వర్గాల పరిధిలోకి రాని అన్ని ఇతర నిబంధనలను సవరించుటకు పైన పేర్కొనబడిన పద్ధతిని పాటించవలెను.

పార్లమెంటు ప్రత్యేక మెజారిటీ ద్వారా సవరణలు మరియు రాష్ట్రాల సమ్మతి (Amendments by Special Majority of Parliament and Consent of States):

పౌరసత్వపు సమాఖ్య నిర్మాణానికి సంబంధించిన రాజ్యాంగములోని ప్రాథమిక నిర్మాణాలను పార్లమెంటు ప్రత్యేక మెజారిటీ ద్వారా సవరించవచ్చు మరియు సగం రాష్ట్ర శాసనసభల సమ్మతితో సాధారణ మెజారిటీతో సవరించవచ్చు, బిల్లుకు రాష్ట్రాలు తమ సమ్మతిని తెలుపుటకు కాల పరిమితి లేదు. ఈ పద్ధతిలో క్రింది నిబంధనలను సవరించవచ్చు.

- అధ్యక్షుడి ఎన్నిక మరియు దాని పద్ధతి
- కేంద్ర మరియు రాష్ట్రముల యొక్క కార్యనిర్వాహక అధికార పరిధి విస్తరణ.
- సుప్రీంకోర్టు మరియు హైకోర్టులు.
- కేంద్ర మరియు రాష్ట్రాల మధ్య శాసన అధికారాల పంపిణీ.
- ఏడవ షెడ్యూల్‌లోని జాబితాలో ఏదైనా.
- పార్లమెంటులో రాష్ట్రాల ప్రాతినిధ్యం.
- రాజ్యాంగం మరియు దాని విధానాన్ని సవరించు పార్లమెంటు అధికారం (ఆర్టికల్ 368).

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 33 06-05-2022 12:35:49

2.6. రాష్ట్ర శాసనశాఖ: నిర్మాణం, అధికారాలు మరియు విధులు (State Legislature: Structure, Powers and Functions)



రాష్ట్ర శాసనశాఖ నిర్మాణం : (Structure of State Legislature)

రాజ్యాంగపు ఉమ్మడి పరిపాలనా నిర్మాణ క్రమంలో రాష్ట్రములు రెండవ మెట్టులో ఉన్నవి. జమ్మూ కాశ్మీర్ మినహా అన్ని రాష్ట్రాల పరిపాలన యొక్క నిబంధనలు రాజ్యాంగములోని VI వ భాగములో సూచించబడినవి. 152 నుండి 237 వరకు గల ప్రకరణలు రాష్ట్ర శాసనశాఖ విషయాలపై సమగ్రంగా ప్రస్తావించుచున్నవి. శాసనసభను మాత్రమే సభగా కలిగి ఉన్న రాష్ట్ర శాసనసభను ఏక సభగా పిలుస్తారు. అధికారాలు మరియు విధులు చాలా వరకు కేంద్ర శాసనసభ మాదిరిగానే ఉంటుంది. శాసనసభ యొక్క ద్విసభ వ్యవస్థలో శాసనసభ మరియు శాసనమండలి ఉంటాయి.

గవర్నరు : (The Governor)

రాష్ట్ర కార్యనిర్వాహక రాజ్యాంగ అధిపతిగా గవర్నరు ఉండాలి. మరియు రాష్ట్ర కార్యనిర్వాహక అధికారం గవర్నరుకు ఇవ్వబడుతుంది. రాష్ట్రంలోని అన్ని కార్యనిర్వాహక చర్యలు గవర్నర్ పేరిట తీసుకోవాలి. రాష్ట్ర గవర్నరును రాష్ట్రపతి నియమించాలి. గవర్నరు 5 సంవత్సరాల కాలానికి నియమించబడతారు లేదా రాష్ట్రపతి ఇష్టం ఉన్నంతవరుకు లేదా అతని వారసుడు తన కార్యాలయంలోకి ప్రవేశించే వరకు పదవిలో ఉండగలరు. గవర్నర్ నియామకానికి అర్హత ఏమిటంటే, అతను/ఆమె తప్పక భారత పౌరునిగా ఉండవలెను. 35 ఏళ్ళు నిండి ఉండవలెను. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ సంస్థల నుండి ఆదాయం పొందు ఎట్టి సంస్థలను కలిగియుండరాదు. గవర్నరును ఒకటి కంటే ఎక్కువ సార్లు నియమించవచ్చు. ఒక గవర్నర్‌ను రెండు రాష్ట్రాలకు అత్యవసర పరిస్థితులలో లేదా పరివర్తన ఏర్పాట్లలో పదవిలో ఉంచవచ్చు.

2.7 ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రుల మండలి: (Council of Ministers headed by the Chief Minister)

ముఖ్యమంత్రి స్థానం : (Position of the Chief Minister)

ముఖ్యమంత్రి మంత్రివర్గం మరియు మంత్రుల మండలి అధిపతి. అతను రాష్ట్రానికి నిజమైన కార్యనిర్వాహక అధిపతి. భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 164 (1) ప్రకారము రాష్ట్ర ముఖ్యమంత్రిని రాష్ట్ర గవర్నరు నియమించాలి.

ముఖ్యమంత్రి యొక్క అధికారాలు మరియు విధులు: (Powers and functions of the Chief Minister)

రాష్ట్రానికి నిజమైన కార్యనిర్వాహక అధిపతిగా ముఖ్యమంత్రి విస్తృత అధికారాలను పొందుతారు, అనేక విధులను నిర్వహిస్తారు.

ముఖ్యమంత్రి యొక్క ముఖ్యమైన అధికారాలు మరియు విధులు:

i) మంత్రుల మండలి అధిపతిగా మంత్రిత్వశాఖ తయారీలో ముఖ్యమంత్రికి అధికారాలు ఉన్నాయి. అతను మంత్రుల నియామకాన్ని సిఫారసు చేయవచ్చు. వారిని కేబినెట్ మంత్రులు లేదా రాష్ట్ర మంత్రులు లేదా ఉపమంత్రులుగా నియమించవచ్చు. అతను మంత్రుల శాఖలను మార్చగలడు, మంత్రులను తొలగించాలని ఆయన సిఫారసు చేయవచ్చు.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 34 06-05-2022 12:35:49

ii) అతను మంత్రి వర్గ సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు మరియు ప్రభుత్వ ప్రధాన విధాన నిర్ణయాలు తీసుకుంటాడు.

iii) అతను మంత్రిమండలి మరియు గవర్నరు మధ్య సంధానకర్తగా పనిచేస్తాడు. పరిపాలనా మరియు శాసనసభ ప్రతిపాదనలకు సంబంధించిన మంత్రి వర్గంలోని అన్ని నిర్ణయాలను ఆయన గవర్నరుకు తెలియజేస్తాడు.

iv) శాసనసభ ముందు ఉంచాల్సిన అన్ని బిల్లులు, తీర్మానం మొదలైన వాటిని పరిశీలిస్తారు.

v) రాజ్యాంగ నిబంధనల ప్రకారం, అన్ని ప్రధాన నియామకాలు గవర్నరు చేత చేయబడినప్పటికి ఆచరణలో అటువంటి నియామాకాలన్నీ ముఖ్యమంత్రి సలహా మేరకు జరుగుతాయి.

రాష్ట్ర మంత్రిమండలి (State Council of Ministers)

పరిచయం

భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 163 (1) ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రిమండలి గవర్నర్‌కు సలహా అందించునని ప్రస్తావించుచున్నది. కానీ, రాజ్యాంగ విధుల ప్రకారం, అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు గవర్నర్ ప్రత్యక్షంగా పరిపాలన ఏర్పరచవచ్చు.

కేంద్ర మంత్రిమండలి ఏర్పడినట్లే రాష్ట్ర మంత్రిమండలి ఏర్పడుతుంది. శాసనసభలో మెజారిటీ పార్టీ లేదా పార్టీల సంకీర్ణ నాయకుడిని గవర్నరు ముఖ్యమంత్రిగా నియమిస్తారు. మంత్రిమండలిలోని ఇతర మంత్రులను గవర్నరు ముఖ్యమంత్రి సలహా మేరకు నియమిస్తారు.

మంత్రిమండలి పదవీకాలం

రాజ్యాంగం ప్రకారం గవర్నర్ ఆమోదం ఉన్నంత వరకు మంత్రిమండలి పదవిలో ఉంటుంది. కానీ, వాస్తవానికి మంత్రిమండలి ముఖ్యమంత్రి ఆమోదంతో పదవిలో ఉంటుంది. ఎందుకంటే గవర్నర్ ముఖ్యమంత్రి సలహా మేరకు పని చేస్తారు. మంత్రిమండలి ముఖ్యమంత్రికి వ్యక్తిగతంగాను శాసనసభకు సమిష్టిగాను బాధ్యత వహిస్తుంది. అనగా మంత్రిమండలి మొత్తానిది ఒకే మాట అని అర్థం.

కృత్యము

- తమిళనాడు ముఖ్యమంత్రుల జాబితాను రూపొందించండి.
- వారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలుపుము.
- మీకు ఇష్టమైన ముఖ్యమంత్రిని గూర్చి కొన్ని వాక్యాలు వ్రాయండి.
- మీ రాష్ట్రంలో, మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలుపుము.

రాష్ట్ర కేబినెట్ (The State Cabinet)

మంత్రిమండలిలో కేబినెట్ మంత్రులు, రాష్ట్రమంత్రులు మరియు ఉపమంత్రులు ఉంటారు. మంత్రిమండలిలో కేబినెట్ మంత్రులు రాష్ట్రమంత్రి వర్గాన్ని ఏర్పాటు చేస్తారు. రాష్ట్ర మంత్రి వర్గం యొక్క కేబినెట్ మంత్రులు సాధారణంగా మంత్రిమండలి యొక్క ప్రముఖ మంత్రులు. దీనికి ముఖ్యమంత్రి నేతృత్వం వహిస్తారు. మంత్రి వర్గం తరపున, కేబినెట్ నిర్ణయాలు తీసుకుంటుంది. అందువల్ల మంత్రులందరూ కేబినెట్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటారు.

2.8 రాష్ట్ర శాసనసభలో గల అధికారులు మరియు కమిటీలు

రాష్ట్ర శాసనసభ సభానాయకుడు (Speaker of the State Legislative Assembly)

సభానాయకుడిని శాసనసభ సభ్యులు ఎన్నుకుంటారు. అతను శాసనసభ సమావేశములకు అధ్యక్షత వహించును. అసెంబ్లీ యొక్క కార్యకలాపాలను క్రమబద్ధంగా నిర్వహించడం, గౌరవప్రదంగా నిర్వహించడం మరియు సభ్యులను ప్రశ్నించడానికి అనుమతించే విషయంలో దాని విధానాన్ని నియంత్రించే బాధ్యతలు మరియు అధికారాలు సభానాయకుడికి ఉన్నాయి. ప్రాముఖ్యత కలిగిన బడ్జెట్ మరియు గ్రాంట్ల విషయాలపై ప్రసంగిస్తారు. రాజ్యాంగంలోని నిబంధనలు, అసెంబ్లీ కార్యకలాపాలలో విధాన నియమాలు, మరియు

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 35 06-05-2022 12:35:49

నిబంధనల ఉల్లంఘన ఉన్నప్పుడు సమావేశమును రద్దు చేయుటకు, తిరిగి ప్రారంభించుటకు సభ్యులను సెషన్‌లో పాల్గొనకుండా సస్పెండ్ చేయుటకు సభానాయకుడికి అధికారం ఉంది.

సభను నిర్వహించేటప్పుడు స్పీకర్ సాధారణంగా తటస్థత మరియు నిష్పాక్షికతను కొనసాగించాలి. బిల్లు మరియు తీర్మానాలకు సంబంధించి ఏ నిర్ణయం తీసుకొనలేనపుడు సభానాయకుని ఓటు మరింత ముఖ్యమైనది. సభ్యుల ప్రవర్తనను నియంత్రించడంలో సభానాయకుని నిర్ణయం అంతిమమైనది. అలాంటి విషయాలలో సభానాయకుడు న్యాయపరమైన జోక్యానికి గురికారు. సభానాయకుడు అన్ని కమిటీల అధ్యక్షులను నియమిస్తాడు. వారి పనితీరును పర్యవేక్షిస్తాడు.

ఉప సభానాయకుడు (The Deputy Speaker)

ఉప సభానాయకుడిని అసెంబ్లీ సభ్యులు తమలో నుండి ఎన్నుకుంటారు. సభానాయకుడు లేని సమయంలో విధులు మరియు బాధ్యతలను నిర్వర్తిస్తాడు. సభానాయకుడు లేనప్పుడు అసెంబ్లీకి అధ్యక్షత వహిస్తాడు. ఉప సభానాయకునికి సభలో సభానాయకుడితో సమానంగా అధికారాలు ఉంటాయి. పానెల్‌లో ఉన్న ఏ సభ్యుడైనా సభానాయకుడు మరియు ఉప సభానాయకుడు లేనప్పుడు సభకు అధ్యక్షత వహిస్తాడు.

పార్లమెంటు కమిటీలు (Committees of the Parliament)

పార్లమెంటరీ కమిటీలు రెండు రకాలు. అవి: స్టాండింగ్ కమిటీ మరియు తాత్కాలిక కమిటీలు. మొదటిది శాశ్వతమైనవి. (ప్రతి సంవత్సరం లేదా క్రమానుగతంగా ఏర్పడతాయి) నిరంతర ప్రాతిపదికన పని చేస్తాయి. రెండోది తాత్కాలికమైనది. కేటాయించిన పనిని పూర్తి చేసిన తర్వాత కమిటీ ఉనికిలో ఉండదు.

స్టాండింగ్ కమిటీలు (Standing Committees)

వారు చేసే విధుల స్వభావం ఆధారంగా స్టాండింగ్ కమిటీలును ఆరు వర్గాలుగా వర్గీకరించవచ్చు.

1. ఆర్థిక కమిటీలు (Financial Committees)

అ) పబ్లిక్ అకౌంట్స్ కమిటీ

ఆ) అంచనాల కమిటీ

ఇ) ప్రజా సంస్థల కమిటీ

2. శాఖ సంబంధిత స్టాండింగ్ కమిటీలు (24) [Departmental Standing Committees (24)]

3. విచారణ కమిటీలు (Committees to Inquire)

అ) పిటిషన్ల కమిటీ

ఆ) హక్కుల కమిటీ

ఇ) విలువల కమిటీ

4. పర్యవేక్షణ మరియు నియంత్రణ కమిటీలు (Committees to Scrutinise and Control)

అ) ప్రభుత్వ హామీలకైన కమిటీ

ఆ) సబార్డినేట్ చట్టములకైన కమిటీ

ఇ) జాబితాలో ఉంచిన పత్రాలకైన కమిటీ

ఈ) ఎస్సీ, ఎస్టీ సంక్షేమాల కమిటీ

ఉ) మహిళల సాధికారత కమిటీ

ఊ) ఆదాయము పొందుపదవులకైన ఉమ్మడి కమిటీ

5. రోజువారీ సభా కార్యకలాపాలకి సంబంధించిన కమిటీలు (Committees Relating to the Day-to-Day Business of the House)

అ) కార్యకలాపాల సలహా కమిటీ

ఆ) ప్రైవేట్ సభ్యుల బిల్లులు మరియు తీర్మానాలపై కమిటీ

ఇ) నియమాల కమిటీ

ఈ) సభా సమావేశాల్లో సభ్యులు లేకపోవడంపై కమిటీ

6. సభ నిర్వహక కమిటీలు లేదా సేవా కమిటీలు. (కమిటీ సభ్యులకు సౌకర్యాలు మరియు సేవలను అందించడానికి సంబంధించినది)

అ) సాధారణ ప్రయోజనాల కమిటీ

ఆ) సభ కమిటీ

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 36 06-05-2022 12:35:49

ఇ) గ్రంథాలయ కమిటీ

ఈ) సభ్యుల జీతభత్యాలపై ఉమ్మడి కమిటీ

తాత్కాలిక కమిటీ (Ad Hoc Committee)
తాత్కాలిక కమిటీని రెండు విభాగాలుగా విభజించవచ్చు. అనగా, విచారణ కమిటీ మరియు సలహా కమిటీ.

అంచనాల కమిటీ (Committee on Estimates)
ఆర్థిక సంబంధిత విధాన సమస్యలు మరియు ప్రత్యామ్నాయ విధానాలు, పరిపాలనా సంస్కరణ రాష్ట్రాలలో మరియు వెలుపల పర్యటనలు చేపట్టడం, అమలులో ఉన్న వివిధ పథకాలను అధ్యయనం చేయడానికి సంబంధించిన విషయాలపై ఎగ్జామినర్ మరియు ఎస్టిమేటర్‌కు సిఫారసులను సూచించడం కమిటీ యొక్క ప్రధాన బాధ్యత.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (Committee on Public Accounts)

కమిటీ యొక్క ముఖ్యమైన విధులు లేదా రాష్ట్ర కేటాయింపు ఖాతాలను మరియు భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ యొక్క నివేదికను పరిశీలించడం. సేవలు లేదా ప్రయోజనాలకు వర్తించే ఖాతాలలో చూపిన ద్రవ్య పంపణీపై రాబడి రశీదులను కూడా వారు పరిశీలిస్తారు మరియు వసూలు చేస్తారు.

ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ (Committee on Public Undertakings)

ప్రభుత్వ రంగ సంస్థల ఆడిట్ నివేదికలు మరియు ఖాతాలను పరిశీలించడం, ప్రజా సంస్థల స్వయం ప్రతిపత్తి మరియు సామర్థ్యాన్ని పరిశీలించడం ఈ కమిటీ ముఖ్య విధి. ఈ కమిటీ ప్రజా వ్యాపార వ్యవహారాలను, మంచి వ్యాపార సూత్రాలు మరియు వివేకవంతమైన వాణిజ్య పద్ధతులకు అనుగుణంగా ప్రభుత్వ సంస్థల పనితీరు కలదా? అని పరిశీలించును. ఇది భారత ప్రభుత్వ కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ యొక్క నివేదికలను కూడా పరిశీలిస్తుంది. కమిటీ దాని పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల కార్యకలాపాలను పరిశీలిస్తుంది. అధికారులను విచారించి అలాంటి సంస్థలతో అనుసంధానించబడిన సాక్ష్యాలను తీసుకొని సభకు సిఫార్సులు చేస్తుంది.

పదకోశము

- **ఏక శాసనసభ (Unicameral) :** ఒక సభను మాత్రమే కలిగియున్న రాష్ట్ర శాసనసభను ఏక శాసనసభ అని పిలుస్తారు.
- **ద్వి సభ వ్యవస్థ (Bicameral):** శాసనసభ మరియు శాసన మండలిని కలిగియున్న శాసనసభ యొక్క ద్విసభ వ్యవస్థను ద్విసభ వ్యవస్థ అంటారు.
- **సభాకోరం (Quorum of the House):** లోక్‌సభ / రాజ్యసభ సభ్యుల సంఖ్యలో పదోవంతు సభా సమావేశానికి కోరం ఉంటుంది.
- **ముసాయిదా (Bill):** ఒక చట్టం పార్లమెంటులో మొదట 'బిల్లు' రూపంలో ప్రవేశపెట్టబడుతుంది. శాసనసభ పరిశీలించిన పిదప చట్టాన్ని ప్రతిపాదించును.
- **సవరణ (Amendment):** మారుతున్న పరిస్థితులు మరియు అవసరాలకు రాజ్యాంగాన్ని సమకాలీనంగా మార్చడానికి భారత రాజ్యాంగం ఒక ప్రత్యేకమైన నిబంధనను కలిగి ఉంది. కానీ, సిద్ధాంతం యొక్క ప్రాథమిక నిర్మాణాన్ని మార్చకూడదు.
- **అభిశంసన (Impeachment):** పార్లమెంటుకు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయమూర్తులను కొన్ని సందర్భాలలో తొలగించడానికి న్యాయపరమైన నిబంధనలు ఉన్నాయి. ఇలాంటి తొలగించే పద్ధతిని అభిశంసన అంటారు.
- **సభ్యులకైన మినహాయింపు (Immunity of the Member):** సభ ఆవరణలో, సభ్యులు ఖైదు నుండి పొందు మినహాయింపు.
- **ఉమ్మడి సమావేశం (Joint Session):** కొన్ని శాసనశాఖ చర్చలపై రెండు సభల మధ్య ఒక ప్రత్యేక సందర్భం లేదా విబేధాలు సంభవించినప్పుడు, అసమ్మతిని

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 37 06-05-2022 12:35:49

పరిష్కరించడానికి పార్లమెంట్ ఉమ్మడి సమావేశానికి స్పీకర్ అధ్యక్షత వహిస్తాడు.

❖ **సెషన్లు (Sessions):** వివిధ ఎజెండాలను చర్చించడానికి మరియు షెడ్యూల్ చేసిన సమావేశంలో బిల్లుల తీర్మానాన్ని ఆమోదించడానికి పార్లమెంటు సమావేశమగుటను 'సెషన్' అంటారు.

❖ **అవిశ్వాసం (No Confidence Motion):** లోక్‌సభ, శాసనసభలోని మెజారిటీ సభ్యుల మద్ధతు మరియు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ప్రభుత్వానికి నాయకత్వం వహించుటకు సభ్యుల విశ్వాసాన్ని పొందే విధానం ఇది. లోక్‌సభ, శాసనసభ విశ్వాసాన్ని ప్రధాని లేదా ముఖ్యమంత్రి కోల్పోతే మొత్తం ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయి, ఎన్నికలను ఎదుర్కోవలసి వస్తుంది.

❖ **ప్రశ్నోత్తరాల సమయం (Question Hour) :** సభ సమావేశమైన మొదటి గంట ప్రశ్నలు అడగటానికి మరియు సమాధానం ఇవ్వటానికి కేటాయించబడుతుంది.

❖ **కోరం (Quorum) :** సభ సమావేశానికి లేదా దాని వ్యవహారాలు, కార్యకలాపాలకు కనీస సభ్యులతో కమిటీ హాజరు కావాలి. సభను సమావేశపరచడానికి మొత్తం సభ్యులలో పదోవంతు ఉండాలి.

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. శాసనశాఖ అనునది _____

అ) చట్టం చేసే అత్యున్నత వ్యవస్థ　　ఆ) హైకోర్టు
ఇ) పార్లమెంటు　　ఈ) లా కమీషన్

2. జాతీయ శాసనసభను ఈ విధంగా పిలుస్తారు

అ) సుప్రీంకోర్టు　　ఆ) హైకోర్టు
ఇ) పార్లమెంటు　　ఈ) శాసనసభ

3. భారతదేశంలో పార్లమెంటు _____ చే నిర్మితమైనది.

అ) రాష్ట్రపతి మరియు ప్రధానమంత్రి
ఆ) రాష్ట్రపతి మరియు రాజ్యసభ
ఇ) రాష్ట్రపతి మరియు లోక్‌సభ
ఈ) రాష్ట్రపతి, లోక్‌సభ మరియు రాజ్యసభ

4. లోక్‌సభ సభ్యులు ప్రత్యక్షంగా _____ చే ఎన్నుకోబడుదురు.

అ) పార్లమెంటరీ నియోజక వర్గ జనాభా
ఆ) రాష్ట్ర శాసనసభ సభ్యుల
ఇ) రాష్ట్రపతిచే ప్రతిపాదించబడతారు
ఈ) ఏదీకాదు

5. సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయమూర్తులను తొలగించే విధానము _____

అ) అభిశంసన　　ఆ) తొలగించడం
ఇ) తాత్కాలిక తొలగింపు　　ఈ) రాజీనామా చేయించడం

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 38　　06-05-2022 12:35:49

6. లోక్‌సభకు అధ్యక్షుడు ఎవరు?

అ) స్పీకరు ఆ) ప్రధానమంత్రి ఇ) రాష్ట్రపతి ఈ) ఉపరాష్ట్రపతి

7. ప్రభుత్వానికి అధిపతి _____

అ) రాష్ట్రపతి ఆ) ప్రధానమంత్రి ఇ) స్పీకరు ఈ) ఉపరాష్ట్రపతి

8. దేశానికి అధిపతి _____

అ) రాష్ట్రపతి ఆ) ప్రధానమంత్రి ఇ) స్పీకరు ఈ) ఉపరాష్ట్రపతి

9. రాజ్యసభ ఎవరి హక్కులు మరియు ప్రయోజనాలను పరిరక్షించే సంస్థ?

అ) పార్లమెంటు సభ్యులు ఆ) రాష్ట్రపతి ఇ) రాష్ట్రాలు ఈ) ఉపరాష్ట్రపతి

10. రాజ్యసభ సభ్యులను _____ ఎన్నుకుంటారు.

అ) ప్రజలు ఆ) రాష్ట్ర శాసనసభ సభ్యులు

ఇ) పార్టీలచే ప్రతిపాదించబడిన వారు ఈ) రాష్ట్రపతి

11. రాజ్యసభకు అధ్యక్షుడు ఎవరు?

అ) రాష్ట్రపతి ఆ) ఉపరాష్ట్రపతి ఇ) ప్రధానమంత్రి ఈ) స్పీకర్

12. పార్లమెంటులో ఎప్పటికి రద్దుకాని శాశ్వత సభ ఏది?

అ) లోక్‌సభ ఆ) రాజ్యసభ ఇ) మంత్రిమండలి ఈ) మంత్రుల సమూహం

13. పార్లమెంటులో ద్రవ్య బిల్లును ఆమోదించే సభ ఏది?

అ) లోక్‌సభ ఆ) రాజ్యసభ ఇ) మంత్రిమండలి ఈ) మంత్రుల సమూహం

14. లోక్‌సభ సభ్యుని కనీస వయస్సు ఎంత?

అ) 25 సంవత్సరములు ఆ) 30 సంవత్సరములు

ఇ) 40 సంవత్సరములు ఈ) 50 సంవత్సరములు

15. కేంద్ర శాసనసభను ఇలా పిలుస్తారు?

అ) ఏక సభ విధానం ఆ) ద్విసభ విధానం

ఇ) నియంతృత్వ విధానం ఈ) ఏదీకాదు

16. రాష్ట్ర గవర్నరు అనగా _____

అ) రాజ్యాంగపరంగా రాష్ట్ర అధిపతి ఆ) ప్రభుత్వ అధిపతి

ఇ) మంత్రిమండలికి అధిపతి ఈ) పార్టీకి అధిపతి

17. రాష్ట్ర ముఖ్యమంత్రి అనగా _____

అ) రాష్ట్రానికి అధిపతి ఆ) ప్రభుత్వ అధిపతి

ఇ) మంత్రిమండలికి అధిపతి ఈ) పార్టీకి అధిపతి

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 39 06-05-2022 12:35:49

18. రాష్ట్ర కార్యనిర్వాహక అధికారాన్ని కలిగియున్నవారు _____

అ) రాష్ట్ర ముఖ్యమంత్రి　　ఆ) ప్రధాన కార్యదర్శి

ఇ) గవర్నరు　　ఈ) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

19. రాష్ట్ర గవర్నరు ఎవరి చేత నియమించబడతారు?

అ) ముఖ్యమంత్రి　　ఆ) రాష్ట్రపతి

ఇ) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి　　ఈ) ప్రధానమంత్రి

II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తముగా జవాబులిమ్ము.

1. ద్విసభ వ్యవస్థ అనగా నేమి?
2. పార్లమెంటులో ఆమోదించబడు బిల్లులు ఏవి?
3. సభా కోరంను నిర్వచింపుము.
4. ద్రవ్య బిల్లును నిర్వచింపుము.
5. ప్రైవేటు సభ్యుల బిల్లును నిర్వచింపుము.
6. పార్లమెంటులోని ఉభయ సభలను సమావేశపరచడానికి గల నిబంధనలు ఏమిటి?

III. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులిమ్ము.

1. రాజ్యాంగములో వివరించిన అధికారాల జాబితా ఏమిటి?
2. రాజ్యాంగ సవరణ చట్టాల రకాలను వివరించండి.
3. లోక్‌సభ సభ్యత్వం పొందటానికి అర్హతలేవి?
4. అసెంబ్లీలో స్పీకర్ పాత్ర ఏమిటి?

IV క్రింది ప్రశ్నలకు వివరణగా జవాబులిమ్ము.

1. కేంద్ర శాసనసభ యొక్క పాత్ర మరియు బాధ్యతలను వివరించండి.
2. లోక్‌సభ అధికారాలు ఏమిటి?
3. పార్లమెంటునందలి చట్టాల తయారీ ప్రక్రియ దశలపై ఒక వ్యాసం రాయండి.
4. రాజ్యాంగ సవరణ చట్టము యొక్క ప్రక్రియ మరియు విధానాన్ని వివరించండి.
5. ముఖ్యమంత్రి యొక్క అధికారాలు మరియు విధులను తెలపండి.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 40　　06-05-2022 12:35:49

పరిశీలనా గ్రంథాలు

- Austin, Granville., "The Indian Constitution: Cornerstone of a Nation" Oxford University Press, New Delhi. 2010
- Bakshi, P.M., "The Constitution of India", Universal Publications, New Delhi, 2005.
- Subhash C. Kashyap, "Concise Encyclopedia of Indian Constitution", Vision Books, 2000.
- Subhash C. Kashyap, "Our Constitution", National Book Trust, New Delhi, 2000
- D. D. Basu, "Introduction to the Constitution of India", New Delhi: Lexis Nexis.2012
- S. Chaube, "The Making and Working of the Indian Constitution", Delhi: National Book Trust. 2009.
- Andrew Heywood (2002), Politics (Second Edition), Palgrave Foundations, New York.

అంతర్జాల కృత్యము

శాసనసభ – సవరణ చట్టములు

ఈ యాప్ మూలముగా భారత రాజ్యాంగ సవరణ చట్టములను గురించి మీరు మరింతగా తెలుసుకొనగలరు.



సోపానములు

సోపానము-1 Play store ని తెరచి CONSTITUTION OF INDIA WITH MCQ ని టైపు చేయుము. లేదా QR సంకేతమును స్కాన్ చేయుము.

సోపానము-2 ఏదైనా ఒక శీర్షికను తాకినచో మీరు ఆర్టికల్ పేజిని చూడవచ్చును. (ఉదా॥ సవరణలు)

సోపానము-3 ఏదైనా ఒక సవరణను (Amendments) తాకినచో దానికి సంబంధించిన ఆర్టికల్ వివరాలు చూడవచ్చును. (101)

అంతర్జాల URL:

https://play.google.com/store/apps/details?id=com.philoid.coi

*పటములు సూచనకు మాత్రమే.

12th_Political Science_Telugu Meduim_Unit_2.indd 41 06-05-2022 12:35:49

అధ్యాయము 3

కార్యనిర్వాహక శాఖ



అభ్యసన లక్ష్యాలు

- దేశ రిపబ్లిక్ స్వరూపాన్ని అర్థం చేసుకోవడం.
- రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతుల రాజ్యాంగ స్థానం గురించి జ్ఞానాన్ని పొందడం.
- రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతుల ఎన్నికల విధానాన్ని అర్థం చేసుకోవడం.
- రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతుల అధికారాలు మరియు విధులను విశ్లేషించడం.
- పార్లమెంటరీ తరహా కార్యనిర్వాహకమును అర్థం చేసుకోవడం.
- రాష్ట్ర కార్యనిర్వాహక లక్షణాలను తెలుసుకోవడం.
- రాష్ట్ర పరిపాలనలో గవర్నర్ పాత్రను అర్థం చేసుకోవడం.
- ముఖ్యమంత్రి పాత్రపై చర్చించడం.

BZO1N

3.1 పరిచయం

రాజ్యరూపం

భారత కార్యనిర్వాహక వర్గం

- భారతదేశ రాష్ట్రపతి
- భారతదేశ ఉపరాష్ట్రపతి
- ప్రధానమంత్రి నేతృత్వంలోని మంత్రిమండలి మరియు మంత్రివర్గం

భారత రాజ్యాంగ పీఠిక భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ప్రకటించింది. ఇంగ్లండులో వంశపారంపర్యంగా రాజు లేదా రాణి నియంతపాలన చేస్తారు. కానీ, భారతదేశంలో ఎన్నికైన అధ్యక్షుడుకి నిర్ణీత పదవీకాలం ఉంటుంది. దేశంలోని శాసనసభ, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థ మరియు సాయుధ దళాలు మొదలగు అన్ని రాజ్యాంగ విభాగాలకు అధ్యక్షుడు (రాష్ట్రపతి) ముఖ్య అధిపతిగా ఉంటాడు. అధ్యక్షుడు వారి విధులను పర్యవేక్షిస్తాడు మరియు ఈ వ్యవస్థలు రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి ఉండడాన్ని నిర్ధారించును. రాష్ట్ర కార్యకలాపాల యొక్క ప్రతి రంగానికి, రాజ్యాంగాన్ని సమర్థించే అధ్యక్షుడు మొత్తం దేశానికి ప్రాతినిధ్యం వహిస్తాడు. రిపబ్లిక్ అధ్యక్షుడు కార్యనిర్వాహక అధికారాలను వినియోగించే అమెరికా అధ్యక్షుడిలా కాకుండా, ఇండియన్ రిపబ్లిక్ అధ్యక్షుడికి ప్రత్యేక కార్యనిర్వాహక బాధ్యతలు లేవు. ఇటువంటి ప్రత్యక్ష మరియు నిజమైన కార్యనిర్వాహక బాధ్యతలు రాజ్యాంగం ద్వారా ప్రధానమంత్రి మరియు కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ నేతృత్వంలోని మంత్రిమండలికి సమిష్టిగా మరియు

12th Political Science Telugu Unit 3.indd 42 10-05-2022 18:12:43

వ్యక్తిగతంగా కేంద్ర శాసనసభకు జవాబుదారీగా ఉంటాయి. అందువల్ల మన రిపబ్లిక్ దేశం అమెరికా కార్యనిర్వాహక రిపబ్లిక్ నుండి భిన్నంగా ఉంటుంది. అక్కడున్నది అధ్యక్ష కార్యనిర్వాహక వ్యవస్థ.

3.2 రాష్ట్రపతి (అధ్యక్షుడు-President)

భారతదేశానికి అధిపతి రాష్ట్రపతి . భారతదేశపు ప్రధమ పౌరుడు అయిన ఇతడు దేశ ఐక్యత, సమగ్రత మరియు సంఘీభావానికి చిహ్నంగా పనిచేస్తాడు.

అధ్యక్షుడి అర్హత మరియు ఎంపిక ప్రకరణ 58 ఈ విధంగా చెపుతుంది.

1. క్రింది అర్హతలు లేని వ్యక్తి రాష్ట్రపతి అభ్యర్థిత్వానికి అనర్హుడు.
   - ❖ భారతీయ పౌరుడిగా ఉండాలి.
   - ❖ 35 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి.
   - ❖ లోక్‌సభ సభ్యుడిగా ఎన్నుకొనుటకు అర్హతను కలిగి ఉండాలి.
2. ఏ రాష్ట్ర ప్రభుత్వం నుండిగాని, స్థానిక ప్రభుత్వం నుండిగాని, ఇతర అధికారం క్రింద పేర్కొన్న ప్రభుత్వ శాఖల నుంచి లాభదాయక వృత్తిని చేపట్టే వ్యక్తి అధ్యక్ష ఎంపికకు అనర్హుడు.

మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 52 భారతదేశమునకు అధ్యక్షుడు ఉండాలని సూచిస్తుంది. ఆర్టికల్ 53 ప్రకారం, యూనియన్ యొక్క కార్యనిర్వాహక అధికారం అధ్యక్షుడికి ఇవ్వబడుతుంది మరియు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఆయన చేత ఉపయోగించబడుతుంది.

ఆర్టికల్ 52 ప్రకారం అధ్యక్ష పదవికి ఎన్నికచేయబడు వ్యక్తి యొక్క అభ్యర్థిత్వాన్ని కనీసం 50 మంది ఓటర్లు అనుమతించాలి మరియు ఎలక్టోరల్ కాలేజీకి చెందిన మరో 50 మంది ఓటర్లు ఆమోదించాలి. ప్రతి అభ్యర్థి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ₹ 15000 సెక్యూరిటీ డిపాజిట్ చేయాలి.

అభ్యర్థి 1/6 ఓట్లను పొందకపోతే ఈ మొత్తం తిరిగి చెల్లించబడదు.

ప్రత్యక్షంగా ప్రజల చేత అధ్యక్షుడు ఎన్నుకోబడడు. ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులచే ఎన్నుకోబడును. అనగా,

- ❖ పార్లమెంటు ఉభయ సభలలో ఎన్నికైన సభ్యులు
- ❖ రాష్ట్రాల శాసనసభలలో ఎన్నికైన సభ్యులు
- ❖ ఢిల్లీ మరియు పాండిచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభలలో ఎన్నికైన సభ్యులు

కృత్యము



రాష్ట్రపతి ఎన్నికలలో ఓటు వేసిన మొత్తము ఓటర్లు సంఖ్య 10,00,000 మరియు ఎన్నికైన అభ్యర్థుల సంఖ్య 1. అయితే, ఎన్నికల కోటాను కనుగొనండి

ఒకే బదలీ ఓటు ద్వారా అనుపాత ప్రాతినిధ్య విధానానికి అనుగుణంగా అధ్యక్షుని ఎన్నికలు జరుగుతాయి మరియు ఓటింగ్ రహస్య బ్యాలెట్ ద్వారా జరుగుతుంది. ఈ వ్యవస్థ విజయవంతమైన అభ్యర్థి సంపూర్ణ మెజారిటీ ఓట్లు ద్వారా గెలుపొందెనని నిర్ధారిస్తుంది.

$$\text{ఎన్నికల కోటా} = \frac{\text{ఎన్నికలలో పోల్ చేసిన మొత్తం చెల్లుబాటు అయ్యే ఓట్ల సంఖ్య}}{\text{మొత్తం ఓటర్ల సంఖ్య}} + 1$$

ఎలక్టోరల్ కాలేజీలోని ప్రతి సభ్యునికి ఒక బ్యాలెట్ పేపర్ మాత్రమే ఇవ్వబడుతుంది. ఓటరు ఓటు వేసేటప్పుడు, అభ్యర్థుల పేర్లకు వ్యతిరేకంగా 1, 2, 3, 4 మొదలైన వాటిని గుర్తించే తన ప్రాధాన్యతను సూచించాలి. దీని అర్థం ఓటరు ఫ్రేలో అభ్యర్థులు ఉన్నందున ఎక్కువ ప్రాధాన్యతలను సూచించవచ్చు. మొదటి దశలో అవసరమైన కోటాను పొందినట్లయితే

12th Political Science Telugu Unit 3.indd 43 10-05-2022 18:12:43

అతను ఎన్నికైనట్లు ప్రకటించబడతారు. లేకపోతే ఓట్ల బదిలీ ప్రక్రియ జరుగుతుంది. మొదటి ప్రాధాన్యతతో ఓట్ల సంఖ్యను పొందే అభ్యర్థి బ్యాలెట్లు రద్దు చేయబడతాయి. మరియు అతని రెండవ ప్రాధాన్యత ఓట్లు ఇతర అభ్యర్థుల మొదటి ప్రాధాన్యత ఓట్లకు బదిలీ చేయబడతాయి. అభ్యర్థి అవసరమైన కోటాను పొందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది.

చర్చావేదిక



ప్రతి రాజ్యాంగ కార్యాలయం యొక్క విధులు మరియు బాధ్యతలు స్పష్టంగా నిర్వచించబడిన మరియు వేరుచేయబడిన లిఖిత పూర్వక రాజ్యాంగం మనకు ఉంది. గణతంత్ర భారతదేశాన్ని కలిగిన మనం ఎంపిక కాబడిన అధ్యక్షుడిని రాష్ట్రపతిగా కలిగియున్నాము. కానీ, మనం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, లోక్‌సభ ప్రజాప్రతినిధులకు బాధ్యత వహించే మంత్రిమండలిని కలిగియున్నాము.

ఉపాధ్యాయుడు తరగతి గదిని రెండు సమూహములుగా చేసి రాష్ట్రపతి మరియు ప్రధానమంత్రి మరియు అతని సభ్యుల మధ్య చర్చను నిర్వహించాలి.

అధ్యక్షుని యొక్క ప్రమాణ స్వీకారం

తన కార్యాలయంలోకి ప్రవేశించే ముందు అధ్యక్షుడు ప్రమాణం లేదా ధృవీకరణ ఇవ్వాలి. తన ప్రమాణ స్వీకారంలో అధ్యక్షుడు క్రింది బాధ్యతల నిర్వహణకు ప్రమాణం చేస్తాడు.

- కార్యాలయాన్ని నిజాయితీగా నిర్వహణ చేయడానికి
- రాజ్యాంగం మరియు చట్టాన్ని పరిరక్షించడం, న్యాయాన్ని రక్షించడం, దాని ప్రకారం నడచుకోవడం.
- భారత ప్రజల సేవ మరియు శ్రేయస్సు కోసం తనను తాను అంకితం చేసుకోవడం.

రాష్ట్రపతికి ప్రమాణ స్వీకారం భారత ప్రధాన న్యాయమూర్తి నిర్వహిస్తాడు. ఆయన లేనప్పుడు సుప్రీంకోర్టు అత్యంత సీనియర్ జడ్జి సమక్షంలో ప్రమాణాన్ని నిర్వహిస్తారు.

అధక్షుని అధికారిక హక్కులు

- తన అధికారిక నివాసం రాష్ట్రపతి భవన్‌కు అద్దె చెల్లించకుండా ఉపయోగించడానికి అతనికి అర్హత ఉంది.
- పార్లమంటు నిర్ణయించే జీతభత్యాలు, ఇతర భత్యాలు మరియు అధికారాలకు ఆయనకు అర్హత ఉంది.
- అధ్యక్షునికి అనేక అధికారాలు మరియు నియంత్రణ అధికారాలు ఉన్నాయి. అతను అధికారిక చర్యల నుండి, చట్టపరమైన బాధ్యత నుండి, వ్యక్తిగత నియంత్రణాధికారాన్ని కలిగియుంటాడు.

కృత్యము



కార్టూన్ చదివి సందర్భాన్ని గుర్తించండి.



26.7.06/ది హిందూ కార్టూన్

1. ఇచ్చిన కార్టూన్ ద్వారా గుర్తించబడినది ఏమిటి?

12th Political Science Telugu Unit 3.indd 44 10-05-2022 18:12:43

పదవీ కాలం, అభిశంసన మరియు వారసత్వం

పదవీ కాలము (Term)

ఆర్టికల్ 56 అధ్యక్షుడు తన కార్యాలయంలోకి ప్రవేశించిన తేదీ నుండి ఐదేళ్ళ కాలానికి పదవిలో ఉంటారని చెప్తుంది. అయినప్పటికీ, ఉపరాష్ట్రపతికి రాజీనామా లేఖను సమర్పించడం ద్వారా అతను ఎప్పుడైనా తన పదవికి రాజీనామా చేయవచ్చు. అభిశంసన ప్రక్రియ ద్వారా తన పదవీ కాలం పూర్తయ్యేముందుగానే కూడా కార్యాలయం నుండి తొలగించవచ్చు. తనకు తరువాత మరొకరు రాష్ట్రపతి పదవీ బాధ్యతలు చేపట్టే వరకు అధ్యక్షుడు తన 5 సంవత్సరాల కాలానికి మించి పదవిలో ఉండగలడు. అతను ఆ పదవికి తిరిగి ఎన్నిక కావడానికి కూడా అర్హుడు.

అభిశంసన (Impeachment)

రాజ్యాంగంలోని ఆర్టికల్ 61 అధ్యక్షుడి అభిశంసనకు సంబంధించిన వివరణాత్మక విధానాన్ని నిర్దేశిస్తుంది. అధ్యక్షుడి అభిశంసన కోసం మొదటగా పార్లమెంటు ఉభయసభల్లో తీర్మానం చేయవలసి ఉంటుంది. మొత్తం సభ్యుల సంఖ్యలో కనీసం నాలుగవ వంతు సంతకం చేసి, కనీసం 14 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వబడుతుంది. అటువంటి తీర్మానం సభ ద్వారా సమర్పించినప్పుడు సభ సభ్యుల సంఖ్యలో మూడింట రెండు వంతుల కంటే తక్కువ కాకూడదు. ఇది మరో సభచే దర్యాప్తు చేయబడాలి. దర్యాప్తు తరువాత మొత్తం సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ తీర్మానం జరగాలి. అది ఇతర సభచే ఆమోదించబడితే తీర్మానం ఆమోదించిన తేదీ నుండి అధ్యక్షుడు తన పదవీ నుండి అభిశంసన ద్వారా తొలగించబడును.

వారసత్వ ఎంపిక (Succession)

అధ్యక్ష పదవి క్రింది కారణాల వలన ఖాళీ కావచ్చు.

1. అతని పదవీకాలం ఐదు సంవత్సరాల గడువు ముగియడం ద్వారా
2. తన రాజీనామా ద్వారా
3. అభిశంసన ద్వారా తొలగించబడినప్పుడు
4. అతని మరణం ద్వారా
5. తన ఎన్నిక చెల్లుబాటు కాదని అధికారికంగా ప్రకటించినప్పుడు లేదా పదవిలో ఉండటానికి అనర్హుడైనప్పుడు.

తొలగింపు లేదా మరణం కారణంగా ఏర్పడిన ఖాళీని భర్తీచేయడానికి, ఎన్నిక ఆరు నెలల్లో జరగాలి మరియు కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునే వరకు ఉపాధ్యక్షుడు రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు. ఇంకా సిట్టింగ్ ప్రెసిడెంట్ లేకపోవడం, అనారోగ్యం లేదా మరే ఇతర కారణాల వల్ల తన విధులను నిర్వర్తించలేక పోయినప్పుడు, అధ్యక్షుడు తన కార్యాలయాన్ని తిరిగి ప్రారంభించే వరకు ఉపాధ్యక్షుడు అధ్యక్ష విధులను నిర్వర్తిస్తాడు. ఒకవేళ ఉపరాష్ట్రపతి పదవి ఖాళీగా ఉంటే, సుప్రీంకోర్టు యొక్క అత్యంత సీనియర్ జడ్జి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు లేదా అధ్యక్షుడి విధులను నిర్వర్తిస్తారు.

అధ్యక్షుని విధులు మరియు అధికారాలు

అధ్యక్షుని విధులు మరియు అధికారాలు చాలా ఉన్నాయి. అతను పార్లమెంటును సమావేశపరుస్తాడు, ప్రసంగిస్తాడు మరియు అదే సమావేశాన్ని వాయిదా వేయవచ్చు. వివిధ రంగాలలో 12 మంది ప్రముఖులను రాజ్యసభకు, ఇద్దరు ఆంగ్లో – ఇండియన్ సభ్యులను లోక్‌సభకు నియమిస్తాడు. అతను పార్లమెంటు యొక్క ద్రవ్యేతర సాధారణ బిల్లులపై వీటో అధికారాన్ని కలిగియుంటాడు. మరియు పార్లమెంటు పునఃపరిశీలన కోసం ద్రవ్యేతర బిల్లులను తిరిగి పంపవచ్చు. అతను రాజ్యసభ మరియు లోక్‌సభ ఉమ్మడి సమావేశాలను ఏర్పాటు చేయవచ్చు. అతను ఆరు నెలలు మించని కాలానికి ఆర్డినెన్స్‌లను ప్రకటించగలడు. అతను కొన్ని రాష్ట్ర చట్టాలపై వీటో అధికారాలను కలిగి ఉంటాడు. అతను ప్రధాని నేతృత్వంలో మంత్రిమండలిని నియామకం చేస్తాడు మరియు మంత్రిమండలి లోక్‌సభలో మెజారిటీ మద్దతును పొందియుండుటను నిర్ధారిస్తాడు. మంత్రులకు

12th Political Science Telugu Unit 3.indd 45 10-05-2022 18:12:44

నిర్ణీత శాఖలను కేటాయిస్తాడు. మంత్రిమండలికి పార్లమెంటులో తగినంత మెజారిటీ లేని పక్షంలో, ఆ మంత్రిమండలిని తొలగిస్తాడు. న్యాయ వ్యవస్థ, సాయుధ దళాలు మరియు దౌత్య దళాలతో సహా వివిధ రాజ్యాంగ సంస్థలకు సభ్యులను నామినేట్ చేస్తాడు. అత్యవసర స్థితి ప్రకటన కాలంలో, చట్టాలు, మంత్రిమండలి, శాసనసభలను కొంతకాలం పాటు తొలగించెడి ప్రత్యేక అధికారాలు కలిగియుండును. భారీ శిక్షలను తగ్గించే అధికారం కూడా ఉంది.

ఒకవేళ ఏ వ్యక్తి అయినా, ఉదాహరణకు ఉపరాష్ట్రపతి లేదా భారతప్రధాన న్యాయమూర్తి లేదా అత్యంత సీనియర్ జడ్జి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నప్పుడు, పార్లమెంటు నిర్ణయించిన వేతనము, భత్యాలు మరియు అధ్యక్షుడి యొక్క అన్ని అధికారాలు మరియు నియంత్రణాధికారాలు అతను పొందుతాడు.

భారత రాష్ట్రపతి అధికారిక నివాసం

" రాష్ట్రపతి భవన్ " ఢిల్లీలో ఉంది .....

కృత్యము

1. భారత రాష్ట్రపతి యొక్క వీటో అధికారాలను చర్చించండి.
2. అబ్సల్యూట్ వీటో, సస్పెన్సివ్ వీటో, పాకెట్ వీటో మరియు క్వాలిఫైడ్ వీటో అంటే ఏమిటో తెలుసుకోండి.
3. ఇప్పటివరకు పనిచేసిన భారత రాష్ట్రపతుల పేర్లు, పదవీకాలాన్ని జాబితా చేయండి. వారి చిత్రాలను సేకరించి, దృశ్యరూపకల్పన (Collage) రూపొందించండి.

వాస్తవం

భారత రాష్ట్రపతి యొక్క అత్యవసర అధికారాలు భారత రాజ్యాంగంలో XVIII భాగంలో పేర్కొనబడ్డాయి.

కృత్యము

చార్ట్ తయారీ

1947 నుండి 2019 వరకు భారత ప్రధాన మంత్రుల పేర్లను జాబితా చేయండి. వారి చిత్రాలను సేకరించి మీ చార్టులో అతికించండి.

కృత్యము

ఇచ్చిన కాలమాన పట్టికలోని ఉదాహరణలకు సంబంధించిన అధ్యక్షుడి అధికారాలను గుర్తించండి.

(కార్యనిర్వాహక / శాసన / న్యాయ / ఆర్థిక / అత్యవసర అధికారాలు)

వ. సంఖ్య	ఉదాహరణలు	అధికారాలు
1.	తమిళనాడు, కర్ణాటక, పంజాబ్, జార్ఖండ్, జమ్మూ మరియు కాశ్మీర్ మరియు అనేక ఇతర రాష్ట్రాలు అధ్యక్షుడి పాలనలో ఉన్నాయి.	
2.	అధ్యక్షుడు మన రాష్ట్ర గవర్నర్లను, సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయమూర్తులను నియమిస్తారు.	
3.	పార్లమెంటు సమావేశాలను అధ్యక్షుడు ఏర్పాటు చేయవచ్చు లేదా రద్దు చేయవచ్చు.	

12th Political Science Telugu Unit 3.indd 46 10-05-2022 18:12:44

12th Political Science Telugu Unit 3.indd 47 10-05-2022 18:12:44

కార్యనిర్వాహక అధికారాలు	శాసన అధికారాలు	ఆర్థిక అధికారాలు	న్యాయ అధికారాలు	అత్యవసర అధికారాలు	ఇతర అధికారాలు
1.అతని పేరు మీద సమస్త పరిపాలనను నడపడం, ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహించడానికి నియమాలను రూపొందించడం మరియు మంత్రులకు పనికేటాయింపు 2.కేబినెట్ యొక్క అన్ని ముఖ్యమైన నిర్ణయాల సమాచారాన్ని కలిగి ఉండటం, కేబినెట్ పరిశీలన కోసం ఏదైనా విషయాన్ని సూచించడం. 3. ముఖ్యమైన నియామకాలు మరియు తొలిగింపులు. 4. విదేశీ సంబంధాలను కొనసాగించడం. 5. రక్షణ దళాల సుప్రీం ఆదేశాన్ని కలిగి ఉండడం. 6. సుప్రీం కోర్టు మరియు ఇతర స్వతంత్ర సంస్థల పనికోసం నియమ నిబంధనలను ఆమోదించడం. 7. రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు మరియు సూచనలను పంపడం. మరియు ఒక రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ విఫలం చెందినప్పుడు, రాజ్యాంగం యొక్క 356 ఆర్టికల్ ఆమలు చేయడం. 8. కేంద్ర పాలిత ప్రాంతాలు మరియు షెడ్యూల్డ్ మరియు గిరిజన ప్రాంతాల పరిపాలన	1. పార్లమెంటు సమావేశాలను నిర్వహించడం మరియు సమాప్తం చేయడం. లోక్ సభను రద్దు చేయడం 2. రాజ్యసభకు 12 మంది, లోక్‌సభకు ఇద్దరు సభ్యుల నియామకం. 3. పార్లమెంటు ప్రారంభ ప్రసంగాలు మరియు పార్లమెంటుకు సందేశాలను పంపడం. 4. ద్రవ్యేతర బిల్లులపై వీటో అధికారాన్ని ఉపయోగించడం, ఆమోదించడం లేదా తిరస్కరించడం. 5. పార్లమెంటులో కొన్ని రకాల బిల్లులను ప్రవేశ పెట్టడానికి ముందస్తు అనుమతి ఇవ్వడం. 6. పార్లమెంటు సమావేశాలు లేని పక్షంలో ఆర్డినెన్స్‌లను (అధికార శాసనం) ఇవ్వడం. 7. వివిధ కమిషన్ల నివేదికలు మరియు సిఫారసులు పార్లమెంటులో ప్రదర్శనకు కారణమవడం. 8. లోక్‌సభ యొక్క ప్రిసైడింగ్ ఆఫీసర్, లోక్‌సభ ప్రో – టెమ్ నియామకం. 9. పోర్టులు మరియు ఏరోడ్రోమ్‌ల విషయంలో పొడిగింపు సవరణ లేదా చట్టాన్ని రద్దు చేయడానికి అనుమతించడం. 10. రాష్ట్రాలకు చెందిన శాసనాలపై ప్రత్యేక సందర్భాల్లో సంపూర్ణ వీటో అధికారాన్ని ఉపయోగించడం.	1. తన ముందస్తు సిఫారసుతో లోక్‌సభలో ద్రవ్య బిల్లును ప్రవేశపెట్టడం. 2. భారతదేశం యొక్క ఆకస్మిక నిధి మీద నియంత్రణను ఉంచడం. 3. పార్లమెంటులో బడ్జెట్ ప్రదర్శనకు ప్రవేశపెట్టడం 4. ఆర్థిక కమీషన్ నియామకం. 5. అస్సాం, బీహార్, ఒరిస్సా మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు జనపనార ఎగుమతి సుంకానికి బదులుగా ఆదాయపు పన్ను మరియు సహాయ నిధుల మొత్తంలో రాష్ట్రాల వాటాలను నిర్ణయించడానికి అనుమతించడం.	1. శిక్షలు అమలు చేయటం, ఉపసంహరించుకోవటం లేదా క్షమించటం, ఉపశమనాలు (మానవత్వ ప్రాతిపదికతో) ద్వారా శిక్షలను నిలిపి వేయడం. 2. అతను భారత ప్రధాన న్యాయ మూర్తిని మరియు సుప్రీంకోర్టు, హైకోర్టు నందలి ఇతర న్యాయ మూర్తులను నియమిస్తాడు. 3. అతను చట్టసంబంధిత లేదా వాస్తవిక ప్రశ్నపై సుప్రీంకోర్టు నుండి సలహా తీసుకోవచ్చు.	1. మూడు రకాల అత్యవసర పరిస్థితులను పరిష్కరించడానికి రాజ్యాంగం రాష్ట్రపతికి అసాధారణమైన అధికారాలను ఇస్తుంది. ❖ జాతీయ అత్యవసర పరిస్థితి (ఆర్టికల్ – 352) ❖ అధ్యక్షుడి పాలన (ఆర్టికల్ – 356 & 365) ❖ ఆర్థిక అత్యవసర పరిస్థతి (ఆర్టికల్ – 360) 2. ఆర్టికల్ -352: అధ్యక్షుడు యుద్ధ, విదేశీ చొరబాటు మరియు అంతర్గత తిరుగుబాటు కారణంగా దేశ భద్రతకు ముప్పు వచ్చినపుడు జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చు. 3. రాజ్యాంగ యంత్రాంగం విఫలమైతే రాష్ట్రంలో ఆర్టికల్ – 356 ప్రకారం అత్యవసర పరిస్థితి విధించడం. 4. ఆర్టికల్ – 365 ప్రకారం భారత రాజ్యాంగమును లేదా కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని ఒక రాష్ట్రం పాటించనప్పుడు అధ్యక్షుడి పాలన అమలు చేయబడును. 5. ఆర్టికల్ – 360 ప్రకారము భారతదేశము యొక్క ఆర్థిక స్థిరత్వం లేదా రుణాలకు ముప్పు ఉందని భావిస్తే, ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించే అధికారం అధ్యక్షుడికి ఉంది.	1. ప్రజా ప్రాముఖ్యత కలిగిన శాసన సమస్య లేదా సుప్రీం కోర్టు యొక్క వాస్తవిక ఆధారిత సలహా మేరకు నిర్ణీత అంశాన్ని గురించి పరిష్కారం ప్రకటించడం. 2. హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యా బలాన్ని నిర్ణయించడం. 3. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యొక్క కూర్పు మరియు విధుల నియమాలను రూపొందించడం. 4. అధికారిక భాషల కమిషన్ ఏర్పాటు, దాని సిఫారసుల అధారంగా అధికారిక ప్రయోజనం కోసం హిందీని అధికారిక భాషగా తీర్చిదిద్దుటకు సిఫారసులు. 5. జమ్మూ – కాశ్మీర్ రాష్ట్ర పరిపాలన కోసం ప్రత్యేక నిబంధనలు చేయడం. 6. షెడ్యూల్డ్ మరియు గిరిజన ప్రాంతాల నిర్వహణ కోసం ప్రత్యేక నియమాలు మరియు నిబంధనలు చేయడం.

4.	పార్లమెంటులో ఆమోదించిన బిల్లు అధ్యక్షుడి ఆమోదం పొందిన తరువాత మాత్రమే చట్టం అవుతుంది.	
5.	శిక్ష యొక్క స్థాయిని తగ్గించడానికి లేదా నేరస్థులను క్షమించటానికి అధ్యక్షుడికి అధికారం ఉంది.	
6.	దేశం యొక్క అన్ని వ్యవహారాల గురించి తెలుసుకొనెడి హక్కు ఉంది.	
7.	బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించే మొదటి వ్యక్తి అధ్యక్షుడు.	
8.	దేశం రాష్ట్రపతి ఆమోదంతో యుద్ధం ప్రకటిస్తుంది.	
9.	భారతదేశ రాయబారులు మరియు హైకమిషనర్లు విదేశాలలో భారత రాష్ట్రపతికి ప్రతినిధులు.	
10.	పార్లమెంటు ముందు ఆడిట్ నివేదికను సమర్పించడానికి అధ్యక్షుడు కారణమవుతారు.	

3.3 ఉపరాష్ట్రపతి (Vice President)

యు.ఎస్.ఎ రాజ్యాంగం యొక్క అన్ని నమూనాలు, భారత రాజ్యాంగం ఉపరాష్ట్రపతి (ఆర్టికల్ – 63) కార్యాలయానికి వర్తిస్తుంది. భారత ఉపరాష్ట్రపతి దేశంలో రెండవ అత్యున్నత హోదాను కలిగియుండును.

ఎన్నిక

భారత ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభ సభ్యులు రహస్య బ్యాలెట్ పద్ధతి ద్వారా అనుపాత ప్రాతినిధ్య వ్యవస్థ ఆధారంగా సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు ద్వారా ఎన్నుకుంటారు.

అర్హతలు

ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా అర్హత పొందాలంటే, అ) భారత పౌరుడై ఉండాలి. ఆ) 35 సంవత్సరాల వయస్సు పూర్తి చేసి ఉండాలి. ఇ) రాజ్యసభ సభ్యునిగా ఎన్నికకు అర్హులై ఉండాలి. ఈ) ఎటువంటి లాభదాయకమైన అధికారిక పదవుల్లో ఉండకూడదు. ఉపరాష్ట్రవతి ఎంపికలో రాష్ట్రపతికి సంబంధించిన నిబంధనలు వర్తిస్తాయి.

పదవీ కాలం

ఉపరాష్ట్రపతి ఐదు సంవత్సరముల కొకసారి ఎన్నుకోబడతాడు. ఉపరాష్ట్రపతి తన పదవీ కాలం పూర్తికాకముందే రాష్ట్రపతికి రాజీనామా పత్రం అందించి, స్వచ్ఛందంగా పదవి నుండి వైదొలగవచ్చు. రాజ్యసభ సభ్యులు అధిక శాతంమంది ఆమోదించినట్లయితే, లోక్‌సభ అంగీకరించినట్లయితే కూడా పదవి నుండి తప్పుకోవచ్చు. అయితే అటువంటి తీర్మానాన్ని ఆమోదించడానికి 14 రోజులు గడువు కావలెను.

విధులు మరియు బాధ్యతలు

ఉపరాష్ట్రపతి రాజ్యసభ యొక్క ఎక్స్ అఫిషియో ఛేర్మన్ (భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 64). ఆయన రాజ్యసభ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. రాజ్యసభ అధ్యక్షుని విధులు మరియు అధికారాలు లోక్‌సభ స్పీకర్ మాదిరిగానే ఉంటాయి. ఉపరాష్ట్రపతికి జీతం లేనందున, అతను రాజ్యసభ చేర్మన్‌గా తన జీతం తీసుకుంటాడు. మరణం, రాజీనామా లేదా తొలగింపు లేదా ఇతర కారణాల వలన రాష్ట్రపతి పదవి ఖాళీగా ఉన్నచో,

12th Political Science Telugu Unit 3.indd 48 10-05-2022 18:12:44

మరో అధ్యక్షుడిని ఎన్నుకునే వరకు ఉపాధ్యక్షుడు, అధ్యక్షుడిగా వ్యవహరించాలి. అయితే దీని గడువు కాలం ఆరు నెలలకు మించకూడదు. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా వ్యవహరించేటప్పుడు చట్టప్రకారం పార్లమెంటు నిర్ణయించిన జీతభత్యాలు, ఇతర ఆదాయ ప్రతిఫలాలు లభిస్తాయి. ఆ సమయంలో అతను రాజ్యసభ చేర్మన్‌గా విధులను నిర్వర్తించడు.

నియోజనం

భారత రాజ్యాంగములోని ఆర్టికల్స్ 63 నుండి 70 వరకు ఉపరాష్ట్రపతి కార్యకలాపాలకు సంబంధించినది. దీనిని గురించి వివరింపుము.

3.4 ప్రధానమంత్రి మరియు మంత్రిమండలి

అతను ప్రధాన మంత్రిని 'సమానహోదాలో మొదటి స్థానం' మరియు 'కేబినెట్‌కు అతి ముఖ్యమైన తాళం చెవి వంటివాడు' అని అభివర్ణించాడు. సమాన హోదాలో మొదటి స్థానం ఆక్రమించినంతకాలం అతడు అసాధారణమైన మరియు విశిష్టమైన అధికారం కలిగి ఉంటాడు.

- లార్డ్ మోర్లీ

3.4.1 ప్రధాన మంత్రి

పరిచయము

కార్యనిర్వాహకం: రాజ్యాంగం ప్రధానమంత్రి అధ్యక్షతన సమాన స్థాయిలో మంత్రుల కార్యనిర్వాహక వర్గాన్ని అందిస్తుంది.

అర్థం: విధానాలను రూపొందించబడుటకు, నిర్ణయాలు తీసుకోవడానికి, దేశ రాజ్యాంగం మరియు చట్టాల ఆధారంగా వాటిని అమలు చేయడానికి అధికారం ఉన్న వ్యక్తుల సంఘం.

కేంద్ర ప్రభుత్వానికి రెండు ముఖ్యమైన భాగాలున్నాయి.

- కేంద్ర శాసనసభ (లేదా) కేంద్ర పార్లమెంటు (Union Parliament).
- కేంద్ర కార్య నిర్వహక శాఖ (Union Executive)

గత అధ్యాయములో మీరు కేంద్ర శాసనసభ గురించి నేర్చుకొన్నారు. ఇప్పుడు కేంద్ర కార్యనిర్వాహక శాఖ గురించి చర్చించబోతున్నాము. కేంద్ర కార్యనిర్వాహక శాఖకు సంబంధించి రాజ్యాంగంలో పొందుపరచిన అయిదవ భాగంలోని ప్రకరణలు 52 నుండి 78 వరకు గుర్తు తెచ్చుకోవాలి.

భారతదేశం బ్రిటీష్ పార్లమెంటరీ కార్యనిర్వాహక విధానమును అవలంబించి ప్రధాన మంత్రిని ప్రభుత్వ అధిపతిగా స్వీకరించింది. ప్రధానమంత్రి అత్యంత ముఖ్యమైన రాజకీయ వ్యవస్థ. కానీ, మంత్రిమండలిలో (కేబినెట్) ప్రధానమంత్రి సమానమైన హోదా కలిగినవారిలో మొదటివాడు.

నియామకం

ప్రధాన మంత్రి ఎంపిక మరియు నియామకానికి రాజ్యాంగంలో నిర్ధిష్ట విధానం లేదు. ప్రధాన మంత్రి పదవికి ప్రత్యక్ష ఎన్నికలు లేవు. ఆర్టికల్ 75 ప్రకారం ప్రధాన మంత్రిని అధ్యక్షుడు నియమిస్తాడు. రాష్ట్రపతి ఇష్టానుసారం ఎంపిక జరగదు. లోక్‌సభలో మెజారిటీ పార్టీ నాయకుడిని లేదా పార్టీల మద్ధతుతో ఉద్భవించిన నాయకుడిని రాష్ట్రపతి ప్రధాన మంత్రిగా నియమిస్తాడు. ఏ ఒక్క పార్టీకి మెజారిటీ లభించకపోతే అధ్యక్షుడు మెజారిటీ మద్ధతు పొందే వ్యక్తిని నియమిస్తాడు. ప్రధాన మంత్రికి స్థిర పదవీకాలం లేదు. అతను / ఆమె మెజారిటీ పార్టీ లేదా సంకీర్ణ నాయకురాలిగా ఉన్నంత కాలం అతను / ఆమె అధికారంలో కొనసాగుతారు.

విధులు మరియు హోదా

తన మంత్రుల జాబితాను సిద్ధం చేయడమే ప్రధానమంత్రి యొక్క మొదటి ముఖ్యమైన కర్తవ్యం.

12th Political Science Telugu Unit 3.indd 49 10-05-2022 18:12:44

అతను ఈ జాబితాతో అధ్యక్షుడిని కలుస్తాడు. తరువాత మంత్రిమండలి ఏర్పడుతుంది. చాలా ముఖ్యమైన మంత్రులను కేబినేట్ ర్యాంక్ మంత్రులుగా రూపొందిస్తారు. ఇతరులను రాష్ట్రమంత్రులు అని పిలుస్తారు. మూడవ ర్యాంకుకు చెందిన మంత్రులను ఉపమంత్రులుగా పిలుస్తారు. ఒక మంత్రిని ఉపప్రధానిగా నియమించడం ప్రధాన మంత్రి యొక్క విచక్షణాధికారాలలో ఒకటి. ప్రధానమంత్రి సలహా మేరకు రాష్ట్రపతి మంత్రులకు శాఖలను కేటాయిస్తారు. ప్రధానమంత్రి ఏదేని విభాగాన్ని లేదా విభాగాలను తన నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఎప్పటికప్పుడు తన మంత్రుల శాఖలను మార్చుటకు రాష్ట్రపతికి సలహా ఇవ్వవచ్చు. అతడు ఒక శాఖను రెండు లేదా మూడు శాఖలుగాను లేదా కొన్ని శాఖలను కలిపి ఒకే శాఖగాను రూపొందించెడి అధికారమును కలిగియున్నాడు.

ప్రధాన మంత్రి యొక్క విశిష్ట స్థానం క్రింది అంశాల నుండి స్పష్టంగా తెలుస్తుంది.

1. అతను/ ఆమె పార్లమెంటులో మెజారిటీని పొందియున్న పార్టీ నాయకులు (లోక్‌సభ).
2. ఇతర మంత్రులను ఎన్నుకునే అధికారం ప్రధానమంత్రికి ఉంది మరియు వారిలో ఎవరినైనా వ్యక్తిగతంగా తొలగించాలని లేదా వారిలో ఎవరినైనా రాజీనామా చేయమని రాష్ట్రపతికి సలహా ఇవ్వగలడు.
3. మంత్రులకు శాఖాపరమైన పాలనా వ్యవహారాలను కేటాయించడం ప్రధానమంత్రి యొక్క పని. అతను మంత్రిని ఒక విభాగం నుండి మరొక విభాగానికి బదిలీ చేయగలడు.
4. కేబినెట్ చేర్మన్ మంత్రిమండలి సమావేశాలను ఏర్పాటు చేయును మరియు వారినుద్దేశించి ప్రసంగించును. అంతర రాష్ట్ర మండలి, అణు నియంత్రణ సంస్థ వంటి అనేక ప్రభుత్వ సంస్థలకు ప్రధాని మాత్రమే అధ్యక్షత వహిస్తాడు.
5. ప్రభుత్వ విధానాలను సమన్వయం చేసే బాధ్యత ఉంది. తదనుగుణంగా అన్ని విభాగాలపై పర్యవేక్షణ హక్కు కూడా ఉంది.
6. ఒక మంత్రి రాజీనామా కేవలం మంత్రి పదవి ఖాళీని సూచిస్తుంది. ప్రధాన మంత్రి మరణం లేదా రాజీనామా చేయడం అంటే మంత్రిమండలి ముగింపు అని అర్థం.
7. ప్రధానమంత్రిరాష్ట్రపతికిమరియుమంత్రిమండలికి, పార్లమెంటుకి మరియు మంత్రులకు మధ్య ఏకైక సంధానకర్తగా వ్యవహరిస్తాడు. అతను/ఆమె విదేశీ వ్యవహారాలలో ప్రభుత్వ ప్రధాన ప్రతినిధి.

ప్రధానమంత్రి కార్యాలయము (PMO)

అర్థం

ప్రభుత్వానికి అధిపతిగా మరియు నిజమైన కార్యనిర్వాహక అధికారం ఉన్నందున, మన దేశ రాజకీయ పరిపాలనా రంగంలో ప్రధానమంత్రి చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. తన బాధ్యతలను నెరవేర్చడానికి, ప్రధానమంత్రికి ప్రధానమంత్రి కార్యాలయం (పి.యం.ఓ) సహాయం చేస్తుంది. ప్రధానమంత్రి కార్యాలయం ప్రధానమంత్రికి సెక్రటేరియల్ సహాయం మరియు సలహాలను అందించటానికి ఉద్దేశించిన ఏజెన్సీ. ఇది అదనపు రాజ్యాంగ సంస్థ. ఇది భారత ప్రభుత్వం యొక్క ఉన్నత స్థాయి నిర్ణయాత్మక ప్రక్రియలో ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. ప్రధానమంత్రి కార్యాలయానికి భారత ప్రభుత్వశాఖ యొక్క హోదా ఉంది. ప్రధానమంత్రి కార్యాలయం 1947 లో ఉనికిలోకి వచ్చింది. 1977 వరకు దీనిని ప్రధానమంత్రి సెక్రటేరియట్ (PMS) అని పిలిచేవారు. ప్రధానమంత్రి కార్యాలయం రాజకీయంగా ప్రధానమంత్రి నేతృత్వంలో మరియు పరిపాలన పరంగా ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో పని చేస్తుంది.

12th Political Science Telugu Unit 3.indd 50 10-05-2022 18:12:44

ప్రధానమంత్రి కార్యాలయం అనేక విధులను నిర్వర్తిస్తుంది.

మీకు తెలుసా?

విధులు

1. తన మొత్తం బాధ్యతలలో ప్రభుత్వాధిపతి అయిన ప్రధానమంత్రికి సహాయం చేయడం, కేంద్ర మంత్రిత్వ శాఖలు/ విభాగాలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలతో సమాచార సంప్రదింపులు నిర్వహించడం.
2. నీతి ఆయోగ్ మరియు జాతీయ అభివృద్ధి మండలి చేర్మన్‌గా ఉన్న ప్రధానమంత్రి బాధ్యతల్లో సహాయపడుతుంది.
3. ప్రసార సాధనాలు మరియు సాధారణ ప్రజలతో పరిచయం వంటి ప్రధానమంత్రి ప్రజా సంబంధాలను చూసుకుంటుంది.
4. ప్రధానమంత్రికి సంబంధించిన అధికారిక వ్యవహారాల్లో తోడ్పాటు అందిస్తుంది.
5. నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రధానమంత్రి ఆదేశాల కోసం సమర్పించిన కేసుల పరిశీలనలో సహాయం అందిస్తుంది.
6. దేశ అధ్యక్షుడు, గవర్నర్లు మరియు విదేశీ ప్రతినిధులతో సామరస్య పూర్వక సంబంధాన్ని కొనసాగిస్తుంది.
7. ప్రధానమంత్రికి ఆలోచనా-ఘురి (think- tank)వలె పని చేస్తుంది. ఇది ఏ విభాగానికి / మంత్రిత్వ శాఖకు కేటాయించని అన్ని విషయాలతో వ్యవహరిస్తుంది.
8. కేంద్ర మంత్రివర్గం చైర్మన్‌గా ప్రధానమంత్రి బాధ్యతతో దీనికి సంబంధంలేదు. కేబినెట్ కేసుల వ్యవహారాలను, కేబినెట్ సెక్రటేరియట్ నేరుగా నిర్వర్తిస్తుంది. ఇది ప్రధానమంత్రి సూచనల మేరకు కూడా పని చేస్తుంది.

3.4.2 కేంద్ర మంత్రిమండలి

రాజ్యాంగంలోని ప్రకరణ 74, రాష్ట్రపతికి సహాయపడటానికి మరియు సలహా ఇవ్వడానికి ప్రధానమంత్రితో మంత్రిమండలి ఉండాలని పేర్కొంది. రాష్ట్రపతి తన విధులను నిర్వర్తించే వ్యవహారాల్లో, మంత్రిమండలి సలహా మేరకు వ్యవహరించాలి. అంటే ఎల్లప్పుడూ మంత్రిమండలి ఉంటుంది. మంత్రిమండలి సలహాను అధ్యక్షుడు అంగీకరిస్తారు. మంత్రిమండలిలో కేబినెట్ మంత్రులు, రాష్ట్రమంత్రులు మరియు సహాయ మంత్రులు అనే మూడు వర్గాల మంత్రులు ఉన్నారు. కేబినెట్ మంత్రులు విధాన నిర్ణయం తీసుకోవడంలో పాల్గొంటుండగా, మిగతా రెండు వర్గాలకు పరిపాలన బాధ్యతలు ఉన్నాయి. వాటి మధ్య వ్యత్యాసం వారి ర్యాంకులు, వేతనాలు మరియు రాజకీయ ప్రాముఖ్యత పరంగా ఉంటుంది. దేశం యొక్క అత్యున్నత పాలనాధికారం ప్రధానమంత్రికి ఉంటుంది.

మంత్రిమండలి నియామకం

రాజ్యాంగములోని ప్రకరణ 75 ప్రకారము ప్రధానమంత్రిని అధ్యక్షుడు నియమిస్తారు. ఇతర మంత్రులను ప్రధాన మంత్రి సలహా మేరకు అధ్యక్షుడు నియమిస్తాడు. అధ్యక్షుడి అభీష్టం మేరకు మంత్రులు పదవిలో ఉంటారు. రాజ్యాంగం ప్రకారము మంత్రులను కూడా అధ్యక్షుడు నియమిస్తాడు. రాష్ట్రపతి అభిష్టం మేరకు మంత్రులు పదవిలో ఉంటారు. వాస్తవంగా ఆచరణలో మంత్రులను ప్రధానమంత్రి ఎన్నుకుంటాడు. ప్రధానమంత్రి సిఫారసు చేయనివారిని అధ్యక్షుడు మంత్రులుగా నియమించలేడు.

12th Political Science Telugu Unit 3.indd 51 10-05-2022 18:12:44

భావి మంత్రివర్గం (Shadow cabinet)

ఇంగ్లాండ్ పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీ అధికార మంత్రివర్గ వ్యవహారాలను (portfolio issue) పరిశీలించడానికి ఒక ప్రత్యేక బృందాన్ని కలిగియుంటుంది. ఈ బృందం అధికార కార్యనిర్వాహక బృందం కాదు. ఈ సంప్రదాయం ప్రతిపక్షాలను అవగాహన చేసుకొని, ప్రభుత్వాన్ని నిరంతరం అప్రమత్తం చేస్తుంది.

కృత్యము

విద్యార్థులను సమూహాలుగా ఏర్పాటు చేసి, భారతదేశ షాడో కేబినెట్ నమూనాను చూపించాలని చెప్పడం.

మంత్రిమండలి యొక్క సమిష్టి మరియు వ్యక్తిగత బాధ్యత

లోక్‌సభకు మంత్రులు సమిష్టిగా మరియు వ్యక్తిగతంగా బాధ్యత వహిస్తారని భారత రాజ్యాంగం సూచిస్తుంది. మంత్రిమండలి యొక్క సమిష్టి బాధ్యత అంటే, మంత్రిమండలి మొత్తం ప్రభుత్వ చర్యలకు, లోక్‌సభకు సంయుక్తంగా బాధ్యత వహిస్తుంది. మంత్రులు వేర్వేరు విధంగా బహిరంగంగా మాట్లాడకూడదు. అన్ని సందర్భాలలో ప్రజా సమస్యలపై మంత్రులందురూ ప్రభుత్వ విధానాలకు మద్దతుగా ఏకగ్రీవంగా వ్యవహరించాలి.

మీరు వంటింటి మంత్రిమండలి (Kitchen Cabinet) గురించి విన్నారా .....?

వంటింటి మంత్రిమండలి అనేది మంత్రిమండలిలో ఉన్న మరో ఉప మంత్రిమండలి. ఇది అనధికారక మరియు వాస్తవిక అధికార శక్తి కేంద్రము. ప్రతి భారతదేశ ప్రధాన మంత్రికి వంటింటి మంత్రిమండలి లేదా అంతర్గత మంత్రిమండలి ఉంటుంది. ప్రధానమంత్రి తీసుకొనెడి అత్యంత ముఖ్యమైన రాజకీయ విధాన నిర్ణయాలలో సాయం చేస్తుంది.

3.4.3 యూనియన్ కేబినెట్ (కేంద్ర మంత్రివర్గం)

కేబినెట్ అనేది కేబినెట్ ర్యాంక్ మంత్రులతో కూడిన కౌన్సిల్. ఇది మంత్రిమండలిలో అంతర్గత భాగం. ఇది మంత్రిమండలి నుండి రూపొందిన అదనపు రాజ్యాంగ అధికార సంస్థ. దేశ వ్యవహారాల గురించి చర్చించడానికి మంత్రిమండలి మొత్తం సమావేశం కాదు. విధాన నిర్ణయాలు తీసుకునే అధ్యక్షుడికి సలహా ఇచ్చే కేబినెట్ భారత ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాలను చూసుకునే అత్యున్నత నిర్ణయాత్మక కార్యనిర్వాహక సంస్థ. ఇది మంత్రిమండలి యొక్క మూలకేంద్రము.

కేబినెట్ పాత్ర మరియు విధులు

1. రాజకీయ పరిపాలనా వ్యవస్థలో అత్యున్నత నిర్ణయ అధికారం, విధాన రూపకల్పన అధికారం కేబినెట్‌కు ఉంది.
2. ఇది అన్ని ప్రధాన శాసన, ఆర్థిక మరియు విదేశాంగ విధాన విషయాలతో వ్యవహరిస్తుంది.
3. ఇది రాజ్యాంగ సంస్థలు మరియు సీనియర్ సెక్రటేరియట్ నిర్వాహకులు వంటి ఉన్నత నియామకాలపై నియంత్రణను కలిగి ఉంటుంది.
4. పార్లమెంటు సమావేశాలు లేనప్పుడు విధానాల అమలును పర్యవేక్షించును మరియు ఆర్డినెన్స్‌లను సిఫారసు చేస్తుంది.
5. ఇది విచారణ కమిషన్లను నియమిస్తుంది. అంతర-మంత్రిత్వ శాఖల వివాదాలను పరిష్కరిస్తుంది.
6. అత్యవసర పరిస్థితిలో అధ్యక్షుడి ప్రకటనకు సిఫారసు చేయడం, లోక్‌సభ రద్దు, పార్లమెంటు సమావేశాల ఏర్పాటు మరియు వాయిదా వేయడం వంటి అంశాలకు సిఫారసు చేస్తుంది.

కేబినెట్ కార్యదర్శి

ప్రతి కేబినెట్ మంత్రికి కేబినెట్ కార్యదర్శి సహాయం చేస్తారు. వారిలో కేబినెట్ చీఫ్ సెక్రటరీకి

12th Political Science Telugu Unit 3.indd 52 10-05-2022 18:12:44

అధికారిక పరంపరలో పౌర సేవకులలో అగ్రస్థానం ఇవ్వబడుతుంది. అతను కేంద్ర సచివాలయంలో ఉమ్మడి కార్యదర్శి పదవికి అధికారులను ఎన్నుకునే సీనియర్ సెలెక్షన్ బోర్డ్ చేర్మన్. ఏటా జరిగే ప్రధాన కార్యదర్శుల సమావేశానికి ఆయన అధ్యక్షత వహిస్తారు. అతను పరిపాలన మరియు విధానం యొక్క అన్ని అంశాలపై ప్రధానమంత్రికి ప్రధాన సలహాదారుగా పని చేస్తాడు. అతను ప్రధానమంత్రి కార్యాలయం మరియు వివిధ పరిపాలనా సంస్థల మధ్య మరియు పౌరసేవ, రాజకీయ వ్యవస్థల మధ్య సంధానకర్తగా ఉండును.

కృత్యము

క్రింది జాబితాను తయారు చేయండి.

1. ఇప్పటి వరకు బాధ్యతలు వహించిన భారత ప్రధాన మంత్రులు
2. ఏదైనా ఐదు కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి మంత్రులు మరియు ఐదుగురు కేబినెట్ మంత్రుల జాబితా.

3.5. రాష్ట్ర కార్యనిర్వాహక శాఖ

పరిచయం

భారత రాజ్యాంగములోని 6వ భాగంలో 153 నుండి 167 వరకు ఉన్న ప్రకరణలు రాష్ట్ర కార్యనిర్వాహక శాఖతో వ్యవహరిస్తుంది. పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని రాష్ట్రాలలో కూడా అనుసరిస్తారు. రాష్ట్ర కార్యనిర్వాహకుడు గవర్నర్. ఇతడు ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రిమండలిని కలిగి ఉంటాడు. యూనియన్ యొక్క కార్యనిర్వాహక అధికారం రాష్ట్రపతికి ఉంటుంది. ఇక రాష్ట్ర కార్యనిర్వాహక అధికారం గవర్నర్‌కు ఉంటుంది. ఇండియన్ యూనియన్ యొక్క అన్ని రాష్ట్రాలు ఒకే విధమైన ప్రభుత్వ విధానాన్ని కలిగి ఉన్నాయి. కొన్ని రాష్ట్రాలు రెండు శాసనసభలను (ద్విసభ), కొన్ని రాష్ట్రాలు ఏక శాసనసభను కలిగియున్నాయి.

రాష్ట్ర కార్యనిర్వాహక శాఖ

- గవర్నరు.
- ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రిమండలి.

3.5.1 గవర్నరు

గవర్నరు నిబంధనలు

రాజ్యాంగములోని ప్రకరణ 153 ప్రతి రాష్ట్రానికి గవర్నరు ఉండాలని పేర్కొంది. సాధారణంగా ప్రతి రాష్ట్రానికి ఒక గవర్నరు ఉంటారు. కానీ, 1956 సం॥ యొక్క రాజ్యాంగ సవరణ ప్రకారం ఒకే వ్యక్తిని రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు గవర్నరుగా నియమించడం సాధ్యపడుతుంది.

చర్చావేదిక

అధ్యక్షుడు మరియు ప్రధాన మంత్రి కొన్ని విధానాలను గురించి విభేదిస్తే ఏమి జరుగుతుంది? ఎవరి అభిప్రాయం ప్రబలంగా ఉంటుంది. ఎందుకు?

గవర్నరు నియామకం

ప్రకరణ 155 ప్రకారము ఒక రాష్ట్ర గవర్నర్‌ను భారత రాష్ట్రపతి నియమిస్తారు. అతను/ఆమె క్రింది అర్హతలు లేని వ్యక్తిని గవర్నరుగా నియమించకూడదు.

- భారతదేశ పౌరుడై ఉండాలి.
- 35 సంవత్సరములు నిండి ఉండాలి.
- ప్రభుత్వ ఆదాయాన్నిచ్చే ఏ ఇతర పదవులను కలిగియుండరాదు.
- పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభ సభ్యుడై యుండరాదు.

12th Political Science Telugu Unit 3.indd 53 10-05-2022 18:12:44

పదవీ కాలము మరియు హోదా

గవర్నరుకు పదవీకాలము 5 సంవత్సరములు. అయితే, రాష్ట్రపతి అభీష్టంపై ఇది ఆధారపడి ఉంటుంది. అతన్ని ఎప్పుడైనా అధ్యక్షుడు తొలగించవచ్చు. ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి బదిలీ చేయవచ్చు. పార్లమెంటు నిర్ణయించిన జీతం గవర్నరుకు అందుతుంది. కొన్ని భత్యాలు మరియు ప్రయోజనాలు పొందేటందుకు కూడా అర్హత ఉంది.

భారత రాజ్యాంగం ప్రకారం గవర్నరు రాష్ట్ర రాజ్యాంగ మరియు కార్యనిర్వాహక అధిపతి. రాష్ట్ర కార్యనిర్వాహక అధికారం గవర్నర్‌కు ఉంది. అన్ని కార్యనిర్వాహక చర్యలు గవర్నర్ పేరిట జరుగుతాయి. వాస్తవ ఆచరణలో రాష్ట్రానికి నిజమైన కార్యనిర్వాహక అధికారాలు ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రిమండలికి ఉన్నాయి. రాష్ట్ర శాసనసభకు సమిష్టిగా బాధ్యత వహిస్తున్న మంత్రిమండలి సూచనల మేరకు గవర్నరు వ్యవహరిస్తారు.

కృత్యము

- లెఫ్టినెంట్ గవర్నరు ఎవరు?
- భారతదేశంలో ఏ ప్రదేశాలు లెఫ్టినెంట్ గవర్నరును కలిగియున్నాయో తెలుసుకోండి?
- భారత లెఫ్టినెంట్ గవర్నర్ల గురించి రెండు లేదా మూడు వాక్యాలు వ్రాయండి?

ఒక రాష్ట్ర గవర్నర్‌కు ఎక్కువ అధికారాలు ఉన్నాయి. అనేక విధులు నిర్వహిస్తారు. గవర్నర్ యొక్క అధికారాలు మరియు విధులు :

1. కార్యనిర్వాహక అధికారములు

(i) గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వాహక అధిపతి. గవర్నర్ యొక్క కార్యనిర్వాహక అధికారాలను ప్రత్యక్షంగా లేదా అతనికి ఆధీనంలో ఉన్న అధికారి ద్వారా ఉపయోగించుకోవాలి. (ఉదా॥ మంత్రులు) (ఆర్టికల్ 154) అన్ని కార్యనిర్వాహక చర్యలు అతని పేరుమీద తీసుకోబడతాయి. అతని కార్యనిర్వాహక రాష్ట్ర జాబితాలో చేర్చబడిన అన్ని విషయాల నిర్వహణకు విస్తరిస్తాయి.

(ii) గవర్నర్ శాసనసభలో మెజారిటీ పార్టీ నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తారు. ముఖ్యమంత్రి సిఫార్సు ప్రకారం మంత్రిమండలిలోని ఇతర మంత్రులను నియమిస్తాడు. ముఖ్యమంత్రి అభీష్టం మేరకు మంత్రిమండలి పదవిలో ఉంటుంది. ఎందుకంటే గవర్నరు ముఖ్యమంత్రి సలహా మేరకు పనిచేస్తారు.

(iii) గవర్నర్ రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను నియమిస్తాడు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ మరియు సభ్యులు, సబార్డినేట్ కోర్టుల న్యాయమూర్తుల నియామకాలు, పదోన్నతులు మొదలైన విధులను నిర్వహించును.

(iv) రాష్ట్ర పరిపాలన సజావుగా సాగడానికి గవర్నరు బాధ్యత వహిస్తారు. ఒకవేళ రాష్ట్ర రాజ్యాంగ యంత్రాంగం విఫలమైందని లేదా రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర పరిపాలన సాగడంలేదని నిర్ణయించినపుడు, రాష్ట్రములో రాజ్యాంగ అత్యవసర పరిస్థితిని ప్రకటించాలని మరియు ఆర్టికల్ 356 క్రింద అధ్యక్ష పాలన విధించాలని రాష్ట్రపతికి సిఫారసు చేయవచ్చు. రాష్ట్రపతి పాలన కాలంలో మంత్రిమండలి లేనందున, గవర్నర్ రాష్ట్రపతి తరపున రాష్ట్ర పరిపాలనను నిర్వహిస్తారు.

2. శాసన అధికారములు

గవర్నర్ రాష్ట్ర శాసనసభ (ఆర్టికల్ 168) లో ఒక భాగం. కాబట్టి అతనికి శాసన అధికారాలు ఉన్నాయి. అతని శాసన అధికారాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

(i) రాష్ట్ర శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేస్తాడు, వాయిదా వేస్తాడు మరియు రద్దు చేస్తాడు.

(ii) అతను రాష్ట్ర శాసనసభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తాడు.

12th Political Science Telugu Unit 3.indd 54 10-05-2022 18:12:44

(iii) రెండు సభలలో ఆమోదించిన తర్వాత కూడా గవర్నర్ల అంగీకారం లేకుండా ఏ బిల్లు చట్టంగా మారదు. శాసనసభ ఆమోదించిన బిల్లులు గవర్నర్‌కు అనుమతి కోసం పంపబడతాయి. అతను తన సమ్మతిని ఇవ్వవచ్చు. లేదా దానిని వ్యతిరేకించవచ్చు లేదా బిల్లును అధ్యక్షుడి పరిశీలన కోసం రిజర్వు చేయవచ్చు. పునఃపరిశీలన కోసం బిల్లులను గవర్నర్ తిరిగి ఇవ్వవచ్చు. (సవరణలతో లేదా ఎలాంటి సవరణలు లేకుండా బిల్లును మళ్ళీ శాసనసభ ఆమోదించినట్లయితే, గవర్నర్ తన అంగీకారం ఇవ్వాలి.).

(iv) ఆర్టికల్ 213 ప్రకారం, శాసనసభ సమావేశాలు లేని కాలంలో గవర్నర్ ఆర్డినెన్స్ ప్రకటించవచ్చు (ఏదేమైనా, అటువంటి ఆర్డినెన్స్ కొనసాగింపు కోసం శాసనసభ తిరిగి సమావేశమైన కాలం నుండి 6 వారాల్లోపు రాష్ట్రశాసనసభ ఆమోదించాలి).

(v) ద్వి శాసనసభ ఉన్న రాష్ట్రంలో సాహిత్యం, విజ్ఞానం, కళ, సహకార ఉద్యమం లేదా సామాజిక సేవలకు సంబంధించి ప్రత్యేక జ్ఞానం లేదా ఆచరణాత్మక అనుభవం ఉన్న వ్యక్తుల నుండి శాసన మండలి సభ్యులుగా 1/6 మందిని గవర్నర్ ప్రతిపాదిస్తాడు. ఆంగ్లో – ఇండియన్ కమ్యూనిటీ నుండి ఒక వ్యక్తిని శాసనసభకు నామినేట్ చేయవచ్చు.

3. ఆర్థిక అధికారములు

గవర్నర్ క్రింద పేర్కొన్న ఆర్థిక అధికారాలను కలిగియుండును.

i) ఆర్థిక మంత్రి బడ్జెట్ లేదా ఆర్థిక నివేదికను శాసనసభ ముందు సమర్పించాలి. కానీ, గవర్నర్ ముందస్తు అనుమతి లేకుండా శాసనసభలో ద్రవ్య బిల్లును ప్రవేశ పెట్టరాదు.

ii) గవర్నర్ సిఫారసు లేకుండా, నిధుల గ్రాంట్ల కోసం డిమాండ్ చేయరాదు.

iii) గవర్నర్ శాసనసభ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, అత్యవసర పరిస్థితులలో చెల్లింపులు చేయగల రాష్ట్ర ఆకస్మిక నిధి యొక్క సంరక్షకుడు.

4. న్యాయ అధికారములు

గవర్నరుకు న్యాయ అధికారాలు క్రింది విధంగా ఉన్నాయి.

(i) అతను సబార్డినేట్ కోర్టుల నియామకాలు, పోస్టింగ్‌లు, పదోన్నతులు మొదలైన వాటిని నిర్ణయిస్తాడు (ఉదా॥ జిల్లా కోర్టులు, మునిసిఫ్ కోర్టు).

(ii) హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలు చేస్తున్నప్పుడు ఆయన భారత రాష్ట్రపతిని సంప్రదించవచ్చు.

(iii) రాష్ట్ర కార్యనిర్వాహక అధికారం విస్తరించెడి విషయానికి సంబంధించిన ఏదైనా చట్టానికి వ్యతిరేకంగా నేరానికి పాల్పడిన వ్యక్తి యొక్క శిక్షను నిలిపివేయడం, రద్దు చేయడం, సమీక్ష చేయడం, క్షమించడం వంటి అధికారాలు గవర్నర్‌కు ఉంది.

5. విచక్షణాధికారములు

గవర్నరుకు తన జ్ఞానం మరియు విచక్షణను ఉపయోగించి స్వతంత్రముగా వ్యవహరించే అధికారములు ఉన్నాయి. అతని విచక్షణ అధికారాలకు సంబంధించినవి ఈ క్రింది విధముగా ఉన్నాయి.

(i) ఏ ఒక్క పార్టీ లేదా నాయకుడు పూర్తి మెజారిటీ సాధించని ప్రత్యేక సందర్భంలో గవర్నరే ముఖ్యమంత్రిని నియామకం చేయవచ్చును.

(ii) ఏ ఒక్క పార్టీ లేదా నాయకుడు మెజారిటీ కోల్పోయిన తరువాత లేదా అవిశ్వాస తీర్మానంలో ఓడిపోయిన తర్వాత కూడా రాజీనామా చేయడానికి నిరాకరించిన మంత్రిత్వ శాఖను తొలగించడం.

(iii) మెజారిటీ మద్దతు కోల్పోయిన ముఖ్యమంత్రి సలహా మేరకు అసెంబ్లీని రద్దు చేయుట.

(iv) రాజ్యాంగ యంత్రాంగ వైఫల్యం గురించి మరియు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడం గురించి అధ్యక్షుడికి నివేదిక పంపడం.

(v) శాసనసభ ఆమోదించిన బిల్లులకు అనుమతి ఇవ్వడం.

12th Political Science Telugu Unit 3.indd 55 10-05-2022 18:12:44

రాష్ట్రపతి పాలన : విదేశీ దురాక్రమణ లేదా సాయుధ తిరుగుబాటు వల్ల తలెత్తే సంక్షోభ పరిస్థితిని తీర్చడానికి గవర్నర్‌కు అత్యవసర అధికారాలు లేవు. కానీ, అధ్యక్షుడికి నివేదిక ఇచ్చే అధికారం ఆయనకు ఉంది. రాజ్యాంగములోని నిబంధనలకు అనుగుణంగా రాష్ట్రప్రభుత్వాన్ని కొనసాగించలేము (ఆర్టికల్ 356), రాష్ట్ర ప్రభుత్వ పాలనా బాధ్యతలను స్వీకరించమని రాష్ట్రపతిని ఆహ్వానించడం గవర్నర్ పరిధిలో ఉంటుంది.

అడ్వకేట్ జనరల్



ప్రతి రాష్ట్రానికి ఒక అడ్వకేట్ జనరల్ ఉంటారు. ఇతను భారతదేశ అటార్ని జనరల్‌కు అధికార ప్రతినిధిగా అతని బాధ్యతలను రాష్ట్రంలో నిర్వర్తించును. హైకోర్టు న్యాయమూర్తిగా అర్హత పొందిన వ్యక్తిని అడ్వకేట్ జనరల్‌గా గవర్నర్ నియమిస్తాడు.

కృత్యము



అధ్యక్షుడు మరియు ప్రభుత్వం యొక్క అధికారాలను పోల్చండి. మీకు ఏమైనా తేడా కనబడుతున్నదా?

3.5.2 ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రిమండలి

ముఖ్యమంత్రి స్థానం

ముఖ్యమంత్రి కేబినెట్ మరియు మంత్రిమండలికి అధిపతి. ఆచరణలో అతను రాష్ట్రానికి నిజమైన కార్యనిర్వాహక అధిపతి. భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 164(1) ప్రకారం ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని రాష్ట్రగవర్నర్ నియమించాలి.

ముఖ్యమంత్రి యొక్క అధికారాలు మరియు విధులు

రాష్ట్రానికి నిజమైన కార్యనిర్వాహక అధిపతిగా, ముఖ్యమంత్రి విస్తృత అధికారాల పొందుతారు. అనేక విధులు నిర్వహిస్తారు. ముఖ్యమంత్రి యొక్క ముఖ్యమైన అధికారాలు మరియు విధులు.

i) మంత్రిమండలి అధిపతిగా, మంత్రిత్వ శాఖ ఏర్పాటులో ముఖ్యమంత్రికి ఎక్కువ అధికారాలు ఉన్నాయి. అతను మంత్రుల నియామకాన్ని సిఫారసు చేయవచ్చు మరియు వారిని కేబినెట్ మంత్రులు లేదా రాష్ట్ర మంత్రులు లేదా సహాయ మంత్రులుగా నియమింపవచ్చు. అతను మంత్రుల శాఖలను మార్చుగలడు. మంత్రులను తొలగించాలని సిఫారసు చేయవచ్చు.

ii) అతను కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు మరియు ప్రభుత్వ ప్రధాన విధాన నిర్ణయాలు తీసుకుంటారు.

iii) అతను మంత్రిమండలి మరియు గవర్నరు మధ్య ఏకైక సంధాన కర్తగా పని చేస్తాడు. పరిపాలన మరియు శాసన ప్రతిపాదనలకు సంబంధించిన మంత్రి వర్గ నిర్ణయాలను ఆయన గవర్నరుకు తెలియజేస్తాడు.

iv) శాసనసభకు సమర్పించెడి అన్ని రకాల పత్రాలు, ముసాయిదాలు మరియు తీర్మానాలను ముఖ్యమంత్రి ముందస్తు తనిఖీ చేయును. తీర్మానం మొదలైన వాటిని పరిశీలిస్తుంది. అదిశాసనసభముందుంచాలి.

v) రాజ్యాంగ పరంగా అన్ని ప్రధాన నియామకాలు గవర్నర్ చేత జరుగుతాయి. ఆచరణలో అటువంటి నియామకాలన్నీ వాస్తవానికి ముఖ్యమంత్రి సలహా మేరకు జరుగుతాయి.

రాష్ట్ర మంత్రిమండలి (State Council of Ministers)

పరిచయం

భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 163 (1) ప్రకారంగా, గవర్నర్ తన అభీష్టానుసారం వ్యవహరించాల్సిన అవసరం ఉన్నప్పుడు తప్ప, తక్కిన సమయాల్లో తన విధులను నిర్వర్తించడంలో సహాయపడటానికి మరియు సలహా ఇవ్వడానికి ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రిమండలి ఉండాలి.

12th Political Science Telugu Unit 3.indd 56 10-05-2022 18:12:44

కేంద్ర మంత్రిమండలి మాదిరిగానే రాష్ట్ర మంత్రిమండలి ఏర్పడుతుంది. శాసనసభలో మెజారిటీ పార్టీ లేదా సంకీర్ణ పార్టీల నాయకుడిని గవర్నర్ ముఖ్యమంత్రిగా నియమిస్తారు. మంత్రిమండలిలోని ఇతర మంత్రులను గవర్నర్ ముఖ్యమంత్రి సలహామేరకు నియమిస్తాడు.

కృత్యము



- తమిళనాడు ముఖ్యమంత్రుల జాబితాను రూపొందించండి.
- వారు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను పొందుపరచండి.
- మీకు ఇష్టమైన ముఖ్యమంత్రిని గూర్చి కొన్ని వాక్యాలు రాయండి.
- మీ రాష్ట్రంలో మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వరుసగా వ్రాయండి.

మంత్రిమండలి పదవీకాలం

రాజ్యాంగం ప్రకారం గవర్నర్ అభీష్టానుసారం మంత్రిమండలి పదవిలో ఉంటుంది. కానీ, వాస్తవానికి ముఖ్యమంత్రి అభీష్టానుసారం మంత్రిమండలి పదవిలో ఉంటుంది. ఎందుకంటే గవర్నర్ ముఖ్యమంత్రి సలహా మేరకు పని చేస్తాడు. మంత్రిమండలి ముఖ్యమంత్రికి వ్యక్తిగతంగా బాధ్యత వహిస్తుంది. మంత్రిమండలి రాష్ట్ర శాసనసభకు సమిష్టిగా బాధ్యత వహిస్తుంది. అంటే మంత్రిమండలి ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేస్తుంది.

రాష్ట్ర మంత్రి వర్గం (The State Cabinet)

మంత్రిమండలిలో కేబినెట్ మంత్రులు, రాష్ట్రమంత్రులు మరియు సహాయ మంత్రులు ఉంటారు. కేంద్ర కేబినెట్ మంత్రివర్గంలాగా రాష్ట్రంలో రాష్ట్ర మంత్రివర్గం ఉంటుంది. రాష్ట్ర మంత్రి వర్గం యొక్క కేబినెట్ మంత్రులు సాధారణంగా మంత్రిమండలి యొక్క ప్రముఖ మంత్రులు. దీనికి ముఖ్యమంత్రి నేతృత్వం వహిస్తాడు. మంత్రి వర్గం తరపున కేబినెట్ నిర్ణయాలు తీసుకుంటుంది మరియు మంత్రులందరూ కేబినెట్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటారు.

సృజనాత్మకత !

రాష్ట్ర మంత్రుల సమిష్టి బాధ్యతకు సంబంధించిన చిత్ర నమూనాను చూపండి.

చర్చావేదిక



చర్చా వేదిక !!

ప్రధాన కార్యదర్శి Vs కేబినెట్ కార్యదర్శి

చర్చించుము...

ప్రధాన కార్యదర్శి మరియు కేబినెట్ కార్యదర్శి మధ్య గల సారూప్యతలు మరియు తేడాలు.

పదకోశము



- **ఇంగ్లీషు వెస్ట్ మినిష్టర్ మోడల్ (English West Minister Model) :** పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ యునైటెడ్ కింగ్‌డమ్‌లో పరిణామం చెందింది. ఇది శాసనసభను నిర్వహించడానికి అనేక వరుస ప్రక్రియలను సూచిస్తుంది.
- **ఆదేశం (Mandate) :** ఒక నిర్ధిష్ట మార్గంలో పనిచేసే అధికారం.
- **ఐక్యత (Unity) :** ఒక్కటిగ లేదా సమూహంగా చేరిన స్థితి
- **సమగ్రత (Integrity) :** అవిభక్త మరియు ఉమ్మడి స్థితి.
- **సంఘీభావం (Solidarity) :** ఒక సమూహం లేదా దేశంలోని ఐక్యత లేదా పరస్పర మద్దతు

12th Political Science Telugu Unit 3.indd 57 10-05-2022 18:12:45

- **నియామకం (Nomination) :** ఎన్నిక కోసం లేదా గౌరవం కోసం లేదా అవార్డు కోసం అభ్యర్థిగా ప్రతిపాదించడం లేదా అధికారికంగా ప్రవేశించడం.
- **బ్యాలెట్ పేపర్ (Ballot paper) :** ఓటు నమోదు చేయడానికి ఉపయోగించే కాగితం.
- **ప్రమాణం (Oath) :** ఒక గంభీరమైన వాగ్దానం, ఒక లక్షణ చర్య లేదా ప్రవర్తన గురించి తరచుగా దైవీక సాక్షిని పిలవడం.
- **భావించడం (Deemed) :** ఒక నిర్దిష్ట మార్గంలో గుర్తించడం లేదా పరిగణించబడడం.
- **జీత భత్యాలు (Emolument) :** ఉపాధి లేదా కార్యాలయం నుండి లభించెడి జీతం లేదా లాభం లేదా రుసుము
- **అభిశంసన (Impeachment) :** ప్రభుత్వ కార్యకలాపాలలో చేసిన దుష్ప్రవర్తనపై ఆరోపణ.
- **తీర్మానము (Resolution) :** సాధారణంగా అందరి ఆమోదం తీసుకున్న తరువాత శాసనసభ లేదా ఇతర అధికారిక సమావేశంలో అంగీకరించిన అభిప్రాయం లేదా ఉద్దేశ్యం యొక్క అధికారిక వ్యక్తీకరణ.
- **పదవీకాలం (Tenure) :** విధులను నిర్వర్తించెడి కాల వ్యవధి.
- **శూన్యము (Void) :** చెల్లుబాటు కాదు లేదా చట్టబద్ధంగా కట్టుబడి ఉండదు.
- **ప్రేరేపించడం (Invoking) :** ఒక అంశాన్ని లేవనెత్తడం
- **అధికారిక పిలుపు (Summoning) :** హాజరు కావడానికి ఆదేశించడం
- **ముగింపు (Proroguing) :** పార్లమెంటు లేదా ఇతర శాసనసభ సమావేశాలను రద్దు చేయకుండా నిరవధికంగా వాయిదా వేయడం.
- **వీటో (Veto) :** ఒక నిర్ణయాన్ని లేదా చట్టాన్ని రూపొందించే సంస్థ చేసిన ప్రతిపాదనను తిరస్కరించే రాజ్యాంగ హక్కు.
- **తాత్కాలిక తొలగింపు (Suspensive) :** ఏదైనా సంఘటనకు సంబంధించిన చట్టపరమైన క్రమశిక్షణా చర్య.
- **చాటింపు (Promulgating) :** అధికారిక ప్రకటన ద్వారా న్యాయ డిగ్రీని అమలులోకి తెస్తుంది
- **శాసన విధి (Ordinance) :** అధికారిక ఆదేశం
- **రద్దు (Abrogation) :** ఒక చట్టం, హక్కుల ఒప్పందం యొక్క రద్దు.
- **ఆకస్మిక నిధి (Contingency) :** యాదృచ్ఛిక ఖర్చులు.
- **అధికారిక కార్యాలయం (Ex-officio) :** ఒకరి స్థానం లేదా ఉద్యోగ హోదా.
- **అధ్యక్షత వహించు (Preside) :** సమావేశంలో అధికారం ఉన్న స్థితిలో ఉంచడం.
- **సంకీర్ణము (Coalition) :** ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే రాజకీయ పార్టీల సంయుక్త చర్యల కోసం తాత్కాలిక కూటమి.
- **విచక్షణ (Discretionary) :** ఒక నిర్దిష్ట పరిస్థితిలో ఏమి చేయాలో నిర్ణయించే హక్కు.
- **పోర్టు పోలియో (Portfolio) :** ఒక మంత్రి మరియు రాష్ట్ర కార్యదర్శి యొక్క స్థానం మరియు విధులు.
- **ద్విభజనం (Bifurcate) :** రెండు శాఖలు లేదా రెండు భాగాలుగా చేయడం.
- **త్రివిభజనం (Trifurcate) :** మూడు శాఖలుగా విడదీయడం.
- **సమ్మేళనం (Amalgamate) :** ఒక సంస్థ లేదా నిర్మాణాన్ని ఏర్పరచటానికి ఏకం చేయటం.
- **ప్రతినిధి (Spokesperson) :** సమూహం లేదా వ్యక్తి తరపున ప్రకటనలు చేసే వ్యక్తి.
- **రాజ్యం (Realm) :** రాజ్యం లేదా సార్వభౌమత్వం.
- **ఏకగ్రీవము (Unanimous) :** సంపూర్ణ అంగీకారము.
- **సంక్షోభం (Crisis) :** తీవ్రమైన కష్టం లేదా ప్రమాద కాలము.
- **ప్రకటన (Proclaim) :** అధికారికంగా లేదా బహిరంగంగా ప్రకటించడం.

12th Political Science Telugu Unit 3.indd 58 10-05-2022 18:12:45

❖ **రద్దు (Dissolution) :** అసెంబ్లీ, భాగస్వామ్యం లేదా అధికారిక సంస్థను అధికారికంగా ముగించడం లేదా తొలగించడం.

❖ **వాయిదా (Adjourning) :** తరువాత ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో వాయిదా వేయడం.

❖ **లెఫ్టినెంట్ (Lieutenant) :** అత్యున్నత అధికారి కొరకు నియమింపబడిన సహాయక అధికారి లేదా ప్రత్యామ్నాయం.

❖ **సమ్మతి (Assent) :** ఆమోదం లేక ఒప్పందం యొక్క వ్యక్తీకరణ.

❖ **దురాక్రమణ (Aggression) :** ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా హఠాత్తుగా దాడి చేయుట.

❖ **తిరుగుబాటు (Rebellion) :** స్థాపించబడిన ప్రభుత్వం లేదా నాయకుడిపై సాయుధ విప్లవము.

❖ **ప్రముఖ (Prominent) :** ముఖ్యమైన.

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము :

1. భారత రాష్ట్రపతి అనగా ------
   అ) భారత వాస్తవ పరిపాలనాధిపతి
   ఆ) భారత రాజ్యాంగ అధిపతి
   ఇ) దేశ మరియు ప్రభుత్వాధినేత
   ఈ) అధికార పార్టీచే నియమితుడైన ప్రభుత్వాధినేత
2. భారత రాష్ట్రపతి పదవీకాలం ముగియక ముందే అతనిని తొలగించే అధికారం కలిగినవారు.
   అ) భారత ప్రధాన న్యాయమూర్తి
   ఆ) కేంద్ర మరియు రాష్ట్ర శాసనసభలు
   ఇ) పార్లమెంటు ఉభయ సభలు
   ఈ) సుప్రీం కోర్టు
3. రాష్ట్రపతి మరణానంతరం, ఉపరాష్ట్రపతి ఎంత కాలము ఆ పదవిలో ఉండనగును?
   అ) అపరిమిత కాలం ఆ) ఆరు నెలలు వరకు
   ఇ) ఒక సంవత్సర కాలం ఈ) మూడు సంవత్సరములు
4. భారత ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించునది.
   అ) సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆ) పార్లమెంటు
   ఇ) రాష్ట్రపతి ఈ) సుప్రీం కోర్టు
5. క్రింది మంత్రులలో ఎవరు కేబినెట్ సభ్యులు?
   అ) కేబినెట్ హోదా ఉన్న మంత్రులు ఆ) రాష్ట్ర మంత్రులు
   ఇ) సహాయ మంత్రులు ఈ) పైవారందరూ
6. రాష్ట్రపతి మరియు మంత్రిమండలి మధ్య సంధానకర్త
   అ) లోక్‌సభ స్పీకరు ఆ) ప్రధాన మంత్రి
   ఇ) ప్రతిపక్ష నేత ఈ) ఉపరాష్ట్రపతి

12th Political Science Telugu Unit 3.indd 59 10-05-2022 18:12:45

7. దేశంలో దామాషా ప్రాతినిధ్యం అవసరం లేనిది

అ) రిజర్వు చేసిన నియోజక వర్గాలు లేనిచోట

ఆ) ద్వి పార్టీ వ్యవస్థ అభివృద్ధి చెందిన చోట

ఇ) ప్రస్తుత – గత – రాబోయే వ్యవస్థ ప్రబలంగా ఉన్నచోట

ఈ) అధ్యక్ష మరియు పార్లమెంటరీ తరహా ప్రభుత్వాల కలయిక ఉన్నచోట

8. రక్షక దళాల కమాండర్ ఇన్ చీఫ్ ఎవరు?

అ) రక్షణ మంత్రి ఆ) రాష్ట్రపతి

ఇ) ప్రధాన మంత్రి ఈ) ఎవరూకాదు

9. రాజ్యసభకు అధ్యక్షుడు ఎవరు?

అ) స్పీకరు ఆ) ఉపరాష్ట్రపతి

ఇ) రాష్ట్రపతి ఈ) ఫ్రిసైడింగ్ అధికారి

10. రాజ్యసభ గరిష్ట సభ్యుల సంఖ్య

అ) 200 ఆ) 250

ఇ) 280 ఈ) 300

11. భారత రాజ్యాంగం ప్రకారం లోక్‌సభ క్రింది హోదాను అనుభవిస్తుంది.

అ) దిగువ స్థానం ఆ) ఉన్నత స్థానం

ఇ) రాజ్యసభతో సమాన హోదా ఈ) ఏదీకాదు

12. క్రింది అత్యవసర పరిస్థితుల్లో ఏది ఇప్పటి వరకు ప్రకటించలేదు?

అ) జాతీయ అత్యవసర పరిస్థితి

ఆ) రాజ్యాంగ యంత్రాంగం విఫలమైన కారణంగా అత్యవసర పరిస్థితి

ఇ) ఆర్థిక అత్యవసర స్థితి

ఈ) పైవన్నీ సమానంగా

13. రాష్ట్రపతి రాజ్యసభకు ప్రతిపాదించే (నియమించెడి) వ్యక్తులు ఎవరు?

అ) భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నవారు

ఆ) క్రియాశీలక రాజకీయాల నుండి రిటైర్ అయినవారు

ఇ) దేశానికి మెరుగైన సేవలు అందించినవారు

ఈ) లలితకళలు, సాహిత్య, సామాజిక సేవలలో గుర్తింపు పొందినవారు

14. ప్రధాన మంత్రి ఎవరికి అధిపతి?

అ) దేశానికి

ఆ) ప్రభుత్వానికి

ఇ) దేశానికి మరియు ప్రభుత్వానికి

ఈ) దేశానికిగాని, ప్రభుత్వానికిగాని కాదు.

15. మంత్రిమండలి సభ్యులు సమిష్టిగా ఎవరికి బాధ్యత వహిస్తారు?

అ) లోక్ సభ

ఆ) రాజ్యసభ

ఇ) లోక్ సభ మరియు రాజ్యసభ

ఈ) లోక్ సభ, రాజ్యసభ మరియు రాష్ట్రపతి

12th Political Science Telugu Unit 3.indd 60 10-05-2022 18:12:45

II. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులు వ్రాయుము.

1. కార్యనిర్వాహకతను నిర్వచింపుము. కేంద్ర ప్రభుత్వములోని రెండు భాగాలను పేర్కొనండి?
2. ఎన్నికల కోటా ఎలా లెక్కించబడుతుంది?
3. రాష్ట్ర మంత్రివర్గం గురించి క్లుప్తంగా రాయండి.
4. రాష్ట్రపతి పాలన అనగా నేమి?
5. రాజ్యసభ, లోక్‌సభ మధ్య తేడాలను రాయండి.
6. భారత ఉపరాష్ట్రపతిగా ఎంపిక కావడానికి కావలసిన అర్హతలేమిటి?
7. రాష్ట్రపతి పదవిని స్వీకరించునపుడు చేయు ప్రమాణాలు ఏమిటి?

III. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు వ్రాయుము.

1. రాష్ట్రపతి నియామకానికి నిబంధనలు, వారి వేతనాలు మరియు భత్యాలు ఏమిటి?
2. ఉపరాష్ట్రపతి యొక్క విధులు మరియు బాధ్యతలు తెలపండి.
3. రాష్ట్రపతి ఎంపిక ఎలా జరుగుతుంది? ఎలక్టోరల్ కోటా గురించి తెలపండి.
4. మంత్రిమండలి యొక్క వ్యక్తిగత మరియు సమిష్టి బాధ్యత గురించి రాయండి.
5. ముఖ్యమంత్రి యొక్క అధికారాలు మరియు విధులు ఏమిటి?
6. గవర్నరు నియామకం, పదవీకాలం మరియు హోదా గురించి సంక్షిప్తంగా రాయండి.

IV. క్రింది ప్రశ్నలకు వివరంగా సమాధానాలు వ్రాయుము.

1. రాష్ట్రపతి యొక్క విధులు మరియు అధికారములను వివరించుము.
2. ప్రధానమంత్రి విధులు మరియు అధికార హోదా గురించి సవివరంగా వ్రాయండి.
3. ప్రధాన మంత్రి కార్యాలయం యొక్క విధులు ఏమిటి?
4. గవర్నరు యొక్క అధికారాలు మరియు విధులను వివరించండి.
5. భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 356 ను విమర్శనాత్మకంగా విశ్లేషించండి.

పరిశీలనా గ్రంథాలు

- Gyanender Singh(2008), Indian Constitution and government, Omega Publications, New Delhi.
- J.C. Johari (2013), The Constitution of India: A Politico-Legal Study, Sterling Publishers Pvt. Ltd.,New Delhi.
- M. Laxmikanth(2008), Indian Polity, Tata Mcgraw-Hill Publishing company Ltd, New Delhi.
- B.S. Raman (2011), Constitution of India, United Publishers, Mangalore.
- Durga Das Basu (1997), Introduction to the Constitution of India, Prentice –Hall of India Pvt, Ltd.,New Delhi.
- J.C. Johari (2004), Indian Polity, Lotus Press, New Delhi.

12th Political Science Telugu Unit 3.indd 61 10-05-2022 18:12:45



అంతర్జాల కృత్యము

కార్యనిర్వాహక శాఖ

ఈ కృత్యము ద్వారా ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల పేర్లను తెలుసుకోవచ్చు.



ఆచరణ సోపానాలు

సోపానము 1- GOOGLE తెరచి 'చీఫ్ మినిష్టర్ ఆఫ్ ఇండియా – క్విజ్' అని టైపు చేయుము. లేదా QR సంకేతాన్ని స్కాన్ చేయుము.

సోపానము 2 - 'ప్లే క్విజ్'పై క్లిక్ చేయుము.

సోపానము 3 - ముఖ్యమంత్రి పేరు తెలుసుకోవలసిన రాష్ట్రంపై క్లిక్ చేయుము. (ఉదా॥ తమిళనాడు)

URL:

https://www.sporcle.com/games/staarmaan/chief-ministers-of-india

* పటములు సూచన కొరకు మాత్రమే.

12th Political Science Telugu Unit 3.indd 62 10-05-2022 18:12:45

అధ్యాయము 4

భారత న్యాయశాఖ



అభ్యసన లక్ష్యాలు



LTQ84



- భారత న్యాయశాఖ యొక్క స్వభావం మరియు ప్రాముఖ్యతను చర్చించడం.
- భారతీయ న్యాయశాఖ యొక్క ఏర్పాటును తెలుసుకోవడం.
- భారతన్యాయశాఖ యొక్క లక్షణాలను పరిశీలించడం.
- రాజ్యాంగం యొక్క వ్యాఖ్యాతగా న్యాయశాఖ పాత్రను అంచనా వేయడం.
- న్యాయశాఖ స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించెడి కార్యక్రమాలను చర్చించడం.
- న్యాయ సమీక్ష మరియు ప్రజా ప్రయోజన వ్యాజ్యం యొక్క స్వభావం మరియు ప్రాముఖ్యతను వివరించడం.
- రాజ్యాంగ చట్టం, పరిపాలనా చట్టం మరియు భారతీయ శిక్షాస్మృతి మొదలగు వాటి స్వభావం గురించి తెలుసుకోవడం.
- భారతదేశ సుప్రీంకోర్టు అధికారాలు మరియు విధులను వివరించడం.
- హైకోర్టులు మరియు సబార్డినేట్ కోర్టుల వ్యవస్థాపన, అధికారాలు మరియు విధులను గురించి తెలుసుకోవడం.

న్యాయశాఖ ఖచ్చితంగా ఏమి చేస్తుంది? ప్రజలు శాసనశాఖ మరియు కార్యనిర్వహక శాఖల కంటే న్యాయశాఖను ఎక్కువగా విశ్వసించడం నేను చూశాను. వారి హక్కులు ఉల్లంఘించబడినప్పుడల్లా వారి అధికారములు, హక్కులు పరిరక్షించబడతాయనే నమ్మకంతో న్యాయశాఖ దిశగా వచ్చుచున్నారు.

భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం

దృష్టాంత వ్యాఖ్య

"సుప్రీంకోర్టు (సర్వోన్నత న్యాయస్థానం) అఖిల భారత న్యాయస్థానం, రాజకీయాలు మరియు రాజకీయ సిద్ధాంతాలకు అతీతంగా ప్రత్యేకతను కలిగి ఉంటుంది. ఇది ప్రభుత్వ మార్పులను ఏ మాత్రం పట్టించుకోదు. న్యాయస్థానం ఆచరణలో గల చట్టం ప్రకారం పనిచేస్తుంది. అందరిపై సద్భావన మరియు సానుభూతి కలదు. కానీ, ఎవరితోను సంబంధం లేదు" గౌరవనీయులైన శ్రీ హరిలాల్ జె.కానియ, భారతదేశ మొదటి ప్రధాన న్యాయమూర్తి.

న్యాయశాఖ ప్రభుత్వంలోని మూడు అంగములలో ఒకటి. శాసనశాఖ మరియు కార్యనిర్వహక శాఖ మిగిలిన రెండు అంగములు. న్యాయశాఖ చట్టం యొక్క వ్యాఖ్యానంలో నిమగ్నమై ఉంది. ఇది రాజ్యాంగం యొక్క సంరక్షకుడిగా పనిచేస్తుంది. ఇది న్యాయం యొక్క పరిపాలనకు హామీ ఇస్తుంది. వ్యక్తిగత మానవ హక్కులు, ప్రాధాన్యతలు మొదలగువాటిపై ప్రభుత్వం మరియు వ్యక్తులచే చేయబడు ఆక్రమణల నుండి వ్యక్తిని కాపాడుతుంది. స్వతంత్ర మరియు నిష్పాక్షిక న్యాయశాఖ అనేది నాగరిక రాజ్యం యొక్క పనితీరుకు ముందస్తు అవసరం. భారతదేశం వంటి సమాఖ్య

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 63 11-03-2023 12:47:43

1. బెయిల్ కోసం తిరుక్కురళ్ పద్యాలను వల్లించడం.

ఫిబ్రవరిలో కవి సెయింట్ తిరువల్లువర్ ప్రాసిన తిరుక్కురళ్ గ్రంథంలోని 10 శ్లోకాలను ప్రతిరోజూ 10 రోజుల పాటు పఠించాలని బెయిల్ మంజూరు చేయాలన్న షరతుగా తమిళనాడు కోర్టు ఆదేశించింది. ఒక వ్యక్తిపై దాడి చేసినట్లు అభియోగాలు మోపబడిన విద్యార్థులను, ఈ ప్రాంతంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత మాధ్యమిక పాఠశాలలో ఒక తమిళ ఉపాధ్యాయుడి ముందు పద్యాలను పఠించడానికి హాజరు కావాలని మేట్టుపాలయం కోర్టు ఆదేశించింది. 10వ రోజు చివర్లో విద్యార్థులకు సర్టిఫికేట్ ఇవ్వమని కోర్టు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులను కోరింది.

2. మధురై హైకోర్టు శాఖ తిరుక్కురళ్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేయుటకు మార్గం సుగమం చేసినది.



మద్రాసు హైకోర్టు యొక్క మధురై శాఖ న్యాయస్థానము ఒసగిన తీర్పులలో తమిళనాడు పాఠశాలలో తిరుక్కురళ్‌ను నిశితంగా పఠించుటకుగాను ఒసగిన తీర్పు ప్రాముఖ్యత గాంచినది. ఈ న్యాయస్థానము గత 2017వ సంవత్సరం తమిళనాడు ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖకు జారీచేసిన ఉత్తర్వులలో పాఠశాల పాఠ్యాంశములలో తిరుక్కురళ్‌లోని 133 అధ్యాయములలో 108 అధ్యాయములు చేర్చవలెనని తెలిపినది. మధురై బెంచ్ ఆదేశాలను 2017-18 విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు 1330 సూక్తులను బోధించడానికి ప్రభుత్వం అమలు చేసింది. 6 నుండి 12వ తరగతి విద్యార్థులు శ్రీసూక్తులను, వాటి భావాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని ఆదేశించినది. తద్వారా పాఠశాల విద్యార్థులు తిరుక్కురళ్ సూక్తులను నేర్చుకొనుచున్నారు.

ప్రపంచ వ్యాప్తంగా 60 భాషల్లోకి అనువదించబడిన భారతదేశ పురాతన లౌకిక గ్రంథం తిరుక్కురళ్.

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 64 11-03-2023 12:47:44

రాజకీయాలలో న్యాయశాఖ ఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. ఇది కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య అధికార పరిధిలోని వివేధాలను పరిష్కరించే రక్షకుడిగా కూడా పనిచేస్తుంది.

సమూహ కృత్యము



మీరు ఏమనుకుంటున్నారు?

ఇవ్వబడిన మూడు రకాలైన కేస్ స్టడీస్ జాగ్రత్తగా చదివిన తర్వాత, ఒక న్యాయమూర్తి యొక్క అర్హతను గూర్చి చర్చించుము.

ఎలాంటి వ్యక్తి ఒక మంచి న్యాయమూర్తిగా ఉండగలడు? మీ బృంద సభ్యులతో చర్చించండి. ఒక వ్యక్తిని న్యాయమూర్తిగా నియమించే ముందు అతని వ్యక్తిత్వం ఎలా ఉండవలెనని 5 మంది సభ్యులు కలిగిన ఒక బృందం ఏర్పాటు చేసి, వివాదించి, దానిని 250 పదాలకు మించని ఒక పేరాగా రాయండి. దానిని మీ తరగతి గది నోటీసు బోర్డులో ప్రదర్శించండి.

4.1 భారత న్యాయవ్యవస్థ పరిణామాభివృద్ధి:

ప్రాచీన భారతదేశంలో న్యాయవ్యవస్థ:

భారతదేశం వివిధ జాతులు, విభిన్న సంస్కృతులు, విభిన్న భాషలు, రాజకీయ మరియు సామాజిక వ్యవస్థల ఉపఖండంగా ఉంది. పురాతన కాలంలో అలాగే మధ్యయుగ కాలంలో భారత రాష్ట్రాలు ఏవీ కార్యనిర్వహకత నుండి న్యాయ విధులను వేరుచేయలేదు. వేదకాలంలో కుటుంబ అధిపతి (కులప లేదా కులపటో) యొక్క అధికారం రాచరిక జోక్యాల నుండి నిరోధించబడింది. అదే విధంగా గ్రామ, గోప, విషయ, జన మరియు గణ వంటి వంశ లేదా గిరిజన వ్యవస్థలు స్వయంప్రతిపత్తి అధికారాలను పొందాయి. ప్రాచీన భారతీయ రాచరిక పాలనలో రాజు అత్యున్నత న్యాయ అధికారిగా పరిగణించబడ్డాడు. రాజు ఇష్టానుసారం చట్టం, అతని మాట శాసనముగాను, అంతిమ తీర్పుగాను ఉండినది.

ఏదేమైనా స్థానిక పరిపాలనా వ్యవస్థల ద్వారా చాలా వివాదాలు పరిష్కరించబడ్డాయి. కుల సంస్థల ద్వారా స్థానిక స్థాయిలో పరిష్కరించబడ్డాయి. దేశద్రోహం వంటి తీవ్రమైన వివాదములను మాత్రము రాజు తన ఆస్థానంలో విచారించేవారు. అచ్చట వ్యవస్థీకృత న్యాయశాస్త్రం లేదా న్యాయవిధానాలు పాటింపబడలేదు. చాలా తరచుగా నిందితుడు తన అమాయకత్వాన్ని సాక్ష్యాలు మరియు సాక్షుల ద్వారా లేదా అగ్ని పరీక్ష, నీటిలో మునుగుట మరియు విష పరీక్ష వంటి వివిధ రకాల పరీక్షల ద్వారా నిరూపించుకోవాలి.

శిక్షలు (శిక్షా వ్యవస్థ) కఠినమైనవిగా మరియు క్రూరముగా ఉండినవి. కొరడా దెబ్బలు కొట్టడం, అవయవాలు కత్తిరించిడం, కఠినమైన కారాగార శిక్ష, ఆస్తిని జప్తు చేయడం, శిరచ్ఛేదం, ఉరితీయడం, ఏనుగుల చేత తొక్కించడం మొదలగునవి నేరస్తులకు విధించిన కొన్ని శిక్షలు. బ్రాహ్మణ ప్రభావానికి గురైన రాజ్యాలలో విచారణ మరియు శిక్షలు విధించడంలో స్మృతి ఆధారము చేసుకొనబడినది.

మనుస్మృతి, నారదస్మృతి మరియు యాజ్ఞవల్క్య స్మృతి వంటి అనేక స్మృతులు ఉన్నాయి. ఇవి మనుస్మృతికి దగ్గరసంబంధాన్ని కలిగియుంటాయి, ఇతర స్మృతులు వైవిధ్యాలు కలిగియుంటాయి. స్మృతులు సాధారణంగా వర్ణ–జాతి సామాజిక క్రమాన్ని సమర్థించునవిగా ఉండినవి. చట్ట భావనకు ముందు, సమానత్వమనునది లేదు. బ్రాహ్మణులు ఎక్కువగా సాధారణ విధానాలు మరియు సాధారణ శిక్షల నుండి నిరోధించబడిరి. బ్రహ్మణులు ఏ రకమైన ఘోరమైన నేరాలకు పాల్పడినప్పటికి, శారీరక శిక్ష లేదా మరణ శిక్షనుండి మినహాయించాల్సి ఉంటుంది. మరోవైపు అణగారిన కులాలు తీవ్రమైన వేధింపులకు మరియు తీవ్రమైన శిక్షలకు గురయ్యారు. కుల

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 65 11-03-2023 12:47:44

ఆధారిత వృత్తులను మార్చడం (వర్ణ సంగ్రహ) తీవ్రమైన నేరంగా పరిగణించబడింది.

నేరాల సందర్భాలను పరిమితం చేయుటకుగాను అర్థశాస్త్రం అసమానమైన శిక్షలను సూచిస్తుంది. రాజ్య ఆదాయానికి ప్రధాన వనరుగా నేరస్థులపై జరిమానాలు మరియు ఆస్తులను జప్తు చేయడం వంటివి ఉండినవి. స్మృతులు స్త్రీలను హీనమైన వారిగానే భావించినవి మరియు వారసత్వ విషయాలలో కూడా వారికి వ్యతిరేకంగా పక్షపాతం చూపించారు. శూద్రులు మరియు పంచములు న్యాయమైన విచారణ మరియు న్యాయమైన శిక్షకు అనర్హులైరి. వాణిజ్య వివాదాలు, ఎక్కువగా వాణిజ్య సమూహముల ద్వారా పరిష్కరించబడ్డాయి. అదేవిధముగా ప్రతి చేతివృత్తి పనివారు తమ వివాదాలను పరిష్కరించడానికి వారి స్వంత సంఘము (గిల్డ్)ను ఏర్పరచుకొనిరి. పల్లవ – పాండ్య – చోళ సామ్రాజ్యం యొక్క మహాసభలు బ్రాహ్మణులను న్యాయ విచారణ నుండి తప్పించాయి. మహాసభ వారియం (ధర్మవారియం, న్యాయ వారియం) మహాసభలలో ఏర్పడు వివాదాలను పరిష్కరించుకుంది. స్థానిక సంస్థలు ఊర్, ఊరార్, నాడు, నాట్టార్, నగరత్తార్ వంటి వాటికి తమ సొంత న్యాయ ఏర్పాట్లు ఉన్నాయి.

అశోక వంటి బౌద్ధ రాజ్యాలు ఎక్కువగా స్మృతులను విస్మరించాయి మరియు న్యాయ వివాదాల్లో వివిధ సామాజిక సమూహాలకు ఒకే విధమైన తీర్పును అమలు చేశాయి. అశోకుడు క్రూరమైన శిక్షలను తొలగించి, ఖైదీల పట్ల దయగలవారిగా, మానవతావాదులుగా ఉండమని తన అధికారులకు సూచించాడు. సిలప్పధికారంలో కోవలన్‌కు ఉరిశిక్ష వేయు సంఘటన న్యాయ విధాన వ్యవస్థలోని లోపాలను తెలుపుతుంది. న్యాయశాఖలో ఉన్నత అధికారులు నైతికతను కలిగియుండవలెనని పురాణాలు తెలుపుతున్నప్పటికీ వీరు న్యాయ విచారణలో మినహాయింపులు లేదా శిక్షలను ఇవ్వడంలో ఏకపక్షంగా ఉన్నారు. ప్రాచీన భారతదేశంలో న్యాయ పరిపాలన ఉండెడిదికాదు, అయితే శక్తివంతమైన అధికారుల పరిపాలనను మనము చూడవచ్చును.

కఠిన పరీక్షలు

త్రాసు ద్వారా విచారణ: నిందితుని నేరం లిఖించబడిన తాటాకును త్రాసు యొక్క ఒక వైపు ఉంచడం మరియు నిందితుడు త్రాసు యొక్క మరొక వైపు కూర్చొని ఉండాలి. నిందితుడు కూర్చున్న త్రాసు పైకి లేచినచో, అతను దోషిగా ప్రకటించబడును.

అగ్ని పరీక్ష: నిందితుడు అగ్నిలో నడవడానికి ఏర్పాటు చేస్తారు. అతనికి ఎటువంటి గాయాలు కలుగకపోతే నిర్దోషిగా భావించబడతాడు.

నీటి పరీక్ష: విగ్రహాన్ని శుభ్రం చేయడానికి ఉపయోగించిన నీటిని నిందితుడు త్రాగాలి. రాబోయే 14 రోజుల్లో అతను ఎటువంటి హానికరమైన ప్రభావాలకు గురికానట్లయితే నిర్దోషిగా భావించబడతాడు.

విష పరీక్ష: నిందితుడు విషం త్రాగడానికి ఏర్పాటు చేస్తారు. విషం ఆ వ్యక్తిపై ఎటువంటి ప్రభావం చూపకపోతే మాత్రమే అతను నిర్దోషిగా భావించబడతాడు.

చీటీ పరీక్షలు: నిందుతుడిని ఒక చీటిని ఎంపిక చేయమని అడిగేవారు. అతను ధర్మ అను చీటిని పొందినచో, నిర్దోషిగా భావించబడుతాడు.

వరి ధాన్యాలు: నిందితుడు పొట్టును తొలగించకుండా వరి గింజలు (వడ్ల గింజలు) నమలాలి. అతని నోటిలో రక్తపు మరకలు ఉంటే ఆ వ్యక్తి దోషిగా ప్రకటించబడతాడు.

పొంటెన్ జున్ను పరీక్ష : నిందితుడు విషం వంటి కషాయాన్ని త్రాగవలసి ఉంటుంది. అతను/ఆమె మతిభ్రమించినట్లు ప్రవర్తిస్తే దోషిగా భావించబడతాడు.

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 66 11-03-2023 12:47:44

మధ్యయుగ భారతదేశంలో ముస్లిం పాలకులు తమ ప్రజలలో ఎక్కువ మంది ముస్లిమేతరులుగా ఉన్న క్లిష్ట పరిస్థితిని ఎన్నుకున్నారు. ముస్లిం మరియు ముస్లిం శ్రేయస్సుల ఆధారిత వివాదాలలో వారు ఇస్లామిక్ చట్టాన్ని వర్తింపజేశారు. అదేసమయములో వారు ముస్లిమేతరుల సామాజిక మత వ్యవహారాలలో జోక్య రహిత విధానానికి ప్రాధాన్యత ఇచ్చిరి మరియు గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయ న్యాయశాఖను అనుసరించిరి. ముస్లిం పాలకులు పౌర మరియు నేర వివాదాల మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని చూపించారు. మరియు వాటిలో ప్రతి దానికి భిన్నమైన వ్యవస్థను కేటాయించారు. ఏదేమైనా దైవ దూషణ వివాదాలలో, నిందితులకు తీవ్ర శిక్ష విధించబడింది.

4.2 మధ్యయుగ భారతదేశంలో న్యాయవ్యవస్థ

మధ్యయుగ భారతదేశంలో సుల్తాన్ / సుల్తానా అనువారే తన రాజ్యంలో న్యాయం చేసే అత్తున్నత అధికారం కలిగిన వారు. అతను/ ఆమె ఈ క్రింది స్థాయిలలో ఉండి న్యాయం చేసిరి. అవి: దివానీ ఖాజా (మధ్యవర్తి), దివానీ మజాలిం (బ్యూరోక్రసి యొక్క అధిపతి) మరియు దివానీ రాయాసత్ (సర్వ సైన్యాధ్యక్షుడు). మధ్యయుగ భారతదేశంలో పరిపాలనా వ్యవస్థలే న్యాయశాఖగా వర్గీకరించబడినది. మండలం, జిల్లా, పరగణాలు మరియు గ్రామాలు వద్ద న్యాయ స్థానాల అధికార పరిధి స్పష్టంగా గుర్తించబడింది. సాధారణంగా సుల్తానేట్ రాజధాని వద్ద ఈ క్రింది ఆరు న్యాయస్థానములు స్థాపించబడ్డాయి.

- రాజుల న్యాయస్థానం (రాజ దర్బారు)
- దివాన్ – అల్ – మజాలిమ్
- దివాన్ – ఇ – రియాలత్
- సద్రే జహాన్స్ న్యాయస్థానము
- ప్రధాన న్యాయమూర్తి న్యాయస్థానము
- దివాన్ – ఇ – రియాసత్

రాజుల న్యాయస్థానమునకు సుల్తాన్ అధ్యక్షత వహించారు. దీనికి అసలు అపిలేట్ అధికార పరిధి ఉంది. ఇది అత్యున్నత న్యాయస్థానం మరియు న్యాయపరిపాలనలో సుల్తానుకు ముఫ్తీ (న్యాయనిపుణులు) సహకరించారు. దివాన్ ఆల్ మజలిమ్ మరియు దివాన్ – ఇ – రిసాలత్ న్యాయస్థానములు నేర మరియు పౌర వివాదాలను, అప్పీలు వివాదాలను విచారించును. ఆ న్యాయస్థానాలకు సుల్తాన్ అధికారికంగా అధ్యక్షత వహించాల్సి ఉన్నప్పటికీ, అతను న్యాయస్థానాల సమావేశాలకు అరుదుగా హాజరయ్యాడు. సుల్తాన్ లేనప్పుడు న్యాయస్థానాలకు రాష్ట్రంలోని అత్యున్నత న్యాయ అధికారి క్వాకి – ఉల్ – కిజాత్ అధ్యక్షత వహిస్తాడు. తరువాత, సద్రే జహాన్ అను పదవి ఏర్పరచబడి అతనిని న్యాయవ్యవస్థకు అధిపతిగా చేసింది. సద్రే జహాన్ కోర్టు మరియు చీఫ్ జస్టిస్ కోర్టు చాలా కాలం పాటు వేరుగా ఉండినవి. తరువాత అల్లా ఉద్దీన్ ఖిల్జీ చేత కలపబడింది. చీఫ్ జస్టిస్ కోర్ట్ సివిల్ మరియు క్రిమినల్ కేసులతో వ్యవహరించింది. ప్రధాన న్యాయమూర్తికి సామర్థ్యం మరియు చిత్తశుద్ధి గల న్యాయమూర్తులు సహాయం చేసిరి. ప్రాసిక్యూషన్ల ఇన్‌చార్జి ముఫ్తి, పండిట్, మొహ్టసిబ్ మరియు దాద్‌బాక్ వంటి వారు ప్రధాన న్యాయస్థానానికి అనుబంధంగా ఉన్న అధికారులు. దివానీ – రియాసత్ ప్రధానంగా అధిక రాజద్రోహ వివాదాలతో వ్యవహరించే కోర్టు.

4.3 ఆధునిక భారతదేశంలో న్యాయవ్యవస్థ

తూర్పు ఇండియా వర్తక సంఘము 1600లో రాణి మొదటి ఎలిజెబెత్ యొక్క చార్టర్ చట్టం ద్వారా నమోదు చేయబడింది. వాణిజ్య నియంత్రణను సులభతరం చేయడానికి చార్టర్ చట్టం ఆంగ్లేయ కంపెనీకి గుర్తింపు మరియు అధికారం ఇచ్చింది. మద్రాసు పరిపాలనకు సంబంధించి, 1661 యొక్క చార్టర్ చట్టం గవర్నర్ మరియు కౌన్సిల్ నియామకానికి దారి తీసింది. కంపెనీ మద్రాసులో ప్రాదేశిక శక్తిగా మారిన తర్వాత, ఇది న్యాయ పరిపాలన యొక్క తాత్కాలిక వ్యవస్థను పరిచయం

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 67 11-03-2023 12:47:44

చేసింది. అచ్చట ఇంతకుమునుపే ఆచరణలో ఉన్న స్థానిక న్యాయశాఖను అనుసరించు విధముగా స్థానిక వ్యవహారములలో జోక్య రహిత విధానమును అవలంభించింది. ఇంగ్లాండు చట్టానికి అనుగుణంగా గవర్నరు మరియు కౌన్సిల్ సివిల్ మరియు క్రిమినల్ కేసులను నిర్ణయించే అధికారం పొందారు. అయినప్పటికీ స్థానిక వివాదాలలో స్థానిక సంప్రదాయాలు కొనసాగాయి. 1665వ సంవత్సరం, ప్రాక్స్ క్రాప్ట్ గవర్నర్ పదవిలో ఉన్నప్పుడు శ్రీమతి అసెన్షియా దావాస్ విషయంలో మద్రాసులో జ్యూరీ చేసిన మొదటి విచారణ గొప్ప ప్రాముఖ్యత పొందినది. 1678లో స్ట్రేయన్‌షమ్ మాస్టర్‌ను గవర్నరుగా నియమించడం వల్ల మద్రాసు న్యాయశాఖ పునరుద్ధరణ పొందింది. గవర్నరు మరియు కౌన్సిల్‌ల న్యాయ అధికారం కలిగిన కూటమి హైకోర్ట్ ఆఫ్ జ్యుడికేచర్ అని పిలువబడింది. మరియు ఇంగ్లీషు కోర్టు భాషగా ప్రకటించబడింది. 1683 యొక్క చార్టర్ చట్టం సముద్రాలలో వివిధ నేరాలకు పాల్పడే వ్యాపారులను నిరోధించడానికి అడ్మిరల్టీ కోర్టులను స్థాపించింది. 1687 యొక్క చార్టర్ చట్టం మద్రాసు కార్పొరేషన్‌ను రూపొందించడానికి కంపెనీకి అధికారం ఇచ్చింది మరియు మేయర్స్ కోర్టు దీనికి జతచేయబడింది. ఇదియే మద్రాసు పట్టణానికి న్యాయస్థానముగా మారినది.

కృత్యము

మద్రాసులో జ్యూరీ చేసిన మొదటి విచారణ అయిన శ్రీమతి ఆస్సెంటియా దావాస్ కేసు గురించి మరింత చదవండి.

బొంబాయి న్యాయ పరిపాలనకు సంబంధించి, 1668 యొక్క చార్టర్ చట్టం బొంబాయిపై న్యాయ అధికారాన్ని వినియోగించుకోవడానికి సంస్థకు అధికారం ఇచ్చింది. 1672 ప్రకటన బొంబాయిలో ఆంగ్లేయ చట్టమును ప్రవేశ పెట్టినది. న్యాయశాఖ మరియు కొత్త కేంద్ర న్యాయస్థానం స్థాపించబడ్డాయి. ఆంగ్లేయ చట్టం యొక్క ఉపయోగం ఐరోపీయులు మరియు ఐరోపీయుల ఆసక్తికి సంబంధించిన కేసులకు పరిమితం చేయబడింది. సివిల్, క్రిమినల్ మరియు టెస్టిమెంటరీ కేసులపై ఈ కోర్టు అధికార పరిధిని కలిగి ఉంది. ఇంకా క్రిమినల్ చట్టాన్ని నిర్వహించడానికి న్యాయమూర్తులను నియమించారు. సాక్షులను పరిశీలించి, ప్రాథమిక విచారణ జరిపిన తరువాత కేసులను న్యాయశాఖకు తరలించారు. అయితే, సిఫి యాకుబ్ మొగల్ అడ్మిరల్ దాడి, 1690లో బొంబాయిలో కోర్టులను రద్దు చేయడానికి దారితీసింది. 1718లో 12 సంవత్సరాల తర్వాత న్యాయశాఖ పునరుద్ధరించబడినది. ఈ కోర్టుకు సివిల్ మరియు క్రిమినల్ విషయాలను విచారించుటకు అధికారమును కలిగియుండినవి. ఈ కోర్టు వారానికి ఒకసారి మాత్రమే సమావేశమైనప్పటికీ, వేగవంతమైన విచారణ మరియు నిష్పాక్షిక నిర్ణయాలకుగాను ప్రాముఖ్యతను గాంచినది.

కలకత్తా ప్రెసిడెన్సీకి సంబంధించి, గవర్నర్ మరియు కౌన్సిల్‌కు న్యాయ అధికారాలు ఇవ్వబడినవి. సివిల్ మరియు క్రిమినల్ వివాదాలలో, కంపెనీ అప్పటికే ఉన్న మొగల్ న్యాయ పరిపాలనా విధానాన్ని అనుసరించింది. ఇంగ్లీష్ కలెక్టరుచే మూడవ మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్‌కు ప్రతిపాదించిన సివిల్ కేసులను పౌజ్‌దారి కోర్టు విచారించింది. కలకత్తాకు సంబంధించిన న్యాయ పరిపాలన మరియు సివిల్, క్రిమినల్ మరియు రెవిన్యూ కేసుల సంబంధిత కార్యాలయ వ్యవహారాలలో కలెక్టరు చాలా ముఖ్యమైన పాత్ర పోషించెను.

1687 యొక్క చార్టర్ చట్టమును మద్రాసుకు మాత్రమే వర్తింపజేయగా, 1726 యొక్క చార్టర్ చట్టం మూడు మాగాణములలో మేయర్ కోర్టును ఏర్పాటు చేసింది. 1753 యొక్క చార్టర్, 1726 యొక్క చార్టర్ చట్టపు న్యాయ నిబంధనలను మరింత సంస్కరించినది. ఇది 5 కోర్టులను

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 68 11-03-2023 12:47:44

ఏర్పాటు చేసింది. అవి: కోర్ట్ ఆఫ్ రిక్వేస్ట్, మేయర్ కోర్ట్, ప్రెసిడెంట్ మరియు కౌన్సిల్ యొక్క కోర్టు మరియు రాజు నేతృత్వంలోని కోర్టు భారతీయ న్యాయశాఖ పరిణామంలో మైలురాయి 1772, వారెన్ హేస్టింగ్స్ ప్రణాళిక. ఇది న్యాయ పరిపాలన వ్యవస్థను క్రమబద్ధీకరించునదిగా ఉండినది. 1780లో అతను ప్రాంతీయ అదాలత్‌ను కూడా పునర్‌వ్యవస్థీకరించాడు.

వలస రాజ్యాల కాలంలో న్యాయశాఖలో ఏర్పడిన ఒక ప్రధాన అభివృద్ధి, స్థానిక చట్టాల క్రోడీకరణ.


వారెన్‌హేస్టింగ్స్


కారన్‌వాలిస్

మొదటి గవర్నర్ జనరల్ అయిన వారెన్ హేస్టింగ్స్ హిందూ చట్టం క్రోడీకరణకు కారణమయ్యారు. కారన్ వాలీస్ కోడ్ మరొక ప్రధాన సహకారం. అదేవిధంగా ఇస్లామిక్ చట్టం కూడా క్రోడీకరించబడి, న్యాయస్థానములచే స్వీకరించబడినది.

1773 యొక్క రెగ్యులేటింగ్ చట్టం కలకత్తాలో అత్యున్నత న్యాయశాఖను స్థాపించడానికి రాజుకు అధికారం ఇచ్చింది. 1774 యొక్క చార్టర్ చట్టం, సుప్రీంకోర్టు అధికార పరిధిని వివరించినది. అయినప్పటికీ, బొంబాయి మరియు మద్రాసులలో సుప్రీంకోర్టులు స్థాపించబడలేదు. సుప్రీంకోర్టు వరుసగా 1801 మరియు 1824 సంవత్సరాల్లో మద్రాసు, బొంబాయిలలో స్థాపించబడ్డాయి. 1793 కారన్ వాలీస్ ప్రభువు, కారన్ వాలీస్ కోడ్‌గా ప్రసిద్ధిగాంచిన నిబంధనల సమితిని సిద్ధం చేశాడు. అది సివిల్ మరియు క్రిమినల్ కేసులను విచారించుటకు సహాయపడినది. అతను కోర్టు రుసుములను రద్దు చేసి, క్రిమినల్ కోర్టులను సంస్కరించాడు. 1807లో బెంగాల్ గవర్నర్ జనరల్‌గా నియమితులైన తరువాత మింటో ప్రభువు వివిధ న్యాయ స్థానాల అధికారాలను మరియు అధికార పరిధిని పెంచారు. 1813లో గవర్నర్ జనరల్ అయిన హేస్టింగ్స్ ప్రభువు దేశం యొక్క సివిల్ మరియు క్రిమినల్ న్యాయశాఖలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టారు. న్యాయశాఖలో ఉండిన రెడ్ – టేపిజం (అకారణ జాప్యం) వివాదాన్ని అరికట్టడానికి ప్రయత్నాలు జరిగాయి. అతని తరువాత గవర్నర్ జనరల్ అయిన బెంటింగ్ ప్రభువు భారతదేశంలో న్యాయపరిపాలన యొక్క మొత్తం వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించాడు మరియు సంఘటితం చేశాడు. అతను ప్రాంతీయ అప్పీల్ కోర్టులను రద్దు చేశాడు మరియు వాటి విధులు జిల్లా దివానీ అదాలత్‌కు బదిలీ చేయబడ్డాయి.


కలకత్తా హైకోర్టు


బాంబే హైకోర్టు


మద్రాసు హైకోర్టు

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 69 11-03-2023 12:47:45

1834 మరియు 1861 మధ్య కింగ్స్ కోర్టు మరియు కంపెనీ కోర్టు ప్రత్యేక న్యాయ పరిధులతో కూడిన ద్వంద్వ వ్యవస్థను ఏర్పాటు చేశాయి. కలకత్తా, మద్రాసు మరియు బొంబాయిలలో హైకోర్టులను స్థాపించడానికి 1861 నాటి భారత హైకోర్టు చట్టం బ్రిటీషు రాజుకు అధికారం ఇచ్చింది. ఇది కూడా సుప్రీంకోర్టు రద్దుకు దారి తీసింది. భారతదేశంలో హైకోర్టుల పరిణామంలో ఇది ఒక మైలురాయిగా పరిగణించబడింది. తరువాత 1935 నాటి భారత ప్రభుత్వం చట్టం హైకోర్టుల స్వభావం మరియు అధికార పరిధిలో గణనీయమైన మార్పులను చూపించింది. భారతదేశం స్వాతంత్ర్యం పొంది, రాజ్యాంగం అమలు చేయబడిన కాలఘట్టములో పంజాబ్, అస్సాం, ఒరిస్సా, రాజస్థాన్, ట్రావెన్‌కోర్, మైసూరు మరియు జమ్మూ&కాశ్మీర్‌లో 7 హైకోర్టులు స్థాపించబడ్డాయి. ఇతర హైకోర్టులు తరువాత స్థాపించబడ్డాయి. భారత రాజ్యాంగము అమలు చేయబడిన తరువాత అప్పటికే ఉన్న అన్ని హైకోర్టులను అంగీకరించింది. అన్ని రాష్ట్రాలకు హైకోర్టును ఏర్పాటు చేయడానికి, రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు కలిపి హైకోర్టును ఏర్పరుచుటకు పార్లమెంటుకు అధికారం ఇచ్చింది. 1976లో జరిగిన 42వ రాజ్యాంగ సవరణ చట్టం, హైకోర్టుల అధికార పరిధిలో తీవ్రమైన మార్పులను తీసుకు వచ్చింది.

ఈవిధంగా ప్రారంభంలో కలకత్తా, మద్రాసు, బొంబాయిలలో మూడు హైకోర్టులు మాత్రమే ఉండినవి. స్వాతంత్ర్యానికి ముందు ఉండిన చట్టములు మరియు నిబంధనలు న్యాయశాఖల నిర్మాణము మరియు అధికార పరిధిలో గొప్ప మార్పులు తీసుకువచ్చాయి. తద్వారా వాటి స్వాతంత్ర్యం మరియు నిష్పాక్షికత వంటివి నిర్ధారించబడినవి. రాజ్యాంగం అమలు చేసిన తర్వాతే వాటి స్థానాలు బలపడ్డాయి. సివిల్ మరియు క్రిమినల్ కేసులలో వాటి అసలు మరియు అప్పిలేట్ అధికార పరిధిని దాటి, అవి రాజ్యాంగం యొక్క రక్షకుడిగాను మరియు వ్యాఖ్యాతగా కూడా వ్యవహరించుచున్నది.

మూలం: భారతీయ న్యాయ మరియ రాజ్యాంగ చరిత్ర మైలురాళ్ళు; సుమిత్ మాలిక్, వి. డి. కుల్ శ్రేస్తా, ఇ.బి. సి. పబ్లిషింగ్ ప్రైవేట్ లిమిటెడ్, లక్నో 2017

భారత సుప్రీంకోర్టు స్థాపనకు సంబంధించి, భారత ప్రభుత్వ చట్టం 1935 ఒక మైలు రాయి. ఈ చట్టం భారత ప్రభుత్వ నిర్మాణాన్ని మార్చడానికి ప్రయత్నించింది. ఏకీకృత పరిపాలన నుండి సమాఖ్య పరిపాలనా విధానానికి మారుచుండిన ఆ సమయములో సమాఖ్య రకమునకు చెందిన న్యాయ స్థానపు అవసరం అధికమయినది. అందువల్ల, ఈ విషయంలో ఈ చట్టం నిర్ధిష్ట నిబంధనను చేసింది. 1937 సంవత్సరములో సమాఖ్య కోర్టు ప్రారంభించబడింది. ఇందులో ప్రధాన న్యాయమూర్తి మరియు 6 మంది న్యాయమూర్తులు ఉండిరి. 1950 లో సమాఖ్య న్యాయస్థానం భారత సుప్రీంకోర్టుగా మారింది. సమాఖ్య న్యాయస్థానం 12 సంవత్సరాల స్వల్ప వ్యవధిలో భారతదేశ న్యాయ చరిత్రపై చెరగని ప్రభావాన్ని మిగిల్చింది. ఇది జాతీయ స్థాయిలో మొట్టమొదటి న్యాయస్థానం. ఈ సమాఖ్య న్యాయస్థానం ద్వారా స్వాతంత్రం, సమగ్రత మరియు నిష్పాక్షికత యొక్క సాంప్రదాయాలను వారసత్వంగా పొందగలిగాము. 1726 మరియు 1833 మధ్య కూడా ప్రైవీ కౌన్సిల్ పాత్రను గూర్చిన ప్రత్యేక ప్రస్తావన అవసరం. ఇది భారతీయ న్యాయశాఖకు ఎంతో దోహదపడింది. నేటి వరకు భారత న్యాయ స్థానాల నిర్వహణకు దారిచూపే భారతీయ చట్టం యొక్క ప్రాథమిక సూత్రాలను పేర్కొంది.

భారత స్వాతంత్ర్య చట్టం, 1947 ఫలితంగా రాజకీయ అధికారం బదిలీ అయ్యింది. భారతదేశములో ప్రత్యేక మరియు స్వతంత్ర న్యాయ శాఖ ఏర్పాటు చేయవలసిన అవసరం ఏర్పడినది. ఈ లక్ష్యంతో సమాఖ్య న్యాయస్థానం యొక్క అధికార పరిధి విస్తరించబడింది మరియు ప్రైవీ కౌన్సిల్ రద్దు, సమాఖ్య న్యాయస్థాన అధికార పరిధి విస్తరణ చట్టం 1949వ సంవత్సరములో ఏర్పడినది.

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 70 11-03-2023 12:47:45

సమాఖ్య న్యాయస్థానం భారతదేశంలోని అత్యున్నత న్యాయ సంస్థగా ఆమోదించబడింది. జనవరి 26, 1950న రాజ్యాంగం అమలుతో, ఆర్టికల్ 124 భారత సుప్రీంకోర్టు స్థాపన కోసం ఆమోదించబడింది. ఈవిధముగా నెమ్మదిగాను, స్థిరంగాను మరియు క్రమేణా భారత న్యాయశాఖ పరిణామము చెందినది. ఇది సమయమునకు తగినట్లుగా ఉండి, ఉన్నతమైనదిగా తనను నిరూపించుకొనినది.

కృత్యము

మైలురాయి తీర్పు



ఛత్తీస్‌గర్ ప్రభుత్వం మరియు కేంద్రం రెండింటికీ చెంపదెబ్బగా గిరిజన యువకులను ప్రత్యేక పోలీసు అధికారులుగా, కోయకమాండోలుగా నియమించడం చట్ట విరుద్ధం మరియు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ప్రకటించింది. మావోయిస్టు తిరుగుబాటుకు వ్యతిరేకంగా చేసిన పోరపాటులో సల్వార్ జుడుమ్ లేదా ఇతరులను వెంటనే నిరాయుధులను చేయాలని ఆదేశించింది. సాంఘిక మానవ శాస్త్రవేత్త ప్రొఫెసర్ నందిని సుందర్ మరియు ఇతరులు దాఖలు చేసిన రిట్ ఫిటిషన్‌పై జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి మరియు జస్టిస్. ఎస్. నిజ్జార్ జారీ చేసిన తీర్పు, 5వ తరగతి కూడా ఉత్తీర్ణత సాధించని యువతకు పోలీసు అధికారాలను ప్రసాదించినందుకు, ఆయుధములను ఇచ్చినందుకు రాష్ట్రాన్ని గట్టిగా ప్రశ్నించింది.



సౌజన్యం: ద హిందు, 10.3.2005.

ఈ ఉత్తర్వులను జారీచేస్తూ, జస్టిస్ రెడ్డి ఛత్తీస్‌గర్ రాష్ట్రానికి మావోయిస్ట్‌లు / నక్సలైట్లు కార్యకలాపాలను నియంత్రించుటకుగాను ఏ విధమైన కార్యకలాపాలలోనూ, ఏ విధంగానైన ప్రత్యేక అధికారాలను ఉపయోగించకుండా వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. ఏదైనా సమూహం యొక్క చర్యను నిరోధించడానికి చత్తీస్‌గర్ రాష్ట్రం తగిన చర్యలు తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. సాల్వాజుడుమ్ మరియు కోయకమాండోలు వంటి ఎటువంటి సమూహం ఈ విధముగాచేయరాదని ఆదేశించినది. ఏ విధంగానైనా చట్టాన్ని ప్రైవేటు చేతుల్లోకి తీసుకోరాదని తెలిపినది. "రాజ్యాంగ బాధ్యత యొక్క నాలుగు మూలాల్లో పనిచేయడం ప్రభుత్వ అంగముల యొక్క ప్రాథమిక విలువగా ఉండవలెను" అని ధర్మాసనం ప్రకటించింది.

మూలం: ది హిందు, 3.8.2011

సమూహ చర్చ

ఉపాధ్యాయుడు భారత సుప్రీంకోర్టు యొక్క ఈ మైలురాయి తీర్పు గురించి సమూహ చర్చను నిర్వహించవచ్చు. సమయం : 20 నిమిషములు.

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 71 11-03-2023 12:47:46

కృత్యము

ప్రైవీ (Privy) కౌన్సిల్ గురించి మరింత చదవండి. భారతదేశంలో న్యాయ పరిపాలన యొక్క పరిణామంలో దాని ప్రాముఖ్యత గురించి తరగతిలో చర్చించండి.

సర్ హరిసింగ్ గౌర్

మీకు తెలుసా?



1921లో సర్ హరిసింగ్ గౌర్ భారత న్యాయ చరిత్రలో ప్రైవీ కౌన్సిల్ స్థానంలో తుది అప్పీలు చేయుటకుగాను అఖిల భారత కోర్టు అవసరాన్ని గ్రహించిన మొదటి వ్యక్తి.

4.4 భారత సుప్రీంకోర్టు

ప్రత్యేకత – చట్ట మూలములు – అధికార పరిధి – వ్యవస్థాపన

భారత రాజ్యాంగము మూడు అంచెల న్యాయశాఖను అందిస్తుంది.

(1). భారత సుప్రీంకోర్టు

(2). రాజ్యాంగ రాష్ట్రాల్లోని హైకోర్టులు

(3). ప్రతి రాష్ట్రంలోని న్యాయ జిల్లాల్లో జిల్లా మరియు సెషన్స్ కోర్టులు



భారత రాజ్యాంగం కార్యనిర్వాహక మరియు శాసనశాఖకు స్వతంత్ర న్యాయశాఖను అందిస్తుంది. భారతదేశం వంటి ప్రజాస్వామ్య సమాఖ్య రాజకీయాల్లో సుప్రీంకోర్టు, రాజ్యాంగం యొక్క సంరక్షకుడిగా చాలా పెద్ద పాత్రను తీసుకుంటుంది. రాష్ట్రాలు మరియు కేంద్ర ప్రభుత్వం మధ్య వివాదాలలో మరియు రాష్ట్రాల మధ్య వివాదాలలో మధ్యవర్తిగా మరియు అన్ని సివిల్ మరియు క్రిమినల్ కేసులలో అత్యున్నత అప్పిలేట్ కోర్టుగా ఉన్నది. భారతదేశ పౌరులందరి ప్రాథమిక హక్కులు మరియు స్వేచ్ఛలను పరిరక్షించడం మరియు అమలుచేయడం అనే భారమైన బాధ్యత దీనికి ఉంది. ఏదేమైనా, అ.సం.రా లోని సమాఖ్య వ్యవస్థ వలె భారత రాజ్యాంగం రెండు రకాల న్యాయవ్యవస్థను అందించదు (ఒకటి సమాఖ్య ప్రభుత్వం, మరొకటి రాష్ట్రం). భారతదేశంలోని అన్ని ఇతర కోర్టులపై సుప్రీంకోర్టుకు అధికారం కలదు. భారతదేశానికి ఏక న్యాయవ్యవస్థ మాత్రమే ఉంది.

కృత్యము

వార్తా పత్రిక అనుసరణ

ఒక నెల పాటు వార్తా పత్రికని అనుసరించండి. జిల్లా మరియు సెషన్ కోర్టు, హైకోర్టు మరియు సుప్రీంకోర్టుల సివిల్ కేసులు సంబంధించిన వార్తలను సేకరించండి. చార్టులో వార్తల ముఖ్యాంశాలను వ్రాయండి. నోటీసు బోర్డులో చార్టు ప్రదర్శించండి. లేదా మీ సేకరణలను తరగతి గదిలో ప్రదర్శించండి.

చట్ట మూలములు (The Sources of Law)

రాజ్యాంగం భారతదేశంలో చట్టానికి ప్రాథమిక మూలం. యూనియన్, రాష్ట్ర లేదా కేంద్ర పాలిత ప్రాంతాలు రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతలకు అనుగుణంగా చట్టాలను రూపొందించుటకు శాసన సభలకు అనుమతి ఇవ్వబడినది. సబార్డినేట్ చట్టంతో పాటు నిబంధనల రూపంలో మరియు ఏదైనా చట్టములను చేయుటకు అనుమతి కలదు. న్యాయశాఖ తిరస్కరించనంత వరకు మరియు చట్టం యొక్క మూడవ మూలాన్ని ఏర్పాటు చేసింది.

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 72 11-03-2023 12:47:46

సమగ్ర న్యాయశాఖ:



భారత సమాఖ్య పరిపాలన ద్వంద్వ రాజకీయంగా ఉన్నప్పటికీ, ద్వంద్వ న్యాయశాఖ లేదు. హైకోర్టులు మరియు సుప్రీంకోర్టు వంటి ఏకైక న్యాయవ్యవస్థను కలిగి ఉంది. రాజ్యాంగ చట్టం ప్రకారం అన్ని కేసులలో పరిష్కారాలను అందిస్తుంది. (సివిల్ లా మరియు క్రిమినల్ లా) పరిష్కార విధానంలో గల వైవిధ్యాలను తొలగించడానికి ఈ విధముగా రూపొందించబడినది.

డా॥ బి. ఆర్. అంబేద్కర్

సుప్రీంకోర్టు అధికార పరిధి మరియు అధికారాలు

సుప్రీంకోర్టుకు ఒరిజినల్, అప్పిలేట్ మరియు సలహా అధికార పరిధి ఉంది. సుప్రీంకోర్టు యొక్క అసలు అధికార పరిధి సుప్రీంకోర్టులో ఉద్భవించే అన్ని కేసులకు విస్తరిస్తుంది. వీటిలో కేంద్ర ప్రభుత్వం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య గల వివాదాలను పరిష్కరించును. ప్రాథమిక హక్కులతో కూడిన వివాదాలతో, సుప్రీంకోర్టు అసలు మరియు అప్పిలేట్ అధికార పరిధిని కలిగి ఉంది. ఇది హేబియస్ కార్పస్, రిట్ ఆఫ్ మాండమస్, రిట్ ఆఫ్ ప్రొహిబిషన్, రిట్ ఆఫ్ క్వెర్షియోరరి మరియు రిట్ ఆఫ్ కో – వారెంటో మొదలగు రిట్‌లను జారీ చేయును.

సుప్రీంకోర్టు భారతదేశములో అత్యున్నత లేదా సుప్రీం అప్పిలేట్ కోర్టు. ఇక్కడ హైకోర్టుల తీర్పులకు వ్యతిరేకంగా అప్పీలు చేయవచ్చు (సివిల్ మరియు క్రిమినల్ కేసులలో).

భారత సుప్రీంకోర్టుకు కొన్ని సలహా అధికారాలు కూడా ఉన్నాయి. ఏదైనా శాసనశాఖ చర్యలపై అధ్యక్షుడు దాని సలహా తీసుకోవచ్చు. అయితే సుప్రీంకోర్టు సలహాలను అధ్యక్షుడు స్వీకరించవలసిన నిర్బంధం లేదు. (ఆర్టికల్ – 143).

సుప్రీంకోర్టు రాజ్యాంగ సంరక్షకుడిగా పనిచేస్తుంది. దీనికి రాజ్యాంగ చట్టాన్ని వివరించే తుది అధికారం కలదు. ఏదైనా చట్టం లేదా కార్యనిర్వాహక చర్యను ప్రకటించే అధికారం ఉంది. దిగువ కోర్టుల తీర్పులు రాజ్యాంగమునకు వ్యతిరేకంగా ఉంటే, వాటిని రద్దుపరచు అధికారం కలదు. రాజ్యాంగంలో జాబితా చేయబడిన ప్రాథమిక హక్కులను కూడా ఇది పరిరక్షిస్తుంది.

సుప్రీంకోర్టు కూర్పు

భారత రాజ్యాంగములోని V వ భాగంలోని IV వ అధ్యాయం ద్వారా భారత సుప్రీంకోర్టు

చర్చావేదిక



అంశం : ఆలస్యంగా పొందు న్యాయం, తిరస్కరించబడిన న్యాయమే.

చిన్న కోర్టులలో న్యాయం ఆలస్యంగా వస్తుంది. ఇందులో 2.91 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

- జిల్లా మరియు సబార్డినేట్ కోర్టులలో 8 లక్షలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దశాబ్దాల పాత కేసులు అత్యధికంగా ఉన్న రాష్ట్రాల జాబితాలో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది.
- జాతీయ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ ప్రకారం జిల్లా మరియు సబార్టినేట్ కోర్టులలో 2.91 కోట్లు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో 21.90 లక్షల కేసులు 10 సంవత్సరాలకు పైగా పెండింగ్‌లో ఉన్నాయి.
- ఉత్తరప్రదేశ్ తరువాత బీహార్‌లో 3 లక్షలకు పైగా కేసులు, మహారాష్ట్రలో రెండు లక్షలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సిక్కింలో రెండు పెండింగ్ కేసులు కలవు. అండమాన్ మరియు నికోబార్‌లో పెండింగ్ కేసులు లేవు.
- ఉపాధ్యాయుడు నిర్వహించగల క్లిష్టమైన చర్చ. "ఆలస్యంగా పొందు న్యాయం, తిరస్కరించబడిన న్యాయమే" అను శీర్షికపై అభ్యాసకులను రెండు గ్రూపులుగా విభజించవచ్చు. ఒక సమూహం అంశాన్ని సమర్థించవచ్చు, మరొక సమూహం విభేధించవచ్చు.

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 73 11-03-2023 12:47:47

స్థాపించబడింది. రాజ్యాంగములోని 124 నుండి 147 వరకు గల అధికరణాలు భారత సుప్రీంకోర్టు యొక్క కూర్పు మరియు అధికార పరిధిని తెలియజేస్తాయి. వాస్తవానికి రాజ్యాంగం మొదట ప్రధాన న్యాయమూర్తి మరియు ఏడుగురు దిగువ న్యాయమూర్తులను అనుమతించినది. ఈ సంఖ్యను పెంచడానికి కూడా రాజ్యాంగం పార్లమెంటును అనుమతించినది. 2008 నాటికి, న్యాయమూర్తుల సంఖ్య 8 నుండి 30కి పెంచబడింది. 2019 నాటికి ప్రధాన న్యాయమూర్తితో సహా 34 మంది న్యాయమూర్తులు ఉన్నారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకం గురించి భారత ప్రధాన న్యాయమూర్తి సుప్రీంకోర్టులోని నలుగురు అధిక అనుభవం కలిగిన న్యాయమూర్తులు కలిగిన కమిటీని సంప్రదించవలెను. కొలీజీయం ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకుంటుంది. సుప్రీంకోర్టులోని ప్రతి న్యాయమూర్తిని కేబినెట్‌తో సంప్రదించిన తరువాత అధ్యక్షుడు నియమిస్తాడు. న్యాయమూర్తులు మరియు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు 65 సంవత్సరాలు వయస్సు వరకు పదవిలో ఉంటారు. న్యాయమూర్తులు ఎవరైనా పదవీ విరమణ చేయాలనుకుంటే తన స్వహస్తాలతో వ్రాసిన రాజీనామా లేఖపై సంతకం చేసి, అధ్యక్షుడికి సమర్పించవలెను. వీరిని పార్లమెంటు నిష్క్రమణ మరియు అభిశంసన ద్వారా తొలగించవచ్చు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పరిగణించబడటానికి, ఒకరు భారత పౌరుడై యుండాలి. అతని అర్హత పార్లమెంటు నిర్ణయానికి అనుగుణంగా ఉండాలి. కనీసం 5 సంవత్సరాలపాటు హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి లేదా కనీసం 10 సంవత్సరాలు వరుసగా రెండు లేదా అంతకంటే ఎక్కువగా హైకోర్టులలో న్యాయవాది అనుభవం ఉండాలి. అధ్యక్షుడి దృష్టిలో ప్రముఖ న్యాయవాదిగా గుర్తింపు పొంది ఉండాలి.

అభిశంసన (Impeachment)

పార్లమెంటు సమావేశంలో ఉభయ సభల మెజారిటీ సభ్యుల ఆమోదం పొంది, 2/3 వంతుల మందికి తక్కువ కాకుండా సభాసభ్యుల మెజారిటీ పొందిన తీర్మానమును, ఆ సమావేశాల్లోనే రాష్ట్రపతి ఆమోదం పొందినచో, దాని ఆధారంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి (న్యాయమూర్తులు) అభిశంసన చేయబడుదురు.

నియామకాలు సాధారణంగా వృత్తి అనుభవం ఆధారంగా చేయబడతాయి.



2007 లో జస్టిస్ కె.జీ. బాలకృష్ణన్ సుప్రీంకోర్టుకు షెడ్యూల్డ్ కులం నుండి ఎంపికైన మొదటి ప్రధాన న్యాయమూర్తి అయ్యారు.

ప్రస్తుత రాజ్యాంగం ప్రకారం భారత సుప్రీంకోర్టు జనవరి 28, 1950 నుండి ప్రారంభమైంది. ప్రారంభములో ఇది పార్లమెంటులోని ఛాంబర్ ఆఫ్ ప్రిన్స్ భవనములో ఉండినది. 1958లో ప్రస్తుత భవనానికి మారింది.



హరిలాల్ జె. కానియా సుప్రీంకోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తి. ఆయనతో పాటు పదవీ బాధ్యతలు స్వీకరించిన ఇతర న్యాయమూర్తులు జస్టిస్. సయ్యద్ ఫేజ్ అలి, జస్టిస్ యం. పతంజలి శాస్త్రి, జస్టిస్ మెహర్ చంద్ మెహజాన్, జస్టిస్ బిజాన్ కుమార్, జస్టిస్ ముఖర్జియా మరియు జస్టిస్ ఎస్. ఆర్. దాస్.

హైకోర్టులు

హైకోర్టు ఒక రాష్ట్ర న్యాయవ్యవస్థకు అధిపతి. రాజ్యాంగం ప్రకారం ప్రతి రాష్ట్రానికి హైకోర్టు ఉండవలెను. ఏదేమైనా ప్రస్తుతం నాలుగు హైకోర్టులకు ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాలపై అధికార పరిధి ఉంది. కేంద్ర పాలిత ప్రాంతాలలో ఢిల్లీకి సొంతంగా హైకోర్టు

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 74 11-03-2023 12:47:47

ఉంది. ఇతర 6 కేంద్ర పాలిత ప్రాంతాలు సమీపంలోని రాష్ట్ర హైకోర్టుల పరిధిలోకి వస్తాయి. ప్రతి హైకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు ఉంటారు. అధ్యక్షుడు ఇతర న్యాయమూర్తులను ఎప్పటికప్పుడు నియమించవచ్చు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని భారత ప్రధాన న్యాయమూర్తి మరియు రాష్ట్ర గవర్నర్‌తో సంప్రదించి అధ్యక్షుడు నియమిస్తాడు. ఇతర న్యాయమూర్తుల నియామకం కొరకు ఆ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా సంప్రదిస్తారు. హైకోర్టు న్యాయమూర్తులు 62 సంవత్సరాల వయస్సు వరకు పదవిలో ఉంటారు. వీరి పదవి తొలగింపు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల వలె ఉండును. హైకోర్టు న్యాయమూర్తికి క్రింది అర్హతలు ఉండవలెను. అతను భారత పౌరుడై ఉండాలి. భారతదేశంలో 10 సంవత్సరాలు న్యాయశాఖలో అనుభవం కలిగి ఉండాలి. లేదా హైకోర్టు న్యాయవాదిగా 10 సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలి.

రాష్ట్ర భూభాగాలలో వివాదాలు తలెత్తే సందర్భాలలో హైకోర్టులు కూడా అసలు అప్పీలేట్ అధికారాన్ని కలిగి ఉన్నాయి. ప్రతి హై కోర్టుకు తన అధికార పరిధిలో అన్ని కోర్టులపై పర్యవేక్షణ అధికారాలు ఉన్నాయి. హైకోర్టులు ఒకే సమగ్ర న్యాయశాఖ అయినప్పటికీ, అవి పూర్తిగా స్వతంత్ర న్యాయ శాఖలు కావు. శాసన సభ, కార్యనిర్వాహకులు మరియు సుప్రీంకోర్టుకు వాటిపై ప్రత్యక్ష పరిపాలనా నియంత్రణ లేదు. వారు ఏమైనప్పటికీ నియంత్రించబడరు. కానీ ఆ న్యాయమూర్తులను భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించిన పిదప అధ్యక్షుడు ఒక హైకోర్టు నుండి మరొక కోర్టుకు బదిలీ చేయవచ్చు.

ప్రాథమిక హక్కులతో కూడిన కేసులలో రిట్ జారీ చేసే అధికారం హైకోర్టుకు కూడా ఉంది.

ప్రాథమిక హక్కుల పరిరక్షణకు చట్టపరమైన నివారణలు

సుప్రీంకోర్టు మరియు హైకోర్టు రెండింటికీ హక్కులు ఉల్లంఘించిన వ్యక్తులకు ఉపశమనం కలిగించే విధంగా త్వరగా న్యాయం జరిగే ఉద్దేశ్యంతో రిట్స్ జారీ చేసే అధికారాన్ని కలిగి ఉన్నాయి. అలాంటివి ఐదు రిట్స్ ఉన్నాయి.

1. హేబియస్ కార్పస్ (Habeas Corpus)

ఒక వ్యక్తిని అకారణంగా నిర్బంధించడం అంటే ఒక వ్యక్తి చట్ట విరుద్ధంగా అదుపులోకి తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సందర్భాల్లో ఇది వర్తిస్తుంది. ఈ రిట్ ప్రతి వ్యక్తి యొక్క వ్యక్తిగత స్వేచ్ఛను కాపాడుతుంది.

2. మాండమస్ (Mandamus)

మాండమస్ అనేది చట్టాన్ని పూర్తిగా అమలు చేయడానికి మరియు చట్ట విరుద్ధమైన చర్య నుండి నిరోధించడానికి చేయబడు ఒక ఆదేశం. ఒక అధికారికి చట్టపరమైన విధిని నిర్వహించడానికి చేయబడు ఒక ఆజ్ఞ. విధులు నిర్వహించడానికి మరియు చట్టపరమైన బాధ్యతను నిర్వర్తించని, అడ్డదారులు తొక్కిన అధికారులు, ప్రభుత్వం లేదా న్యాయమూర్తులకు వ్యతిరేకంగా కూడా మాండమస్ జారీ చేయవచ్చు.

3. నిషేధం (Prohibition)

దిగువ కోర్టు లేదా ట్రిబ్యునల్‌కు ఉన్నత న్యాయస్థానం నిషేధం జారీ చేస్తుంది. దాని అధికార పరిధిని మించకుండా నిషేధిస్తుంది. ఈ రిట్ ఆఫ్ ప్రొహిబిషన్ న్యాయశాఖకు చెందిన సంస్థలకు వ్యతిరేకంగా మాత్రమే జారీ చేయబడుతుంది.

4. సెర్షియోరరి (Certiorari)

న్యాయ లేదా పాక్షిక న్యాయ అధికారాలకు వ్యతిరేకంగా చాలా అభియోగాలు ఉన్నాయి మరియు దీని అర్థం ధృవీకరించబడటం. న్యాయ లేదా పాక్షిక న్యాయ శాఖల యొక్క చట్ట విరుద్ధమైన ఆదేశాలకు తీర్పుపై పునర్విచారణ జారీచేయబడుతుంది.

5. కో వారెంటో (Quo – Warranto)

'ఏ అధికారం లేదా వారెంటుతో' అని అడిగే ప్రశ్నను సూచించును. శాఖాపరంగా వ్యవహారాలను నిర్వహించడానికి ఒక వ్యక్తి యొక్క దావాకు సంబంధించిన చట్టపరమైన స్థితిని నిర్ధారించడం.

రిట్‌లతోపాటు ప్రకరణ 226 ప్రకారం హైకోర్టు ప్రజలకు న్యాయం కోసం నిర్దేశాలు మరియు ఆదేశాలు జారీ చేయవచ్చు.

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 75 11-03-2023 12:47:47

4.5 న్యాయ సమీక్ష, ప్రజా ప్రయోజన వ్యాజ్యం మరియు న్యాయ క్రియాశీలత

న్యాయ సమీక్ష (Judicial Review)

భారతదేశంలోని సుప్రీంకోర్టు మరియు హైకోర్టులు న్యాయ సమీక్ష యొక్క అధికారంతో ఆసక్తి కలిగివుంటాయి. ఇది చట్టాల యొక్క రాజ్యాంగబద్ధత మరియు కార్యనిర్వాహక చర్య యొక్క చట్టబద్ధతపై తీర్పు ఇవ్వడానికి విస్తరించింది.

రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమైన పార్లమెంటరీ మరియు రాష్ట్ర చట్టాలను న్యాయశాఖ కొట్టివేస్తుంది.

రాజ్యాంగ సవరణ చట్టం యొక్క సామర్థ్యాన్ని సమీక్షించడానికి న్యాయ సమీక్ష విస్తరించబడింది. ఏదేని ఒక రాజ్యాంగ సవరణ, రాజ్యాంగ విరుద్ధంగా జరిగితే ఆ రాజ్యాంగ సవరణను రద్దుచేసే అధికారం కలదు. ఉదా॥ లౌకికవాదం, ప్రజాస్వామ్యం మరియు సమాఖ్యవాదం.

ప్రజా ప్రయోజన వ్యాజ్యం (Public Interest Litigation)

భారతదేశంలోని ఏ పౌరుడైనా ప్రజల శ్రేయస్సు కోరి నేర విచారణ స్మృతి క్రింద ప్రకరణ 32 ప్రకారం సుప్రీంకోర్టును, ప్రకరణ 226 ప్రకారం హైకోర్టును మరియు ప్రకరణ 133 ప్రకారం జిల్లా కోర్టును సంప్రదించవచ్చు. ఈ క్రింది వర్గాల ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని పూరించవచ్చని మార్గదర్శకాలు కలవు. 1. బానిసత్వ కార్మిక విషయాలకు సంబంధించినవి. 2. నిర్లక్ష్యం చేయబడిన పిల్లల సంబంధిత విషయాలు. 3. కనీస వేతనాలు అందని విషయాలకు సంబంధించిన అంశాలు. 4. జైళ్లలో అధికమైన వేధింపులు, మరణం, వేగవంతమైన న్యాయం, ప్రాథమిక హక్కులకు సంబంధించినవగుటచే వేగవంతమైన విచారణ కోరు అంశములు. 5. వధువును వేధించడం, దహించడం, అత్యాచారం, హత్య, కిడ్నాప్ మొదలైన విషయాలకు సంబంధించి కేసు నమోదుకు నిరాకరించు పోలీసు అధికారికి ఎదురుగా వేయు పిటిషన్లు. 6. షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగలకు సంబంధించిన వారిని వేధించడం. 7. పర్యావరణ కాలుష్య సంబంధిత అంశములు (పిటిషన్లు)

రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం ప్రజా ప్రయోజన కేసులను విచారణకు తీసుకొను అధికారమును సుప్రీంకోర్టు పొందియున్నది. ప్రజా ప్రయోజన వ్యాజ్యం అనునది విరోధత్వంతో కేసు నమోదు చేయు పద్ధతి కాదు. కానీ, సమాజంలోని అణగారిన మరియు బలహీన వర్గాల, మానవ హక్కులను అర్థవంతం చేయడానికి మరియు వారికి రాజ్యాంగం ప్రసాదించిన సామాజిక, ఆర్థిక భరోసా ఇవ్వడం. ప్రభుత్వానికి మరియు దాని అధికారులకు అవకాశం ఇవ్వడం. మరియు విధులను సరిగ్గా చేయని ప్రభుత్వ అధికారుల గాను విచారించును. ప్రజా ప్రయోజన వ్యాజ్యం రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం మరియు మునిసిపాలిటి అధికారానికి వ్యతిరేకంగా వేయవచ్చు. కానీ, ప్రైవేటు వ్యక్తులకు వ్యతిరేకంగా కాదు.

ఇటీవల భారతదేశంలో అనేక ప్రజా ప్రయోజన కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇవి న్యాయస్థానంలో నిండి ఉన్నవి. 2005లో సుప్రీంకోర్టు కామన్ కాజ్ సొసైటి Vs. యూనియన్ ఆఫ్ ఇండియా అనే కేసును ప్రజా ప్రయోజన కేసుగా నిర్ణయించింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో పిటిషనర్ అనేక రహదారి ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని రహదారి భద్రతా చట్టాన్ని అమలు చేయాలని కోర్టును ప్రార్థిస్తూ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశాడు. రెండవది అంగమాల్ పాండె వర్సెస్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేసులో హైకోర్టు లక్నో బెంచ్ ఒక నిర్దిష్ట తేది వరకు కాన్షీరామ్ స్మారక చిహ్నం సమీపంలో జరుగు నిర్మాణ కార్యక్రమాలను ఆపాలని పేర్కొంది.

ఉదాహరణకు ప్రజలను ఆనందపరచడం కోసం మరియు వారి రాజ్యాంగపరమైన, న్యాయపరమైన హక్కులను కాపాడటం కోసం, ప్రజాస్వామ్య హక్కుల పీపుల్స్ యూనియన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుకు సంబంధించిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 76 11-03-2023 12:47:47

స్వీకరించినది. సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన స్థానం కారణంగా ఉపశమనం కోసం కోర్టులను సంప్రదించలేకపోతున్న ఏ వ్యక్తి లేదా వ్యక్తుల సమూహం యొక్క చట్టపరమైన హక్కులలో భాగంగా ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని స్వీకరించడం అనేది న్యాయ ప్రక్రియలో ఒక భాగం. సివిల్ కేసులుగా ఇవి న్యాయస్థానములచే స్వీకరించబడుచున్నవి.


పర్మానంద్ కటారా

పర్మానంద్ కటారా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు సాధారణ ప్రజల శ్రేయస్సుకు పాటుపడు మానవ హక్కుల కార్యకర్త దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం అగును. గాయపడిన ప్రతి పౌరుడికి ఎటువంటి విధాన పరమైన అధికార నియమాలకు ఎదురు చూడకుండా వీలైనంత త్వరగా వైద్య సహాయం అందించడం వైద్య వృత్తిలోని ప్రతి సభ్యుని యొక్క సర్వోన్నత బాధ్యత అని తెలిపినది.

న్యాయస్థానాల న్యాయ క్రియాశీలత ద్వారా చట్టాన్ని రూపొందించడం క్రొత్త కోణాలను సంతరించుకొంది. న్యాయశాఖ సామాజిక సందర్భంలో చట్టాన్ని వివరించే ఆరోగ్యకరమైన ధోరణిని అనుసరించింది. న్యాయ క్రియాశీలత ఇప్పటికే అమలులో ఉన్న చట్టం ఆధారితంగా కాకుండా వ్యక్తిగత లేదా రాజకీయ శక్తులకు సానుకూలంగా చేయబడు న్యాయస్థానముల ఆదేశములను న్యాయశాఖ వెలుగులోనికి తెచ్చుచున్నది. న్యాయ క్రియాశీలత అనునది ప్రశ్న రాజ్యాంగ వివరణ, చట్టపరమైన నియమాలు మరియు అధికారాల విభజనతో దగ్గరి సంబంధం కలిగి ఉంది.

కృత్యము



భారతీయ పౌరుడిగా మీకు న్యాయస్థాన అభిప్రాయంతో విభేదించే హక్కు ఉందా?

మీరు మీ అభిప్రాయాన్ని ఎలా వ్యక్తం చేస్తారు?

తరగతిలో మూడు సమూహాలుగా విడిపోయి చర్చించండి. వ్యాఖ్యలు చేయండి.

అ) కోర్టు తీర్పును విమర్శించుట.

ఆ) విమర్శ యొక్క పరిణామాలు

ప్రభుత్వ అంగమైన భారత న్యాయశాఖ కోర్టు తీర్పుల ద్వారా, రాజ్యాంగంలోని ఆధునిక సూత్రాలు మరియు ఆలోచనలను అమలు చేయడం ద్వారా భారతీయ సమాజాన్ని ఆధునికమైనదిగా మార్చాలని కోరుతూ యు. ఎస్ కౌంటర్ కంటే చాలా చురుకైన పాత్రను పోషించింది. రాజ్యాంగంలోని ప్రకరణ 21 ను సుప్రీంకోర్టులో తరచుగా సంగ్రహించబడుచున్నది. ఈ ప్రకరణపైన తీర్పులు న్యాయ క్రియాశీలత యొక్క ధోరణులను సూచిస్తాయి

ఎ. కె. గోపాలన్ వర్సెస్ మద్రాసు రాష్ట్ర కేసులో, సుప్రీంకోర్టు ఒక వ్యక్తి యొక్క స్వేచ్ఛ లేదా జీవితం అణచివేయబడాలి అను వాదనను చట్టంలో ఇవ్వబడిన ప్రక్రియల ఆధారంగా మాత్రమే

న్యాయ క్రియాశీలత (Judicial Activism)



మారుతున్న సమాజంలో న్యాయక్రియాశీలత ఒక గతిశీలకమైన ప్రక్రియతో న్యాయ ధృక్పథాన్ని కలిగియుంది. ఆర్థర్ స్లై సింగర్ 1947 లో అమెరికాలో "సుప్రీంకోర్టు 1947" అనే వ్యాసంలో 'న్యాయ క్రియాశీలత ' అనే పదాన్ని ప్రవేశ పెట్టాడు. బ్లాక్ యొక్క చట్టం నిఘంటువు ప్రకారం న్యాయ క్రియాశీలత అనేది న్యాయపరమైన తత్వశాస్త్రం. ఇది న్యాయమూర్తులను ప్రగతిశీల, క్రొత్త సామాజిక విధానాలకు అనుకూలంగా మరియు సాంప్రదాయవాదం పూర్వీకుల నుండి నిష్క్రమించడానికి ప్రేరేపిస్తుంది.

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 77 11-03-2023 12:47:47



ఎ. కె. గోపాలన్

కాక, హేతుబద్ధంగా మరియు న్యాయబద్ధంగా నిరాకరించింది. ఏదేమైనా మేనకాగాంధి మరియు యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో, పై న్యాయ వాదనను న్యాయపరమైన వ్యాఖ్యానం ద్వారా ఆర్టికల్ 21లో ప్రవేశపెట్టారు. ఆ విధంగా రాజ్యాంగ నిర్మాతలు తప్పించిన, తగిన ప్రక్రియ నిబంధనను సుప్రీంకోర్టు న్యాయవ్యవస్థ క్రియాశీలత ద్వారా ప్రవేశపెట్టింది.

తదుపరి తీర్పులలో సుప్రీంకోర్టు కులాంతర వివాహానికి సంబంధించి భగవాన్ దాస్ మరియు ఢిల్లీ రాష్ట్ర కేసులో కులాంతర వివాహం చేసుకొన్న వారిని హతమార్చినందుకుగాను మరణ శిక్షను నిర్ధారించింది.

ఆస్ట్రేలియా న్యాయస్థానాలు

మీకు తెలుసా?

ఆస్ట్రేలియాలో అత్యున్నత న్యాయస్థానాన్ని ఆస్ట్రేలియా హైకోర్టుగా, రాష్ట్ర కోర్టులను సుప్రీంకోర్టులుగా పిలుస్తారు.

4.6 రాజ్యాంగ చట్టం, పరిపాలనా చట్టం మరియు భారతీయ శిక్షాస్మృతి

రాజ్యాంగ చట్టం (Constitutional Law)

రాజ్యాంగ శాసనం అనేది ఉన్నతమైన చట్టం. ఇతర చట్టములన్నియూ రాజ్యాంగమునకు సరిపోలికగా ఉండవలెను. ఇందులో ప్రభుత్వం మరియు దాని ప్రజలకు సంబంధించిన చట్టాలు ఉన్నాయి. రాజ్యాంగ చట్టం అనేది రాష్ట్రంలోని వివిధ సంస్థల పాత్ర, విధులు, అధికారాలు మరియు నిర్మాణాన్ని గూర్చిన సంకలనం. శాసనశాఖ, కార్యనిర్వాహక మరియు న్యాయశాఖతోపాటు పౌరులు, ప్రాథమిక హక్కులు మరియు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాన్ని నిర్వచించే చట్టాలు ఇందులో కలవు.

రాజ్యాంగ చట్టం అనేది విధించే లేదా నిర్దేశించే నియమాల సమితి. ఇది దేశ పౌరులందరికి నియమాలు, చట్టాల సమితిని ప్రతిపాదించడం ద్వారా దేశాన్ని క్రమబద్ధీకరించును. ఇది దేశాన్ని విఫలం కాకుండా సరైన దిశలో నడిపిస్తుంది. ఇది వివిధ ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు మరియు నిర్దేశక సూత్రాలను కలిగి ఉంటుంది. దేశంలో ఉన్న వ్యవస్థను క్రమబద్ధీకరించుటకు మనకు రాజ్యాంగ చట్టాలు అవసరం. పౌరులపై ప్రాథమిక హక్కులను మించిపోకుండా, ఈ విధానపరమైన చట్టములే మొత్తం దేశాన్ని పర్యవేక్షించుచున్నది.

కృత్యము

ఆలోచించండి – సమూహముతో చర్చించండి

ప్రజల ఆశలు మరియు లక్ష్యాలను రాజ్యాంగం ప్రతిబింబిస్తుంది. శాసనశాఖ (ఎన్నుకోబడిన సంస్థ) ప్రజలను సూచిస్తుంది. సహ విద్యార్థిచే క్రింది కృత్యములను చేయుము.

అ) కార్యనిర్వాహక, శాసనశాఖ లేక న్యాయశాఖలో ఏ అంగమునకు ఎక్కువ అధికారాలు కలవు?

ఆ) ఉదాహరణలతో మీ సమాధానానికి కారణాలు చెప్పండి.

న్యాయ పరిపాలన (Rule of Law)

వలస పాలన భారతదేశంలో 'రూల్ ఆఫ్ లా' అనే ఆంగ్ల భావనను ప్రవేశ పెట్టింది. చట్ట పరిపాలన యొక్క మూడు ప్రధాన లక్షణాలు.

1. చట్టం ముందు అందరూ సమానులే.
2. ఎవరూ చట్టాన్ని అతిక్రమించకూడదు.
3. అందరికి ఒకే చట్టం వర్తిస్తుంది.

న్యాయ పరిపాలన న్యాయ ప్రక్రియలో పౌరులందరి సమానత్వాన్ని నిర్ధారిస్తుంది మరియు న్యాయ ప్రక్రియలో అనుకూలత, ఏకపక్షం, అనారోగ్య కార్యనిర్వాహక జోక్యాల పరిధిని తగ్గిస్తుంది. కార్యనిర్వాహక మరియు పరిపాలనా

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 78 11-03-2023 12:47:47

చట్ట అధికారాలు దుర్వినియోగం కాకుండా చట్ట నియమం సమర్థవంతంగా తనిఖీ చేస్తుంది. విధాన పరమైన చట్టాలు మరియు రాజ్యాంగ బద్ధంగా హామీ ఇవ్వబడిన ప్రాథమిక హక్కుల చట్టం యొక్క పరిపాలనను బలోపేతం చేస్తాయి.

పరిపాలనా చట్టం (Administrative Law)

పరిపాలనా చట్టం అనేది వ్యక్తులు మరియు ప్రభుత్వ సంబంధాలతో వ్యవహరించే ప్రజా చట్టం యొక్క ఒక విభాగం. ఇది చట్టాన్ని అమలు చేయడానికి పరిపాలన అధికారాలు,విధులు మరియు పాక్షిక న్యాయనిపుణుల శక్తిసామర్థ్యాలను నిర్ణయిస్తుంది. ఇది ప్రధానంగా అధికారుల చర్యలు మరియు విధానాలకు సంబంధించినది. పరిపాలనా శాఖల హద్దులో నియంత్రణా యంత్రాంగాన్ని ఉంచుతుంది. భారతదేశంలో పరిపాలనా చట్టం అభివృద్ధికి కొన్ని కారణాలు ఉన్నాయి.

మొదటిది భారతదేశం ఒక సంక్షేమ రాజ్యం. ప్రభుత్వ కార్యకలాపాలు పెరిగాయి. అందువల్ల వాటిని నియంత్రించాల్సిన అవసరం ఉంది. అందువల్ల పరిపాలనా చట్టం యొక్క ఈ శాఖ అభివృద్ధి చేయబడింది. రెండవది శాసనశాఖల యొక్క లోపం. సమాజంలోని మారుతున్న ప్రతి అవసరాలపై శాసన సభ్యులకు శాసనం చేయడానికి సమయంలేదు. శాసన ప్రక్రియ సుదీర్ఘమైన సమయం తీసుకొనుట వలన, ఆ విధంగా అమలు చేయబడిన చట్టములు ఎటువంటి ఉపయోగం లేకుండా అయినవి. ఎందుకంటే నియమం అమలు అయ్యే సమయానికి అవసరాలు మారేవి.

మూడవది భారతదేశంలో న్యాయప్రక్రియ ఆలస్యంతో కూడుకొనినది. విషయాలకు తీర్పు చెప్పే న్యాయ విధానం ఖరీదైనది, సంక్లిష్టమైనది మరియు అధికారయుతమైనది. ఇంకా చాలా కేసులు ఇప్పటికీ నిలువలో ఉన్నాయి. ఈ కారణంచే కేసులను వేగంగా పరిష్కరించడం సాధ్యంకాదు. అందువల్ల పరిపాలనా ట్రిబ్యునల్‌ల అవసరం తలెత్తింది. నాల్గవది పరిపాలనా చట్టం క్రోడీకరించబడిన చట్టం కానందున, రాష్ట్ర యంత్రాంగాల అవసరానికి అనుగుణంగా దానిని సవరించే అవకాశం ఉంది. అందువల్ల ఇది మరింత సరళమైనది. కఠినమైన శాసన విధానాలను మళ్ళీ మళ్ళీ అనుసరించాల్సిన అవసరంలేదు.

రాజ్యాంగ చట్టం మరియు పరిపాలనా చట్టం మధ్య వ్యత్యాసాలు (Difference between Constitutional Law and Administrative Law)

రాజ్యాంగ చట్టం మరియు పరిపాలనా చట్టం మధ్య ప్రాథమిక వ్యత్యాసం ఉంది. రాజ్యాంగం యొక్క చట్టం దేశం యొక్క అత్యున్నత చట్టం. ఏ చట్టమూ రాజ్యాంగ చట్టాలను అతిక్రమించరాదు. అందువల్ల దాని నిబంధనలను సంతృప్తి పరిచే విధంగా ఉండవలెను మరియు దానిని ఉల్లంఘించకూడదు. పరిపాలనా చట్టం రాజ్యాంగ చట్టానికి లోబడి ఉంటుంది. రాజ్యాంగ చట్టం ప్రభుత్వ నిర్మాణం మరియు దాని వివిధ భాగాలతో వ్యవహరిస్తుంది. పరిపాలనా చట్టాలు పరిపాలనతో మాత్రమే వ్యవహరిస్తాయి. పరిపాలనా అధికారాలు మొదట రాజ్యాంగ చట్టాలను అనుసరించాలి మరియు తరువాత పరిపాలనా చట్టం ప్రకారం పనిచేయాలి.

కృత్యము

న్యాయశాఖ యొక్క కొన్ని లక్షణాలను వ్రాయండి.



12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 79 11-03-2023 12:47:48

భారతీయ శిక్షాస్మృతి (Indian Penal Code)


థామస్ బాబింగ్టన్ మెకాలే

భారత శిక్షాస్మృతి అనునది భారతదేశ క్రిమినల్ కోడ్. ఇది క్రిమినల్ చట్టం యొక్క అన్ని ముఖ్యమైన అంశాలను చేర్చుటకు ఉద్దేశించిన సమగ్ర చట్టం. 1834లో స్థాపించబడిన భారతదేశపు మొదటి న్యాయ కమిషన్ సిఫారసుపై 1860లో ఈ కోడ్ రూపొందించబడింది. ఇది 1862 ప్రారంభకాల బ్రిటీష్ రాజ్ కాలంలో అమల్లోకి వచ్చింది. ఈ చట్టం యొక్క లక్ష్యం భారతదేశానికి సాధారణ శిక్షాస్మృతిని అందించడం.

భారతీయ శిక్షాస్మృతికి ప్రాథమిక ఆకృతి ఉంది. ఒక వ్యక్తి పాల్పడు అన్ని నేరములకైన వ్యాఖ్యానాలు మరియు వాటికైన శిక్షలు మొదలగువాటిని జాబితా చేసే పత్రం. భారతీయ పౌరసత్వం ఉన్న ఏ వ్యక్తికైనా వర్తిస్తుంది. సైనిక మరియు ఇతర సాయుధ దళాలకు సంబంధించిన వ్యవహారాలు భారత శిక్షాస్మృతి ఆధారంగా అమలు చేయబడవు. వారు భారత శిక్షాస్మృతి కింద వేరే చట్టాలను కలిగి ఉన్నారు. భారతీయ న్యాయశాఖ చాలా సంవత్సరాలు బాగా పరీక్షించిన తరువాత, నిర్భంద మరియు జరిమానా విధించే స్థిరమైన మరియు న్యాయమైన వ్యవస్థగా పరిణామం చెందింది.

భారతీయ శిక్షా స్మృతి యొక్క అతిముఖ్యమైన లక్షణం తీర్పుల నిష్పాక్షిక స్వభావం. ఈ చట్టం ప్రభుత్వ ఉద్యోగులకు, సామాన్యులకు మరియు న్యాయాధికారులకు సమానంగా ఉంటుంది. ఇది అధికారంలో ఉన్న ప్రజల అవినీతిని లేదా దుర్వినియోగాన్ని నిరోధిస్తుంది.

లోక్ అదాలత్ (Lok Adalat)

లోక్ అదాలత్‌ను ప్రజల న్యాయస్థానంగా పిలుస్తారు. 'లోక్' అంటే ప్రజల కోసం 'అదాలత్' అంటే న్యాయస్థానం. న్యాయసేవ అధికారాల చట్టం 1987 లోక్ అదాలత్‌కు చట్టబద్ధమైన హోదా ఇచ్చింది. ఇరుపక్షముల మధ్య పరస్పర ఒప్పందం ద్వారా వివాదం పరిష్కరించబడుతుంది. దీనిని వివాదాల వేగవంతమైన పరిష్కారం అంటారు.

పదకోశము

❖ **రాజ్యాంగము (Constitution) –** ఇది ప్రాథమిక సూత్రాలు లేదా స్థాపించబడిన మూలాలు. ఇది ఒక దేశ ప్రాథమిక చట్టం.

❖ **న్యాయవ్యవస్థ (Judiciary) –** ఇది న్యాయస్థానం యొక్క వ్యవస్థ. ఇది ప్రభుత్వం పేరిట చట్టాన్ని వివరిస్తుంది మరియు వర్తింపజేస్తుంది.

❖ **ప్రాథమిక హక్కులు (Fundamental Rights) –** పౌరుల హక్కులకు ప్రభుత్వం నుండి అధిక రక్షణ అవసరం అని సుప్రీంకోర్టు గుర్తించిన హక్కుల సమూహం.

❖ **విచారణ (Trial) –** ఇది న్యాయస్థానంలో జరుగు ఒక అధికారిక సమావేశం. అక్కడ న్యాయమూర్తి మరియు జ్యూరీ సాక్ష్యాలను వింటారు మరియు ఒక వ్యక్తి నేరానికి పాల్పడ్డారా అని నిర్ణయిస్తారు.

❖ **జ్యూరీ ద్వారా విచారణ (Trial by Jury) –** ఇది ఒక చట్టబద్ధమైన చర్య. దీనిలో జ్యూరీ నిర్ణయం లేదా వాస్తవాలను కనుగొంటుంది. ఇది బెంచ్ విచారణ నుండి వేరుచేయబడుతుంది. దీనిలో న్యాయమూర్తి లేదా న్యాయమూర్తుల బృందం నిర్ణయాలను తీసుకుంటుంది.

❖ **న్యాయ సమీక్ష (Judicial Review) –** కార్యనిర్వాహక మరియు శాసనశాఖ చర్యలు న్యాయశాఖ యొక్క న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయి.

❖ **న్యాయ సంయమనం (Judicial Restraint) –** ఇది న్యాయశాఖ యొక్క సిద్ధాంతం. ఇది న్యాయమూర్తుల స్వంత అధికారమును పరిమితం చేయుటకు ప్రోత్సహిస్తుంది.

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 80 11-03-2023 12:47:48

❖ **న్యాయ క్రియాశీలత (Judicial Activism) –** ఇది న్యాయ నిర్ణయాలు తీసుకునే తత్వశాస్త్రం. దీనివల్ల న్యాయమూర్తులు, ఇతర వ్యక్తుల మధ్య ప్రజా విధానం గుర్తించి వారి అభిప్రాయాలను, నిర్ణయాలకు మార్గ నిర్దేశం చేస్తారు.

❖ **ప్రజా ప్రయోజన వ్యాజ్యం (Public Interest Litigation) –** ఇది ప్రజా ప్రయోజనాల శ్రేయస్సు కోసం వేయబడు వ్యాజ్యం.

❖ **అసలు అధికార పరిధి (Original Jurisdiction) –** మొదటిసారిగా కేసును విచారించు కోర్టు అధికారం.

❖ **అప్పిలేట్ అధికార పరిధి (Appellate Jurisdiction:) –** ట్రయల్ కోర్టు లేదా ఇతర దిగువ ట్రిబ్యునల్ యొక్క నిర్ణయాలను సమీక్షించడం, సవరించడం మరియు అధిగమించడం అప్పిలేట్ కోర్టు యొక్క అధికారం.

❖ **సలహా అధికార పరిధి (Advisory Jurisdiction) –** దిగువ న్యాయ స్థానం లేదా ఏదైనా రాజ్యాంగ శాఖ చట్టం విషయంలో సలహా కోరడం.

❖ **పరిపాలనా న్యాయ స్థానాలు (Administrative Courts) –** ఇది పరిపాలనా చట్టంలో ప్రత్యేకత కలిగిన న్యాయస్థానం. ప్రత్యేకించి ప్రజా అధికారాన్ని వినియోగించుకోవటానికి సంబంధించిన వివాదాలు పరిష్కరించడం.

❖ **ప్రజా చట్టం (Public Law) –** ఇది వ్యక్తులు మరియు ప్రభుత్వం మధ్య సంబంధాన్ని మరియు సమాజానికి ప్రత్యక్షంగా శ్రద్ధ వహించే వ్యక్తుల మధ్య సంబంధాలను నియంత్రించే చట్టంలోని భాగం.

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. క్రింది వాటిలో ఏది ప్రభుత్వ అంగం కాదు?
   అ) శాసన సభ ఆ) నిరంకుశ అధికారం
   ఇ) కార్యనిర్వాహక శాఖ ఈ) న్యాయ శాఖ
2. క్రింది వానిలో ఏది సమాఖ్య పరిపాలన యొక్క రక్షకుడిగా వర్ణించబడింది?
   అ) శాసన సభ ఆ) కార్యనిర్వాహక శాఖ
   ఇ) న్యాయ శాఖ ఈ) మంత్రి మండలి
3. క్రింది వారిలో ఎవరు పురాతన భారతదేశంలో "న్యాయం యొక్క నీటి ఊట" అని పిలువబడిరి?
   అ) చక్రవర్తి ఆ) సేనాధిపతి
   ఇ) ప్రధానమంత్రి ఈ) ప్రధాన న్యాయమూర్తి
4. క్రింది వారిలో మధ్యయుగ భారతదేశంలో అత్యున్నత న్యాయశాఖను నిర్వహించు సాంప్రదాయ అధికారం కలిగినవాడు ----------
   అ) సుల్తాన్ ఆ) క్వాజి ఉల్‌కుజాత్
   ఇ) ప్రధాన న్యాయమూర్తి ఈ) ముఫ్తి
5. బొంబాయిపై న్యాయ అధికారాన్ని వినియోగించుకోవడానికి ఈస్ట్ ఇండియా కంపెనీకి అధికారం ఇచ్చిన చార్టర్ ఏది?
   అ) చార్టర్ 1661 ఆ) చార్టర్ 1813
   ఇ) చార్టర్ 1668 ఈ) చార్టర్ 1853
6. ఈ క్రింది చార్టర్స్‌లో దేనిని ఉపయోగించి మద్రాసు ప్రెసిడెన్సీకి మాత్రమే మేయర్ కోర్టును ఏర్పాటు చేశారు?
   అ) చార్టర్ 1687 ఆ) చార్టర్ 1726
   ఇ) చార్టర్ 1813 ఈ) చార్టర్ 1661

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 81 11-03-2023 12:47:48

7. కలకత్తాలో సుప్రీంకోర్టును స్థాపించడానికి క్రింది వాటిలో ఏ భాగం రాజుకు అధికారాన్ని ఇచ్చింది?

అ) 1774 యొక్క చార్టరు　　ఆ) 1773 రెగ్యులేటింగ్ చట్టము

ఇ) కారన్ వాలీస్ కోడ్　　ఈ) 1726 యొక్క చార్టర్

8. ఏ సంవత్సరములో సమాఖ్య కోర్టు ప్రారంభించబడినది?

అ) 1937　　ఆ) 1936

ఇ) 1935　　ఈ) 1932

9. క్రింది వాటిలో మారుతున్న కాలాన్ని మరియు చట్టం యొక్క ఆత్మను పరిగణనలోనికి తీసుకునే సిద్ధాంతాన్ని సూచించేది ఏది?

అ) న్యాయ సమీక్ష　　ఆ) న్యాయ క్రియాశీలత

ఇ) న్యాయ నియంత్రణ　　ఈ) ఏదీకాదు

10. క్రింది వాటిలో ఏది భారతదేశంలో ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానం?

అ) సుప్రీంకోర్టు　　ఆ) హైకోర్టు

ఇ) జిల్లా కోర్టులు　　ఈ) లోక్ అదాలత్

11. క్రింది వాటిలో ఏది హైకోర్టులకు రిట్స్ జారీ చేయడానికి అధికారం ఇస్తుంది?

అ) ప్రకరణ 226　　ఆ) ప్రకరణ 227

ఇ) ప్రకరణ 228　　ఈ) ప్రకరణ 229

II. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులు వ్రాయుము.

1. సుల్తానేట్ యొక్క రాజధానిలో ఏర్పరచబడిన ఆరుకోర్టులు ఏమిటి?
2. ప్రైవీ కౌన్సిల్ యొక్క ప్రాథమిక పని ఏమిటి?
3. "న్యాయ సమీక్ష" ను నిర్వచింపుము.
4. న్యాయ క్రియాశీలతను నిర్వచించుము.
5. పరిపాలనా చట్టం అంటే ఏమిటి?
6. రాజ్యాంగ చట్టం అంటే ఏమిటి?
7. భారతీయ శిక్షాస్మృతి అంటే ఏమిటి?

III. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు వ్రాయుము.

1. న్యాయశాఖ స్వాతంత్రాన్ని ప్రోత్సహించే అంశాలను క్లుప్తంగా చర్చించండి.
2. ప్రజా ప్రయోజన వ్యాజ్యం యొక్క ప్రాముఖ్యతను క్లుప్తంగా చర్చించండి.
3. పరిపాలనా చట్టం యొక్క స్వభావం మరియు ప్రాముఖ్యత గురించి క్లుప్త వివరణ ఇవ్వండి.
4. లోక్ అదాలత్‌ల గురించి చిన్న గమనిక రాయండి.

IV. క్రింది ప్రశ్నలకు వివరముగా సమాధానములు వ్రాయుము.

1. భారతీయ న్యాయశాఖ యొక్క పరిణామాన్ని కనుగొనండి.
2. భారత న్యాయశాఖ యొక్క ముఖ్య లక్షణాలను పరిశీలించండి.
3. సుప్రీంకోర్టు యొక్క అధికారాలు మరియు విధులను చర్చించండి.
4. హైకోర్టుల యొక్క వ్యవస్థాపనం, అధికారాలు మరియు విధులను చర్చించండి.

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 82　　11-03-2023 12:47:48

పరిశీలనా గ్రంథాలు

- Justice M. Rama Jois, Legal And Constitutional History Of India: Ancient Legal, Judicial And Constitutional System, Universal Law Publishing Co Ltd, 2010.
- M.V. Pylee, Constitutional History of India, S.Chand & Co, 2011.
- Sumeet Malik, Landmarks in Indian Legal and Constitutional History, 11th Edition, New Delhi, 2016.
- Dr. Subhash C. Kashyap, Constitution of India: Review and Reassessment, Universal Law Publishing Co Pvt Ltd, New Delhi, 2010.

అంతర్జాల సంధానాలు

- Supreme Court of India, https://www.sci.gov.in/
- High Courts of India, http://www.indiancourts.nic.in/
- Madras High Court, http://www.hcmadras.tn.nic.in/
- Ministry of Law and Justice, Government of India, http://lawmin.gov.in/
- Law Commission of India, http://lawcommissionofindia.nic.in/

అంతర్జాల కృత్యము

భారత న్యాయశాఖ - IPC

ఈ 'యాప్' మూలంగా
భారతీయ శిక్షా స్మృతి గురించి
మీరు మరింతగా తెలుసుకొనవచ్చు.



విధానం

సోపానము 1 ప్లేస్టోర్ తెరచి " Code quiz " లేదా QR కోడ్‌ను స్కాన్ చేయుము.

సోపానము 2 'స్టార్ట్' బటన్‌ను నొక్కి క్విజ్‌కు వెళ్ళుము.

సోపానము 3 – 'correct answer.' ను క్లిక్ చేసి మీ మార్కులను తెలుసుకొనుము.

URL:

https://play.google.com/store/apps/details?id=com.IPC.IPC

*పటములు సూచన కొరకు మాత్రమే.

12th_Political_Science_Telugu_Medium_Unit_4.indd 83 11-03-2023 12:47:48

అధ్యాయము 5

భారతదేశంలో సమాఖ్యవ్యవస్థ



అభ్యసన లక్ష్యాలు

- సమాఖ్యవ్యవస్థ అనే భావన, అర్థము మరియు పరిణామాన్ని అర్థం చేసుకోవడం.
- మన రాజ్యాంగం యొక్క సమాఖ్య మరియు ఏకీకృత లక్షణాలను అంచనా వేయడం మరియు మన రాజ్యాంగం సమాఖ్యవాదాన్ని ఎంతవరకు అందిస్తుంది మరియు ప్రోత్సహిస్తుంది అని తెలుసుకోవడం.
- భారత రాజ్యాంగంలోయుండు శాసన, కార్యనిర్వహక మరియు ఆర్థిక శాఖలలో కేంద్ర మరియు రాష్ట్ర సంబంధాలను పరిశీలించుట.
- భారత రాజ్యాంగంలో అందించిన సహకార సమాఖ్యవాదాన్ని తెలుసుకోవడం మరియు అంచనావేయడం.
- కేంద్ర రాష్ట్ర సంబంధాలలో కనిపించే ప్రధాన సమస్యలను మరియు కోరికలను అధ్యయనం చేయడం.
- కేంద్ర రాష్ట్ర సంబంధాల గురించి వివిధ కమిషన్ల సిఫార్సులను చదవడం మరియు చర్చించడం.
- అంతర్ రాష్ట్ర నది నీటి వివాద పరిష్కారమునకు మన రాజ్యాంగము అందించిన యంత్రాంగాన్ని పరిశీలించడం మరియు అంచనా వేయడం.

5.1 సమాఖ్యవ్యవస్థ యొక్క అర్థం

సమాఖ్యవ్యవస్థ (Federalism) అనేది ఒక జాతీయ ప్రభుత్వం మరియు అనేక ప్రాంతీయ ప్రభుత్వాల మధ్య రాజ్యాంగబద్ధంగా అందించబడిన మరియు అధికారాల పంపిణీకి హామీ ఇచ్చే రాజకీయ వ్యవస్థను సూచిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా సృష్టించబడి, రక్షింపబడినచో మాత్రమే మనము ఆ వ్యవస్థను సమాఖ్యపద్ధతి అని చెప్పవచ్చును. ఒక దేశంలోని ప్రాంతాలు జాతి, మతం, భాష మొదలైన వాటి పరంగా విభిన్న ప్రజలను పొందియుంటే సమాఖ్య వ్యవస్థ ప్రభుత్వమును పాటించాలి. 'భిన్నత్వంలో ఏకత్వం' రూపొందించడానికి సమాఖ్య పద్ధతిని ప్రజా ప్రభుత్వం కలిగిన దేశాలలో అనుసరిస్తున్నారు. రాజ్యాంగ బద్ధత కలిగిన ప్రభుత్వాలు సమాఖ్య వ్యవస్థ యొక్క ఐక్యతకు ముప్పు వాటిల్లకుండా, వారి ప్రత్యేక భాష, మతం లేదా సాంస్కృతిక మూలాలను పరిరక్షించుకోవచ్చును. సమాఖ్య వ్యవస్థ సమాఖ్య లేదా కేంద్ర లేదా యూనియన్ ప్రభుత్వం మరియు రాజ్యాంగబద్ధంగా రూపొందిన రాష్ట్రాల మధ్య జరిగెడి అధికార విభజనపై ఆధారపడి ఉండును. ఈ అధికార విభజన గురించి రాజ్యాంగంలో స్పష్టంగా వివరించబడియున్నది. కావున, ఎలాంటి సమాఖ్య వ్యవస్థకైనా రాజ్యాంగమే సర్వోన్నత అధికారి.

సమాఖ్యవ్యవస్థ యొక్క అర్థం



సమాఖ్యవ్యవస్థ యొక్క పరిణామం (Evolution of Federalism)

ఆధునిక ప్రపంచంలో అమెరికా మొదటి సమాఖ్య రాజ్యంగా అవతరించింది. ఆ తరువాత ఆస్ట్రేలియా మరియు కెనడా మొదలగు బ్రిటీష్ వలస రాజ్యాలు కూడా సమాఖ్య ప్రభుత్వ రూపాలను స్వీకరించాయి. మూడు భాషలను అనుసరించెడి స్విట్జర్లాండ్ కూడా సమాఖ్య ప్రభుత్వ విధానాన్ని స్వీకరించింది.

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 84 11-03-2023 12:51:08

ప్రస్తుతము యురోపియన్ యూనియన్ స్వచ్ఛంద ప్రాతిపదికన సమాఖ్యవాదాన్ని అనుసరించుట మరొక ఉదాహరణ.

భారతదేశంలో సమాఖ్యవ్యవస్థ యొక్క అభివృద్ధి (Rise of Federalism in India)

భారతదేశంలో 1773 నియంత్రణ చట్టం సమాఖ్యవాదాన్ని ఈస్టిండియా కంపెనీ ఆధ్వర్యంలోని మదరాసు, కలకత్తా మరియు బొంబాయి వంటి మూడు మాగాణాల్లో అమలు చేసింది. భారత జాతీయ ఉద్యమం భారతదేశం యొక్క బహురూప లక్షణాన్ని గుర్తించి సమాఖ్య పద్ధతిని ఆదరించింది. భారత ప్రభుత్వ చట్టము 1919 ద్వంద పాలనను ప్రవేశపెట్టింది. 1935 భారత ప్రభుత్వ చట్టము రాష్ట్రములకు స్వయం ప్రతిపత్తిని ఇచ్చింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రు కమిటి నివేదిక (1928) మరియు ప్రతిపాదనలు రాజ్యాంగ అధికారాలు కల్గిన రాష్ట్రాలు గల సమాఖ్య నిర్మాణానికి అనుకూలంగా ఉన్నాయి. రాజ్యాంగములోని ఏడవ షెడ్యూల్ కేంద్ర మరియు రాష్ట్రాల మధ్య అధికారాల పంపిణీ సంబంధించిన మూడు జాబితాలను కలిగియుంది.

భారత రాజ్యాంగం యొక్క సమాఖ్య లక్షణాలు.

భారత రాజ్యాంగం క్రింది సమాఖ్య లక్షణాలను కలిగిఉంది.

1. లిఖిత పూర్వక రాజ్యాంగము (Written Constitution)

సమాఖ్యవాదానికి లిఖిత పూర్వక రాజ్యాంగము అవసరము. పలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమాఖ్య ప్రభుత్వాన్ని అనుసరించుట వలన వాటి అధికారములు స్పష్టముగా పేర్కొనియుండాలి. భారతదేశ సమాఖ్య ప్రభుత్వములో ప్రస్తుతం 28 రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ఒక కేంద్ర ప్రభుత్వం ఉన్నది. వాటి అధికారాలు మరియు విధులను రాజ్యాంగం స్పష్టంగా నిర్వచించియుంది.

2. రాజ్యాంగ ఆధిపత్యం (Supremacy of the Constitution)

దేశంలో అత్యున్నత న్యాయ పత్రం రాజ్యాంగమే. అన్ని ప్రభుత్వాలు రాజ్యాంగంలో నున్న నిబంధనలు, విధానాలను పాటించాలి. ఏ ప్రభుత్వాలైనా రాజ్యాంగ పరిధిని మించి వ్యవహరించరాదు.

3. అధికారాల పంపిణీ (Distribution of Powers)

కేంద్ర మరియు రాష్ట్రాల మధ్య అధికారాల పంపిణీ సమాఖ్య వ్యవస్థ యొక్క ప్రధాన సూత్రం. భారత రాజ్యాంగం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాలను సమగ్రంగా పంపిణీ చేస్తుంది. మన దేశంలో మూడు జాబితాల ద్వారా అధికార పంపిణీ జరుగుతుంది. అయితే, అమెరికా రాజ్యాంగము యొక్క సమాఖ్యవాద పద్ధతిలో ఒకే జాబితా ద్వారా అధికార పంపిణీ జరుగుతుంది.

4. రెండు సభల పద్ధతి (Bicameralism)

సమాఖ్య రాజ్యాంగంలో రెండు సభల పద్ధతి ఉంటుంది. పార్లమెంటుకు రెండు సభలు ఉన్నాయని ఇది సూచిస్తుంది. పార్లమెంటు యొక్క ఎగువ సభను రాజ్యసభ అని పిలుస్తారు. పార్లమెంటు యొక్క దిగువ సభను లోక్ సభ అని పిలుస్తారు. రాజ్యసభ రాష్ట్రాల ప్రతినిధులను కలిగి, రాష్ట్ర హక్కులకు సంరక్షకుడుగా ఉంటుంది. ప్రపంచంలోని అన్ని ఎగువ సభలు రాష్ట్రాల హక్కులు మరియు ప్రయోజనాలను రక్షించేదిగా పరిగణించబడుతుంది.

5. రాజ్యాంగం యొక్క దృఢత్వము (Rigidity of Constitution)

రాజ్యాంగ వ్యవస్థ యొక్క అభిప్రాయాలను రాజ్యాంగ శాసనసవరణ పద్ధతి ద్వారా లేదా ప్రత్యేక సవరణ సంస్థ ద్వారా మాత్రమే సవరించగలిగితే, అలాంటి రాజ్యాంగాన్ని దృఢమైన రాజ్యాంగం అంటారు. సాధారణ శాసన ప్రక్రియ ద్వారా రాజ్యాంగ మార్పులను సమాఖ్య రాజ్యాంగాలు అనుమతించవు. రాజ్యాంగంలో మార్పులు చేయడానికి మెజారిటీ సభ్యుల మద్దతుతో రాజ్యాంగ సవరణ చట్టాన్ని తీసుకురావలెను. ఈ దృఢత్వమునకు ప్రధాన కారణం రాష్ట్రాల హక్కులను పరిరక్షించుటయే. భారత రాజ్యాంగంలోని 20 వ భాగములోని 368 ప్రకరణ రాజ్యాంగ నిబంధనలను సవరించడానికి ప్రత్యేక సవరణ విధానాన్ని అందిస్తుంది. అందువలన

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 85 11-03-2023 12:51:08

మన రాజ్యాంగం దృఢమైన రాజ్యాంగం అని పిలువబడుచున్నది.

6. సర్వోన్నత న్యాయ స్థానము (Supreme Court)

భారత సర్వోన్నత న్యాయస్థానము సమాఖ్య వ్యవస్థ యొక్క మధ్యవర్తిగాను మరియు రాజ్యాంగం యొక్క రక్షకుడుగాను పని చేస్తుంది. ఇది రాజ్యాంగాన్ని వివరించు హక్కును కలిగియున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏదైనా విభేదాలు లేదా వైరుధ్యాలు తలెత్తితే వాటిని సుప్రీంకోర్టు పరిష్కరిస్తుంది. సుప్రీంకోర్టు ప్రత్యేకమైన అధికారం కలిగియుంది. కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య లేదా రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏదైనా సమాఖ్య వివాదాన్ని పరిషర్కించడానికి ప్రత్యేక అధికారాలు సుప్రీంకోర్టుకు మాత్రమే ఉన్నాయి. అనగా తమిళనాడు మరియు కేంద్ర ప్రభుత్వం మధ్య లేదా తమిళనాడు మరియు ఇతర రాష్ట్రాల మధ్య ఏదైనా సమస్య తలెత్తితే దాన్ని పరిష్కరించే అధికారం సుప్రీంకోర్టుకు మాత్రమే ఉంది.

క్రింద పేర్కొన్న కారకాల ఆధారంగా భారత రాజ్యాంగం సమాఖ్యగా వర్ణించబడింది



భారతదేశం యొక్క భూభాగం

ఐక్య భారతదేశము మరియు భారతీయ భూభాగం మధ్య పలు ముఖ్యమైన తేడాలు ఉన్నాయి. ఐక్య భారతదేశం అనునది 28 రాష్ట్రాలను మరియు కేంద్ర ప్రభుత్వాన్ని సూచిస్తుంది. భారతదేశం యొక్క భుభాగం అంటే

1. 28 రాష్ట్రాలు
2. 8 కేంద్రపాలిత ప్రాంతాలు.
3. స్వాధీనం చేసుకున్న భూభాగం (పాండిచ్చేరి, డయ్యూ డామన్ వంటివి భారతదేశం స్వాధీనం చేసుకున్న భూభాగాలు. ఇవి భారతదేశంలో భాగముకాక మునుపు స్వాధీనము చేసుకొన్న కేంద్రపాలిత భూభాగాలుగా పిలువబడినది).

భారతీయ రాజ్యాంగం యొక్క ఏకీకృత లక్షణాలు

అమెరికా వంటి శాస్త్రీయ సమాఖ్య రాజ్యాంగాలు అనుసరించిన సమాఖ్య భావన నుండి భారత రాజ్యాంగం చాలా భిన్నంగా ఉంటుంది.

1. ఒకే రాజ్యాంగం (Single Constitution)

కేంద్రం మరియు రాష్ట్రాలలో పరిపాలన అవసరాలను తీర్చగల ఒకే ఒక రాజ్యాంగాన్ని భారతదేశం కలిగియుంది. భారత జాతీయ రాజ్యాంగమే రాష్ట్రాల అవసరాలను పూర్తి చేస్తుంది. రాష్ట్రాలకంటూ ప్రత్యేకమైన రాజ్యాంగము లేదు అయితే, అమెరికాలో రాష్ట్రాలు వాటికంటూ స్వంత రాజ్యాంగాన్ని కలిగి ఉన్నాయి.

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 86 11-03-2023 12:51:08

2. ఒకే పౌరసత్వం (Single Citizenship)

మన దేశంలో భారత పౌరసత్వం మాత్రమే ఉంది. రాష్ట్రాలకు ప్రత్యేక పౌరసత్వం లేదు. అమెరికాలో పౌరులకు జాతీయ మరియు రాష్ట్రపౌరసత్వం లభిస్తుంది.

3. అనువైన రాజ్యాంగం (Flexibility of Constitution)

భారతీయ రాజ్యాంగం ఒక పాక్షిక సరళత్వం కలిగిన రాజ్యాంగం. రాజ్యాంగంలోని కొన్ని షరతులు, నియమాలను, పార్లమెంటులో తక్కువ మెజారిటీ సభ్యుల ఆమోదంతో నెరవేర్చవచ్చును.

4. రాష్ట్రాలకు అస్తిత్వ హక్కు లేదు. (No Right to Existence for States)

మన రాజ్యాంగం రాష్ట్రాల నామకరణం మరియు అస్తిత్వ (ఉనికి) హక్కును ఇవ్వలేదు. పార్లమెంట్ సాధారణ చట్టం ద్వారా రాష్ట్రాల నామకరణ మరియు ప్రాదేశిక భూభాగములను మార్చగలదు. రాజ్యాంగములోని 3 మరియు 4వ ప్రకరణ క్రొత్త రాష్ట్రాల ఏర్పాటుకు మరియు ప్రస్తుత రాష్ట్రాల ఉనికిని రద్దు చేయడానికి మార్గదర్శకాలను అందిస్తాయి.

క్రొత్త రాష్ట్రాన్ని సృష్టించడం లేదా రాష్ట్రపతి సిఫారసుమేరకు పేరు మార్చడం కోసం పార్లమెంటు సభలో ఒక సాధారణ బిల్లు ప్రవేశపెట్టబడుతుంది. క్రొత్త రాష్ట్రాల ఏర్పాటుకు దారితీసే ఈ బిల్లును పార్లమెంటులో చర్చించి స్వల్ప మెజారిటీ ఉంటే కూడా ఆమోదిస్తారు. ఈ విధంగా రాష్ట్రాల పేర్లు, భూభాగం మొదలగునవి మార్చబడుతుంది.

కృత్యము

సిక్కింను ఒకప్పుడు భారతదేశపు సమాంతర రాష్ట్రము అని పిలిచారని మీకు తెలుసా?

5.రాజ్యసభ యొక్క సమాఖ్య వ్యతిరేఖ స్వభావం (Anti-Federal nature of Rajya Sabha)

సమాఖ్య స్వభావానికి మూడు కీలక కారణాల వలన రాష్ట్ర హక్కులకు వ్యతిరేకంగా రాజ్యసభ పనిచేస్తుంది.

రాజ్యసభ వ్యవస్థలో సమానత్వము పాటించబడలేదు. రాష్ట్రాల జనాభా ప్రకారం సభ్యత్వాలు కేటాయించబడతాయి. అతిపెద్ద రాజ్యమైన ఉత్తరప్రదేశ్ రాజ్యసభలో 31 మంది సభ్యులను కలిగియుంది. అయితే, నాగాలాండ్ వంటి చిన్న రాష్ట్రాలు ఒక సభ్యత్వాన్ని మాత్రమే కలిగి ఉంది. సాంప్రదాయ సమాఖ్య దేశం అమెరికా సెనేట్ సభలో ఉన్న 50 రాష్ట్రాలలో, ప్రతి రాష్ట్రానికి రెండు సభ్యత్వాలు మాత్రమే కేటాయించబడియింది. చిన్న రాష్ట్రాలు మరియు పెద్ద రాష్ట్రాల మధ్య తేడా లేదు.

తమిళనాడుకు రాజ్యసభలో 18 మంది సభ్యులు ఉన్నారు.

రాజ్యాంగంలోని 249వ ప్రకరణ ప్రకారం ఒక అధికారాన్ని రాష్ట్ర జాబితా నుండి కేంద్ర జాబితాకు రాజ్యసభ ద్వారా మార్చనగును. జాతీయ ప్రయోజనాల కొరకు రాజ్యసభ ఈ మార్పును చేయవచ్చును.

6. అసమాన అధికారముల పంపిణీ: (Imbalanced Distribution of Powers)



రాష్ట్రాల కంటే కేంద్ర ప్రభుత్వానికి అధిక అధికారాలు ఉన్నాయి. ముఖ్యమైన అధికారాలన్నీ కేంద్ర ప్రభుత్వము వద్దే యున్నవి. అధిక ఆదాయాన్ని ఆర్జించే వనరుల అధికారం కేంద్రప్రభుత్వము వద్దే యుంది. సంఖ్య, ప్రాముఖ్యత మరియు ఆదాయాల పరంగా రాష్ట్రాలు బలహీనంగా యున్నాయి.

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 87 11-03-2023 12:51:08

నిధి ఆధారమునకు కేంద్ర ప్రభుత్వముపై రాష్ట్ర ప్రభుత్వములు ఆధారపడియున్నాయి. ఉమ్మడి జాబితా అధికారములలో కేంద్ర ప్రభుత్వము చెప్పినట్లు రాష్ట్ర ప్రభుత్వము వినవలసిన పరిస్థితియుంది. జాబితాలో లేని ఇతర అధికారములను కేంద్ర ప్రభుత్వమునకు మన రాజ్యాంగము ఇచ్చియున్నది. సాంప్రదాయ సమాఖ్య రాజ్యమైన అమెరికాలో ఇతర అధికారములు రాష్ట్ర ప్రభుత్వమునకు ఇవ్వబడియున్నది.

7. అత్యవసర పరిస్థితి అధికారములు (Emergency powers)

మన రాజ్యాంగంలోని 18వ విభాగంలో 352 నుండి 360 వరకు గల ప్రకరణలు మూడు విధములైన అత్యవసర పరిస్థితులను వివరిస్తాయి. అధికరణము 352 ప్రకారము యుద్ధము, విదేశీ ఆక్రమణ, సాయుధ తిరుగుబాటు మొదలైనవి భారత ఐక్యతను ప్రభావితం చేస్తే, రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చు. అధికరణం 356 ప్రకారము ఏ రాష్ట్రములోనైనా రాజ్యాంగ వ్యవస్థ పాడైతే, రాష్ట్రపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని తొలగించి, అత్యవసర పరిస్థితిని విధించవచ్చు. అధికరణము 360 ప్రకారము దేశ ఆర్థిక పరిస్థితి క్షీణించినట్లయితే రాష్ట్రపతి ఆర్థిక ఆత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చు.

8. సమగ్ర న్యాయ వ్యవస్థ (Integrated Judiciary)

భారతీయ న్యాయ వ్యవస్థ ఒక సమగ్ర అధికార క్రమం కలిగిన న్యాయ వ్యవస్థ. హైకోర్టు మరియు దిగువ కోర్టులు సుప్రీంకోర్టు నియంత్రణ మరియు అధికారాలకు లోబడి పనిచేస్తాయి. న్యాయ వ్యవస్థ ప్రాథమికంగా ఒక సమగ్ర క్రమానుగత వ్యవస్థ. కాని అమెరికా న్యాయ వ్యవస్థలో కూడా శాస్త్రీయ సమాఖ్య వ్యవస్థను అనుసరిస్తున్నారు.

9. ఎన్నికల సంఘము (Election Commission)

జాతీయ ఎన్నికల సంఘము పార్లమెంటు ఎన్నికలతోబాటు రాష్ట్ర అసెంబ్లి ఎన్నికలను కూడా నిర్వహిస్తుంది. పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు నిర్వహించడానికి ప్రత్యేక ఎన్నికల యంత్రాంగము కలదు. జాతీయ ఎన్నికల సంఘం నాయకత్వములో ప్రధాన ఎన్నికల అధికారి రాష్ట్ర ఎన్నికలను నిర్వహిస్తారు. సాంప్రదాయ సమాఖ్య దేశాలలో రాష్ట్రాల ఎన్నికలను నిర్వహించడానికి ప్రత్యేక ఎన్నికల సంఘం పనిచేస్తుంది.

రాష్ట్ర ఎన్నికల సంఘం



రాష్ట్ర ఎన్నికల కమిషన్ సమాఖ్య వ్యవస్థలో భాగం కాదు. రాష్ట్ర ఎన్నికల సంఘము 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణల ఆధారంగా స్వయం పాలక సంస్థలకు (పంచాయతీ, మునిసిపాలిటీలు (నగరపాలక సంస్థలకు)) ఎన్నికలు నిర్వహిస్తుంది.

10. సమగ్ర తనిఖీ (Unified Auditing)

భారత ప్రభుత్వము కేంద్ర మరియు రాష్ట్ర ప్రభాత్వాల కోసం సమగ్ర తనిఖీ వ్యవస్థను అభివృద్ధి చేసింది. ప్రధాన తనిఖీ అధికారి (CAG) కి రాజ్యాంగంలోని 148వ ప్రకరణ ప్రకారము జాతీయ స్థాయిలో తనిఖీ చేసే అధికారం ఉంది.

5.2 కేంద్ర – రాష్ట్రాల సంబంధాలు (Centre-State Relations)

కేంద్ర, రాష్ట్ర సంబంధాలకు అధికార పంపిణీ ప్రధానమైనది. అధికార విభజనయే సమాఖ్య ప్రభుత్వానికి ప్రాతిపదిక లక్షణము. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార పంపిణీ మూడు రకాలుగా జరుగుతుంది.

1) శాసన అధికార పంపిణీ

2) కార్య నిర్వాహక అధికార పంపిణీ

3) ఆర్థిక అధికార పంపిణీ

5.2.1 శాసన అధికార సంబంధాలు (Legislative Relations)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య శాసన అధికార పంపిణీ రెండు అంశాల కొరకు ఉద్దేశింపబడెను.

అ) ప్రాదేశిక అధికార హద్దుల పంపిణీ.

ఆ) అధికారముల పంపిణీ.

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 88 11-03-2023 12:51:08

అ) ప్రాదేశిక అధికార హద్దుల పంపిణీ: (Territorial Distribution of Powers)

ప్రాదేశిక హద్దుల ఆధారముగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార పంపిణీ జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వము యొక్క అధికారము మొత్తం దేశముపై కనబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వాల అధికారము రాష్ట్రముపై మాత్రమే కనబడుతుంది. కానీ, కేంద్ర ప్రభుత్వము హద్దులను దాటిన అధికారమును కలిగియున్నది. అనగా భారతదేశములో మాత్రమే కాకుండా ప్రపంచములో ఏ ప్రాంతములోనైనా నివసిస్తున్న భారతీయ పౌరులు మరియు వారి ఆస్తులపైననూ కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వములు ఆ రాష్ట్ర హద్దులలో మాత్రమే అధికారము చలాయించును.

అ) అధికారముల పంపిణీ (Subject Distribution)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య శాసన అధికారములను రాజ్యాంగము మూడు జాబితాల ద్వారా పంపిణీ చేస్తుంది.

జాబితా I (కేంద్ర జాబితా)

ఇందులో కేంద్ర ప్రభుత్వము పూర్తి అధికారమును పొందియున్నది. రక్షణ, బ్యాంకింగ్ వ్యవస్థ, విదేశీ వ్యవహారాలు, ద్రవ్యం (డబ్బు) మొదలగు 100 శాఖలపై అధికారములు ఈ జాబితాలో యున్నది.

జాబితా II (రాష్ట్ర జాబితా)

ఈ జాబితాలో గల శాఖలపై రాష్ట్ర ప్రభుత్వములు పూర్తి అధికారమును పొందియున్నవి. ఇందు 59 శాఖలు ఉన్నవి. శాంతి భద్రతలు, ఆరోగ్యము, పంచాయితీ వ్యవస్థలు, వ్యవసాయం, అడవులు, మత్స్య పరిశ్రమ వంటివి ఈ జాబితాలో యున్నవి.

జాబితా III (ఉమ్మడి జాబితా)

ఈ జాబితాలో 52 శాఖలు గలవు. దండ నీతి (క్రిమినల్ లా), విద్య, వివాహం, పౌర చట్టం మొదలైనవి ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఈ జాబితాలో అధికారము కలిగి యున్నందున ఈ జాబితాకు ఉమ్మడి జాబితా అనిపేరు వచ్చింది. ఈ జాబితాలో గల శాఖలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య విభేదాలు ఉంటే, పార్లమెంటు చేసిన చట్టమే చెల్లుతుంది.

ఈ మూడు జాబితాలు కాకుండా "అవశిష్ట అధికారములు" (residuary powers) కూడా ఉన్నాయి. దీని ప్రకారం పై మూడు జాబితాలలో చేర్చబడని శాఖలు అన్నీ కేంద్రప్రభుత్వ నియంత్రణలో యుంటాయి. మన రాజ్యాంగం పైన పేర్కొన్న అధికారాన్ని మంజూరు చేయడంలో భారత ప్రభుత్వ చట్టము 1935ను అనుసరిస్తుంది.

మినహాయింపులు

పైన కనబరచిన అధికార పంపిణీలు కొన్ని ప్రత్యేక సమయములలో (సందర్భాలలో) నిలిపివేయబడుతుంది. ఈ సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలు తొలగించబడుతాయి మరియు కేంద్ర ప్రభుత్వ అధికారాలు పెరుగుతాయి. అవి:

అ) జాతీయ అత్యవసర పరిస్థితి (National Emergency)

భారతదేశములో అత్యవసర పరిస్థితిని ప్రకటించిన సందర్భాలలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని శాసన అధికారాలను స్వీకరిస్తుంది. యుద్ధము, విదేశీ ఆక్రమణ, సాయుధ తిరుగుబాటు వంటి కారణాల ఆధారంగా రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తారు. దేశానికి వ్యతిరేకమైన సమస్యలను ఎదుర్కొనడానికి పార్లమెంటు రాష్ట్రాల అధికారాలను కూడా స్వీకరిస్తుంది.

ఆ) రాష్ట్రాల మధ్య ఒప్పందము (Agreement between States)

రెండు లేదా అంతకు పైబడిన రాష్ట్రములు తమ సొంత ప్రయోజనాల కోసం ఒక నిర్ధిష్ట అధికారంలో కేంద్ర ప్రభుత్వాన్ని తమకొరకు అంతర్ రాష్ట్ర చట్టాన్ని అమలు చేయమని కోరితే, రెండవ జాబితా (రాష్ట్ర జాబితా) ప్రకారం, పార్లమెంటు ఆ చట్టాన్ని ఆమోదిస్తుంది.

ఇ) అంతర్జాతీయ ఒప్పందము (International Agreement)

పార్లమెంటు అంతర్జాతీయ ఒప్పందాలను అమలు చేయడానికి రాష్ట్ర జాబితా యొక్క అధికారంపై చట్టాలను రూపొందించవచ్చు.

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 89 11-03-2023 12:51:08

ఈ) అధికరణము 356, అత్యవసర పరిస్థితి

రాజ్యాంగములోని ఆర్టికల్ 356 ప్రకారము, ఒక రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తే, ఆ రాష్ట్ర పాలనకు రాష్ట్రపతి పార్లమెంటుకు అధికారం ఇవ్వాలి.

5.2.2 కార్యనిర్వహక సంబంధాలు (Executive Relations)

మన రాజ్యాంగం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరిపాలనా అధికారాలను విభజన చేసింది. శాసనసభకు అధికార పంపిణీ ఇప్పటికే వివరించిన అధికార పంపిణీని ప్రతిబింబిస్తుంది. మొదటి జాబితాలో గల శాఖలపై కేంద్ర ప్రభుత్వానికి పరిపాలనా అధికారం ఉంది. రెండవ జాబితాలో గల శాఖలపై రాష్ట్ర ప్రభుత్వములకు పరిపాలనా అధికారం ఉంది.

సాధారణముగా మూడవ జాబితాలోని అధికారాలను రాష్ట్రములు పొందియుంటాయి. అవసరమైతే కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వమునకు సలహాలను, ఆదేశాలను ఇవ్వవచ్చును. రాష్ట్ర ప్రభుత్వములు కేంద్ర ప్రభుత్వమిచ్చు ఆజ్ఞలను తప్పనిసరిగా పాటించవలెను.

మన సమాఖ్య వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరస్పర కార్య నిర్వాహక మార్పిడి జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం గవర్నర్ యొక్క సమ్మతితో, దాని పరిపాలనా విధులను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం తన పరిపాలనా విధులను రాష్ట్రపతి సహకారంతో దాని పరిపాలనా విధులను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించవచ్చు. కేంద్రప్రభుత్వము రాష్ట్ర గవర్నరు సమ్మతి తీసుకోకుండా పార్లమెంటు ఆమోదముతో తన పరిపాలనా విధులను అమలుచేయమని రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పవచ్చును.

5.2.3 ఆర్థిక సంబంధాలు (Financial Relations)

సమాఖ్య వ్యవస్థ యొక్క విజయానికి ఆర్థిక అధికార పంపిణీ చాలా ముఖ్యమైనది. భారత రాజ్యాంగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక అధికారాలు పంపిణీ చేయడం గురించి వివరిస్తుంది. ఈ పంపిణీ భారత ప్రభుత్వ చట్టం 1935ను ప్రతిబింబిస్తుంది. ఆర్థిక పంపిణీలో రెండు రకాల ఆదాయాలు కనిపిస్తాయి.

అ) పన్నుల ఆదాయాల పంపిణీ

ఆ) పన్నేతర ఆదాయాల పంపిణీ

అ) పన్నుల ఆదాయాల పంపిణీ (Tax Revenue Distribution)

కేంద్ర, రాష్ట్ర ఆదాయ పంపిణీలో పన్నుల ఆదాయ పంపిణీ ఐదు వర్గాలుగా నిర్ణయించబడియుంది.

1. కార్పొరేట్ పన్ను, కస్టమ్స్ పన్ను, సుంకాలు మొదలైనవి పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి కేటాయించబడింది.
2. అమ్మకపు పన్ను వంటి పన్నులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించబడియుంది.
3. కొన్ని పన్నులను కేంద్ర ప్రభుత్వము విధిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని సేకరించి ఉపయోగిస్తాయి (ఉదాహరణ – స్టాంప్ డ్యూటీ, ఎక్సైజ్ టాక్స్)
4. కొన్ని పన్నులను కేంద్ర ప్రభుత్వమే విధిస్తుంది మరియు సేకరిస్తుంది. ఆ ఆదాయం రాష్ట్రాలకు ఇవ్వబడుతుంది. ఉదాహరణ – వార్తా పత్రికలలో ప్రకటనలపై పన్ను
5. కొన్ని పన్నులు కేంద్ర ప్రభుత్వం విధిస్తుంది మరియు సేకరిస్తుంది. అయితే, ఆ ఆదాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దిష్ట నిష్పత్తిలో పంచుకొంటాయి. ఉదాహరణ – వ్యవసాయ ఆదాయం కాకుండా ఇతర ఆదాయాలపై పన్ను.

ఆ) పన్నేతర ఆదాయాల పంపిణీ (Non-tax Revenue Distribution)

పన్నులు కాకుండా ఇతర ఆదాయ వనరులు రాజ్యాంగం ద్వారా కేంద్ర, రాష్ట్రాలకు అందించబడతాయి. కేంద్ర ప్రభుత్వము తన కొరకు వ్యాపారం మరియు పరిశ్రమలను నడిపి ఆదాయాన్ని సంపాదించవచ్చు. ఉదాహరణకు పరిశ్రమల నిధి సంస్థ, రైల్వేశాఖ, తపాలాశాఖ, ప్రసార శాఖ మొదలగునవి. రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత వ్యాపారం మరియు పరిశ్రమల ద్వారా ఆదాయాన్ని పొందవచ్చు. ఉదా॥ విద్యుత్తు, నీటిపారుదల,

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 90 11-03-2023 12:51:08



అడవులు, భూ రవాణా వంటి రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయాన్ని పొందవచ్చు.

భారత రాజ్యాంగం అస్సాం లాంటి రాష్ట్రాల ఆర్థిక అవసరాలను ముందుగానే ఊహించి, రాష్ట్రాల ప్రాదేశిక అభివృద్ధి మరియు గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రాలకు ఆర్థిక సాయం అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి కలదని అధికరణం 275లో పేర్కొనెను.

విత్త సంస్థ (Finance Commission)

ప్రతి ఐదేళ్ళకోసారి రాష్ట్రపతి ఒక ఆర్థిక కమిటిని ఏర్పాటు చేస్తారు. రాజ్యాంగంలోని 280వ ప్రకరణము ఆర్థిక కమిటి కూర్పును వివరిస్తుంది. ఆర్థిక కమిటి ఒక అధ్యక్షుడిని మరియు నలుగురు సభ్యులను కలిగి యుంటుంది. ఆర్థిక కమిటి అధ్యక్షుడు ప్రజావ్యవహారాల్లో అనుభవం కలిగియుండును. ఆర్థిక కమిటిలోని ముగ్గురు సభ్యులు నిధి నిర్వహణ, ఆర్థిక శాస్త్రము, ఉమ్మడి గణాంకాలు మరియు ప్రభుత్వ ఆర్థిక శాఖ మొదలగువాటిలో అనుభవాన్ని కలిగియుంటారు. ఆర్థిక కమిటీ నాల్గవ సభ్యుడు అర్హత కలిగిన హైకోర్టు న్యాయమూర్తి.

ఆర్థిక కమిటి క్రింది విధంగా ప్రభుత్వానికి సిపార్సులు చేస్తుంది.

1. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పన్నుల ఆదాయాన్ని పంచుకోవడం.
2. నిధి సహాయం మంజూరు చేసే విధానాలు.
3. పంచాయతీ వ్యవస్థ యొక్క ఆర్థిక వనరులను బలోపేతం చేసే ఉద్దేశ్యంతో భారతదేశం యొక్క మొత్తం నిధులను పెంచడానికి సిఫార్సులు.
4. నగరపాలక సంస్థల యొక్క ఆర్థిక వనరులను బలోపేతం చేసే ఉద్దేశ్యంతో భారతదేశంలో మొత్తం నిధుల పెంపుకోసం సిఫార్సులు.
5. ఆర్థికానికి సంబంధించిన విషయాలలో రాష్ట్రపతి చేసే సిఫార్సులు

ఇంతవరకు పంచవర్ష ప్రణాళికల ద్వారా మొత్తం 14 ఆర్థిక సంఘాలు రూపొందాయి.

5.3 సహకార సమాఖ్య వ్యవస్థ (Co-operative Federalism)

భారత రాజ్యాంగ నిపుణుడైన గ్రాన్విల్లీ ఆస్టిన్ భారత సమాఖ్య పాలనను సహకార సమాఖ్య పాలన అని వర్ణించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య పరస్పర సహకారాన్ని ఏర్పరచే లక్ష్యంతో భారత సమాఖ్య పాలన రూపొందించబడింది. అమెరికా వంటి సమాఖ్య దేశాలలో సహకార విధానం అమలు చేయబడుతుంది. పాక్షిక సమాఖ్య విధానాన్ని కలిగియున్న మన రాజ్యాంగములో రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వమునకు సహకరించాలి. రాష్ట్రపతికి మరియు రాజ్యాంగములోని కొన్ని భాగాలకు ఉన్న అత్యవసర అధికారాల కారణంగా రాష్ట్ర ప్రభుత్వములు కేంద్ర ప్రభుత్వముతో సహకారంగా పనిచేస్తాయి. రాష్ట్రాలకు కేంద్రం అందించిన ఆర్థిక సాయాన్ని రాష్ట్రాలు కేంద్రానికి తిరిగి చెల్లించాల్సిన పనిలేదు.

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 91 11-03-2023 12:51:08

భారతదేశ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకారాన్ని పెంపొందించుట కొరకు, రాజ్యాంగ వ్యవస్థలో పలు రాజ్యాంగ షరతులు, రాజ్యాంగ సంస్థలు మరియు వ్యవస్థలు ఏర్పరచబడి ఉన్నాయి.

రాజ్యాంగ నియమాలు మరియు రాజ్యాంగ సంస్థలు (Constitutional Provisions and Institutions)

రాజ్యాంగ వ్యవస్థల మధ్య సహకారం మరియు సమన్వయాన్ని పెంపొందించుటకు భారత రాజ్యాంగం తనకు తానే కొన్ని కొలమానాలను రూపొందించుకొనెను.

1. అంతర్ రాష్ట్ర కమిటీ (Inter-State Council)

రాజ్యాంగంలోని ఆర్టికల్ 263 ప్రకారము ప్రజా సంక్షేమము కొరకు రాష్ట్రపతి అంతర్ రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయవచ్చు. ఈ కమిటీ మూడు (పనులు) కార్యములను చేస్తుంది.

1. అంతర్ రాష్ట్ర సమస్యలను విచారించి సలహా ఇచ్చుట.
2. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల మధ్యనున్న ఉమ్మడి అధికారాలను గూర్చి వివాదించుట. (చర్చించుట)
3. ఒక నిర్ధిష్ట విషయంలో అంతర్ రాష్ట్ర సహకారాన్ని పెంచడానికి రాష్ట్రపతికి సిఫార్సులు చేయుట.

అంతర్ రాష్ట్ర సహకారాన్ని పెంపొందించడానికి ఇప్పటి వరకు అనేక కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి. ఉదా॥ కేంద్ర ఆరోగ్య కమిటీ, రవాణా అభివృద్ధి పాలక సంస్థ మరియు స్థానిక స్వపరిపాలన యొక్క కేంద్రపాలక సంస్థ.

సమాఖ్య వ్యవస్థలో ఉన్న ప్రభుత్వాల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించడానికి సర్కారియా కమిటి సిఫారసుపై 1990లలో అంతర్ రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీకి ప్రధానమంత్రి అధ్యక్షత వహిస్తారు. ఈ కమిటీలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ఆరు కేంద్ర మంత్రుల కమిటీలు, కేంద్రపాలిత ప్రాంతాల నిర్వాహక అధ్యక్షులు మరియు రాష్ట్రపతి పాలనలోని రాష్ట్రాల గవర్నర్లు సభ్యులుగా యుంటారు. రాష్ట్రాల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించడానికి కేంద్ర హోంమంత్రి నేతృత్వంలో ఒక శాశ్వత కమిటీ కూడా ఏర్పాటు చేశారు. కేంద్ర హోంమంత్రితో పాటు ఐదుగురు కేంద్రమంత్రులు, తొమ్మిది మంది రాష్ట్ర ముఖ్యమంత్రులు ఈ కమిటీలో సభ్యులుగా యుంటారు.

ఆ) శాసన వ్యవస్థలు (Statutory Bodies)

పార్లమెంటు అధికారముల ద్వారా ఏర్పరచబడిన రాజ్యాంగములో పొందుపరచని పలు కమిటీలు సహకార సమాఖ్య పాలనను పటిష్టము చేయును.

1. మండల కమిటీలు (Zonal Councils)

రాష్ట్రాల మధ్య సమన్వయ సహకారాల అభివృద్ధి కొరకు మండల (ప్రాంతీయ కమిటీలు) కమిటీలు రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ చట్టం 1956 ద్వారా సృష్టించబడింది. భాషా ప్రయుక్త రాష్ట్రాల నేపథ్యంతో మండల కమిటీలు ఏర్పడ్డాయి. "సహకార సమాఖ్య వాదాన్ని ప్రోత్సహించడమే మండల కమిటీల ఉద్దేశ్యం" అని స్వతంత్ర్య భారతదేశపు మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అన్నారు.



ప్రారంభంలో ఐదు ప్రాంతీయ కమిటీలు ఏర్పరచబడ్డాయి. 1971వ సంవత్సరము ఈశాన్య రాష్ట్రాల కోసం మరో ప్రత్యేక ప్రాంతీయ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆరు ప్రాంతీయ కమిటీలు పనిచేస్తున్నాయి.

1. ఉత్తర ప్రాంతీయ కమిటీ
2. దక్షిణ ప్రాంతీయ కమిటీ
3. తూర్పు ప్రాంతీయ కమిటీ
4. పశ్చిమ ప్రాంతీయ కమిటీ
5. మధ్య ప్రాంతీయ కమిటీ

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 92 11-03-2023 12:51:08

6. ఈశాన్య ప్రాంతీయ కమిటీ

కేంద్ర హోంమంత్రి అన్ని ప్రాంతీయ కమిటీలకు ఉమ్మడి అధ్యక్షుడుగా ఉన్నారు. ప్రతి ప్రాంతీయ కమిటీలో ప్రతి రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఇద్దరు మంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కార్యనిర్వాహక అధ్యక్షుడు సభ్యులుగా ఉంటారు.

మండలాల్లోయున్న రాష్ట్రాల మధ్య సహకారాన్ని ఎలా సృష్టించి పెంచుకోవాలని ప్రాంతీయ కమిటీలు సిఫార్సులు చేస్తుంది. ఆర్థిక మరియు సామాజిక ప్రణాళిక, సరిహద్దు సమస్యలు, రవాణా వంటి రంగాలలో పరస్పర సహాయం అందించడానికి ప్రాంతీయ కమిటీలు పనిచేస్తాయి.

2. నదుల కమిషన్ (River Board)

అంతర్ రాష్ట్ర నదుల నిర్వహణ కోసం రాష్ట్రాలకు సిఫార్సులు చేయడానికి నదుల కమిషన్ చట్టము 1956 ద్వారా నదుల కమిషన్ ఏర్పరచబడింది.

3. నదీ జల వివాదాల ట్రిబ్యునల్ (Water disputes Tribunal)

1956 అంతర రాష్ట్ర నదీ నీటి సమస్య చట్టమును రాజ్యాంగములోని ఆర్టికల్ 262 ద్వారా రూపొందించారు. రాష్ట్రాల మధ్య రూపొందెడి నదీ నీటి సమస్యలను తీర్చుట ఈ చట్టము యొక్క ఉద్దేశమగును. ఈ రకమైన సమస్యలు మరలా పునరావృతమైతే వాటి పరిష్కారానికి అడ్-హక్ సంస్థల ఏర్పాటుకు ఇది దోహదపడింది.

రాజకీయ లేదా నిర్ణయాత్మక సంస్థలు

నీతి ఆయోగ్ (NITI AAYOG)

కేంద్ర ప్రభుత్వము జనవరి, 2015న నీతి ఆయోగ్ అను ఆర్థిక కమిషన్‌ను రూపొందించింది. అనగా భారతదేశము యొక్క మార్పుకోసం జాతీయ కమిటీ అని అర్థము. 65 సంవత్సరాల పాత ప్రణాళికా సంఘమును తొలగించిన తరువాత ఈ క్రొత్త కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి ప్రధానమంత్రి అధ్యక్షత వహిస్తారు. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు (పాండిచ్చేరి, న్యూఢిల్లీ) మరియు అండమాన్ నికోబార్ దీవుల లెఫ్టినెంట్ గవర్నర్ మొదలగువారు ఈ కమిటీలో శాశ్వత సభ్యులుగా యుంటారు. ఈ కమిటీ యొక్క లక్ష్యం "అంతర్‌రాష్ట్ర సంస్థాగత వ్యవస్థాపన మరియు యంత్రాంగం ద్వారా సహకార సమాఖ్యను ప్రోత్సహించడము". స్థిరమైన రాష్ట్రములు మరియు స్థిరమైన దేశాన్ని సృష్టించడమే ఈ కమిటీ లక్ష్యము. ఆదాయ వనరులు లేకపోవడం వలనను, రాజ్యాంగ అధికారము లేకపోవడం వలన రాష్ట్రాలు కేంద్ర ప్రభత్వముపై ఆధారపడతాయి. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవటానికి కూడా రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని ఎదురుచూస్తాయి. ఈ పరిస్థితిని అధిగమించడమే నీతి ఆయోగ్ ఉద్దేశ్యము.

5.4 అంతర్రాష్ట్ర నదీ నీటి సమస్య

అంతర్రాష్ట్ర నదీ నీటి సమస్యలు భారత ప్రభుత్వ సమాఖ్య వ్యవస్థను బాగా ప్రభావితం చేస్తాయి. మన దేశంలో రకరకాల నదీ నీటి సమస్యలు కనిపిస్తున్నాయి. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి మొదలగు రాష్ట్రాలు కావేరి నీటి సమస్యలో సంబంధపడి యున్నాయి. ఒడిసా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు వంశధార నదీ నీటి సంక్షోభంలో చిక్కుకున్నాయి. పంజాబ్ మరియు హరియాణా (హర్యానా) సట్లెజ్ నదీ నీటి సమస్యలో ఉన్నాయి. గోవా, మహారాష్ట్ర, కర్ణాటక మొదలగునవి మహాదాయి నదీ జలాల సమస్యలో చిక్కుకున్నాయి. అంతర్రాష్ట్ర నదీ నీటి సమస్యల పరిష్కారానికి భారత రాజకీయాలలో ఈ క్రింది విధానాన్ని అనుసరిస్తున్నారు.

1. రాజ్యాంగము మరియు అంతర్రాష్ట్ర నదీ నీటి సమస్యలు.

రాజ్యాంగములోని ఆర్టికల్ 262 అంతర్రాష్ట్ర నదీ నీటి సమస్యల పరిష్కారానికి ఒక యంత్రాంగాన్ని అందిస్తుంది. ఇలాంటి సమస్యలలో సుప్రీంకోర్టును దాని అధికార పరిధి నుండి పార్లమెంటు మినహాయించవచ్చు. నదీ నీటి సమస్యలపై పార్లమెంటు ఒక చట్టాన్ని ఆమోదించవచ్చు. నదీ నీటి సమస్య లక్షలాదిమంది జీవితాలను, వారి జీవనోపాధిని ప్రభావితం చేస్తోంది. న్యాయస్థానాలు తీర్పు వలన సామాజిక, ఆర్థిక సమస్యలు అధికమగును. పరస్పర చర్చలు, శాంతియుత చర్చల ద్వారా నదీ నీటి సమస్యలను పరిష్కరించాలన్నదే రాజ్యాంగంలోని ఆర్టికల్ 262 యొక్క ఉద్దేశ్యము.

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 93 11-03-2023 12:51:08

2. అంతర్రాష్ట్ర నదీ జల వివాదాల చట్టము, 1956

రాజ్యాంగ అధికరణము 262 ప్రకారము, అంతర్రాష్ట్ర నదీ నీటి సమస్యల చట్టము 1956ను పార్లమెంటు రూపొందించింది. నదీ నీటి సమస్యలను పరిష్కరించుటకు, న్యాయశాఖలను ఏర్పాటు చేయడానికి ఈ చట్టం సమాఖ్య ప్రభుత్వాన్ని అనుమతిస్తుంది. నదీ నీటి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. చర్చలు విఫలమైతే, సంబంధిత రాష్ట్రాలు సమాఖ్య ప్రభుత్వాన్ని ఆశ్రయించవచ్చు.

నిర్దిష్ట నదీ నీటి సమస్యను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వము న్యాయ సభను ఏర్పాటుచేస్తుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి న్యాయ సభకు అధ్యక్షుడిని నియమిస్తారు. ప్రారంభంలో న్యాయసభ లేదా మధ్యవర్తిత్వ కోర్టు ఒక సభ్యుడిని మాత్రమే కలిగి యుండినది. తరువాత మధ్యవర్తిత్వ కోర్టులు ఒకరికంటే ఎక్కువ సభ్యులు పొందడానికి చట్టము మార్చబడినది. కోర్టుల అధ్యక్షులను మరియు సభ్యులను సుప్రీంకోర్టు న్యాయమూర్తి, హైకోర్టుల న్యాయమూర్తులు లేదా రిటైర్డ్ న్యాయమూర్తులను నియమిస్తారు. మధ్యవర్తిత్వ కోర్టు తీర్పు కోర్టు తీర్పుకు సమానమైనది, మధ్యవర్తిత్వ కోర్టు విచారించు నదీ నీటి సమస్యలో మరే ఇతర కోర్టు జోక్యం చేసుకోదు. అదనంగా నదీ నీటి సమస్యల చట్టము 1956 ప్రకారము వచ్చిన తీర్పులపై మరే మధ్యవర్తిత్వ న్యాయసభలను ఏర్పాటు చేయలేము. సంక్షిప్తంగా మనదేశంలో అంతర్రాష్ట్ర నదీ నీటి సమస్యలు తీర్చడానికి రెండు పద్ధతులు ఉన్నాయి. ఒకటి చర్చల ద్వారా పరిష్కరించుకొనుట. చర్యలు విఫలమైతే మధ్యవర్తిత్వ న్యాయసభల ద్వారా పరిషర్కించుకొనవలెను.

5.5 భారతీయ సమాఖ్యలో సమస్యలు మరియు కోరికలు

సమాఖ్య వ్యవస్థలోని వివిధ సమస్యలు కేంద్ర–రాష్ట్ర సంబంధాలను ప్రభావితం చేస్తాయి. వాటిలో కొన్ని ప్రధాన సమస్యలు గురించి చూద్దాం.

గవర్నర్ నియామకం మరియు పాత్ర

గవర్నర్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా రాజ్యాంగ నిబంధనలకు లోబడి రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను పర్యవేక్షించును. రాజమన్నార్ కమిటీ రాష్ట్ర గవర్నర్లు సమాఖ్య వ్యవస్థకు వ్యతిరేకంగా యున్నారని తీవ్రంగా విమర్శించెను. దీనిని రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వహణపై చెలాయించెడి పెత్తనం అని పేర్కొనెను. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి అన్నాదురైగారి కాలం నుండి రాష్ట్ర పరిపాలన మరియు రాష్ట్ర శాసన వ్యవస్థలో గవర్నర్ల అధికారాన్ని తగ్గించాలనే అభిప్రాయము బలంగా వినిపిస్తున్నది.


అరిజ్జర్ అన్నా రాష్ట్ర హక్కుల కాపలాదారు

రాజకీయాల్లో చురుకుగా ఉన్న నాయకులను రాష్ట్ర గవర్నర్లుగా నియమించరాదని రాష్ట్ర పార్టీలు చెబుతున్నాయి. గవర్నర్ల నియామకంపై రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించాలని రాష్ట్ర పార్టీలు పట్టుబడుతున్నాయి. భారతదేశ అభివృద్ధి కోసం కృషి చేసిన ఉత్తమ పండితులు (మేధావులు) లేదా దేశ సేవకులను గవర్నర్లుగా నియమించాలని కోరుతున్నారు. ప్రతిపక్ష పార్టీలు పాలించు రాష్ట్రములలోని గవర్నర్ల పనితీరు తృప్తికరంగాలేదు. ఇవి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధమును నశింపజేస్తున్నాయి. రాష్ట్రములలో అధికార పార్టీ విఫలమైనపుడు లేదా హంగ్ శాసనసభ ఏర్పడినపుడు గవర్నర్ల నిర్ణయాలు వివాదాన్ని సృష్టిస్తాయి.

కృత్యము

భారతదేశములోని రాష్ట్ర రాజకీయాలలో గవర్నర్ల పాత్ర గురించి ఒక నివేదిక తయారుచేయండి.

విద్య

ప్రారంభ కాలంలో విద్య రాష్ట్ర జాబితాయగు రెండవ జాబితాలో యుండినది. 1976లో పార్లమెంటు రాజ్యాంగంలోని 42వ సవరణ ద్వారా విద్యను మూడవ జాబితాయగు ఉమ్మడి జాబితాకు బదిలీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వ్యక్తిగత అధికారాన్ని

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 94 11-03-2023 12:51:09

కృత్యము : కావేరి నదీ జలాల వివాదం గురించి సంభాషణ





విద్యార్థి: మాష్టారూ! కావేరి నది నీటి సమస్యను గురించి మీరు వివరించగలరా?

ఉపాధ్యాయుడు: కావేరి నది నీటి సమస్య తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి మొదలగు నాలుగు రాష్ట్రముల సమస్య అగును.

విద్యార్థి: ఈ సమస్య యొక్క చారిత్రక నేపథ్యం ఏమిటి?

ఉపాధ్యాయుడు: ఈ సమస్యకు సుదీర్ఘ చారిత్రక నేపథ్యం ఉంది. మద్రాసు (రాష్ట్ర భాగము) ప్రావిన్స్ మరియు మైసూర్ ప్రభుత్వము 1942లో కావేరి నదీ నీటిని ఉపయోగించుకోవడానికి ఒక ఒప్పందంపై సంతకం చేశాయి. యాభై సంవత్సరాల తరువాత 1974లో ఈ ఒప్పందం ముగిసినది.

విద్యార్థి: సంబంధించిన రాష్ట్రములు 1974వ సంవత్సరమునకు తరువాత చర్చలు జరిపినవా?

ఉపాధ్యాయుడు: అవును. సంబంధించిన రాష్ట్రములు మధ్య పలుమార్లు చర్చలు జరిగాయి. కానీ పరిష్కారం కనుగొనబడలేదు. మనము ఇప్పటికే చదివినట్లు నదీ నీటి సమస్యల చట్టము 1956 ప్రకారం, కేంద్ర ప్రభుత్వము ద్వారా కావేరి నదీ నీటి మధ్యవర్తిత్వ సభ 1991వ సంవత్సరము ఏర్పాటు చేయబడినది.

విద్యార్థి: మధ్యవర్తిత్వ సభ తీర్పునిచ్చిందా? తీర్పు యొక్క ప్రధాన అంశాలు ఏమిటి?

ఉపాధ్యాయుడు: మధ్యవర్తిత్వ సభ 2007లో తన తీర్పును ఇచ్చింది. ప్రతినెలా కర్ణాటకలోని బిలిగుండ్లు అను సరిహద్దు ప్రాంతములో తమిళనాడుకు కొంత మొత్తంలో నీటిని సరఫరా చేయాలి. కావేరి నది నుండి సంబంధించిన రాష్ట్రములకు మధ్యవర్తిత్వ సభ కొంత మొత్తం నీటిని కేటాయించింది. వర్షాభావ సంవత్సరాలలో, కష్టకాలములలో నీటిని ఎలా పంపిణీ చేయాలో మధ్యవర్తిత్వసభ తన తీర్పులో వివరించియున్నది.

విద్యార్థి: కావేరి నిర్వహణ బోర్డు అనగా నేమి?

ఉపాధ్యాయుడు: కావేరి మధ్యవర్తిత్వ సభ తన తీర్పును అమలు చేయడానికి కావేరి నిర్వహణ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నది.

విద్యార్థి: కావేరి నిర్వహణ బోర్డును ఏర్పాటు చేశారా?

ఉపాధ్యాయుడు: చాలా సంవత్సరాలు వ్యాజ్యానికి పిదప సుప్రీంకోర్టు తుదితీర్పు ఇచ్చింది. కావేరి నిర్వహణ కమిషన్, కావేరి నీటి రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారము తమిళనాడు 177.25 tmcft నీటిని సరిహద్దు ప్రాంతంలో పొందును. మొత్తం కావేరి నీటిలో తమిళనాడుకు 404.25 tmcft, కర్ణాటకకు 284.25 tmcft, కేరళకు 30 tmcft, పాండిచ్చేరికి 7 tmcft సుప్రీంకోర్టు కేటాయించింది.

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 95 11-03-2023 12:51:09

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉమ్మడిగా మార్చబడినది. విద్య ప్రస్తుతం ఉమ్మడి జాబితాలో యున్నందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభేదాలు ఉంటే కేంద్ర ప్రభుత్వ అధికారమే చెల్లును. కావున, విద్యను తిరిగి రాష్ట్ర జాబితాకు బదిలీ చేయాలని తమిళనాడుతో సహా పలు రాష్ట్రాలు కోరుచున్నాయి.



రాష్ట్ర శాసన ముసాయిదాలను రాష్ట్రపతి ఆమోదం కొరకు నిలిపియుంచుట

రాష్ట్రములు ఏర్పరచు శాసన ముసాయిదాలను గవర్నర్లు రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్ళడానికై నిలిపి యుంచెదరు. రాష్ట్ర ఆర్థిక బిల్లులను గవర్నర్లు నిలిపి యుంచితే, రాష్ట్రపతి వాటిని తిరస్కరించవచ్చు లేదా వాటిని ఆమోదించి చట్టబద్ధం చేయవచ్చు. రాష్ట్రము యొక్క సాధారణ ముసాయిదా చట్టములు గవర్నర్లచే నిలిపియుంచబడినచో, రాష్ట్రపతి వాటిని పునఃపరిశీలన కొరకు రాష్ట్రశాసనసభకు త్రిప్పి పంపవచ్చు. శాసనసభ పునఃపరిశీలించి, ఆమోదించిన ముసాయిదాను మరలా పంపినా రాష్ట్రపతి తిరస్కరించవచ్చు. మన దేశం యొక్క ఐక్యత మరియు సమగ్రతను కాపాడడానికి రాజ్యాంగం ఈ విధానాలను అభివృద్ధి చేసింది.

కానీ, ఈ విధానంపై చాలా రాష్ట్ర ప్రభుత్వాలు అసంతృప్తిని వ్యక్తం చేశాయి. రాజకీయ కారణాల వల్ల ఈ విభాగాన్ని గవర్నర్లు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు పాలన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా గవర్నర్లు ఈ విధానాన్ని ఉపయోగిస్తున్నారని చెబుతున్నారు.

కృత్యము

భారతదేశములో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి కోరికలను గురించి ఒక చర్చా వేదికను నిర్వహించండి.

ఆర్టికల్ 356 ను దుర్వినియోగం చేయుట

రాజ్యాంగంలోని 18వ భాగములో యుండు ఆర్టికల్ 356 ప్రకారం ఒక రాష్ట్రంలోని ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థకు భంగం కలిగిస్తే రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని విధంచవచ్చు. రాష్ట్రపతి గవర్నర్ నివేదిక ఆధారంగానో లేదా గవర్నర్ నివేదిక లేకుండానో ఆర్టికల్ 356ను అమలు చేయవచ్చు. మన దేశం యొక్క సమగ్రతను, ఐక్యతను కాపాడడానికి రాజ్యాంగం ఈ విభాగమును ఏర్పరచింది.

ప్రతిపక్షపార్టీలు పాలన చేయు పలు రాష్ట్రాలందు ఆర్టికల్ 356ను కేంద్ర ప్రభుత్వము దుర్వినియోగము చేస్తుందని ఆరోపిస్తున్నాయి. కొన్ని వందలసార్లు కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలలో అత్యవసర పరిస్థితిని సృష్టించుటకు ఈ ఆర్టికల్‌ను దుర్వినియోగం చేసిందని పలు రాష్ట్రములు సూచిస్తున్నాయి. పార్టీల రాజకీయం కారణంగా ఈ అధికరణము దుర్వినియోగం చేయబడి, రాష్ట్రపతి పాలన విధించబడెనని ఆరోపిస్తున్నాయి. పలు ప్రాంతీయ పార్టీలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 356ను తొలగించాలని కోరుచున్నాయి. అయితే, ఎస్. ఆర్. బొమ్మై మరియు కేంద్ర ప్రభుత్వ వ్యాజ్యములో ఆర్టికల్ 356 దుర్వినియోగం సుప్రీంకోర్టు తీర్పుతో నివారించబడింది.

అఖిల భారత సేవలు (All India Services)

అఖిల భారత సేవలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 312 ద్వారా సృష్టించబడతాయి. అఖిల భారత సేవ అధికారులను కేంద్ర ప్రభుత్వము ఎంపిక చేసి, రాష్ట్రాలందు విధులను కేటాయిస్తుంది. భారత ప్రభుత్వ సేవా అధికారులను రాష్ట్ర ప్రభుత్వాలు నియమించవచ్చు, బదిలీ చేయవచ్చు. అయితే,

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 96 11-03-2023 12:51:10

కేంద్రప్రభుత్వము మాత్రమే భారతీయ సేవా అధికారులను పదవి నుంచి తొలగించగలదు. కావున, ఈ అధికారులు కేంద్రప్రభుత్వ నియంత్రణలో యున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర ప్రభుత్వము ఈ అధికారుల ద్వారా ఆధిపత్యము చెలాయిస్తుందని ఆరోపిస్తున్నారు. తమిళనాడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజమన్నార్ కమిటీ అఖిల భారత సేవలను తొలగించాలని సిఫారసు చేసింది.

కేంద్ర – రాష్ట్ర సంబంధాల కమిటీ

కేంద్ర రాష్ట్ర సంబంధాల గురించి ఇది వరకే పలు కమిటీలు సిఫార్సులు చేసియున్నవి.

5.5.1 పరిపాలనా సంస్కరణల కమిటి (Administrative Reforms Commission)

మన దేశంలో పరిపాలనా వ్యవస్థ పరిశీలన మరియు సంస్కరణల కోసం రెండు పరిపాలనా సంస్కరణ కమిటిలు ఏర్పరచబడినవి. మొదటి పరిపాలనా సంస్కరణ కమిటీ 1966వ సంవత్సరము మొరార్జీ దేశాయ్ నాయకత్వంలోనూ, పిదప కె.హనుమంతయ్య నాయకత్వంలోనూ పని చేసింది. ఈ కమిటీ 20 నివేదికలను ఇచ్చింది. వాటిలో ఒక నివేదిక కేంద్ర రాష్ట్ర సంబంధాల గురించి సిఫార్సులు చేసింది. రెండవ పరిపాలనా సంస్కరణల కమిటీ 2005వ సంవత్సరము ఏర్పరచబడింది. ఈ కమిటీకి ప్రారంభంలో వీరప్పమొయిలీ తరువాత వి.రామచంద్రన్ అధ్యక్షులుగా యుండిరి.

కేంద్ర – రాష్ట్ర సంబంధాల కమిటీలు

1. పరిపాలనా సంస్కరణల కమిటీ
2. రాజమన్నార్ కమిటీ
3. సర్కారియా కమిటీ
4. పూంఛి కమిటి
5. వెంకటాచలయ్య కమిటీ

5.5.2 రాజమన్నార్ కమిటీ


రాజమన్నార్

మన రాజ్యాంగంలోని కేంద్ర – రాష్ట్ర సంబంధాలను అధ్యయనం గావించి, సిఫార్సులు చేయడానికి తమిళనాడు ప్రభుత్వము రాజమన్నార్ కమిటీని ఏర్పాటు చేసింది. చెన్నై హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి పి.వి.రాజమన్నార్, చెన్నై విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ లక్ష్మణ స్వామి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ చంద్రారెడ్డి మొదలగువారు ఈ కమిటీలో యుండిరి. ఈ బృందం 1971లో తమ సిఫార్సులను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ కమిటీ నివేదిక రాష్ట్ర స్వయం ప్రతిపత్తి చరిత్రలో చాలా ముఖ్యమైన మైలురాయి.

1. రాజ్యాంగపు 263వ అధికరణాన్ని వెంటనే అమలు చేయాలి. కేంద్ర రాష్ట్రముల మధ్య సహకారం పెంపొందించుట కొరకు అంతర్రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయాలి. ఈ కమిటీ అధ్యక్షులుగా ప్రధానమంత్రి పని చేయాలి. రాష్ట్రాల ముఖ్యమంత్రులు లేదా వారిచే నియమితులైనవారు సభ్యులుగా పని చేయాలి. అంతర్రాష్ట్ర కమిటీకి ఎక్కువ అధికారాలు ఉండాలి. ఈ కమిటీ కేంద్ర ప్రభుత్వపు కీలక నిర్ణయాలు, ముసాయిదాలు, పార్లమెంటు చట్టాలను గూర్చి, వాటి వలన రాష్ట్రాలకు జరిగే లాభనష్టాలను గురించి చర్చించాలి. దేశం యొక్క రక్షణ మరియు విదేశీ వ్యవహారాలు అనే రెండు అధికారాలు మినహా, మిగిలిన అన్ని అధికారాలను వినియోగించుకునే ముందు కేంద్ర ప్రభుత్వము అంతర్రాష్ట్ర కమిటీని సంప్రదించాలి.
2. రాజ్యాంగలోని ఆర్టికల్ 256, 257, 339 (2)ను తొలగించాలి. వీటి ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులను ప్రభావితం చేస్తున్నందున,

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 97 11-03-2023 12:51:10

వాటిని తొలగించాలని, రాష్ట్ర హక్కులను బలోపేతం చేయాలని రాజమన్నార్ కమిటీ సిఫారసు చేసింది.

3. మూడు జాబితాలలో లేని విశిష్ట అధికారాలను కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వాలకు బదిలీ చేయాలి. పన్ను విధించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా బదిలీ చేయాలి.
4. రాజ్యాంగ విభాగము XVIII లోని ఆర్టికల్ 356ను కేంద్ర ప్రభుత్వము జాగ్రత్తగా వాడాలి. రాష్ట్రాల్లోని రాజ్యాంగ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నపుడే కేంద్ర ప్రభుత్వము చివరి ప్రయత్నంగా ఈ ఆయుధాన్ని ఉపయోగించాలి. సాధారణ శాంతి భద్రత సమస్యలకు ఈ ఆర్టికల్‌ను రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వము ఉపయోగించరాదు.
5. అన్ని రకాలైన అఖిల భారత సేవలలో పెద్ద ఎత్తున మార్పులను రాజమన్నార్ కమిటీ సిఫార్సు చేసింది. కేంద్ర ప్రభుత్వమునకు అనుకూలంగా ఉండి, రాష్ట్ర ప్రభుత్వమునకు వ్యతిరేకంగా ఉండే అఖిల భారత సేవలు అవసరములేదు. సమాఖ్య వ్యవస్థకు, రాష్ట్రాల స్వయంప్రతిపత్తికి వ్యతిరేకంగా యున్నందున భారత పరిపాలనా సేవ (Indian Administrative Service) తో సహా అఖిల భారత సేవలను రాజ్యాంగం నుండి తొలగించాలని సిఫారసు చేసింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకమైన ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో అఖిల భారత సేవలు కేంద్ర ప్రభుత్వానికి ప్రతినిధులుగా మాత్రమే పనిచేస్తుండడం పూర్తిగా మారాలి.
6. ఆర్థిక వనరులను కేంద్ర ప్రభుత్వము నుండి రాష్ట్ర ప్రభుత్వమునకు పెద్దమొత్తంలో బదిలీ చేయాలని ఈ కమిటీ తెలిపింది. రాష్ట్రాల ఆర్థిక శక్తిని పెంచడానికి పరిశ్రమల పన్ను, ఎగుమతుల పన్ను, కస్టమ్స్ సుంకం మొదలైనవాటిని కేంద్ర ప్రభుత్వ జాబితా నుండి రాష్ట్రాలకు బదిలీ చేయాలి. ఈ కమిటీ ఆర్థిక శక్తిని రాష్ట్ర హక్కులకు మూలస్తంభంగా భావించింది. అందువల్ల రాజ్యాంగములోని ఏడవ పట్టికకు సవరణలు పెద్ద ఎత్తున చేయాలి. మరిన్ని అధికారాలను కేంద్ర జాబితా మరియు ఉమ్మడి జాబితా నుండి రాష్ట్ర జాబితాకు బదిలీ చేయాలి. జాతీయ సమైక్యత, అభివృద్ధి, రాష్ట్రాల హక్కులు మరియు గుర్తింపును పరిరక్షించుటకు ఆర్థిక కమిటీ శాశ్వత, వివక్ష లేని సంస్థగా మారాలని రాజమన్నార్ కమిటీ సిఫారసు చేసింది.

5.5.3 సర్కారియా కమిషన్ (Sarkaria Commission)

కేంద్ర ప్రభుత్వం 1983లో జస్టీస్ ఆర్.ఎస్. సర్కారియా నేతృత్వంలో కేంద్ర రాష్ట్ర సంబంధాలను సమీక్షించుట కొరకు ఒక కమిటిని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో బి. శివరామన్, డాక్టర్ ఆర్.ఎస్.సేన్ మొదలగు ఇద్దరు నిపుణులు సభ్యులుగా యుండిరి. ఐదు సంవత్సరముల తరువాత ఈ కమిటీ 247 సిఫార్సులను కలిగిన ఒక సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది.


జస్టిస్ ఆర్.ఎస్.సర్కారియా

1. అంతర్రాష్ట్ర కమిటీ (Inter State Council)

రాజ్యాంగములోని ఆర్టికల్ 263(b) మరియు (c) ప్రకారం విధుల నిర్వహణ అధికారము ఈ కమిటీకి ఇవ్వవలెను. రాష్ట్రముల ఉమ్మడి అధికారం సంక్షేమం కొరకు అంతర్రాష్ట్ర కమిటీ సిఫార్సులు చేయాలి. అయితే, రాజ్యాంగములోని ఆర్టికల్ 263(a) ప్రకారం రాష్ట్రాల మధ్య తలెత్తే సమస్యలలో జోక్యం చేసుకునే అధికారాన్ని అంతర్రాష్ట్ర కమిటీకి ఇవ్వకూడదు. అంతర్రాష్ట్ర కమిటీ మరింత శక్తివంతంగా పనిచేయుటకు అనువుగా స్వతంత్ర, శాశ్వత, స్వయం ప్రతిపత్తి కలిగిన సచివాలయాన్ని సృష్టించి ఇవ్వాలి.

రాజ్యాంగ అధికరణం 356

ఒక రాష్ట్రంలో ప్రభుత్వ రాజ్యాంగ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నట్లయితే మాత్రమే, చివరి అస్త్రంగా ఆర్టికల్ 356ను ఉపయోగించాలి. ఆర్టికల్ 356 అమలు చేయడానికి ముందు అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలి.

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 98 11-03-2023 12:51:10

గవర్నరు

గవర్నర్ పదవిని రద్దు చేయాలి. గవర్నర్‌ను నియమించే ముందు కేంద్ర ప్రభుత్వం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలనెడి కొన్ని రాజకీయ పార్టీల కోరికలను సర్కారియా కమిటీ తిరస్కరించింది. సమాఖ్య వ్యవస్థ యొక్క సరైన పని తీరు కోసం రాజకీయ నాయకులను గవర్నర్లుగా నియమించరాదని ఈ కమిటీ సిఫారసు చేసింది. భారతదేశ అభివృద్ధికి కృషి చేసిన గర్వించదగిన భారతీయ పౌరులను గవర్నర్లుగా నియమించవలెను. వేర్వేరు పార్టీలు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోయున్నపుడు కేంద్ర పాలనలో యున్న పార్టీ నాయకులను రాష్ట్ర గవర్నర్లుగా నియమించరాదు.

భాష

త్రిభాషా విధానాన్ని కఠినంగా (తప్పనిసరిగా) అమలుచేయాలని సర్కారియా కమిటీ సిఫారసు చేసింది. త్రిభాషా విధానం జాతీయ సమైక్యతను, సమగ్రతను ప్రోత్సహిస్తుందని ఈ కమిటీ తెలిపింది.

5.5.4 పూంఛి కమిటి

కేంద్ర ప్రభుత్వము 2007లో సుప్రీంకోర్టు యొక్క మాజీ ప్రధాన న్యాయమూర్తి మదన్ మోహన్ పూంఛీ అధ్యక్షతన ఒక క్రొత్త కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ముగ్గురు సభ్యులు మరియు ఒక కార్యదర్శి ఉండిరి. ఈ కమిటీ 2010వ సంవత్సరము తన సిఫార్సులను కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించింది.



జస్టిస్ మదన్‌మోహన్ పూంఛి

రాష్ట్ర గవర్నర్లను నియమిత పదవీ కాలానికి నియమించాలి. రాష్ట్రపతిని తొలగించు విధంగానే రాష్ట్ర గవర్నర్లను కూడా పార్లమెంటు అభిశంసన తీర్మానం ద్వారా పదవి నుంచి తొలగించాలి. ఒక రాష్ట్రంలో తిరుగుబాటు వలన ప్రభావితమైన జిల్లాలు లేదా ప్రాంతాలలో మాత్రమే రాష్ట్రపతి పాలన అమలు చేయవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రపతి పాలనను అమలు చేయవలసిన అవసరములేదు. ఇందు కొరకు రాజ్యాంగంలోని 355, 356 ఆర్టికల్స్‌ను సవరించాలి. మతపరమైన అల్లర్లతో బాధపడుతున్న ప్రాంతాలలో శాంతిని నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వము తన సైన్యాన్ని పంపవచ్చు..

కృత్యము: నిదర్శనాధ్యయనం

ఎస్. ఆర్. బొమ్మయ్ వ్యాజ్యం – సుప్రీంకోర్టు తీర్పు



- సోమప్ప రామప్ప బొమ్మయ్ (1924, జూన్ 6 నుండి 2007, అక్టోబర్ 10 వరకు) కర్ణాటక రాష్ట్ర పదకొండవ ముఖ్యమంత్రిగా పనిచేశారు. సమైక్య కూటమి (United Front) ప్రభుత్వంలో 1996 నుండి 1998 వరకు మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రిగా పనిచేశారు. హెచ్.డి.దేవెగౌడ మరియు ఐ.కె. గుజ్రాల్ అనే ఇద్దరు ప్రధానమంత్రుల మంత్రివర్గంలో ఆయన పని చేశారు.

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 99 11-03-2023 12:51:11

- ఎస్.ఆర్. బొమ్మయ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయములో కర్ణాటక ప్రభుత్వమును కేంద్ర ప్రభుత్వము తొలగించినది. దీనిపై ముఖ్యమంత్రి ఎస్.ఆర్ బొమ్మయ్ సుప్రీంకోర్టులో వ్యాజ్యం వేశారు. సుప్రీంకోర్టు 1994వ సంవత్సరము బొమ్మయ్ వ్యాజ్యంపై ప్రఖ్యాత తీర్పు ఇచ్చింది. కేంద్ర రాష్ట్ర సంబంధాలలో రాష్ట్రహక్కుల పరిరక్షణలో బొమ్మయ్ వ్యాజ్యం తీర్పు ముఖ్యమైన మలుపుగా పరిగణించబడుతుంది.
- కేంద్ర ప్రభుత్వము ఏకపక్షంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా రాష్ట్రప్రభుత్వాలను తొలగించకూడదనేది ఈ తీర్పు యొక్క ప్రధాన అభిప్రాయము. కేంద్ర ప్రభుత్వము రాజ్యాంగము యొక్క 356వ ఆర్టికల్‌ను జాగ్రత్తగా, చివరి ఆయుధంగా ఉపయోగించాలి.
- రాజ్యాంగ పాలన క్షీణించినపుడు మాత్రమే ఈ ఆర్టికల్‌ను కేంద్ర ప్రభుత్వము ఉపయోగించాలి. ఉదాహరణకు శాసనసభ ఎన్నికల తర్వాత ఏ పార్టీకి మెజారిటీ రానపుడు, కేంద్రప్రభుత్వపు ఆదేశాలను రాష్ట్రప్రభుత్వము పాటించక పోవడం వంటి కారణాల వలన కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని తొలగించవచ్చు.
- కేంద్ర ప్రభుత్వము సాధారణ కారణాలకోసం ఆర్టికల్ 356ను ప్రయోగించరాదు. ఉదా॥ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించుట, పార్లమెంటు ఎన్నికలలో రాష్ట్రములో అధికార పక్షము ఓడిపోవుట మొదలగు కారణాలు.
- రాష్ట్రంలో రాజ్యాంగ పాలన క్షీణించిందనే గవర్నర్ నివేదికను పార్లమెంటుకు సమర్పించాలి. గవర్నర్ నివేదిక రాష్ట్రంలో ఉన్న అసాధారణ పరిస్థితిని స్పష్టంగా వివరించాలి. రాష్ట్ర శాసనసభను రద్దు చేయడానికి మునుపు రాష్ట్రపతి పాలనను పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించాలి.
- ఆర్టికల్ 356 క్రింద రాష్ట్రప్రభుత్వాన్ని తొలగించడం సరైనదా, కాదా అనే దానిపై సమీక్ష చేసే అధికారం కోర్టుకు ఉంది. ఆర్టికల్ 356ను కేంద్రప్రభుత్వము దుర్వినియోగం చేస్తే న్యాయ సమీక్ష అధికారాన్ని సుప్రీంకోర్టు ఉపయోగించుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వాన్ని తొలగించడం రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంటే, తొలగించడం రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు తిరిగి నియమిస్తుంది.
- బొమ్మయ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి కేంద్ర ప్రభుత్వము ఏకపక్షంగా తొలగించడం నుండి రాష్ట్రప్రభుత్వాలు రక్షించబడ్డాయి.

డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగములోని ఆర్టికల్ 356ను ఉపయోగంలేని వాక్యంగా వర్ణించారు. ప్రజలచే ఎన్నుకోబడిన సార్వభౌమ ప్రభుత్వాలకు, భారతీయ రాజకీయ వ్యవస్థ యొక్క సమాఖ్య లక్షణాలకు వ్యతిరేకంగా ఈ ఆర్టికల్ ఉన్నదని వేదనతో అంగీకరించారు.

కృత్యము

"అభివృద్ధి కొరకు పెద్ద రాష్ట్రాలను విభజించి చిన్న రాష్ట్రాలుగా ఏర్పరచాలి" అనే అంశంపై తరగతిలో చర్చా వేదికను నిర్వహించండి.

5.5.5 వెంకటాచలయ్య కమిటీ


ఎం.ఎన్.రావ్ వెంకటాచలయ్య

ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పాయ్ నేతృత్వంలోని జాతీయ ప్రజాస్వామ్యకూటమి ప్రభుత్వం 2000 ఫిబ్రవరి 2న న్యాయమూర్తి మానేపల్లి నారాయణరావు వెంకటాచలయ్య నేతృత్వంలో

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 100 11-03-2023 12:51:11

ఒక కమిటీ (NCRWC) ని ఏర్పాటు చేసింది. రాజ్యాంగంలో చేయవలసిన సంస్కరణలు గురించి ఈ కమిటీ సిఫార్సు చేయాలి.

దృష్టాంత వ్యాఖ్య

డైసీ (**Dicey**): "సమాఖ్య రాజ్యం" అనునది వేరేమి కాదు; రాష్ట్రాల హక్కులను జాతీయ సమైక్యతతో సమన్వయం గావించెడి రాజకీయ పాలనా యుక్తి.

పదకోశము

- **సమాఖ్యపాలన (Federalism)** – రాజ్యాంగం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాన్ని పంపిణి చేసే రాజకీయ వ్యవస్థకు సమాఖ్య పాలన అని పేరు.
- **దృఢ రాజ్యాంగము (Rigid Constitution)** – రాజ్యాంగములో సవరణలు చేయడానికి ప్రత్యేక రాజ్యాంగ సవరణ వ్యవస్థ లేదా సంపూర్ణ మెజారిటీ మద్దతు కలిగియున్న వ్యవస్థకు దృఢమైన రాజ్యాంగ వ్యవస్థ అను పేరు కలదు. రాజ్యాంగాన్ని సాధారణ చట్టాల ద్వారా సులభంగా మార్చలేము.
- **సరళ రాజ్యాంగము (Flexible Constitution)** – ఒక రాజ్యాంగాన్ని సాధారణ చట్టాల ద్వారా సవరించగలిగితే, దానికి సరళ రాజ్యాంగము అని పేరు.
- **అధికార పంపిణీ (Distribution of Powers)** – సమాఖ్య వ్యవస్థ యొక్క అతి ముఖ్యమైన లక్షణం అధికార పంపిణీయగును. రాజ్యాంగం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాలు పంపిణీ చేయబడతాయి.
- **సహకార సమాఖ్య పాలన (Co-operative Federalism)** – ప్రఖ్యాత రాజ్యాంగ నిపుణుడు గ్రాన్విల్లే ఆస్టిన్ భారత సమాఖ్యను సహకార సమాఖ్యగా అభివర్ణించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకారమును పెంపొందించుటకు ఇది దోహదపడును.
- **కేంద్ర జాబితా (Union List)** – రాజ్యాంగములోని ఏడవ షెడ్యూలునందలి మొదటి జాబితా (List I) కేంద్ర జాబితాగా పిలువబడుచున్నది. కేంద్ర ప్రభుత్వ అధికారములు గల శాఖలు ఈ జాబితాలో గలవు.
- **రాష్ట్ర జాబితా (State List)** – రాజ్యాంగములోని ఏడవ షెడ్యూలు నందలి రెండవ జాబితాలో (List II) రాష్ట్రమునకు సరిపడు శాఖలు గలవు.
- **ఉమ్మడి జాబితా (Concurrent List)** – రాజ్యాంగములో ఏడవ షెడ్యూలు నందలి మూడవ జాబితా (List III) ఉమ్మడి జాబితా. ఈ జాబితాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉమ్మడిగా గల శాఖల అధికారములు ఉన్నవి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితాలో ఉన్న అధికారముల మధ్య విభేదాలు తలెత్తితే కేంద్ర ప్రభుత్వ అధికారమే చెల్లును.
- **ఇతర జాబితా (Residuary List)** – రాజ్యాంగములోని ఏడవ షెడ్యూల్లో మూడు జాబితాలలో చేర్చని అధికారాలు ఇతర (విశిష్ట) జాబితాగా పరిగణించబడుతుంది. ఇతర జాబితా అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి చెందినవి.
- **అఖిల భారత సేవలు (All India Services)** – అఖిల భారత విధులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 312 ప్రకారము కేంద్రముచే రూపొందించబడి, రాష్ట్రాలకు కేటాయింపబడుతాయి. రాజ్యసభ సంపూర్ణ మద్దతుతో కొత్త అఖిల భారత విధులను సృష్టించగలవు. ప్రస్తుత రాజ్యసభ సభ్యులలో మూడింట రెండు వంతుల మద్దతుతో లేదా రాజ్యసభ మొత్తం సభ్యుల సంపూర్ణ మెజారిటీ తీర్మానాన్ని ఆమోదించడం ద్వారా అఖిల భారత విధులను సృష్టించవచ్చు.
- **రాజమన్నార్ కమిటీ** – 1968వ సంవత్సరం తమిళనాడు ప్రభుత్వము కేంద్ర – రాష్ట్ర సంబంధములను పరిశీలన చేసి సిఫార్సులు చేయడానికి రాజమన్నార్ కమిటీని ఏర్పరచింది. రాష్ట్ర హక్కుల చరిత్రలో రాజమన్నార్ నివేదిక చాలా ముఖ్యమైనది.

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 101 11-03-2023 12:51:11

❖ **సర్కారియా కమిటీ –** కేంద్ర ప్రభుత్వము 1983వ సం॥ము కేంద్ర రాష్ట్ర సంబంధములను పరిశీలించుటకు సర్కారియా కమిషన్‌ను ఏర్పరచింది.

❖ **రాజ్యాంగము యొక్క పనిని సమీక్షించడానికి జాతీయ కమిషన్ (NCRWC) –** రాజ్యాంగం యొక్క సమీక్ష కోసం జాతీయ కమిటీని ఏర్పాటు చేయడానికి 2000 సం॥ములో కేంద్ర ప్రభుత్వము NCRWCని ఏర్పాటు చేసింది. దీనిని వెంకటాచలయ్య కమిటీ అని కూడా పిలుస్తారు.

❖ **ఏక పాలనా రాజ్యాంగాలు (Unitary Constitution) –** ఇది ఒకే ఒక ప్రభుత్వాన్ని ఆమోదించు రాజ్యాంగము. (జాతీయ/కేంద్ర ప్రభుత్వము) – రాష్ట్రాలు లేదా ప్రాంతీయ ప్రభుత్వాల ఏర్పాట్లను రాజ్యాంగము అనుమతించదు.

❖ **న్యాయ సమీక్ష (Judicial Review) –** రాజ్యాంగ పరంగా పార్లమెంటు రూపొందించు చట్టాలు, శాసనసభలు మరియు కార్యనిర్వాహకాల పనితీరును, నిబద్ధతను సుప్రీంకోర్టు సమీక్ష గావించును. ఇది అమెరికాలో సంపూర్ణ అధికారాన్ని, భారతదేశములో పాక్షిక అధికారాన్ని కలిగి యున్నాయి.

❖ **మధ్యవర్తిత్వ సభ (Tribunals) –** అంతర్రాష్ట్ర నదీ నీటి సమస్యల పరిష్కారమునకు సృష్టించబడిన సంస్థకు మధ్యవర్తిత్వ సభ అనిపేరు.

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును కనుగొనుము.

1. ప్రపంచములో మొట్టమొదటి సమాఖ్య రాజ్యాంగము ఏ దేశమునకు చెందినది?
   అ) అమెరికా సంయుక్త రాష్ట్రములు ఆ) యునైటెడ్ కింగ్‌డమ్
   ఇ) ఇండియా ఈ) ఆస్ట్రేలియా

2. భారతదేశంలో సమాఖ్య పద్ధతిని మొట్టమొదట కోరినది ఏది?
   అ) మౌంట్ బాటన్ ప్రణాళిక ఆ) నెహ్రూ నివేదిక
   ఇ) మంత్రి వర్గ ప్రాతినిధ్యం ఈ) రాజాజి ప్రణాళిక

3. ద్విసభ విధానము ప్రకారము పార్లమెంటులో ఎన్ని సభలు ఉంటాయి?
   అ) మూడు సభలు ఆ) ఒక సభ
   ఇ) నాలుగు సభలు ఈ) రెండు సభలు

4. సమాఖ్య రాజ్యాంగము యొక్క ముఖ్యమైన లక్షణం ఏది?
   అ) రాష్ట్ర ప్రభుత్వములు ఆ) కేంద్ర ప్రభుత్వము
   ఇ) అధికార వికేంద్రీకరణ ఈ) రాజకీయ పార్టీలు

5. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏర్పడు వివాదాలను తీర్చు వ్యవస్థ ఏది?
   అ) పార్లమెంటు ఆ) సుప్రీంకోర్టు
   ఇ) హైకోర్టు ఈ) రాష్ట్రపతి

KM09C

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 102 11-03-2023 12:51:12

6. భారత రాజ్యాంగాన్ని సహకార సమాఖ్యవ్యవస్థ అని వివరించినవారు.

అ) గ్రాన్‌విల్ ఆస్టిన్ ఆ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

ఇ) జవహర్‌లాల్ నెహ్రు ఈ) వేర్

7. రాజ్యాంగములోని 262వ ఆర్టికల్ ఎలాంటి వివాదాలకు సంబంధించినది?

అ) అంతర్రాష్ట్ర నదీ నీటి వివాదాలు ఆ) అంతర్రాష్ట్ర వివాదాలు

ఇ) కేంద్ర – రాష్ట్ర వివాదాలు ఈ) అంతర్జాతీయ వివాదాలు

8. సరియైన జతను కనుగొనండి.

అ) కేంద్ర జాబితా – రెండవ జాబితా

ఆ) రాష్ట్ర జాబితా – మొదటి జాబితా

ఇ) ఇతర అధికారాల జాబితా – మొదటి జాబితా

ఈ) ఉమ్మడి జాబితా – మూడవ జాబితా

9. క్రింది వాటిని జతపరచండి?

1) సర్కారియా కమిషన్	అ) తమిళనాడు ప్రభుత్వము
2) రాజమన్నార్ కమిషన్	ఆ) అకాళిదల్
3) ఆనందపూర్ సాహిబ్ తీర్మానం	ఇ) సుప్రీంకోర్టు
4) బొమ్మయ్ తీర్పు	ఈ) కేంద్ర ప్రభుత్వము

అ) 1-అ 2-ఆ 3-ఇ 4-ఈ ఆ) 1-ఈ 2-అ 3-ఆ 4-ఇ

ఇ) 1-అ 2-ఈ 3-ఇ 4-ఆ ఈ) 1-ఇ 2-ఆ 3-ఈ 4-అ

10. భారత పరిపాలనా విధులు (IAS) వంటి అఖిల భారత విధులను రద్దు చేయాలను సిఫారసు చేసిన కమిషన్ ఏది?

అ) పూంఛి కమిషన్ ఆ) సర్కారియా కమిషన్

ఇ) వెంకటాచలయ్య కమిషన్ ఈ) రాజమన్నార్ కమిషన్

11. క్రిందివాటిని జతపరచుము

అ) మొదటి పరిపాలనా సంస్కరణల కమిషన్	–	1. వీరప్ప మొయిలీ
ఆ) రెండవ పరిపాలనా సంస్కరణల కమిషన్	–	2. మొరార్జీదేశాయ్
ఇ) ఆర్టికల్ 312	–	3. ఉమ్మడి జాబితా అధికారాన్ని మార్చే ఆర్టికల్
ఈ) ఆర్టికల్ 249	–	4. అఖిల భారత విధులు.

అ) 1-అ 2-ఆ 3-ఇ 4-ఈ ఆ) 1-ఈ 2-అ 3-ఆ 4-ఇ

ఇ) 1-అ 2-ఈ 3-ఇ 4-ఆ ఈ) 1-ఆ 2-అ 3-ఈ 4-ఇ

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 103 11-03-2023 12:51:12

II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తముగా జవాబులిమ్ము.

1. దృఢమైన రాజ్యాంగము అనగానేమి?
2. ప్రాదేశిక అధికారాలు పంపిణీ అనగానేమి?
3. అఖిలభారత విధులు సమాఖ్య వ్యవస్థను ఎలా ప్రభావితం చేస్తాయి?
4. పరిపాలనా సంస్కరణల కమిటీపై ఒక జ్ఞాపికను వ్రాయండి.
5. పూంఛి కమిషన్ గురించి జ్ఞాపికను వ్రాయండి.
6. మన రాజ్యాంగములో గల "రాష్ట్రముల కూటమి" ('Union of States') యొక్క అర్థాన్ని వివరించండి.

III. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులిమ్ము?

1. భారత సమాఖ్య ప్రభుత్వమునందు ఆర్థిక అధికారాల పంపిణీ ఎలా జరుగుతుందో తెలుసుకోండి.
2. రాజ్యాంగంలోని 356వ ఆర్టికల్ సమాఖ్యవాదాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది?
3. వెంకటాచలయ్య కమిషన్ గురించి వ్రాయండి.
4. బొమ్మయ్ వ్యాజ్యంలో సుప్రీంకోర్టు తీర్పునందలి ప్రధాన అంశాలను వివరించండి?
5. 'భారత రాజ్యాంగం పాక్షిక సమాఖ్య విధానాన్ని అనుసరించును' అనే వాదనను పరిశీలించండి.
6. ప్రాంతీయ కమిటీలు (Zonal Councils) అనగానేమి? అవి సమాఖ్య వ్యవస్థను ఎలా అభివృద్ధి చేస్తాయి?
7. రాజమన్నార్ కమిటీ ముఖ్య సిఫార్సులను వివరించండి.

IV. క్రింది ప్రశ్నలకు విపులముగా జవాబులిమ్ము.

1. భారత రాజ్యాంగములో పేర్కొనిన కేంద్ర మరియు రాష్ట్ర సంబంధాలను విశ్లేషించండి.
2. భారతదేశములో అంతర్రాష్ట్ర నదీ నీటి సమస్యల పరిష్కారం కోసం అనుసరించెడి పరిష్కార మార్గాలను పరిశీలించుము?
3. సర్కారియా కమిటీ యొక్క ముఖ్య సిఫార్సులను వివరించండి.
4. భారత రాజ్యాంగం యొక్క సహకార సమాఖ్య వ్యవస్థను విపులముగా వివరించండి.

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 104 11-03-2023 12:51:12

పరిశీలనా గ్రంథాలు

- Austin, Granville. (1999) The Indian Constitution: Cornerstone of a Nation and Working a Democratic Constitution: The Indian Experience, India: Oxford University Press.
- Basu, D.D. (2011) Introduction to the Constitution of India, Nagpur: Lexis Nexis
- IGNOU Study Materials.
- Laxmikanth. M. (2017) Indian Polity, New Delhi: McGraw Hill Education Private Ltd.
- Narang, A.S. (1987) Indian Government and Politics, Geetanjali Publishing House.

అంతర్జాల కృత్యము

భారతదేశంలో సమాఖ్య పాలన – భారత రాజ్యాంగము ప్రశ్నా వినోదము

ఈ ప్రక్రియ ద్వారా భారత రాజ్యాంగము గూర్చి మరింత తెలుసుకొనుట



పద్ధతి:

సోపానము 1 – బ్రౌజర్‌ను తెరచి భారత రాజ్యాంగముఆన్‌లైన్ క్విజ్ అని టైపు చేయండి. (లేదా) QR కోడ్‌ను స్కాన్ చేయండి.

సోపానము 2 – ప్రశ్నను చదివి జవాబును క్లిక్ చేసి, సరైన సమాధానం కనుగొనడానికి "జవాబు" పెట్టెపై క్లిక్ చేయండి.

సోపానము 3 – "తదుపరి ప్రశ్న" పై క్లిక్ చేస్తే మీకు మరిన్ని ప్రశ్నలు వస్తాయి. ఆపై "FinishTest" ను క్లిక్ చేయండి.

URL:

https://www.edudose.com/gk/indian-Constitution-quiz/

*చిత్రాలు సూచనకు మాత్రమే.

12th_Political_Science_Telugu_Medium_Unit_5.indd 105 11-03-2023 12:51:12

అధ్యాయము 6

భారతదేశ పరిపాలనా వ్యవస్థ



అభ్యసన లక్ష్యాలు

- ప్రభుత్వరంగ నిర్వహణా వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన జ్ఞాన నైపుణ్యాలను గురించి తెలుసుకొనుట.
- ప్రభుత్వరంగంలో కార్యనిర్వాహక వ్యవస్థ విద్యార్థులకు అందించే ఉద్యోగ అవకాశాలపై సమాచారము అందించుట.
- భారతదేశ పరిపాలనా వ్యవస్థను అర్థం చేసుకోవడానికి సహాయపడుట.
- కేంద్ర స్థాయిలో భారతీయ పరిపాలనా వ్యవస్థ యొక్క విధులను మరియు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వారి బాధ్యతలను అర్థం చేసుకోవడం.
- రాష్ట్రం, మార్కెట్ మరియు పౌర సమాజ మార్పుల వలన భారత పాలనలో తలెత్తే సమస్యలను అర్థం చేసుకోవడం.
- భారత పరిపాలన యొక్క చారిత్రక పరిణామం, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక మరియు భౌగోళిక పరిస్థితులను అర్థం చేసుకొనుట.

6.1 భారతదేశ పరిపాలనా వ్యవస్థ – నిర్మాణం (Framework of Indian Administration)



12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 106 11-03-2023 12:57:11

భారత పరిపాలనా వ్యవస్థ యొక్క ప్రస్తుత స్థితి. (Present Position of Indian Adminstrative System)

భారత రాజ్యాంగము కేంద్రీకృత పరిపాలనా వ్యవస్థను అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది రెండు ఉన్నత పరిపాలనలకు కట్టుబడి యుంటారు. ఒకటి కేంద్ర ప్రభుత్వ పరిపాలన, రెండు రాష్ట్ర పరిపాలన. పరిపాలనా విధులన్నీ కేంద్ర ప్రభుత్వ నిర్వహణకు లోబడి యుంటాయి. సరళీకరణ అనగా అధికార వర్గం దాని పని భారం నుండి ఉపశమనం పొందుతుందని అర్థంకాదు. దీనికి విరుద్ధంగా ప్రైవేటు రంగంపై ప్రభుత్వ నియంత్రణను తగ్గించడము. అదే సమయములో విధాన రూపకల్పన మరియు అమలుపై ఎక్కువ దృష్టి సారించడం. ప్రజాపాలన, సమధర్మం మరియు మిశ్రమ ఆర్థిక వ్యవస్థ కొరకు కృషి చేసిన భారత పరిపాలన వ్యవస్థ వద్ద ప్రస్తుతం ఎక్కువగా ప్రైవేటీకరించడం మరియు మరింత కేంద్రీకృత పన్ను వ్యవస్థ కోసం పనిచేసే బాధ్యతలు ఇవ్వబడియున్నాయి. ఇటువంటి కొత్త అమరికను ప్రస్తుతం కొత్త ప్రభుత్వ నిర్వహణ (NPM) అని పిలువబడుచున్నది.

భారతదేశంలో నిర్వహణ వ్యవస్థ మారుతున్న ఆర్థిక నిర్మాణానికి అనుగుణంగా యుండాలి. భారత ఆర్థిక వ్యవస్థ తన దేశీయ మార్కెట్‌లో స్థానిక, ప్రైవేటు, బహుళజాతి సంస్థలకు కూడా అధికారం కల్పించాలి. వ్యాపార పెట్టుబడుదారులను ఆకర్షించే విధముగా ప్రభుత్వ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం, కేంద్రీకృత పన్నుల విధానం, సబ్సిడిలను తొలగించుటకు చర్యలు తీసుకోవడంలో భారత పాలనా వ్యవస్థ పాలుపంచుకోవాలి. ప్రైవేటీకరణకు ప్రతిస్పందనగా గనులు, ఓడరేవులు, పెట్రోలియం, విమానయానం వంటిని వ్యవస్థాపితంగా ప్రైవేటీకరించబడ్డాయి. విదేశీ పెట్టుబడుల కోసం బహుళజాతి సంస్థలలో దేశీయ ప్రైవేటు పెట్టుబడులను చేర్చియుంది మరియు ప్రపంచ బ్యాంకు, ప్రపంచ వాణిజ్య సంస్థ మరియు అంతర్జాతీయ ద్రవ్యనిధి వంటి అంతర్జాతీయ సంస్థల మార్గదర్శకత్వాన్ని భారత అధికార వర్గం (Bureaucracy) పాటించాలి.

ఈ మార్గదర్శకత్వాల ప్రకారము క్రింది నియంత్రణా కమిషన్‌లు భారతదేశంలో ఏర్పరచబడినవి. భీమా నియంత్రణ మరియు అభివృద్ధి సంస్థ (IRDA), భారత టెలిఫోన్ నియంత్రణా సంస్థ (TRAI), భారతీయ పోటీ సంస్థ (CCI), పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (PFRDA), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(SEBI), ఇంకనూ క్రొత్త నియంత్రణా సంస్థలైన మౌలిక సదుపాయాలు, గనులు మొదలైన రంగాలలో ప్రారంభించుటకు ప్రతిపాదనలు యున్నాయి. పన్ను పరిపాలనలో కూడా ఇటువంటి సంస్కరణలు కొనసాగుతున్నాయి. ఉదాహరణకు విలువలు జోడించిన పన్ను (VAT) మరియు వస్తు సేవల పన్ను (GST).

6.2 మంత్రిత్వశాఖలు, విభాగాలు, బోర్డులు మరియు కమిటీలు (Ministry, Department, Boards and Commissions)

కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు / విభాగాలు (Union Government Ministries/ Department)

కేంద్ర సచివాలయం భారతదేశానికి ప్రధాన విధానాల రూపకల్పన సంస్థ. కేంద్ర సచివాలయంలో అనేక మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలు ఉన్నాయి. ఇవన్నీ వాటి విధుల ఆధారంగా నిర్మించబడ్డాయి.

మంత్రిత్వశాఖ నిర్మాణం (Structure of a Ministry)

కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖ మూడు అంచెల నిర్మాణం కలిగియుంది.

1. రాజకీయ నాయకత్వం : మంత్రిత్వ శాఖకు రాజకీయ అధిపతి కేబినేట్ మంత్రి. ఇతనికి సాయంగా రాష్ట్రమంత్రి లేదా ఉపమంత్రి ఉండును. కొన్ని సమయాలలో వ్యక్తిగత బాధ్యతతో రాష్ట్రమంత్రి రాజకీయ అధిపతిగా వ్యవహరించవచ్చు.
2. సచివాలయము (Secretariat) : దీని అధ్యక్షుడుగా కార్యదర్శి యుంటారు. ఇతను పౌర సేవా అధికారి. కార్యదర్శికి సహాయము చేయడానికి ఉమ్మడి కార్యదర్శి, ఉపకార్యదర్శి, సహాయకార్యదర్శి మరియు కార్యాలయ సిబ్బంది ఉంటారు.

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 107 11-03-2023 12:57:11

3. సంచాలకాలయము (Directorate) : దీని అధ్యక్షుడు సంచాలకుడు, ప్రధాన సంచాలకుడు, ప్రధాన తనిఖీ అధికారి (IG), ప్రధాన నియంత్రణాధికారి, కమిషనర్ అనే పేర్లతో పిలువబడుతారు.

ప్రతియొక మంత్రిత్వశాఖ పలు విభాగాలుగా విభజించబడుతుంది. ప్రతి విభాగాన్ని అనేక ప్రాంతాలుగా విభజిస్తారు. ప్రాంతాలు శాఖలుగా విభజించబడును. శాఖలు ఉపశాఖలుగా విభజించబడును.

డిపార్ట్‌మెంట్ – కార్యదర్శి
విభాగము (Wing) – అదనపు కార్యదర్శి/ఉమ్మడి కార్యదర్శి
ప్రాంతము (Division) – ఉపకార్యదర్శి
శాఖ (Branch) – సహాయ కార్యదర్శి
ఉప శాఖ (Section) – శాఖాధికారి

భారత ప్రభుత్వ విధుల నియమాలు 1961 ప్రకారం మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలు వేర్వేరు వర్గాలుగా విభజించబడ్డాయి.

కేంద్ర సచివాలయము (Central Secretariat)

కేంద్ర (ఉమ్మడి) సచివాలయము అనేది కేంద్ర ప్రభుత్వములోని అన్ని మంత్రిత్వ శాఖలు మరియు విభాగాల మొత్తం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 77 ప్రకారము వివిధ మంత్రిత్వ శాఖలకు విధులను అప్పగించే అధికారం రాష్ట్రపతికి ఉంది.

కేంద్ర సచివాలయం యొక్క విధులు (Role and Functions)

కేంద్ర సచివాలయము ప్రభుత్వ విధాన రూపకల్పనలో కీలక పాత్ర పోషించును. నిర్ణీత లక్ష్య సాధనకు ఎవరూ (సంస్థలు) ముందుకు రాని పక్షంలో తప్ప, ప్రత్యక్ష కార్యాచరణలో దిగుట లేదు. ప్రధాన విధులు:

(1) విధాన రూపకల్పన మరియు పార్లమెంటరీ కార్యకలాపాలలో మంత్రులకు సహాయము చేయుట.

(2) శాసనములు, నియమాలు మరియు విధానాల ప్రక్రియలను రూపొందించుట.

(3) శాఖాపరమైన ప్రణాళికలు మరియు కార్యక్రమాల రూపకల్పన.

(4) మంత్రిత్వ శాఖ యొక్క ఆదాయ వ్యయ నివేదిక మరియు ఆర్థిక నివేదికలకు సంబంధించిన కార్యకలాపాలు.

(5) విధానాలు మరియు కార్యక్రమాల అమలును పర్యవేక్షించుట మరియు నియంత్రించుట.

(6) మంత్రిత్వశాఖ మరియు శాఖ సిబ్బంది విధులను మెరుగుపరచడానికి యంత్రాంగమును ఏర్పాటుచేయుట.

(7) మంత్రిత్వశాఖ యొక్క అన్ని విభాగాలను సమన్వయం చేసి, పర్యవేక్షించడం మరియు రాష్ట్ర పరిపాలనతో సంబంధాలు పెట్టుకోవడం.

మంత్రిత్వ శాఖ సచివాలయము (Cabinet Secretariat)

విధులు (Functions)

మంత్రిత్వ శాఖల సచివాలయము ప్రధాన మంత్రి ప్రత్యక్ష నియంత్రణలో పనిచేస్తుంది. దీని నిర్వాహక అధ్యక్షుడు మంత్రి సభ కార్యదర్శి (Cabinet Secretary) అగును. అతనే భారతీయ పౌర సేవా బోర్డు అధ్యక్షుడిగా పరిగణించబడుతారు. మంత్రిసభ కార్యదర్శి యొక్క విధులు మరియు నియమాలను భారతప్రభుత్వ (కార్యాలయాల అప్పగింత) చట్టం 1961 నిర్ణయిస్తుంది. అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి. (i) కేబినెట్ మరియు కేబినెట్ కమిటీలకు సచివాలయ తోడ్పాటు (ii) అధికార / శాఖా నియమాలు

ప్రధాన సచివాలయము ప్రభుత్వము విధాన నిర్ణయాలు తీసుకోవడంలో మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయము చేయుట, మంత్రిత్వ శాఖల మధ్య యుండు విభేదాలను తీర్చుట, కార్యాలయ శాశ్వత కమిటీలు/ తాత్కాలిక కమిటీల ద్వారా ఏకాభిప్రాయమును సాధించుట మొదలగు మార్గాల ద్వారా (ప్రధాన మంత్రిత్వ సభ) సచివాలయము) ప్రభుత్వమునకు సహాయపడుతుంది. దేశం గొప్ప సంక్షోభాలను ఎదుర్కొనే సమయంలో నిర్వహణచేస్తూ వివిధ మంత్రిత్వ శాఖలను సమన్వయం చేస్తుంది.

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 108 11-03-2023 12:57:11



12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 109 11-03-2023 12:57:12

ప్రధాన సచివాలయ వ్యవస్థ (Organisation of Cabinet Secretariat)

ప్రధాన సచివాలయపు మూడు ముఖ్యవిభాగములు

- పౌర విభాగము
- సైనిక విభాగము
- ఇంటలిజెన్స్ విభాగము

పౌర విభాగము – ఈ విభాగము కేంద్ర మంత్రి వర్గానికి సలహాలు మరియు సహాయము అందిస్తుంది.

సైనిక విభాగము – ఈ విభాగము మంత్రి వర్గం యొక్క సైనిక కమిటీకి సహాయం అందిస్తుంది.

నిఘా విభాగము – ఈ విభాగము మంత్రి వర్గం యొక్క ఉమ్మడి దర్యాప్తు కమిటీకి చెందిన కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

ఇతర విభాగాలు – పరిశోధన మరియు విశ్లేషణ విభాగము (RAW), రక్షణ సంచాలకుడు, ప్రత్యేక రక్షణ కమిటీ (SPG), ఉమ్మడి నిఘా కమిటీ సంచాలకుడు, ప్రజా విజ్ఞప్తుల డైరెక్టర్ జనరల్ (1998), జాతీయ రసాయన ఆయుధ ఒప్పందాల ప్రాతినిధ్య సంస్థ.

మంత్రిత్వ శాఖల కమిటీలకు మద్దతు (Support to Cabinet Committees)

మంత్రిత్వ శాఖల సచివాలయము మంత్రి మండలి (సభకు) మరియు మంత్రిత్వ శాఖల కమిటీలకు ఈ క్రింది సహాయమును అందిస్తుంది.

- ప్రధాన మంత్రి ఆదేశాల మేరకు మంత్రి మండలి మరియు మంత్రిత్వ శాఖల కమిటీల ప్రణాళికలను సమన్వయం చేస్తుంది.
- సమావేశ విషయాలకు సంబంధించిన దస్త్రాలను (files) తయారు చేసి పంపుట.
- ప్రధాన మంత్రి ఆమోదం తరువాత చర్చలను సంకలనం చేయుట.
- సమావేశ నిర్ణయాలను తెలియజేయుట.
- మంత్రి మండలి మరియు దాని కమిటీల నిర్ణయాల అమలును పర్యవేక్షించుట.
- మంత్రిమండలి మరియు కమిటీ నిర్ణయాల అమలు తీరును పర్యవేక్షించుట.
- మంత్రి మండలి సమావేశ పత్రాలను మంత్రి మండలి కార్యదర్శి అదుపులో నిర్వహించుట.

కేంద్ర ప్రభుత్వము – ప్రధాన అంగములు

- రాష్ట్రపతి
- ఉప రాష్ట్రపతి
- మంత్రి మండలి సచివాలయము
- భారత ఎన్నికల కమిషన్
- కేంద్ర ప్రభుత్వ సిబ్బంది ఎంపిక కమిషన్ (UPSC)
- జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC)
- కంప్ట్రోలర్ అండ్ అడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (CAG)
- భారతీయ ఖాతాల తనిఖీ విభాగము (Indian Audit and Accounts Department)
- నీతి ఆయోగ్ (NITI Aayog - National Institution for Transforming India)
- జాతీయ మహిళా కమిషన్ (NCW)
- జాతీయ గిరిజన ప్రజల కమిషన్ (NCST)
- పదిహేనవ (15) ఆర్థిక కమిషన్
- అల్ప సంఖ్యాకుల జాతీయ కమిషన్ (NCM)
- భీమా నియంత్రణ మరియు అభివృద్ధి మండలి (IRDA)
- ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయము.

మంత్రి మండలి కార్యదర్శి (Cabinet Secretary)

భారతదేశంలో మంత్రి మండలి కార్యదర్శి పదవి 1950 వ సం॥ సృష్టించబడింది. భారత మంత్రి మండలి తొలి కార్యదర్శి N.R. పిళ్ళై అగును. మంత్రిమండలి కార్యదర్శి మంత్రి మండలి

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 110 11-03-2023 12:57:12

కార్యాలయ అధ్యక్షుడగును. భారత పౌరసేవలలో మంత్రి మండలి కార్యదర్శి పదవి అత్యున్నతమైంది. అవిధంగా పౌరసేవల అధికారుల మధ్య అతను ప్రధానమైనవారు (ముఖ్యమైనవారు).

ప్రధాన మంత్రి కార్యాలయము (The Prime Minister's Office (PMO))

ప్రధాన మంత్రి కార్యాలయములో ఆయన కింది పనిచేస్తున్న వివిధ అధికారులు ఉన్నారు. 1977 వరకు ప్రధానమంత్రి కార్యాలయాన్ని ప్రధానమంత్రి సచివాలయము అని పిలిచేవారు. పిదప దీనిని మొరార్జీదేశాయ్ కాలంలో ప్రధాన మంత్రి కార్యాలయంగా మార్చారు. ప్రధానమంత్రి కార్యాలయము ప్రధానమంత్రికి సచివాలయము ద్వారా సహాయము అందిస్తుంది.

ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం (Office of Principal Scientific Adviser)

భారతీయ ప్రభుత్వం యొక్క ప్రధాన శాస్త్రీయ సలహాదారు పదవి [% of PSA] 1999, నవంబరులో ఏర్పరచబడెను. ఉద్దేశాలు:

- రాబోవు సంతతికి అవసరమగు నూతన విధానాలు, నైపుణ్యతలు, పథకాల రూపకల్పన మరియు బహుళ పథకాలకు తోడ్పాటు అందించడం.
- ప్రభుత్వ శాఖలు, సంస్థలు మరియు పరిశ్రమలందు, మౌలిక సదుపాయాల ఆర్థిక మరియు సామాజిక రంగాల భాగస్వామ్యమునందు శాస్త్రీయ మరియు సాంకేతిక పరిజ్ఞానమునకు ప్రాధాన్యత కల్పించుట.
- PSA కార్యాలయం ప్రధానమంత్రి యొక్క శాస్త్రీయ, సాంకేతిక, నవకల్పనల సలహా మండలియందు (PM-STIAC) సూచనలు మరియు సలహానందించుట.
- 2018, ఆగష్టు నందు కేబినెట్ సెక్రటేరియట్ నిర్వహణలో PSA కార్యాలయం ఏర్పరచబడెను.

దీని అధ్యక్షుడు ప్రధానమంత్రి యొక్క ప్రధాన కార్యదర్శి. ప్రధాన మంత్రి కార్యాలయంలో అవినీతి నిరోధక విభాగం, ప్రజా ఫిర్యాదుల విభాగం ఉన్నాయి. ఈ కార్యాలయము ప్రధాని మరియు ఎంపిక చేయబడ్డ కొందరు పౌర సేవా అధికారుల సహాయముతో ప్రభుత్వాన్ని సమన్వయం చేస్తుంది. ప్రధానమంత్రి కార్యాలయ సహాయంతో మాత్రమే అన్ని మంత్రిత్వ శాఖలు, గవర్నర్లు మరియు రాష్ట్రాలతో అధికారిక సంప్రదింపులు జరుపుతున్నారు.

6.3 సిబ్బంది నిర్వహణ (Personnel Administration)

సిబ్బంది నిర్వహణ - భావన (Concept of Personnel Administration)

సిబ్బంది నిర్వహణ యొక్క ప్రధాన పని ఏమిటంటే, ఒక సంస్థకు అవసరమైన మరియు అర్హతకలిగిన సిబ్బందిను స్థిరంగా (క్రమంగా) అందించడం. సిబ్బంది నిర్వహణను అర్థం చేసుకోవడానికి దాని అర్థం మరియు స్వభావాన్ని తెలుసుకోవడం చాలా ముఖ్యం.

సిబ్బంది నిర్వహణ యొక్క లక్ష్యాలు:

- మానవ వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం.
- సంస్థ యొక్క అందరు సిబ్బంది మధ్య నిర్మాణాత్మక సంబంధాలను నిర్ధారించడం.
- గరిష్ఠ వృద్ధిని సాధించుట.
- సంస్థ యొక్క సామాజిక మరియు చట్టపరమైన బాధ్యతలను పరిష్కరించుట.

సిబ్బంది నిర్వహణ యొక్క పరిధులు (Scope of Personnel Administration)

సిబ్బంది నిర్వహణ అనునది ఒక సంస్థలో అన్నిరకాల సిబ్బంది నిర్వహణను కలిగి వుంటుంది. మానవ వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం మరియు ప్రణాళిక ప్రకారం సంస్థ యొక్క లక్ష్యాలను సాధించడం దీని ప్రాథమిక లక్ష్యం. సిబ్బంది నిర్వహణ శాఖ ఒక సంస్థలోని సభ్యుల మధ్య సరైన సంబంధాలను ఏర్పరచుకొనుటకు కావలసిన

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 111 11-03-2023 12:57:12

సదుపాయములను ఏర్పరచవలెను మరియు సిబ్బంది మధ్య పని చేయడానికి ప్రేరణ, నిబద్ధత మరియు విధేయత వంటి లక్షణాలను అభివృద్ధి చేయాలి. సిబ్బంది స్వార్థం, దురాశ, అనవసరమైన ద్వేషం మొదలగువాటిని తొలగించాలి. సిబ్బంది నిర్వహణ సిబ్బందిు తమకు కావలసిన వారివద్ద అనుకూలముగా నడచుకొనుట (Nepotism), వారివద్ద పరిహారము తీసుకొనుట వంటి వాటిని పూర్తిగా తొలగించాలి.

సిబ్బంది నిర్వహణ యొక్క విధులు (Functions of Personnel Administration)

సిబ్బంది నిర్వహణ యొక్క విధులు:

అ) మానవ వనరుల ప్రణాళిక

ఆ) నియామకం

ఇ) శిక్షణ

ఈ) పదోన్నతి

ఉ) వేతన నిర్మాణం

ఊ) సిబ్బంది సంక్షేమం

6.3.1 పౌరసేవలు – అర్థము మరియు ప్రత్యేక లక్షణములు (Civil Services – Meaning and Features)

స్వతంత్ర, స్థిరమైన మరియు వివక్షత లేని పౌరసేవల వలన కలిగెడి లాభాలు:

అ) విశ్వసనీయ సిబ్బంది నియామకంలో అవినీతి వ్యక్తులను మరియు బంధువుల నియామకాన్ని నివారిస్తుంది.

ఆ) శాశ్వత పౌర విధుల ద్వారా విధాన రూపకల్పనలో క్రమమైన జ్ఞాపకశక్తి మరియు నైపుణ్యాభివృద్ధి చూపుట.

ఇ) శాశ్వత, వివక్షత లేని పౌర విధుల ద్వారా మాత్రమే దీర్ఘకాలిక సాంఘీక సంక్షేమ లక్ష్యాలను ప్రణాళిక ద్వారా సాధించవచ్చు. రాజకీయ లాభం కోసం రాజకీయ నాయకులు తరచూ స్వల్పకాలిక సాంఘీక సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తారు.

ఈ) పెద్దదేశాలు మరియు వివిధ సంస్కృతులు గల దేశాల (ఏకీకరణలో) సమన్వయంలో సుస్థిర పౌరసేవ ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. మరియు దేశవ్యాప్తంగా ఏకరూప ప్రజా పరిపాలనను అందించగలుగును.

ఉ) స్థిరమైన పౌరసేవా విధులు ఇతర విశ్వశనీయ వృత్తుల మాదిరిగానే పోనుపోనూ దాని కార్యకలాపాలకు నైతిక నిబంధనలును అభివృద్ధి చేస్తుంది.

6.3.2 అఖిల భారత సేవలు, కేంద్ర సేవలు మరియు రాష్ట్ర సేవలు (All India Services, Central Services and State Services)

భారతీయ పరిపాలనా వ్యవస్థ (నిర్వహక అమరిక) యొక్క ప్రత్యేకత ఏమిటంటే కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలకు ఉమ్మడిగా భారతీయ పాలనా విధులు సృష్టించబడ్డాయి. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో లేని ప్రత్యేక పరిపాలనా సిబ్బంది ఉన్నారు. వీరిని ఎప్పుడైనా ఏ ప్రభుత్వ సేవకైనా బదిలీ చేయవచ్చు. ఈ అధికారులు అఖిల భారత స్థాయిలో నియమితులవుతారు. అయితే ఉమ్మడి అర్హత మరియు ఒకే వేతన శ్రేణి ఉంటుంది. వారి వేతనం ఏ రాష్ట్రాలలోనూ మారదు. ఏకరూప హక్కులు, సన్మానాలు అని ఒక ఏకరూప అర్హతతో, ఒక ఏకరీతి పని ఆకృతిని పొందియుంది.

ఇతర సమాఖ్య వ్యవస్థల మాదిరిగానే భారత రాజ్యాంగంలో అఖిల భారత సేవలు కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా మరియు ఉమ్మడి జాబితా ఆధారంగా విభజింపబడి, దాని స్వంత ప్రభుత్వ విధులను నిర్వహిస్తుంది. రక్షణ, అదాయపన్ను, తపాలా మరియు రైలు రవాణా మొదలగు రంగాలు కేంద్ర నియంత్రణలోకి వస్తాయి. దీనికి సంబంధించిన సిబ్బందిు కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉంటారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సొంత విభాగాలు ఉన్నాయి.

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 112 11-03-2023 12:57:12

అఖిల భారత సేవలు (All India Services)



అఖిల భారత సేవలు అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉమ్మడిగా ఏర్పాటుచేయాలని రాజ్యాంగం పేర్కొంది. అఖిల భారతసేవల చట్టం 1951 ద్వారా కేంద్ర ప్రభుత్వం అఖిల భారత విధులకు నియామకాలు మరియు పని పరిస్థితుల కోసం నియమాలు రూపొందించవచ్చు. భారతదేశంలో ప్రస్తుతం మూడు అఖిల భారత సేవలు ఉన్నాయి. అవి: భారత పరిపాలనా సేవ (IAS), భారత రక్షణ సేవ (IPS), భారత అటవీసేవ (IFS).

ఈ అఖిల భారత సేవలకు AIS నియమాల ప్రకారంగా, ప్రత్యక్ష ఎంపిక (పోటీ పరీక్షలు) లేదా రాష్ట్ర సర్వీసు నుండి పదోన్నతి ద్వారా నియామకాలు చేపడుతారు. IAS, IPS, IFS పదోన్నతి నియమాలు అఖిల భారతసేవలకు కట్టుబడియుంటుంది.

వివిధ రకాలైన అఖిల భారత సేవల నియామకాలు

రెండు పద్ధతుల ద్వారా అఖిల భారత సేవలకు సిబ్బందిని నియమిస్తున్నారు.

(i) ప్రత్యక్ష నియామకం – UPSC పరీక్షల ద్వారా నియామకం చేయబడుతుంది. IAS మరియు IPS అధికారులను UPSC నిర్వహించేడి పోటీపరీక్షల ద్వారా; IFS అధికారులను ప్రత్యేక యుపిఎస్‌సి పరీక్షయగు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ కమిషన్ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు.

(ii) పదోన్నతి – ప్రభుత్వ శాఖలలో పనిచేయు SCS/SPS/SFS అధికారులను పదోన్నతి ఆధారంగా అఖిల భారత సేవలకు ఎంపిక చేయుట. అదేవిధంగా, రాష్ట్ర సివిల్ సర్వీస్‌కు చెందని అధికారులకు [NSCS] IAS లుగా పదోన్నతి కల్పిస్తారు.

భారత పరిపాలనా సేవ (Indian Administrative Service)

భారతీయ పరిపాలనా సేవ అనునది తొలినాటి భారత పౌర సేవలనుండి ఉద్భవించినది. అఖిల భారత సేవలన్నియూ కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోకి వచ్చినప్పటికీ, తక్షణ నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వం వద్దనే యుంటుంది. ఈ అధికారులు జీతాలు, పెన్షన్లు రాష్ట్ర ప్రభుత్వముచే ఇవ్వబడును. కానీ, క్రమశిక్షణా చర్యలు తీసుకొనే అధికారము, జరిమానాలు విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికే ఉంటుంది. దీనికి UPSC (ఆలోచనల ప్రకారము) మార్గనిర్దేశనం చేస్తుంది. నిర్ణయించిన రాష్ట్ర విభాగాల సంఖ్య ఆధారంగా నియామక సమయంలో సిబ్బందిను రాష్ట్ర విభాగాలుగా నియమిస్తారు. అయితే ఈ రాష్ట్ర డివిజనల్ అధికారులను మూడు నుండి ఐదు సంవత్సరాల వరకు ఒకటి నుండి రెండు పర్యాయాలు కేంద్ర ప్రభుత్వ సేవకు బదిలీ చేయవచ్చు. అఖిల భారతసేవా అధికారులందురూ తమ పదవీకాలంలో కనీసం ఒక్కసారైనా కేంద్ర ప్రభుత్వ సేవలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. చాలా మందికి ఈ అవకాశం ఒకటి కంటే ఎక్కువ పర్యాయాలు లభిస్తుంది. సీనియర్ అధికారులను సచివాలయము లోపల మరియు వెలుపలకు బదిలీ చేసే పద్ధతిని అధికారిక సస్పెన్షన్ అంటారు. దీనిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రిస్తాయి.



భారతీయపరిపాలనా సేవబహుముఖలక్షణాలను కలిగియుంది. ఈ సేవల్లో సమయానుగుణంగా, కాలానుగుణంగా వివిధ రకాల విధులను, వివిధ రకాల కార్యాచరణను చేపట్టగల "ప్రధాన నిర్వాహకుడు" (Generalist Administrators) నిర్వహణాదక్షతను వీరు ప్రదర్శిస్తారు.

భారత రక్షక సేవ (Indian Police Service)

భారత పోలీస్ సర్వీస్ స్వాంతంత్ర్య కాలానికి ముందునుండే కలదు. ఈ సేవలు భారత పరిపాలక విధుల నుండి రెండు మార్గాలలో భిన్నంగా యుంటుంది.

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 113 11-03-2023 12:57:12

(i) ఎక్కువ మంది అధికారులు రాష్ట్రంలోనే పని చేస్తారు. ఎందుకంటే కేంద్రంలో చాలా తక్కువ పోలీసు విభాగాలు ఉన్నాయి.

(ii) వీరి జీతం మరియు హోదా భారత పరిపాలనా సేవ (IAS) కంటే తక్కువ.

వీరిని UPSC ద్వారా ఎంపిక చేస్తారు. భారత పోలీసు సేవకు ఎంపికైన అధికారులు ఐదు నెలల ప్రాథమిక శిక్షణ పొందిన తరువాత సర్దార్ పటేల్ జాతీయ పోలీస్ శిక్షణాకేంద్రంలో (హైదరాబాద్) ప్రత్యేకశిక్షణ పొందుతారు. నేరస్తుని మనస్తత్వము, నేరములను కనుగొనుట, అవినీతి నిరోధక మరియు విపత్తు నిర్వహణ మొదలగు వాటిలో శిక్షణ తీసుకుంటారు. నేరస్తుని మనస్తత్వము, నేర విచారణకు శాస్త్రీయ పరికాల నిర్వహణ, అవినీతిని నివారించే పద్ధతులు మరియు సంక్షోభ సమయ నివారణలను కనుగొనుట వంటివి వారి యొక్క పాఠ్యాంశములు. ఒక సంవత్సరము శిక్షణపూర్తి చేసిన తరువాత అర్హత దశలో యున్నవారు కమిషన్ నిర్వహించు పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి. పిదప ఆ వ్యక్తిని అసిస్టెంట్ పోలీస్ సూపరిండెంట్‌గా నియమిస్తారు. కానీ, అంతకుమునుపే అతను ఒక సంవత్సరము శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. ఈ కాలంలో ఒక దిగువస్థాయి అధికారి చేయాల్సిన పనులపై శిక్షణ ఇవ్వబడుతుంది. శిక్షణ పూర్తయిన తరువాత వారిని అసిస్టెంట్ పోలీస్ సూపరిండెంట్‌గా (ASP) నియమిస్తారు.



IPS

INDIAN POLICE SERVICE

భారత పోలీసు విధులు అఖిల భారత సేవ కాబట్టి వారు కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో పనిచేస్తారు. ఆదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ తక్షణ నియంత్రణలోని రాష్ట్ర కేడర్ పదవులలో పనిచేస్తారు. భారత పోలీసు సేవలను కేంద్ర ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తుంది.

భారతీయ అటవీ (వన) సేవలు (Indian Forest Service)

స్వాతంత్రమునకు తరువాత సృష్టించబడిన ఏకైక అఖిల భారత విధి భారత అటవీసేవ. ఇది పార్లమెంటరీ చట్టం 1963 ప్రకారం అమల్లోకి వచ్చింది. దీని వేతనం మరియు అర్హతలు మిగతా రెండు (IAS, IPS) ఉద్యోగాల కంటే తక్కువగా ఉంటాయి. దీనికి సంబంధించిన పరీక్షలను UPSC ద్వారా ప్రత్యేకముగా నిర్వహిస్తారు.



అవి వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్ష అని రెండు దశలను కలిగియుంటుంది. ఇవి అన్నియు అఖిల భారత విధులు అయిననూ దాని లక్షణం ఉమ్మడి పౌరసేవలు లాంటిది. కాని ఇది ప్రత్యేకమైనది, సాధికారికమైనది. ఈ కార్యములను (విధులను) సిబ్బంది మరియు సంస్కరణల విభాగము నిర్వహిస్తుంది. అఖిల భారత విధులకైన నియామకం, నియంత్రణ, విధుల మొదలగు వాటిని ఈ శాఖయే ఇవ్వడం గమనార్హం.

నియామకం పొందిన వ్యక్తులు ఇతర అఖిల భారత కేంద్ర విధులకు ఎంపికైన వ్యక్తులతో పాటు మూడు నెలల ప్రాథమిక శిక్షణ పొందాలి. ప్రాథమిక

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 114 11-03-2023 12:57:12

శిక్షణ పూర్తయిన తరువాత, డెహ్రాడూన్‌లోని భారత అటవీశాఖ శిక్షణా కేంద్రంలో రెండేళ్ళపాటు అర్హతస్థాయి శిక్షణ నిర్వహించబడుతుంది. కఠినమైన శిక్షణ యుంటుంది. శిక్షణ మరియు సంబంధిత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత మాత్రమే ఉద్యోగం కేటాయించబడుతుంది. అఖిల భారత విధుల మాదిరిగానే భారతీయ అటవి సేవలు విభాగాలు ఆధారితమైనవి. కేంద్ర విధులలో ఒక సంవత్సరము ప్రత్యామ్నాయ ఉద్యోగిగా విధి నిర్వహించిన తర్వాత వారి స్వంత రాష్ట్రములకు పంపబడుతారు.

భారతీయ విదేశీ సేవలు (The Indian Foreign Service (IFS))

కేంద్ర పౌరవిధులు మొదటి తరగతి ద్వారా రూపొందిన భారతీయ విదేశీ సేవలు దేశ స్వాతంత్ర్యమునకు పిదప ఏర్పరచినవి అగును. ఇవి కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉన్నాయి. అఖిల భారత పౌర విధుల పరీక్షలలో ఉన్నత స్థానం పొందిన వారిని IFSకు ఎంపిక చేస్తారు. కేంద్ర పౌర సేవలలో అత్యధిక గౌరవము, అర్హత, జీతము మరియు ప్రయోజనాలు కలిగినవి భారతీయ విదేశీ సేవా విధులగును. ఈ ఉద్యోగములలో నియామకం పొందువారు స్వదేశములోనూ, విదేశీ దౌత్యకార్యాలయములలోనూ పనిచేయవలసి యుంటుంది.

ఈ విభాగమును భారత విదేశీ మంత్రిత్వ శాఖ నిర్వహించును. భారత విదేశీ సిబ్బంది నిర్వహణలో కేంద్ర సిబ్బంది విభాగము కూడా పాలు పంచుకుంటుంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ సిబ్బందిను నిర్వహించు ఈ విభాగము విదేశీ వ్యవహారాల సిబ్బంది విధుల పరిధి, వేతన దశలు, ఇతర ఆర్థిక అంశములను తీర్మానము చేస్తుంది. ప్రయోజనాలు, దశలు పరంగా ఇతర శాఖల సిబ్బంది కన్నా విదేశీ వ్యవహారాల సిబ్బందు చాలా అదృష్టవంతులు.

విదేశీ భత్యాలు తీసుకోవడానికి వీరు అర్హులు. ఇవి క్రింది దశలలో అందించబడుతుంది. అ) స్థానిక జీవన వ్యయం. ఆ) స్థానికంగా లేదా విదేశాలలో పనిచేస్తున్నా, స్థానికంగా సమానమైన కార్యాలయాలలో పనిచేసే సిబ్బందికు అనుమతించే విధంగా అవసరమైన ఖర్చుల కోసం ఇతర భత్యాలు అనుమతింబడును. అదనపు ఖర్చులు ఉద్యోగులే భరించాలి. ఇ) విదేశాల కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి యొక్క ప్రతినిధి ఖర్చులు వారి కార్యాలయ స్థాన అర్హత రేటుతో అతనికి ఇవ్వబడుతుంది.

భారత విదేశీ సేవలకు ఎంపిక చేయబడినవారు మూడేళ్ల శిక్షణ పొందాలి. కొంతకాలం అతను ఒక జిల్లాలో ఆచరణాత్మక శిక్షణ తీసుకుంటాడు. అలాగే పరిమిత కాలం వరకు సచివాలయ శిక్షణ తీసుకుంటాడు.

6.3.3 UPSC- సంస్థాపనం, అధికారాలు, విధులు మరియు పాత్ర (UPSC- Organization, Powers, Functions and Role)



చారిత్రక నేపథ్యం

భారతదేశంలో UPSC ఏర్పడడానికి ప్రతిపాదనలు 1919 మార్చ్ 5న భారతరాజ్యాంగ సంస్కరణల రోజు ప్రారంభమయ్యింది. అప్పుడు ప్రభుత్వము ప్రకటించిన మొదటి సంస్కరణలలో కొన్ని శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలకు నిబంధనలతో కూడిన నియామక వ్యవస్థ అవసరమని భావించి, అందుకుగాను శాశ్వత విధుల కమిషన్ ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. దీని ప్రకారం UPSC ఏర్పాటుచేయడానికి భారత ప్రభుత్వ చట్టము

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 115 11-03-2023 12:57:12

పౌరసేవల పరీక్షలు - ప్రస్తుత నమూనా

పౌర సేవల పోటీపరీక్షలు వరుసగా మూడు దశలను కల్గియుండును.

(అ) పౌర సేవల పరీక్ష (ప్రారంభ దశ)
(ఆ) పౌర సేవల పరీక్ష (ప్రధానదశ)
(రెండవ దశ)

అ) పౌర సేవల (ప్రారంభ దశ) పరీక్ష

ఈ పరీక్ష తప్పనిసరిగా వ్రాయాల్సిన రెండు ప్రశ్నాపత్రాలను కలిగి యుంటుంది. ప్రతి ప్రశ్నాపత్రానికి 200 గుణములు (మార్కులు)

(i) బహుళైచ్ఛిక సమాధానములలో (multiple choice questions) ఒక దానిని ఎంపిక చేయు విధముగా రెండు పరీక్షలు యుండును. రెండు ప్రశ్నాపత్రములకు ప్రతిదానికి రెండుగంటల సమయము ఇవ్వబడును.

(ii) పౌరసేవల పరీక్షలో CSAT కూడా ఒక అర్హత పరీక్షయగును. అందులో కనీసము 33% మార్కులు పొందుట తప్పని సరియగును.

(iii) ప్రశ్నా పత్రము ఆంగ్లము మరియు హిందీ భాషలలో యుండును.

(ఆ) పౌరసేవల ప్రధాన పరీక్ష: వ్రాత పరీక్ష మరియు వ్యక్తిత్వ పరీక్ష

ప్రధాన వ్రాత పరీక్ష క్రింది ప్రశ్నాపత్రములను కలిగియుండును.

రెండు అర్హత ప్రశ్నాపత్రాలు

పత్రము A

(రాజ్యాంగములోని 8వ పట్టికలో పేర్కొన్న ఏదైనా ఒక భారతీయ భాషను పరీక్ష వ్రాయువారు (పరీక్షకుడు) ఎన్నుకోవాలి).

300 మార్కులు

పత్రము B

- ఆంగ్లము 300 మార్కులు
- అర్హత ఆధారముగా లెక్కించబడు మార్కులు

I. శ్రేణీకరణం (ర్యాంకింగ్) కొరకు ఏడు పత్రములు

పత్రము-I

- వ్యాసము **250 మార్కులు**

పత్రము-II

- సాధారణ అధ్యయనాలు–I **250 మార్కులు**
  (భారత సంస్కృతి మరియు ప్రపంచం, సమాజం యొక్క వారసత్వం, చరిత్ర మరియు భూగోళము)

పత్రము-III

- సాధారణ అధ్యయనాలు II **250 మార్కులు**
  (పాలన, రాజ్యాంగం, రాజకీయ, సామాజిక న్యాయం మరియు అంతర్జాతీయ సంబంధాలు)

పత్రము-IV

- సాధారణ అధ్యయనాలు-III **250 మార్కులు**
  (సాంకేతికత, ఆర్థికాభివృద్ధి, జీవ వైవిధ్యం, పర్యావరణం, భద్రత మరియు విపత్తు నిర్వహణ)

పత్రము-V

- సాధారణ అధ్యయనాలు-IV **250 మార్కులు**
  (నీతి, న్యాయం, సామర్థ్యం)

పత్రము-VI

- ఐచ్ఛిక పాఠము-
  పత్రము 1

  250 మార్కులు

పత్రము-VII

- ఐచ్ఛిక పాఠము -
  పత్రము 2

  250 మార్కులు

- మొత్తము (వ్రాత పరీక్ష)

  1750 మార్కులు

- వ్యక్తిత్వ పరీక్ష **275 మార్కులు**

  మొత్తము **2025 మార్కులు**

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 116 11-03-2023 12:57:13

1919 లోని ఆర్టికల్ 96 (C) దారి చూపింది. దీని ప్రకారం కమిటీ సభ్యులు మరియు ప్రభుత్వ కార్యదర్శి నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా భారత ప్రభుత్వ సిబ్బంది నియామకాలు, నిబంధనలు ఉండాలని ఈ చట్టం స్పష్టం చేసింది.

ఈ చట్టము అమల్లోనికి వచ్చిన తరువాత సెలక్షన్ కమిషన్ పనితీరుపై పలుస్థాయిలలో వరుస సంప్రదింపులు జరిపిన తరువాత కూడా ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ విషయాన్ని పరిష్కరించడానికి లీ కమిషన్ అని పిలువబడే రాయల్ కమిషన్ ఏర్పరచబడింది. లీ కమిషన్ 1924లో తన నివేదికను ఇచ్చింది. భారత ప్రభుత్వ చట్టము 1919 ప్రకారం తక్షణమే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని లీ కమిషన్ సూచించింది.

భారత ప్రభుత్వ చట్టము 1919 ఆర్టికల్ 96 (సి) ప్రకారము వెంటనే ఎంపిక కమిషన్ ఏర్పాటు చేయాలని లీ కమిషన్ 1924వ సం॥ సూచించిన కారణముగా భారతదేశములో మొట్టమొదటగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ 01.10.1926లో ఏర్పాటు చేయబడింది. ఈ కమిషన్ ఒక అధ్యక్షుడిని, నలుగురు సభ్యులను కలిగియుండినది. ఐక్యరాజ్యముల (United Kingdom) హోం సివిల్ సర్వీస్ సభ్యులైన సర్. రాస్ బార్కర్‌ను మొదటి అధ్యక్షుడిగా నియమించారు.

భారత ప్రభుత్వ చట్టము 1919 ద్వారా ఎలాంటి విధులూ నిర్ణయింపబడలేదు. కావున పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలు 1926 ప్రకారంగా, భారత ప్రభుత్వ చట్టము 1919 సెక్షన్ 96(సి) ఉపవిభాగము (2) నందలి మార్గదర్శకాల ద్వారా పబ్లిక్ సర్వీస్ కమిషన్ విధులు, నియమాలు 1926 లో ఏర్పరచబడెను. భారత ప్రభుత్వ చట్టము 1935 ఇంకనూ విస్తృతపరచిన సమాఖ్య పాలన (కేంద్ర) మరియు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లను ఏర్పరచడానికి మార్గదర్శకత్వం చూపింది. దీని ప్రకారము పబ్లిక్ సర్వీస్ కమిషన్ అనునది సమాఖ్య పబ్లిక్ సర్వీస్ కమిషన్ (Federal Public Service Commission) గా 01.04.1937లో మారింది.

జనవరి 26, 1950న భారత రాజ్యాంగము అమలులోనికి వచ్చిన తరువాత, సమాఖ్య పబ్లిక్ సర్వీష్ కమిషన్ అనునది యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (Union Public Service Commission) గా పేరుమార్చబడినది. రాజ్యాంగపు ఆర్టికల్ 378 క్లాజు(1) ప్రకారము ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యొక్క అధ్యక్షుడు, సభ్యులు UPSC అధ్యక్షుడు మరియు సభ్యులుగా అయ్యారు.

వ్యవస్థాపన మరియు అధికారాలు (Organization and Powers)

UPSC భారత రాజ్యాంగము ఆర్టికల్ 315 ద్వారా ఏర్పరచబడిన రాజ్యాంగ వ్యవస్థ అగును. కమిషన్‌కు ఒక అధ్యక్షుడు, 10 మంది సభ్యులు ఉందురు.

భారత రాజ్యాంగ ఆర్టికల్ 320 మరియు 321 ప్రకారంగా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శాసనంలోని నియమాలు మరియు బాధ్యతలు

పోటీ పరీక్షలు, మౌఖిక పరీక్షల ద్వారా సిబ్బంది నియామకం, పదోన్నతి మరియు విదేశ పనుల బదిలీలకు తగిన సలహాల నిచ్చుట, వివిధ రకాల ప్రభుత్వ పనుల నియామకాల గురించి ప్రభుత్వము కోరు సలహాల నిచ్చుట, నియామకాల నిబంధనలు ఏర్పరచుట, సవరణలు చేయుట, వివిధ రకాల పౌర సేవలకైన ప్రవర్తనా నియమాలు రూపొందించుట, అదనపు ప్రత్యేకస్థాయి పెన్షన్, వ్యాజ్యపు ఖర్చులు వంటి వ్యవహారములలో సలహాలనిచ్చుట, రాష్ట్రపతి మరియు రాష్ట్ర ప్రభుత్వముల గవర్నర్లు కోరు వివరములకు సలహాల

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 117 11-03-2023 12:57:13

నిచ్చుట, ఉద్యోగ నియామకాల సంబంధంగా ప్రభుత్వము కోరు అన్ని వివరములను ఇచ్చుట మొదలగు బాధ్యతలను కమిషన్‌కు రాజ్యాంగము ఇచ్చింది.

రాజ్యాంగము బాధ్యతనిచ్చిన అన్ని (కార్యము) పనులను చేయుటకు ఒక కార్యదర్శి అధ్యక్షతన అసంభ్యాకులైన అధికారులు/ సిబ్బంది గలిగిన ఒక కార్యాలయము ద్వారా సెలెక్షన్ కమిషన్‌లు పని చేస్తాయి. కమిషన్ కార్యాలయ (పరిపాలనా) నిర్వాహక కార్యములతో పరిపాలనా విభాగం అధ్యక్షుడు, సభ్యులు మరియు అధికారులు/ సిబ్బందికు సంబంధించిన వ్యవహారములను చేపట్టాలి.

6.3.4 రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నియామక సంఘము (State Public Service Commission)

కేంద్రంలో UPSC లాగా రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది నియామక సంఘము (SPSC) ఏర్పాటయ్యాయి. కేంద్ర UPSC ఏర్పరచుటకు మార్గదర్శకత్వమిచ్చిన రాజ్యాంగపు ఆర్టికల్స్ (315 నుండి 323 వరకు – భాగము 14) రాష్ట్రానికీ మార్గదర్శకత్వమిచ్చినది. సంస్థాపన, సభ్యుల



నియామకం, తొలగింపు, అధికారము, పనులు మరియు స్వతంత్రము (స్వేచ్ఛ) మొదలగు వన్నింటినీ రాజ్యాంగము రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లకు కూడా ఇచ్చియున్నది.

సంస్థాపన (Composition)

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గవర్నర్‌చే నియమించబడిన అధ్యక్షుడు మరియు సభ్యులను కలిగియుండును. కమిషన్ యొక్క సభ్యుల సంఖ్యను ఆయా ప్రభుత్వాలే నిర్ణయించుకొనుటకు రాజ్యాంగము అనుమతించియున్నది. అయితే, అది గవర్నర్ అధికారానికి లోబడి ఉండును. అంతేగాక కమీషన్ సభ్యులలో సగం మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందిగా కనీసం 10 సంవత్సరములు పని చేసియుండాలి అను షరతు తప్ప, సభ్యుల అర్హత గూర్చి రాజ్యాంగము ఏమీ చెప్పలేదు మరియు

రాజ్యాంగ నిబంధనలు	
ఆర్టికల్-315	కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది ఎంపిక కమిషన్‌లు
ఆర్టికల్-316	సభ్యుల నియామకం, పదవి కాల పరిమితి
ఆర్టికల్-317	కమిషన్ సభ్యుల తొలగింపు మరియు నిలుపుదల
ఆర్టికల్-318	కమిషన్ సభ్యుల, సిబ్బందికు నిబంధనలు ఏర్పరచు అధికారం
ఆర్టికల్-319	క్రమశిక్షణ చర్యలు ఎదుర్కొను సభ్యులు విధులలో కొనసాగించుటను నిలుపుట.
ఆర్టికల్-320	ప్రభుత్వ సిబ్బంది ఎంపిక కమిషన్ (PSC) విధులు.
ఆర్టికల్-321	ప్రభుత్వ సిబ్బంది ఎంపిక కమిషన్ విధులను విస్తృతం చేసే అధికారం.
ఆర్టికల్-322	ప్రభుత్వ సిబ్బంది ఎంపిక కమిషన్ ఖర్చులు
ఆర్టికల్-323	ప్రభుత్వ సిబ్బంది ఎంపిక కమిషన్ నివేదిక (PSC)

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 118 11-03-2023 12:57:13

అధ్యక్షుడు, సభ్యుల పని దశలను గూర్చి గవర్నరే నిర్వచించడానికి అనుమతిస్తుంది.

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లోని అధ్యక్షుడు మరియు సభ్యుల పదవి కాలం ఆరు సంవత్సరములు లేదా 62 వయసు. ఇందు ఏది ముందువస్తుందో దానిని తీసుకోవాలి. అయితే, కేంద్ర కమిషన్‌లో ఈ వయస్సు పరిమితి 65 అగును. అదే సమయంలో గవర్నరుకు రాజీనామా పత్రము ఇచ్చు పద్ధతి ద్వారా పదవి నుండి తొలగవచ్చును.

క్రింది రెండు పరిస్థితులలో కమిషన్ సభ్యులలో ఒకరిని తాత్కాలిక అధ్యక్షునిగా గవర్నర్ నియమించవచ్చును.

అ) అధ్యక్ష పదవి ఖాళీగా యుండు సమయములో

ఆ) అప్పటికే అధ్యక్ష పదవిలో యుండువారు రాష్ట్ర PSC అధ్యక్ష పనులను పూర్తి చేయడానికి వీలుకాని పరిస్థితి ఏర్పడినపుడు,

క్రొత్త అధ్యక్షుడిని నియమించునంతవరకు లేదా అప్పటికే పదవిలోయుండు అధ్యక్షుడు తన పనులను చేసుకోనే పరిస్థితులు వచ్చేంతవరకు తాత్కాలిక అధ్యక్షుడు అధ్యక్షుని పనులను చేయుటకు అనుమతిస్తారు.

తొలగింపు (Removal)

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ యొక్క అధ్యక్షుడు, సభ్యులు గవర్నరుచే నియమించబడినను, రాష్ట్రపతి మాత్రమే వారిని తొలగించనగును (గవర్నరుచే కాదు). UPSC అధ్యక్షుడిని, సభ్యులను తొలగించు పద్ధతిలోనే SPSC అధ్యక్షుడిని, సభ్యులను రాష్ట్రపతి తొలగించవచ్చును. క్రింద పేర్కొనిన పరిస్థితులు తలెత్తినచో, సభ్యులను తొలగించవచ్చును.

అ) అప్పులు తీర్చడంలో విఫలమైనపుడు (దివాలా తీసినపుడు)

ఆ) తన కార్యాలయ లేదా విధులకు వెలుపల వేతనము తీసుకొను ఉద్యోగిగా పనిచేయునపుడు.

ఇ) ఆరోగ్య సమస్యల కారణంగా కార్యాలయ విధులను చేయలేరని రాష్ట్రపతి తలచినపుడు.

ఇవిగాక అనుచిత ప్రవర్తన క్రింద SPSC అధ్యక్షుడు లేదా సభ్యులను రాష్ట్రపతి తొలగించనగును. అయినప్పటికీ ఈ వ్యవహారములో సుప్రీంకోర్టు అభిప్రాయమును తీసికొని రాష్ట్రపతి చర్యలు తీసుకొనవచ్చును. దీనిని విచారించిన సుప్రీంకోర్టు తొలగించడానికైనా కారణమును స్పష్టము చేస్తే, దాని ఆధారముగా రాష్ట్రపతి తొలగిస్తారు. రాజ్యాంగ షరతులకు లోబడి సుప్రీంకోర్టు ఈ వ్యవహారములో ఇచ్చు సలహా రాష్ట్రపతి యొక్క తీర్పును ప్రభావితము చేయును. ఉన్నప్పటికీ, సుప్రీంకోర్టులో విచారణ జరుగు సమయములో రాష్ట్ర గవర్నరు రాష్ట్రపతి యొక్క తొలగింపు తీర్పును నిలిపియుంచి, తాత్కాలిక తొలగింపు (సస్పెండ్) చేయవచ్చును.

పైగా రాజ్యాంగం క్రింది విషయాలలో దుష్ప్రవర్తన అనే పదాన్ని ఉపయోగిస్తుంది. SPSC అధ్యక్షుడు, సభ్యుడు దుష్ప్రవర్తన నేరానికి పాల్పడవచ్చును. సందర్భం:

అ) కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఏదైనా నిర్దిష్ట ఒప్పందం లేదా ఒడంబడికలో ఆసక్తి చూపుట.

ఆ) ఇలాంటి ఒప్పందం లేదా ఒడంబడికలో పాల్గొనుట ద్వారా అదనపు ఆదాయమును పొందుట, ఇతర సభ్యులతో కలసి ఆదాయము పొందుట.

స్వేచ్ఛ (Independence)

UPSC లానే రాష్ట్ర SPSC కూడా స్వేచ్ఛగా పని చేయుటకు మరియు వివక్షత లేని పద్ధతుల నుండి రక్షించడానికి రాజ్యాంగపు భాగములలో ఏర్పాట్లు చేయబడియున్నది. అవి:

(అ) రాజ్యాంగము నిర్దేశించిన పద్ధతులలో లేదా మార్గములలో మాత్రమే రాష్ట్ర SPSC అధ్యక్షుడు

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 119 11-03-2023 12:57:13

లేదా సభ్యులను రాష్ట్రపతి తొలగించనగును. ఆ విధంగా వారి పదవీకాలం ధృవీకరించబడుతుంది.

ఆ) SPSC అధ్యక్షుడు లేదా సభ్యుల విధులు గవర్నరుచే తీర్మానించబడుతాయి. కానీ పదవి నియామకం తరువాత అతని అననుకూల పరిస్థితి ప్రకారం మార్పు చేయడం సాధ్యంకాదు.

ఇ) SPSC అధ్యక్షుడు మరియు సభ్యుల యొక్క జీతభత్యాలు, ప్రయోజనాలు, పెన్షన్లు అన్ని రాష్ట్ర (ప్యాకేజీ) ఏకీకృత నిధుల నుండి చెల్లించాలి. అందువలన శాసన సభలలో ఆమోదించబడవలసిన అవసరం లేదు.

ఈ) ఒక SPSC అధ్యక్షుడు (తొలగించునపుడు) UPSC లేదా ఏదైనా ఒక SPSC కు అధ్యక్షుడుగానో లేదా సభ్యునిగానో నియామకం పొందుటకు అర్హత పొందుతారు. కానీ, ప్రభుత్వపు ఇతర పదవులకు నియమించుటకు వీలులేదు.

ఉ) SPSC అధ్యక్షులు మరియు సభ్యులు కమిషన్‌లో ఒకసారి పదవి వహించిన పిమ్మట, మరలా అదే పదవిలో తిరిగి నియామకం పొందుటకు వీలుకాదు. అనగా రెండవ పర్యాయము ఆ పదవిలో నియామకం చేయుటకు వీలులేదు.

విధులు (Functions)

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి UPSC విధులలాగే, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి అన్ని పనులను SPSC చేస్తుంది. అవి:

అ) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక పరీక్షలు నిర్వహించుట.

ఆ) సిబ్బంది నిర్వహణకు సంబంధించిన క్రింది సలహాలనిస్తుంది.

1. పౌర సేవలు మరియు పదవుల విధులకు సంబంధించిన అన్ని పనులకు (ఉద్యోగ) నియామక పద్ధతులు.
2. పౌర విధులు మరియు పదవుల నియామకాలు, పదోన్నతులు ఇతర శాఖలకు ఉద్యోగాల బదిలీ (మార్పులు) సిద్ధాంతాలను రూపొందించుట.
3. పౌర సేవలు / పదవులకు తగిన వ్యక్తుల నియామకం. బదిలీలలోను అదే పరిస్థితులు, విదేశీ ఉద్యోగాల బదిలీలలోను తగిన వ్యక్తులు, పదోన్నతి సిఫార్సులకు సంబంధించిన శాఖల నివేదికలు కమిషన్‌కు పంపి ఆమోదం పొందాలి.

4) ఒక రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేయు ఉద్యోగస్తుల విధులను ప్రభావితం చేసేలా తీసుకొనబడు (ఫిర్యాదులు మరియు పుకార్లు ఆధారంగా) క్రమశిక్షణా చర్యలు. ఉదా॥

- హెచ్చరిక చేయుట (తీవ్ర అసంతృప్తి)
- వేతనాల పెంపు (ఇంక్రిమెంటు) నిలుపుదల
- పదోన్నతి నిలుపుదల
- నష్టపరిహారం సేకరించుట
- క్రింది స్థాయి విధులకు పంపుట (demotion)
- తప్పనిసరి పదవీ విరమణ
- విధుల నుంచి మినహాయించుట.
- విధుల నుంచి తొలగించుట

5) ఒక పౌర ఉద్యోగి తమ విధులలో వైఫల్యం చెందినందుకు తీసుకోబడిన చట్టపరమైన చర్యలను ఎదుర్కోనడానికి, ఆ ఉద్యోగి కోరునట్టి చట్టపరమైన కార్యకలాపాల ఖర్చులు.

6) విధులలో యున్నపుడు ఏర్పడు గాయాల కారణంగా పెన్షన్ కోరికలు లేదా దాని సంబంధముగా కోరు ఏదైనా మొత్తము. (పరిహారం)

7) సిబ్బంది నిర్వహణకు సంబంధించిన ఇతర వ్యవహారములు.

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 120 11-03-2023 12:57:13

ఈ వ్యవహారములలో ఒక రాష్ట్ర ప్రభుత్వము తమ రాష్ట్ర PSC తో కలిసి ఆలోచించకపోతే, గాయపడిన (ప్రభావితమైన) ప్రభుత్వ ఉద్యోగికి కోర్టు కూడా పరిష్కారం ఇచ్చుటకు వీలుకాదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చియుంది. అనగా కమిషన్‌తో సంప్రదించి లేక కమిషన్‌తో సంప్రదించక పనిచేసే సమయాలలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలను కోర్టులు రద్దు చేయలేవనేది దీని అర్థము. ఇందువలన పైన కనబరచినవి మార్గదర్శకత్వాలుగా తీసుకోవాలి తప్ప, చట్టపరమైన బాధ్యతగా తీసుకోరాదు.

ప్రభుత్వ విధులకు సంబంధించి రాష్ట్ర PSC కేటాయించు అదనపు భాధ్యతలను రాష్ట్ర శాసనసభలు నిర్ణయిస్తాయి. రాష్ట్ర శాసనసభల ద్వారా స్థానిక సిబ్బంది నియామకం, కార్పోరేట్ సంస్థలకు మరియు ప్రభుత్వ సంస్థలకు సిబ్బందిను నియామకం చేయుటకు సంబంధించిన అదనపు బాధ్యతలను ఒక రాష్ట్రప్రభుత్వము తన PSC కు ఇవ్వవచ్చును. రాష్ట్ర శాసనశభలో చట్టం ద్వారా రాష్ట్ర PSC యొక్క అధికార పరిధి విస్తరించబడుతుంది.

SPSC తన కార్యకలాపాలను గూర్చిన వార్షిక నివేదికను ప్రతి సంవత్సరము రాష్ట్ర గవర్నరుకు సమర్పిస్తుంది. ఈ నివేదికను పరిశీలించి కమిషన్ యొక్క సలహాలు ఎందుకు అంగీకరించబడలేదను కారణములను, వివరణను రాష్ట్ర శాసనసభ ఉభయ సభలకు గవర్నర్ సమర్పిస్తారు.

పరిమితులు (Limitations)

నిర్వహణా పరిమితికి వెలుపల కొన్ని వ్యవహారాలు నిర్వహిస్తారు. అనగా ఈ వ్యవహారములలో రాష్ట్ర ప్రభుత్వము తన SPSC సలహాలను తీసుకోనవసరం లేదు. అవి:

అ) వెనుకబడ్డ తరగతులకు పదవి నియామకాల రిజర్వేషన్ చేయుట.

ఆ) పదవులు, నియామకాలు రిజర్వేషన్‌లో షెడ్యూల్డ్ జాతులు (scheduled castes), షెడ్యూల్డ్ కులాల (Scheduled tribes) కోరికలు పరిశీలనకు తీసుకొనే సమయంలో.

SPSC పరిమితిలోకి రాని పదవులు, ఉద్యోగములు, ఇతర వ్యవహారములను గవర్నరు తొలగిస్తారు. రాష్ట్ర PSC తో సంప్రదించవలసిన అవసరము లేదనే ఉద్యోగములు, పదవులుకు సంబంధించి గవర్నర్ నియంత్రణలు రూపొందించడానికి రాజ్యాంగము అనుమతించును. అయితే, కనీసం 14 రోజులకు మునుపు రాష్ట్ర శాసనసభలో వివాదించి, సభ ఆమోదము పొందిన తరువాతే ప్రకటించవలయును. దీనికి శాసనసభ సవరణలు చేయవచ్చును లేదా నిరాకరించవచ్చును. అనగా తుది నిర్ణయం శాసనసభ తీసుకుంటుంది.

సహకారం (Role)

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగములు అర్హత ప్రాతిపదికన భర్తీ చేయడాన్ని పర్యవేక్షించే సంస్థగా రాష్ట్ర సిబ్బంది ఎంపిక సంఘము ఉండాలని రాజ్యాంగము భావించింది. రాష్ట్ర ఉద్యోగములకు నియామకం మరియు పదోన్నతి, క్రమశిక్షణా వ్యవహారములకు సంబంధించిన సలహాలనిచ్చుట మొదలగునవి సెలక్షన్ కమిటీ విధులుగా చెప్పబడినవి. ఉద్యోగ స్థానాలను విభజించుట, వేతన దశలు, ఉద్యోగ దశలను తీర్మానించుట, పదవి దశల నిర్వహణ, శిక్షణ వంటివి సెలక్షన్ కమిటీ బాధ్యతకాదు. ఈ వ్యవహారములను రాష్ట్ర ప్రభుత్వ ఉమ్మడి పరిపాలనా వ్యవస్థ లేదా ఉద్యోగస్తుల (ప్రత్యేక) శాఖ నిర్వహణ చేస్తుంది. కావున, SPSC అనునది కేంద్రీకృత నియామక సంస్థ మాత్రమే. రాష్ట్ర సిబ్బంది నిర్వహణ అనునది రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది ప్రత్యేక శాఖ లేదా ఉమ్మడి పరిపాలనా శాఖ యొక్క విధులగును.

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 121 11-03-2023 12:57:13

SPSC విధులు పరిమితికి లోబడినవి మాత్రమేగాక, అవి ఇచ్చు సలహాలు ప్రభుత్వమును నియంత్రించవు. కమిషన్ ఇచ్చిన సలహాలను ఒప్పుకొనుట, నిరాకరించుట, సవరణ చేయుట ప్రభుత్వ నిర్ణయమగును. అయితే ఈ విధంగా నిరాకరించుటకు లేదా సవరణ చేయుటకైన కారణమును ప్రభుత్వము శాసనసభలో వివరణ ఇవ్వవలెను అనునది కమిషన్ సలహాలకు గల ఒక భద్రతా అంశమగును. ఇంకనూ ఒక చట్టము రూపొందించుట ద్వారా రాష్ట్ర PSC సలహాలు కార్యాచరణకైన విధులను ఏర్పాటు చేయనగును.

1964 లో రాష్ట్ర పర్యవేక్షణా కమిషన్ (State Vigilance Commission (SVC)) స్థాపించబడిన తరువాత క్రమశిక్షణా అధికారాలకు సంబంధించి SPSC పాత్ర ప్రభావితమైంది. ఎందుకంటే ఒక పౌర ఉద్యోగికి వ్యతిరేకంగా క్రమశిక్షణా చర్య తీసుకోవడానికి రెండు సంస్థల సలహాలను ప్రభుత్వం ఆశించుచున్నది. అలాంటి సమయంలో రెండు సంస్థలు పరస్పర విరుద్ధమైన సలహాలిచ్చినపుడు సమస్య ఏర్పడుతుంది. అయినప్పటికీ రాష్ట్ర PSC ఒక స్వతంత్ర వ్యవస్థ. కావున, దాని నిర్ణయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.

అంతిమంగా న్యాయశాఖలో జిల్లా న్యాయ మూర్తులు తప్ప, ఇతర న్యాయశాఖ ఉద్యోగాలకు నియామక నిబంధనలు ఏర్పరచడానికి గవర్నరు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సలహాలను కోరును. ఈ వ్యవహారములో రాష్ట్ర హైకోర్టు కూడా సలహాలు కోరుకొనును.

6.3.5 సిబ్బంది ఎన్నిక కమిటీ (Staff Selection Commission)



సిబ్బంది ఎన్నిక కమిటీ యొక్క విధులు.

1. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనున్న వేర్వేరు మంత్రిత్వ శాఖలు మరియు వాటి అనుబంధ కార్యాలయములు. క్రింది స్థాయి శాఖలు క్రింద ఉన్న గ్రూప్ 'బి' ఉద్యోగాలకైన నియామకాలు.

2. తన పరిమితికి లోబడిన పదవులు/ఉద్యోగస్థానాల నియామకాలకైన పరీక్షలు, ముఖాముఖి పరీక్షలు చేపట్టాలి. ఈ పరీక్షలు వీలయినంతవరకు దేశంలోని పలు చోట్ల నిర్వహించాలి. అదే విధంగా నియామకాలకు సంబంధించి ఉత్తీర్ణత సాధించిన వ్యక్తుల స్వంత రాష్ట్ర / ప్రాంతములకు దగ్గరలోనున్న ఉద్యోగ స్థానాలలో నియామకాలు చేపట్టాలి.

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 122 11-03-2023 12:57:13

3. క్రింద కనబరచిన ఉద్యోగాలకు నియామకాలు బహిరంగ పోటీ పరీక్షల ద్వారా చేపట్టబడును.
i) వేర్వేరు మంత్రిత్వ శాఖల్లోని క్రింది స్థాయి విభాగపు గుమాస్తాలు (Lower Division Clerks)
ii) కేంద్ర సచివాలయంలో గ్రేడ్ 'సి' మరియు గ్రేడ్ 'డి' సంక్షిప్త లేఖకులు (Stenographers)
iii) వివిధ మంత్రిత్వ శాఖలు / విభాగాల సహాయకులు.
iv) సెంట్రల్ ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్లు
v) కేంద్ర దర్యాప్తు సంస్థ (సి.బి.ఐ) మరియు కేంద్ర పోలీసు వ్యవస్థలో సబ్-ఇన్స్పెక్టర్లు
vi) డివిజనల్ అకౌంటెట్, ఆడిటర్ అకౌంటెట్
vii) జూనియర్ ఇంజినీర్లు (Civil and Electrical in CPWD)
viii) గణాంక విశ్లేషకులు
ix) పన్ను సహాయకుడు
x) విభాగ అధికారి
xi) విభాగ అధికారి (ఆడిట్)

4. పదోన్నతులకైన శాఖాపరమైన పరీక్షలను కమిషన్ చేపడుతుంది.
i) కేంద్ర మంత్రిత్వ కార్యాలయంలో లోయర్ లెవల్ క్లర్కు నుండి అప్పర్ డివిజన్ క్లర్కుగా పదోన్నతి
ii) స్టెనోగ్రాఫర్ గ్రేడ్ ' D ' నుండి గ్రేడ్ ' C ' గా పదోన్నతి.

5. ₹ 9300 నుండి ₹ 34,800 వరకు వేతన స్థాయిలు గల ₹42000 వరకు గ్రేడ్ వేతనము పొందు అన్ని గ్రూప్ 'బి' ఉద్యోగ స్థానాలకు; వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు మరియు వాటి అనుబంధ కార్యాలయాలకైన గ్రూప్ 'సి' భాగపు సాంకేతికత సంబంధించని ఉద్యోగాల నియామకాలకు ప్రణాళికలను ఏర్పాటు చేస్తుంది.

6. గరిష్టంగా ₹ 10,500 మరియు అంతకంటే తక్కువ వేతన దశలు గల గ్రూప్ 'బి' ఉద్యోగాలకు, మంత్రిత్వశాఖలకైన సాంకేతికతకు చెందని గ్రూప్ 'సి' ఉద్యోగాలకు ఎప్పటికప్పుడు పరీక్షలు జరుపబడతాయి.

7. కాలానుగుణంగా కేంద్ర ప్రభుత్వముచే ఇవ్వబడు ఇతర విధులను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ చేపడుతుంది.

6.4. ఎన్నికల సంఘము (Election Commission)

దేశంలో స్వతంత్రంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరుపడానికి రాజ్యాంగము ద్వారా ప్రత్యక్షముగా ఏర్పరచబడిన శాశ్వత, స్వయం ప్రతిపత్తి గల సంస్థ ఎన్నికల కమిషన్. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 పార్లమెంటు యొక్క ఉభయసభలు, రాష్ట్ర శాసనసభలు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహించుట, పర్యవేక్షించుట, మార్గదర్శకత్వం నెరపుట (చూపుట), నియంత్రించుట మొదలగు అధికారములను ఎన్నికల కమిషన్‌కు సంపూర్ణముగా ఇచ్చియున్నది. ఈ విధంగా భారత ఎన్నికల కమిషన్ కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటికి ఉమ్మడి సంస్థగా వ్యవహరిస్తుంది.



రాష్ట్రములలో స్థానిక సంస్థలైన పంచాయితీలు, నగర పాలక సంస్థల ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ నడపడం లేదని జ్ఞాపకముంచుకొనవలెను. అందులకే రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లను ఏర్పాటు చేసుకోడానికి రాజ్యాంగము దారి చూపియుంది.

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 123 11-03-2023 12:57:13

6.5 భారతదేశ ఆర్థిక గణాంకాల ప్రధాన తనిఖీ అధికారి (Comptroller and Auditor General of India)

భారత రాజ్యాంగపు ఆర్టికల్ 148 ఒక స్వయం ప్రతిపత్తి గల భారత ప్రధాన ఆడిటర్ కార్యాలయము (CAG) ఏర్పరచుటకు మార్గదర్శకత్వమిచ్చియుంది. ప్రధాన ఆడిటరే భారత గణాంకాలు మరియు తనిఖీ శాఖ యొక్క అధ్యక్షుడగును. అతనే ప్రభుత్వ ఖజానా యొక్క రక్షకుడు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలోని మొత్తము నిధులను నియంత్రిస్తారు.

నిధి నిర్వహణకు సంబంధించి భారత రాజ్యాంగము ఏర్పరచియున్న నియమాలు, వీటిని అమలు చేయుటకు పార్లమెంటు రూపొందించియున్న చట్టములు మొదలగు వాటి ప్రకారము పర్యవేక్షించుట ఇతని ప్రధాన బాధ్యతయగును. ఇందువలననే రాజ్యాంగము ప్రకారము " చాలా ముఖ్యత్వము కలిగిన అధికారి ప్రధాన గణాంకాల తనిఖీ అధికారి" అని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. భారత ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క ఒక రక్షణ కవచము ప్రధాన గణాంకాల తనిఖీ అధికారి. తక్కినవి సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్, (కేంద్ర ప్రభుత్వ సిబ్బంది ఎన్నిక కమిషన్ లు అగును.

6.6. ఆర్థిక నిర్వహణ (Financial Administration)

ఆర్థిక నిర్వహణ యొక్క లక్ష్యాలు

లోటు బడ్జెట్లు, భారీ ప్రభుత్వ రుణాలు మరియు లోటు ఆర్థిక రంగాల సమర్థ పరిపాలనను 'ఆర్థిక / ద్రవ్య నిర్వహణ' అనవచ్చును.

దీని యొక్క ఇతర విధులు:

1) ప్రభుత్వ సంస్థల నిధి నిర్వహణ.
2) ప్రణాళికలు, కార్యక్రమాల అమలు.
3) ప్రజాసంక్షేమం మరియు సామాజిక సేవల ఏర్పాట్లు.
4) అభివృద్ధి, ఉపాధి, ధరల స్థిరీకరణ
5) మూలధన నిర్మాణం
6) జాతీయ నిధుల ఉత్పాదక విస్తరణ
7) పార్లమెంటరీ ప్రక్రియలను నియంత్రించుట.
8) సమానత్వము మరియు సమధర్మ స్థాపనం

ఆర్థిక నిర్వహణ సూత్రాలు (Principles of Financial Administration)

నిధి నిర్వహణలో ముఖ్య సూత్రాలుగా క్రింది వాటిని జాబితా చేయవచ్చును.

1) ప్రజాప్రయోజనం, ప్రజల ఎంపిక, ప్రజావిధానాల ప్రాతిపదిక సూత్రము.
2) రాజకీయ మార్గదర్శకత్వం మరియు నియంత్రణ సిద్ధాంతము.
3) అనుగుణ్య సిద్ధాంతాలు.
4) వ్యవస్థాపన మరియు నిర్వహణ సమైక్యతా సూత్రము
5) స్థిర మరియు సమతుల్య సిద్ధాంతము.
6) సరళత, వశ్యతా సిద్ధాంతము.
7) ప్రవర్తన, క్రమశిక్షణ, క్రమబద్ధ సిద్ధాంతము.
8) ప్రజల నమ్మకము, నిబద్ధతా సిద్ధాంతము.

భారతదేశ ఆర్థిక నిర్వహణ చరిత్ర - నాలుగు విలక్షణ దశలు

దశ 1 (1765-1858)- సంస్థ ఏర్పాటు మరియు స్థిరీకరణ

దశ 2 (1860-1919) - వ్యవస్థ, కార్యనిర్వహణాభివృద్ధి.

దశ 3 (1919-1947) - ప్రజాస్వామీకరణ మరియు అధికార వికేంద్రీకరణ

దశ 4 (1950 - నుండి ఇప్పటి వరకు) - అభివృద్ధి ధోరణి.

భారతదేశ ఆర్థిక నిర్వహణలో నూతన పోకడలు:

1) ద్రవ్యలోటును క్రమబద్ధీకరించుట మరియు నియంత్రించుట.
2) అభివృద్ధికి ఉపయోగపడని ఖర్చులను తగ్గించుట.
3) లోటులేని (సున్న మొత్తం) ఆర్థిక ధృక్కోణం.
4) ప్రభుత్వరంగంపై ఒత్తిడి తగ్గించుట.

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 124 11-03-2023 12:57:13

5) ప్రజాప్రయోజనాలు, పనులలో అధికారవైఖరిని తొలగించుట.
6) ఆర్థిక అభివృద్ధి ప్రణాళికల కొరకు బాధ్యతల వికేంద్రీకరణపై దృష్టి సారించుట.
7) నియంత్రణల సడలింపు మరియు సరళీకరణపై దృష్టి పెట్టుట.

6.6.1 బడ్జెట్ సమర్పణ - అమలు (Enactment and Execution of Budget)

బడ్జెట్ చక్రము (Budgetary Cycle)

బడ్జెట్టు నివేదికల రచన, శాసన మరియు ఆచరణ ప్రక్రియలు ఒక చక్రమును తలపించును. ఆర్థిక నివేదికకు పార్లమెంటు ఆమోదము పొందుట చాలా ముఖ్యమైన ఘట్టము.

బడ్జెట్ చక్రము నాలుగు దశలను కలిగియుంది.

- తయారీ మరియు సమర్పణ
- ఆమోదము
- అమలు
- తనిఖీ

ఒక నిర్ధిష్ట సమయములో పలు చక్రములుగా ఈ ప్రక్రియలు జరగవచ్చును, లేదా అతిక్రమించవచ్చును. చక్రంలోని వేర్వేరు భాగాలు వివిధ ఆచరణ కాలాలను పొందియుండును.

ఆర్థిక నివేదిక తయారీ (Budget Preparation)

ఆర్థిక నివేదిక తయారీ కార్యములు, బడ్జెట్ సమర్పించుటకు ఆరు నెలలు ముందుగా సాధారణంగా సెప్టంబరు/ అక్టోబరు నెలలలో, ఆర్థిక మంత్రిత్వ శాఖ యొక్క ఆదేశ లేఖను పొందినప్పటి నుండి ప్రారంభమవుతుంది. ఆ లేఖలో ఆర్థిక నివేదికలో స్థానము పొందు (పొందుబరచు) ప్రణాళికకు చెందిన అంశములు, ప్రణాళికకు చెందని అంశములు, మార్గదర్శకత్వములు మొదలగు ప్రతిదాని గురించి అంతిమ అంచనాలు సమర్పించడానికి సంబంధించిన శాఖలకు ఒక సమయమును నిర్ణయము చేసి ప్రకటించును. సాధారణ నియమం ఏమిటంటే ఎవరు నిధిని ఖర్చుచేయబోతున్నారో వారే (ఆర్థిక) నిధి అంచనాలను రూపొందించాలి. ఆర్థిక నివేదిక ప్రతిపాదనలు క్రింది సమాచారములను కలిగియుండును.

i) ఖాతాల వర్గీకరణ
ii) వర్తమాన సంవత్సర ఆర్థిక అంచనాలు
iii) వర్తమాన సంవత్సర సవరించబడిన అంచనాలు
iv) గడిచిన సంవత్సర ఆదాయ వ్యయాలు.
v) తర్వాతి (వచ్చే) ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదనల అంచనాలు.

ఆర్థిక సంవత్సరము (Financial Year)

1860 లో మొట్టమొదటగా ఆర్థిక నివేదిక సమర్పించినపుడు ఆర్థిక సంవత్సరము అనునది మే 1 నుండి ఏప్రిల్ 30 వరకు ఉండినది. ఇది 1866లో ఇంగ్లాండు ప్రభుత్వ వాడుకనుబట్టి ఏప్రిల్ 1 నుండి మార్చ్ 31 వరకు అని మార్చబడినది.

6.6.2 భారతదేశంలో పన్నుల నిర్మాణం (Tax Structure in India)



12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 125 11-03-2023 12:57:13



వస్తు సేవల పన్ను రేట్లు (GST)

GST పన్ను రేటు 5% – మీగడ గరిటె, పాల పొడి, చేపలు, ఎరువులు, తేయాకు మొదలగునవి.

GST పన్ను రేటు 12% – వెన్న, జున్ను, ఊరగాయలు, పండ్ల రసాలు, పళ్ళ పొడి, ఔషధాలు.

GST పన్ను రేటు 18% – ఐస్‌క్రీములు, పచ్చళ్ళు, మినరల్ వాటర్, సూట్‌కేస్, బ్రీఫ్‌కేస్, చేతిగడియారాలు, తలుపులు.

GST పన్ను రేటు 28% – పాన్ మసాలా, వాషింగ్ మెషీన్, వాక్యూమ్ క్లీనర్, ఆటోమొబైల్స్, మోటార్ సైకిళ్ళు.

GST పరిధిలో లేని వస్తువులు.

వంటగ్యాస్, పెట్రోలు, డీజిల్, వాయు ఇంధనం (ఎయిర్‌ఫ్యూయల్), సహజ వాయువు, మద్యపానం మినహా తక్కినవన్ని GST పరిధిలోకి వస్తాయి.

పదకోశము

❖ **పౌరవిధులు (Civil Service) :** శాసన సభ, న్యాయ శాఖ, సైన్యం ఈ మూడుకాని ప్రభుత్వ విధులను పౌరవిధులంటాము. ఈ ఉద్యోగాలకు నియామకాలు సాధారణంగా పోటీ పరీక్షల ద్వారా ఎంచుకోబడతారు. పనులు మరియు పని చేయువారిని ప్రభుత్వము ద్వారా నియమించడానికి అందరు సిబ్బందు ప్రభుత్వ పౌర శాఖల ద్వారా నియమించబడుతారు.

❖ **ఉద్యోగ నియామకం (Appointment) :** ఇది ఎన్నుకొనబడని ప్రభుత్వ పని యగును. వేర్వేరు విధాలైన నిర్వాహక వ్యవస్థల ద్వారా పలు విధములైన నియామకాలు జరుగుతాయి. పోటీలేని నియామకాలు ప్రభుత్వము ద్వారా పొందబడుతుంది. ఇవి పౌరవిధుల రిజిష్టర్‌లలో యుండదు.

❖ **పౌర సేవల సంస్కరణలు (Civil Service Reform) :** పౌర సేవా విధుల సామర్థ్యాన్ని

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 126 11-03-2023 12:57:14

మెరుగుపరచడం మరియు నియామకాలు, పదోన్నతులు, జీతము, సిబ్బంది సంఖ్య, సిబ్బంది పనితీరు మదింపు మొదలైన వాటిలో నున్న సమస్యలను తొలగించుట.

❖ **నిజాయతీ (Integrity):** ప్రజా పరిపాలనలో నిజాయతీ అనగా ఒకవ్యక్తి తన కర్తవ్యాన్ని నెరవేర్చడంలో ఉన్న విశ్వసనీయతను సూచిస్తుంది. అవినీతి మరియు అధికార వివక్షకు వ్యతిరేకంగా సైద్ధాంతిక వైఖరి ఉంది. ఇది జవాబుదారీతనం మరియు పారదర్శకత కలిగి ఉంటుంది. నిజాయతీ అనేది తప్పులేని, నాశనం చేయలేని స్థితి. నిజాయతీ అంటే నమ్మకం మరియు నాణ్యత యొక్క ఇంకొక పేరు.

❖ **ప్రజా పరిపాలన (Public Administration):** పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ యొక్క భావన ప్రభుత్వ విధానాలను, ప్రణాళికలను ఏర్పరచుట మరియు ప్రభుత్వ అధికారుల ప్రవర్తన ద్వారా వారి విధులకు జవాబుదారీగా ఉంచడం.

❖ **పారదర్శకత (Transparency):** పారదర్శకత అనేది ప్రభుత్వం యొక్కరాజకీయ, ఆర్థిక రంగాల్లో ప్రజలకు కావలసిన నిజమైన సమాచారమును అడ్డంకి లేకుండా, సమయానుసారంగా, ప్రభుత్వ సంస్థల పనితీరును, ప్రభుత్వ సంస్థల పనుల సమాచారమును, అందులో తీసుకున్న కీలక నిర్ణయాలను తెలుపుటయే.

❖ **ప్రజాసంక్షేమ ప్రభుత్వము (Welfare State):** పౌరులందరికీ నాణ్యమైన జీవన ప్రమాణాలను అందించెడి బాధ్యతాయుతమైన వ్యవస్థ ఆధారంగా రూపొందెడి రాజకీయ వ్యవస్థ 'ప్రజాసంక్షేమ ప్రభుత్వం'. నాణ్యమైన ఉచిత విద్య, సమతుల్య ఆరోగ్య సంరక్షణ, వైద్య సదుపాయాలు మరియు వైకల్యం, అనారోగ్యం, నిరుద్యోగములకు వ్యతిరేఖమైన భీమా, కుటుంబ ఆదాయ ప్రయోజనాలు, వృద్ధాప్య పెన్షన్లు మొదలగువాటికి ఆటంకం లేకుండా అందించాలి.

❖ **అధికార వికేంద్రీకరణ (Decentralization):** విధులు, అధికారాలు, వనరులు అన్ని కేంద్ర ప్రభుత్వం నుండి స్థానిక పంచాయతీకి బదిలీ చేయబడతాయి. ఆచరణలో వికేంద్రీకరణ అనేది కేంద్రప్రభుత్వం మరియు పంచాయతీల మధ్య ఒకరకమైన సమతుల్యతను సృష్టించడం.

❖ **e-ప్రజాస్వామ్యము (E-democracy) :** ఎలక్ట్రానిక్ ప్రజాస్వామ్యము అనునది పరిపాలనా ప్రక్రియలను వికేంద్రీకరించడానికి ఇంటర్నెట్ వంటి ఎలక్ట్రాన్ కమ్యూనికేషన్ టక్నాలజీలను వినియోగించుటయే యగును. ఇందులో ఎన్నికలు మరియు భాగస్వామ్య వ్యవస్థలు ఉంటాయి. తులనాత్మక స్థాయిలో క్రొత్త రాజకీయ అభివృద్ధి, ప్రభుత్వం, పౌర సముహాలు మరియు వర్గాల మధ్య చర్చలను సృష్టించగలదు.

❖ **e-పాలన (E-governance):** ప్రభుత్వం, ప్రజలు మరియు వ్యవహారాల మధ్య సరళమైన సంబంధాలను ఏర్పరచడానికి సమాచారము, టెలికమ్యూనికేషన్ టెక్నాలజీని ఉపయోగించుట అగును. ప్రభుత్వ కార్యములకు మధ్య ప్రజాస్వామ్య విధులను సరళము చేసి అభివృద్ధి పరచుట అగును.

❖ **సుపరిపాలన (Good governance) :** సుపరిపాలనకు అవసరమైనది సమర్థవంతమైన పాలన (సామర్థ్యం, పనితీరు, ఆర్థిక వ్యవస్థ), జవాబుదారీతనం, సమాచారం, మార్పిడి, పారదర్శకత, అభివృద్ధికి చట్టపరమైన

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 127 11-03-2023 12:57:14

నిర్మాణం (న్యాయ వ్యవస్థ, మానవ హక్కులు, స్వాతంత్ర్యము). ప్రపంచ బ్యాంకు.

❖ **మానవ వనరులు (Human Resources):** సాంప్రదాయక పాలనా సిబ్బంది విధులతో సమర్థత, సిబ్బంది సంబంధాలు మరియు వనరుల ప్రణాళిక వంటి అంశాల సమగ్ర కలయికను 'మానవ వనరులు' అని పలు సంస్థలు నిర్వచించుచున్నాయి. పారిశ్రామిక / సంస్థాగత మనోవిజ్ఞాన అంశాల అభివృద్ధి ఆధారంగా మానవ వనరులు వర్ణింపబడుచున్నవి. మానవ వనరులు కనీసం రెండు పరస్పరాశ్రిత అంశాలను కలిగియుండును. రాజకీయ, ఆర్థిక వ్యవస్థల నుండి వాస్తవికంగా ఉద్భవించిన మానవ వనరుల రంగము నాలుగు ఉత్పత్తి కారకాల్లో ఒకటైన శ్రామికులకు వర్తించుచున్నది. కిరాయి (వేతనం), శిక్షణ మరియు ఇతర ఉపాధి సంబంధిత అంశాల్లో కార్పొరేట్ సంస్థలు, వాణిజ్య సంస్థలు, వ్యవస్థలు మానవ వనరులను విరివిగా వినియోగిస్తున్నాయి.

మూల్యాంకనము

I. సరియైన సమాధానములను ఎన్నుకొని వ్రాయుము.

1. అఖిల భారత సేవల సభ్యులను ఎవరు నియమిస్తారు?
   అ) రాష్ట్రపతి
   ఆ) కేంద్ర హోమ్ మంత్రి
   ఇ) యు.పి.ఎస్.సి చైర్మెన్
   ఈ) అటార్ని జనరల్ ఆఫ్ ఇండియా
2. కేంద్ర పౌరసేవల నియామకానికి సంబంధించిన యుపిఎస్సి అనునది
   అ) 1950లో రాష్ట్రపతి ఆర్టినన్స్ ద్వారా సృష్టించబడింది.
   ఆ) కార్యానిర్వాహక తీర్మానం ద్వారా సృష్టించబడి పార్లమెంట్‌చే ఆమోదం పొందింది.
   ఇ) రాజ్యాంగంలో అందించబడినది.
   ఈ) 1947 భారత స్వాతంత్ర్య చట్టం ప్రకారం అందించబడినది.
3. యుపియస్సి ఎలా ఏర్పరచబడింది?
   అ) రాజ్యాంగంలో ఇవ్వబడ్డ చట్టం ద్వారా
   ఆ) పార్లమెంట్ ద్వారా నిర్ణయించబడినది.
   ఇ) రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడినది.
   ఈ) కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ ద్వారా నిర్ణయించబడినది.
4. యుపియస్సి యొక్క ముఖ్య విధి ఏమి?
   అ) అఖిల భారత మరియు కేంద్ర పౌరసేవల కొరకు పరీక్షల ద్వారా నియమాకాలు చేయుట.
   ఆ) విధులను నిర్వర్తించేటప్పుడు అయ్యే ఖర్చుల కోసం పౌరసేవకుల వాదనలకు సంబంధించి రాష్ట్రపతికి సలహా ఇవ్వడం.
   ఇ) ఒక పౌరసేవకుడిపై క్రమశిక్షణ చర్యలకు సంబంధించి రాష్ట్రపతికి సలహా ఇవ్వడం.
   ఈ) పైన పేర్కొన్నవన్నీ

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 128 11-03-2023 12:57:14

5. యుపియస్‌సి సభ్యులను వారి పదవీ కాలం ముగిసేలోపు కార్యాలయం నుండి ఎలా తొలగించవచ్చు?

అ) ప్రధానమంత్రి ద్వారా

ఆ) యూపిఎస్‌సి (UPSC) ఛైర్మెన్ ద్వారా

ఇ) సుప్రీంకోర్టు సిఫారసుతో రాష్ట్రపతిచే

ఈ) పార్లమెంట్ సిఫారసుతో రాష్ట్రపతి ద్వారా

6. క్రింది వాటిలో ఏది అఖిల భారత సేవ కాదు?

అ) భారతీయ పోలీస్ సేవ

ఆ) భారతీయ పరిపాలన సేవ

ఇ) భారతీయ విదేశీ సేవ

ఈ) భారతీయ ఆర్థిక సేవ

7. క్రింది వాటిలో ఏది యుపిఎస్‌సి చట్టబద్దమైన విధులు కావు?

అ) పౌరసేవల నియామకం, పదోన్నతి, నియంత్రణ మొదలగువాటికి సంబంధించి ప్రభుత్వానికి సలహా ఇవ్వడం.

ఆ) పౌర విధుల సిబ్బంది సంక్షేమం, హక్కులను కాపాడుట.

ఇ) పౌర సేవల సిబ్బంది సమస్యలను తీర్చుట

ఈ) రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది నియామక సంఘము యొక్క పనితీరును పర్యవేక్షించుట.

8. భారతదేశంలో క్రొత్త అఖిల భారత సేవలను ఎలా ప్రారంభించవచ్చు?

అ) రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా

ఆ) UPSC సలహాతో కేంద్ర ప్రభుత్వం ద్వారా

ఇ) పార్లమెంట్ ద్వారా

ఈ) కేంద్ర మంత్రి మండలి సలహాపై రాష్ట్రపతిచే

9. ఎవరి విచారణ ఆధారంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిని క్రమశిక్షణ చర్యల క్రింద తొలగించవచ్చును?

అ) రాష్ట్రపతిచే నియమించిన కమీటీ ద్వారా

ఆ) సుప్రీంకోర్టు

ఇ) రాష్ట్ర హైకోర్టు

ఈ) రాష్ట్ర గవర్నరు నియమించిన కమిటీ ద్వారా

10. భారతదేశ ఆకస్మిక నిధి నుండి అయ్యే ఖర్చులు.

అ) ఇతర ఆర్థిక నివేదికల నుండి వచ్చు పొదుపులను మార్చుట ద్వారా సర్దుబాటు చేయుట

ఆ) పార్లమెంట్ ద్వారా ఇచ్చు అదనపు మరియు ఉపనిధులను మార్చుట ద్వారా

ఇ) నిధి పూర్తిగా తీరువరకు మార్చబడదు.

ఈ) వివిధ రాష్ట్రాలు యిచ్చు భాగస్వామ్యం ద్వారా పొందబడుతుంది.

11. క్రింది వాటిలో ఏది కేంద్ర బడ్జెట్టుతో సంబంధం కలిగియుంది?

అ) తాత్కాలిక శాసన బిల్లు మరియు కేటాయింపుల శాసన బిల్లు

ఆ) నిధి బిల్లు మరియు కేటాయింపుల బిల్లు

ఇ) ఆర్థిక శాసన బిల్లు మరియు కేటాయింపుల శాసన బిల్లు

ఈ) ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నుల బిల్లు

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 129 11-03-2023 12:57:14

12. రాజ్యాంగము ప్రకారం, కేంద్ర ప్రభుత్వము వివిధ రకాల పన్నులను వసూలు చేస్తుంది. దానిని రాష్ట్ర ప్రభుత్వాలకు పంచుతుంది. పన్నులలో రాష్ట్రాల వాటాను నిర్ణయించే రాజ్యాంగ అధికారాన్ని క్రింది వాటిలో ఏది కలిగియుంది?

అ) కేంద్ర ఆర్థిక మంత్రి

ఆ) ఆర్థిక కమిషన్

ఇ) ప్రణాళిక కమిషన్

ఈ) కేంద్ర మంత్రి వర్గము రాష్ట్రపతిని సంప్రదించును.

13. పార్లమెంటు నిలువలోనున్న పనులను కొనసాగించడానికి బడ్జెట్‌ను ఆమోదించడాన్ని ఇలా పిలుస్తారు?

అ) వోట్ ఆన్ అకౌంట్ ఆ) టోకన్ గ్రాంట్

ఇ) సప్లిమెంటరీ గ్రాంట్ ఈ) వోట్ ఆన్ క్రెడిట్

14. పార్లమెంట్ అనేక పద్ధతుల ద్వారా నిధిపై నియంత్రణను కలిగియుంటుంది. వాటిలో ఏది తప్పుగా జాబితా చేయబడింది?

అ) కేంద్ర ఆర్థిక నివేదికను తయారుచేసి సమర్పించును

ఆ) పన్నులు విధించి వసూలు చేయును.

ఇ) భారత ఉమ్మడి నిధి నుండి ఖర్చు చేయడానికి అనుమతిస్తుంది.

15. భారత పార్లమెంటు సాధారణంగా మూడుసార్లు సమావేశాలను నిర్వహిస్తుంది. క్రింది వాటిలో ఏ సమావేశం తప్పుగా జాబితా చేయబడింది?

అ) బడ్జెట్ సమావేశాలు ఆ) వర్షాకాల సమావేశాలు

ఇ) వసంత కాల సమావేశాలు ఈ) శీతాకాల సమావేశాలు

16. రాజ్యసభ కంటే లోక్ సభ గొప్పది. ఎందుకంటే

అ) లోక్ సభ ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డ వ్యవస్థ

ఆ) మంత్రిత్వ మండలి లోక్ సభకు కట్టుబడి వుంటుంది.

ఇ) లోక్ సభ ఆర్థిక నివేదికను నియంత్రిస్తుంది.

ఈ) పైన పేర్కొన్న అన్ని కారణాలు.

17. రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు ఉమ్మడి నియామక కమిషన్

అ) ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పాటు చేయలేము.

ఆ) లోక్ సభ ద్వారా మాత్రమే ఏర్పాటు చేయనగును.

ఇ) సంబంధించిన రాష్ట్రశాసన సభల ఆమోదం పొంది పార్లమెంట్ ద్వారా ఏర్పాటు చేయవచ్చు.

ఈ) సంబంధించిన రాష్ట్ర PSC అధ్యక్షుని సలహాపై రాష్ట్రపతిచే ఏర్పాటు చేయవచ్చు

18. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కంటే ముందుగా ఉన్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎప్పుడు స్థాపించబడింది?

అ) 1926 ఆ) 1938

ఇ) 1947 ఈ) 1950

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 130 11-03-2023 12:57:14

II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తముగా జవాబులివ్వండి.

1. ప్రజా పరిపాలనను నిర్వచించండి.
2. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ – నిర్వచించండి.
3. సిబ్బంది నిర్వహణ అంటే ఏమిటి?
4. భారత పరిపాలనా సేవ (IAS) నిర్వచించండి.
5. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ – లఘు టీకా వ్రాయండి.
6. సిబ్బంది నియామక కమిషన్ (SSC) – లఘు టీకా వ్రాయండి?
7. ఆర్థిక నిర్వహణ గురించి క్లుప్తంగా వివరించండి.

III. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులివ్వండి.

1. స్వతంత్ర్య రెగ్యులేటరీ కమీషన్ గురించి వివరించండి.
2. వస్తు, సేవల పన్ను అంటే ఏమిటి?
3. సంప్రదాయేతర కమ్యూనికేషన్ అంటే ఏమిటి?
4. అఖిల భారత సేవల నియామకం కోసం ఉపయోగించు రెండు పద్ధతుల గురించి వ్రాయండి.

IV. క్రింది ప్రశ్నలకు విపులముగా జవాబులివ్వండి.

1. రాష్ట్ర సిబ్బంది ఎంపిక కమిటీ విధుల గురించి ఒక వ్యాసము వ్రాయండి.
2. సిబ్బంది ఎంపిక కమిటీ (SSC) విధుల గురించి వ్రాయండి.
3. ఆర్థిక నిర్వహణ యొక్క లక్ష్యాలను వివరించండి.

పరిశీలనా గ్రంథాలు

- Ramesh K Arora, Rajini Goel,- Indian Public Administration Wishwa Prakashan Publications, January 2010.
- Laxmikanth M, Public Administration, Tata McGrawhill's Publications, 2011.
- Shriram Maheshwari, Indian Administration: An Historical Account, Published by Jawahar (1994).

అంతర్జాల సంధానాలు

- https://upsc.gov.in/
- https://cabsec.gov.in/
- https://www.pmindia.gov.in/en/prime-ministers-office/

12th_Political_Science_Telugu_Medium_Unit_6.indd 131 11-03-2023 12:57:14

అధ్యాయము 7

భారతదేశ నిర్మాణం – సవాళ్ళు



అభ్యసన లక్ష్యాలు

- స్వాతంత్ర్యమునకు ముందునుండి స్వాతంత్ర్యమునకు తర్వాత వరకు భారతదేశ రాచరిక ప్రభుత్వాల పుట్టుక మరియు పతనము గురించి తెలుసుకొనుట.
- నిర్వాహక మరియు రాజకీయ విభాగాలను ఏకీకృతం చేయుట, రాచరిక ప్రభుత్వాలు భారతదేశంలో విలీనం కావలసిన ఆవశ్యకతను గురించి తెలుసుకొనుట.
- భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోరిక మరియు భారత ప్రభుత్వం యొక్క భీతికి గల కారణాలను పోల్చుట.
- భాషా ప్రయుక్త రాష్ట్రముల పునర్‌వ్యవస్థీకరణ, సంస్థాన రాజ్యాలు విలీనం ఫలితంగా భారతదేశములో ఏర్పడిన ప్రభావవంతమైన మార్పులను గురించి చర్చించుట.
- రాష్ట్రములను పునర్‌వ్యవస్థీకరణ చేయు ఉద్దేశముతో ప్రభుత్వము నియమించిన కమిషన్‌లు, పార్లమెంటు రూపొందించిన చట్టముల గురించి విశ్లేషణ చేయుట.
- దేశ నిర్మాణములో ఎదురైన సామాజిక, ఆర్థిక, రాజకీయ, భాష మరియు పరిపాలనా సవాళ్ళను అర్థం చేసుకొనుట.
- భాష, జాతి మరియు రాజకీయ స్వయం ప్రతిపత్తి వంటి అంశాలు బలమైన పునాది వేయడం కారణముగా తమిళనాడు రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన వివిధ ప్రభావాంశాల గురించి వివరముగా తెలుసుకోవడం.

7.1 రాచరిక ప్రభుత్వాల విలీనము (Integration of Princely States)

భారతదేశములో రాచరిక ప్రభుత్వాల పుట్టుక (Emergence of Princely States in India)

ఒక పెద్ద మాగాణ ప్రాంతములోని చిన్న రాజకీయ వ్యవస్థ సంస్థాన రాజ్యాలు (రాచరిక ప్రభుత్వము) అనబడును. అది పెద్దరాజుల పాలనలో ప్రత్యక్షముగా లేదా ఉపకూటమిగానో పాలన చేయుట అగును. ఈ చిన్న పరిపాలనా ప్రాంతము రాజకీయ, సాంస్కృతిక, భాష మరియు భౌగోళిక నిర్మాణంపై ఆధారపడి ఉంటుంది. క్రీ.శ 200లో మధ్య ఆసియా భూభాగం నుండి పశ్చిమ మరియు మధ్య భారత ఉపఖండానికి వలస వచ్చిన రాజపుత్రులచే రాచరిక ప్రభుత్వాలు ప్రారంభించబడినవి. రాజ్‌పుత్ అనగా రాజుల యొక్క పుత్రులు అని అర్థము. కావున, భారతదేశములో సంస్థాన రాజ్యాలు మొఘలులు మరియు ఆంగ్లేయుల వలసలకు మునుపే ఏర్పరచబడినవి. రాజపుత్రులేగాక నవాబులు మరియు నిజాములచే మైసూర్, తిరువాంకూర్ మరియు పుదుకోట్టై వంటి ప్రాంతములు రాచరిక రాజ వంశములచే పరిపాలన చేయబడినవి. ఇలాంటి రాచరిక రాజ్యాలు బ్రీటీష్ భారతదేశంలో సంస్థాన రాజ్యాలు అని పిలువబడినవి. ఈ రకమైన ప్రభుత్వములు బ్రిటన్ పాలనకు లోబడినవి అనుదానిని తెలుపడానికే సంస్థాన రాజ్యాలు అను పదము కావాలనే వాడబడినది.

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 132 11-03-2023 12:59:42

సంస్థాన రాజ్యాలను వీలీనము చేయుటకైన ప్రయత్నములు

ముందుగానే చెప్పినట్లు ముక్కలు ముక్కలుగాయుండిన సంస్థాన రాజ్యాలను విలీనము చేయాలనెడి భావన స్వాతంత్ర్యమునకు ముందునుండే ముఖ్యంగా పశ్చిమదేశాల వలస పాలనకు ముందునుండి సుదీర్ఘ చరిత్రను కలిగియుంది. మగధ సామ్రాజ్య కాలములో బింబిసారుడు మరియు అజాత శత్రువు, మౌర్యుల కాలంలో అశోకుడు మరియు చంద్రగుప్తుడు, అతని కుమారుడు సముద్రగుప్తుడు మొదలగువారిచే సామంత రాజ్యాలు, తమ సామ్రాజ్యములో కలుపుకొనబడి ఏకచత్రాధిత్యంలోనికే తేబడినవి. అయితే, చక్రవర్తులు రాజులకు మధ్య అధికార పోటీ, అసూయ మరియు ద్వేషం కారణంగా అరబ్బులు మరియు పారశీకుల దండయాత్రలకు అవకాశమిచ్చింది. ఉత్తర భారతదేశమంతయూ మొఘలాయ సామ్రాజ్యము తన ఆధిక్యాన్ని సుస్థిరము చేసుకొన్నది.

బ్రిటీష్ పాలనలో సంస్థాన రాజ్యాలు

అ) తుపాకీ గౌరవ వందన పద్ధతి

ఈ పద్ధతి ఐరోపావారి వలస పాలనలో ఆంగ్లేయులు, పోర్చుగీసులు మరియు ఫ్రెంచి వారిచే అనుసరించబడినది. మొదట తమ వ్యాపార ప్రాంతములలోనూ, తర్వాత ఇతర ప్రాంతములలోనూ ఆ ప్రాంతము తమ ఆధీనంలోకి తేబడినది అనుటకు గుర్తుగా దీనిని వాడారు. ముఖ్యంగా ఈ మూడు వలస ప్రభుత్వాలలో బ్రిటీష్ ప్రభుత్వము చాలా రాచరిక రాజ్యాలపై తన ఆధిపత్యం ప్రకటించెను. స్వాతంత్ర్యమునకు మునుపు భారతదేశంలో 565 రాచరిక రాజ్యములు ఉండినవి. ఈ తుపాకీ వందన పద్ధతి బ్రిటీష్ ఈస్టిండియా ఆధీనంలోని సంస్థాన రాజ్యాల హోదాను సూచించును. ఈ రాజ్యములు రెండు రకములు. ఒకటి తుపాకీ గౌరవ వందన హక్కు పొందిన సంస్థాన రాజ్యాలు, మరొకటి తుపాకీ గౌరవ వందన హక్కు లేని సంస్థాన రాజ్యాలు.

అ) తుపాకీ గౌరవ వందనము పొందిన రాజ్యాలు

బ్రిటీష్ తూర్పు ఇండియా కంపెనీ ద్వారా తుపాకీ గౌరవ వందన హక్కు ఇవ్వబడిన రాచరిక రాజ్యాల సంఖ్య సుమారు 117 నుండి 120 వరకు ఉండవచ్చును. ఈ ప్రభుత్వాల నాయకులు, పాలకులు లేదా యువరాజులు ఆ గౌరవానికి తగినవారుగా యుండిరి. తుపాకీ గుండ్ల సంఖ్య ఆధారంగా పాలకుల గౌరవము, హోదాను తెలుసుకోవచ్చును. అధిక గౌరవం కలిగిన రాచరిక రాజులకు 21 తుపాకీ గుండ్లు, తక్కువ గౌరవం కలిగిన రాచరిక రాజులకు 9 గుండ్లు కాల్చు గౌరవ వందనం చేయుచుండిరి. 21 తుపాకీ గుండ్లు గౌరవ వందనము పొందిన రాచరిక రాజులు:

- గౌరవనీయులు గ్వాలియర్ మహారాజు సింధియా
- గౌరవనీయులు బరోడా మహారాజు గైక్వార్
- గౌరవనీయులు జమ్ము మరియు కాశ్మీర్ మహారాజు
- గౌరవనీయులు మైసూర్ మహారాజు
- గౌరవనీయులు హైదరాబాద్ నిజాం మరియు బిరార్ నిజాములు

కొందరు రాచరిక రాజులు 9 గుండ్లు గౌరవ వందన హక్కును పొందియుండిరి.

- సచిన్ నవాబ్
- పాట్నా మహారాజు
- వాద్వాన్ మహారాజు
- లాహోర్ నవాబు

ఇ) తుపాకీ గౌరవ వందనము పొందని రాచరిక రాజ్యాలు

565 సంస్థాన రాజ్యాలలో 117 నుండి 120 వరకు మాత్రమే తుపాకి గౌరవ వందన హక్కును పొందియుండినవి. ఇతర సంస్థాన రాజ్యాలు బ్రిటీష్ ప్రభుత్వమునకు లోబడి ఉండిననూ, తుపాకీ గౌరవ వందన హక్కు పొందలేదు. దీనికి పలు కారణాలు కలవు. అవి :

అ) కొన్ని సంస్థాన రాజ్యాలు ఈ పద్ధతిని ఒప్పుకోలేదు.

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 133 11-03-2023 12:59:42

ఆ) కొన్ని సంస్థాన రాజ్యాలు ఈ పద్ధతిని తమకైన అమర్యాదగా తలిచారు.

ఇ) కొన్ని సంస్థాన రాజ్యాల పాలన మారింది. అయితే పాలకులు, తమ రాచరిక అర్హతలను, ఫించన్‌లను ఉపయోగించుకొనిరి.

భారతదేశములో సంస్థాన రాజ్యాలు

స్వాతంత్ర్యమునకు మునుపు పలు సంస్థాన రాజ్యాలు బ్రిటీష్ ప్రభుత్వ సహకారంతో కొనసాగాయి. బ్రిటీష్ ప్రభుత్వమునకు లోబడి సంస్థాన రాజ్యాలుగా కొనసాగినందున, ఇంతవరకు అనుభవించిన ప్రయోజనాలను కోల్పోవడానికి ఇష్టములేక సంస్థాన రాజ్యాలు విలీనమునకు ఒప్పుకొనలేదు. పలు రాజులు స్వాతంత్ర్యమునకు పిదప స్వయంప్రతిపత్తితో కూడిన స్వతంత్ర్య రాజ్యాలను ఏర్పరచుకొనే అవకాశము కొరకు వేచియుండిరి. సంస్థాన రాజ్యాల విలీనము అనునది సంస్థాన రాజ్యాలు మరియు ప్రావిన్స్‌లను లేకుండాచేసి బ్రిటీష్ వలస పాలనను అంతమొందించుటయే లక్ష్యముగా చేసుకొని యుండినది. రాజకీయము, దౌత్యచర్యలు మరియు హింస మొదలగువాటి మధ్య సంస్థాన రాజ్యాల విలీన చర్యలు 1947లో ప్రారంభమయ్యాయి.

రాచరిక రాజ్యాల విలీనం



12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 134 11-03-2023 12:59:42

బ్రిటన్ యొక్క ఆనాటి ప్రధాని క్లెమెంట్ అట్లీ ఉమ్మడి సభలో మార్చ్ 15, 1946న ఉపన్యసించునపుడు భారతదేశ స్వాతంత్ర్యమునకు సమ్మతించారు. అప్పుడు స్వాతంత్ర్య పోరాటాన్ని, దాని కొరకు ప్రాణత్యాగము చేసిన వారిని గుర్తుచేశారు మరియు "క్రొత్త భారతదేశములో దాని బహుళ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుటలో ఏర్పడు పలు రకముల సమస్యల గూర్చి తెలుసును. అయితే, ఇలాంటి అడ్డంకులను భారతీయులు ఎదుర్కొని విజయం సాధించాలి. అల్పసంఖ్యాకుల హక్కులను గూర్చి ఆలోచించాలి. వారు భయపడకుండా జీవించే పరిస్థితిని కల్పించాలి" అని అన్నారు.

అయినప్పటికీ దేశనిర్మాణ కార్యకలాపాలు, సంస్థాన రాజ్యాల విలీన చర్యలు ఏప్రిల్ 1947లో ప్రారంభమయ్యింది. దేశ నిర్మాణ సమయంలో మతపరమైన అల్లర్లు, జాతీయ విభజన, శరణార్థుల సమస్య మొదలగు సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉపప్రధానిగా, హోంమంత్రిగా ప్రమాణ స్వీకారము చేయగానే, 565 సంస్థాన రాజ్యాల విలీన చర్యలు ప్రారంభమయ్యింది. ముగ్గురు బ్రిటీష్ వైశ్రాయ్‌లతో పని చేసిన వి.పి.మేనన్ పటేల్ యొక్క కార్యదర్శిగా బాధ్యత వహించి దానికైన క్షేత్రస్థాయి చర్యలను చేపట్టారు.

పటేల్, వి.పి.మేనన్ రాచరిక రాజులతో చర్చించి భారత రాజ్యాంగ సభలో కలిసేటట్లు చేశారు. రాచరిక రాజుల ఆస్తులు, వస్తువులు జప్తుచేయబడవని వాగ్దానము చేశారు. కావున, పలు రాచరిక ప్రభుత్వాలు భారతదేశంలో విలీనమవడానికి ఒప్పుకున్నాయి. జునాగఢ్, కాశ్మీర్ మరియు హైదరాబాద్ సంస్థాన రాజులు స్వతంత్ర్యంగా ఉండాలని కోరుకున్నారు.

కృత్యము

క్రింది నాయకులను గుర్తించి మన దేశానికి వారు అందించిన సేవలను గూర్చి మీ స్నేహితులతో చర్చించుము.



12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 135 11-03-2023 12:59:42

జునాగఢ్

జునాగఢ్ నవాబు మరియు అతని దివాన్ షానవాస్ భుట్టో (పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు జుల్ఫీకర్ అలీ భుట్టో యొక్క తండ్రి) విలీనమును అంగీకరించలేదు. జునాగఢ్ చుట్టూయున్న ఇతర మూడు రాజ్యాలు భారతదేశములో విలీనమగుటకు ఒప్పుకొనిరి. నాల్గవ వైపు అరేబియా సముద్రము ఉండెను. ఆ ప్రాంత ప్రజలలో చాలామంది ముస్లీమేతరులు. అయినప్పటికీ దివాన్, భుట్టో ఆగష్టు 15, 1947న పాకిస్థాన్‌తో జునాగఢ్‌ను కలిపేసారు. దీనిని ఖండించి సామాన్య ప్రజలు పోరాటాలు చేశారు. జునాగఢ్ భారతదేశములో విలీనమవ్వాలని కోరారు. దివాన్ షానవాస్ తన కుటుంబం మరియు ప్రభుత్వ ఖజానాతో సహా పాకిస్తాన్ యొక్క ఆనాటి రాజధాని కరాచీకి తప్పించుకొని వెళ్ళిపోయాడు. దీర్ఘపోరాటానికి పిదప జునాగఢ్ భారతదేశంతో కలిసింది. (విలీనమయ్యింది)

హైదరాబాద్

నిజాం నేతృత్వంలోని హైదరాబాద్ ముస్లీమేతరులు ఎక్కువగాయుండిన మరొక సంస్థాన రాజ్యము. నిజాం స్వతంత్ర ప్రతిపత్తి (సార్వభౌమ) హక్కును ఎదురుచూశారు. మౌంట్ బ్యాటన్ "డొమినియన్" అంతస్థును ఇవ్వడానికి నిరాకరించారు. డొమినియన్ అంటే బ్రిటీష్ కామన్‌వెల్త్ సమాఖ్యలో స్వయం ప్రతిపత్తి (సార్వభౌమ) హోదాను సూచించును. నిజానికి హైదరాబాదు నిజాం ఖాసిం-రజ్వీ అనబడు ముస్లిం మత నాయకుని చేతిలో కీలుబొమ్మగా ఉండెను. సాయుధ సంస్థయైన ఇతేహద్ – ఉల్ – ముసల్‌మాన్ అను సంస్థ యొక్క నాయకుడుగా రజ్వి యుండిరి. ఈ సంస్థసభ్యులు "రజాకార్లు" అని పిలువబడిరి. 1943లో కమ్యూనిస్ట్ పార్టీపై యుండిన నిషేధాన్ని నిజాము తొలగించారు. రజాకార్లు, కమ్యూనిస్టులు కలసి చేసిన పోరాట కార్యక్రమాలు హింసాత్మకంగా ముగిసాయి. రైలు బండ్లపై దాడిచేశారు. దీని తర్వాత సెప్టంబరు 1948లో భారతీయ సైన్యం హైదరాబాద్‌లోకి చొరబడి అల్లర్లను అణచివేసింది. భారతదేశంలో విలీనమవుతామని నిజాం ప్రకటించారు. నిజాంకు అపార సంపద మరియు సౌకర్యాలు సమకూర్చబడెను.


సర్దార్ పటేల్‌తో నిజాం

తెలంగాణాలో భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు తిరుగుబాటు చేశారు. దీని ఫలితంగా వినోభాభావే భూదాన ఉద్యమాన్ని ప్రారంభించెను. 'భూదాన్' అనగా అమితమైన భూములున్నవారు భూమిని దానంగా ఇచ్చుట. మహాత్మాగాంధీ శిష్యుడైన వినోభాభావే ఈ ఉద్యమాన్ని ప్రారంభించి, చాలా భూములను భూమిలేని రైతులకు ఇచ్చారు.

జోధ్‌పూర్

జోధ్‌పూర్ ప్రభుత్వము మొదట భారతదేశంలో విలీనమగుటకు సిద్ధంగా యుండినది. అయితే, మహారాజ హన్వంత్ సింగ్ ప్రభుత్వము ఏర్పడ్డాక పాకిస్థాన్‌తో విలీనమగుటకు నిర్ణయించింది. పాకిస్తాన్ తరపున కరాచి ఓడరేవును స్వతంత్ర్యంగా ఉపయోగించుకొనుటకు, ఆయుధములను ఉత్పత్తి చేసుకొనుటకు మరియు దిగుమతి చేసుకొనుటకు హన్వంత్ సింగ్‌కు హక్కు ఇచ్చునట్లుగా మహమ్మద్ అలీ జిన్నా ప్రకటించారు. దీనిని తెలుసుకున్న పటేల్ మహారాజ హన్వంత్ సింగ్‌కు ప్రత్యేక రాయితీలు ఇచ్చునట్లు ప్రకటించారు. ఆ రాయితీల ప్రకారము ఆయుధములను దిగుమతి చేసుకొనుటకు, జోధ్‌పూర్ – కతియవార్ మధ్య రైలు రవాణా ఏర్పరచుటకు, కరువుకాలంలో రైతులకు ఆహార ధాన్యములను వినియోగించుకొనుటకు హక్కులు ఇస్తున్నట్లు ప్రకటించారు. హిందువులను ఎక్కువ సంఖ్యలో కలిగియున్న జోధ్‌పూర్‌ను పాకిస్తాన్‌లో విలీనము చేస్తే, మత కలహాలు ఏర్పడుతాయనే భయం

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 136 11-03-2023 12:59:42

కారణంగా భారతదేశములో విలీనము కావడానికి సమ్మతించింది.

కాశ్మీర్


హైదరాబాద్ నిజాం సైనిక బలగం

స్వాతంత్రమునకు తర్వాత హిందూ రాజు మహారాజ హరిసింగ్ పాలించిన కాశ్మీర్ మాత్రమే సంస్థాన రాజ్యంగా యుండినది. కాశ్మీర్‌లో అధిక సంఖ్యాకులు ముస్లీములు యుండిన కారణంగా ఆ భాగము, తమదేశంతో విలీనమగునని పాకిస్తాన్ తలచెను. ఆగష్టు 15, 1947న మహారాజా హరిసింగ్ పాకిస్తాన్‌లోనికి ప్రజలు స్థిరపడేందుకు, వస్తువులను తీసుకెళ్ళడానికి నిరంతరం అనుమతించాలనెడి ఒప్పందాన్ని ప్రతిపాదించెను. దీనిని భారతదేశం వ్యతిరేకించినప్పటికీ, పాకిస్తాన్ అలక్ష్యం చేసింది. కాశ్మీర్ వ్యవహారములో పాకిస్తాన్ నిరంతరము నిబంధనలను ఉల్లంఘించెను. ఇందువలన ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.


లార్డ్ మౌంట్‌బాటన్

మహారాజ హరిసింగ్ భారతదేశం వద్ద సైన్య సహాయం కోరారు. దీనిని తెలుసుకొన్న మౌంట్‌బాటన్ ప్రభువు అంతర్జాతీయ చట్టాల ప్రకారము భారతసైన్యాన్ని పంపడానికి భారతదేశము, కాశ్మీర్ మహారాజు భద్రతా ఒప్పందం చేసుకోవాలని సూచించారు. దీని ప్రకారము 1947 అక్టోబరు 26న హరిసింగ్ ఒప్పందం చేసుకున్నారు. దానికి మరుసటి రోజు 1947 అక్టోబర్ 27న భారతసైన్యంను కాశ్మీర్‌కు పంపి శాంతిని పునరుద్దరించారు.

7.2 భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ (Linguistic Reorganisation of the State)

స్వాతంత్ర్యమునకు మునుపు

స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రజలను సమీకరించడంలో భాషా భావం ముఖ్యమైన పాత్ర పోషించింది. కావున, స్వాతంత్ర్యమునకు తరువాత దేశ నిర్మాణంలో భాషా ప్రాతిపదిక రాష్ట్రాలు ఏర్పరచుట తప్పనిసరియని తలచి అమలు చేశారు. అన్నీబీసెంట్ హోంరూల్ ఉద్యమం ప్రారంభించినపుడే అందులో దక్షిణ భారతదేశం యొక్క భాగస్వామ్యం ఎక్కువగా యుండినది. భాషా ప్రాతిపదికన పునర్‌వ్యవస్థీకరణ అనునది 1917లో కాంగ్రెస్ పార్టీచే ప్రారంభించబడినది. 1920లో రాష్ట్రములు భాషాప్రాతిపదికన ఉండాలని ప్రణాళిక వేశారు. పరిపాలనకు మరియు ప్రాథమిక విద్యకు స్థానిక భాషల అవశ్యకతను అప్పుడే గుర్తించారు.

చాలా రాష్ట్రాల నాయకులు భాషాప్రయుక్త రాష్ట్రాలను కోరారు. ముఖ్యంగా ఆనాటి మద్రాసు ప్రావిన్స్‌లో తెలుగు ప్రజలు నివసించెడి ప్రాంతాలను కలిపి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత కాంగ్రెస్ నాయకులు కోరారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోరికలను గుర్తించి భాషాప్రయుక్త రాష్ట్రములను పునర్‌వ్యవస్థీకరించు కార్యక్రమము 1927లో ప్రారంభమైంది. 1895లో ఒరిస్సా నుండి బిహార్‌ను విడదీయాలని పోరాటము ప్రారంభమైనది. సుదీర్ఘ పోరాటమునకు తరువాత ఒరిస్సా ప్రావిన్స్ నుండి బిహార్‌ను విభజించారు. కనుక స్వాతంత్ర్యమునకు మునుపు 1936వ సంవత్సరము భాష ఆధారముగా ఒరిస్సా రాష్ట్రము ఏర్పరచబడినది. ఇదియే భాష ఆధారముగా విభజించబడిన మొదటి రాష్ట్రమగును. లోకమాన్య బాలగంగాధర తిలక్, అనిబీసెంట్ మరియు మహాత్మాగాంధీ మొదలగువారు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు ప్రకటించారు.


అనిబీసెంట్


మహాత్మగాంధీ


బాలగంగాధర్ తిలక్

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 137 11-03-2023 12:59:43

స్వాతంత్ర్య సమయంలో

భారతదేశం స్వాతంత్ర్యము పొందిన సమయంలో భాష ఆధారంగా రాష్ట్రములు ఏర్పడితే మత సమస్యలాగా ఇవి కూడా ఉద్రిక్తతలను ఏర్పరచునేమోయని కాంగ్రెసు భయపడింది. అంతిమంగా 1948వ సంవత్సరము రాజ్యాంగ సభలో భాష ఆధారిత ప్రావిన్స్ కమిషన్ (Linguistic Province Commission) ఏర్పాటుచేసి, న్యాయమూర్తి ఎస్.కె.థర్ నేతృత్వంలో భాష ఆధారిత ప్రావిన్స్ ఏర్పాటు గూర్చి అంచనా చేయబడింది. ఈ కమిషన్ "థర్" కమిషన్ అని పిలువబడినది. కానీ, జాతీయ ఐక్యత మరియు పరిపాలన సమస్యల కారణంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు "థర్ కమిషన్" ఒప్పుకోలేదు.

అయితే, ఈ నిర్ణయాన్ని భారత ప్రజలు అంగీకరించలేదు. ముఖ్యంగా ప్రత్యేకమైన భాషా గుర్తింపు ఉన్న రాష్ట్రాలు దీనిని ఇష్టపడలేదు. దీని కారణంగా 1948వ సంవత్సరము జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ మరియు తదనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులైన పట్టాభి సీతారామయ్య మొదలగువారిని కలిగిన JVP కమిటీని ఏర్పాటు చేసి, భాష ప్రయుక్త రాష్ట్రాల కోరికను గూర్చి పరిశీలించుటకు అవకాశం కల్పించబడెను.

JVP కమిటి

ప్రారంభంలో ఈ కమిటీ భాష ఆధారిత రాష్ట్రాల ఏర్పాటును మొండిగా వ్యతిరేకించింది. దీనికి ఐక్యత మరియు అభివృద్ధిని కారణంగా చూపింది. అయితే, ప్రజల నిరసనలు, ప్రదర్శనలు, ప్రతిఘటనలు 1960 సం॥ వరకు కొనసాగింది. కనుక ఈ కమిటీ సామాన్య ప్రజల కోరికలకు కట్టుబడి భాష ఆధారిత రాష్ట్రములు ఏర్పాటు చేయడాన్ని సమర్థిస్తూ నివేదికను రూపొందించింది.

మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రము:

స్వతంత్ర భారతదేశములో మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రముగా ఆంధ్రప్రదేశ్, తెలుగు భాషను మాట్లాడు ప్రజల అభీష్టానికి తగ్గట్లు ఏర్పరచబడింది. ఆంధ్రరాష్ట్ర



ఏర్పాటు కొరకు పొట్టి శ్రీరాములుగారు ఆమరణ నిరాహారదీక్ష చేశారు. (19-10-1952 నుండి 15-12-1952) నిరాహార దీక్ష యొక్క 58వ రోజున తుది శ్వాస విడిచారు. దీని తర్వాత పోరాటము చాలా తీవ్రమయ్యింది. తెలుగు మాట్లాడు ప్రజల పోరాటానికి తలొగ్గిన జవహర్‌లాల్ నెహ్రూ హైదరాబాద్, ఆంధ్ర ప్రాంతాలను కలిపి 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ప్రకటించారు.

రాష్ట్ర పునర్‌వ్యవస్థీకరణ కమిషన్

భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం దేశమంతా అల్లర్లు, వ్యతిరేక ప్రదర్శనలు జరిగిన కారణంగా ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ భాషా ప్రయుక్త రాష్ట్రాల కోరికలను పరిశీలించడానికి, ఫసల్ అలీ అధ్యక్షుడుగా కున్‌జ్రు (Kunzru) మరియు ఫణిక్కర్ (K.M. Panikkar) సభ్యులుగా కలిగిన ఒక కమిటీని ఏర్పరచారు. ఈ కమిటీ తన నివేదికను 22.10.1953న సమర్పించింది. ఈ కమిటీ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాలుగు అంశాలను నిర్ణయించింది. దీనికైన ప్రతిపాదనలు 1955 సెప్టంబరున సమర్పించింది.

1. భాష మరియు సాంస్కృతిక సారూప్యత

ఒక రాష్ట్రంలో ఒకే భాష మాట్లాడే ప్రజలు ఉంటే, ప్రత్యేక రాష్ట్ర కోరికను తిరస్కరించవచ్చును. ఎందుకంటే ఒకటి కంటే ఎక్కువ భాషలు మాట్లాడే రాష్ట్రాలు ఎన్నో ఉన్నాయి. అలాగే పలు రాష్ట్రాల్లో ఒకే భాషను మాట్లాడే ప్రజలు ఉన్నారు. ఉదాహరణకు పలు ఉత్తర భారత రాష్ట్రాల్లో హిందీ భాషను మాట్లాడుచున్నారు.

2. నిధులు, ఆర్థిక మరియు పరిపాలనా ప్రతిఫలాలు:

నిధి, ఆర్థిక మరియు పరిపాలనా ప్రతిఫలాలు ఆయా ప్రాంతాల ప్రజలకు సమానముగా చేరుటను ధృవీకరించాలి. ఎందుకనగా భారత రాజ్యాంగ చట్టము సమాన హక్కులు మరియు అందరికీ సమాన అవకాశాలు అనే అంశానికి ప్రాధాన్యత ఇస్తుంది. భాష పరిపాలనకు తోడ్పడుతుందనెడి

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 138 11-03-2023 12:59:43

విషయాన్ని అంగీకరించాలి. అయినప్పటికీ ఇతర పరిపాలన, ఆర్థిక మరియు రాజకీయ అంశాలను విస్మరించి, భాషను మాత్రమే అనుసంధానించు అంశంగా తీసుకోరాదు.

3. దేశ ఐక్యత మరియు భద్రతల బలోపేతం మరియు సంరక్షణ

భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడితే ఒక నిర్దిష్ట విభాగానికి మాత్రమే సానుభూతి చూపే పరిస్థితి ఏర్పడుతుంది. అది మన జాతీయ మనోభావానికి, భిన్నత్వానికి వ్యతిరేఖమైనదనుటను ఒకే భాష మాట్లాడే ప్రజలు అర్థం చేసుకుంటేనే దేశభక్తిని బలంగా అభివృద్ధి చేయవచ్చు.

4. ఒక నిర్ణీత పాలన వ్యవస్థలో నివసించెడి ఒకే భాష మాట్లాడు లేదా పలు భాషలు మాట్లాడు ప్రజల సమాచార విద్య మరియు సాంస్కృతిక అవసరాలను పరిపూర్ణం చేయడానికి, ప్రజా సంక్షేమ ప్రణాళికలను సమర్థవంతంగా అమలుపరచడానికి అన్ని రాష్ట్రాలు మరియు దేశ మొత్తం జనాభాను పరిగణనలోనికి తీసుకోవాలి.

అంతిమంగా ఈ కమిషన్ 16 రాష్ట్రములు మరియు 3 కేంద్రపాలిత రాష్ట్రములుగా దేశాన్ని పునర్వ్యవస్థీకరించేందుకు ప్రతిపాదనలిచ్చింది. కేంద్ర ప్రభుత్వము కొద్ది మార్పులతో దీనిని అంగీకరించి, 1956లో రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టమును రచించింది. ఈ చట్టము పార్లమెంటు ఆమోదము పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వము 14 రాష్ట్రములు, 6 కేంద్రపాలిత ప్రాంతములు అను సంఖ్యలో రాష్ట్ర పునర్వ్యవస్థీకరణను నవంబర్ 1, 1956 నుండి అమలుపరచింది.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, బొంబాయి, జమ్ము కాశ్మీర్, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, మైసూర్, ఒడిసా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్ మొదలగునవి ఆ 14 రాష్ట్రములు. అండమాన్ & నికోబార్ ద్వీపములు, ఢిల్లీ, హిమాచలప్రదేశ్, లక్షదీవులు – మినికాయ్ – అమిందివి ద్వీపములు, మణిపూర్ మరియు త్రిపురా అనునవి 6 కేంద్ర పాలిత ప్రాంతములు.

తదుపరి ఏర్పడిన రాష్ట్రములు

1956కు తర్వాత కూడా భాషా ప్రయుక్త రాష్ట్రముల ఏర్పాటు కొనసాగింది. ముఖ్యంగా భాష ఆధారంగా మాత్రమే కాకుండా, ఇతర అంశములను పార్లమెంటు పరిశీలించి క్రొత్త రాష్ట్రములను ఏర్పాటు చేసింది. 1956కు తర్వాత ఏర్పడిన రాష్ట్రముల వివరాలు:

- బొంబాయి పునర్వ్యవస్థీకరణ చట్టము 1960 – గుజరాత్ రాష్ట్రము ఏర్పాటు.
- నాగాలాండ్ రాష్ట్ర చట్టము 1962 – నాగాలాండ్ రాష్ట్రము అస్సామ్ రాష్ట్రము నుండి విభజించబడినది.
- పంజాబ్ పునర్వ్యవస్థీకరణ చట్టము, 1966 – హర్యానా రాష్ట్రము ఏర్పాటు.
- క్రొత్త రాష్ట్రం హిమాచలప్రదేశ్ చట్టము 1970.
- ఈశాన్య రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టము 1971 – మణిపూర్, త్రిపుర, మేఘాలయా, మిజోరం రాష్ట్రముల ఏర్పాటు మరియు అరుణాచలప్రదేశ్ & మిజోరం మొదలగు కేంద్ర పాలిత ప్రాంతములు రూపొందించుట.
- క్రొత్త సిక్కిం రాష్ట్ర చట్టము 1975.
- ఆరుణాచల ప్రదేశ్ రాష్ట్ర చట్టము మరియు మిజోరం రాష్ట్ర చట్టము 1986: మిజోరం, అరుణాచలప్రదేశ్ రాష్ట్రములు రూపొందించుట.
- గోవా రాష్ట్ర చట్టము 1987
- పునర్వ్యవస్థీకరణ చట్టము, 2000: చత్తీస్‌ఘర్ రాష్ట్రము రూపొందించుట.
- పునర్వ్యవస్థీకరణ చట్టము 2000: ఉత్తరాఖాండ్ రాష్ట్రము రూపొందించుట.
- బీహార్ పునర్వ్యవస్థీకరణ చట్టము 2000: జార్ఖండ్ రాష్ట్రము రూపొందించుట.
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టము 2014: తెలంగాణ రాష్ట్రము రూపొందించుట.

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 139 11-03-2023 12:59:43

క్రొత్త రాష్ట్రములు రూపొందించుటలో సంస్కృతి, జాతి, మతము, భాష, కులం ప్రత్యేకమైన భౌగోళిక ఉనికి వంటి అనేక రూపాల్లో సమస్యలు తలెత్తుతాయి. కావున, ప్రత్యేక రాష్ట్ర డిమాండ్లు ప్రత్యేక గుర్తింపు వ్యక్తీకరణ, వనరుల వాడకంపై ఆధారపడి యుంటాయి.

కృత్యము

భాష కాకుండా ఇతర కారణాల ఆధారంగా రాష్ట్రాలను రూపొందించుటకు మీ ఆలోచనలను సమూహాల్లో చర్చించండి. అది జాతీయాభివృద్ధికి ఎలా తోడ్పడును? వివరించండి.

7.3 రాష్ట్రములపునర్‌వ్యవస్థీకరణకుతర్వాతభారతదేశము (India after Reorganisation)

1947 కు పిదప స్వతంత్ర భారతదేశము

బ్రిటన్ యొక్క వలస పాలన జరుగుచున్నపుడు ఇక్కడ సుమారు 600 పాలనా సంస్థలు సంస్థాన రాజ్యాలు అను పేరిట యుండినవి. భౌగోళిక నిర్మాణం, సంస్కృతి, మత హక్కుల ద్వారా ప్రజలు భారతదేశం లేదా పాకిస్తాన్‌లో స్థిరపడవచ్చుననే పరిస్థితి ఏర్పడినది. ఇలాంటి పరిస్థితుల్లో భూటాన్ లాంటి కొన్ని దేశాలు ఏర్పడినవి. ప్రస్తుతమున్న పాలనా వ్యవస్థ 1947కు 1950కు మధ్య రూపొందించబడినది. కొన్ని ప్రాంతములు అనగా మైసూర్, హైదరాబాద్, భోపాల్ మొదలగునవి బ్రిటీష్ ఇండియా కాలంలోని తమ ఎల్లలను మార్చకుండా దక్కించుకొన్నవి.

మత ఘర్షణలకు మధ్య స్వాతంత్ర్యమునకు పిదప భారతదేశము రెండు దేశాలను అనగా ఇండియా మరియు పాకిస్తాన్ అనే దేశాలు ఏర్పడుటను చూసింది. భారతస్వాతంత్ర్యము వలసపాలనకు ముగింపు పలికి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు దారి చూపింది. అవి చాలా వరకు భాష ఆధారంగా ఏర్పడినవి. భౌగోళిక నిర్మాణం, సంస్కృతి ఆధారముగా కొన్ని రాష్ట్రములు ఏర్పడినవి. ఈ విధముగా కొత్త భారతదేశము పునర్నిర్మించబడి పునర్‌వ్యవస్థీకరించబడింది. ఇందువలన ప్రభుత్వము మరియు పరిపాలన సులభతరం చేయబడింది. కొత్తగా పునర్నిర్మించిన భారతదేశం సాంస్కృతిక వైవిధ్యం, భాషలు మరియు గొప్ప వారసత్వాన్ని నిర్వహిస్తుంది. భారతదేశ ప్రజలలో ఐక్యతా భావం మరియు ఈ దేశం మనది అనే భావనను పెంపొందించే బాధ్యత భారతప్రభుత్వానికి ఉంది. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రజలను సమీకరించడంలో రాష్ట్ర/ప్రాంతీయ భాషలు శక్తివంతమైనవిగా యుండినవని కాంగ్రెస్ ఉద్యమం గుర్తించింది.

బ్రిటీష్ వలస పాలనలో భారతదేశ చిత్రపటము స్థానిక భాష, చరిత్ర మరియు సాంస్కృతిక వైవిధ్యమును పరిగణనలోకి తీసుకోకుండా ఏర్పరచబడియుండినది. ప్రస్తుతము రాష్ట్రములు స్థానిక ప్రభుత్వాలతో అనుసంధానము చేయబడింది. రాష్ట్రముల పునర్వ్యవస్థీకరణ అనునది రాష్ట్రముల స్వయం ప్రతిపత్తిని కాపాడుటతోబాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార సమతుల్యతను కొనసాగించుటకు తోడ్పడింది. అయినప్పటికీ చాలా భాషాపోరాటాలు జరిగిన ఫలితంగా రాష్ట్రప్రభుత్వాల కంటే కేంద్రప్రభుత్వము బలమైనదిగా యుండాల్సివచ్చింది. ఇందువలన దేశనిర్మాణ పనులు కొత్త సమస్యలను ఎదుర్కొనింది. రాష్ట్రములు ఎక్కువ అధికారములతో తమ భాష, జాతి, భూహద్దులు ఆధారంగా కలిగిన రాజకీయ స్వయం పరిపాలనను కోరుకున్నాయి.

జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్‌పటేల్ మొదలగు నాయకులు దేశ నిర్మాణానికి దారి చూపారు. దేశ విభజనకు పిదప వచ్చిన క్లిష్ట పరిస్థితులు వారికి చాలా బాధ కలిగించాయి. కావున, దేశము ఇంకనూ విభజించబడుటను వారు ఇష్టపడలేదు. ఎందుకనగా వారు ఇంకనూ ఐక్యత (ఏకత్వము) కలిగిన దేశాన్ని ఏర్పరచాలని కలగన్నారు. కావున భాష, జాతి, మతం ఆధారంగా ప్రజల మధ్య ఇంకా విభజన ఏర్పడుటను కోరుకోలేదు. గతకాల అనుభవాలను దృష్టిలోనుంచుకొని పునర్నిర్మాణ కార్యాలను సాగించారు. మునుపు వలస పాలనలో యుండిన ప్రాంతములు ఇపుడు ప్రత్యేకమైన

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 140 11-03-2023 12:59:43

సాంస్కృతిక గుర్తింపు, భాష, ఆర్థిక, భూనిర్మాణ వ్యవస్థ, రాజకీయ అభివృద్ధి, పరిపాలనా సౌకర్యము కలిగిన రాష్ట్రములుగా ఏర్పడియున్నవి.



సర్దార్ వల్లభాయ్‌పటేల్ మరియు జవహర్‌లాల్ నెహ్రూ

సవాళ్ళు – చర్చలు (Challenges and Negotiations)

పలు రాష్ట్రములు ఏర్పాటు చేసిన తర్వాత కూడా, కొన్ని ప్రత్యేక రాష్ట్ర కోరికలు నిలువలోయున్నవి. భారత రాజకీయ మరియు పరిపాలనా చరిత్ర రాష్ట్రముల, ప్రజాపాలనకు ప్రతినిధిత్వమిచ్చుటకు ముఖ్యత్వమిస్తుంది. రాజ్యాంగ శాసనము ప్రకారము రాజకీయ స్వయం ప్రతిపత్తి చట్టపరమైన హక్కును కలిగియున్నది.

క్రొత్తగా రాష్ట్రముల ఏర్పాటు తర్వాత వనరులను పంపిణీ చేయుట, ఆ వనరులను పొందుటకు హక్కులు సాధించుట మొగలగునవి ప్రాధాన్యత అంశాలుగా యుండినవి. పలు రాష్ట్రములు పెద్దవిగాను, కొన్ని రాష్ట్రములు చిన్నవిగాను యుండినవి. కొన్ని రాష్ట్రాలు పెద్దవైనా, చిన్నవైనా ఇతర రాష్ట్రాలతో పోల్చునపుడు ఎక్కువ బలంగా యుండినవి. అబివృద్ధి చెందిన రాష్ట్రములకు, అభివృద్ధి చెందని రాష్ట్రములకు మధ్య సమానత్వమును సాధించుటకు కేంద్ర ప్రభుత్వము పని చేయాల్సివచ్చింది. రాష్ట్రములకు పెట్టుబడి పెట్టడం, అభివృద్ధి ప్రణాళికలు, ఉపాధి మొదలగువాటిలో ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమస్థితిని దృఢపరచడం జరుగుతుంది. అయినప్పటికీ రాష్ట్రములు పలు పరిమాణాలలో యుండుట వలన పెద్ద రాష్ట్రములు వనరులను తమ ఆధీనంలో యుంచుకొనడానికి ప్రయత్నిస్తాయి. కావున, చిన్న రాష్ట్రాలు వనరులను పొందు హక్కును కోల్పోతాయని వాదించారు. ఇందువలన ద్వేషం, ఆర్థిక అసమతుల్యత, వనరులను ఉపయోగించుకొనుటలో ఒక పద్ధతి లేకపోవడం మొదలగు మనోభావాలు రాష్ట్రాల మధ్య ఏర్పడింది.

స్వాతంత్ర్యమునకు తరువాత నిర్ధిష్ట రాజకీయ కారణములచే సామాజిక సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక మరియు భాష ఆధారంగా దేశనిర్మాణ కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి. పునర్నిర్మాణ ఏర్పాట్లు భాష ఆధారంగా మాత్రము చేయబడలేదు. ఎందుకనగా ఇది జాతీయ ఐక్యతను పెంపొందించడానికి కృషి చేసింది. కొన్ని భాషలు ఇతర భాషల కంటే ప్రత్యేక స్థితిలో యుండినవి. ఇది ఇతర భాషలు మాట్లాడు ప్రజల మధ్య అజమాయిషి చేసే పరిస్థితి కూడా యుండినది. కనుక, రాష్ట్రనిర్మాణ కార్యక్రమాలకు భాషను ఆధారంగా తీసుకోవడం గురించి చర్చలు జరిగాయి.

జాతీయ గుర్తింపు మరియు భాష, సాంస్కృతిక గుర్తింపుల మధ్యయున్న స్థితి గురించి ఈ చర్చలు జరిగాయి. అస్సాములో 'బోడోలు', కర్ణాటకలోని 'కూర్గులు' దీనికి ఉదాహరణలు. ఒకే భాష మాట్లాడు రెండు రాష్ట్రాలు ప్రక్కప్రక్కనే ఉన్నా, ఆ రాష్ట్రాల్లో యున్న కులం, మతం మరియు జాతి భేదాలు జాతీయ గుర్తింపు పొందుటకు సమస్యగా యుండినవి. అయినప్పటికీ 1950వ సంవత్సరము 12 భాషలు అంగీరించబడ్డాయి. తర్వాత 22 భాషలు స్వీకరించారు. ఇవి భాష – సాంస్కృతిక వర్గాల మధ్య రాజకీయ గుర్తింపు కోరికలు ఎక్కువ కావడాన్ని సూచిస్తుంది.

సరిహద్దులు (Borders)

స్వాతంత్ర్యమునకు మునుపు భారతదేశము పలు మాగాణాలు, స్వదేశ ప్రభుత్వములు మరియు మాగాణాలుగా విభజించబడి ఉండినది. రాష్ట్రముల ఏర్పాటు ప్రకటించిన వెంటనే వాటి సరిహద్దులను గూర్చి చర్చించారు. ముఖ్యంగా కర్ణాటక మరియు

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 141 11-03-2023 12:59:43

మహారాష్ట్ర, మహారాష్ట్ర మరియు గుజరాత్, హర్యానా మరియు పంజాబ్, ఒడిశా మరియు పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ మరియు మద్రాసు మాగాణ ప్రాంతాలు మొదలగు వాటి మధ్య సరిహద్దులు గూర్చి చర్చలు జరిపారు.

పలు రకములైన తేడాలను అధిగమించి భాష ద్వారా అజమాయిషి చేయు ప్రజలు తమకంటూ ప్రత్యేక ప్రాంతము మరియు సాంస్కృతిక గుర్తింపును కోరారు. ఈ సాంస్కృతిక మరియు భాషాపరమైన గుర్తింపులకు ఆ రాష్ట్ర ప్రజలు మద్దతు ఇచ్చారు. దీని వలన సంస్కృతి, భాష, అల్పసంఖ్యాకులు మాట్లాడు భాషలను కూడా అనుమతించాల్సి వచ్చింది.

అనుకున్న విధంగానే భాష ఆధారంగా ఏర్పడిన అధిక సంఖ్యాక వర్గము, భాషా పరమైన అల్పసంఖ్యాక వర్గముపై పరిపాలన, విద్య, ఉపాధి, న్యాయ మరియు ఆర్థిక శాఖలలో ఆధిపత్యం చెలాయించారు. సాంస్కృతిక ఆధిక్యము, అభివృద్ధికి చెందిన సమస్యలు మరియు ప్రాంతీయ అసమానత్వము మొదలగు వాటిని తీర్చవలసి యుండినది. రాష్ట్రములు అన్నీ ప్రాంతముల ప్రజల అభివృద్ధికి నిరంతరమైన యుక్తులను వాడవలసి వచ్చింది. ప్రభుత్వము దీనిని తొలగించుటకు సమానమైన ఏకరూప ప్రయత్నాలు చేయునపుడు, ఉన్నత వర్గ ప్రజలు, సాధారణ ప్రజలు అని రెండు వర్గాలు ఏర్పడ్డాయి.

ప్రాంతీయ రాజకీయ పార్టీలు ఉద్భవం

దేశమంతా ప్రాంతీయ పార్టీలు ఉద్భవించడం ప్రారంభమయ్యింది. ఎందుకంటే తమ స్వంత భూమి (ప్రాంతం) పట్ల విశ్వాసం, ప్రాంతీయ ఆధారిత ఉద్యమాలు ఇలాంటి ప్రాంతీయ పార్టీలు ఏర్పడడానికి దారితీసినవి. చాలా పార్టీలు స్థానికంగా బలపడ్డాయి. ప్రాంతీయ పార్టీల ప్రారంభం కేంద్ర ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ. ఎందుకనగా సమస్యల యొక్క మూలం దేశవ్యాప్తంగా ఒకే విధంగా ఉండదు.

రాష్ట్రాల ఏర్పాటు

ఇటీవలి కాలమునకు సంబంధించినంత వరకు ఒక రాష్ట్రంలోని నిర్ధిష్ట భూభాగాన్ని విభజించడం ద్వారా పార్లమెంటు క్రొత్త రాష్ట్రాలను సృష్టించ వచ్చును. పేరు మార్చడం, సరిహద్దులను మార్చడం వంటి అధికారాలు పార్లమెంటుకు ఇవ్వబడియున్నవి. ఐనప్పటికీ, దీనికి పార్లమెంటులో ముసాయిదా చట్టం ద్వారా ఆమోదం పొంది రాష్ట్రపతి యొక్క ఆమోదం కూడా పొందవలెను. దీనికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలు, ఆ రాష్ట్ర ప్రభుత్వము దీనికి సంబంధించి ముసాయిదాను నెరవేర్చి రాష్ట్రపతి ఆమోదమునకు పంపునపుడు, రాష్ట్రపతి దీనికి సంబంధించిన ప్రత్యేక ముసాయిదాను పార్లమెంటులో రూపొందించడానికి సిఫార్సు చేస్తారు. పిదప పార్లమెంటులో ముసాయిదా రూపొందించి తనకు పంపునపుడు రాష్ట్రపతి ఆమోదము తెలిపెదరు. తర్వాతే క్రొత్త రాష్ట్రాలు ఏర్పడుతాయి.

కృత్యము

రాజకీయ పార్టీని సృష్టించుట:

భారత రాజ్యాంగంలోని నిబంధనలకు అనుగుణంగా ఒక రాజకీయ పార్టీని ప్రారంభించడం గురించి విద్యార్థుల జట్లు ఏర్పరచి ప్రశ్నలు అడగండి.

రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడం, ఎన్నికల సంఘంలో నమోదు చేయడం, ఎన్నికలలో పోటి చేయడం మొదలగు వాటిని గురించి ప్రశ్నలు అడగండి.

7.4 దేశ నిర్మాణంలో సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ సవాళ్ళు (Social, Economic and Political Challenges of Nation Building)

దేశ నిర్మాణంలో ఎదురగు సవాళ్ళలో దేశానికి, ప్రభుత్వానికి మధ్య గల తేడాలను మొదట పరిశీలించాలి.

రాజ్యము (The State)

భూమి, ప్రజలు, ప్రభుత్వం మరియు సార్వభౌమాధికారం అనే నాలుగు విభాగములు యుండునపుడు రాజ్యము అనునది ఏర్పడును. రాజ్యప్రజలందు జాతీయ భావం లేదా మనమందరం

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 142 11-03-2023 12:59:44

కృత్యము: T - చార్ట్ (Graphic Organizer)

టి.చార్ట్ అనునది ఒక రకమైన చిత్ర వివరణ వ్యవస్థ. క్రింది పేరాను చదివి అందుగల సాధక బాధకాలు, లాభనష్టాలు, సమాచారం, అభిప్రాయాలు మొదలగు వాటిని గూర్చి తెల్పుము.



సౌజన్యం: ది హిందూ దినపత్రిక 19.02.2014

పార్లమెంటు చట్టం ద్వారా జూన్ 2, 2014న ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించారు. దీని ద్వారా అనేక దశాబ్దాల కోరిక నెరవేరింది.

❖ తెలంగాణ రాష్ట్రము విభజించడం గూర్చిన సాధక – బాధక అంశాలను అంచనా వేయండి.

అనుకూలతలు	ప్రతికూలతలు

కృత్యము – బృంద చర్చ

శీర్షిక: సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చిన తరువాత ప్రజా ఆరోగ్య సంరక్షణ యొక్క అంతర్గత నిర్మాణంలో గల వెనుకబడిన స్థితిని మెరుగుపరచుటకు ఆరోగ్య సంరక్షణ చట్టము అమలు చేయవలసిన సమయం వచ్చిందని అనుకుంటున్నారా? చర్చించండి.

ఒకటి అనే భావన లేకుండా యుండవచ్చు. ప్రజల మధ్య "పరస్పరాధార భావం" ఏర్పడునపుడు మిగతా భేదాలన్నియు ఐక్యతకు లోబడుతుంది. ప్రజా సంక్షేమమే మేలైనదను స్థితి ఏర్పడును.

దేశము (The Nation)

Nation అను పదము లాటిన్ భాష నుండి వచ్చినది. అందరూ ఒకే రక్తసంబంధం కలిగినవారు అనెడి అర్థముతో ఈ భావము ఏర్పడినది.

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 143 11-03-2023 12:59:44

అందువలన Nationem అను లాటిన్ పదము 'జాతి' అనే అర్థముతో దేశాన్ని సూచించింది. ప్రజల మధ్య నెలకొనియున్న ఐక్యతను సూచించడానికి ఈ పదము ఉపయోగించబడినది. పురాతన భావన ప్రకారము ఒక దేశము రాజ్యముగా యుండవలసిన అవసరములేదు.

కృత్యము : ఆలోచించు - సమూహంలో చర్చించు



శీర్షిక: భారతదేశములో దేశము అను జాతీయతా భావన ఏర్పడుటకు సంస్కృతి ముఖ్య పాత్ర వహిస్తుంది.

జాతీయత (Nationality)

జాతీయత అనే భావనను నిర్వచించడం అంత సులభంకాదు. ప్రత్యేకమైన ఒకే కారకం ద్వారా దీని అర్థాన్ని అన్వేషించలేము. ప్రధానంగా ఇది ఒక సమైక్యతా భావము. విభిన్న చర్యల ఫలితము, జాతి మరియు భాషల సమూహం, భౌగోళిక ఏకత్వము, మత సమూహము, ప్రజారాజకీయ సంకల్పం మరియు చారిత్రక అభివృద్ధి మొదలగునవి జాతీయత ఏర్పడడానికి దోహదం చేస్తాయి.

ఆర్థిక జీవితం, భాష మరియు భూభాగం అను పలు విభాగములు ఒకటిగా చేర్చబడి దేశము ఏర్పడినదని "ఎర్నెస్ట్ రెనాన్" వాదించారు. అతని ప్రకారం, "దేశం" అనునది ఒక ఆత్మ. ఇది రెండు అంశాలతో కూడిన ఆధ్యాత్మిక సిద్ధాంతం. ఒకటి గతకాల అంశం. మరొకటి వర్తమానం యొక్క అంశం. ఒకటి గతంలోని గొప్ప సంప్రదాయాల జ్ఞాపకాలు. మరొకటి వర్తమానంలోని కార్యక్రమాలు. కలసి జీవించాలనే కోరిక, వారసత్వాన్ని గౌరవించాలనే ఆలోచన జాతీయతా భావము ఏర్పడడానికి దోహదం చేయుచున్నాయి.

సవాళ్ళు

ఎలా? - గ్రహించు : ఉత్పత్తిని పెంచడం మాత్రము సమస్యకాదు, తేడాలను కూడా తొలగించగలగాలి. మన ప్రజాస్వామ్యం మరియు సమాఖ్య వాదం ఆధారంగా ఎటువంటి రాజీ లేకుండా, ప్రణాళికాబద్ధమైన మరియు మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ద్వారా భారతదేశాన్ని ఒక స్వయం సమృద్ధి గల దేశంగా మార్చడానికి జవహర్‌లాల్ నెహ్రూ పూనుకొన్నారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా అనేక నీటిపారుదల ప్రాజెక్టులు, ప్రాథమిక పరిశ్రమలను స్థాపించారు. వేగవంతమైన విద్యుదీకరణ, మౌలిక సదుపాయాల విస్తరణ, మలేరియా వంటి వ్యాధుల నిర్మూలన, ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించుట, విజ్ఞానము మరియు సాంకేతికతలో పురోగతినొందుట వంటి వివిధ ప్రణాళికలను నెరవేర్చారు.

60ల చివరలో మరియు 70ల ప్రారంభంలో మందమైన పరిస్థితి ఏర్పడింది. అనేక రాజకీయ సమస్యలు తలెత్తాయి. పాకిస్తాన్, చైనాతో జరిగిన యుద్ధాలు భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేశాయి. ఇందిరాగాంధీ చేసిన బ్యాంకుల జాతీయం, రాజీవ్ గాంధీ చేసిన ఎలక్ట్రానిక్ విప్లవం మొదలగునవి భారతదేశంలో మంచి ఫలితాలను సాధించాయి. 1990 తరువాత భారతదేశం ఆర్థిక మార్కెట్ వ్యవస్థ వైపు వెళ్ళడం ప్రారంభించింది. కావున, LPG (Liberalisation Privatisation and Globalisation) అని సంక్షిప్తముగా పిలువబడే సరళీకరణ, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ అనే విధానాలకు భారతదేశ మార్కెట్ తెరవబడింది.

వ్యవసాయం: 1990 మధ్యకాలంలో వ్యవసాయ రంగంలో వెనుకబాటుతనం యుండినది. చాలా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎగుమతులకు సంబంధించిన వ్యవసాయము తీవ్రంగా దెబ్బతినింది. ముఖ్యంగా మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతానికి చెందిన ప్రత్తి రైతులు బాధించబడ్డారు.

భారతదేశంలో 60 శాతము ప్రజలు వ్యవసాయము చేస్తున్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి 1996-1997 నుండి 2004-05 వరకు 1.65 శాతం అధికమయ్యింది. భారతదేశములో రెండవ వ్యవసాయ సంక్షోభము ఏర్పడుటకు కారణమిదే అగును. (మొదటి వ్యవసాయ సంక్షోభము

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 144 11-03-2023 12:59:44

1953వ సంవత్సరము ఎవరెస్ట్ ప్రయాణము విజయవంతమైన తరువాత జాతీయవాదం గురించి ముఖ్యమంత్రులకు నెహ్రూ వ్రాసిన ఉత్తరం.



"ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకోవడం గొప్ప విజయం. దాని గురించి మనమందరం గర్వపడవచ్చు. ఇక్కడ కొందరు మనుషులు అచ్చమైన సంకుచిత జాతీయవాద దృక్పథాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఎవరెస్ట్ శిఖరాన్ని మొట్టమొదట చేరుకున్న టెన్జింగ్ భారతీయుడా లేక నేపాలీనా అనే ప్రశ్న లేవనెత్తుచున్నారు. కానీ, ఇతరుల సహాయం లేకుండా మరొకరు ఏ పనినీ పూర్తి చేయడానికి వీలుకాదు.

నిజానికి ఇద్దరు కలిసే ఈ ఘనతను సాధించారు. ఇది వరకే పొందిన అనుభవాలు, శ్రమ మరియు త్యాగాలు మొదలగునవి వీరి విజయానికి (ఘనతకు) ఆధారంగాయుండినవి.

గొప్ప మానవ విజయాలన్నీ అసంఖ్యాకులైన ప్రజల తీవ్రమైన నిరంతర ప్రయత్నాల ఫలితమగును. ఒక మనిషి యొక్క చివరి దశ, మరొక మనిషి యొక్క ప్రారంభము అనడాన్ని ఎవరూ కాదనలేరు.

ఈ విధంగా చర్చించుట, ఈ విషయములు సంకుచిత మరియు ఖండించదగిన జాతీయవాదమగును. ఇది మన దేశమునకు విలువను పెంచదు అనడాన్ని అర్థం చేసుకోవాలి మరియు ఇది ప్రజలను సంకుచిత మనస్తత్వంతో ఒక విధమైన ఆత్మన్యూనతా భావానికి గురిచేస్తుంది.".

1960ల ప్రారంభంలో ఏర్పడినది) ఉన్నత మరియు మధ్యతరగతి రైతులకు ఉచిత విద్యుత్తు, మద్ధతు ధర, ఉచిత నీరు మరియు ఉచిత ఎరువులకైన రాయితీలు తగ్గించబడలేదు. కానీ, ఈ రంగంలో ప్రభుత్వ పెట్టుబడి తగ్గించబడినది.

2008-09వ సంవత్సరపు ఆర్థిక ప్రకటనలో (బడ్జెట్) 15 బిలియన్ అమెరికన్ డాలర్ల (15 లక్షలకోట్ల డాలర్లు) విలువ గల రైతుల అప్పులు రద్దుచేయబడినవి. అదే సమయంలో 80 శాతపు సన్నకారు రైతులు వ్యవసాయం కొరకు అప్పులు పొందడానికి వీలుకాలేదు. 60 మిలియన్ల హెక్టార్లు (6 కోట్ల హెక్టార్లు) బంజరు భూములుగా యుండినవి. కావున కరువు ఏర్పడి, మితిమీరిన ఆర్థికలోటును ఏర్పరచెను. రైతులను అభివృద్ధి చేయు ప్రభుత్వ సహాయము తగ్గించబడినది.

కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలలో మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలలో ఇతర వెనుకబడిన తరగతులకు (OBC) రిజర్వేషన్‌లు ఇవ్వాలని మండల్ కమిషన్ సిఫారసు చేసింది.

పరిశ్రమలు: పారిశ్రామిక వివాదాల చట్టము భారతదేశంలోని మొత్తం శ్రామిక శక్తిలో 10 శాతం కన్నా తక్కువ మంది కార్మికులను రక్షించింది. 90 శాతం మంది కార్మికులు అసంఘటిత వృత్తులలో ఉన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేయు ఉద్యోగులు యూనియన్‌లు ఏర్పాటు చేసుకొనుటకు, సామూహిక బేరాలాడుటకు హక్కును పొంది, దాని ద్వారా ప్రయోజనం పొందుచున్నారు. కానీ, ప్రైవేటు రంగంలో పనిచేయు కార్మికులు యూనియన్‌లు ఏర్పాటు చేసుకొనుటకు, తమ సమస్యలకు సామూహిక బేరాలాడుటకు ప్రైవేటు సంస్థల నిర్వాహకులు అడ్డుకుంటున్నారు. భారతీయ

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 145 11-03-2023 12:59:44

పారిశ్రామిక రంగం పెట్టుబడి ఆధారిత పరిశ్రమ కాబట్టి, సంఘటిత రంగంలో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతుంది. ఈ స్థితి అనధికారిక మరియు తాత్కాలిక శ్రామికుల సంఖ్యను పెంచుతుంది.

కృత్యము



సమాచార హక్కు చట్టం గూర్చి చర్చించండి.

భూసేకరణ అనునది ప్రధాన సమస్యగా యున్నది. భూసేకరణ ఫలితంగా భూములను, నివాసాలను పోగొట్టుకున్న గిరిజన ప్రజలకు పునరావాసం కల్పించడం వీలుకాలేదు. పరిశ్రమలు నెలకొల్పడానికి కావలసిన భూమి అందుబాటులో లేదు. భూసేకరణ చర్యలు తగిన పరిహారం, సంక్షేమ పథకాల ద్వారా చేపట్టాలి. ప్రస్తుత చట్టాలు భూసేకరణకు కావలసిన అధికారములను ప్రభుత్వమునకు ఇచ్చియున్నది. కొన్ని చోట్ల బలవంతపు భూసేకరణ చేయునపుడు హింస చెలరేగుతుంది.

రాజకీయ సవాళ్ళు: 1991 సం॥ తరువాత రాష్ట్రాల మధ్య అసమానత్వము పెరిగింది. కేంద్ర ప్రభుత్వపు నిధి రాష్ట్రములకు ఇచ్చుట తగ్గించబడినది. కావున, రాష్ట్ర ప్రభుత్వములు ప్రైవేటు సంస్థలను ఆశ్రయించాల్సి వచ్చింది. కొన్ని రాష్ట్రాలు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల వలన దీనిని చేయడానికి వీలుకాలేదు. ఇందువలన రాష్ట్రాల మధ్య అసమతుల్య వృద్ధి ఏర్పడింది.

కేంద్రం – రాష్ట్రాల మధ్య సంబంధాలు: సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేయడం ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది. భారతదేశంలో వివిధ రాష్ట్రాలు ప్రాంతీయ పార్టీలచే పాలింపబడుతున్నవి. ఇందువలన కేంద్ర – రాష్ట్ర సంబంధాలలో సమస్యలు ఏర్పడి యున్నవి. మునుపు అంతరాష్ట్ర కమిటీ ఏర్పడినపుడు రాష్ట్రములు తమకు ఎక్కువ అధికారములు కోరాయి. కేంద్రప్రభుత్వము నుండి ఎక్కువ నిధులు కోరాయి. కేంద్ర – రాష్ట్ర సంబంధాలలో ఆర్థిక సంబంధం పరిమితం చేయబడింది.

ఆర్థిక సవాళ్ళు: భారతదేశంలో నివసిస్తున్న చాలా మంది ప్రజలు రోజుకు ఒక డాలర్ కన్నా తక్కువ సంపాదిస్తున్నారని డీటన్ మరియు డ్రీజ్ సూచిస్తున్నారు. అయినప్పటికీ, భారతదేశంలో పేదరికం రేటు (నిష్పత్తి) తగ్గుచున్నట్లు చర్చించబడుతుంది. 1993-94 నుండి 1999-2000 వరకు కాలంలో రోజుకు ఒక డాలర్ కన్నా తక్కువ సంపాదన ఉన్నప్పటికీ, ఆదాయ నిష్పత్తి 36 శాతం నుండి 26 శాతానికి పడిపోయిందని ఒక అంచనా. అనగా 270 మిలియన్ల భారతీయులు ఇప్పటికీ పేదరికంలో యున్నారు. చైనాలో 110 మిలియన్ల పేదలు మాత్రమే ఉన్నారు.

ప్రాథమిక విద్య, ఆరోగ్యం వంటి రంగాలలో మానవ అభివృద్ధి ఇంకనూ అసంపూర్ణంగా యుంది. దారిద్ర్యరేఖకు దిగువన నివసించే వారి సంఖ్య తక్కువగా యున్నప్పటికీ, సంఘటిత వృద్ధి (inclusive growth) అనే కార్యక్రమాన్ని ఉపయోగించి పేదరిక నిర్మూలన మరింత వేగంగా చేపట్టవచ్చు.

1990ల నుండి సరళీకరణ, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ (LPG) విధానాలకు మారడం వలన అసమానతలు ఇంకనూ ఎక్కువయ్యి దేశంలో అనేక ప్రాంతాలలో సామాజిక, రాజకీయ ఉద్రిక్తతలకు దారితీసింది. జాతీయ సమైక్యత, సామాజిక ఐక్యతను నిర్ధారించడానికి ఇతర వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల అభివృద్ధిపై ఎక్కువ శ్రద్ధ చూపాల్సిన అవసరం ఏర్పడింది.

సామాజిక సవాళ్ళు: సంస్కరణల కాలంలో భారతదేశ ప్రజారోగ్య నివేదిక ఆందోళన కలిగించే చిత్రాన్ని ఇస్తుంది. శిశుమరణాల నిష్పత్తి 1980లలో 30 శాతముగా ఉండెను. ఇది 1990వ సం॥ 12.5 శాతానికి తగ్గింది. 1990వ సం॥ భారతదేశ (80/1000) శిశుమరణాల రేటు బంగ్లాదేశ్ (91/1000) కంటే తక్కువగాయుంది. అయితే, 1999లో భారతదేశం (71/1000) బంగ్లాదేశ్

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 146 11-03-2023 12:59:44

(61/1000) కంటే కంటే ఎక్కువగా శిశుమరణాలను నమోదు చేసింది.

మతవాదం (Communalism): దేశ విభజన కాలం నుండే మనదేశం మతవాదాన్ని ఎదుర్కొంటున్నది. సంఘ విద్రోహులు, రాజకీయ పార్టీలు, ప్రాథమిక సమూహాలు ప్రజల్లో ద్వేషాన్ని పెంచే పుకార్లను వివిధ సమాజాల్లో ప్రచారం చేస్తున్నారు. ఇటువంటి మత విద్వేష ప్రచారాలు సమాజాల మధ్య విభేదాలు సృష్టిస్తాయి. ఫలితంగా మైనారిటీలు (అల్ప సంఖ్యాకులు) ఎక్కువ నష్టపోతారు. మరియు వారి జీవనోపాధిని, ఆస్తిని కోల్పోతారు.

కులం మరియు లింగ వివక్ష (Caste and Gender Discrimination): కుల సంఘర్షణలు, కులవివక్ష అనేవి దేశ నిర్మాణానికి నిరంతర సవాలుగా యున్నవి. అంటరానితనానికి వ్యతిరేకంగా కఠినమైన చట్టాలు యున్నప్పటికి, అది నేటికీ కొనసాగుతున్నది. కులాంతర వివాహాలు చేసుకొనేవారు పరువు హత్యలకు గురియగుచున్నారు.

ఆచరణలో స్త్రీలను పురుషులకు సమానంగా చూచుటలేదు. రాజకీయాల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువ. మహిళలపై హింస ఎక్కువయింది. శాసనసభలో, పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ (కోటా) ఇంకా అమలు కాలేదు.

భారతదేశంలో సమగ్ర వృద్ధి విధానాన్ని అమలు చేయడం పెద్ద సవాలుగా యున్నది. వృద్ధి అనునది నిస్సందేహంగా పేదరికాన్ని తగ్గించి మెరుగైన జీవనప్రమాణాలను అందించడం నిజమే అయినప్పటికీ, పథకాల ప్రయోజనాలు పేదల కంటే మధ్య తరగతి మరియు ధనవంతులకు ఎక్కువగా చేరుతున్నాయి. సమాచార శాఖ, బ్యాంకులు, స్టాక్ మార్కెట్, విమానయానం, వ్యాపారం మరియు వృత్తి విధానాల్లో చేయు సంస్కరణలు మిగతా రంగాలైన వ్యవసాయం మరియు మానవ అభివృద్ధిలో చేయలేదు. వనరుల సమీకరణ, జ్ఞానాభివృద్ధితో భారతీయ పారిశ్రామికీకరణ కొనసాగుతుంది. అదే సమయంలో 250 మిలియన్ల ప్రజలు ఒక రోజుకు ఒక డాలర్ కన్నా తక్కువ సంపాదించే పరిస్థితిలో జీవిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భారతదేశంలో పేదరికం, నిరక్షరాశ్యత, పోషకాహారలోపం మొదలగు సమస్యలను నిర్మూలించడానికి చాలా కాలమవుతుంది. మానవ అభివృద్ధి భాగాలైన విద్య మరియు ప్రజా ఆరోగ్యం వంటి రంగాల అభివృద్ధి మరింత ఆలస్యమవుతుంది.

పైన వివరించిన సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ సవాళ్ళు దేశ నిర్మాణంలో గొప్ప సవాళ్ళుగా కొనసాగుచున్నాయి.

కృత్యము

అభివృద్ధి ప్రణాళికలు

ప్రభుత్వం చేపట్టు నాలుగు అభివృద్ధి ప్రణాళికలను జాబితా చేయండి. అందులో రెండు గ్రామీణ ప్రాంతాలకు, రెండు పట్టణప్రాంతాలకు తగినట్లుండాలి.

7.5 తమిళనాడు రాష్ట్రం ఏర్పాటు (Formation of Tamil Nadu State)

1802వ సంవత్సరము వెల్లస్లీ ప్రభువు మద్రాసు మాగాణమును ఏర్పాటు చేశారు. 18వ శతాబ్దపు ద్వితీయార్ధం వరకు దక్షిణ భారతదేశమును చాలా మంది సామంతరాజులు పరిపాలించిరి. ఆంగ్లేయుల దండయాత్ర ఫలితముగా భారతదేశములోని ఈ రాజ్యాలన్నీ విలీనమయ్యాయి. బ్రిటీష్ ఇండియా పాలనలో మద్రాసు మాగాణము ఒక పాలనా విభాగముగా యుండినది. ఈ పాలనా విభాగం ఈ నాటి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలోని కొన్ని ప్రాంతములు, కేరళ, కర్ణాటక మరియు లక్షదీవులు మొదలగు ప్రాంతములను కలిగియుండినది. స్వాతంత్ర్యమునకు తరువాత మద్రాసు మాగాణము (Madras Presidency) మద్రాసు రాష్ట్రముగా మారినది. 1956 నవంబర్ 1న భాషా ప్రయుక్త రాష్ట్రముల ఏర్పాటు తర్వాత తమిళులకు ప్రత్యేక రాష్ట్రముగా మద్రాసు రాష్ట్రము ఏర్పరుచబడినది. సుదీర్ఘ పోరాటమునకు తర్వాత దీని పేరు 'తమిళనాడు' అని మార్చబడినది.

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 147 11-03-2023 12:59:44



భాష ఆధారిత జాతీయవాదం రూపొందుట

20వ శతాబ్దపు ప్రారంభంలో జాతీయ భావన అభివృద్ధి చెందునపుడు దేశము యొక్క పలుప్రాంతాల్లో, ప్రాంతీయ భాషా పత్రికలు మరియు రాజకీయ ఉద్యమాల ద్వారా ప్రాంతీయ అవగాహన (భావన) ఏర్పరచబడింది. జాతీయ ఉద్యమాలలో ముందంజలో యుండిన భారత జాతీయ కాంగ్రెస్

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 148 11-03-2023 12:59:45

ఏర్పరచిన "జాతీయత" అనే భావన పలు సమస్యలను ఎదుర్కొనింది. హిందీ భాషకు ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్య సమస్యగా మారింది. 20వ శతాబ్దపు రెండవ దశాబ్దంలో తమిళభాష ఉపజాతీయవాదం ఏర్పడడానికి దారి తీసింది. కాంగ్రెస్ యొక్క కుల దృక్పథం కారణంగా కులవిభజన, భాషాధారిత జాతీయవాద పోరాటాలు వంటివి కలసిన బ్రాహ్మణేతర ఉద్యమం ప్రారంభమయ్యింది.


త్యాగరాజర్


టి. మాధవన్


పెరియార్
ఈ.వె.రామస్వామి


భక్తవత్సలం

మాధవన్, త్యాగరాజర్ మరియు ఇతర బ్రాహ్మణేతర నాయకులు దక్షిణ భారత సంక్షేమ సమాఖ్యను (South Indian Liberal Federation) ఏర్పరచారు. తదుపరి కాలంలో ఈ సమాఖ్య "జస్టీస్ పార్టీ" గా ప్రాచుర్యం పొందింది. 1920లో జరిగిన చెన్నై ప్రావిన్స్ ఎన్నికలలో జస్టీస్ పార్టీ గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1920 నుండి 1937 వరకు జరిగిన 5 ఎన్నికలలో నాలుగు సార్లు గెలుపొంది మంత్రిసభను ఏర్పాటుచేసింది. పిదప 1937 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతిలో ఓడిపోగా, మరలా కోలుకోలేదు. తర్వాత ఈ.వె.రామస్వామి (పెరియార్) నాయకత్వంలో ఆత్మగౌరవ ఉద్యమం ప్రారంభమైంది. ఈ ఉద్యమం తమిళ ప్రజల సంస్కృతి మరియు రాజకీయ జీవితంపై గొప్ప ప్రభావాన్ని చూపింది. దక్షిణ భారతదేశంలో తమిళ జాతీయవాదం పెరగడానికి ఈ ఉద్యమాలు కారణమయ్యాయి.

ద్రావిడదేశం ఆలోచన (The Idea of Dravida Nadu)

సహాయ నిరాకరణ ఉద్యమం ద్వారా కాంగ్రెస్ పార్టీ తమిళనాడులో తనను బలపరచుకొన్నది. 1937వ సంవత్సరము మద్రాసు శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. రాజాజి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. వారు రెండు ప్రభుత్వ విధానాలను ఏర్పరచారు. మొదటిది అంటరానితనం నిర్మూలన, రెండవది హిందీ భాషను జాతీయ భాషగా ప్రకటించడం. పాఠశాలలో హిందీ భాషను తప్పని సరిగా చేశారు. ఇది బ్రాహ్మణేతరులైన తమిళులు/ద్రావిడుల ఆత్మగౌరవమును అవమానించినట్లుగా భావించారు. పెరియార్ మరియు పలు ఆత్మగౌరవ ఉద్యమ నాయకులు హిందీ వ్యతిరేక ఉద్యమాలను, మహానాడులను నిర్వహించారు. (షిగో మివాకో అండ్ కరాసిమ నాబారు, ఎడ్. 2014)


మరైమలై అడిగళ్


తిరు.వి.కళ్యాణసుందరం


అచ్యుతమీనన్


ఎన్.శ్రీకంఠన్

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 149 11-03-2023 12:59:47

తమిళ పండితులైన మరైమలై అడిగల్, తిరు. వి. కళ్యాణ సుందరం మరియు ఇతరులు హిందీ భాషకు వ్యతిరేకముగా ఖండన సమావేశాలు నిర్వహించి ప్రజల మధ్య అవగాహన పెంచారు. పెరియార్ ఈ పోరాటానికి సంపూర్ణ మద్దతునిచ్చారు. "తమిళులకే తమిళనాడు" అనే నినాదాన్ని ముందుంచారు. 1939వ సంవత్సరము ద్రావిడనాడు (లేదా) ద్రావిడ దేశం మహానాడును నిర్వహించి ద్రావిడ దేశం కోరికను ముందుంచారు.

కామరాజర్ మరియు రాజాజి

తమిళులు, ఆంధ్రులు, కన్నడిగులు మరియు మళయాలీలను కలిగిన ద్రావిడదేశం అను ప్రత్యేక దేశం కోరిక ఉద్యమంగా బ్రాహ్మణేతరుల మధ్య అభివృద్ధి చెందసాగింది. 1944వ సంవత్సరము రామస్వామి జస్టీస్ పార్టీని ద్రావిడర్ కళగం అని పేరు మారుస్తున్నట్లుగా సేలంలో జరిగిన మహానాడులో తీర్మానం చేశారు. తమిళుల జీవితాన్ని అభివృద్ధి చేయడానికి ఇలా చేశామని చెప్పారు. పెద్దసంఖ్యలో ప్రజలు చేరడం మరియు కార్యకర్తల యుద్ధప్రవృత్తికి సేలం మహానాడు వేదికగా నిలిచింది.

ద్రావిడర్ కళగం యొక్క ప్రధాన లక్ష్యం సార్వభౌమాధికారం కలిగిన స్వతంత్ర ద్రవిడ దేశాన్ని రూపొందించడం. నాలుగు భాషా విభాగాలు కలిగిన ఈ సమాఖ్య దేశం ప్రత్యేక అధికారం మరియు స్వయంప్రతిపత్తి కల్గిన పరిపాలనను కలిగియుండునని చెప్పబడినది. అయినప్పటికీ, ద్రావిడ దేశము కోరికను తమిళేతర ప్రజలు ఆదరించలేదు.

దక్షిణ ప్రదేశము అను రాష్ట్ర ఆలోచన

ద్రావిడ భావనకు వ్యతిరేకంగా దక్షిణప్రదేశ్ అనే పేరుతో ఒక క్రొత్త రాజకీయ ప్రాంత ఏర్పాటుకు రాజాజి ప్రయత్నించారు. ఇది తమిళనాడు మరియు కేరళ కలయికతో రూపొందును. సుబ్రహ్మణ్యం మరియు భక్తవత్సలంలాంటి తన శిష్యుల ద్వారా ఈ ఆలోచనను వ్యాప్తి చేశారు. రాజాజి యొక్క ఈ రాజకీయ చర్యను పలు దక్షిణ భారత రాజకీయ పార్టీలు వ్యతిరేకించాయి.

విప్లవాత్మక సోషలిస్ట్ పార్టికి చెందిన శ్రీకంఠన్, కొచ్చిన్ కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన అచ్యుతమీనన్, తిరువాంకూర్ కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన ఎ.కె.గోపాలన్ మొదలగువారు దక్షిణ ప్రదేశ్ కోరికను తీవ్రంగా వ్యతిరేకించారు. పెరియార్ దీని గురించి "విడుదలై" అనే పత్రికలో సంపాదకీయం వ్రాశారు. దక్షిణ ప్రదేశ్ ఏర్పాటును వ్యతిరేకించి మద్రాసు ముఖ్యమంత్రికి తంతిని పంపాలని ఆయన తమిళులకు పిలుపునిచ్చారు. ఇంతలో కర్ణాటక కూడా వ్యతిరేకించింది. ముఖ్యంగా కర్ణాటక ప్రజాపార్టీకి చెందిన సర్దార్ శరణ గౌడ దీనిని వ్యతిరేకించారు. అయినప్పటికీ, 1956లో అమృతసర్‌లో జరిగిన కాంగ్రెస్ మహానాడులో రాజాజి మరియు ఆయన మద్దతుదార్లు "దక్షిణ ప్రదేశము" ను గూర్చి ప్రసంగించారు. అయితే అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి కామరాజుగారు ఆ మహానాడులోనే ఈ అభిప్రాయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తమిళనాడులో కూడా తాను పాల్గొన్న అన్ని బహిరంగ సభలలో దక్షిణ ప్రదేశ్ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. ఇది తమిళ ప్రజల మధ్య గొప్ప తిరుగుబాటును ప్రేరేపించింది. దక్షిణ ప్రదేశం ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాడడానికి ప్రజలు కూడా సిద్ధమయ్యారు.


కె.కామరాజు


రాజాజి

స్వాతంత్ర్యమునకు తరువాత భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ.

స్వాతంత్ర్యమునకు మునుపే బ్రిటీష్ వారి పాలనలోనే భాషాప్రయుక్తరాష్ట్రాల కోరికలు వచ్చాయి. స్వాతంత్ర్యమునకు తరువాత మొదటి దశాబ్దములో (1947-1956) దేశ నిర్మాణాన్ని గురించి రెండు

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 150 11-03-2023 12:59:48

రకాలైన విధాన మార్గదర్శకత్వాలు ఏర్పరచబడ్డాయి. ఒకటి అధికారిక భాషకు సంబంధించినది. మరొకటి రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణకు సంబంధించినది. అనగా సమాఖ్య పునర్నిర్మాణం, దేశనిర్మాణం మరియు సమైక్యత నిర్మాణ ప్రయత్నంలో భాష ప్రాతిపదికన రాష్ట్రములను పునర్నిర్మాణము చేయుట స్వాతంత్ర్యము తరువాత మొదటి పనిగా మారింది.

100 సంవత్సరాల బ్రిటీష్ పాలనలో 1947కు మునుపటి వరకు ప్రాంతాల సరిహద్దులు (ప్రావిన్స్) నిర్ణయించబడలేదు. భాష మరియు సంస్కృతులపై దృష్టి సారించకపోవడం వలన ప్రావిన్స్‌లలో పలు భాషలు మాట్లాడువారు, పలు సంస్కృతులను కలిగినవారు యుండిరి. భాష అనునది ప్రజల సంస్కృతి ఆచార వ్యవహారాలతో దగ్గరి సంబంధం కలిగి యున్నది. అంతేకాక గొప్ప విద్యావికాసం, అక్షరాస్యత మాతృభాషా బోధన ద్వారా మాత్రమే జరిగాయి. ఎక్కువ ప్రజలు మాట్లాడే భాష ఆధారంగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి, రాజకీయ మరియు పరిపాలన లేదా న్యాయ విధులు నిర్వహిస్తేనే ప్రజాస్వామ్యం నిజంగా అట్టడుగు ప్రజలకైనదిగా ఉంటుంది.

తమిళనాడు రాష్ట్రం ఏర్పాటు

ప్రధానంగా అప్పటి రాజకీయ ప్రక్రియ మరియు భాష ఆధారిత పునర్‌వ్యవస్థీకరణ ప్రక్రియల ఫలితంగా తమిళనాడు రాష్ట్రం ఏర్పడింది. అప్పటి మద్రాసు యొక్క సామాజిక-రాజకీయ పోకడలు, అభివృద్ధి విధానాలు భాషా ఉద్యమంపై ఆధారపడియుండెను. రాష్ట్ర పునర్‌వ్యవస్థీకరణ కమిషన్ తన తుది నివేదికను 1955లో సమర్పించింది. అందులో మద్రాసు, మైసూర్ మరియు కేరళ రాష్ట్రములను ఏర్పాటు చేయుటకు సిఫార్సులను ఇచ్చింది. తత్ఫలితంగా కొత్త మద్రాసు రాష్ట్రము నవంబరు 1, 1956న ఏర్పడింది. భాషల ఆధారంగా రాష్ట్రాలు, యూనియన్ ప్రాంతాలకు సరిహద్దులను నిర్ణయించుటలో రాష్ట్ర పునర్‌వ్యవస్థీకరణ కమీషన్ – 1956 సంస్కరణలను చేపట్టింది. సాధారణంగా ఒక ప్రాంతంలో ఏ భాష మాట్లాడువారు ఎక్కువ సంఖ్యలో నివసిస్తారో, ఆ భాషా రాష్ట్రంలో ఆ ప్రాంతం చేర్చబడాలని కమిషన్ అంగీకరించింది. తిరువాంకూరు ప్రాంతంలో తమిళభాష మాట్లాడువారి శాతం ఆధారంగా నాలుగు మండలాలైన అగస్తీస్వరం, తోవాలై, కల్‌కుళం మరియు విళవంగోడులను మద్రాసు రాష్ట్రముతో కలపాలని (చేర్చాలని) కోరారు. అదే ప్రామాణికంగా సెంగోట్టై తాలుకా మద్రాసు రాష్ట్రములో చేర్చబడింది. దేవికుళం మరియు పీర్మేడు (ఇడుక్కి) ప్రాంతాల్లో తమిళం మాట్లాడే ప్రజలు అధికంగా ఉండిరి. ఈ ప్రాంతాల శాసనసభ ప్రతినిధులు తమిళులే ఐనప్పటికీ, భూగోళ పరిస్థితులు కారణంగా తిరువాంకూర్ కొచ్చిన్ రాష్ట్రముతో కలుపబడినది. చరిత్రలో తొలిసారిగా తమిళ భాష ఆధారంగా తమిళ రాష్ట్రము ఏర్పడింది.



మా.పొ.శివజ్ఞానం



జీవానందం

తమిళనాడు అని పేరు మార్చడానికి ఆందోళన

తమిళుల కొరకు ప్రత్యేక రాష్ట్రము ఏర్పడిన పిదప కూడా వారు పూర్తిగా తృప్తినొందలేదు. వారు 'మద్రాసు' రాష్ట్రము అను పేరును "తమిళనాడు" గా మార్చుటకు ఇష్టపడ్డారు. ఈ పేరు మార్చడానికైన పోరాటం పది సంవత్సరాలు జరిగినది. రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ కమిషన్ ఈ పేరు మార్చడానికి సిఫార్సు చేయలేదు. 1956 జనవరి 27న మా.పొ.శివజ్ఞానం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి, 1956 ఫిబ్రవరి 20న రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చెను. లెక్కలేనన్ని (అసంఖ్యాక) ఆందోళనలు, ముట్టడి ప్రదర్శనలు మద్రాసు రాష్ట్రములో నిర్వహించబడినవి. మహాత్మాగాంధీ

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 151 11-03-2023 12:59:48

తమిళనాడు రాజకీయ పటము



12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 152 11-03-2023 12:59:49

శిష్యుడు, స్వాతంత్ర్య సమర యోధుడు అయిన విరుదునగర్ శంకరలింగనార్ తమిళనాడుగా పేరు మార్చాలని కోరుతూ ఆమరణ నిరాహారదీక్షను 1956 జూలై 27న ప్రారంభించారు. 1956 అక్టోబరు 13న (76వ రోజు) మరణించారు. శంకరలింగనార్ యొక్క ప్రాణత్యాగం మద్రాసు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గొప్ప తిరుగుబాటును ఏర్పరచింది. ఈ తిరుగుబాట్లలో కళాశాల విద్యార్థులు, కార్మికులు, మహిళలు మరియు వివిధ సంస్థలు బహిరంగంగా పాల్గొన్నారు. ఇది మద్రాసు రాష్ట్ర రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఇందువలన కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆదరణను కోల్పోయింది. చివరికి 1967వ సంవత్సరము జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. ద్రావిడ మున్నేట్ర కళగం (డి.ఎం.కె) రాజకీయ అధికారాన్ని స్వాధీనం చేసుకొని, మద్రాసు రాష్ట్రానికి తమిళనాడుగా నామకరణం చేసింది.

కృత్యము

తమిళనాడు ఏర్పడటానికి తమిళనాడు లోపలి భాగంలో జరిగిన వివిధ ఉద్యమాలను అన్వేషించండి. పాఠంలో పేర్కొన్నవి కాకుండా జరిగిన ఇతర వ్యతిరేఖ నిరసనలు, ప్రదర్శనలు ఏమిటి?

బహుళ సాంస్కృతికత, భిన్నత్వము మరియు దేశనిర్మాణ కార్యకలాపాలు.

స్వతంత్ర పోరాటానికి తరువాత వలసరాజ్య పాలనలో ఏర్పడిన జాతీయవాద తిరుగుబాటు ఉద్యమం ద్వారా క్రొత్త భారతదేశం ఏర్పడింది. ఈ జాతీయ ఉద్యమము స్వాతంత్ర్యము, ప్రజాస్వామ్యము మరియు సమాఖ్యవాదం ఆధారంగా ఏర్పడినది. రాచరిక పాలన, మతపాలన అంతరించిపోయాయి. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజాసంకల్పం, హక్కులు, భాష మరియు సాంస్కృతిక గుర్తింపులు మరియు ఆర్థికాభివృద్ధి మొదలగునవి దేశ నిర్మాణానికి ఆధారంగా తీసుకోబడ్డాయి. ఆధునిక భారతదేశ నిర్మాతలైన మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి వారు మత లేదా సాంస్కృతిక జాతీయవాదం (హిందూ జాతీయవాదం లేదా ముస్లిం జాతీయ వాదం, రెండు దేశాల విధానం) రెండింటిని వ్యతిరేకించారు. బహుళ సామాజిక వ్యవస్థను అంగీకరించారు. కాబట్టి వారు ప్రజాస్వామ్య, ఉదారవాద మరియు సమాఖ్య భారతదేశం కోసం ఆకాంక్షించిరి. అయితే, పలు పండితులు (మేధావులు) సమాఖ్య భారతదేశంలో రాష్ట్రములకు తగినంత ఆర్థిక మరియు రాజకీయ అధికారములు ఇవ్వడం లేదని సూచిస్తున్నారు. తగినంత అధికారం ఇవ్వకపోవడం, జాతీయ అధికారిక భాషగా హిందీని మాత్రం తీసుకొని ఆంగ్లమును తొలగించడం, రాష్ట్రముల సాంస్కృతిక మరియు భాషా గుర్తింపులను శిథిలమయ్యేదిగా మార్చింది. జవహర్‌లాల్ నెహ్రూ ఈ ప్రమాదాన్ని గుర్తించిన కారణంగా హిందీ మాట్లాడని రాష్ట్రాలు కోరుకున్నంతకాలం బలవంతంగా హిందీ ఆ రాష్ట్రాలపై రుద్దబడదు (మోపబడదు). అంతవరకు ఆంగ్లమే అనుసంధాన భాషగా యుండునని హామీ ఇచ్చారు.

పదకోశము

- **బ్రిటీష్ కామన్‌వెల్త్ (British Commonwealth)** – బ్రిటన్ (United Kingdom) నాయకత్వంలోని సమాఖ్య. చాలావరకు ఈ సమాఖ్యలోని సభ్యదేశాలు మునుపటి (పూర్వ) బ్రిటీష్ వలస దేశాలగును. స్వాతంత్ర్యము పొందిన పిదప బ్రిటీష్ నాయకత్వములో ఏకీకృతమయి పనిచేస్తున్నాయి.
- **సాంస్కృతిక ఏకత్వము (Cultural Homogeneity)** – ఒక సజాతీయ సమాజము, పరస్పర ఆధారమైన సాంస్కృతిక ఆచారాలు ప్రభుత్వము ద్వారా స్థిరీకరణ చేయబడి, ఆచారాలలో భేదాలు లేనట్లు ఆదర్శంగా రూపొందించడం.

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 153 11-03-2023 12:59:49

❖ **రాజ్యాంగ సభ (Constituent Assembly)** – రాజ్యాంగాన్ని రూపొందించుట కొరకు ప్రజాప్రతినిధులచే చర్చించబడి, అధిక సంఖ్యాకుల అంగీకారంతో ఎన్నిక చేయబడిన ఫోరం (సభ) ప్రభుత్వం యొక్క ప్రాథమిక రాజకీయ సూత్రాలను నిర్ణయించు శాసనసభ.

❖ **డొమినియన్ (Dominion)** – బ్రిటీష్ కామన్ వెల్త్‌లోని స్వయంప్రతిపత్తి కలిగిన దేశం.

❖ **ద్రావిడర్ కళగం (Dravidar Kazhagam)** – తమిళుల జీవన ప్రమాణాలను పెంచడం కోసం గళమెత్తి, వారిని ఆత్మగౌరవం గల మనుషులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా గలిగిన ఒక విప్లవ సంస్థ.

❖ **హౌజ్ ఆఫ్ కామన్స్ (House of Commons)** – బ్రిటీష్ పార్లమెంటు యొక్క క్రింది సభయగును. దీని సభ్యులను ప్రజలే ఎన్నుకొంటారు. వీరు పార్లమెంటు సభ్యులని పిలువబడుదురు.

❖ **అంతర్ రాష్ట్ర కమిటీ (Inter-state Council)** – రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమన్వయాన్ని ప్రోత్సహించి, రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వముతో సయోధ్య వైఖరిని కొనసాగింపజేసే కమిటి.

❖ **రాచరిక పాలన (Monarchic Government)** – సంపూర్ణ రాచరికం ఉన్న దేశంలో చక్రవర్తి యొక్క అధికారాలు అపరిమితంగా ఉంటాయి. రాజ్యాంగం ద్వారా ఏర్పడిన రాచరిక అధికారాలు పరిమితంగా ఉంటాయి.

❖ **మాగాణము (Presidency)** – బ్రిటీష్ వలస పాలనలో యుండిన పెద్ద పరిపాలనా ప్రాంతము. దీనిని వైశ్రాయ్‌చే నియమించబడిన గవర్నర్ జనరల్ పాలించారు. బ్రిటీష్ పాలనలో భారతదేశంలో బొంబాయి, కలకత్తా మరియు మద్రాసు అనే మూడు మాగాణ రాజధానులు ఉండినవి.

❖ **రాచరిక ప్రభుత్వాలు (Princely State)** – రాచరిక ప్రభుత్వాలను సంస్థాన రాజ్యాలు అని కూడా అంటారు. ఇది మాగాణములోని చిన్న రాజకీయ విభాగం. వీటిని రాజు ప్రత్యక్షంగా లేదా ఆంగ్లేయుల ఆధిపత్యానికి లోబడి పరోక్షంగా పరిపాలించిరి.

❖ **ప్రావిన్సు (Provinces)** – ప్రెసిడెన్సి కంటే చిన్న పరిపాలనా విభాగం. ఈ ప్రావిన్స్‌లు బ్రిటీష్ వలస పాలనలో ఉండినవి.

❖ **మండలం (Taluk)** – కొన్ని దక్షిణాసియా దేశాలలో ఉన్న పన్ను లేదా పరిపాలనా ప్రాంతము. జిల్లా పరిధిలోని పరిపాలనా రూపం.

❖ **కేంద్ర ఆర్థిక నివేదిక (Union Budget)** – దీనిని వార్షిక ఆర్థిక నివేదిక అని కూడా అంటారు. కేంద్ర ప్రభుత్వపు ఒక సంవత్సర ఆర్థిక పరిస్థితిని గూర్చిన వివరమైన నివేదిక. ఆర్థిక సంవత్సరము అనగా ప్రతి సంవత్సరము ఏప్రిల్ 1 ప్రారంభించి తర్వాతి సంవత్సరము మార్చ్ 31న పూర్తియగును. దీనిని రెండు రకాలైన నివేదికలుగా విభజిస్తారు. మొదటిది ఆదాయ ఆర్థిక నివేదిక, రెండవది మూలధన ఆర్థిక నివేదిక.

❖ **కేంద్ర పాలిత ప్రాంతాలు (Union Territories)** – కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష నియంత్రణలో నున్న ప్రాంతాలు. రాష్ట్రముల పునర్‌వ్యవస్థీకరణ సమయంలో కొన్ని పరిపాలనా సంస్థలు బలహీనపడి, ఆర్థికంగా అస్థిరంగా మారాయి. ఇవి భౌగోళికంగా చిన్నవి. ఇవి ఫ్రెంచ్ మరియు పోర్చుగీసు వలస పాలనలో నుండి పిదప స్వాతంత్ర్యము పొందిన ప్రాంతాలు.

❖ **వైశ్రాయ్ (Viceroy)** – బ్రిటీష్ వలస పాలనలో ముఖ్యంగా 1858 నుండి బ్రిటన్ సామ్రాజ్యపు ప్రతినిధిగా భారతదేశమును పరిపాలన చేసినవారు. గవర్నర్ జనరల్ అను పదవి వైశ్రాయ్ అని పేరు మార్చబడినది.

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 154 11-03-2023 12:59:49

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును ఎన్నుకొని వ్రాయుము.

1. వలస రాజ్య కాలంలో 21 తుపాకి గుళ్ళ కాల్పుల మర్యాద ఎలాంటి రాచరిక ప్రభుత్వాలకు ఇవ్వబడినది?

   అ) బలమైన సైన్యం గల రాచరిక ప్రభుత్వాలు

   ఆ) రాజ వంశానికి చెందిన రాచరిక పాలకులు

   ఇ) బ్రిటీష్ తూర్పు ఇండియా కంపెనీతో దగ్గరి సంబంధము కలిగియున్న రాచరిక ప్రభుత్వాలు

2. 'భారత స్వాతంత్ర్యముకైన పోరాటము' అను గ్రంథ రచయిత ఎవరు?

   అ) హృదయనాథ్ కుంజ్రు

   ఆ) ప్రొఫసర్ బిపిన్ చంద్ర

   ఇ) పట్టాభి సీతారామయ్య

3. రాష్ట్ర పునర్‌వ్యవస్థీకరణ చట్టం 1956ను పార్లమెంట్ ఆమోదించిన పిదప ఏర్పడిన రాష్ట్రాలు ఏవి?

   అ) ఆంధ్రప్రదేశ్, పంజాబ్, మణిపూర్, త్రిపుర

   ఆ) ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, బీహార్

   ఇ) ఆంధ్రప్రదేశ్, లక్షదీవులు, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, గోవా

   ఈ) ఆంధ్రప్రదేశ్, త్రిపుర, పశ్చిమ బెంగాల్, మద్రాసు

4. పరిశ్రమల స్థాపనకు భూసేకరణ ఎలా చేస్తున్నారు? పరిహారం ఎలా ఇస్తున్నారు?

   అ) 1. స్థానిక ప్రజల సమ్మతిని పొందడం ద్వారా
      2. సంక్షేమ పథకాలతో పరిహారం ఇవ్వడం ద్వారా

   ఆ) 1. ప్రభుత్వం వద్ద సమ్మతిని పొందుట ద్వారా
      2. పునరావాసానికి వెళ్ళు ఆదివాసులకు పరిహారం ఇవ్వడం ద్వారా

   ఇ) 1. ప్రభుత్వం వద్ద పరిశ్రమల నిర్మాణానికి అనుమతి తీసుకోవడం ద్వారా
      2. పరిశ్రమలను ఏర్పాటు చేయుటకు భూమినిచ్చిన ప్రభుత్వానికి పరిహారం ఇవ్వడం ద్వారా

5. పెరియార్ ఈ.వె.రామస్వామి యొక్క 'ఆత్మగౌరవ ఉద్యమము' క్రింది వాటిలో దేనిని ప్రేరేపించింది?

   అ) తమిళనాడు రాష్ట్ర ఏర్పాటు

   ఆ) మద్రాసు మాగాణము తొలగింపు

   ఇ) తమిళ జాతీయవాద స్పృహను ఏర్పరచుట

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 155 11-03-2023 12:59:49

6. రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ లేదా వ్యక్తిగత పెద్దుబడులను ఆశించుటకు కారణం ఏమిటి?

అ) ప్రైవేటువారు ఎక్కువగా పెట్టుబడి పెడతారు

ఆ) రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం నిధులను అసమానముగా పంపిణీ చేయడం.

ఇ) ఎక్కువ అవుతున్న నిరుద్యోగ సమస్య

ఈ) పైవన్నీ

ఉ) పైవేవీ కావు

7. 1956లో నెహ్రూ భాషా ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్‌ను స్వతంత్ర్య రాష్ట్రంగా ఎందుకు ప్రకటించవలసి వచ్చింది?

అ) భారతదేశ కోరికను హైదరాబాద్ నిజాం నిరాకరించడం వలన

ఆ) పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేసి, మరణించడం వలన

ఇ) విశాలాంధ్ర పోరాటం వలన

8. 1950లో గుర్తింపబడిన అధికారిక భాషలు ఎన్ని?

అ) 26

ఆ) 22

ఇ) 12

II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తముగా జవాబులివ్వండి.

1. తుపాకి వందన పద్ధతి దేనిని సూచించును?
2. మాగాణము (Presidency) మరియు ప్రావిన్స్‌లు అనగా నేమి?
3. భూదాన ఉద్యమం యొక్క లక్ష్యాలను పేర్కొనండి?
4. మద్రాసు మాగాణము నుండి ఉద్భవించిన రాష్ట్రాలు ఏవి?
5. స్వాతంత్ర్యము తరువాత భారతదేశంలో విలీనానికి నిరాకరించిన రాచరిక పాలకులను, వారి రాజ్యములను జాబితా చేయండి.

III. క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులివ్వండి.

1. దేశం (Nation) మరియు రాష్ట్రం (State) మధ్య తేడాలను తెలియజేయండి.
2. మతపరమైన అల్లర్లు ఏర్పడడానికి కారణాలను వివరించండి.
3. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోరికను 'ధర్ కమీషన్' ఎలా ఎదుర్కొనెను?
4. మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రాన్ని ప్రకటించడానికి జవహర్‌లాల్ నెహ్రూకి కలిగిన ఒత్తిడి ఏమిటి?
5. రాచరిక రాజ్యములు భారతదేశములో విలీనమగుటలో వి.పి.మీనన్ భాగస్వామ్యం ఏమిటి?

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 156 11-03-2023 12:59:49

IV. క్రింది ప్రశ్నలకు విపులముగా జవాబులివ్వండి.

1. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో ప్రాంతీయ రాజకీయ పార్టీల పాత్రను గురించి చర్చించండి.
2. భాషా ప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో ఫజల్ ఆలీ కమిషన్ పాత్రను వివరించండి.
3. దేశ నిర్మాణాన్ని రూపొందించుటలో ఎదుర్కొన్న ఐదు ప్రధాన సవాళ్ళను పేర్కొనండి.
4. తమిళుల గుర్తింపును రూపొందించడంలో 'ఆత్మగౌరవ ఉద్యమం' యొక్క పాత్ర ఏమిటి?

పరిశీలనా గ్రంథాలు

- Raghavan, G. N. S. *Introducing India*. Indian Council for Cultural Relations, 1983.
- Pal, Sanchari. "The Making of A Nation: How Sardar Patel Integrated 562 Princely States." The Better India, 16 Dec. 2017
- *Reorganisation of States The Approach and Arrangements*. The Economic Weekly, 15 Oct. 1955,
- Premkumar, Heigrujam. "Tag: Reorganisation of States in India." *HEIGNOTES*,
- *Reorganisation, Then and Now*
- "The State, Economic Growth, and Development in India." *Taylor & Francis*,
- Chandra, Bipan. Mukherjee Mridula & Mukherjee, Aditya, India After Independence 1947- 2000, Penguin Books, New Delhi, 1999.
- Karashima, Noboru(Ed)., A concise history of South India; Issues and interpretations, Oxford, New Delhi, 2014.
- Rajayyan.K., History of Tamil Nadu: Past to Present, Ratna Publications, Kanjiramkulam,1995

అంతర్జాల సంధానాలు

- www.thebetterindia.com/124500/sardar-patel-vp-menon-integration-princely-states-india-independence/
- http://citeseerx.ist.psu.edu/viewdoc/download?doi=10.1.1.891.3691&rep = rep1&type= pdf
- selfstudyhistory.com/2015/01/30/the-linguistic-reorganisation-of-states/
- www.epw.in/system/files/pdf/1955_7/42/reorganisation_of_statesthe_approach_and_arrangements.pdf.
- heignotes.com/tag/reorganisation-of-states-in-india/
- frontline.thehindu.com/static/html/fl2626/stories/20100101262602100.htm.
- www.tandfonline.com/doi/full/10.1080/14736480802665238.

12th_Political_Science_Telugu_Medium_Unit_7.indd 157 11-03-2023 12:59:49

అధ్యాయము 8

ప్రణాళిక మరియు అభివృద్ధి రాజకీయాలు



అభ్యసన లక్ష్యాలు

- ప్రణాళిక యొక్క అర్థం, పరిణామం మరియు లక్ష్యాలను అర్థం చేసుకొనుట.
- భారతదేశంలో ప్రణాళికా సంఘం ఏర్పాటు, నిర్మాణం మరియు విధులను గురించి తెలుసుకొనుట.
- భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన ఆదేశిక సూత్రాలను సాధించడంలో ప్రణాళికా సంఘం పాత్రను గురించి తెలుసుకొనుట.
- నీతి ఆయోగ్ ఏర్పాటు, నిర్మాణం మరియు దాని కార్యకలాపాలు గూర్చి చర్చించుట.
- భారతదేశంలో పారిశ్రామికీకరణ విధానము, పరిశ్రమల అభివృద్ధి మరియు ప్రభుత్వపాత్రను గురించి అర్థం చేసుకొనుట.
- భారతదేశంలోని భూసంస్కరణ విధానములను తెలుసుకొనుట.
- భారతదేశంలో హరిత విప్లవ పరిచయము, భారతీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావమును గురించి తెలుసుకొనుట.
- భారతదేశంలో శ్వేత విప్లవం మరియు దాని విజయాన్ని గురించి చర్చించుట.

8.1 ప్రణాళిక : అర్థము, పరిణామము మరియు లక్ష్యములు

స్వాతంత్ర్యమునకు ముందు ప్రణాళికా పద్ధతి

అన్ని ఆర్థిక మరియు రాజకీయ వ్యవస్థలలో ఏదో ఒక రూపంలో ప్రణాళికా పద్ధతి ఆచరణలోయుంది. ప్రభుత్వ వనరులను సుదీర్ఘకాలం ఉపయోగించడానికి ఒక వ్యవస్థను ఏర్పచడమే ప్రణాళికా వ్యవస్థ ఉద్దేశ్యమగును. ఉత్పాదకతను పెంచడం, జాతీయ పంపిణి, ఉపాధిని పెంచడం మరియు సామాజిక సంక్షేమాన్ని పెంచుటయే ప్రణాళిక యొక్క ప్రధానోద్దేశ్యాలు. అన్ని పారిశ్రామిక ఉత్పత్తి సంస్థలు తమ వనరులను ప్రభుత్వ మార్గదర్శకత్వం మరియు పర్యవేక్షణలోనే ఉపయోగించుకొంటాయి. ప్రభుత్వం మరియు ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వం నిర్ణయించిన మినహాయింపులు ఇందులో యున్నాయి. ఒక రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు మరియు ప్రభుత్వ సంస్థల కార్యకలాపాలను ప్రభుత్వం నియంత్రించి, పర్యవేక్షిస్తుంది. ఒక రాష్ట్రం యొక్క అన్ని ఆర్థిక కార్యకలాపాలు దేశ పురోగతి మరియు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో యుంచుకొని తయారు చేయబడతాయి.

ఆధునిక ప్రభుత్వము (modern state) అనునది ప్రజా సంక్షేమ కార్యక్రమములను లక్ష్యంగా గలిగినది. మునుపటి కాలంలోలాగా ప్రస్తుత ఆధునిక ప్రభుత్వాలు "రక్షించే ప్రభుత్వాల" లాగా మాత్రమే పనిచేయలేవు. పూర్వకాలంలో ప్రజారక్షణ మరియు శాంతి భద్రతలు మాత్రమే ప్రభుత్వము యొక్క కార్యముగా పరిగణించబడింది. కానీ, ప్రస్తుత కాలంలో యున్న ప్రజా సంక్షేమ ప్రభుత్వాల పాత్ర చాలా సమగ్రమైనది. అది సుపరిపాలన మాత్రమేగాక ప్రజల సామాజిక ఆర్థిక న్యాయాన్ని కూడా నిర్ధారిస్తుంది. ప్రజాస్వామ్య ప్రభుత్వము ఆధునిక ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడానికి అవకాశాలను అందిస్తుంది. ఒక దేశం తన వెనుకబాటుతనం

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 158 11-03-2023 13:01:35

నుండి బయటపడి, పురోగతివైపు వెళ్ళడానికి సమాజ – ఆర్థిక సంస్కరణలను ప్రతిపాదించి అమలు చేస్తోంది. భారతదేశంలో ప్రస్తుత కాలమునకు మాత్రమేగాక భవిష్యత్ అభివృద్ధిని అందుకొనే విధంగా దేశ వనరులను తగిన విధంగా ఉపయోగించి ప్రణాళికలను ఏర్పరచడానికి ప్రణాళికా సంఘం రూపొందించబడింది.

కృత్యము

బృంద చర్చ

తరగతిలో గల విద్యార్థులను ఐదు నుండి ఆరు సభ్యులు గల బృందాలుగా విభజించుకొని క్రింది విషయములను గూర్చి చర్చించండి.

ఒకరికి అభివృద్ధిగా కనబడునది ఇంకొకరికి అభివృద్ధిగా కనబడుటలేదు ఎందుకు? చర్చించుము.

ఉదాహరణ 1: ఎక్కువ జీతము కార్మికుల అభివృద్ధికి ఉపయోగపడును. కానీ అది యజమానులకు నష్టం కలిగించును.

ఉదాహరణ 2: ఒక ధనవంతుడైన రైతు లేదా వర్తకుడు తన ఆహార పదార్థములను ఎక్కువ ధరకు అమ్మాలని చూస్తాడు. కానీ ఒక పేద కార్మికుడు దానిని తక్కువ ధరకు కొనాలని అనుకొంటాడు.

ఉదాహరణ 3: ఒక క్రొత్త ఆనకట్ట నిర్మించడం వలన ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి, తక్కువ ఖర్చుతో జరుగును. కానీ క్రొత్త ఆనకట్ట వలన ప్రజలు తమ జీవనాధారాన్ని కోల్పోతారు.

ఉదాహరణ 4: విద్యుత్ అధికముగా అవసరమవడం వలన పరిశ్రమల యజమానులు ఎక్కువ ఆనకట్టలు కావాలని సూచిస్తారు. కాని క్రొత్త ఆనకట్టలు నిర్మించడం వలన చాలా వ్యవసాయ భూములు నీటిలో మునిగి ప్రజల జీవితం దుర్భరమవుతుంది.

ఇటువంటి తరుణములో సుస్థిర అభివృద్ధి (sustainable development) అనే సిద్ధాంతం పరిగణించబడుతుంది.

భారతదేశము స్వాతంత్ర్యమునకు మునుపే ఆర్థిక ప్రణాళికల అవసరాన్ని గుర్తించి యుండినది.


M. విశ్వేశ్వరయ్య


జవహర్‌లాల్ నెహ్రూ


నేతాజి సుభాష్‌చంద్రబోస్

1936లో ఎం.విశ్వేశ్వరయ్య "భారతదేశపు ఆర్థిక ప్రణాళిక" అను అంశముపై ఒక గ్రంథాన్ని వ్రాశారు. అందు భారతదేశం కొరకు ఒక దశాబ్ద కాలానికైన ప్రణాళికను ప్రతిపాదించారు. అతనే భారతదేశపు ఆర్థిక ప్రణాళిక యొక్క మార్గదర్శి అని పరిగణించబడుతారు. నేతాజి సుభాష్ చంద్రబోస్ ప్రయత్నం వలన 1938లో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో జాతీయ ప్రణాళికా సంఘము ఏర్పరచబడింది. భారతదేశము ఎదుర్కొననున్న వివిధ ఆర్థిక సమస్యలను తీర్చడానికి దేశవ్యాప్త ఆర్థిక వ్యవస్థను రూపొందించుటయే దీని లక్ష్యమగును. అపుడే రెండవ ప్రపంచ యుద్ధము ఏర్పడి, జాతీయ నాయకులను జైలులో యుంచినందున ఈ సంఘం వలన జాతీయ ప్రణాళికను ఏర్పరచుటకు వీలు కాలేదు. 1944లో భారతీయ పరిశ్రమల వ్యవస్థాపకులచే ఒక ఆర్థిక అభివృద్ధి ప్రణాళిక ఏర్పరచబడింది. ఇది బొంబాయి ప్రణాళిక అని పిలువబడినది.

ప్రజా ప్రణాళిక అని పిలువదగు ఈ ప్రణాళికను ఎం.ఎన్.రాయ్ ప్రతిపాదించారు. ఈ ప్రణాళికలో వ్యవసాయ అభివృద్ధికి, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చారు. 1944లో శ్రీమన్ నారాయణ అగర్వాల్ గాంధేయ ప్రణాళికను ప్రతిపాదించారు. పిదప 1950లో జయప్రకాశ్ నారాయణ్‌చే సర్వోదయ ప్రణాళిక ప్రకటింపబడినది. ఇలాంటి ప్రణాళికలు అన్నియూ భారత ఆర్థిక స్థితిని పెంపొందించే లక్ష్యమును కలిగియుండినవి.


M.N.రాయ్


శ్రీమాన్ నారాయణ్ అగర్వాల్


జయప్రకాశ్ నారాయణ్

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 159 11-03-2023 13:01:36

స్వాతంత్ర్యమునకు తర్వాత ప్రణాళిక

స్వాతంత్ర్యమునకు పిదప రూపొందించిన భారత రాజ్యాంగములో సకల ప్రజలకు సామాజిక – ఆర్థిక న్యాయాన్ని అందించే విధంగా రాజ్యాంగములోని IVవ భాగమునందలి ప్రభుత్వ విధానానికి మార్గదర్శకాలను చేర్చారు. ఆర్థికాభివృద్ధిలో సామాజిక న్యాయం కల్పించాల్సిన ప్రాముఖ్యతను గురించి రాజ్యాంగ రూపకర్తలకు బాగా తెలుసు. ఇందువలన ప్రణాళిక అనునది దీర్ఘకాల అభివృద్ధిని ప్రాతిపదికగా గలిగియుండాలని తలచారు. దీని ప్రకారము ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి ప్రణాళికను ఒక సాధనంగా భారతప్రభుత్వం స్వీకరించింది. దేశ ఆదాయాన్ని, వ్యక్తిగత ఆదాయమును పెంచెడి ఉత్పాదకతను పెంచే లక్ష్యముతోనే భారత ప్రణాళిక సంఘము ఏర్పాటు చేయబడింది. ఉపాధి హామీ, ధనిక మరియు పేదల మధ్య ఆర్థిక అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా ప్రణాళికా సంఘము పనిచేస్తుంది. దేశంలో సమసమాజమును సృష్టించడంలో ప్రభుత్వానికి కీలక పాత్ర ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రణాళిక సంఘాన్ని రూపొందించారు. దీని ద్వారా సామాజిక ఆర్థిక న్యాయాన్ని నిర్ధారిస్తుందని మరియు ఆర్థిక వృద్ధిని సాధిస్తుందని భావించారు.

8.2 భారతీయ ప్రణాళికా సంఘము (Planning Commission of India)

భారత ప్రణాళికా సంఘము 1950వ సంవత్సరము మార్చి నెలలో రూపొందించబడింది. భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో దీనిని ఏర్పాటు చేశారు. భారత ప్రభుత్వ తీర్మానము ద్వారా తీసుకురాబడిన భారత ప్రణాళికా సంఘము దేశ వనరులను అత్యంత సమర్థవంతంగా మరియు సమతుల్యంగా ఉపయోగించుకొనే ప్రణాళికను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకొంది. ప్రణాళికలను రూపొందించడానికి సంబంధించిన ఒక సలహాదారుగా మాత్రమే ప్రణాళికా సంఘము పనిచేస్తుంది. ఆ పథకాలను అమలు చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కర్తవ్యం.

కృత్యము

భారతదేశపు 12 పంచవర్ష ప్రణాళికల యొక్క విశిష్ట లక్ష్యాలు మరియు అవి సాధించిన విజయాలను అధ్యయనం చేయండి.

ప్రణాళిక సంఘపు విధులు

దేశ భవిష్యత్ అభివృద్ధికి కావలసిన వనరులను అంచనా వేయడం ప్రణాళికా సంఘపు విధులగును. మానవ వనరులు, మూలధనం, ముడి పదార్థాలు మొదలగునవి ఇందులో ఉంటాయి. ఆధార వనరులను సమర్థవంతంగా సమతుల్యంగా ఉపయోగించుకోవడానికి ప్రణాళికలు రూపొందించడమే సంఘపు ప్రాథమిక విధులగును. ప్రాధాన్యతా క్రమంలో శాఖలు గుర్తింపబడి వనరులను కేటాయించాలి మరియు ప్రతి దశలో ప్రణాళికల అమలు మరియు పూర్తిచేయడంలో ప్రణాళిక సంఘం బాధ్యత తీసుకొంటుంది. కావున, అభివృద్ధికి అడ్డంకిగా గల పరిస్థితులను గుర్తించుట సంఘం యొక్క బాధ్యతయగును.

కృత్యము

ఆలోచించండి, జతచేరండి, పంచుకోండి.

అంశము 1 : సామాజిక అభివృద్ధికి మానవ అభివృద్ధియే ప్రాతిపదిక.

అంశము 2 : డబ్బుతో అన్నింటిని కొనలేము. కావున, సేవా మనస్తత్వము పెంచుకోవాలి.

దేశంలో ఎప్పటికపుడు పరిస్థితులకు తగ్గట్లు ప్రణాళికలను నేర్పుగా అమలు చేయుటకు కావలసిన మార్గదర్శకాలను, ప్రణాళిక యొక్క వివిధ దశలలో పూర్తి చేయవలసిన లక్ష్యాలను ప్రణాళిక సంఘము సూచిస్తుంది. కావున, ప్రణాళికా కార్యక్రమములు తగిన వ్యవధిలో మదింపు చేయబడాలి. తద్వారా తగిన ప్రణాళికలు ఏర్పరచబడి అమలు పరచబడుతాయి. ఈ ప్రక్రియలో తగిన ప్రణాళికలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించడానికి సలహాదారుగా ప్రణాళికా సంఘం పనిచేస్తుంది. కొన్ని నిర్దిష్ట

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 160 11-03-2023 13:01:36

సమస్యలు ఏర్పడునపుడు, దానిని సమీక్షించి ప్రభుత్వానికి సలహాలనిచ్చుట ప్రణాళికా సంఘం యొక్క విధులగును. అంతేగాక ప్రతి రంగంలో నిర్దేశిత కాలంలో సాధించవలసిన లక్ష్యాలను నిర్ణయించి, ఆర్థికవృద్ధి రేటును నిర్ణయించడం ప్రణాళికా సంఘం యొక్క పనియగును.

సంస్థాగత కూర్పు మరియు వ్యవస్థాపన (Composition and Organization)

ప్రణాళికా సంఘంలో ప్రధానమంత్రి, నలుగురు శాశ్వత సభ్యులు, క్యాబినెట్ శ్రేణిలో గల కొందరు తాత్కాలిక సభ్యులు యుంటారు. సాంకేతిక రంగం, ఆర్థిక రంగం, పరిపాలనా రంగం మొదలగువాటి నుండి ప్రతిభావంతులను శాశ్వత సభ్యులుగా నియమించుకుంటారు. ప్రధానమంత్రి అధ్యక్ష బాధ్యతలను స్వీకరించి, సంఘం పనులు సజావుగా నడిచేలా సహకరిస్తారు.

పరిపాలనా సంస్కరణల కమిషన్ చేసిన ప్రతిపాదనలను అంగీకరించి ప్రణాళికా సంఘం మార్చి ఆమర్చబడినది. దీని ప్రకారము సమావేశాలకు ప్రధానమంత్రి అధ్యక్షత వహిస్తారు. సంఘపు ఉపాధ్యక్ష బాధ్యతలో నియమించబడు వ్యక్తి సంఘపు పాలనాధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. ముసాయిదా ప్రణాళికలను తయారు చేసి, వాటిని కేంద్ర మంత్రి కార్యదర్శి, నలుగురు శాశ్వత సభ్యులు, తాత్కాలిక సభ్యులగు కేబినెట్ మంత్రులున్న కేంద్ర మంత్రిమండలికి అందించును. ఆర్థికమంత్రి మరియు ప్రణాళికా మంత్రులు ప్రణాళిక సంఘం యొక్క అధికార సభ్యులుగా, ఒక IAS అధికారి సభ్యుడుగాను ప్రణాళికా సంఘంలో ఉండెదరు. ప్రణాళికలను పర్యవేక్షించు బాధ్యతలను శాఖా కార్యదర్శులకు, దిగువస్థాయి కార్యదర్శుల స్థాయిలోనున్న ఉన్నతాధికారులకు ఇస్తారు. ప్రణాళికా కమిషన్ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వమునకు ప్రాతినిధ్యము ఇవ్వబడుటలేదు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వపు సంస్థయగును.

ప్రణాళికా సంఘం సమిష్టి బాధ్యత అనే సూత్రం ప్రకారం పనిచేస్తుంది. సాధారణ విభాగము, విషయ విభాగము, కార్యనిర్వాహక విభాగము అని మూడు విభాగాలుగా సంఘము విభజింపబడియున్నది. ఆర్థికానికి సంబంధించిన అన్ని విధులను సాధారణ విభాగం చేపడుతుంది. ఆహారము, వ్యవసాయము, విద్యుత్, నీటి పారుదల, రవాణా మొదలగు ప్రణాళికలు విషయ విభాగములో చేరును. సాధారణ పరిపాలనా శాఖ మరియు మదింపు విభాగము కూడా ప్రణాళికా సంఘము నందు ఉండును.

ఇవిగాక కొన్ని ఇతర విభాగములు ప్రణాళికల ఏర్పాటు మరియు అమలుకు సంబంధించి పనిచేయును. అవి క్రమముగా

i) జాతీయ ప్రణాళికా మండలి (National Planning Council)

4వ పంచవర్ష ప్రణాళికా సమయములో 1965లో జాతీయ ప్రణాళికా మండలి ఏర్పరచబడినది. విజ్ఞాన శాస్త్రము, ఇంజనీరింగ్, ఆర్థిక శాస్త్రము మొదలగు శాఖలో నున్న ప్రతిభావంతులతో ఏర్పడు ఈ కమిటీ వ్యవసాయము, భూసంస్కరణలు, నీటిపారుదల, విద్య, ఉపాధి, పరిశ్రమలశాఖ, వ్యాపారము, నిర్వాహకశాఖ, కుటుంబ నియంత్రణ, సామాజిక సంక్షేమము, ప్రకృతి వనరులు, రవాణా, అంతర్జాతీయ వ్యాపారము మొదలగు శాఖలను పర్యవేక్షిస్తుంది (శాఖలలో పని చేస్తుంది). ఇందులోని ప్రతి శాఖకు కావలసిన వాటిని గూర్చి పరిశీలించి ప్రణాళికా సంఘమునకు నివేదిక ఇవ్వవలసినది ఈ కమిటీ యొక్క బాధ్యతయగును.

ii) జాతీయ అభివృద్ధి మండలి (National Development Council (NDC)

ప్రధానమంత్రి అధ్యక్షత వహించు జాతీయ అభివృద్ధి మండలిలో రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ సభ్యులగుదురు. రాష్ట్రములను అనుసంధానించుట వలన ప్రతి రాష్ట్రములోనూ ప్రణాళికలు అమలుచేయుటకు సాధ్యపడింది. జాతీయ అభివృద్ధి మండలి సమావేశాలలో కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ మంత్రులు కొన్ని సమయాలలో పాల్గొనుటలేదు. ప్రణాళికలు అమలు చేయుటను అపుడపుడు పరిశీలించుట, రాష్ట్ర అభివృద్ధికి చెందిన ఇతర సమస్యలను గూర్చి చర్చించుట, ప్రణాళికలను

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 161 11-03-2023 13:01:36



సమర్థవంతంగా అమలు పరచుటకు ప్రతిపాదనలు రూపొందించుట, ప్రణాళికలను అమలు పరచుటలో ప్రజల యొక్క సహకారం (పాత్రను) నిర్ధారణ చేయుట ఈ మండలి యొక్క పనియగును. భవిష్యత్ అభివృద్ధికి అవసరమైన వనరులను గుర్తించి నిర్వాహక కార్యములను సమర్థవంతంగా అమలు చేయు విధంగా ఈ మండలి తన విధులను నిర్వహిస్తుంది.

కృత్యము

కార్టూన్ చిత్ర వివరణ

మన పౌరులు ఆర్థిక చలనాన్ని ఏ విధంగా ప్రోత్సహించుచున్నారో ఈ చిత్రం తెలియజేస్తున్నది. క్రింది అంశాలను గూర్చి నీకు తెలిసినదేమిటో తరగతి గదిలో చర్చించండి.



1) దేశ ఆర్థిక కార్యకలాపాలు
2) ప్రజల సామాజిక సంక్షేమం
3) ఆర్థిక అభివృద్ధి ముఖ్యత్వము
4) సామాజిక – ఆర్థిక న్యాయం
5) ఉపాధి కల్పన

పేదరిక నిర్మూలన ప్రయత్నాలు

భారతదేశము ఎదుర్కొనుచున్న ముఖ్య సమస్యలలో పేదరికము ఒకటి. దేశ ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచడంతోపాటు, ప్రజల జీవనశ్రేణిని అభివృద్ధి పరచుటను ప్రణాళిక కమిటీ లక్ష్యముగా గలిగియున్నది. ఆర్థిక అభివృద్ధి అనునది అన్ని విభాగాలను కలుపుకొని పోవాలి. సాధారణ ప్రజల జీవన ప్రమాణాలు వారి ఆర్థిక స్థితితో ముడిపడి ఉన్నాయనే భావన అర్థం చేసుకోవాలి. అందరికీ ఆహారం, దుస్తులు ఆశ్రయం కల్పించడం మరియు వారు నాగరికమైన జీవితాన్ని గడపడానికి కావలసిన విద్య, ఆరోగ్యము మొదలగు వాటిని పొందునట్లు జీవన ప్రమాణమును నిర్ధారించుట ప్రభుత్వపు ముఖ్యమైన కర్తవ్యంగా గ్రహించబడియున్నది. అయినప్పటికి ఆర్థిక వృద్ధి, పేదరిక నిర్మూలన అనునది ఇప్పటికీ సవాలుగానే యున్నది. కావున, 4వ పంచవర్ష ప్రణాళిక నుండి ప్రభుత్వము ఈ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. 1970ల ప్రారంభంలో "పేదరికాన్ని నిర్మూలిద్దాం" అనే పిలుపును తీవ్రతరం చేసింది.

పేదరిక నిర్మూలనా మార్గాలలో ఉపాధి కల్పన ముఖ్యమైనదిగా భావింపబడుతుంది. నిరుద్యోగం కారణముగా, సరియైన పనులు లభించని కారణముగా చాలా సమస్యలు ఏర్పడుచున్నాయి. అన్ని పంచవర్ష ప్రణాళికలు ఉపాధికి ముఖ్యత్వమిచ్చుచున్నవి.

సామాజిక న్యాయమును నిర్ధారించుట

ఆర్టికల్ 38(2) ప్రకారం "ముఖ్యంగా ఆదాయ అసమానతలను తగ్గించడం మరియు దేశంలోని వివిధ ప్రాంతాలు, వివిధ వృత్తులు, వ్యక్తులు మరియు ప్రజా సమూహాల మధ్య అర్హతలు, సౌకర్యాలలో అసమానతలను తొలగించడం ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకోవాలి". ప్రణాళికలను రూపొందించువారు ఈ విభాగమును దృష్టిలో యుంచుకొని ప్రణాళికలను తయారుచేస్తారు.

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 162 11-03-2023 13:01:36

సామాజిక న్యాయాన్ని నిర్ధారించుట అనునది ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రణాళికా దశకు ముడిపడి యుంది. అభివృద్ధికి మార్గదర్శకాలు రూపొందించేటపుడు విద్య, ఉపాధికి సంబంధించి అందరికి సమాన అవకాశాలను కల్పించడం చాలా ముఖ్యం. సామాజిక ఆధారిత సమాజాలను సృష్టించడం ద్వారా, సంపద కొద్ది మంది చేతుల్లో మాత్రమే పేరుక పోకుండా నిరోధించవచ్చు మరియు దోపిడీ, అణచివేత వంటి దురాగతాలు అంతమవుతాయి.

చారిత్రాత్మకంగానే భారతీయ సమాజంలోని ఒక వర్గం మరొక వర్గాన్ని అణచివేసి, దోపిడీ చేస్తూ వచ్చింది. అందుకే ఇటువంటి పురాతన శక్తులు మరియు సామాజిక రుగ్మతలను నివారించడానికి పరిష్కార మార్గాలు కనుగొనడం రాజ్యాంగ సృష్టికర్తలకు సవాలుగా మారింది. ప్రాథమిక హక్కుల గురించి సూచించే రాజ్యాంగంలోని Part III ప్రకారం ఒక వ్యక్తి సంపూర్ణ జీవితాన్ని గడపడానికి హక్కు కలదు. అన్ని హక్కులు పౌరులందరికీ రక్షించబడిన ప్రాథమిక హక్కులగును. Part IV ప్రభుత్వ విధాన మార్గదర్శకాలు, ప్రజల ఆదాయంలో యున్న అసమానతలను తగ్గించి, సమతుల్య సమాజం ఏర్పడటాన్ని నిర్ధారించు విధముగా ప్రభుత్వ కార్యక్రమములు యుండాలని పేర్కొంది.

ప్రణాళికా కమిటీ దృష్టి సారించవలసిన మరొక ముఖ్యమైన భాగము గ్రామీణ, పట్టణ

మానవ వ్యర్థాలను మానవులే తొలగించు పరిస్థితి.



మానవ వ్యర్థాలను మానవులే తొలగించు పరిస్థితి కొనసాగటం రాజ్యంగ హక్కులకు విరుద్ధమని 2011లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇటువంటి ప్రమాదకరమైన వృత్తులలో నిమగ్నమైన వారికి సరైన రక్షణ కల్పించడం సంబంధిత ప్రభుత్వ, సంస్థల కర్తవ్యం. అయితే ఇప్పటికీ భారతదేశంలోని పలు పట్టణాలలో (నగరాలలో) ఈ స్థితి కొనసాగుతుంది.

విశ్వవ్యాప్త బహుపరిమాణ పేదరిక సూచిక 2018 (MPI)

ఆర్థిక అసమానతలను అధిగమించి పేదరికాన్ని తొలగించడానికి బహు పరిమాణ వైఖరుల ముఖ్యత్వము, వనరుల అభివృద్ధికి కార్యప్రణాళిక 2030కు మరలా నిర్ధారించబడినది. వనరుల అభివృద్ధి లక్ష్యము – 1 పేదరికాన్ని అన్ని రూపాలలోనూ అంతం చేయాలని పిలుపునిచ్చింది. ఇందుకు ప్రత్యేక కార్యక్రమములను చేపట్టు ప్రయత్నములు ప్రపంచవ్యాప్త బహు పరిమాణ పేదరిక సూచిక 2011 లో ప్రారంభించింది. క్రమంగా పేదరికాన్ని అన్ని రూపాలలోనూ తొలగించడానికి క్రొత్త మార్గములు చేపట్టారు.

2018 MPI అంచనాలు (మిలియన్లలో)



2018లో చేపట్టిన అంచనాల ప్రకారము 105 దేశములలో పేదరికము వివిధ పరిమాణములలో యుండుటను ప్రపంచ వ్యాప్త బహుపరిమాణ సూచిక అంచనా వేసింది. ప్రపంచ జనాభాలో 77 శాతం ప్రజలు ఈ విధంగా పేదరికంలో చిక్కుకొని యున్నారు.

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 163 11-03-2023 13:01:37

2018 MPI: పరిమాణములు, సూచికలు, లేమి వ్యత్యాసాలు మరియు అంచనా భారం

ప్రజలు ఏ విధంగా, వివిధ కారణాల వలన, విభిన్న పరిస్థితులలో పేదరికమునకు గురియగుతారనెడి ఆర్థిక కారణములను కనుగొనుటకు ప్రపంచవ్యాప్త బహు పరిమాణ పేదరిక పట్టిక సమీక్షించింది. అపుడు మూడు ముఖ్య పరిమాణములైన ఆరోగ్యము, విద్య, జీవన విధానంలో ప్రజలు వెనుకబడియుండుట గుర్తించబడినది. వీటి నాణ్యత 10 సూచికలుగా కొలవబడింది. పేదరికంలో యుండు ప్రజలలో కనీసం మూడింట ఒక భాగము ప్రజలు క్రింది స్థాయిలో జీవించుట కనుగొనబడినది.

పేదరిక పరిమాణాలు	సూచిక	నివాస స్థలాల్లో లేమి	అంచనా భారం
ఆరోగ్యము	పోషకాహారం	70 వయస్సు దాటిన వృద్దులు లేదా పిల్లలు పోషకాహార లోపము వలన బాధింపబడుట	1/6
	శిశు మరణాలు	పుట్టిన 5 సంవత్సరములలోపు శిశువు మరణించుట	1/6
విద్య	పాఠశాల విద్య	10 లేదా దానికి మించిన వయస్సు గల సంవత్సరములు పాఠశాలలో గడిపినవారు.	1/6
	పాఠశాల హాజరు	పాఠశాల వయస్సులో 8వ తరగతి కూడా పూర్తి చేయకుండా మధ్యలో ఆగు పిల్లలు	1/6
జీవన ప్రమాణం	వంట ఇంధనం	కట్టెలు, పిడకలు, బొగ్గు మొదలగు వాటిని ఉపయోగించి వంట చేయుట	1/18
	పారిశుధ్య వసతులు	వనరుల అభివృద్ధి మార్గదర్శకత్వాల ప్రకారము పారిశుధ్య వసతి లేకపోవుట లేదా చుట్టు ప్రక్కల యుండువారులాగా ఎదగలేని పరిస్థితి.	1/18
	త్రాగు నీరు	వనరుల అభివృద్ధి మార్గదర్శకత్వాల ప్రకారము రక్షిత త్రాగునీటి సౌకర్యం లేకపోవుట లేదా ఇంటి నుండి కనీసము 30 నిమిషములు నడచి వెళితే మాత్రమే త్రాగునీరు దొరకు పరిస్థితి.	1/18
	విద్యుదీకరణ	విద్యుత్ సౌకర్యము లేని ఇండ్లు	1/18
	నివాస గృహాలు	సరియైన పైకప్పు, గోడలు, గచ్చు లేని ఇల్లు మరియు ప్రకృతి సిద్ధముగా లభించు వస్తువులతో చేసిన పైకప్పు, గోడలు, మరియు గచ్చును ఏర్పరచుకొనుట.	1/18
	ఆస్తిపాస్తులు	రేడియో, టీవీ, టెలిఫోను, కంప్యూటర్, ఎద్దులబండి, స్కూటర్, మోటారు సైకిల్, ఫ్రిడ్జ్ వంటి వాటిలో ఒకటి కంటే ఎక్కువ వస్తువులు లేకపోవుట, స్వంతంగా కారు లేకపోవుట.	1/18

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 164 11-03-2023 13:01:37

అసమానతలగును. ఆర్థికాభివృద్ధి, పారిశ్రామికీకరణ, పట్టణీకరణ మొదలగు వాటికైన కార్యక్రమములు ఎక్కువైనపుడు, భారతీయ సమాజములో, ఆర్థికంలో సమస్యలు వస్తాయి. గ్రామములు మరియు పట్టణములలో నివశించు ప్రజల అభివృద్ధిలో కనిపించు అసమానతలు రాజ్యాంగములో సూచించబడిన విధాన సూత్రాలకు వ్యతిరేకంగా అసమానత్వాన్ని ప్రేరేపిస్తాయి. కావున ఈ అసమానతలను తొలగించి సమానత్వాన్ని నిర్దారించు విధంగా గ్రామ ఆర్థికమును అభివృద్ధిపరచడానికి పలు ప్రణాళికలను ప్రణాళికా కమిషన్ ప్రతిపాదించియుంది.

ప్రజాస్వామ్య సోషలిజం (Democratic Socialism)

భారతదేశము స్వాతంత్ర్యము పొందిన సమయములో దేశాన్ని ఎలా పాలన చేయాలి, ఎలా ప్రణాళికలు వేయాలి అనేవాటిలో వివిధ సమస్యలుండినవి. వీటిలో సుదీర్ఘకాల అభివృద్ధికి తగిన ఉత్తమమైన ప్రణాళిక ఏదని తెలుసుకోవడము ఒక ప్రధాన సమస్య. జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశ ప్రణాళికా శిల్పి (రూప శిల్పి). అతనికి సంబంధించినంత వరకు సోవియట్ యూనియన్ అనుసరించిన ప్రణాళికా పద్ధతులు మాత్రమేగాక పెట్టుబడిదారీ విధానం యొక్క ఉదారవాద విధానాలు కూడా ఆకర్షించాయి. ఈ రెండు విధానాలను కలిపి భారతదేశంలో అనుసరించాలని అతను ఆశించెను. ఇదియే ప్రజాస్వామ్య సోషలిజం అని పిలువబడినది.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థ (Mixed Economy)

సమాజాన్ని రక్షించే విధంగా ప్రభుత్వ రంగ మరియు ప్రైవేటు రంగ సంస్థలను ఉత్తేజపరచు ఉదారవాద విధానాలను ప్రోత్సహించుట మిశ్రమ ఆర్థిక విధానము అనబడును. దీని ద్వారా ఉత్పత్తి సంస్థలను సాంఘికీకరణ గావించి ఆర్థిక వ్యవస్థగా నియంత్రించు అధికారములు ప్రభుత్వమునకు ఇవ్వబడియున్నది. ప్రస్తుతం భారతదేశము అనుసరిస్తున్న మిశ్రమ ఆర్థిక విధానము ప్రపంచములో పలు దేశాలను ఆకర్షిస్తూ ఉంది. 1956 ఏప్రిల్ నెలలో పారిశ్రామిక విధానమును భారత పార్లమెంట్ అంగీకరించినది. దేశ ఆర్థిక విధాన మార్గదర్శిగా దీనిని అనుసరించబడుచున్నది. ఈ తీర్మానం ఆధారంగా పంచవర్ష ప్రణాళికలు తీసుకరాబడినవి. ప్రజాస్వామ్య సోషలిజాన్ని అందుకునే విధంగా ప్రభుత్వమునకు ఎక్కువ అధికారములు ఇవ్వబడి యున్నవని గుర్తించవలయును.

పారిశ్రామిక రంగం మూడు విభాగములుగా విభజింపబడియున్నది. మొదటిది పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలోని పరిశ్రమలు. రెండవది ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రభుత్వరంగ సంస్థలలో చేర్చడానికి అవకాశాలు గలిగిన సంస్థలు. మూడవది ప్రైవేటు సంస్థలు. అన్ని పరిశ్రమల విభాగాలను ప్రభుత్వము నియంత్రిస్తుంది. మూడవ భాగమైన ప్రైవేటు పరిశ్రమలు ఆదాయాన్ని లేదా స్వలాభాన్ని మాత్రమే లక్ష్యంగా (ఉద్దేశ్యంగా) యుంచుకొనక, మొత్తం సమాజ ప్రయోజనాలను రక్షించే విధంగా పనిచేస్తాయి. సమాజ సంక్షేమానికి ప్రాధాన్యత యుంటుంది.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థ యొక్క ముందస్తు షరతుగా ప్రణాళిక పరిగణించబడుతుంది. ప్రభుత్వ రంగ మరియు ప్రైవేటు రంగ ప్రయోజనాలు సామాజిక సంక్షేమంతో కలిసియుండాలి. దీనిననుసరించి పంచవర్ష ప్రణాళికలు రూపొందించి ఆర్థికాభివృద్ధిని, సామాజిక న్యాయాన్ని సాధించే విధంగా అమలు చేయబడుతుంది. సరైన అభివృద్ధికి తగిన ప్రణాళికలను అనుసరించడం ప్రభుత్వ బాధ్యతయగును.

పి.వి.నరసింహారావు నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడిన తర్వాత, 1991 జూలైన ఆర్థిక సంస్కరణలు పరిచయం చేయబడినవి. భారత ఆర్థిక వ్యవస్థపై అధికారులకు యుండిన నియంత్రణలను తగ్గించి, భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానించి సరళీకృతం చేయడం దీని లక్ష్యం. దీని ప్రకారం ఏర్పరచబడిన సంస్కరణలు పారిశ్రామిక అనుమతులు, విదేశీ పెట్టుబడుల అనుమతులు, విదేశీ సాంకేతికతలు మరియు ప్రభుత్వ రంగ విధానాలను ప్రభావితం చేశాయి.


పి.వి. నరసింహారావు

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 165 11-03-2023 13:01:37



ఏడవ పంచవర్ష ప్రణాళిక 1990లో పూర్తయినది. ఆనాటి దేశ ఆర్థిక పరిస్థితిని తలచి తదుపరి (ఎనిమిదవ) పంచవర్ష ప్రణాళికను ప్రవేశ పెట్టలేదు. తరవాత 1990 – 91, 1991–92 లలో రెండు వార్షిక ప్రణాళికలు ప్రవేశపెట్టారు. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికను 1992లో ప్రవేశపెట్టారు.

నీతి ఆయోగ్ (NITI AAYOG)

The National Institution for Transforming India

ప్రణాళికా విధానంలో 2015వ సం॥ భారత ప్రభుత్వం మార్పును తీసుకువచ్చింది. ప్రణాళికా సంఘమునకు బదులుగా నీతి ఆయోగ్ (భారతదేశ మార్పునకు జాతీయ సంస్థ) అనే క్రొత్త కమిషన్‌ను ప్రవేశపెట్టింది. మొత్తం ప్రణాళికా ప్రక్రియను మరింత వికేంద్రీకరించే లక్ష్యంతో ఈ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుట మరియు అమలులో రాష్ట్ర ప్రభుత్వములు సమర్థవంతంగా పాల్గొనడానికి వీలవుతుంది. సహకార సమాఖ్య వ్యవస్థను సృష్టించే లక్ష్యంతో రాష్ట్రాలు విస్తృతంగా సహకరిస్తాయి. అది అవసరమైన ప్రణాళికలపై దృష్టిసారించుటతో బాటు, మొత్తం ప్రక్రియలో జనాభాలోని అన్ని వర్గాల వారిని చేర్చుకొని అభివృద్ధి ప్రక్రియలో ఒక భాగంగా యుండేటట్లు చేస్తుంది.

నీతి ఆయోగ్ ప్రభుత్వ ఆలోచనా ఝరి (think tank) వలే పనిచేస్తుంది. ఇది ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో తగిన సాంకేతిక సలహాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందిస్తుంది. జాతీయ మరియు అంతర్జాతీయ ప్రాముఖ్యత గల అన్ని సమస్యలకు సలహాలనిచ్చి మన దేశానికి

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 166 11-03-2023 13:01:37

ప్రపంచములోని ఇతర దేశాలకు ఏవి ఉత్తమమైన పద్ధతులని అన్వేషించి సూచిస్తుంది. జనవరి 1, 2015న కేంద్ర మంత్రివర్గం ఒక తీర్మానం ద్వారా కేంద్ర ప్రభుత్వ ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసి నీతి ఆయోగ్‌ను రూపొందించింది.

నిర్మాణం (Structure)

నీతి ఆయోగ్ అధ్యక్షుడుగా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు. అతను ఒక ఉపాధ్యక్షుడిని నియమిస్తారు. దీనిలో ఐదు మంది శాశ్వత సభ్యులు మరియు ఇద్దరు తాత్కాలిక సభ్యులు ఉంటారు. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినంట్ గవర్నర్లు కలిగిన పాలనా కమిటి యుంటుంది. రాష్ట్రములు లేదా మండలముల నిర్దిష్ట సమస్యలను గూర్చి చర్చించుటకు మండల కమిటీలు ఏర్పరచబడియున్నవి. ఇది నిర్దిష్ట కాలపరిమితిలో పని చేయును. నిర్ధిష్ట రంగానికి చెందిన నిపుణులు, నిష్ణాతులు వంటివారిని ప్రత్యేక అధికారులుగా ఆహ్వానించే హక్కు ప్రధానమంత్రికి గలదు. తాత్కాలిక సభ్యులుగా ప్రముఖ విశ్వవిద్యాలయాలు మరియు పరిశోధనా కేంద్రాలకు చెందిన వారిని నియమిస్తారు. ఎక్స్ అఫిషియల్ సభ్యులుగా కేంద్ర మంత్రివర్గము నుండి నలుగురు కేంద్ర మంత్రులను నియమిస్తారు. నీతి ఆయోగ్‌కు ఒక కార్యనిర్వాహణాధికారి (CEO) యుంటారు.

కృత్యము

ప్రణాళికా కమిషన్ మరియు నీతి ఆయోగ్ మొదలగు వాటి విధులను సరిపోల్చి పట్టికను తయారు చేయండి.

భారతదేశము వైవిధ్యము మరియు భిన్నత్వము కలిగిన దేశమని భారత ప్రభుత్వము గుర్తించియుంది. ప్రతి రాష్ట్రం లేదా కేంద్రిపాలిత ప్రాంత భూగోళిక స్వరూపం భిన్నంగా యుంటుంది. ప్రజల అవసరాలు కూడా భిన్నంగా యుంటాయి. ప్రతి ప్రాంతములోనూ భౌగోళిక పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు భిన్నంగా యున్నాయి. కొన్ని రాష్ట్రాలు ఇతర రాష్ట్రాల కంటే అభివృద్ధి చెందియున్నవి. కావున, సమగ్ర సమతుల్య కార్యక్రమం ద్వారా దేశం మొత్తం అభివృద్ధిని సాధించలేమని, మంచి ప్రయోజనాలు సాధ్యంకావని భారత ప్రభుత్వం గుర్తించియుంది. దీని ఆధారంగా ప్రతి రాష్ట్రము లేదా ప్రాంతము (మండలము) యొక్క అవసరాలను తీర్చడానికి నీతి ఆయోగ్ ఏర్పాటు చేయబడినది. భారతదేశం అభివృద్ధి చెందుచున్న దేశం అనే స్థితినుండి ఉత్తేజం పొందిన

ప్రణాళికా కమిషన్‌కు బదులుగా నీతి అయోగ్ తీసుకురాబడుటకు కారణములు

1. పంచవర్ష ప్రణాళికలను ఏర్పరచి దాని ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి వనరులను కేటాయించేందుకు నీతి ఆయోగ్ సంస్థ ఆలోచనా బృందంగా పనిచేయును.
2. నీతి ఆయోగ్‌లో భారతదేశంలోని 28 రాష్ట్రములు మరియు 9 కేంద్ర పాలిత ప్రాంతముల పాలకులు ఉంటారు. దాని శాశ్వత నిర్వాహకులైన ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యనిర్వహణాధికారి మరియు నిపుణులు నీతి ఆయోగ్ అధ్యక్షులైన ప్రధానమంత్రికి ప్రత్యక్షముగా బాధ్యత వహిస్తారు. ఇది ప్రణాళికా కమిటీ ఆచరణకు భిన్నంగా యుంటుంది.
3. ప్రణాళికకు సంబంధించిన ప్రధాన వ్యత్యాసం ఏమిటంటే నీతి ఆయోగ్ ప్రణాళికలపై ఎక్కువ ఆశక్తి చూపించడానికి అవకాశాలను అందిస్తుంది. దీనికి విరుద్దంగా ప్రణాళికా సంఘము విధానం అన్ని రాష్ట్రములకు ఒకే విధంగా యుంటుంది.
4. ప్రణాళికా కమిషన్ యొక్క పాత్ర సమగ్ర ప్రణాళికలను రూపొందించుట. దాని అర్హత సలహాలనివ్వడం మాత్రమే. రాష్ట్రాలకు కావలసిన వనరులను కేటాయించు అధికారము నీతి ఆయోగ్‌కు గలదు.
5. ప్రణాళికా రచనా విధానాన్ని తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశాలు కల్పించుట లేదు. ఇది ప్రణాళికా సంఘపు విధానం. రాష్ట్రాలు జాతీయ అభివృద్ధి మండలి ద్వారా మాత్రమే తమ అభిప్రాయాలను నేరుగా తెలియజేయగలవు. నీతి ఆయోగ్‌లో ఇది కొనసాగదు.

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 167 11-03-2023 13:01:37



ప్రపంచదేశంగా మారిందని మంత్రివర్గ తీర్మానం పేర్కొనింది. అయిననూ, పేదరిక నిర్మూలన అనునది ఇప్పటికీ అతిపెద్ద సవాలుగా మిగిలిపోయింది.

నీతి ఆయోగ్ లక్ష్యములు (Objectives of NITI Aayog)

ప్రాధాన్యతా ప్రాజెక్టులను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం చేర్చుకోవడం ద్వారా రాష్ట్రాలు ప్రభుత్వ ప్రణాళికా ప్రక్రియలో కలిసిపోతాయి. ప్రణాళికా ప్రక్రియలో రాష్ట్రాలు పాల్గొనడం వలన ఇది సహకార సమాఖ్యగా పనిచేస్తుంది. గ్రామస్థాయిలో నమ్మకమైన ప్రణాళికలు ఏర్పరచి వాటిని అభివృద్ధితో సమన్వయ పరచబడును. జాతీయ భద్రత ఆర్థిక ప్రక్రియలో అనుసంధానించబడుట ధృవీకరించబడును. పర్యావరణ హానిని నివారించడానికి కావలసిన చర్యలు తీసుకొనబడును. ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అన్ని రంగాలు ప్రయోజనం పొందుతున్నాయా అని పర్యవేక్షించును. దూరదృష్టి విధానాలు మరియు ప్రణాళికలు రూపొందించి వాటి అభివృద్ధిని నీతి ఆయోగ్ పర్యవేక్షించును. ఉత్పాదకశక్తి కలిగిన అభివృద్ధులను ఏర్పరచును. వినియోగదారులు, మేధావులు. విద్య మరియు విధాన సంస్థలు వంటి భాగస్వామ్యుల పాత్రను ప్రోత్సహిస్తారు. జాతీయ, అంతర్జాతీయ నిపుణుల సంఘం ద్వారా జ్ఞానం, ప్రేరణ మరియు పరిశ్రమల వ్యవస్థాపకతకు సహాయక వ్యవస్థ ఏర్పరుచబడును.

అభివృద్ధి ప్రణాళికలను వేగవంతం చేసే విధంగా విభాగాలు మరియు శాఖలు మధ్య ఏర్పడు సమస్యలను పరిష్కారము చేయుటకు ఒక వేదికను అందిస్తుంది. స్థిరమైన మరియు సమానమైన అభివృద్ధి సాధించడానికి, అత్యుత్తమమైన విధానాలను రూపొందించడానికి మెరుగైన పాలనను అందించడంలోనూ, మెరుగైన పరిశోధనలను

కృత్యము

మీ ఉపాధ్యాయుని మార్గదర్శకాల మేరకు 'నీతి ఆయోగ్'పై మీ తరగతిలో ఒక చర్చను ఏర్పాటు చేయండి.

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 168 11-03-2023 13:01:39

చేయడానికి సమర్థవంతమైన వనరుల కేంద్రాన్ని నిర్వహిస్తుంది. అవసరమైన వనరులను గుర్తించడంలో సహాయపడు విధంగా ప్రణాళిక రూపకల్పన చేసి పర్యవేక్షించబడును.

క్రొత్త ప్రణాళికలను ప్రారంభించడం, అమలు చేయడానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం మరియు అర్హతను సాధించడానికి నీతి ఆయోగ్ ఎక్కువ ఒత్తిడిని తీసుకువస్తుంది. జాతీయ అభివృద్ధి కార్యక్రమాన్ని విస్తరించడానికి అవసరమైన చర్యలు కూడా తీసుకుంటుంది.

నీతి ఆయోగ్ ప్రారంభించిన పిదప చేపట్టిన కొన్ని కార్యక్రమాలు: 15 సంవత్సరాల కార్యక్రమము, ఏడు సంవత్సరాల అవలోకనం, పట్టణ మార్పు మరియు పునర్నిర్మాణం కొరకు అటల్ కార్యక్రమము (AMRUT), డిజిటల్ ఇండియా, అటల్ వినూత్న కార్యక్రమము మొదలగునవి.

2018-2022 కాలంలో వనరుల అభివృద్ధి రూపకల్పనకు నీతి ఆయోగ్ సంతకం చేసియున్నది. వనరుల అభివృద్ధి లక్ష్యాలను సాధించుటలో ప్రభుత్వము యొక్క స్థిరత్వము ఇందులో ప్రతిఫలించుచున్నది. పేదరిక నిర్మూలన మరియు పట్టణీకరణ, ఆరోగ్యము, త్రాగునీరు మరియు ప్రజారోగ్యం, విద్య, ఉపాధి కల్పన, లింగ సమానత్వము, యువత అభివృద్ధి వంటి అంశాలను పరిగణనలోనికి తీసుకున్నారు.

మీకు తెలుసా?

ప్రణాళికా సంఘము 1950, మార్చి 15న భారత ప్రభుత్వముచే ఏర్పరచబడెను. కేంద్ర మంత్రిమండలి 2015, జనవరి 1వ తేదీన చేసిన తీర్మానం ప్రకారం ప్రణాళికా సంఘం రద్దు చేయబడి, "నీతి ఆయోగ్"చే భర్తీ చేయబడింది. నీతి ఆయోగ్ అధ్యక్షుడిగా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

8.3 భారతదేశంలో భూసంస్కరణలు (Land Reforms in India)

పరిచయం


వినోబా భావే

భూమి ఎల్లప్పుడూ ముఖ్యమైన సంపదగా పరిగణించబడుతుంది. ఈ భూమి బియ్యం, గోధుమ వంటి వ్యవసాయ ఉత్పత్తులను ఉత్పత్తి చేయడం ద్వారా సంపదను యిచ్చుటతోబాటు,

సంస్థాగత నిర్మాణంలో తేడాలు

	నీతి ఆయోగ్	ప్రణాళికా సంఘము
అధ్యక్షుడు	ప్రధాన మంత్రి	ప్రధాన మంత్రి
ఉపాధ్యక్షుడు	ప్రధానిచే నియమించబడుతారు	ఉప సభాపతి (నియమితులు = కాబినెట్ హోదా)
పాలనాకమిటీ	ముఖ్యమంత్రులు మరియు లెఫ్టినంట్ గవర్నర్లు	జాతీయ అభివృద్ధి మండలి
సభ్యుల కార్యదర్శి	ప్రధానిచే నియమించుబడు ఇతడిని ప్రధానకార్యనిర్వహణాధికారి అని పిలుస్తారు.	కార్యదర్శులు, సభ్య కార్యదర్శులు సాధారణ ప్రక్రియ ద్వారా నియమింపబడుతారు.
తాత్కాలిక సభ్యులు	అవసరానికి తగ్గట్లు తాత్కాలిక సభ్యులను నియమిస్తారు.	ప్రణాళికా సంఘము నందు తాత్కాలిక సభ్యులకు తావులేదు.
శాశ్వత సభ్యులు	ప్రణాళికా సంఘములో కంటే తక్కువ సంఖ్యలో శాశ్వత సభ్యులుంటారు.	చివరి ప్రణాళికా సంఘములో 8మంది శాశ్వత సభ్యులుండిరి.

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 169 11-03-2023 13:01:39

కార్మికులు మరియు కౌలు రైతులు మొదలగువారి పై అజమాయిషి చేయడానికి ఒక సాధనంగా ఉపయోగించబడింది. శాశ్వత నివాస చట్టము, భూనియంత్రణ చట్టము వంటివి ఆనాటి బ్రిటీష్ వారిచే తీసుకరాబడిననూ, భూస్వాములకు కౌలు రైతులకు మధ్య స్వాతంత్ర్యమునకు తర్వాత కూడా విభేదాలు కొనసాగినవి. స్వతంత్ర్య భారతదేశంలో ఇది ఒక క్లిష్టమైన సమస్యగా మారిన తరువాత భూస్వాములు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, రైతుల మధ్య విభేదాలను తొలగించి ఒక పరిష్కారం రూపొందించడానికి తీవ్రప్రయత్నాలు చేయబడినవి.

దేశము స్వాతంత్ర్యము పొందినపుడు భూమి హక్కు కొందరి వద్ద మాత్రమే యుండినది. ఇది భూమి లేని రైతులు మరియు కార్మికులను (శ్రామికులను) దోపిడీకి గురిచేసింది. కావున గ్రామీణ జీవితంలో సామాజిక ఆర్థిక అసమానతలు పెరిగింది. భారతదేశము స్వాతంత్ర్యము పొందిన సమయంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో (తెలంగాణ, తిరువాంకూరు, సమైక్య తంజావూరు జిల్లాలు) వ్యవసాయ పోరాటాలు చెలరేగాయి. ఈ సమయంలో భూస్వాములు తమవద్ద ఎక్కువగానున్న మిగులు భూమిని దానంగా ఇచ్చు భూదాన ఉద్యమాన్ని వినోబా భావే ప్రారంభించారు. అవసరమైన చట్టాలను ప్రభుత్వం కూడా రూపొందించి దీనికి సహకరించింది.

ఈ విధంగా పొందిన మిగులు భూములను భూమిలేని పేదలకు ఇచ్చారు. పేదరైతులకు సహాయం చేయడానికి సర్వోదయ ఉద్యమం సహకార సంఘాలను ఏర్పాటుచేసి బలోపేతం చేసింది. జగన్నాథన్ మరియు కృష్ణమ్మాల్ దంపతులు తమిళనాడులోని గ్రామీణ ప్రజలలో భూదాన ఉద్యమం మరియు సర్వోదయ ఉద్యమాన్ని తీవ్రంగా ప్రచారం చేసిరి. సమాన భూపంపిణియే స్వతంత్ర భారతదేశపు మొదటి సమస్యగా యుండినది. 1950 – 60లలో భూనియంత్రణ చట్టములు వివిధ రాష్ట్రములలో రూపొందించబడినవి. కేంద్రప్రభుత్వము కూడా తీవ్రమైన ప్రయత్నాలు చేసింది.



జగన్నాథన్ – క్రిష్ణమ్మాళ్

భూ సంస్కరణలను నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చును.

మొదటి విభాగం, కౌలు వ్యవసాయ పద్ధతికి సంబంధించిన చట్టములను రూపొందించడం. ఈ చట్టముల ద్వారా కౌలు వ్యవసాయ ఒప్పందాలను నియంత్రించారు. ఒప్పంద నిబంధనలను నిర్వచించడం మరియు దిగుబడిలో తగిన వాటాను నిర్ధారించడానికి కౌలును రద్దు చేయడం మరియు మార్చడం వంటి కార్యకలాపాలను నిషేధించడం వంటి కౌలు సంస్కరణలను తీసుకువచ్చారు.

రెండవ విభాగం, దళారులను నిషేధించు భూ సంస్కరణల చట్టమగును. బ్రిటిష్ వారి పాలనలో జమీందారుల వద్ద పనిచేయుచుండిన దళారులు కౌలు వసూలు చేయు సమయములో ప్రభుత్వమునకు ఇవ్వవలసిన దానికన్నా ఎక్కువగా తీసుకొని మిగులును తమకోసం ఉంచుకొన్నారు. ఈ దళారీ వ్యవస్థ అన్ని రాష్ట్రములలోనూ 1958కు మునుపే నిషేధించబడినది.

మూడవది భూసంస్కరణ చట్టములు. ఇవి ఒకరు ఎంత భూమిని కలిగియుండవచ్చునో నిర్వచించాయి. దీని ద్వారా మిగులు భూములను తీసుకొని భూమిలేని పేదలకు పునఃపంపిణి చేశారు.

నాలుగవది: వేర్వేరు భూములను కలిగియున్నామనే విషయానికి సంబంధించిన భూసంస్కరణ చట్టాలు. ఇలాంటి భూసంస్కరణ చట్టాలు వ్యవసాయంలో అధిక దిగుబడిని సాధించుటకు ఉద్దేశించినది. వీటికి రాజకీయ పార్టీల మద్ధతు కూడా లభించింది. మొదటి మూడు

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 170 11-03-2023 13:01:40

భూసంస్కరణ చట్టాలు పేదరిక నిర్మూలనా లక్ష్యాలను కలిగియుండినవి.

స్వాతంత్ర్యమునకు తరువాత భూసంస్కరణలు

భారతదేశ వ్యవసాయ రంగంలో చూడదగిన ప్రత్యేక అంశము ఆర్థికాభివృద్ధిని సాధించుటతోబాటు, సామాజిక న్యాయాన్ని కూడా అందించాలన్నదేయగును. ఇందుకోసమే స్వాతంత్ర్యమునకు తరువాత భూసంస్కరణలు అమలు చేయబడినవి. ఇంతకు మునుపు యుండిన భూవివాదాలను, విభేదాలను పరిగణనలోనికి తీసుకుని ఈ సంస్కరణలను అమలు చేశారు.

భూసంస్కరణల లక్ష్యాలను క్రింది విధముగా చెప్పవచ్చును.

- జమీందారి వ్యవస్థ, దళారీ వ్యవస్థను రద్దు చేయడం.
- అధికపక్ష భూ పరిమితిని నిర్ణయించడం.
- కౌలురైతులు, కర్షకులు, రైతుకూలీల భద్రత.
- వ్యవసాయ వర్గాల మధ్య సహకారం.

అ) దళారీ వ్యవస్థను నిర్మూలించడం (Abolition of Intermediaries)

వ్యవసాయ సంస్కరణ చట్టాల ప్రధాన లక్ష్యాలలో ఒకటి వ్యవసాయ దిగుబడులను పంపిణీ చేయుటలో వ్యత్యాసాలకు కారణమైన మధ్యవర్తులు అనబడు జమీందారులు, జాగీర్దారులు వంటి దళారులను తొలగించడం. దీని ద్వారా భూమిని దున్నేవారికే భూమి సొంతం అను పద్ధతి తీసుకరాబడినది. జమీందారి పద్ధతి తొలగింపు ఇతర రాష్ట్రములకంటే ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రములలో తాత్కాలికముగా అమలు చేయుటకు సులభముగా యుండినది. కారణం అప్పటికే అక్కడ దస్తావేజుల నమోదు వ్యవస్థ మరియు పాలనా యంత్రాంగం యుండినది.

ఆ) అధికపక్ష భూపరిమితి నిర్ణయం (Land ceiling)

భూ అనుభవము మరియు భూ ఉపయోగములో సమానత్వాన్ని సాధించే విధంగా అధికపక్ష భూ పరిమితిని నిర్ణయించెడి చట్టాలు అన్ని రాష్ట్రములలోనూ తీసుకురాబడినవి. దీనివలన భవిష్యత్‌లో భూ విభజన తప్పించబడింది. అయినప్పటికి కొలతలు నిర్ణయించుట, హక్కుల మార్పిడి, మినహాయింపులు మొదలగు వాటికి సంబంధించిన చట్టములు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధంగా యుండినవి. అస్సాం, జమ్ముకాశ్మీర్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రములలో భూపరిమితి క్రమంగా 50 ఎకరాలు, 22.75 ఎకరాలు, 25 ఎకరాలుగా యుండినది. అయినను, రాష్ట్రాలకు మధ్య ఏర్పడిన ఈ తేడాల కారణముగా రాజకీయ సమస్యగా మారినది. ఇందువలన భూపరిమితి చట్టాలు పద్ధతిగా అమలు చేయుటకు వీలుకాలేదు.

తంజావూరు పొలం భద్రతా చట్టం 1952

దేశం స్వాతంత్ర్యము పొందినపుడు ఆనాటి సమైక్య తంజావూరు ప్రాంతములో భూస్వామ్య బానిసత్వంలో యుండిన సన్నకారు కౌలు రైతులు, రైతు కూలీలను కాపాడుటకు పన్నెయాల్ పాదుగాప్పు చట్టం (తంజావూరు రైతు రక్షణాచట్టం 1952) నెరవేర్చబడి భద్రత కల్పించారు. ఈ చట్టము సమయ అవసరం ప్రకారము తమిళనాడు పూర్తిగా విస్తరించబడినది. దీని వలన రైతులు దిగుబడిలో న్యాయమైన భాగమును పొందారు. ఇదే విధముగా భూపరిమితి చట్టము 1961 నెరవేర్చబడి, సమాయానుగుణంగా విస్తరించబడినది. దీని ద్వారా అనుమతించబడిన దానికన్నా ఎక్కువ భూమి కలిగియున్నవారి వద్ద నుండి భూమిని పొంది భూమి లేని రైతులకు ఇవ్వబడింది.

ఇ) కౌలు నియంత్రణ (Tenant Regulation)

వ్యవసాయ కౌలు మరియు కార్మికులకు సంబంధించిన అంశాలను నియంత్రించడానికి, క్రమపరచడానికి మూడవ ప్రయత్నం చేపట్టారు. కఠినమైన కౌలు నిబంధనలు, తక్కువ వేతనాలు కారణంగా వ్యవసాయ వృత్తిలో యుండిన అసమానతలు, దోపిడిని అడ్డుకునే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వము కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వములలో వ్యవసాయ విధానములను తీసుకువచ్చింది. వ్యవసాయ రంగంలో కౌలు రైతులు, కూలీలు మరియు వివిధ గ్రామీణ ప్రజలు అందరికీ అవకాశాలు కల్పించాలనే

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 171 11-03-2023 13:01:40

లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఈ చట్టాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రణాళికా సంఘం సిఫారసు చేసి అమలు చేసింది. వాటిలో కౌలు నిబంధనలు, కౌలు భద్రత మరియు కౌలుదారుల భూహక్కుల రక్షణ ఉన్నాయి.

ఈ) సహకార వ్యవసాయం
(Co-operative Farming)

నాల్గవ ప్రయత్నంగా వ్యవసాయ భూములను కౌలుకు తీసుకుని అందరూ కలసి పైరు చేసి కౌలు, ఖర్చులు పోను మిగిలిన దిగుబడిని సమానంగా పంచుకొను సహకార వ్యవసాయ పద్ధతి తీసుకరాబడినది. 1960ల చివరి వరకు 1.88 లక్షల సభ్యులతో 7,294 సహకార వ్యవసాయ సంఘాలు యుండినవి. వీటి ద్వారా 3.93 లక్షల హెక్టార్లు భూమి పైరు చేయబడినది. ఉన్నప్పటికి వీటిలో చాలా సహకార సంఘాలు పని చేయలేదు. కొన్ని సంఘాలు ప్రభుత్వ రాయితీలు పొందడానికి నామమాత్రంగా పనిచేసాయి. అది కూడా పాత పద్ధతిలో వ్యవసాయం చేశారు. దీనిలో సమిష్టి పొలం కార్యక్రమాలు, వనరుల సమీకరణ జరుగలేదు. పలు రాష్ట్రములలో భూసంస్కరణలు నీరుగారి పోవడానికి (పలుచన అవడానికి) ఇవి దారి తీసాయి.

భారతీయ కేంద్రీయ సహకార చట్టము 1904

భారత కేంద్రీయ సహకార చట్టము 1904లో రూపొందించబడినది. దాని ఆధారంగా మదరాసు రాష్ట్ర సహకార చట్టము రూపొందించబడినది. స్వాతంత్ర్యమునకు పిదప ఈ చట్టము కాలానుగుణంగా ఇంకనూ బలోపేతం చేయబడింది. సహకార బ్యాంకులు, భూమి అభివృద్ధి బ్యాంకులు, సహకార సంఘాలు అని మూడు విధములుగా సహకార సంస్థలు పని చేస్తున్నాయి. వ్యవసాయ వృత్తులేగాక, చేనేత, పట్టు చేనేత, మట్టిపాత్రలు చేయుట వంటి పలు చేతి వృత్తులకు సహకార సంఘాలు పనిచేస్తున్నాయి. ఈ విధంగా తమిళనాడులో 10000కు పైన సహకార సంఘాలు పని చేస్తున్నాయి.

భూసేకరణ చట్టం : గ్రహించాల్సిన ఆరు వాస్తవాలు

1. భూ సేకరణలో పారదర్శకత, న్యాయమైన పరిహారము పొందు హక్కు మరియు పునరావాసం (సవరణ) చట్టం 2015. ఇది 2013 చట్టానికి సవరణ (LARR Act, 2013)
2. ఈ చట్టం భూవినియోగంలో ఐదు వర్గాలను ఏర్పరచింది. 1. భద్రత, 2. గ్రామీణ మౌళిక సదుపాయాలు, 3. పేద ప్రజల గృహ సౌకర్య ప్రణాళికలు, 4. పారిశ్రామిక సదుపాయం, 5. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వ భూములలో మౌళిక సదుపాయ ప్రణాళికలు.
3. ఈ ఐదు వర్గాలకు 2013 చట్టము నుంచి మినహాయింపులివ్వబడినవి. అంటే 2013 చట్టము ప్రకారము ప్రైవేటు (సంస్థలకు) ప్రణాళికలకు భూసేకరణ చేయునపుడు ఆ భూయజమానులలో 80 శాతం మంది ఆమోదం పొందడం, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య ప్రణాళికలలో 70 శాతం భూయజమానుల ఆమోదం పొందుట తప్పనిసరి.
4. బహుళ పంటలు పండు భూములను సేకరణ చేయునపుడు భూచట్టము (LARR) 2013 విధించియుండిన నిబంధనలనుండి ముందు సూచించిన ఐదు వర్గాలకు ఈ చట్టము నినహాయింపునిచ్చుటతో బాటు, ఈ ప్రణాళికలతో ఏర్పడు సామాజిక ప్రభావాన్ని అంచనా వేయడానికి సామాజిక భద్రతా అంచనా చేయవలెనన్న నిబంధన నుండి మినహాయించబడినది.
5. జాతీయ రహదారుల చట్టం, రైల్వే చట్టం వంటి ఇతర చట్టాల క్రింద పరిహారం, పునరావాసం, పునర్జీవితం ఏర్పరచడానికి సంబంధించిన భాగాలు LARR చట్టం క్రిందికి తీసుకరాబడినవి.
6. భూచట్టం LARR 2013 ద్వారా సూచించిన ప్రకారము ప్రైవేటు సంస్థలకు భూసేకరణ విభాగంలో మార్పులు చేశారు. దీని ప్రకారం ప్రైవేటు రంగంలో కంపెనీలు మరియు కార్పొరేట్ సంస్థలు, లాభాపేక్షలేని సంస్థలను చేర్చవచ్చు.

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 172 11-03-2023 13:01:40

కృత్యము

తమిళనాడులో 1960 నుండి తీసుకరాబడిన (రూపొందించబడిన) భూపరిమితి చట్టాలను గూర్చి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో వివాదించండి.

కృత్యము

❖ తమిళనాడు ప్రభుత్వ భూసంస్కరణలలో భూమి పంచి యివ్వడాన్ని గురించి తెలుసుకొనునట్లు విద్యార్థులకు సూచించండి.

తమిళనాడు అభివృద్ధి అనుభవం



ఆదాయంలో అధిక వృద్ధిరేటు సాధించిన కారణంగా ఇటీవలి కాలంలో భారతదేశపు తలసరి ఆదాయం పెరిగినప్పటికీ, భారతదేశంలాంటి ఆదాయముగల ఇతర దేశాలతో పోలిస్తే దాని మానవ అభివృద్ధి ప్రమాణాల పరంగా ఇప్పటికీ వెనుకబడియున్నది. దీనికి మంచి ఉదాహరణ పొరుగున యున్న బంగ్లాదేశ్ ఆ దేశంలో తలసరి ఆదాయం భారతదేశానికన్నా తక్కువ యున్నప్పటికీ, మానవ అభివృద్ధి ప్రమాణాలలో అనేక రంగాలలో మెరుగైన స్థానంలో యుంది. ఈ రకంగా భారతదేశంలో తమిళనాడు రాష్ట్రము చాలా మంచి పనితీరును కనబరచింది.


అమర్త్య సేన్

ఇతర రాష్ట్రాలకంటే అధికవృద్ధి రేటును కనబరచినట్లు మానవాభివృద్ధిలోనూ అధిక పరిమితులను సాధించింది. దక్షిణాసియాలోనే తమిళనాడు మరియు కేరళ రాష్ట్రములు ఆరోగ్యము మరియు విద్యను అందించుటలో ఉన్నత స్థాయిలో ఉన్నాయి. కుల నేపథ్యాన్ని వ్యతిరేకించుటలో తమిళనాడు సుదీర్ఘకాల సాంఘిక, రాజకీయ సమీకరణాల చరిత్రను కలిగి ఉంది. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వలన తమిళనాడు అభివృద్ధి, పేదరికం తగ్గుదల మరియు మానవ వనరుల అభివృద్ధిలో గణనీయమైన ప్రగతిని సాధించియున్నది. (కలైయరసన్ -2014)

1980 వరకు భారతదేశంలోని ఇతర ప్రాంతాలకంటే తమిళనాడులో పేదరికం శాతం ఎక్కువగా యుండినది. 1990కు తర్వాత పేదరికం తగ్గి తలసరి ఆదాయం పెరిగినది. సేన్ మరియు డ్రిజ్ 2013లో సూచించిన విధంగా సమాజ విభేధాల మూలాలను, కులశ్రేణుల ఆధిపత్యాన్ని సామాన్య ప్రజలు ప్రశ్నించడం, ఉమ్మడి ప్రదేశాలను ప్రజాస్వామ్యం చేయడం, పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం వంటి సామాజిక మౌలిక సదుపాయాలలో ప్రభుత్వం పెట్టబడులు పెట్టడమే అభివృద్ధికి ప్రధానకారణమగును.

సాంఘీక సంక్షేమ పథకాలలో ప్రభుత్వ పెట్టుబడులు పెట్టడం వలన ఉత్పాదకతను పెంచడానికి బదులు పెట్టుబడులు దారి మళ్ళించి అభివృద్ధి క్రుంగుతుందని సాధారణంగా చెబుతారు. కాని సాంఘీక సంక్షేమ పథకాలలో పెట్టుబడి పెట్టడం వలన అభివృద్ధి ఆగదు. దీనికి విరుద్ధంగా వృద్ధిరేటు పెరుగుతుందనే దానికి తమిళనాడు ఉదాహరణ. వాస్తవానికి సమిష్ఠి కార్యక్రమములు ప్రజాస్వామ్యం చేయడం ద్వారా ఇలాంటి సాంఘీక సంక్షేమ కార్యక్రమాలు వృద్ధిరేటును పెంచడానికి ఉత్ప్రేరకాలుగా యుంటాయి. ప్రధానంగా అభివృద్ధి కారణంగా భవిష్యత్తు కొరకు వనరులను సమీకరించడానికి కూడా ప్రభుత్వం అనుమతిస్తుంది.

మూలం : తమిళనాడు మానవ అభివృద్ధి నివేదిక, రాష్ట్ర ప్రణాళికా సంఘము, 2017

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 173 11-03-2023 13:01:40

8.4 హరిత విప్లవం మరియు శ్వేత విప్లవం (Green Revolution and White Revolution)

హరిత విప్లవం (Green Revolution)

పరిచయము

భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుచున్న ఆర్థిక వ్యవస్థలలో వ్యవసాయం ఒకటి. దేశం యొక్క స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం యొక్క శాతం 12–15 % అగును. పెరుగుచున్న జనాభా కారణంగా ఆహార ధాన్యాల అవసరం పూర్తిచేయడంకోసం మాత్రమేగాక, పెద్దసంఖ్యలో ఉద్యోగాలు సృష్టించే వృత్తిగాను, ఆహార పదార్థాల ఉత్పత్తి ద్వారా వ్యవసాయ (వృత్తులు) పరిశ్రమల వృద్ధికి, ఎగుమతుల ద్వారా మారకద్రవ్యం సంపాందించడానికి వ్యవసాయం దోహదం చేస్తుంది. వ్యవసాయం అంటే ఆహారధాన్యాల ఉత్పత్తి మాత్రమే కాదు, కొబ్బరి తోటలు, జీడిపప్పు, కాఫీ, తేయాకు, మిరియాలు మరియు కూరగాయలు వంటి నగదు పంటలు కూడా ఇందులో ఉన్నాయి.

కృత్యము

- ఏదేని ఒక గ్రామాన్ని ఎంచుకొని అక్కడకు వెళ్ళి వ్యవసాయ కార్యక్రమాలను గమనించండి. భూహక్కు, కౌలు పద్ధతులు, నీటిపారుదల, పైరు చేయుట వంటి కార్యక్రమములను గమనించి, విషయాలను అడిగి తెలుసుకొని అర్థం చేసుకోవచ్చును.
- మేడలపై తోటలను ఏర్పాటుచేయుట, ఊర్ధ్వప్రాంత వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం మొదలగువాటి గురించి తెలుసుకొని ఏదేని ఒకదానిని (ఒక పద్ధతిని) ప్రయత్నించవచ్చును.

భారతదేశం స్వాతంత్ర్యము పొందిన పిదప పెరుగుచున్న జనాభాకు తగినట్లు భారత వ్యవసాయ రంగాన్ని వృద్ధి చేయాల్సిన అవసరం గూర్చి గ్రహించబడినది. అయినప్పటికీ, ఇంతవరకు అమలు చేయబడిన 1 నుండి 12 పంచవర్ష ప్రణాళికలలో వ్యవసాయ రంగానికి ఇవ్వబడిన ప్రాముఖ్యత అస్థిరంగాను, విభిన్నంగాను ఉన్నది. దీనికి ప్రధాన కారణం ప్రారంభ సంవత్సరాలలో క్రొత్త పరిశ్రమలు ప్రారంభించడానికి, పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రాధాన్యత ఇవ్వబడింది. స్వాతంత్ర్యానికి తరువాతి 10 సంవత్సరాలలో జనాభా సంవత్సరానికి 2.5 శాతము పెరుగుతూ వచ్చింది. అందువలన సాంప్రదాయక వ్యవసాయ పద్ధతుల ద్వారా ఆహార పదార్థాల అవసరాన్ని తీర్చగలిగింది. కానీ, 1960లో జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆహారధాన్యాల ఉత్పత్తిలో కొరత ఏర్పడుటతో హరిత విప్లవం ఏర్పడింది.

భారతదేశంలో హరిత విప్లవం



భారతదేశం ప్రాథమికంగా వ్యవసాయదేశం మరియు పెరుగుతున్న జనాభా వ్యవసాయం మీద ఆధారపడియుందని మనకు తెలుసు. దేశంలోని మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలు అందించిన అనుభవాల వలన వ్యవసాయంలో యున్న తీవ్రమైన కొరత గ్రహించబడినది. అవి:

అ) జనాభా పెరుగుదలకు తగినట్లు ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి వీలుకాలేదు.

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 174 11-03-2023 13:01:41

ఆ) సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులతోబాటు దీర్ఘకాల సాగుబడి పద్ధతులను రైతులు ఎంచుకున్నారు. ఇందువలన దిగుబడి సాధించుటకు ఎక్కువ రోజులు కావలసివచ్చినవి.

ఇ) ఆధునిక సాంకేతికతను జోడించకుండా సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను పాటించుటవలన ఈ కొరత ఏర్పడినది.

ఈ) భారతదేశము ఋతుపవనాలపై ఆధారపడిన దేశమగుట వలన, వర్షం కురవడం బట్టే దిగుబడి యుండినది. వర్షాభావం ఏర్పడినపుడు కరువు ఏర్పడి, ఆహారధాన్యాల దిగుమతిపై ప్రభావం చూపింది. ఇందువలన కరువు, (క్షామం), ఆకలి మరణాలు ఏర్పడినవి.

1960లో ఫోర్డ్ ధాతృత్వ సంస్థ సిఫార్సుల ఆధారంగా కొత్త వ్యవసాయ విధానము ఏర్పరచబడింది. భారతదేశ ఆహార సంక్షోభము, దానిని ఎదుర్కొను (నిరోధించు) మార్గాలు (India's Crisis of Food and Steps to Meet it) అను శీర్షికన అందించిన సిఫార్సులను భారత ప్రభుత్వము 1959-60వ సంవత్సరము అంగీకరించి, వ్యవసాయ సంస్కరణలను పరిచయము చేసింది. ఈ సంస్కరణలు మిశ్రమ ప్రణాళికలుగా ఏర్పడినవి. అప్పటికే వాడుకలోనున్న నీటి పారుదల వ్యవస్థలతో బాటు క్రొత్తనీటి పారుదల సౌకర్యములు ఏర్పరచుట, ఎరువులు వేసే పద్ధతి, అధిక దిగుబడులనిచ్చే విత్తనాల పరిచయం, పురుగుమందులు పరిచయం మొదలగువాటిని గలిగిన సంస్కరణలు చేశారు. హరిత విప్లవం అని పిలువబడు ఈ పద్ధతిని వ్యవసాయ శాస్త్రవేత్త డా॥ ఎం.ఎస్. స్వామినాధన్ రూపొందించారు. కావున, అతనిని "హరిత విప్లవం యొక్క పితామహుడు" అని పిలుస్తారు. సంక్షిప్తంగా నీటి పారుదల సౌకర్యాలు పెరుగుదల మరియు క్రొత్త ఎరువులు వాడకాన్ని "భారత హరిత విప్లవం" అంటారు. హరిత విప్లవంతో 1967-78లో వ్యవసాయ ఉత్పత్తి 50% పెరిగింది.

మొదటి దశలో 1960వ సం॥ ఏడు రాష్ట్రములలో ఏడు జిల్లాలను నమూనా జిల్లాలుగా ఎన్నుకొని అధికప్రాంత అభివృద్ధి కార్యక్రమము (Intensive Area Development) IADP పేరుతో అభివృద్ధి చేయబడింది. దీని ఫలితాలు సంతృప్తికరంగా యుండినందున ఇతర రాష్ట్రాలకు రాష్ట్రానికి ఒక జిల్లా వంతున విస్తరించబడింది. ఇది 1965లో 144 జిల్లాలకు విస్తరించింది.

ప్రారంభంలో 20 లక్షల 2 మిలియన్లు హెక్టార్లలో అమలు చేయబడినది. క్రమంగా 70 మిలియన్లు హెక్టార్ల పొలాలలో అమలు చేయబడినది. ఇది భారతదేశం యొక్క మొత్తం భూభాగంలో 40% అగును. ఈ గొప్ప విజయమే హరిత విప్లవంగా ఉత్తేజం పొందింది. దీని ఫలితంగా ఏడాది పొడవునా వ్యవసాయ కార్యకలాపాలు చేపట్టారు.

సంవత్సరానికి ఒక పంట (కందాయం) అనే స్థితి మారి రెండు పంటలు, మూడు పంటలు దిగుబడులు సాధించారు. మరియు అంతర పంటలు సాగుచేయు పద్ధతులు అనుసరించారు. ఇందువలన వరి, గోధుమ వంటి సంప్రదాయ పంటలు మాత్రమే గాకుండా ఇతర పంటలు పరిచయము చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ వాతావరణ పరిస్థితులున్న కారణంగా వివిధ సాగు పద్ధతులు అనుసరిస్తున్నారు. గోధుమలను పండించు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ వంటి ఉత్తర రాష్ట్రాలలో మంచి ప్రభావాలు కనిపించాయి. వరిని పండించు దక్షిణ రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక వంటివి తక్కువ విజయాలను సాధించాయి. అయినప్పటికీ మొత్తంలో దిగుబడి పెరిగి ఆహార కొరత గణనీయంగా తగ్గింది. భారతదేశం ఆహార కొరత ఉన్న దేశం అనే స్థితిలో నుండి అందరికి ఆహార భద్రత నిచ్చిన దేశంగా అభివృద్ధి పొందినది.

హరిత విప్లవం యొక్క ప్రధాన ఫలితాలు (Major impacts of Green Revolution)

❖ వ్యవసాయ ఉత్పత్తిలో క్రమమైన పెరుగుదల.

1950తో పోల్చినపుడు వ్యవసాయ దిగుబడులు రెండు నుండి మూడు రెట్లు ఎక్కువయింది. 1950లో యుండిన ఆహార కొరత కారణంగా PL 480

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 175 11-03-2023 13:01:41

ప్రణాళిక ద్వారా అమెరికా నుండి ఆహార ధాన్యాలను భారతదేశమునకు దిగుమతి చేయాల్సి వచ్చింది. బియ్యము, గోధుమ, పప్పు ధాన్యాలు మరియు కూరగాయల ఉత్పత్తి పెరిగిన కారణంగా ఇప్పటి పరిస్థితి మారినది. ఇంకనూ బహిరంగ మార్కెట్‌లలో వ్యవసాయ ఉత్పత్తులు విరివిగా లభిస్తున్నాయి.

❖ వ్యవసాయ ఉపాధి పెరుగుదల

ఏడాది పొడవునా వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగడంతో వ్యవసాయ ఉపాధి అవసరం పెరిగింది. ఈ అవసరం రెండు వర్గాలలోనూ యుండినది. మొదటిది వ్యవసాయ భూములలో సాంప్రదాయిక పద్ధతులలో పనిచేయు నైపుణ్యంలేని వ్యవసాయ కార్మికుల ఉపాధి పెరిగింది. రెండవది శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయ ఉత్పత్తిలో పాల్గొనుటకు అర్హత కలిగిన వ్యవసాయ ఇంజనీర్ల అవసరము ఎక్కువయింది.

❖ వ్యవసాయం, పరిశ్రమ, విపణి

హరిత విప్లవం భారతదేశంలో వ్యవసాయ కార్యకలాపాలనే గాకుండా పరిశ్రమ మరియు మార్కెట్ సంబంధాల మధ్య ఆరోగ్యకరమైన పరివర్తనలకు దారితీసింది. శాస్త్రీయ పద్ధతి వ్యవసాయం, ట్రాక్టర్లు వంటి వ్యవసాయ ఉపకరణములు వ్యవసాయ నైపుణ్యముపై ఆధారపడియుండినందున, పెరుగుచున్న అవసరాలను గుర్తించిన పరిశ్రమలశాఖ ఇటువంటి వ్యవసాయ ఉపకరణములను తక్కువ ధరకు ఉత్పత్తి చేయుటపై దృష్టిపెట్టింది. అదే విధముగా ఆహార పరిపక్వత (ఫుడ్‌ప్రాసెస్) మరియు వినియోగములో మార్కెట్ కూడా తన పాత్రను సమర్థవంతంగా పోషించడం ప్రారంభించింది.

❖ అంతర్రాష్ట్ర మార్పిడి మరియు మార్కెటింగ్

హరిత విప్లవ సందర్భములో భారతదేశములో పలు రాష్ట్రములు ఎదుర్కొన్న ప్రధాన సమస్య ఏమిటంటే సారవంతమైన మన్నుగల రాష్ట్రాలలో మాత్రమే హరిత విప్లవము ప్రయోజనము చేకూర్చినది. ఇందువలన ఎక్కువ ఉత్పత్తి సాధించిన రాష్ట్రములు కరువుతోయుండిన విదర్భ ప్రాంతము మరియు తెలంగాణ రాష్ట్రాలకు మిగులు ధాన్యాలను అందించాయి. దీని ద్వారా వినియోగదారుల అవసరాన్ని పూర్తి చేసే విధంగా రాష్ట్రములకు మధ్య వ్యవసాయ మార్కెట్ ఎక్కువయ్యింది. ఇందువలన ఆహారధాన్యములను దిగుమతి చేయు స్థితి తగ్గినది.

❖ సన్నకారు రైతులు, పెద్దరైతులు మధ్య అసమానతలు

తగిన ఆర్థిక సౌకర్యము లేకపోవుట, మౌళిక సౌకర్యములు లేకపోవుట, మార్కెట్‌లకుపోవు శక్తిలేని కారణంగా సన్నకారు రైతులు పెద్దరైతులతో పోటీ చేయలేకపోయారు. ఇందువలన సన్నకారు రైతులు ఇబ్బందులు పడ్డారు. సన్నకారు రైతుల వలన క్రొత్త వ్యవసాయ సాంకేతికతను ఉపయోగించుటలో ఆసక్తి చూపుటకు వీలుకాలేదు. ఇందువలన ఆర్థిక వ్యవసాయానికి సంబంధించినంత వరకు రాష్ట్రములకు మధ్య ఏర్పడిన అసమానతలులాగే రైతుల మధ్య కూడా అసమానతలు ఏర్పడింది.

❖ ప్రజాఉద్యమం

హరిత విప్లవం ద్వారా భారతదేశ వ్యవసాయ సమాజంలో ఎక్కువ మంది వ్యక్తిగత మరియు జాతీయ సామాజిక – ఆర్థిక ప్రయోజనాల కోసం ఐక్యమయ్యారు. ఇందువలన వ్యవసాయ ఉత్పత్తులు పెరిగి, వ్యవసాయ సమాజం యొక్క ఆదాయము పెరిగింది. వ్యవసాయ మార్కెట్లలో పెరిగిన పోటి కారణంగా వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధరలు లభించాయి. ఇందువలన భారతదేశ మొత్తం వ్యవసాయ సమాజము హరిత విప్లవంలో పాల్గొన్నది. పారిశ్రామిక రంగం వలెగాక వ్యవసాయ రంగం సల్ప కాలంలోనే అభివృద్ధి మరియు లాభము పొందినది. ఆ విధంగా హరిత విప్లవంలో వ్యవసాయ సమాజం పాల్గొనడం విప్లవాత్మకంగా భావించబడినది.

హరిత విప్లవ ప్రభావాలు

భారతదేశంలో యుండిన భౌగోళిక పరిస్థితుల కారణంగా క్రింది ప్రభావాలు (వెనుకబాటు తనము) ఏర్పడ్డాయి.

1. ప్రాంతముల ఆధారిత, దిగుబడి ఆధారిత, వ్యవసాయ ఆధారిత వ్యత్యాసాలు.
2. పేద, ధనిక రైతుల మధ్య అంతరములు.

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 176 11-03-2023 13:01:41

3. వ్యవసాయ కార్యకలాపాలకు అవసరమైన పెట్టుబడి సన్నకారు రైతుల వద్ద లేకపోవుట.
4. అధిక దిగుబడులను సాధించుటకు హానికరమైన ఎరువులను, పురుగుమందులను ఎక్కువగా ఉపయోగించారు.
5. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుటలో, సాంఘీకీకరణలో, ముందస్తు తయారీలో తిరోగమనం.
6. జనాభాను నియంత్రించడంలో అసమర్థత కారణంగా అంతులేని దీర్ఘకాల ప్రక్రియగా కొనసాగింది.

హరిత విప్లవం సాధించిన విజయాలు

1. ఆహార ధాన్యాల కొరత తీరింది.

2. అధిక దిగుబడులిచ్చు విత్తనములు, సాగుచేయు పద్ధతులు రైతులకు ఉత్సాహాన్నిచ్చాయి.

3. నీలం, పసుపు, శ్వేత విప్లవాల ద్వారా మత్స్య, పౌల్ట్రి (కోళ్ళ) మరియు పాడి పరిశ్రమలలో విప్లవాత్మక మార్పులు సంభవించాయి.

4. నగదు పంటలకు మరియు సుగంధ ద్రవ్యాలకు ప్రాముఖ్యత ఇచ్చినందున, నగదు పంటలను వివిధ దేశాలకు ఎగుమతి చేయు దేశముగా భారతదేశము ఎదిగింది. ఇందువలన విదేశీమారక ఆదాయము పెరిగినది. అయినప్పటికి చెరకు, నూనె గింజలు, పప్పుధాన్యాలు వంటి పంటలను పండించడానికి రైతులు పెద్దగా ఆశక్తి చూపలేదు. దీని ప్రాముఖ్యత 1970 మరియు 1980ల ప్రారంభంలో గ్రహించబడినది.

శ్వేత విప్లవం (White Revolution)



1950వ సం।। వ్యవసాయ ఉత్పత్తుల్లో మాత్రమేగాక పాలు, పెరుగు, నెయ్యి వంటి పిల్లలకు కావలసిన పాల వస్తువుల ఉత్పత్తిలోనూ స్వయం సమృద్ధి సాధించలేదు. పాలపొడి, వెన్న మరియు పిల్లలకు కావలసిన పాలవస్తువులను అపుడపుడు భారతదేశము దిగుమతి చేసుకొనుచుండినది.

వ్యవసాయ రంగంలో ఏర్పడిన విధంగానే పశువుల పెంపకం మరియు పాల ఉత్పత్తిలోనూ ఒక విప్లవం అవసరమని గ్రహించబడినది.

శ్వేత విప్లవానికి ముఖ్యకారణములు

పశువులు, గేదెలు పెంపకం వ్యవసాయమునకు తరువాతి స్థితిలో ప్రధానమైనదిగా పరిగణించబడినది.

పురాతన సాంకేతికత, పేలవమైన నిర్వహణ కారణంగా పశువుల పెంపకం లాభములేని వృత్తిగా యుండినది.

పశువులు, గేదెలు వంటి పాలిచ్చు జంతువులు భారతదేశవాళీ జాతులుగా యుండినందువలన జనాభాకు తగ్గట్లు పాల ఉత్పత్తి చేయుటకు వీలుకాలేదు.

భారతదేశములో వ్యవసాయ వృత్తి ఇంకనూ గ్రామ వృత్తులుగానేయుంది. రవాణా నిర్వహణ, పాలు మరియు పాల వస్తువుల వినియోగం వంటి వాటికి తగిన ఆదరణ ఇచ్చట లేదు.

పురాతన సాంకేతికత మరియు పశువులకు తగిన వైద్య సౌకర్యం లేని కారణంగా వ్యవసాయ వృత్తి బాధింపబడియున్నది. అంటు వ్యాధులు కారణంగా పాలిచ్చు జంతువులు మరణించుట కొనసాగటం వలన ఈ వృత్తిని విస్తృతపరచుటకు వీలుకాలేదు. దీనిని గ్రహించి 1970లో జాతీయ పాల అభివృద్ధి బోర్డు (NDDB) గ్రామీణాభివృద్ధి కార్యక్రమం ద్వారా ప్రారంభించబడినది. ఈ కేంద్ర వ్యవస్థ పాల ఉత్పత్తిని ఎక్కువ చేసి దేశానికంతా వినియోగించడం వలన పాల ఉత్పత్తుల కొరత అధిగమించబడినది.

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 177 11-03-2023 13:01:41

తమిళనాడు సహకార పాల ఉత్పత్తిదారుల సమాఖ్య (Tamil Nadu Co-operative Milk Producers' Federation (TCMPF))

తమిళనాడులో సహకార పద్ధతిలో పాల వనరులను పెంచే విధంగా 1972వ సం॥ పాలు అభివృద్ధి సంస్థను ప్రారంభించారు. డాక్టర్ కురియన్ నమూనాను ఆదర్శంగా తీసుకొని 1981లో తమిళనాడు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల సమాఖ్య ప్రారంభింపబడెను. గ్రామీణ, మండల, జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘముల ద్వారా దీనిని నిర్వహిస్తున్నారు. ప్రస్తుతము ఆవిన్ అను పేరుతో తమిళనాడు పూర్తిగా పాల అవసరంలో స్వయం సమృద్ధి సాధించింది. ఇంకా ఆవిన్ కార్యకలాపాల కారణంగా తమిళనాట తలసరి పాల వినియోగం 1993-94లో ఒక రోజుకు 169 గ్రాములు నుండి 2017-18లో 268 గ్రాములుగా ఎక్కువయింది.

1950లో అముల్ AMUL (Anand Milk Union Limited)) వర్గీస్ కురియన్‌చే గుజరాత్ రాష్ట్రంలో ప్రారంభించబడినది. ప్రారంభంలో అముల్ సంస్థలో 200 కన్నా తక్కువ మందే సభ్యులుగా యుండిరి. మొదట రైతుల వద్ద నుండి పాలు సేకరించబడి ముంబైవాసులకు వినియోగించబడినది. దీనిలో మంచి లాభం వచ్చినందువలన, రైతు సమాజాల మధ్య ఆశక్తి పెరిగి అసంఖ్యాకులు సభ్యులుగా చేరారు.

1960లో ఆనంద్ పాల యూనియన్ కంపెని భారతదేశంలోనే అభివృద్ధి చెందిన సహకార సంఘముగా మారింది. దీననుసరించి భారత ప్రభుత్వము ఈ పద్ధతిని అనుసరించుటకు నిర్ణయించుకొని జాతీయ పాల అభివృద్ధి సంస్థను ప్రారంభించింది. 1966లో ఆనాటి భారత ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి దేశవ్యాప్తంగా శ్వేత విప్లవాన్ని ప్రారంభించారు. ఈ జాతీయ కార్యక్రమమునకు "వర్గీస్ కురియన్‌ను" అధ్యక్షుడుగా నియమించారు. శ్వేత విప్లవం యొక్క పితామహుడు "వర్గీస్ కురియన్" యొక్క మార్గదర్శకత్వం, ప్రణాళిక మరియు వృత్తి పరమైన విధానం కారణంగా 1970లో భారతదేశంలో శ్వేత విప్లవం విజయవంతమైనది.

"1955లో మనము ఏడాదికి 500 టన్నుల వెన్నను దిగుమతి చేస్తూయుంటిమి. ప్రస్తుతం మన సహకార సంఘాలు మాత్రమే సంవత్సరమునకు 12000 టన్నుల కంటే ఎక్కువగా వెన్నను ఉత్పత్తి చేస్తున్నాయి. ఇదే విధంగా 1955లో మనము 3000 టన్నులు పిల్లల ఆహార పదార్థములను దిగుమతి చేసుకుంటూ ఉంటిమి. ప్రస్తుతము మన సహకార సంఘములు 38000 టన్నుల కంటే ఎక్కువగా పిల్లల ఆహార పదార్థములు ఉత్పత్తి చేసున్నాయి. అన్ని రకములైన పాలు మరియు పాల ఉత్పత్తులు దిగుమతి చేయు స్థితిని 1975లో ముగింపుకు తీసుకు వచ్చాము. ఆపరేషన్ ఫ్లడ్ (పాల వెల్లువ) ద్వారా పాడి ఉత్పత్తులలో పరిపూర్ణతను సాధించాము.".

- వర్గీస్ కురియన్.

కృత్యము

తమిళనాడు ఆవిన్ సంస్థను గూర్చిన సమాచారమును సేకరించి చర్చించుము.

పాల వెల్లువ యొక్క ప్రధాన లక్ష్యాలు (Major Objectives of the Operation Flood):

1. పాల ఉత్పత్తిని పెంచుట (పాలవెల్లువ)
2. గ్రామీణ పాల ఉత్పత్తి కేంద్రాల ఆదాయాన్ని పెంచుట.
3. వినియోగదారులకు సరసమైన ధరలకు పాలను అందించుట.
4. జాతీయ విదేశీమారక ద్రవ్య నిల్వలపై దిగుమతుల భారాన్ని తగ్గించుట.
5. జాతీయ పాల సేకరణ సంస్థను ఏర్పరచుట.
6. సూక్ష్మపోషక అవసరాలను ఎదుర్కొనుట.

శ్వేత విప్లవం మూడు దశలలో అమలు చేయబడింది. మొదటి దశలో (1970-79) దేశ ప్రధాన పాల కేంద్రములలో 18 కేంద్రములు ఎంపిక చేయబడి ముంబై, ఢిల్లీ, కలకత్తా, చెన్నై మొదలగు నాలుగు ప్రధాన నగరములలోని వినియోగదారులతో అనుసంధానం చేయబడింది. దీని మొత్తం విలువ 116 కోట్లు.

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 178 11-03-2023 13:01:41

రెండవ దశలో (1981–1985) పాల కేంద్రముల సంఖ్య 18 నుండి 136కు పెంచబడి, 290 నగర మార్కెట్‌ల వినియోగదారులతో అనుసంధానించబడి పాల వినియోగము చేయబడినది. 1985 వ సం॥ 43 వేల గ్రామ స్వయం సమృద్ధి సంఘాలు ఇందులో చేరారు. ఈ విధంగా దేశం మొత్తం 42.5 లక్షల పాల ఉత్పత్తిదారులు సహకార పద్ధతిలో ఒకటయ్యారు. దేశీయ పాలపొడి ఉత్పత్తి, ప్రణాళికకు మునుపటి సంవత్సరము 22 వేల టన్నులుగా యుండి, 1989వ సం॥లో 1 లక్షా 40 వేల టన్నులుగా పెరిగింది.

మీకు తెలుసా?

1. సర్ విశ్వేశ్వరయ్య భారత ఆర్థిక ప్రణాళిక మార్గదర్శిగా పిలువబడుతారు. ఆయన ఒక ప్రధాన (చీఫ్) ఇంజనీర్, దౌత్యవేత్త, రాజకీయనాయకుడు మరియు మైసూర్ రాష్ట్ర 19 వ దివాన్‌గా (1912 నుండి 1919 వరకు) యుండిరి. 1955 వ సంవత్సరములో ఆయనను దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న వరించింది.
2. ప్రపంచ పాల దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 1వ తేదిన; జాతీయ పాల దినోత్సవం నవంబర్ 26వ తేదిన శ్వేతవిప్లవ పితామహుడు వర్గీస్ కురియన్ జన్మదినాన్ని పురస్కరించే విధంగా జరుపుకొంటున్నాము.

మూడవ దశలో (1985–1996) సహకార పాల సంఘాలు తమకు కావలసిన వస్తువులను కొనుక్కోవడానికి మార్కెట్‌లను పెంచడానికి తగిన విధంగా విస్తరించాయి. పశువుల వైద్య అవగాహన శిబిరాలు, పశువులకు సూక్ష్మపోషకాలు, కృత్రిమ గర్భధారణ సేవలు వంటి శిక్షణలు సహకార సంఘ సభ్యులకు పాల కేంద్ర వృత్తి విద్యతో పాటు అందించబడినది. రెండవ దశ చివరన పని చేసిన 42 వేల సహకార సంఘములతో మూడవ దశలో ఇంకా 30 వేల కొత్త సహకార సంఘాల ఏర్పడ్డాయి. సహకార సంఘాలలో స్త్రీలు, పురుషులు సభ్యులుగా చేరడం చాలా ఎక్కువయినది. 1988–89లో పాల కేంద్రాల సంఖ్య 173గా పెరిగింది.

శ్వేత విప్లవం యొక్క కీలక విజయాలు

భారతదేశములో పాల ఉత్పత్తి 40 సంవత్సరములలో 2 కోట్ల మెట్రిక్ టన్నులు నుండి 10 కోట్ల మెట్రిక్ టన్నులుగా పెరిగింది. పాల సహకార ఉద్యమము కారణముగా ఈ విజయము సాధ్యమైనది. దీని కారణంగా ప్రస్తుతము భారతదేశము ప్రపంచములోనే పెద్ద పాల ఉత్పత్తి దేశముగా అభివృద్ధి చెందియున్నది. మన దేశ అవసరాలను పూర్తి చేయుటతోబాటు, పిల్లలకు కావలసిన పాలపొడి ఉత్పత్తిలోనూ గుర్తించదగ్గ అభివృద్ధి సాధించియుంది.

భారతీయ పశువుల పెంపకందారులలో ఆవులు, గేదెలు వంటి పాడి పశువుల పెంపకాలపై ఆశక్తి ఏర్పడినందున, ప్రస్తుతం దేశంలో 50 కోట్ల పాడి ఆవులు యున్నవి. దీని ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద పాడి ఆవులు పెంచు దేశంగా భారతదేశము అవతరించింది.

భారతదేశంలోని 22 రాష్ట్రములలో 180 జిల్లాలలో 1 లక్షా 25 వేల గ్రామాలలో పాల సహకార ఉద్యమం వ్యాపించియుంది.

దేశంలో పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాల కొనుగోలు మరియు పంపిణీ వ్యవస్థను బలపరచినందున ఈ విజయం సాధ్యమయ్యింది.

8.5 పారిశ్రామికీకరణ (Industrialization)

స్వాతంత్ర్యమునకు తరువాత భారతదేశ ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామికీకరణ ముఖ్య కార్యక్రమముగా యుండినది. స్వాతంత్ర్యమునకు పిదప మన దేశమున పారిశ్రామికీకరణ చేయవలసిన అవసరమును మన నాయకులు గుర్తించారు. దీనిననుసరించి 1956లో పారిశ్రామిక విధానమును తెచ్చి దేశంలో పారిశ్రామికీకరణ కార్యక్రమములు ప్రారంభించారు. అన్ని పంచవర్ష ప్రణాళికలలోనూ పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత ఇచ్చారు. పారిశ్రామికీకరణకు సంబంధించి మన ప్రభుత్వాలు తీసుకున్న ముందస్తు ప్రయత్నాల కారణంగా నేడు భారతదేశం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద పారిశ్రామిక దేశంగా ఎదిగింది. ఈ అభివృద్ధి అనునది చిన్న పరిశ్రమల నుండి పెద్ద పరిశ్రమల వరకు అన్ని విధాలైన పరిశ్రమలు వ్యాపించి, వినియోగదారులకు

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 179 11-03-2023 13:01:41

వస్తువులు మాత్రమేగాక మూలధన వస్తువులను కూడా ఉత్పత్తి చేస్తున్నాయి.



ఈ పారిశ్రామిక వృద్ధి కారణంగా భారత విదేశీ వాణిజ్యంలోనూ మార్పు జరిగింది. భారతదేశపు ఇంజనీరింగ్ సామగ్రి ఎగుమతులు పెరిగాయి. దీనికి సమానంగా సాంకేతిక అభివృద్ధి, వ్యవసాయ ఉత్పత్తులు మెరుగుబడ్డాయి. ఇందువలన కర్మాగారాలు సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రణాళిక మరియు రూపకల్పన మొదలగు నైపుణ్యాలు అభివృద్ధి చెందాయి. భారీ పరిశ్రమలు కూడా పెరిగాయి. మౌళిక సదుపాయాల అభివృద్ధి, క్రొత్త సాంకేతిక పరిజ్ఞానము, తగిన ఉత్పత్తి సాధనములు మొదలగు వాటిని అభివృద్ధి చేయుటకు గొప్ప సాంకేతిక శక్తిని అభివృద్ధి చేయాల్సి వచ్చింది. భారతదేశ సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధిలో ఇంజనీరింగ్ పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. భారతదేశంలో పారిశ్రామికీకరణను వేగవంతం చేయడానికి ప్రణాళికాదారులు రూపొందించిన ప్రణాళికలకు అనుగుణంగా వృద్ధి వేగవంతమైనది.

ఈ విధముగా ప్రణాళికాబద్ధమైన కార్యక్రమముల కారణంగా ప్రాథమిక మరియు మూలధన వస్తువుల తయారీ పరిశ్రమలు వృద్ధి చెందాయి. ఇటువంటి కర్మాగారాల ఉత్పత్తి 1959లో 50% గా యుండినది. 1990-91లో 79%గా పెరిగింది. తద్వారా ఉపాధి పెరిగింది. కర్మాగారాలు మరియు గనులలో పనిచేయు కార్మీకుల సంఖ్య చాలా ఎక్కువయింది. పారిశ్రామికీకరణ ఉక్కు, ఇనుము, ఎరువులు, రసాయనాలు, సిమెంటు, మరియు ఫెర్రస్ లేని లోహాల పరిశ్రమలను పెంచింది. క్రొత్త మూలధన ఉత్పత్తులు ప్రారంభించబడి అభివృద్ధి అయ్యాయి.

ఈ కాలంలో దేశ మౌళిక సదుపాయాలు బాగా విస్తరించాయి. సమర్థవంతమైన శుద్ధి కర్మాగారాలు, గొట్టాలు (పైపులు) వేయడం, నిల్వ మరియు పంపిణీ వ్యవస్థలు ఏర్పరచబడి, పెట్రోకెమికల్ కర్మాగారాలు అభివృద్ధి చెందాయి. దీనివలన ఆర్థిక వ్యవస్థలో పెద్ద మార్పులు ఏర్పడి దేశ నీటి పారుదల వ్యవస్థలు, నిల్వ సౌకర్యాలు, కాలువలు, ఉష్ణ-నీటి విద్యుత్ నిలయాలు, రెల్వే వ్యవస్థ మరియు కేంద్ర, రాష్ట్ర రహదారులు అభివృద్ధి చెందాయి. భారతదేశాన్ని ప్రపంచపు ఇతర దేశాలతో అనుసంధానించడంలో రవాణా మరియు టెలికమ్యూనికేషన్ సౌకర్యాలు ముఖ్యపాత్ర పోషించాయి.

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు పరిచయం చేయడాన్ని అనుసరించి భారత పారిశ్రామిక రంగంలో మార్పులు ఏర్పడింది. మూలధన వస్తువులు మరియు వినియోగ వస్తువుల పరిశ్రమలు గొప్ప అభివృద్ధిని చూసాయి. కానీ, ప్రాథమిక పరిశ్రమల అభివృద్ధి వెనుకబడింది. బ్యాంకులు, భీమా మరియు వాణిజ్యం అభివృద్ధి అయ్యాయి. నౌకాశ్రయాలు, నౌకానిర్మాణం మరియు దేశీయ అంతర్జాతీయ విమాన సేవలు ఆధునికీకరించబడినవి. ఇవన్నియూ ఆర్థిక మార్పు కారణంగా సంభవించి పారిశ్రామికీకరణకు దారితీసాయి.

విజ్ఞాన, సాంకేతిక రంగాలలో కూడా గొప్ప మార్పు వచ్చింది. వ్యవసాయం, పరిశ్రమలు, సాంకేతిక పరిజ్ఞానము, టెలికమ్యూనికేషన్ వంటి వివిధ రంగాలలో భారతీయ శాస్త్రవేత్తల సహకారం స్వాగతించబడింది. సిమెంట్, రసాయనాలు, ఎరువుల కర్మాగారాలు, చమురు శుద్ధి కర్మాగారాలు, విద్యుత్ ప్లాంట్లు, స్టీల్ ప్లాంట్లు, రైలు పెట్టెల కర్మాగారాలు, ఇంజనీరింగ్ పరిశ్రమలతో సహా అనేక రంగాలలో అనేకమైన ప్రజలు సాంకేతిక శిక్షణ పొందారు.

పారిశ్రామిక విధానము (Industrial policy)

ఒక దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి సమర్థవంతమైన పారిశ్రామిక విధానం అవసరం. దీని ద్వారా సంబంధిత విధానాలు, చట్టాలు, నిబంధనలు ఏర్పరచబడి కర్మాగారాలు నియంత్రించబడుతాయి తత్ఫలితంగా సమాజం మరియు ఆర్థిక వ్యవస్థలు లాభపడుతాయి.

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 180 11-03-2023 13:01:41



పారిశ్రామిక విధాన తీర్మానం - 1948

భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థను అనుసరించిన ఫలితంగా పారిశ్రామిక విధాన తీర్మానము - 1948 అమలు చేయబడి, ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలకు లక్ష్యాలు నిర్దేశింపబడి, కార్యాచరణ జరగసాగింది. అన్ని రకాల పరిశ్రమలన్నియూ కేంద్ర ప్రభుత్వం యొక్క నియంత్రణలోకి తేబడ్డాయి. యుద్ధ సామగ్రి తయారీ, అణుశక్తి, రైల్వేలు వంటి భారీ పరిశ్రమలు కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష నియంత్రణలో ఉంచబడ్డాయి. నేల బొగ్గు, ఇనుము - ఉక్కు, విమానయాన పరికరాలు, నౌకా నిర్మాణం వంటి పరిశ్రమలపై రాష్ట్రాలకు కూడా నియంత్రణ అధికారం కల్పించబడింది. మిగిలిన పరిశ్రమలన్నియూ ప్రైవేటు మరియు సహకార సంస్థల యాజమాన్యములో ఉండినవి.

పారిశ్రామిక విధాన తీర్మానము - 1956

క్రొత్త పారిశ్రామిక విధాన తీర్మానము 1956 ఏప్రిల్ నెలలో తీసుకరాబడినది. దీని ద్వారా పరిశ్రమలను మూడు రకాలుగా వర్గీకరించారు. అవి: పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలో నుండు సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు సహకారంతో నిర్వహించు సంస్థలు, మూడవది పూర్తిగా ప్రైవేటు వారికి కేటాయించబడిన పరిశ్రమలు. పరిశ్రముల స్థాపనలో ప్రైవేటు వారిని ప్రోత్సహించు విధంగా రవాణా, విద్యుత్, ఇతర సేవలు ప్రభుత్వముచే అభివృద్ధి చేయబడినవి. చిన్న మరియు కుటీర పరిశ్రమలు ప్రభుత్వముచే ప్రోత్సహించబడినవి.

పారిశ్రామిక విధానము-1980

1980 జూలైన ఒక క్రొత్త పారిశ్రామిక విధానము కాంగ్రెస్ ప్రభుత్వముచే ప్రకటించబడినది. పారిశ్రామిక తీర్మానము 1956లో కలిగిన అభివృద్ధిని అంగీకరించే విధంగా ఈ పారిశ్రామిక విధానము తీసుకరాబడినది. పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలలో అణువిద్యుత్ ప్లాంట్‌లను (నిలయాలను) ఏర్పాటుచేసి సంఘటిత పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేసింది. అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చిన్నతరహా సంస్థలు, కుటీర పరిశ్రమలు ప్రారంభించవలయునని ప్రోత్సహించింది. ఆర్థిక సమాఖ్యను తీసుకరావడాన్ని లక్ష్యంగా కలిగియుండినది.

పారిశ్రామిక విధానం 1980 అనుమతుల విధానం (licensing policy) నుండి పెద్ద పరిశ్రమలను తప్పించుటను లక్ష్యముగా కలిగియుండినది. ఈ ఉదారవాద విధానం వలన గుత్తాధిపత్య చట్టము (MRTP) విదేశీ మారక చట్టము (FERA) వంటివాటి బారినుండి పెద్ద పరిశ్రమలు తప్పించబడినవి. వెనుకబడిన ప్రాంతాల్లోని కర్మాగారాలకు అనుమతులనుండి మినహాయింపులివ్వబడినవి. విస్తృత బంధనం (broad banding) అనే భావన ప్రవేశపెట్టబడింది. ఇది తయారీదారుకు మార్కెట్ అవసరాల కనుగుణంగా తమ ఉత్పత్తులను తమ ఇష్టప్రకారం రూపకల్పన చేయుటకు తగిన వెసులుబాటును అందిస్తుంది.

మీకు తెలుసా?

24.07.1991న అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు క్రొత్త ఆర్థిక విధానాన్ని ప్రకటించినపుడు, డాక్టర్ మన్ మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా యున్నారు. అతను భారతదేశం యొక్క కొత్త ఆర్థిక విధానానికి పితామహుడు అని పిలువబడ్డాడు.

పారిశ్రామిక విధానము-1991

పి.వి.నరసింహారావు ప్రభుత్వము ఏర్పడ్డాక 1991 జూలైలో కొత్త పారిశ్రామిక విధానం ప్రవేశ పెట్టబడినది. అందు ఉదారవాద విధానము పరిచయం చేయబడినది. ఇది దేశ ఆర్థిక చరిత్రలో ఒక మైలురాయిగా చెప్పబడుతుంది.

ఈ చట్టం కేంద్ర ప్రభుత్వ అధికార నియంత్రణ ఫలితము. అత్యల్ప అభివృద్ధి రేటును నమోదు

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 181 11-03-2023 13:01:42

చేయుచున్న ప్రభుత్వ పరిశ్రమలకు నిబంధనలు పునఃపరిశీలన చేయబడెను. కావున, MRTP నుండి అంకుర సంస్థలకు (ఔత్సాహిక నూతన సంస్థలు) మినహాయింపు ఇవ్వబడింది. ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులపై ఉండిన షరతులు రద్దు చేయబడెను. ఇలాంటి సరళీకృత విధానాల ద్వారా, భారతీయ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేయబడింది. పారిశ్రామిక అనుమతులు, విదేశీ పెట్టుబడులు, విదేశీ సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ రంగాల విధానము మరియు MRTP చట్టం వంటి అంశాల్లో భారీ సంస్కరణలు ప్రవేశపెట్టబడెను.

పరిశ్రమలకు విధించబడిన తప్పనిసరి అనుమతులలో పలు మార్పులు ప్రవేశపెట్టబడెను. క్రొత్త చట్టము ప్రకారము, 18 పరిశ్రమలు మాత్రమే తప్పనిసరిగా అనుమతులు పొందాల్సిన జాబితాలో ఉండినవి. ఇందులో నేలబొగ్గు, లిగ్నైట్, పెట్రోలియం, చక్కెర, పారిశ్రామిక పేలుడు వస్తువులు, హానికారక రసాయన వస్తువులు, వాయుసేన మరియు సైన్యమునకు కావలసిన ఎలక్ట్రానిక్ వస్తువులు, ఔషదములు ముఖ్యమైనవి. అనగా భద్రత, ఆరోగ్యము, పర్యావరణం వంటి వాటికి సంబంధించిన పరిశ్రమలు మాత్రమే అనుమతి పొందు పరిశ్రమల జాబితాలో చేర్చబడినవి. ఈ జాబితా నుండి 1993లో మరో మూడు పరిశ్రమలు తొలగించబడ్డాయి. అవి: మోటరు వాహనములు, శ్వేత వస్తువులు (రిఫ్రిజరేటర్, ఏర్‌కండిషనర్, వాషింగ్ మిషిన్‌లు) మరియు పేటంట్ హక్కులు పొందిన తోలు వస్తువులు అగును.

కృత్యము

భారతదేశ పెద్ద పరిశ్రమలను గూర్చి ఒక నివేదికను తయారు చేయుము.

పారిశ్రామిక మరియు ఆర్థిక పునర్నిర్మాణ సంస్థ (BIFR) యొక్క సహకారముతో పలు పునరావాస పథకాలు పరిచయం చేయబడినవి. ఫలితంగా మందకొడి పనితీరు కనబరిచిన ప్రభుత్వ సంస్థలు అభివృద్ధి చెందాయి. పునరావాస ప్రక్రియలో కర్మాగార కార్మికుల ఆసక్తులు పరిరక్షింపబడినవి.

పోటీ చట్టము - 2002

వాణిజ్య గుత్తాధిపత్య చట్టం (Monopolies and Restrictive Trade Practices Act (MRTP)) 1969 ను రద్దు చేసి దాని స్థానంలో పోటి చట్టం 2002 ను కేంద్ర కార్పొరేట్ సంబంధాల మంత్రిత్వశాఖ తెచ్చింది. ఇది మరలా 2007 మరియు 2009 సంవత్సరములలో సవరించబడింది. MRTP చట్టము గుత్తాధిపత్యాన్ని నియంత్రించే విధంగా నిధి ఒకేచోట చేరడాన్ని, అన్యాయమైన వాణిజ్య పద్ధతులను నిరోధించు చట్టమగును అయితే, కొత్త పోటీ చట్టము అటువంటి వాణిజ్య పరిమితులను తొలగించింది. ఇది ఆరోగ్యకరమైన పోటీని సృష్టించి వినియోగదారులకు ఉత్తమ ఉత్పత్తులను అందిస్తుంది. అదే సమయంలో కంపెనీ కార్యకలాపాలను నియంత్రించాలని ఒత్తిడి తీసుకువచ్చింది. కంపెనిలు తమ నిర్మాణంలో మార్పులు చేయునపుడు ప్రభుత్వం నుండి ముందస్తు అనుమతి పొందవలసిన అవసరములేదు.

అనేక ప్రయత్నాలు చేసినప్పటికి పారిశ్రామికీకరణ ప్రక్రియ సంపూర్ణత్వాన్ని పొందలేదు. స్వాతంత్ర్యం మరియు పారిశ్రామికీకరణ సాధించి సుదీర్ఘకాలం గడిచినను, నేటికీ భారతదేశం నిరుద్యోగం మరియు తక్కువ ఉపాధి వంటి సమస్యలతో బాధపడుతోంది. భారతదేశంలోని అన్ని ప్రాంతాల సమతుల్య అభివృద్ధి విధాన రూపకర్తలు మరియు పెద్ద సమాజాలకు ఇప్పటికీ సవాలుగానే యుంది. పారిశ్రామికీకరణ ప్రయత్నాలు ప్రతిసారి పెద్ద పరిశ్రమల అభివృద్ధితోనే వృద్ధిలోనే పూర్తవుతుంది. కాని, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు ఇంకా వెనుకబడియున్నాయి. పట్టణాలలో అనేకానేక పరిశ్రమలు స్థాపించబడినవి. పట్టణప్రాంతాలు – గ్రామీణ ప్రాంతాలతో పోల్చునపుడు అభివృద్ధిలో అసమానతలు ఏర్పడుతుంది. పట్టణీకరణ మరియు వలసలు నేడు దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలుగా మారినవి.

పదకోశము

❖ **పంచవర్ష ప్రణాళిక (Five Year Plan) :** స్వాతంత్ర్యం పొందిన తర్వాత భారతదేశ ఆర్థిక వ్యవస్థ కేంద్రీకృత మరియు సంఘటిత ప్రణాళికపై దృష్టి పెట్టింది. ఇది ప్రణాళిక

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 182 11-03-2023 13:01:42

సంఘం యొక్క పంచవర్ష ప్రణాళికల ద్వారా సాధ్యమైంది.

❖ **సంక్షేమ రాజ్యము (Welfare State) :** ప్రజలను రక్షించుట మాత్రమే కాకుండా, పౌరులకు సాంఘిక, ఆర్థిక సంక్షేమాన్ని కల్పించు దేశము /రాజ్యము.

❖ **ప్రభుత్వ రంగము (Public Sector) :** ఆర్థిక వ్యవస్థలో భాగమైన ప్రభుత్వ రంగము ప్రభుత్వ నియంత్రణలో ఉండును. ప్రభుత్వ రంగ సేవలు మరియు ప్రభుత్వ రంగ సంస్థలు ఈ కోవకు చెందినవి.

❖ **వ్యక్తిగత రంగము (Private Sector) :** ప్రభుత్వము యొక్క ప్రత్యక్ష నియంత్రణలో లేని ఆర్థిక వ్యవస్థలోని ఒక భాగం వ్యక్తిగత రంగము. ఇది వ్యక్తిగత లేదా సమిష్టి యాజమాన్యములో లాభ దృక్పథంతో పనిచేస్తాయి.

❖ **పరిపాలనా సంస్కరణల సంఘము (Administrative Reforms Commission) :** భారతదేశమునందలి ప్రభుత్వ పాలనా వ్యవస్థను పరిశీలించి, పలు సంస్కరణ ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందించుట కొరకు ప్రభుత్వముచే నియమించబడిన సభ్యుల బృందము.

❖ **యోజిత ఆర్థిక వ్యవస్థ (Planned Economy) :** ఆర్థిక మరియు ఉత్పత్తి ప్రణాళికల ఆధారంగా పెట్టుబడి మరియు మూలధన వస్తువులను కలిగియుండు ఆర్థిక వ్యవస్థలోని ఒక భాగమే యోజిత ఆర్థిక వ్యవస్థ.

❖ **మూలధన వస్తువులు (Capital Goods) :** ఇతర వినియోగ వస్తువులను తయారుచేయుటకు తోడ్పడు మరియు వినియోగదారులచే కొనబడు వస్తువులు.

❖ **సరళీకరణ (Liberalisation) :** ప్రైవేటు మరియు వ్యక్తిగత కార్యకలాపాలపై విధించిన ఆంక్షలను తొలగించెడి ప్రక్రియే "ఉదారవాదం". ఆర్థిక విధానాలలో ఈ పదం అధికంగా వినియోగింపబడుచున్నది.

❖ **ఫెరా (FERA) :** భారతదేశమునందు చెల్లింపులు మరియు విదేశీమారక లావాదేవీలను క్రమబద్ధీకరించుటకై భారత ప్రభుత్వము విదేశీ మారక నియంత్రణ చట్టము (ఫెరా)ను ఏర్పరచెను.

❖ **తలసరి ఆదాయం (Per Capita Income) :** ఒక నిర్ణీత సంవత్సరం, నిర్ణీత ప్రాంతమందలి ప్రజల యొక్క ఒక్కొక్కరి వ్యక్తిగత ఆదాయమునే లెక్కించునదియే "తలసరి ఆదాయము". ఒక ప్రాంతపు ఆదాయాన్ని, ఆ ప్రాంత జనాభాతో భాగించినపుడు తలసరి ఆదాయం లభించును.

❖ **జమీందారీ వ్యవస్థ (Zamindari System) :** ఆంగ్లేయుల పాలనా కాలంలో జమీందారీ వ్యవస్థ పరిచయం చేయబడింది. జమీందారులు భూ యాజమాన్య హక్కును మరియు రైతుల నుండి భూమి పన్ను (కౌలు) వసూలు చేయు అధికారమును కలిగియుండిరి.

❖ **భూపరిమితి చట్టం (Land Ceiling Act) :** 1976వ సం॥ భారతదేశమునందు పట్టణ భూ పరిమితి చట్టము అమలు చేయబడింది. ఒక వైయక్తిక వ్యక్తి కలిగి యుండాల్సిన గరిష్ట భూ యాజమాన్య పరిమితిని ఈ చట్టం నిర్దేశించినది.

❖ **పట్టణీకరణము (Urbanization) :** ప్రజలు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వలస వెళ్ళుటయే పట్టణీకరణ అనబడును. దీని వలన పట్టణ జనాభా పెరిగి, ప్రజలు మరియు సమాజముపై పెను ప్రభావమును చూపును.

❖ **పశు పోషణ (Animal Husbandry) :** మాంసము, పాలు, గ్రుడ్లు, ఉన్ని మరియు ఇతర ఉత్పత్తుల కొరకు పశువులను పోషించుటయే "పశు పోషణ" (పశు పెంపకము). ఇందులో పశువుల పెంపకం, పశువుల ఉత్పత్తి మరియు పశు సంవర్ధనం వంటి ప్రక్రియలు కలవు.

❖ **గ్రామీణ – పట్టణ విభజన (Rural-Urban Divide) :** గ్రామము మరియు పట్టణాలలో నివసించెడి ప్రజల ఆదాయ పంపిణీ, వినియోగం, జీవన ప్రమాణాల మధ్య గల భేదాలను నిర్ణయించుట.

❖ **స్థూల దేశీయోత్పత్తి (GDP) :** ఒక నిర్ణీత కాలవ్యవధిలో ఒక దేశములోని అంతిమ వస్తూత్పత్తి మరియు సేవల యొక్క విపణి విలువను ద్రవ్య పరిమాణంలో (నగదు రూపంలో) ప్రతి సంవత్సరం లెక్కించుటయే "స్థూల దేశీయోత్పత్తి".

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 183 11-03-2023 13:01:42

I. సరియైన జవాబును గుర్తించుము.

1. ప్రణాళికా సంఘము యొక్క అధ్యక్షుడు
   అ) రాష్ట్రపతి ఆ) ప్రధానమంత్రి
   ఇ) హోం మినిష్టరు ఈ) ఆర్థికమంత్రి



2. "నీతి ఆయోగ్"ను పరిచయం చేసిన ప్రధానమంత్రి
   అ) మన్మోహన్‌సింగ్ ఆ) నరసింహారావు
   ఇ) వాజ్‌పాయి ఈ) నరేంద్ర మోడి

3) భారతదేశములో వ్యవసాయ ఉత్పత్తిని అధికరించుట కొరకు "హరిత విప్లవము" అను పదమును పరిచయం చేసినదెవరు?
   అ) నార్మన్ బోర్లాగ్ ఆ) ఎం.ఎస్.స్వామినాథన్
   ఇ) సుబ్రమణియన్ ఈ) ఆర్.కె.వి.రావు

4) భారతదేశ "హరిత విప్లవ పితామహుడు" అనబడునది ఎవరు?
   అ) నార్మన్ బోర్లాగ్ ఆ) ఎం.ఎస్.స్వామినాథన్
   ఇ) రాజ్‌క్రిష్ణ ఈ) ఆర్.కె.వి.రావు

5. హరిత విప్లవము అనగా _____
   అ) హరిత ఎరువులను ఉపయోగించుట ఆ) పంటలను అధికరించుట
   ఇ) అధిక దిగుబడి రకాల కార్యక్రమం ఈ) పచ్చని చెట్లను పెంచుట

6. భారతదేశ హరిత విప్లవము ద్వారా పరిచయం చేయబడిన అధిక దిగుబడినిచ్చెడి పంట విత్తులు _____
   అ) చిరుధాన్యాలు (జొన్నలు) ఆ) పప్పు ధాన్యాలు
   ఇ) గోధుమలు ఈ) నూనె విత్తనాలు

7. హరిత విప్లవము పరిచయం చేయబడిన పంచవర్ష ప్రణాళిక ఏది?
   అ) నాల్గవ పంచవర్ష ప్రణాళిక ఆ) ఐదవ పంచవర్ష ప్రణాళిక
   ఇ) ఆరవ పంచవర్ష ప్రణాళిక ఈ) ఏడవ పంచవర్ష ప్రణాళిక

8. భారతదేశములో శ్వేత విప్లవమును ప్రారంభించినది ఎవరు?
   అ) నార్మన్ బోర్లాగ్ ఆ) రాజ్‌క్రిష్ణ ఇ) ఆర్.కె.వి.రావు ఈ) వర్గీస్ కురియన్

9. "అముల్" డెయిరీ ఉన్న చోటు
   అ) రాజస్థాన్‌లోని అజ్మీర్ ఆ) గుజరాత్‌లోని ఆనంద్
   ఇ) ఉత్తరప్రదేశ్‌లోని బలరాంపూర్ ఈ) కర్ణాటకలోని ఉడుపి

10. జతపరచుము

1. ప్రణాళికా సంఘము	అ) నరేంద్రమోడీ
2. నీతి ఆయోగ్	ఆ) ఎం.ఎస్. స్వామినాథన్
3. హరిత విప్లవము	ఇ) వర్గీస్ కురియన్
4. శ్వేత విప్లవము	ఈ) జవహర్‌లాల్ నెహ్రూ

1) ఆ అ ఈ ఇ 2) ఈ అ ఆ ఇ
3) ఇ ఆ అ ఈ 4) అ ఈ ఆ ఇ

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 184 11-03-2023 13:01:42

11. క్రింది కథనం మరియు కారణాలను పరిశీలించి, సరియైన జవాబును గుర్తించుము.

కథనం: ఒక దేశం యొక్క అభివృద్ధికి వ్యవసాయం మరియు పారిశ్రామికీకరణం రెండునూ సమానంగా అవసరం.

కారణం: వ్యవసాయంపై రాజీపడకుండా పరిశ్రమలను అభివృద్ధి చేయవచ్చును.

అ) కథనం, కారణం రెండునూ సరియే. కథనానికి కారణము సరియైన వివరణ.

ఆ) కథనం, కారణం రెండునూ సరియే. అయితే, కథనానికి కారణము సరియైన వివరణ కాదు.

ఇ) కథనం సరి, కారణం సరికాదు.

ఈ) కథనం సరికాదు, కారణం సరి.

II. క్రింది ప్రశ్నలకు అత్యంత సంగ్రహంగా జవాబులిమ్ము

1. "ప్రజాస్వామ్య సామాజికవాదం" అంటే అర్థమేమి?
2. "మిశ్రమ ఆర్థిక వ్యవస్థ" అర్థమును తెల్పుము.
3. సహకార సమాఖ్య వ్యవస్థ (cooperative features) నిర్వచించుము.
4. పాల వెల్లువ (operation flood) పై ఒక జ్ఞాపిక వ్రాయుము.

III. క్రింది ప్రశ్నలకు సంగ్రహంగా జవాబులిమ్ము

1. సంక్షేమ ప్రభుత్వం (welfare state) యొక్క లక్షణాలేవి?
2. జాతీయ అభివృద్ధి మండలి యొక్క పాత్రను గూర్చి తెల్పుము.
3. నీతి ఆయోగ్ యొక్క అమరికను వర్ణించుము.
4. పారిశ్రామిక విధాన తీర్మానం – 1991 యొక్క లక్షణాలను వర్ణించుము.

IV. క్రింది ప్రశ్నలకు విపులంగా జవాబులిమ్ము

1. నీతి ఆయోగ్ యొక్క పాత్రను గూర్చి చర్చించుము.
2. భారతదేశంలోని పారిశ్రామికీకరణ ప్రక్రియను వివరింపుము.
3. స్వాతంత్ర్యానికి తర్వాత భారతదేశంలో చేపట్టబడిన భూసంస్కరణ చర్యలేవి?
4. హరిత విప్లవం యొక్క ఫలితాలను పేర్కొనుము.
5. శ్వేత విప్లవము యొక్క ప్రధాన విజయాలను పేర్కొనుము.

పరిశీలనా గ్రంథాలు

- Economic Development and Planning in India Hardcover – 30 Jan 2010 by V. Nath
- Dynamics of Development And Planning: Mizoram A Comprehensive Regional Analysis (English, Hardcover, G Kumar)

అంతర్జాల సంధానాలు

- https://www.epw.in/
- http://www.iipa.org.in/
- https://www.amazon.in/dp/8180696588/ref=cm_sw_r_wa_apa_i_g78mDbAY8RMKH

12th_Political_Science_Telugu_Medium_Unit_8.indd 185 11-03-2023 13:01:42

అధ్యాయము 9

భారతదేశము మరియు ప్రపంచము



అభ్యసన లక్ష్యాలు

V0WC8

- సమకాలీన ప్రపంచంలో భారతదేశము యొక్క పాత్రను తెలుసుకొనుట.
- అగ్రరాజ్యములతో భారతదేశము అనుసరించు సిద్ధాంతములను నెఱుగుట.
- ఆధునిక ప్రపంచం యొక్క భవిష్యత్తు లక్ష్యములను తెలుసుకొనుట.
- అణుఆయుధ సిద్ధాంతములను మరియు వాటిని శాంతి భద్రతలకు ఉపయోగపరుచు విషయములను గ్రహించుట.
- ప్రపంచీకరణము మరియు దాని ఫలితములు, భారతదేశము మరియు మూడవ ప్రపంచ దేశములలో ఏర్పరచిన ప్రభావములను అన్వేషించుట.
- పర్యావరణ మార్పులు, స్థిరమైన అభివృద్ధి మరియు భారతదేశము యొక్క పాత్రను అర్థము చేసుకొనుట.

9.1 భారతదేశపు విదేశాంగ విధానము యొక్క పరిణామాభివృద్ధి (1947-54)

స్వాతంత్ర్యము మరియు విభజన (Independence and Partition)

స్వాతంత్ర్యమునకు మునుపు భారతదేశ విదేశీ విధానము ఆంగ్లేయ ప్రభుత్వపు బాధ్యతగా వారి కట్టుబాటులలో యుండినది. రెండవ ప్రపంచయుద్ధ కాలంలో భారతదేశము బ్రిటిష్ వారి విజయమునకై కావలసిన మేరకు సైనిక బలమును మరియు ఇతర యుద్ధ పరికరములను అందించడం జరిగింది. 1945లో రెండవ ప్రపంచ యుద్ధము అంతమొంది, 1947 ఆగష్టులో బ్రిటిష్ ప్రభుత్వము నుండి విడుదల పొందిన పిదప, భారతదేశము తన విదేశీ విధానమును తానే రూపొందించుకొన్నది. యుద్ధమునకు తరువాత సంభవించిన ప్రపంచ రాజకీయ సంఘటనలు మరియు భారతదేశములో నెలకొనిన రాజకీయ పరిస్థితులు మొదలైనవి విదేశీ విధానము రూపొందించుటకు కారణమైనవి.

ప్రపంచదేశములు వాటి సైనిక బలమును ఆధారం చేసుకొని రెండు ధృవములుగా రూపొందెను. అవి వాటిని కాపాడుకొను నిమిత్తమై సైనిక కూటములను ఏర్పరచుకొన్నవి. ఈ ఇరు కూటమిలతో పలు దేశములు చేరినవి. ఈ రెండు ధృవములు ఒకదానినొకటి జయించు నేపథ్యంలో అవలంభించిన ప్రయత్నములే "ప్రచ్ఛన్న యుద్ధం" (Cold War) అని పిలువబడుచున్నది. రెండు ధృవములు సైనిక దళములను (బలగములను) బలపరుచు ప్రక్రియలో అధిక డబ్బును ఖర్చు పెట్టడం కారణముగా ఒక మహాయుద్ధము నివారించబడెను. చాలా ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. క్రొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశములు ఈ రెండు సైనిక ధృవముల మధ్య జరుగు యుద్ధములలో పాల్గొని వాటి వనరులను నాశనం చేసుకోవడానికి ఇష్టపడలేదు. అవి వాటి పూర్తి వనరులను దేశనిర్మాణాభివృద్ధికి వినియోగించ ఉద్దేశించినవి. అదే సమయంలో రెండు అగ్ర రాజ్యములైన అమెరికా సంయుక్త రాష్ట్రములు మరియు సోవియట్ యూనియన్ (రష్యా) మధ్య నెలకొనిన భావపూరితమైన భేదాభిప్రాయములు ప్రచ్ఛన్న యుద్ధమును మరింత ఎత్తునకు తీసుకొని వెళ్ళినవి. వలసవాద ఆధిక్యత నుండి విడుదల చెందిన వలస రాజ్యముల క్రొత్త ఎల్లలు కారణంగా ప్రపంచరీత్యా క్రొత్త సమస్యలు ఉద్భవించెను. యుద్ధముల కారణంగా అలసట నొందిన పశ్చిమ దేశములు ఒక నూతన ప్రపంచ

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 186 11-03-2023 13:05:39

విధానమును ఏర్పరచి ప్రవేశపెట్టు ప్రయత్నంలో మునిగియుండు సమయంలో, ఖండముల మధ్య ఒక ఖండము నుండి మరొక ఖండమునకు ప్రజలు వలస వెళ్ళిరి. 1945వ సంవత్సరము అట్లాంటిక్ శాసనం ద్వారా 1945వ సంవత్సరం అక్టోబర్ 24న ఐక్యరాజ్యసమితి (UNO) ఏర్పాటుకు ప్రపంచ దేశాలు ఆసక్తిని కనబరచినవి.

భారతదేశ విదేశీ విధానమును రూపొందించిన ఘనత (రూపశిల్పి) జవహర్‌లాల్ నెహ్రూ గారిదేయగును. అప్పుడు ప్రపంచం యుండిన పరిస్థితులలో ప్రపంచశాంతి యొక్క ఆవశ్యకతను, ఒక నూతన దేశమునకు కావలసిన అంశములను నెహ్రూగారు ఎరిగి యుండిరి. నూతన భారతదేశము యొక్క సామాజిక, ఆర్థికాభివృద్ధి, ఆధునికతను ప్రవేశపెట్టుట, ప్రపంచశాంతి, యుద్ధ నివారణ, ఇతర దేశములతో శాంతి మరియు నిర్మాణాత్మక బాంధవ్యం, వలస రాజ్యముల అన్వేషణ నుండి ఆసియా – ఆఫ్రికా దేశముల విముక్తి, ఐక్యరాజ్య సమితిని బలపరచుట, ఇతర దేశముల ఆర్థిక సహకారము మొదలైన భారతదేశ ఆవశ్యకతల ఆధారముగా భారత విదేశాంగ విధానము రూపొందించబడినది.

1947లో భారతదేశ ఉపఖండమును విభజించి పాకిస్తాన్ నెలకొల్పబడెను. ఈ సంఘటన ప్రజల చరిత్రలో అధిక సంఖ్యలో కాందిశీకులుగా దేశపు ఎల్లలు దాటి వలస వెళ్ళవలసిన పరిస్థితికి దారితీసెను. నేటి వరకు భారతదేశ విదేశీ విధానంలో కాశ్మీర్ సమస్య తీరని సమస్యగానే ఉన్నది. ఈ విషయమే ఇంతవరకు సంభవించిన నాలుగు యుద్ధములకు మూలకారణంగా యున్నది.

పంచశీల సిద్ధాంతము - అలీనోద్యమము (Panchsheel and Non-Aligned Movement) (1954-1991)



అలీనోద్యమ నాయకులు

ఇరుగుపొరుగు దేశములతో స్నేహ బాంధవ్యములను కలిగియుండుట మరియు రక్షించుకొనుట అను దీక్షలో నెహ్రూగారు దృఢ సంకల్పమును కలిగియుండెను. నాగరికత మరియు సంస్కృతి ఈ రెండు విషయములలో ఏకీభవించియుండిన పొరుగు దేశమైన చైనాతో ఇట్టి సంబంధమును కలిగియుండుటలో ఆసక్తిని కనబరచెను. 1954వ సంవత్సరము చైనా ప్రధాని చూ-ఎన్-లాయ్ గారితో పంచశీల ఒప్పందం ఏర్పడుటకు ఇదియే ముఖ్య కారణంగా యుండెను. ఈ పంచశీల ఒప్పందం ప్రకారం రెండు దేశములు స్నేహ బాంధవ్యములు కలిగియుండుటకు ఇద్దరు నాయకులు నిర్ణయించి సమ్మతం తెలియచేసిరి.

పంచశీల సిద్ధాంతములు

- రెండు దేశములు వాటివాటి ఎల్లల హద్దులను గౌరవించుట.
- ఆక్రమణ చేయకుండుట.
- ఒక దేశము యొక్క అంతర్గత విషయములలో ఇంకొక దేశము జోక్యము చేసుకొనక యుండుట.
- రాయబార సమానత్వము మరియు సహకరణ.
- శాంతియుత సహజీవనము



చైనా ప్రధాని చూ-ఎన్‌లాయ్ భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ

ఈ ఒప్పందములు యున్నప్పటికినీ 1962వ సంవత్సరం ఇండియా-చైనా ఎల్లల హద్దులకు సంబంధించిన విషయంలో యుద్ధమునకు దిగిరి. ఈ రెండు దేశముల మధ్య నెలకొని యుండు ఎల్లల సమస్య నేటి వరకు భారత విదేశీ విధానమును తీర్మాణించుటలో ప్రాధాన్యతను కలిగియున్నది. ఇరు

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 187 11-03-2023 13:05:39

దేశముల మధ్య సంప్రదింపుల పరివర్తన ద్వారా సంధిని ఏర్పరచు ప్రయత్నములు కొనసాగుతునే ఉన్నవి.

17 సంవత్సరములు విదేశాంగమంత్రిగా ఉండిన జవహర్‌లాల్ నెహ్రూ (1947-64) ప్రచ్ఛన్న యుద్ధంలో తగుల్కొనక, భారతదేశమునకై ఒక స్వంత విదేశీ విధానం పట్ల స్పష్టమైన భావనను కలగియుండెను. ఇది 1961వ సంవత్సరం అలీన ఉద్యమం ఏర్పడుటకు కారణమైనది. అలీన ఉద్యమం రూపొందుటకు ఈజిప్టు నాయకులు కమాల్ ఆబ్దుల్ నాసర్, ఘనాకు చెందిన క్వామీనిక్రుమా, ఇండోనేషియాకు చెందిన అహమ్మదు సుకర్ణో మరియు యూగోస్లోవియా జోసిప్ బ్రోస్ టిటోలతోబాటు నెహ్రూగారు కూడా కారకులైరి. న్యాయ అన్యాయములకు మధ్య జరుగు యుద్ధములో ఎవరైనను తటస్థత (NAM) వహించుట కాదని నెహ్రూ స్పష్టీకరించెను. అలీనము అను అంశమునకు అర్థము సైన్య రీతిగాను ఏ ఒక్క అగ్ర రాజ్యముతోను లేక సైనిక కూటమిలతో సంధి లేక ఒప్పందం ఏర్పరుచుకొనరాదు. అయితే దేశముల మధ్యయున్న సమస్యల పరిణామమును బట్టి శాంతితో కూడిన సహకారము అను ఉద్దేశంతో స్వాతంత్ర్యమును కాపాడుకొనుటయే అలీన విధానము అగను. ఈ స్వాతంత్ర్య భావనలే చైనాతో మనకు యుద్ధము సంభవించినపుడు పడమటి దేశముల నుండి ఆయుధములు కొనుగోలు చేయుటకు వీలు కల్పించినవి. పైగా సోవియట్ యూనియన్‌తో రాయబార సంధిని 1971లో సంభవించిన బంగ్లాదేశ్ యుద్ధమునకు ముందు ఏర్పరుచుకొనుటకు వీలైనది.

మీకు తెలుసా?

బాండుంగ్ సమావేశము (ఇండోనేషియా) 1955వ సం॥ ఏప్రిల్ 18వ తారీఖు నుండి 24వ తారీఖు వరకు జరిగినది. ఇందులో 29 దేశములకు చెందిన నాయకులు సమావేశమై అలీన ఉద్యమమును రూపొందించు విషయాన్ని గురించి వివాదించిరి.

అలీన విధానమును రూపొందించుటకు మునుపే అగ్రరాజ్యాలు రెండింటితో ఏ ఒకదానితోనైనా చేరకూడదు అను తలంపు యుండెను. 1955లో జరిగిన బాండూంగ్ ఆసియా - ఆఫ్రికా సమావేశము అట్టి ఉద్యమము యొక్క సిద్ధాంతములు కలిగియుండెను. అవియే 1961లో అలీన విధానము రూపొందుటకు సోపానమయ్యెను.

కృత్యము

మీ ఉపాధ్యాయుని సలహాలతో బాండూంగ్ యొక్క 10 సిద్ధాంతములపై చర్చకు పూనుకొనుము.

ఆసియా, ఆఫ్రికా ఖండములలో వలస రాజ్యముల ఆధిక్యతను అంతమొందించుటకు గళం విప్పిన నెహ్రూ, అలీన విధానమే అమెరికా మరియు సోవియట్ యూనియన్ సైన్య కూటమిలకు ప్రత్యామ్నాయంగా, క్రొత్తగా స్వాతంత్ర్యము నొందు దేశములకు యుండగలదను దూరదృష్టి కలిగియుండెను. అలీన విధానము యొక్క ఉద్దేశము కూడ ఇదియే. పలు క్రొత్త దేశములు ఈ విధానము నందు ఒక భాగముగా యుండుటకు తీర్మాణించి తమ దేశము ప్రచ్ఛన్న యుద్ధమునకు రంగస్థలముగా యుండుటకు ఇష్టపడలేదు.

సోవియట్ యూనియన్ క్షీణత మరియు ఆర్థిక సరళీకరణ (1991 నుండి ఇప్పటి వరుకు)

సోవియట్ యూనియన్ క్షీణించినందువలన ఏర్పడిన ఆర్థిక ఒత్తిడి ప్రభావంగా సరళీకరణ, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణములు ఆవిర్భవించినవి. ఇవి భారతదేశమును సామాజిక, ఆర్థిక విధానము నుండి సంత ఆర్థిక విధానమునకు వెళ్ళుటకు నిర్భంధ పరిచినవి. ఈ నేపథ్యంలో భారతదేశము విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (Foreign Direct Investments - FDI) విధానమునకు తన తలుపులను తెరచియుంచెను. దీనికి తర్వాత ఈ విధానము భారతదేశము అమెరికాతో సంబంధ బాంధవ్యమును పెంచుకొనుటకు సహాయపడెను.

ప్రస్తుతం భారతదేశము క్రొత్త క్రొత్త సవాళ్ళను ఎదుర్కొనుచున్నది. మారుచున్న భూరాజకీయ అంశములకు అనువుగా తన పాశ్చాత్య విధానము

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 188 11-03-2023 13:05:39

యొక్క మౌలిక సిద్ధాంతమును మాత్రము మార్చుకొనక, తన పాశ్చాత్య విధాన మార్పులకు తగ్గట్లు మార్పు చెందియున్నది.

దక్షిణ ఆసియాయందలి చైనా ప్రపంచ అగ్రరాజ్యములలో ఒకటిగా హోదాను సంపాదించియున్నది. అది మన దేశము యొక్క ఇరుగుపొరుగు దేశములతో గల పాశ్చాత్య సంబంధిత విధానం యొక్క ఒక భాగమగును. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక విధానమును సంతరించుకొన్న భారతదేశము ఒక ప్రాంతీయ అధికార ఆధిక్యత కలిగి, ఇంతకుముందు ఎన్నడూలేని బాధ్యతలను వహించవలసిన ఆవశ్యకత కలిగినది. ఇట్టి మార్పులకు అనువుగా భారతదేశము తన సంక్షేమార్థము పాశ్చాత్య దేశములతో ఆరోగ్య సంబంధ బాంధవ్యములను కలిగియుండుటకై తన పాశ్చాత్య విధానమున మార్పులు తేవలసిన ఆవశ్యకత ఏర్పడినది.

దీర్ఘకాలంగా భారతదేశము ప్రపంచమందలి ఇతర దేశములతో స్నేహ బాంధవ్యములను కలిగియుండుటకు కారణములుగా పేర్కొనదగు ఇతర అంశములు వరుసగా – రక్షణ మరియు సాధారణ ప్రయోగములకుగాను అణుఆయుధ పరిజ్ఞానమును కలిగియుండుట; అంతర్జాతీయ సంస్థలైన బ్రిక్స్ (BRICS), జి20, షాంగాయ్ సహకార సంస్థ (SCO), క్షిపణి సాంకేతిక నియంత్రణ సంస్థ (MTCR) మొదలైన వాటిలో సభ్యత్వము కలిగియుండుట. భారతదేశము ప్రపంచ దేశముల మధ్య స్థిరంగా అభివృద్ధి చెందడం వలన పలు దేశములు భారతదేశమును ఐక్యరాజ్య భద్రతా మండలిలో శాశ్వతమైన సభ్యత్వమును పొందుటకై (చేర్చుటకై) భరోసా అందజేయుచున్నవి. భారతదేశ పాశ్చాత్య విధానము యొక్క సారాంశమును బేరీజు వేసి చూచిన యెడల మనం సంక్షిప్తంగా చెప్పదగినది – ఇజ్రేల్, ఇరాన్, పాలస్తీనా మరియు సౌదీఅరేబియా మొదలైన వైవిధ్య సంస్కృతులతో విరాజిల్లు దేశములతో స్నేహ బాంధవ్యములను కలిగియున్న దేశము భారతదేశమొక్కటే.

9.2 భారతదేశము – అమెరికా స్నేహ బాంధవ్యములు



చరిత్ర

అమెరికాతో స్నేహ బాంధవ్యము రెండవ ప్రపంచ యుద్ధకాల ఘట్టములో ఏర్పడ ప్రారంభించెను. మొట్టమొదటగా 1940వ సంవత్సరం థామస్ విల్సన్ మరియు సర్ గిరిజా శంకర్ బాజ్‌పాయిలను రాయబారులుగా రెండు దేశములు నియమించినవి. ఈ ప్రక్రియ ఢిల్లీలో రాయబార కార్యాలయము ఏర్పడుటకు దోహదపడెను.


థామస్ విల్సన్


సర్ గిరిజా శంకర్ బాజ్‌పాయి


హరి S ట్రూమన్

అయినప్పటికీ, 1946వ సంవత్సరము వరుకు హారి S. ట్రూమన్ అధ్యక్షతనే భారతదేశము – అమెరికాలకు మధ్య పూర్తి రాయబార సంబంధములు ఏర్పడెను. 1947 స్వాతంత్ర్యమునకు పిదప ఈ సంబంధములు బలపరచబడెను.

విభజన సమయంలో కాశ్మీరము భారతదేశంతో ఒక రాజ్యభాగంగా వీలీనమొందెను. దీనిని పాకిస్తాన్ వ్యతిరేకించెను. భారతదేశంలో కాశ్మీరము విలీనం బలవంతంగా జరిగినదనియు చెప్పెను. 1948వ సంవత్సరము ఈ సమస్య ఐక్యరాజ్యసమితిలో వాదప్రతివాదములకు తీసుకొనబడెను. దీని ఫలితంగా భారతదేశము, పాకిస్తాన్‌కైన ఐక్యరాజ్య సంఘము (UNCIP) ఉద్భవించెను. ఇందులో భారతదేశము అధికపక్షము ఏమార్చబడెను. ఈ పూర్తి చర్య చాలా విరుద్ధమైనదనియు, తప్పైనదనియు మరియు ఇంగ్లాండు, ఆమెరికాల

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 189 11-03-2023 13:05:39

కార్యాచరణను భారతదేశము నిందించెను. నెహ్రూ ఐక్యరాజ్య సంఘము ఏర్పడిన వెంటనే అమెరికాను సందర్శించెను.

ఇరుదేశముల నాయకత్వంలో అనుసరణ లేకపోవడం చేతను, ఇరువురు పరస్పరం ఒకరినొకరు తప్పులను బయల్పరుచు కారణంగాను రెండు దేశముల మధ్య అంతరములు మరింత పెరిగినవి. ఆగ్నేయ ఆసియా ఒప్పంద అమరిక (SEATO) మరియు మధ్య ఒప్పంద అమరిక (CENTO) అని పిలువబడు అమెరికా యిచ్చిన రెండు ఒప్పందములు ఇరు దేశముల మధ్య స్నేహ బాంధవ్యమును పెంపొందించలేదు. ఈ అమరికలో పాకిస్తాన్ చేరుట మరియు పాకిస్తాన్– అమెరికాల సైన్య ఒప్పందం మొదలైనవి రెండు దేశముల మధ్య నెలకొని యుండిన స్నేహ బాంధవ్యములు కొద్దివరకే అభివృద్ధి చెందు నమ్మకమును కలిగించినవి. ఐసన్ హోవర్ మరియు కెనడి ఇరువురు రెండవసారి పదవికి వచ్చిన సమయంలో, ఆ కాలపరిమితి తక్కువగాయున్నను, ఒక ప్రత్యేక మంచి వాతావరణము యుండినను, అన్ని సమయములకు యుండవలసిన స్నేహ బాంధవ్యమునకు బహుదూరముగా యుండెను.



పారిశ్రామికీకరణ కొరకు అవసరమైన ఆర్థిక మరియు సాంకేతిక సహకారాన్ని అందించాలని భారతదేశము ఆమెరికాను కోరినపుడు అమెరికా, భారతదేశపు స్వదేశ (ఆర్థిక) ప్రణాళికలలో జోక్యం కలుగజేసుకొనుటకు, ఆధిక్యతను చూపుటకు ప్రయత్నించెను.

మీకు తెలుసా?

PL 480 ప్రకారం 1954వ సంవత్సరము వ్యవసాయ ఉత్పత్తి వస్తువులను భారతదేశమునకు ఒసగుటకు ఐదు ఒప్పందాలు భారతదేశము – అమెరికాల మధ్య సంతకమయ్యెను.

ప్రచ్ఛన్న యుద్ధమునకు తర్వాతి సంబంధాలు (Post-Cold War Relations)

దీర్ఘకాల వలసరాజ్య వినాశము నుండి బయల్పడిన భారతదేశము, స్వాతంత్ర్యమునకు పిదప 50 సంవత్సరములలో గొప్పదైన ప్రజా ప్రభుత్వమును నెలకొల్పి కొనసాగించు విధానముపై దృఢ నిశ్చయంతో యున్నది. ఈ కంప్యూటర్ యుగంలో, భారతదేశపు బహళతత్వము, సమాచార పరివర్తన విషయములలో ముందంజ, ఆంగ్ల భాషా నైపుణ్యము మొదలైనవి భారతదేశమునకు గొప్ప ఆస్తిగా పరిగణించబడుచున్నవి. ఈ సహస్రాబ్ధి కాలములో ఆసియా ఖండపు ఇరు పెద్ద దేశములైన భారతదేశము, చైనా అధికార దేశములుగా పరిగణింపబడుచున్నవి. ఇది, సర్వదేశ అధికారము పడమటి దేశముల నుండి తూర్పుదేశములకు పయనించుటను సూచించుచున్నది. నరసింహారావు, క్లింటన్ కాలములో భారతదేశము – అమెరికా సంబంధములలో అభివృద్ధి కనిపించెను. రెండు దేశములకు మధ్య సైన్య సహకారము కూడా ఏర్పడినది.


వాజ్‌పాయి


నరసింహారావు


బిల్‌క్లింటన్

పాకిస్తాన్ సరిహద్దు రేఖను దాటి కార్గిల్ యుద్ధములో పాల్గొన్న సమయంలో అమెరికా పాకిస్తాన్ చర్యను ఖండించి, భారతదేశమునకు ఆదరణ చూపెను. ఈ ఆదరణను భారతదేశము ఆహ్వానించినది. క్రీ.శ 2000 సంవత్సరములో అమెరికా అధ్యక్షులు బిల్‌క్లింటన్ భారతదేశ పర్యటన, ఇరు దేశముల మధ్య బాంధవ్యంలో ఒక నూతన అధ్యాయముగా వెలసెను.

వాజ్‌పాయి భారతదేశము – అమెరికా సంబంధములను ప్రస్తావించునపుడు ఈ డిజిటెల్ (కంప్యూటర్) యుగంలో అమెరికా మన ఇరుగు పొరుగు దేశమనియు, భాగస్వామ్యములనియు పేర్కొనెను. తర్వాత సామాన్య శాస్త్రము (Science)

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 190 11-03-2023 13:05:40

మరియు సాంకేతిక పరిజ్ఞానము (Technology), పర్యావరణ పరిరక్షణ, ఋతుపవనముల మార్పు, విద్య, HIV, సునామి వెసులుబాటు (ఆర్థిక సహాయం అందించుట) మొదలైన విషయములలో రెండు దేశములు సహాయ సహకారంతో బాంధవ్యం కలిగియుండుటకు పూనుకొనిరి. దానితో పాటు బుష్ కాలములో ఇదే విధమైన బాంధవ్యంతో రెండు దేశములు పయనించినవి. రెండు దేశములు సహజమైన భాగస్వామ్యులైనవిగా చెప్పబడెను. ఈ బాంధవ్యం, ఒబామా అధ్యక్షులైన పిదప మరింత బలపడినవి. రక్షణ, అణుశక్తి మొదలైన విషయములలో క్రొత్త ఒప్పందములు ఏర్పడినవి.

భారతదేశము – అమెరికా బాంధవ్యం యొక్క కాలక్రమం

వ. సంఖ్య	సం॥ము	ముఖ్యమైన సంఘటనలు
1	1949	నెహ్రు అమెరికా సంయుక్త రాష్ట్రములకు వెళ్ళుట
2	1978	అమెరికా అధ్యక్షులు కార్టర్ భారతదేశమునకు వచ్చుట
3	1991	ఆర్థిక సంస్కరణలు
4	మే 11, 1998	భారతదేశ అణు ఆయుధ పరిశోధన
5	2000	క్లింటన్ రాక – స్నేహబాంధవ్యములు పెంపొందించుట
6	2001	అమెరికా – భారతదేశములో నెలకొనియుండిన ఆర్థిక అడ్డులు తొలగుట
7	2005	ప్రతిభ, రక్షణ గూర్చిన మాటలు
8	2005	భారతదేశము, అమెరికాల నూతన సైన్య విధానంలో (అమరిక) సంతకము చేయుట.
9	2005	అణు ఒప్పందం
10	2010	ఆర్థిక, నిధుల విషయంలో సహాయ సహకారం
11	2010	భారతదేశము అమెరికా రక్షణ గూర్చి ప్రథమంగా సంప్రదింపులు ప్రారంభం
12	2010	ఐక్యరాజ్యసమితిలో భారతదేశము శాశ్వత సభ్యత్వము వహించుటకు ఆదరణ.
13	2011	భారతదేశము – అమెరికా సైబర్ భద్రత
14	2015	ఒబామా ఇండియాకు రెండవ సారిగా రాక – స్నేహ బాంధవ్యములను పెంచుట.
15	2016	భారతదేశము ఒక ముఖ్యమైన సైన్యసహకారంగా ఒబామా సమ్మతించుట.
16	2019	భారతదేశము ఒక ప్రత్యేక వాణిజ్యస్థాయిని ట్రంపు అంతమొందించుట.

ఇండియా – అమెరికా దేశముల మధ్య పౌర అణుశక్తి ఒప్పందం



భారతదేశము – అమెరికా దేశముల మధ్య సంతకములతో కూడిన భారతదేశము – అమెరికా మధ్య సైన్య రహిత ఒప్పందము లేక భారతదేశము – అమెరికా అణు ఒప్పందం 123 ఒప్పందం అని పిలువబడుచున్నది. ఈ ఒప్పంద నిర్మాణాత్మక అంశములను పదిలపరుచుటకుగాను 18-10-2005లో సంతకములు చేయబడెను. దీనికి సంబంధించి భారత ప్రధాని మన్‌మోహన్ సింగ్, అమెరికా అధ్యక్షులు జార్జి W. బుష్ ప్రకటించిన సంయుక్త ప్రకటన ప్రకారం భారతదేశము తన సైన్యము, సైన్య రహిత అణుశక్తి బలగములను వేర్వేరుగా విభజించుకొను షరత్తును అంగీకరించినవి. మరియు భారతదేశము యొక్క ఒక్కొక్క కార్య నిర్వహణ సర్వదేశ అణుశక్తి సంపద కేంద్రము యొక్క రక్షణలో యుండునట్లును, దానికి మార్పిడిగా అమెరికా, భారతదేశమునకు సంపూర్ణ సైన్యరహితమైన సహకారము అందించుటకు సమ్మతించెను.

ఈ ఒప్పందం భారతదేశం "సైన్య రహితమైన" అని ఆనవాలు కలిగిన అణుశక్తి సంస్థలను, శాశ్వత సంరక్షణ అని పిలువబడు ఒప్పందం క్రిందికి తెస్తూ, సమస్యలతో కూడిన వాటిని మరియు పారిశ్రామిక అసలుసిసలైన, ముఖ్యంగా బహు సున్నితమైన మరియు పునఃసంవిధాన పరికరములను ఈ సర్వదేశ అణుశక్తి సంతరించుకొన్న సంస్థల ఆధిపత్యము క్రిందకు లేకుండునట్లు చేసెను.

2008వ సంవత్సరం అక్టోబర్ 1వ తేది అమెరికా సెనేట్ ఈ ఒప్పందమును ఆమోదిస్తూ భారతదేశము అణు ఇంధనమును, సాంకేతిక పరమైన వాటిని కొనుగోలుచేసి అమెరికాకు అమ్ముటకు సమ్మతించెను.

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 191 11-03-2023 13:05:40



భవిష్యత్ సహకారము (Way Forward)

ట్రంప్ నిర్వహణాధికారములో అగుపించిన విధానము ప్రపంచ దేశముల మధ్య ఉద్రిక్తతను, ఆతురతను స్పందనను కలుగజేసినవి. 'భారతదేశము – అమెరికా' స్నేహ బాంధవ్యములు కొనసాగినను వాణిజ్యము, సాంకేతిక సంఘర్షణలు, అమెరికా అగ్రరాజ్యము అన్న అంశములు ముఖ్యమైన అడ్డుగోడలుగా యుండినవి. పారంపర్యంగా కొనసాగు ఇరాన్ – భారతదేశ స్నేహ సంబంధాలలో అమెరికా కలుగచేసుకొనుట భారతదేశ పాశ్చాత్య విధానమునకు సవాళ్ళను ఏర్పరచియున్నవి. భారతదేశము పాశ్చాత్య విధానంలో ఎలాంటి జోక్యానికి తావివ్వక, స్వాతంత్ర్య పాశ్చాత్య విధానమును పాటించుచున్నది.

9.3 భారతదేశము – రష్యా సంబంధాలు



భారతదేశము – సోవియట్ రష్యా సంబంధాలు (1947-1991)



భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రష్యా పర్యటన

సోవియట్ యూనియన్ 1947వ సం॥ నుండి భారతదేశ అతి సన్నిహిత మిత్రదేశంగాను, వ్యూహాత్మక భాగస్వామిగాను యున్నది. ఈ స్నేహము, ప్రపంచ రాజకీయములలో సవాళ్ళతో కూడిన మార్పులు సంభవించినను కొనసాగుచున్నది. అమెరికా వలె కాక, రష్యా భారతదేశ రక్షణ మరియు సైన్యమునకు సంబంధించిన న్యాయపాలనా విధానమును అర్థము చేసుకొనుటయేగాక గౌరవించుచున్నది. రష్యా భారతదేశమును మిక్కిలి ప్రాచీన నాగరకత కలిగిన దేశముగాను మరియు ఉన్నతి సంస్కృతితో కూడిన దేశంగాను, జ్ఞానవంత దేశంగాను, ఉన్నత మేధస్సును సంతరించుకొన్న దేశంగా చూచుచున్నది. రెండు దేశములకు మధ్య గల ప్రాథమిక సంబంధం, సంస్కృతి అనేక సంవత్సరములుగా అనుకూలంగా కొనసాగుటకు దోహదపడుచున్నది.

ప్రారంభంలో భారతదేశము స్వాతంత్ర్యము పొందిన సమయములో, సోవియట్ యూనియన్ (USSR) జోసఫ్ స్టాలిన్ అధ్యక్షతలో మెలగునపుడు, భారతదేశ స్వాతంత్ర్య విదేశీ విధానమును, భారతదేశము యొక్క అలీన విధాన సిద్ధాంతమును సందేహించెను. అయినప్పటికీ, భారతదేశము – రష్యాల సత్సంబంధములు, భారత ప్రధాని జహర్‌లాల్ నెహ్రూ 1955 జూన్ నెల రష్యా పర్యటన చేతను, వెంటనే 1955 డిసెంబరు నెల సోవియట్ యూనియన్ ప్రధాని నికితా కృశ్చేవ్ గారి భారత పర్యటనల వలన రెండు దేశముల సంబంధములు బలపడెను.



సోవియట్ ప్రధాని నికితా కృశ్చేవ్ ఇండియా పర్యటన

ఈ కాలఘట్టములోనే భారతదేశము, సోవియట్ యూనియన్ ఆర్థిక ప్రణాళికలను మరియు సామాజిక అర్థము కలిగిన సమాజ అమరికను స్వీకరించెను. ఈ శతాబ్దములోనే సోవియట్ యూనియన్ పశ్చిమ ప్రపంచ పలుకుబడిని

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 192 11-03-2023 13:05:41

తగ్గించుటకు ఆర్థిక సహాయము, వాణిజ్యము మరియు రాయబారుల సంబంధం మొదలైన అంశములను అభివృద్ధి చెందుచున్న దేశములకు అందించెను. దీని ఫలితంగా భారతదేశము, సోవియట్ సంబంధములు లోహశాస్త్రము, రక్షణ, శక్తి మరియు వాణిజ్యము విషయములలో అభివృద్ధి చెందుటకు పారంభమయ్యెను.

1971వ సంవత్సరము భారతదేశము – సోవియట్ యూనియన్ శాంతి, పరస్పర సహకారము మొదలైన విషయములకు చెందిన ఒప్పందములలో సంతకములు చేసినవి.

1971వ సంవత్సరములో భారతదేశము – పాకిస్తాన్ యుద్ధ సమయంలో భారతదేశమునకు ఆదరణగా ఖచ్చితమైన బలమైన చర్య తీసుకొను ఉద్దేశంతో, ఒకవేళ అమెరికా యొక్క 7వ విమాన సైన్యం బంగాళాఖాత ప్రాంతంలో ఇండియాను ఎదుర్కొంటే, రష్యా సైన్యము వారిని ఎదుర్కొనుటకు వీలగు రీతిన తన యుద్ధ నౌకలను హిందూ మహాసముద్ర భాగమునకు పంపినది. ఆ విధంగా 1971వ సంవత్సరము ఇండియా – పాకిస్తాన్ యుద్ధ ఫలితంగా బంగ్లాదేశ్ ఆవిర్భావం మొదలగునవి ఇండియా – సోవియట్ యూనియన్ దేశముల మధ్య నమ్మకంతో కూడిన మంచి సంబంధము నెలకొల్పెను.

భారతదేశము – రష్యా సంబంధములు (1991 మొదలు ఈ రోజు వరకు)

1991వ సంవత్సరము సోవియట్ యూనియన్ క్షీణించిన కారణంగా ఇండియా రష్యాలకు మధ్య నెలకొనియుండిన సంబంధములు అస్థిర పరిస్థితికి చేరినవి. సోవియట్ యూనియన్ అను ప్రభుత్వము లేకపోవడం వల్ల 1971వ సంవత్సరము కుదుర్చుకున్న ఒప్పందము కార్యాచరణకు వీలులేకపోయెను. రష్యా తన అంతఃవిషయములలో, అమెరికా మరియు ఐరోపాతో కలిగియుండిన సంబంధముల విషయములలోను అక్కర చూపసాగినది. ప్రస్తుతం ఇతర దేశములతో సంబంధములు పెంచుకొనుటకు ఆసక్తి మరియు వనరులు లేని రష్యాతో భారతదేశం పరస్పర సంబంధమును కలిగియున్నది. 1993లో రష్యా అధ్యక్షులు బోరస్ ఎల్ట్సిన్ ఇండియాను పర్యటించినపుడు, 1971లో ఏర్పరుచుకొన్న ఒప్పందమును మరల సజీవపరచు విధంగా స్నేహా ఒప్పందంలో సంతకం చేసెను. కానీ, పాత ఒప్పందం యొక్క అసలైన షరుతులకు బదులుగా – శాంతికి భంగమో, ఆపదో వచ్చు సమయములలో ఆలోచనలు, సమన్వయ ప్రక్రియలు మాత్రము యుండునట్లు మార్చబడెను.



సోవియట్ పరిపాలనా కాలంలో ఎల్ట్సిన్ 'భారతదేశము ఒక సహజ భాగస్వామ్యము కలిగినదేశం', అని చెప్పెను. కానీ, ఒక ప్రత్యేక సంబంధముండునట్లుగా తెలుపలేదు. రెండు దేశముల మధ్య బాంధవ్యం 1990 మొదటి కాలంలో కొనసాగినను, ప్రస్తుతం భారతదేశము పట్ల నిర్లక్ష్య వైఖరి వహించిననూ, ఇది భారతదేశమునకు ఎటువంటి నష్టమును కలిగించలేదు.

వ్లాడిమర్ పుతిన్ అధ్యక్షత ఆధిపత్యములో (2000 సం॥ నుండి ఇప్పటి వరకు) నూతన రష్యా ఎల్ట్సిన్ కాల ఇండియా – రష్యా సంబంధములను పునఃపరిస్థితికి తీసుకురాగలిగెను. రష్యా 2000 సంవత్సరములో ఇండియాతో వ్యూహాత్మక బాంధవ్య ప్రకటనలో సంతకం చేసెను మరియు 2010వ సంవత్సరములో ఈ ప్రకటనము "ప్రత్యేక ప్రతిష్టాత్మక వ్యూహాత్మక భాగస్వామ్య" ప్రకటనగా రూపుదాల్చెను. రష్యా – యూరో ప్రాంతపు అగ్రరాజ్యమన్న స్థాయిలో, ఇండియా లాంటి పాత మిత్రదేశములతో బలమైన స్నేహ సంబంధం ద్వారానే, ఆసియాలో ఒక శక్తివంతమైన దేశం 'రష్యా' అన్న పేరును పొందగలము అనెడి సత్యాన్ని మాస్కో గ్రహించెను.

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 193 11-03-2023 13:05:41

ఎస్ - 400 విమాన రక్షణ వ్యవస్థ ఒప్పందం

గతంలో ఇండియా - రక్షణ వ్యవస్థ ఒప్పందం ఏర్పాటుకై (Air Defence System) 5.2 మిలియన్ డాలర్లు విలువగల వాణిజ్యమునకు ఒప్పందంలో సంతకంవిడెను. ఈ ఏర్పాటు 2020 సంవత్సరములోపల విడుదల కాగలదని ఎదురు చూడబడుచున్నది. ఎస్-400 ట్రయమ్ఫ్ (Triumf) అనునది ఒక ఎత్తైన భూభాగము నుండి ఆకాశమునకు వైపు వెళ్ళి ఎదుర్కొను క్షిపణి (Missiles) (విసరదగిన ఆయుధము) అగును. దీని నిర్మాణమును గావించినది, రష్యాకు చెందిన "అల్‌మోస్ అంటీ" సంస్థయగును. ఇది శత్రు దేశ యుద్ధ విమానములను మరియు ఖండములను దాటి, బాలిస్టిక్ క్షిపణులను నాశనము చేయునవి అగును. ఇది దాదాపు 250 కిలో మీటర్లు దూరము పయనించి నాశనము చేయగలదు మరియు దీని ప్రయాణ దూరము 400 కిలో మీటర్లు వరుకు పెంచు వీలు కలదు.

సహకార రంగములు

ప్రస్తుతం ఇండియా రష్యా రక్షణ (యుద్ధ) ఆయుధములను దిగుమతి చేసుకొను స్థాయిని కలిగియున్నది. క్లిష్ట పరిస్థితులలో మాత్రమే కాక ఇండియా - రష్యా సంబంధం మిక్కిలి బలమైన స్తంభంగా వెలయుటకు కారణము రెండు దేశముల మధ్య కొనసాగు రక్షణ ఆయుధముల కొనుగోలు ఒప్పందమగును. రష్యా యొక్క అత్యాధునిక రక్షణ సాంకేతికత మరియు సహకారం ఇరు దేశముల మధ్య సత్సంబంధములు కలిగియుండుటకు విత్తనమిడునట్లు భావించబడుచున్నది.

ఇండియా, రష్యా మరియు ఇరుగు పొరుగు దేశములు అంతర్జాతీయ ఉత్తరం - దక్షిణ రవాణా మార్గమును (INSTC) ప్రవేశపెట్టు విషయంలో నిమగ్నమైయున్నవి. ఇది ఉభయ దేశాల పరస్పర సంబంధానికి, వాణిజ్య సంబంధాల అభివృద్ధికి తోడ్పడును.

ఇండియా - రష్యా పలురంగాల్లో లోతైన సహాయ సహకారములను కలిగియున్నవి. అవి వరుసగా అణుశక్తి, వాణిజ్యము, చమురు, ఇంధనము మరియు అంతరిక్ష కార్యక్రమములు, విజ్ఞానము మరియు సాంకేతిక నైపుణ్యం, ఐక్యరాజ్యసమితి, (BRICS) బ్రిక్స్ దేశముల అమరిక, షాంగాయ్ సహకార అమరిక (SCO) మరియు ఇతర సర్వదేశ సంస్థలతో సహకారము. ఈ రెండు దేశములు మిక్కిలి సమస్యలతో కూడిన ప్రపంచ సవాళ్ళుగా భావించబడు తీవ్రవాదం, అంతరిక్ష భాగంలో ఆయుధమయం చేయుట, తీవ్ర వినాశమునకు తోడ్పడు ఆయుధములను నివారించుట, పరస్పర సహకారము, వాతావరణ మార్పు మొదలైన వ్యవహారములలో సామాన్యమైన వేదికను కలిగియున్నవి. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారతదేశమునకు శాశ్వత సభ్యత్వం కల్పించవలెననుటకు ఆదరణ తెలుపుచున్నది. ఇండియా బాగోగులలోను, కాశ్మీరం సమస్యలలోను ఈ రోజుకూడ దృఢమైన ఆదరణను అందించుచున్న దేశంగా రష్యా యున్నది.

9.4 ఇండియా - ఐరోపా యూనియన్ సంబంధాలు



కృత్యము

ఇండియా - ఐరోపా యూనియన్

యురోపియన్ యూనియన్ నుండి ఇండియా వనరులను, నైపుణ్యం (నిపుణులను) కోరుటకు కారణమేమి? తర్కించుము.

భారతదేశమునకు ఇరోపాకు అత్యంత సన్నిహిత సంబంధములు వలస రాజ్యముల కాలములో నెలకొనియుండెను. వలసరాజ్య ఆకాంక్ష లేని ఐరోపా దేశములకు చెందినవారు కూడా, మన దేశ మనుష్యులతో కలసి పనిచేయుట, భారతీయ సంస్కృతిని తెలుసుకొనుట మరియు సామాజిక అభివృద్ధి, విద్య, ఆరోగ్య సంరక్షణ మొదలైనవాటిని ఇచ్చట, పదిలపరచబడి మనుగడ సాగించుటకై

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 194 11-03-2023 13:05:41

భారతదేశమునకు విచ్చేసిరి. ఒక ప్రక్క వలస రాజ్యముల నేర్పరచు దేశములు వలస రాజ్యములో ఆర్థిక వనరులను దోషిడి చేయు కాలఘట్టంగా యున్నప్పటికిని, రెండు దేశముల యొక్క అభిప్రాయములు, పారిశ్రామిక నైపుణ్యము ఒకదానితో ఒకటి పలుకుబడి కలిగియున్నప్పటికిని, సంస్కృతి, సామాజిక విలువలు వితరణ చేసుకొనబడెను. భారతదేశము యొక్క అతి ముఖ్యమైన సామాజిక విలువల కారణంగా "జాతీయత" భావము ప్రజలలో ఉద్భవించెను. ఇది 20వ శతాబ్దపు ప్రారంభంలో స్వాతంత్ర్యము పొందు ఉద్యమముగా ఏర్పడుటకు దారితీసెను.


వాస్కోడగామా

వాస్కోడగామా అనబడు పోర్చుగీసు నావికుడు 1948లో ఐరోపా నుండి ఇండియాకు సముద్ర మార్గము కనుగొనెను. దీని కారణంగా ఇండియా ఐరోపాతో ప్రత్యక్ష వ్యాపారము ప్రారంభమైనది.

స్వాతంత్ర్యమునకు పిదప సంబంధములు (1947 నుండి ఇప్పటి వరుకు)

రెండవ ప్రపంచ యుద్ధానంతరం బ్రిటిష్ ప్రభుత్వము భారతదేశ ఉపఖండముపై తన ఆధిక్యతను నిలుపుకోలేక పోయినది. అందుచే ఇండియాను మతపరంగా రెండు దేశములుగా విభజించి వెళ్ళిపోయినది.

1947వ సంవత్సరము స్వాతంత్ర్యమునకు పిదప ఇండియా ఐరోపాతో మిక్కిలి సన్నిహితమైన సంబంధమును కలిగియుండి, ముఖ్యముగా విడుదల పొందిన దేశములలో ఒకటిగా యుంటూ (Commonwealth) ఇంగ్లాండులో ప్రథమమైన బంధంను కలిగియుండెను. ఇతర ఐరోపా దేశములతో ఇండియా సంబంధ బాంధవ్యములను ప్రచ్ఛన్న యుద్ధం కారణంగానే కలిగియుండెను. 1962వ సంవత్సరం చైనాతో యుద్ధమునకు మునుపే, అలీన విధానమును ఇండియా సంతరించుకోవడం వల్ల ఐరోపా యూనియన్ ఇండియా యొక్క సన్నిహిత సంబంధమును సందేహించెను. 1991వ సంవత్సరం ఇండియా దారాళత్వము, సరళత్వమును ప్రారభించు వరుకు వాణిజ్యము, సాంకేతికము, విద్య మొదలైన అంశములలో ఐరోపా దేశములతో ఆర్థిక సంబంధములను తక్కువ రీతిలోనే కలిగియుండెను.

బ్రిక్సిట్ (BREXIT) (బ్రిటన్ నిష్క్రమణ)

కొన్ని నెలల సంప్రదింపులకు తర్వాత యునైటెడ్ కింగ్‌డం (UK) మరియు ఐరోపా యూనియన్ (EU) బ్రసెల్స్ ఉన్నత సమావేశములో బ్రిటన్ నిష్క్రమణకు అంగీకరించాయి.

బ్రిక్సిట్ (BREXIT) అనగానేమి?

బ్రిటన్ ఐరోపా యూనియన్ నుండి విడిపోవుట.

- బ్రిక్సిట్ అనునది యునైటెడ్ కింగ్‌డమ్ (ఇంగ్లాండు, స్కాట్లండు, ఐర్లాండు) ఐరోపా యూనియన్ నుండి విడిపోవుట. ఇది 2016 జూన్ 23వ తారీఖు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో 51.9% ఓట్లు నమోదై ఐరోపా యూనియన్ నుండి బ్రిటన్ విడిపోవుటకు అనుకూల పరిస్థితిని ఏర్పరిచెను.
- లిస్బన్ ఒప్పందంలోని ఆర్టికల్ 50 ప్రకారం విధించిన నిష్క్రమణ ప్రక్రియకు రెండు సంవత్సరముల కాల గడువు 2019వ సంవత్సరము మార్చి 29వ తారీఖు ఇంగ్లాండు విడిపోవుటతో అంతమొందును.
- 2019 మార్చి 21వ తారీఖున ఐరోపా యూనియన్ సమితి ఇంగ్లాండు కోరికను అంగీకరించి, వెడలిపోవు గడువును ఏప్రిల్ 12, 2019 వరుకు పొడిగించుటకు సమ్మతించెను.

1994లో ఇండియా – ఐరోపా యునియన్ దేశముల సహకార ఒప్పందం సంతకమాయెను. ఇట్టి చర్య మూలముగా భారతదేశము ఐరోపా యూనియన్‌తో మొట్టమొదటి సంబంధం కల్గించుకొన్న దేశముగా గుర్తించబడినది.

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 195 11-03-2023 13:05:41

ఇండియా – ఐరోపా యూనియన్‌ల ధారాళత్వ ఆర్థిక సంబంధం ఏర్పడినది. ఆర్థిక సంబంధ అవరోధములు, క్లిష్ట స్థితిగతులు అంతమొందినవి. అయిననూ 2007వ సంవత్సరం ధారాళత్వ వాణిజ్య ఒప్పందమునకు ఇండియా కొనసాగిస్తూ వచ్చిన ప్రయత్నములకు 2013లో నిరోధకమేర్పడెను. ఐరోపా యూనియన్ 2018–2019వ సంవత్సరం 104.3 బిలియన్ల వాణిజ్యంతో ఇండియా యొక్క అతి పెద్ద వాణిజ్య కూటమిగా యుండినది. కాని ప్రస్తుతం ఐరోపా నుండి బ్రిటన్ వెళ్ళిపోవడంచే ఇప్పటి అభివృద్ధి గాంచిన వాణిజ్య సంబంధంపై ప్రభావం చూపగలదు.

ఐరోపా యూనియన్‌తో ఇండియాకు మరొక సమస్య ఏదనగా వలసపోవుట మరియు ఒక దేశము నుండి మరొక దేశమునకు వలస వచ్చుట అను విషయములను సాధారణ విషయాను క్రమణిక (Common agenda) ను పరిశీలించి చట్ట విరుద్ధమైన వలసను ఆపుట మరియు కదిలి వెళ్ళుటలోని లోపములను సరిచేయుట (చక్కబరచుట).

ఇండియా ఐరోపా యూనియన్ వాణిజ్యమును తప్పించి, మరికొన్ని సాధారణ బాగోగుల విషయములను కలిగియున్నవి. అవి శీతోష్ణస్థితిగతులు మారుటను అడ్డగించుట, ఇరాన్ అణు వ్యవహారమును నిర్వహించుట. అణుశక్తి ప్రతిభ, విద్య మరియు సాంకేతిక, అణుశక్తి విషయములలో అధిక సహకారం, సమాఖ్య (Federal) విధానమును కల్గియుండు ఐరోపా యూనియన్, ప్రజాస్వామ్యము, ప్రజాప్రభుత్వ విధానము ఇండియాలాంటి వైవిధ్య సంస్కృతి కలిగిన దేశములకు ఒక ఉదాహరణమగును.

9.5 భారతదేశము – జపాన్ సంబంధాలు



చరిత్ర


నలందా విశ్వవిద్యాలయం – ఇండియా

ఇండియా – జపాన్‌ల సంబంధం క్రీ.శ 6వ శతాబ్దములో బౌద్ధమతం జపాన్‌కు వ్యాపించిన కాలమునుండియే గలదు. జపాన్ దేశపు పండితులు, చరిత్రకారులు ఇండియానందలి నలందా విశ్వవిద్యాలయమునకు విచ్చేసియున్నారు. అందులో ప్రసిద్ధికెక్కిన వారు "టెన్‌జికు టోకుచి" యను యాత్రికుడు. ఇది భారతదేశమును సూచించు జపాన్ దేశపు పదమగను. దీని అర్థము "స్వర్గపు నివాసం". ప్రథమంగా రాజకీయ ప్రయాణాలు జపాన్ –భారతదేశముల మధ్య పోర్చుగీసు వలస రాజ్యమైన గోవాతో ప్రారంభయమ్యెను.

1903లో జపాన్ – ఇండియా సంఘం ఏర్పరచబడినది. దీనికి ముందుగా రాజకీయ ప్రయాణముల సంబంధం మెయిజీ (Meiji) శతాబ్ద కాలములో (1868 – 1912) జరిగినది. అప్పటి నుండి రెండు దేశములు సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సంబంధములను మార్పు (ex-change) చేసుకొనుచున్నవి.

స్వాతంత్ర్యమునకు పిదప సంబంధములు

ఇండియా – జపాన్‌లకు మధ్య రాయబార సంబంధము రెండవ ప్రపంచ యుద్ధమునకు తర్వాత, 1952వ సంవత్సరము ఇండియాతో జపాన్ ఏర్పరుచుకొన్న ఒప్పందం ప్రకారం ప్రారంభమయ్యెను. 1951వ సంవత్సరము ఢిల్లీలో జరిగిన ఆసియా దేశముల మధ్య క్రీడా పోటీలకు ఆహ్వానం అందించిన కారణంగా రాయబార సంబంధమేర్పరుచుకొన్న మొదటి దేశములలో ఇండియా ఒకటగును. ఈ సంబంధం జపాన్ ప్రధాని నోబుక్కేకిషి మరియు ఇండియా ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ కొనసాగించిన పరస్పర ప్రయాణములు బలపరచబడినవి. ఇండియా జపాన్ నుండి "ఎన్" రుణము (yen loan) పొందిన మొదట దేశమగును. తర్వాత ఇండియాకు రుణమునందించు మిక్కిలి పెద్ద దేశంగా జపాన్ మారినది. పలు భారతీయ రాజకీయ, ఆర్థిక నిపుణులు యుద్ధమునకు తర్వాత

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 196 11-03-2023 13:05:42

జపాన్ ఆర్థిక పునఃనిర్మాణం అభివృద్ధి చెందిన విషయమును ప్రశంసించియున్నారు.


భారత ప్రధాని నెహ్రూ మరియు జపాన్ ప్రధాని నోబుక్కేకిషి

ఈ రెండు దేశముల మధ్య గల సంబంధ బాంధవ్యములు, ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో వెనుకబడు స్థితిని పొందెను. జపాన్ అమెరికా జట్టుతో చేరటంవల్ల, భారతదేశ పాశ్చాత్య విధానం "తటస్థ విధానం" ఎంచుకొనినది. మరియు 1962లో చైనా – ఇండియా సరిహద్దులకు సంబంధించిన యుద్ధములో జపాన్ తటస్థ విధానమును అనుసరించడం వల్ల ఇరు దేశముల సంబంధాలు మరింతగా దిగజారాయి. 1970 మరియు 1980లలో జపాన్ ఆగ్నేయా దేశములతో ఏర్పరచుకొన్న ఆర్థిక ప్రక్రియలు తీవ్రంగా జరుగసాగెను. భారతదేశము ఆసియా సర్వస్తకము (gamut) నుండి వదిలి వేయబడెను. ఇండియా పూనుకొనిన అణు ఆయుధ వ్యాప్తి లక్ష్యమును భీతిని కలిగించు విషయంగానే భావించినది.


జపాన్ ప్రధాని యోషిరో మోరి

జపాన్ ప్రధాని 2000వ సంవత్సరములో ఇండియాకు విచ్చేసిన కారణముగా రెండు దేశముల మధ్య సంబంధం బలపడెను. ఆర్థికము, వాణిజ్యము, ఆర్థిక సేవలు, ఆరోగ్యము, రోడ్ల రవాణా, నౌకలు, విద్య మొదలైన అనేక అంశములలో సహకరించుటకుగాను అధికారుల కమీషన్‌లు ఏర్పాటు చేయబడును.

ఆర్థిక సంబంధములు (Economic Relations)

ఇండియాలో జపాన్ పరిశ్రమలను నెలకొల్పిన తర్వాత సోని, యమహా, హోండా, టొయాటో లాంటివి ప్రతి ఇంట వాడుకలోయుండు వస్తువులుగా తయారైనవి. భారతదేశ కారు నిర్మాణ పరిశ్రమతో జపాన్ యొక్క సుజూకీ సంస్థ కలసి మారుతి – సుజూకీ అను పేరుతో భారతదేశములో భారీ కార్ల నిర్మాణ పరిశ్రమ ఏర్పడెను. భారతదేశము ఆర్థికాభివృద్ధి ప్రయత్నములకు జపాన్ ఆదరణ శక్తి, రవాణా, పర్యావరణ ప్రణాళికలు మరియు మానవాళికి అవసరమైన అతి ముఖ్య (కీలక) కోరికలు సంబంధించిన ప్రణాళికలు ఇందులో పేర్కొనదగినవి.

2000 ఆగష్టులో జపాన్ ప్రధాని యోషిరోమోరీ గారి భారతదేశ పర్యటన 'భారతదేశము – జపాన్'ల సంబంధ బాంధవ్యములు బలమొందుటకు తోడ్పడెను. జపాన్ ప్రధాని మోరి, భారత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయి "జపాన్ – భారతదేశము మధ్య విశాలమైన భాగస్వామ్యము"ను సృష్టించుటకు తీర్మానించిరి. 2005 ఏప్రిల్‌లో జపాన్ ప్రధాని జూనిచ్చిరో కొయిజుమి భారతదేశమును పర్యటించిన తర్వాత, 'భారతదేశము–జపాన్'ల మధ్య వార్షిక సమావేశములు ఆయా దేశముల రాజధాని నగరములలో జరుపబడెను. డిసెంబర్ 2006లో భారత ప్రధాని మన్‌మోహన్ సింగ్ జపాన్‌లో పర్యటించినపుడు, 'భారతదేశము–జపాన్'ల భౌగోళిక మరియు వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందము వృద్ధి చేయబడెను.

రక్షణ సహకారం

2008 అక్టోబర్‌లో భారత ప్రధాని మన్‌మోహన్ సింగ్ ప్రభుత్వ రీత్యా జపాన్‌కు వెళ్ళునపుడు అచ్చట ఇద్దరు నాయకులు కలసి, రెండు దేశములకు సంబంధించిన రక్షణ సహకార విషయమై ఉమ్మడి ప్రకటన గావించిరి.

2008వ సంవత్సరము అక్టోబర్ నెలలో రక్షణ సహకార సంబంధిత ప్రతిజ్ఞపై రెండు దేశములు సంతకమిడెను. జపాన్‌తో రక్షణ సహకార ఒప్పంద మేర్పరచుకొన్న దేశములలో భారతదేశము మూడవదగును. తక్కిన రెండు దేశములు అమెరికా, ఆస్ట్రేలియా అగును. ఈ సంఘటన ప్రపంచమునకు 'భారతదేశము – జపాన్' వారి బలగములను, ద్వైపాక్షిక సంబంధములను (bilateral) బలపరుచు సందేశమును జారీ చేసెను. చైనా దేశపు అభివృద్ధియు ఈ ప్రాంతములో ఇండియా – జపాన్ సంబంధములను పునఃపరచుటకు ఒక ముఖ్యమైన

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 197 11-03-2023 13:05:42

కారణమగును. రక్షణకు సంబంధించిన మాటలలో భారతదేశమును జపాన్ చేర్చుకొనెను. రక్షణశాఖకు చెందిన ఉన్నత అధికారులు కూడా, సైన్యాధికారుల రాక, రెండు దేశములు నౌకా మార్గములో వర్తక రక్షణ (maritime), ఉగ్రవాదులను అణచివేయుటకు అనువైన కార్యాచరణ, అణు ఆయుధ వ్యాప్తిని అరికట్టుట, విపత్తులను ఎదుర్కొను శక్తి సామర్థ్యము, శక్తివనరుల రక్షణ మొదలైన వ్యవహారములలో జోక్యము కలుగజేసుకొను నిర్వహాణాంశములను ప్రారంభించినవి.

2014వ సంవత్సరము సెప్టంబరులో భారత ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వ రీత్యా జపాన్‌కు వెళ్ళినపుడు జపాన్ ప్రధాని షింజో అబేతో ఒక శఖరాగ్ర మహా సమావేశమును నిర్వహించెను. అదే విధంగా 2015లో జపాన్ ప్రధాని షింజో అబే ఇండియాకు వచ్చినప్పుడు ఒక ఉన్నత మహాసభను నిర్వహించెను. ఇండియా – జపాన్ 2025 దీర్ఘదృష్టి ప్రణాళిక ప్రకారం ఇండియా – పసిఫిక్ మండలం మరియు ప్రపంచశాంతి, అభివృద్ధి వ్యవహారముల నిమిత్తం ఇండియా సహకారమును గూర్చి ఇరువురు (కూటమిగా) కలసి ప్రకటనను చేసిరి. ఇది "ఇండియా, జపాన్ సంబంధాలలో ఒక నూతన శకము"గా చెప్పబడినది.

2016వ సంవత్సరం నవంబరు నెలలో భారత ప్రధాని నరేంద్రమోడి జపాన్ దేశమునకు ప్రభుత్వరీత్యా పర్యటించినపుడు, ప్రధాని శిఖరాగ్ర (ఉన్నత) సమావేశము నిర్వహించెను. అప్పుడు వారు "నిరోధకము లేని మరియు బహిర్గత ఇండియా – పసిఫిక్ యుద్ధ తంత్రము", "తూర్పు ప్రాంతములకు చెందిన కార్యనిర్వహణ" లాంటి లక్ష్యముల అనుసంధానము ఫలితంగా ఇండియా – పసిఫిక్ ప్రాంతములలో సంపద, స్థిరత్వం ఏర్పడగలవని నమ్మకం తెలిపిరి.

2014 సెప్టెంబర్‌లో మోడిగారి జపాన్ పర్యటనలో 2019వ సంవత్సరంలోపు ఇండియాలో జపాన్ ప్రత్యక్ష పెట్టుబడి మరియు పారిశ్రామిక సంస్థల సంఖ్యను రెండింతలుగా పెంపొందించు లక్ష్యమును నిర్ణయించి, రెండింటి సంబంధ బాంధవ్యములలో ఒక సంపూర్ణ స్థితిని పొందు పరచుటకు ఇద్దరు సమ్మతించినట్లు తెలిపిరి మరియు ప్రధాని షింజో అబే రాబోవు ఐదు సంవత్సరములలో 3.5 ట్రిలియన్ 'ఎన్' ఎత్తుకు ప్రభుత్వము మరియు ప్రైవేటు వారు భాగస్వామ్యులు కాగలరు. దీనితోబాటు కార్యాలయ అభివృద్ధికైన ఆర్థిక సహాయము (official development assistance) మొదలైన వ్యవహారముల కార్యాచరణకు వచ్చు ప్రయత్నములను పూనుకొనుచున్నాము అని వక్కాణించిరి.

జపాన్ ఇండియాతో నిబంధనలను సరళము చేయుట మరియు అమరిక స్థిరత్వము మొదలైన వాణిజ్య వాతావరణమును ఎదురుచూచెను. 2014వ సంవత్సరం ఇండియా, జపాన్ దేశ సంస్థలు ఎదుర్కొనుచున్న సమస్యలను తీర్చుటకుగాను "One stop" అనబడు ఒకే కేంద్రములో అన్ని అంశాల నిర్వహణకై "Japan plus" అను కార్యాలయమును కేంద్ర వాణిజ్య మంత్రిశాఖలో ఏర్పాటు చేసెను. 2015వ సంవత్సరం ఏప్రిల్ నెలలో ఢిల్లీ – ముంబై ఉన్నత రహదారి (Highways) ప్రణాళిక (DMIC) మరియు చెన్నై – బెంగళూరు ఉన్నత రహదారి (CBIC) ప్రణాళిక చుట్టూ 11 జపాన్ సంస్థలతో కూడిన నగరములను సృష్టించుటకు జపాన్ – ఇండియా పూనుకొనెను. పైగా జపాన్ ప్రధాని షింజో అబే డిసెంబర్ 2015 మరియు నవంబరు 2016లో జపాన్ పారిశ్రామిక నగరములకుగాను ప్రత్యేక ప్రోత్సాహక సౌలభ్యము (Package) కలిగించు తీర్మానమును ఇండియా త్వరిత పరచవలయునని కోరిరి.

డిసెంబర్ 2015లో జపాన్ ప్రధాని ఇండియాకు వచ్చినపుడు "షిన్‌కాన్‌సెన్" అనబడు అమరికను ప్రకటించుటకు ఇండియా తీర్మానించెను. జపాన్ యొక్క "షిన్‌కాన్‌సెన్" అమరిక అనబడునది. ప్రపంచరీత్యా నెలకొనియున్న సంరక్షిత మరియు నిర్దుష్టత (accurancy) తో కూడిన అతివేగముతో పయనించు జపాన్ రైల్వే రవాణా. డిసెంబర్ 2016 లోపల ఇండియా – జపాన్ దేశములు ఈ ప్రణాళికకు సంబంధించిన పనులను ప్రారంభించవలయునని తీర్మానించిరి. నిర్మాణాత్మక పనులు 2018లో ప్రారంభమగును "షిన్‌కాన్‌సెన్" రైలు ప్రయాణములు 2023లో ప్రారంభమగునని దృఢపరచిరి.

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 198 11-03-2023 13:05:42

జపాన్ సహకారంతో పాశ్చాత్య ఋణ సహాయం (ODA) క్రింద అధిక లాభము పొందిన దేశం ఇండియా అగును. దీనికి సోదాహరణము ఢిల్లీ మెట్రోరైలు సేవయే.

ఇండియా జపాన్‌కు ఎగుమతి చేయు వస్తువులు: పెట్రోలియం సంబంధిత సరకులు, రసాయనములు, మూల పదార్థములు, మిశ్రమములు, లోహరహిత ధాతువులు, విద్యుత్‌చ్ఛక్తి పరమైన ఉత్పత్తి పస్తువులు లోహధాతువులు మరియు లోహధాతువుల సంబంధించిన ఇతర వస్తువులు, రెడిమెడ్ బట్టలు, నూలు, నేత దుస్తులు, యంత్రములు మరియు విడిభాగములు మొదలైనవి అగును. జపాన్ నుండి ఇండియా దిగుమతి చేసుకొను వాటిలో ముఖ్యమైనవి యంత్రములు, ఆటోమొబైల్ సాధనములు, ఇనుము, ఉక్కు మరియు విద్యుత్కణ సంబంధిత (Electronics) పరికరములు, జీవ సంబంధమైన రసాయనములు (organic chemicals) యంత్ర పరికరములగును. ఇండియాలో జపాన్ దేశపు ప్రత్యక్ష పెట్టుబడి ద్వారా నెలకొనియుండు పరిశ్రమలు స్వయంచాలక వాహనములు (automobiles), విద్యుత్ పరికరములు, టెలికమ్యూనికేషన్స్, రసాయన మరియు ఔషధ తయారీ రంగములకు చెందిన సామాగ్రి.

మానవ వనరులను అభివృద్ధిపరచు తీరులో, ఇండియా ఉత్పత్తి విభాగమును దృష్టియందుంచుకొని, జపాన్ ఇక 10 సంవత్సరముల లోపల సుమారు 30,000 మందికి తర్ఫీదు ఇచ్చుటకు సహకరించగలదని పేర్కొనబడినది ఈ తర్ఫీదు జపానీయుల తయారీ విధంగాను, నైపుణ్యము మరియు అధ్యయన పద్ధతులతో కూడినదిగాను, ఇండియా ఉత్పత్తిని పెంచువిధంగా ఇండియా నైపుణ్యము" (Skill India), భారతదేశ తయారి (Make in India) అన్న ముద్రతో కృషి చేయునట్లును, ఇందుకుగాను భారతదేశ ఉత్పత్తి సంస్థ (India Institute for Manufacturing - JIM) నెలకొల్పబడి తద్వారా కార్యనిర్వహణ కొనసాగెను. ఈ సంస్థ ద్వారా భారతీయులకు ప్రభుత్వం మరియు ప్రైవేటు సాంకేతిక కళాశాలలో జపాన్ దేశపు పాఠ్యాంశములను ఆధారంగా చేసుకొని (జపాన్ దేశం లాగు) తర్ఫీదు, విద్యాబోధన కొనసాగునట్లు తీర్మాణించబడెను. ఈ కళాశాలలన్నియు జపాన్ భాషను అధ్యయనం చేయు విద్యార్థులందరికీ వారి లక్ష్యం ప్రకారం విద్యాంశములు, నైపుణ్యం లభించగలదని ఎదురుచూడబడుచున్నది.

సాంస్కృతిక సంబంధములు

2012వ సంవత్సరము ఇండియా – జపాన్‌ల మధ్య దౌత్య సంబంధం ఏర్పడి దాదాపు 60 సంవత్సరములు పూర్తియగుటను సూచించుచున్నది. ఇండియా – జపాన్‌ల మధ్య పరస్పర స్నేహబాంధవ్యములను పెంచుటకై పునఃశక్తివంతమైన జపాన్, ఉత్సాహవంతమైన ఇండియా అన్న నినాదంతో వైవిధ్య సాంస్కృతిక కార్యక్రమముల ప్రదర్శన రెండు దేశములందును రూపుదాల్చెను.

2016వ సంవత్సరము నవంబరు నెల మోడి జపాన్ పర్యటన సమయంలో రెండు దేశముల ప్రధానిలు 2017వ సంవత్సరము ఇండియా – జపాన్ ప్రజల మధ్యగల మంచి స్నేహ బాంధవ్యమును మరింత ఇచ్చి పుచ్చుకొనిరి. సాంస్కృతిక ఒప్పందము 1957లో ప్రవేశ పెట్టబడెను. 2017 నాటికి ఈ ఒప్పంద ప్రవేశమునకు 60 సంవత్సరములు పూర్తి అయిన విషయమును సూచన మాత్రంగా తెలియుచున్నది.

9.6 ఇండియా – ఆఫ్రికా సంబంధములు



పరిచయం:

ప్రపంచ ప్రాచీన నాగరికతలకు ఆసియా–ఆఫ్రికా నిలయముగా ఉన్నది. గత 1000 సంవత్సరములుగా రెండు దేశములు సూచకమైన వాణిజ్యం, ఆర్థికం, సంస్కృతి మరియు రాజకీయములలో వితరణ చేసుకొనుచున్నవి. ఇరు ఖండముల వాణిజ్యంలో పేర్కొనదగినవి: చెక్కబడిన

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 199 11-03-2023 13:05:42

ముత్యములు, ప్రత్తి, కాల్చిన మట్టి పాత్రలు, బంగారం మొదలైనవి. క్రీ.పూ 2000 సంవత్సరములకు మునుపే ఆహార ధాన్యములు, పశువులను ఒక దేశముతో మరొక దేశము పంపణీ జరుపుకొన్నవి. వీటని తెలుపు మొదటి వ్రాతపూర్వకమైన ఆధారము 10వ శతాబ్దపు బైజాన్‌టిన్ లాగ్ పుస్తకము : ఇది 'Periplus of the Erythraean Sea' లేదా ఎఱ్ఱ సముద్రము ద్వారా వాణిజ్యమును సూచించు ప్రదేశాలు వివరించే పుస్తకం (guide) అని కూడా పిలువబడును. దానిని వెంబడించిన శతాబ్దంలో రెండు దేశముల అభిరుచులు, బాంధవ్యం విరివి చెందెను, విభిన్నత్వము చెందెను.

యుద్ధమునకు తర్వాతి శకము (Post-War Era)

భారతదేశ స్వాతంత్ర్యము 1947లో ప్రకటించబడెను. దీనిని అనుసరించి చాలా ఆఫ్రికా దేశములు ఐరోపా ప్రాబల్యమును విడిపించుకోనవలయునని ఉద్దేశించినవి. ఇండియా స్వాతంత్ర్య ప్రకటనకు పిదప వివిధ రకములైన పలు సర్వదేశ సంస్థలలో, ఆఫ్రికా విడుదలకు తన శంఖారావమును బలంగా ముందుంచెను. జాతి, మత, పోరాటములు మరియు వలస రాజ్య విధానమును నిర్మూలించుట లాంటివి ఇండియా ఆఫ్రికా సంబంధములు పెంపొందుటకు కారణములయ్యెను.

అలీన విధానము - ఆఫ్రికా ఖండము (NAM and Africa)

అమెరికా-సోవియట్ యూనియన్ల అగ్ర దేశముల హోదా కారణంగా ఆవిర్భవించిన ప్రచ్ఛన్న యుద్ధకాల ఘట్టములో ఏర్పడినదే అలీన విధానమగును. మూడవ ప్రపంచ యుద్ధమును నివారించుటకై క్రొత్తగా వలస రాజ్యస్థితి నుండి తొలగించబడి ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశములు తటస్థ స్థితిని వహించినవి. అట్టి సమయములో ఆఫ్రికా దేశములైన ఈజిప్టు, ఘనా మరియు ఇండియా, ఇండోనేషియా, యుగోస్లేవియా నాయకులు కీలకపాత్ర వహించిరి.

పైగా అలీన విధానం వలస రాజ్య విధానమును వ్యతిరేకించు కూటమి దేశములు రూపొందించినదియగును. ఇది యుద్ధములకు పూనుకొను బలమైన రాజ్యములతో చేరు పద్ధతిని మార్పించి, తమ దేశములు వెనుకబడుటను నివారించు ఉద్దేశంతో ఉద్భవించిన వ్యవస్థ అగును. ఆఫ్రికా దేశములు వలస రాజ్యముల స్థాపనకు నిలయమగుటచే వలసరాజ్య పద్ధతిని ఎదుర్కొని తీవ్రమైన తిరుగుబాటుతో విజయము సాధించినవి. కాలక్రమేణ ఇది జాతి లేక వర్ణ భేదములను, బానిసత్వమును తొలగించు ముఖ్య వ్యవస్థగా తయారైనది. ఆఫ్రికా నాయకులు నిక్రుమా మరియు అలీన విధాన దేశముల నాయకులు ఒకటై ఈ రెండు సాంఘిక, రాజకీయ అవసాన స్థితిగతులను ఎదుర్కొన్న కారణంగా ఆఫ్రికా 'అలీన విధాన సిద్ధాంతములను పాటించుటలో ప్రథమముగా పరిగణించబడుచున్నది. 1970 సంవత్సరములో నెహ్రూకు తర్వాత ఇండియా ఏకాధిపత్యమును మరియు జాతి లేక వర్గ పోరాటముల ప్రక్రియలను ప్రపంచ దృష్టికి తీసుకొని వెళ్ళినది.

ఆఫ్రికాలో ప్రవాస భారతీయులు (Indian Diaspora in Africa)



డయాస్పోరా అనబడునది లేదా పాశ్చాత్య దేశములలో నివసించువాడు అనబడునది ఒక నిర్ణీత జాతి / తెగకు చెందిన ప్రజలు వారి స్వంత దేశములను వదిలి బహు దూరము వెళ్ళి, ఒక సమాజమును ఏర్పరచుకొను విధానమును సూచించు పదము. పలు భారతీయులను ఆంగ్లేయులు పంచదార, రబ్బరు మొదలైన వాణిజ్య పంటలను పండించుటకుగాను ఆఫ్రికా- కరబియన్ ద్వీపములకు, మలేషియా, శ్రీలంకకు నౌకలలో ఎక్కించి పంపిరి. వలసరాజ్య కాలంలో సుమారు 7,69,437 భారతీయులు, మారిషస్, దక్షిణాఫ్రికా, రీయూనియన్ ద్వీపము, సీషల్స్ మరియు తూర్పు ఆఫ్రికా భాగములలో నివాసములు ఏర్పరుచుకొనిరి. ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో గల డర్బన్ నగరము మొత్తం 13 లక్షల భారతీయులకు నివాసమైయున్నది. ఇదియే ఇండియాకు బయటనున్న మిక్కిలి పెద్దదైన భారతీయుల నివాస నగరమగును. దీనికి తరువాత మారిషస్ మరియు రీయూనియన్ (Reunion) దేశాలు ఈ వరుసకు వచ్చును.

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 200 11-03-2023 13:05:42

ఆసియా - ఆఫ్రికాభివృద్ధి మార్గం (Asia-Africa Growth Corridor): ఆసియా ఆఫ్రికాభివృద్ధి వసారా ప్రణాళిక అనునది ఆసియా–ఆఫ్రికా యొక్క సామాజిక, ఆర్థిక అభివృద్ధిని పెంపొందించు ఉద్దేశములో ఇండియా జపాన్ మధ్య ఏర్పడిన ఆర్థిక సహకార ఒప్పందము. దీనికి సంబంధించిన ధృవ పత్రమును ఇండియా 2017వ సంవత్సరంలో ఆర్థికాభివృద్ధి బ్యాంక్ సమావేశములో ప్రవేశపెట్టెను. ఈ ఆసియా ఆఫ్రికా అభివృద్ధి ప్రణాళిక ముఖ్యోద్దేశము ఇండియా జపాన్ కలయిక మూలంగా ఆఫ్రికా మౌలిక సదుపాయాలు మరియు కంప్యూటర్ విధానముతో కలయుట. ఈ కలయక అనునది ఇండియా జపాన్ సంయుక్త కృషితో జరుగునది అగును. ఇది చైనా దేశపు అతిపొడవైన మరియు పట్టు రహదారి ప్రయత్నమునకు ఇండియా జపాన్ యొక్క బదులు దెబ్బగా భావించబడుచున్నది.

9.7 ఇండియా - లాటిన్ అమెరికా మరియు కరీబియన్ దేశములు సంబంధములు



నేపథ్యము (Background)

ఇండియా – లాటిన్ అమెరికా మరియు కరీబియన్ దేశముల మధ్య నెలకొన్న సంబంధ బాంధవ్యములు చాలా కాలము వరుకు ఎక్కువగా ముందుకు రాలేదు. ఈ రెండు ప్రాంతములకు మధ్యగల భౌగోళిక దూరము చేతను, యుద్ధరీత్యా ఆర్థిక సంబధరీత్యా అత్యావశ్యకము అన్న నిర్బంధ పరిస్థితులు లేని కారణంగా వీటి మధ్య ఏ దేశము అక్కర చూపలేదు. అయినప్పటికి, లాటిన్ అమెరికా మరియు కరీబియన్ దేశాలు ఇండియాతో అనుకూలమైన ఒక చారిత్రాత్మక స్నేహసంబంధమును వాటి మధ్య వితరణ కలిగియుండెను.

లాటిన్ అమెరికా, కరీబియన్ దేశములు ఇండియాతో కలసి వలసరాజ్య విధానమును ఎదురించు స్వభావమును కలిగియుండెను. వాటిలో పలు దేశములు ఇండియా స్వాతంత్ర్యము పొందుటకు మునుపే స్వాతంత్ర్య దేశములయ్యెను. (19వ శతాబ్దము) లాటిన్ అమెరికా మరియు కరీబియన్ దేశములు ఆసియా, ఆఫ్రికా ప్రాంత ప్రజల వలె గొప్ప ప్రాచీనమైన నాగరికతను కలిగియున్నవి. అందుచే ఇండియా మరియు లాటిన్ అమెరికా & కరీబియన్ దేశముల మధ్య సంస్కృతి పరంగా ఒకే పోలికలను కలిగియుండుట మనము చూడవచ్చును. అట్లుండుటకు కావలసిన చర్యలలో కూడ ఈ ప్రాంతముల ప్రజలు పూనుకొందురు. సూరినామ్ మరియు గయాన్ లాంటి లాటిన్ అమెరికా కరీబియన్ దేశములు కనిష్ఠ రీతిలోభారతీయమూలాల జనాభాను కలిగియున్నవి. వీరందరు ఒక వంద సంవత్సరములకు పూర్వము వలస రాజ్య శక్తులచే కూలీలుగా పంపబడినవారు. ఇదియే లాటిన్ అమెరికా, కరీబియన్ దేశములతో ఇండియా కలిగియుండు బాంధవ్య ఆధారమగును.

లాటిన్ అమెరికా మరియు కరీబియన్ దేశములతో ఇమిడియుండు దేశముల జాబితా - 40.

మీకు తెలుసా?

- లాటిన్ అమెరికా అనునది సాధారణముగా దక్షిణ అమెరికా ఖండములో నెలకొనియుండు దేశములు మరియు మెక్సికో, మధ్య అమెరికా మరియు కరెబియన్ ద్వీపముల సముదాయంగా అర్థము చేసుకొనబడియున్నది.
- అర్జెంటీనా, బొలీవియా, బ్రేజిల్, చిలి, కొలంబియా, కోస్టారికా, క్యూబా, డొమీనకన్ రిపబ్లిక్, ఈక్వెడార్, ఎల్‌సాల్వీడార్, ఫ్రెంచి గయనా, గాడిలోప్, గౌతమాలా, హైతీ, హోండురాస్, మార్టినిక్ మెక్సికో, నికరాగువే, పనామా, పరాగువే, పెరు, ప్యూర్‌టోరికా, సెయింట్ పార్తులోమీ, సెయింట్ మార్టిన్, సెయింట్ పియరీ మరియు మిక్కియూలాన్, ఉరుగ్వే మరియు వెనిజులా అగును.
- **కరీబియన్ దేశములు**

  అంటిగ్వా మరియు బార్బుడా, బహమాస్, బార్బడాస్, క్యూబా, డొమినికా, డొమినికన్ రిపబ్లిక్, గ్రెనడా, హైతీ, జమైకా, సెయింట్ కిట్స్ మరియు నెవీస్, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్ మరియు గ్రెనాడిన్స్, ట్రినిడాడ్, టొబాగో మొదలగునవి.

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 201 11-03-2023 13:05:42

స్వాతంత్ర్యమునకు తర్వాతి సంబంధాలు (1947 నుండి 1991 వరుకు)

భారతదేశ స్వాతంత్ర్యమునకు తర్వాత లాటిన్ అమెరికా మరియు కరీబియన్ దేశములతో కలిగియుండు సంబంధం 1961లో జవహర్‌లాల్ నెహ్రూ మెక్సికో పర్యటన, 1968లో ఎనిమిది లాటిన్ అమెరికా మరియు కరీబియన్ దేశములకు ఇందిరాగాంధి పర్యటనలకు పరిమితమైనది. ఇట్టి పర్యటనల కాలము చాలా స్వల్పమైనదే.

ప్రస్తుత సంబంధములు

2006వ సంవత్సరము ఇండియా మరియు బ్రేజిల్ దేశములను కలిగిన BRICS (బ్రిటన్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణ ఆఫ్రికా) అను సంస్థ ఆవిర్భవించెను. ఇది భారతదేశము లాటిన్ అమెరికా మరియు కరీబియన్ దేశములతో ఉత్సాహముతో పనిచేయుటకు బలమైన అంశముగా వెలసినది. ప్రపంచ రీత్యా ప్రాధాన్యత వహిస్తూ వచ్చిన ఈ దేశముల సహకారము చాలా వరుకు ఇండియా – లాటిన్ అమెరికా మరియు కరీబియన్ దేశముల మధ్య ఆర్థిక మరియు సాంస్కృతిక వితరణకు అనుకూలముగా యుండెను. బ్రెజిల్‌లో జరిగిన 2014 BRICS ఉన్నత సమావేశములో భారత ప్రధాని లాటిన్ అమెరికా మరియు కరీబియన్ దేశములతో సంప్రదింపులు జరుపుటకు వీలు కల్పించినది.

620 మిలియన్ల జనాభాను, సారవంతమైన వనరుల ఆధారిత భూభాగాన్ని కల్గియున్న లాటిన్ అమెరికా మరియు కరీబియన్ దేశాలు, తమ భూభాగంలో భారతదేశము తన ముద్రను వేయడానికి చక్కటి అవకాశాన్ని కల్పించాయి. ఆధునిక సాంకేతికత మరియు రవాణా వ్యవస్థలు ఉభయ దేశాల మధ్య నున్న భౌగోళిక దూరాన్ని గణనీయంగా తగ్గించుటతో పాటు, పరస్పరం సన్నిహితంగా రూపొందుటకు మార్గం చేసాయి. ఇండియా, లాటిన్ అమెరికా మరియు కరీబియన్ దేశాల చారిత్రక సంబంధాలు 21వ శతాబ్దములో ఉమ్మడి సహకారానికి పునాదులు వేశాయి.

9.8 ఇండియా - ప్రాంతీయ సంస్థలు (India and Regional Organisations)

సార్క్ – (దక్షిణ ఆసియా దేశముల సహకార సంస్థ)

సార్క్ సంస్థ 1985వ సంవత్సరం డిసెంబరు 8వ తారీఖున ఢాకా నగరములో సార్క్ శాసన చట్టములో సంతకమిడిన కారణంగా ఏర్పడినది. సార్క్ (SAARC) సంస్థ ఆర్థిక సహకారము మరియు అభివృద్ధి, ప్రజాసంక్షేమము మరియు ప్రజల మధ్య సన్నిహిత సంబంధము, చరిత్ర, సాంస్కృతిక బాంధవ్యము మిళితమగుటకుగాను ఏర్పడినదగును. సార్క్ సంస్థ ఎనిమిది దేశముల సభ్యత్వమును వహించియున్నది. అవి: ఆఫ్ఘనిస్తాన్ భూటాన్, నేపాళము, ఇండియా, మాల్దీవులు, పాకిస్తాన్ మరియు శ్రీలంక. ఈ సంస్థ ప్రధాన కార్యాలయము 1987వ సంవత్సరము జనవరి 17వ తారీఖున కాట్మండు నగరంలో నెలకొల్పబడినది.



12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 202 11-03-2023 13:05:43

కృత్యము



ప్రపంచములో దక్షిణ ఆసియా ప్రాంతములు చాలా తక్కువైన ఏకీకృతముతో కూడిన ప్రాంతములుగాయున్నవి, ఏల? అను ప్రశ్నకు కారణము ఈ ప్రాంతములలో ఉన్న దేశములలో ఆర్థికంగా కలయిక చాలా బలహీనమైనది. ఈ విషయమును నీ మిత్రునితో చర్చించుము.

సార్క్ లక్ష్యములు :

- దక్షిణ ఆసియా ప్రజల శ్రేయస్సును పెంచుట మరియు వారి జీవన స్థాయిని అభివృద్ధి చేయుట.
- ఈ ప్రాంతములలో ఆర్థికాభివృద్ధి, సామాజిక పురోగతి మరియు సాంస్కృతిక పురోగమనము, ప్రతి ఒకరు గౌరవంగా జీవించుట మరియు వారి శక్తి సామర్థ్యములను అవగాహనం చేసుకొనుట.
- దక్షిణ ఆసియా దేశముల మధ్య సమిష్టి ఆత్మవిశ్వాసాన్ని పెంచుట మరియు బలపరుచుట.
- పరస్పర నమ్మకమునకు భాగస్వామ్యం కల్గించుట, సమస్యలను ప్రతి ఒక్కరు అర్థము చేసుకొనుట ఒకరినొకరు గౌరవించుట.
- ఇతర ప్రగతిశీల దేశాలతో ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, సాంకేతిక మరియు వైజ్ఞానిక రంగాల్లో సహకార అభివృద్ధిని సాధించుటకు అవసరమైన క్రియాశీలక సమన్వయం మరియు పరస్పర సాయాన్ని పెంపొందించుట.
- ఉమ్మడి ఆసక్తి కలిగిన అంశాలపై అంతర్జాతీయ సంస్థలందు పరస్పర సహకారాన్ని పెంపొందించుట.
- నిర్ధిష్ట లక్ష్యముతో సర్వదేశ మరియు ప్రాంతీయ సంస్థలతో సహకార భావమును ఏర్పరుచుట.

చతుర్భుజ రక్షణా చర్చలు (Quadrilateral Security Dialogue (QUAD))

- ఇండో పసిఫిక్ ప్రాంతములో చైనా ఆధిక్యతను ఎదుర్కొనుటకు ఇండియా, ఆస్ట్రేలియా, అమెరికా మరియు జపాన్ దేశములు ఉమ్మడి యంత్రాంగమును రూపొందించాయి.
- చతుర్భుజ రక్షణా చర్చల (క్వాడ్) సంస్థ జపాన్ ప్రధాని షిన్‌షో అబే గారి ప్రయత్నమే.
- ఇది 2007వ సంవత్సరములో అమలులోకి వచ్చి, 2017వ సంవత్సరములో పునఃపరిశీలింపబడెను.

సార్క్ అమరిక నాలుగు అంచెల అమరిక కలిగిన సంస్థగా వెలయుచున్నది. ఇందులో దక్షిణ ఆసియా నాయకులు సభ్యులుగా 2 సంవత్సరములకొకసారి సమావేశమగుదురు. అమాత్యుల సభలో పాశ్చాత్య దేశ సంబంధముల



శాఖకు చెందిన మంత్రులుందురు. సార్క్ దేశముల పాశ్చాత్య శాఖా కార్యదర్శి అధికారులు స్థిర కమిటి (Standing Committee) సభ్యులుగా యుందురు. సాంకేతిక సభయందు సంస్థలో యున్న దేశములు ప్రతినిధులుగా యుందురు. ఈ ఏకీకృత వ్యవస్థ, ప్రతి ఒక్కరి సహకారమునకు చెందిన వ్యవహారములను, ప్రణాళికల పూర్ణత్వము, కార్యనిర్వహణకు తెచ్చుట మరియు పర్యవేక్షణ మొదలైన ప్రక్రియలు నడిపించును. ఇంతవరకు 18 శిఖరాగ్ర సమావేశములను సభ్యత్వ దేశములు జరిపియున్నవి.

దక్షిణ ఆసియా ప్రాంతము ఆర్థికంగా అభివృద్ధి చెందుచున్న పరిస్థితులలో, సార్క్ సభ్యత్వ దేశములు దక్షిణ ఆసియా అడ్డులేని వ్యాపార ప్రాంతములను (SAFTA) ఏర్పరచుకొనెను. ఈ ఒప్పందం 2006వ సంవత్సరం అమలులోనికి వచ్చినది. ఇది 1993వ సంవత్సరం సార్క్ దేశముల ప్రాధాన్యత (Preferential) వ్యాపార ఒప్పందమును వెంబండించి

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 203 11-03-2023 13:05:43

తేబడినదియగును. దీని ముఖ్యోద్దేశము దక్షిణ ఆసియా అడ్డులేని వ్యాపారమును కొనసాగించుట. దక్షిణ ఆసియా ప్రాంతములలో నెలకొనియుండు అభివృద్ధి చెందుచున్న దేశములను ప్రత్యేకమైన మరియు భేదాత్మక అంశములతో చూనుకొనవలయును మరియు ఈ ప్రాంతాలన్నియూ అభివృద్ధి చెందుటకు కావలసిన సిద్ధాంతములను ఏర్పరచవలయునన్నదే.

ఆగ్నేయ ఆసియా దేశముల సమితి (ఆసియాన్) (Association of South-East Asian Nations))

ఆసియాన్ (ASEAN) 1967వ సంవత్సరం ఆగస్టు నెల 8వ తేది థాయిలాండు దేశపు రాజధానియైన బాంగ్‌కాక్‌లో ఆసియాన్ ప్రకటనపై సంతకము చేయుట ద్వారా స్థాపించబడెను. ఇది "బాంగ్‌కాక్ ప్రకటనము" అని ప్రసిద్ధిగాంచినది. దీని వ్యవస్థాపకులు ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పైన్స్, సింగపూర్ మరియు థాయిలాండు మొదలైన దేశాలు. ఆసియాన్‌ను ప్రారంభించిన తర్వాత, ఇంతవరకు ఏ సంస్థలోనూ చేరని దేశాలు ఆసియాన్‌లో చేరాయి. అవి: వరుసగా బ్రూనై దరూసలం 1984వ సంవత్సరం జనవరి 7 వ తారీఖు; వియత్నాం – 1995వ సంవత్సరం జూలై 28వ తారీఖు; లావోస్ మరియు మియన్‌మార్ 1997 జూలై 23 తారీఖు; కంబోడియా 1999 ఏప్రిల్ 30వ తారీఖు ఈ సమితిలో చేరినవి. ఆసియాన్ సమితి ప్రారంభంలో ఇంచుమించుగా 10 మంది సభ్యుల ను కలిగియుండెను. తూర్పు ఆసియా ప్రాంతములో ప్రాంతీయ ఆర్థిక సహకారమును ఏకీకృతము గావించు సంస్థయగును. ఈ సంస్థ తూర్పు ఆసియాలో పలువిధముల ఆర్థిక సహకార చర్యకు నాంది పలికిన బాధ్యతను వహించుచున్నది.

- ఆసియాన్ అడ్డులేని వాణిజ్య ఒప్పందం (AFTA)
- ఆసియన్ సేవా కార్యక్రమములకుగాను ఒప్పందం (AFAS)
- ఆసియాన్ పెట్టుబడుల రంగము (AIA)

ఆసియా పునఃహామి ప్రారంభ చట్టము (Asia Reassurance Initiative Act (ARIA))

- దీని ఉద్దేశము ఇండియా – పసిఫిక్ ప్రాంతములలో అమెరికా సైన్య రక్షణ, ఆర్థిక బాగోగులులాంటి విలువలను ఏర్పరచు బహుముఖ అంశములగును.
- ఈ నూతన చట్టము – దక్షిణ చైనా సముద్ర ప్రాంతములో చైనా కొనసాగించు చట్ట విరోధ నిర్మాణపనులు మరియు కృత్రిమముగా సైన్యమయం చేయుట, కలత, భయమును పుట్టించు ఆర్థిక వ్యవహారములకు వ్యతిరేకమైన చర్యలు ప్రవేశపెట్టుటకు అధికారము నొసంగును.
- ఆసియా పునఃహామి ప్రారంభ చట్టము (ARIA) అనునది ఇండియా అమెరికాల మధ్య యుద్ధ తంత్ర రీత్యా మంచి స్నేహ సంబంధమును అంగీకరించుట, ఇండియా – పసిఫిక్ ప్రాంతములో శాంతి మరియు రక్షణను ప్రోత్సహించుట, రెండు దేశముల మధ్య రాయబార ఆర్థిక, రక్షణకు ఆహ్వానమును అందించుట అగును.
- కొంత కాలమునకు మునుపు అమెరికా యొక్క ముఖ్యత్వముతో కూడిన పసిఫిక్ ప్రాంతపు ఆధిపత్యమును (PACOM) ఇండియా – పసిఫిక్ ఆధిపత్యము (Command) తో కూడిన ప్రాంతము అను పేరుగా మార్చబడినది. ఇది అమెరికా ప్రభుత్వము, తూర్పు ఆసియా మరియు హిందూ మహా సముద్ర ప్రాంతములలో పోటీకి సంబంధించిన విషయములలో ఒకే ప్రాంతము అనియు, అందులో ఇండియా తన యుద్ధ నైపుణ్యమునకు చెందిన ప్రణాళికలలో ఒక ముఖ్యమైన భాగస్వామ్యమతో కూడుకొన్నదని చాటెను.
- అమెరికా తన ఇండియా – పసిఫిక్ ప్రాంతమునకు ఆర్థిక స్తంభముగా వెలయుటకు ఇండియా – పసిఫిక్ సంస్థను నెలకొల్పెను.

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 204 11-03-2023 13:05:43

ఆసియాన్ సభ్యత్వ దేశములైన తూర్పు ఆసియా దేశములతో ఇండియా మంచి స్నేహ సంబంధాలను, పలు శతాబ్దాలుగా కొనసాగుచున్నది. ఈ నూతన ప్రారంభమును పూనుకొనుటకు 1990 సంవత్సరములలో ఆగ్నేయ ఆసియా దేశములతో కలిగియుండిన ఆర్థిక సంబంధమును, తన తూర్పునుద్దేశించి లక్ష్యమును ఆధారంగా చేసుకొని ప్రారంభించినదియగును. ఈ నేపథ్యంలో చైనా మరియు ఇతర పశ్చిమ ప్రపంచదేశములు మరియు తక్కిన ఆసియా దేశములు – ఇండియా, ఆసియా యొక్క మూడవ పెద్ద ఆర్థిక దేశము అనియు, అది ప్రాంతీయరీతిలో ముద్రను పధిల పరచుచున్న శక్తి అనియు తెలుసుకొనినవి. ఈ గుర్తింపు 1992 లో ఇండియా ఆసియాన్ సంస్థ యొక్క ఒక భాగపు భాగస్వామిగాను, 1996సంవత్సరములలో ఆసియాన్ పూర్తి చర్చలలో పాలుపంచుకొను స్థితికి తెచ్చినవి. "తూర్పునుద్దేశించి లక్ష్యము" అభివృద్ధి చెంది, కార్య నిర్వహణ సంబంధించిన "తూర్పునుద్దేశించి కార్య నిర్వహణ" అను పేరు పొందినది. ఈ మార్పును 12వ ఇండియా – ఆసియాన్ అత్యున్నత సమావేశమునందును, నవంబరు 2014లో మియన్‌మార్‌లో యున్న "నై–ప్యి–టా" నగరంలో జరిగిన 9వ తూర్పు ఆసియా సమావేశమందును, "తూర్పునుద్దేశించి కార్యనిర్వహణ" ను క్షుణ్ణంగాను, పద్ధతిగాను భారతప్రధాని విశదీకరించెను. ఇండియా ఆసియాన్‌కు గల సంబంధ బాంధవ్యం, భారతదేశ విదేశాంగ విధాన సిద్ధాంతమునకు ఒక స్తంభంగా రూపొందినది మరియు "తూర్పునుద్దేశించి కార్యాచరణ" (AEP) అన్న లక్ష్యమునకు సోపానముగా యున్నది.

ఇండియా యొక్క ఆసియాన్ సంబంధ వ్యవహారాల్లో ముఖ్యమైనది రాజకీయ రక్షణ – సహకారము – ఆర్థిక సహకారము, సామాజిక, సాంస్కృతిక సహకారము మరియు అనుసంధానం. పైగా సామాజిక ఆర్థిక అభివృద్ధిని పెంపొందించుటకు సహాయ సహకారములందించు ప్రణాళికలు కూడా ఏర్పాటు చేయబడియున్నవి.

బ్రిక్స్ (BRICS)



BRICS సంక్షిప్త నామము **బ్రేజిల్, రష్యా, ఇండియా, చైనా మరియు దక్షిణ ఆఫ్రికా.** ఈ సంక్షిప్త నామమును గోల్డ్‌మెన్ సాస్ అను సంస్థకు చెందిన జిమ్ ఓ నీల్ 2001లో రూపొందించెను. ఇది రాబోవు 50 సంవత్సరములకైన ప్రపంచ రీత్యా ఆర్థిక వ్యవహారములు కొనసాగుటను సూచించు ఒక ఉదాహరణ రూపకల్పన. ఇది దూర దృష్టి అధ్యయనం యొక్క ఫలితమగును. రాబోవు 2050వ సంవత్సరంలోగా బ్రేజిల్, రష్యా, ఇండియా, చైనా దేశములు 'డాలర్' దేశాలు అనబడు పారిశ్రామికంగా అభివృద్ధి చెందియున్న ఆరు దేశముల కంటే పెద్దదిగా యుండగలదనియు, ఇది 300 సంవత్సరముల అగ్రదేశములు అన్న హోదాను కలిగియుండు దేశముల స్థితిగతులలో మార్పు తేగలదని లెక్కపెట్టియున్నారు.

బ్రిక్స్ సంస్థ యొక్క ఒక ముఖ్యమైన కృషి నూతన అభివృద్ధి బ్యాంకు (New Development Bank (NDB)) ను నెలకొల్పుటయే అగును. ఇది 2015 జూలై 7వ తేదిన అవతరించెను. ఇది BRICS దేశములలోని మరియు అభివృద్ధి చెందుచున్న దేశములలోనూ సాధించగల అభివృద్ధి ప్రణాళికలోనూ మరియు మౌలిక సదుపాయములను నెరవేర్చుటకు కావలసిన వనరులను సేకరించు దూరదృష్టితో స్థాపించబడినది అగును. ఈ నూతనాభివృద్ధి బ్యాంకు సభ్యత్వం వహించుచున్న దేశముల యొక్క వనరులను అభివృద్ధి పరచి వాడుకకు తెచ్చుట, వారియొక్క మౌలిక సదుపాయములు సాధించగల

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 205 11-03-2023 13:05:44

అభివృద్ధి ప్రణాళికలకు సహాయం అందించుట ముఖ్యోద్దేశముగా కల్గియుండును.

అవసరకాల నిధి ఏర్పాటు (Contingent Reserve) అనునది బ్రిక్స్ సంస్థ ఏర్పరచిన మరొక ప్రయత్నం అగును. ఇది బ్రిక్స్ సభ్యత్వ దేశములలో నిధి కొరత ఏర్పడు సమయంలో నిధి రక్షణకు ఉపయోగపడుచున్నది.

9.9 ప్రవాస భారతీయులు (Indian Diaspora)

డయాస్పోరా అనగా ఒక దేశ ప్రజలు వారి సొంత దేశమును వదిలి ఇతర దేశములకు వలసపోయి ఆ దేశములలో స్థిర నివాసమేర్పరుచుకొనుట అగును ఒకే సంస్కృతికి లేక ఒక దేశమునకు చెందిన ప్రజల కూటమి పలురకములైన కారణముచేత ముఖ్యంగా ఆర్థిక, ఉపాధి, రాజకీయ ఇతర సామాజిక పరిస్థితుల కారణంగా వారి సొంత దేశము వీడి ఇతర దేశములలో నివాసమేర్పరుచుకొనుట అచ్చటనే స్థిరంగా ఉండిపోవుటను ఈ పదం సూచించును. ఇట్టి వలసలు లేదా ఒక దేశం మారి ఇంకొక దేశమునకు వెళ్ళుట వారి సొంత ఇష్ట కారణంగాను లేక బలవంతంగాను వుండవచ్చును. బలవంతంగా ఇతర దేశములకు పంపిన కాందిశీకుల యుద్ధములు, వలస రాజ్య విధానం బాధలు, బానిసత్వం, ప్రకృతి వైపరీత్యములు మొదలైన కారణములుగా జరుగవచ్చును. వీరికి అవిశ్రాంత హింసలు, నష్టము, సొంత దేశమునకు వెళ్ళిపోవాలన్న ధ్యాస మొదలైనవి సాధారణంగా వెలయు అంశములగును. స్వయంగా వెళ్ళు కాందిశీకులు ఒక తెగకు చెందిన వారై మంచి ఆర్థిక అవకాశముల కొరకు వెళ్ళినవారగదురు. దీనికి ఉదాహరణముగా 1800 సంవత్సరములలో ఐరోపా యొక్క వెనుకబడిన ప్రాంతముల నుండి అమెరికాకు వలస వెళ్ళిన ప్రజల సమూహమును చెప్పవచ్చును. నిర్భంద పరిస్థితులలో బలవంతంగా వెళ్ళు కాందిశీకులగా కాకుండా, వారికి వారే వెళ్ళు కాందిశీకులు వారి అనుభవములను పంచుదురు. ఈ కాందిశీకుల సంఖ్య రాజకీయంగాను, సామాజికంగాను అనుసరించిపోవు మొత్తంగా యుండును.

వలస వెళ్ళిన ప్రజలు, స్వంతదేశముల యొక్క ఆర్థికాభివృద్ధిలో ముఖ్యమైన భాగస్వామ్యమును వహించుదురు. వారు వ్యాపారమును మరియు పాశ్చాత్య ప్రత్యక్ష పెట్టుబడిని (FDI) పోత్సహించువారుగాను, పరిశ్రమలను నెలకొల్పి వాటి అభివృద్ధికి కృషిచేయువారుగాను, నూతన తెలివి తేటలను మరియు ప్రతిభలను వితరణ చేసుకొను వారుగాను సహాయపడుచున్నారు.

పాశ్చాత్య దేశములలో నివసించు భారతీయులు అనునది గణతంత్ర ఇండియాలో ఇమడియున్న ప్రాదేశిక ప్రాంతము (territories) మరియు రాష్ట్రములకు చెందిన ప్రజలు వలస వెళ్ళుటను సూచించును. ఈ విధంగా పాశ్చాత్య దేశములలో నివసించు భారతీయులు సుమారు 30 మిలియన్ల పైగా యుందురని అంచనా వేయబడుచున్నది. ఇందులో NRI అని పిలువబడు ఇండియన్లు మరియు ఇండియాను పూర్వికంగా (PIOs) కలిగి ప్రపంచమంతటయు నివసించుచున్న వారు కలరు.

మీకు తెలుసా?

సుమారు 31 మిలియన్ల మంది ఇండియాలో జన్మించిన, ఇండియా వంశానికి చెందిన ప్రజలు ప్రపంచమంతటా వ్యాపించియున్నారు. వారిలో 3.1 మిలియన్లు (10 శాతం) ఇండియన్ – అమెరికన్లు అన్న పేరుతో అమెరికా సంయుక్త రాష్ట్రములో నివసించుచున్నారు. ఈ విధంగా అమెరికాలో నివసించు భారతీయులు భారతదేశ ఆర్థిక, రాజకీయ, సామాజికాభివృద్ధికి కీలక పాత్ర వహించుట పేర్కొనదగినది.

ప్రవాస భారతీయులను వర్గీకరించుట:

❖ పాశ్చాత్య దేశంలో నివసించు ఇండియన్లు (NRI) : వీరు ఏదో ఒక కారణముగా కాల పరిమితి అంతం లేకుండా పాశ్చాత్య దేశములలో నివసించువారని వర్గీకరింపబడిరి.

❖ భారతీయ మూలాలను కల్గినవారు (PIO): వీరు పాశ్చాత్య భారతీయులు అని వర్గీకరించబడుదురు. వీరు ఆ దేశములలోనే పౌరసత్వం పొంది శాశ్వతముగా నిలిచిపోవు వారుగుదురు.

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 206 11-03-2023 13:05:44

❖ భారతదేశములో ఎట్టి నివాస ఆధారం లేక భారతీయ వంశావళికి చెందినవారు (SPIO): ఈ తెగకు చెందినవారు ఇండియన్లు అను చెప్పుటకు కావలసిన ఆధారం లేక ధృవ పత్రములు లేనివారగుదురు.

భారతదేశ ప్రభుత్వం వలస వెళ్ళిన భారతీయుల కోరికలను అంగీకరించియున్నది. ఎందుకనగా భారతీయ ఆర్థికనిధి మరియు ఇతర విషయాలలో ప్రపంచ రీత్యా అంగీకారమును సృష్టించియున్నది. ఈ పౌరులు భారతదేశము నుండి బహుదూరములో నివసించినను, ప్రపంచ వేదికలో భారతదేశము ప్రకాశించుటకు ప్రయత్నములు చేయుచున్నారు.

భారతదేశము స్వాతంత్ర్యం పొందిన కాలంలో భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ విధంగా పాశ్చాత్య దేశాలకు వలస వెళ్ళిన భారతీయుల నుండి వీడి యుండుట అను సిద్ధాంతమును ఎక్కువగా పాటించెను. ఇటువంటి పాటింపునకు కారణం భారతదేశం యొక్క ముఖ్యత్వమును మనస్సునందుయుంచి వలసవెళ్ళుటకు నిరాకరించు అభిప్రాయంను కల్గియుండెను. తరువాత రాజీవ్‌గాంధి పరిపాలన కాలంలో వలస వెళ్ళు భారతీయుల విధానముతో ప్రోత్సాహం ఇవ్వబడినది. 1986 లో ఫిజీ దేశపు సమస్యలో భారతీయులకు అతడు మద్ధతు తెల్పెను. అదేగాక ప్రవాసమును భారతదేశ ప్రణాళికలో ఒక వ్యూహాత్మక ఆస్తిగా భావించెను. పైగా 1984వ సంవత్సరం ప్రవాస భారతీయులకుగాను ఒక శాఖను స్థాపించు నడవడికలకు పూనుకొనెను.

వలస వెళ్ళిన భారతీయులకు సంబంధించిన ప్రవాస విధానాల రూపకల్పన అటల్ బిహారీ వాజ్‌పాయి పరిపాలన కాలములో పునఃప్రారంభమయ్యెను. వాజ్‌పేయి కాలంలో ప్రథమంగా 2003వ సంవత్సరము ప్రవాసి భారతీయ దివాస్ అను ప్రణాళికను స్థాపించెను. ఈ ప్రవాసి భారతీయ దివస్ ప్రతీ సంవత్సరం జనవరి 9 తారీఖు మహాత్మాగాంధి దక్షణాఫ్రికా నుండి భారతదేశమునకు తిరిగి వచ్చిన రోజుగా కొనయాడుబడును. భారత ప్రభుత్వం ఈ రోజును కొనియాడుటకు పలు రకమైన కార్యక్రమములను జరుపును. అందులో ముఖ్యంగా పాశ్చాత్య భారతీయులలో ముఖ్యులకు బిరుదులను నొసంగుట ముఖ్యమగును. గత 20 సంవత్సరములుగా ఎప్పుడూ లేని విధంగా వలస వెళ్ళిన భారతీయులు దేశాభివృద్ధికి వహించు భాగస్వామ్యం చాలా బలమైనదిగాను కొనయాడదగినదిగాను యున్నది. ప్రపంచమంతట నివసించు భారతీయులు పెట్టుబడులు పెట్టు సహాయం, పారిశ్రామిక సాంకేతిక విషయములను ఆకర్షించుటయేగాక సుమారు 79 బిలియన్ల డాలర్లును వీరు స్వంత దేశమునకు పంపుట ద్వారా విదేశీ మారకం పొందు దేశములలో ప్రపంచమున భారతదేశము మొదటి స్థానమును దక్కించుకొనియున్నది.

ప్రవాస తమిళులు (Tamil Diaspora)

ప్రవాస తమిళులు అనబడునది తమిళుల పూర్వీకుల స్వంత ప్రాంతములైన తమిళనాడు, పాండిచ్చేరి, మరియు శ్రీలంకల నుండి పాశ్చాత్య దేశములకు వలస వెళ్ళియుండుటను సూచించును. తమిళులు ప్రపంచ మొత్తములో 50 దేశములలో వ్యాపించియున్నారు. ఆగ్నేయాసియా, ఓషియానియా, అమెరికా మరియు కరేబియన్, ఐరోపా ,తూర్పు ప్రాచ్యము మరియు ఆఫ్రికా దేశములు తమిళుల వలస ప్రాంతములగును.

ఈ విధమైన మిక్కిలి ప్రాచీనమైన వలసలలో మారిషస్, జమైకా, ట్రినిడాడ్ మరియు టొబాగో, సురినామ్, గయనా మొదలైన దేశములకు చెఱుకు పరిశ్రమ కూలీలుగా మరియు మలేషియాకు రబ్బరు తోటల కూలీలగాను, రైలు పట్టాలను బిగించు పనులకు మరియు శ్రీలంకలో కాఫీ, తేయాకు తోటల కూలీలుగా ప్రవాసానికి వెళ్ళిరి. ఇవియేగాక స్వయంగా గుమస్తా నిర్వహణ పనులకును, రక్షణ పనులకును వలస వెళ్ళినవారు కూడా కలరు. ఇట్టి వలసలను ఏర్పరుచుకున్న ప్రజలు అంచెల అంచెలుగా వాణిజ్యం మరియు నిధి వ్యవహారములలో ఆగ్నేయాసియాలో ముఖ్యంగా మయన్మార్, సింగపూర్, మలేషియా మరియు దక్షిణాఫ్రికాలో నివసించు ప్రవాస తమిళులు అధిక పలుకుబడి కలిగియున్నారు.

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 207 11-03-2023 13:05:44

ప్రపంచ దేశాల్లో తమిళ భాష ఉనికి

మీకు తెలుసా?

1. తమిళం అధికారిక భాషగాయున్న దేశములు సింగపూర్, శ్రీలంక.
2. తమిళం అల్పసంఖ్యాకుల భాషగా యున్న దేశములు కెనడా, మలేషియా, మారిషస్, సెషల్స్, దక్షిణాఫ్రికా, రీయూనియన్ మరియు ఫ్రాన్స్ మొదలైనవి.

ప్రస్తుతం వలస వెళ్ళియున్న తమిళులు పారిశ్రామిక నైపుణ్యంను కల్గి ప్రతిభావంతులై ప్రపంచం మొత్తం పలు దేశాలలో నివాసం ఏర్పరుచుకొనియున్నారు. వీరి సంఖ్య 3.5 మిలియన్లు అగును. ఇందులో సింగపూర్, ఇంగ్లాండు, అమెరికా దేశములు ఇముడును. సంగపూర్ తమిళ దూరదర్శన్ ప్రసారం మరియు రేడియోల ప్రసారం మూలంగా తమిళ భాషను పోషించుచున్నది. ప్రపంచమంతటా వ్యాపించియున్న వలస వెళ్ళిన తమిళులు ప్రతి సంవత్సరం నిర్వహించబడు ప్రవాస తమిళుల కార్యక్రమంలో కలియుచున్నారు. వారి మాతృభూమిని వదిలి వెళ్ళినను, భారతదేశ లేక తమిళుల సంస్కృతిని ప్రపంచమంతట వ్యాప్తి చేయుచున్నారు.

పదకోశము

ప్రచ్ఛన్న యుద్ధము (Cold War) : రష్యాకు మరియు అమెరికా మధ్య అభిప్రాయ భేద రీత్యా జరుగు యుద్ధము.

వాస్తవ నియంత్రణ రేఖ (LAC): భారతదేశము చైనాల మధ్యల గల వాస్తవ సరిహద్దు రేఖ.

అక్సాయ్‌చిన్ (Aksai Chin): చైనాచే ఆధిపత్యము కోరు లడక్‌లో గల భారతీయ ప్రాంతము.

సాంస్కృతిక విప్లవం (Cultural Revolution): చైనాలో మావో అధిపత్యంలో (1966 నుండి 76 సంవత్సరము వరుకు సంభవించినది.

సామ్యవాదము (Communism): కార్మికుల సమానత్వమునకు సంబంధించినది. 1917 నుండి 1991 వరుకు సోవియట్ రష్యాలో అనుసరింపబడింది.

క్యూబా సంక్షోభం (Cuban Crisis): అమెరికా మరియు సోవియట్ యూనియన్ గణతంత్ర రాజ్యములకు మధ్య ఏర్పడిన అణు ఆయుధ సంఘర్షణ

మూల్యాంకనము

I. సరైన సమాధానమును ఎన్నుకొనుము

1. భారతదేశము వ్యవస్థాపక సభ్యత్వం కల్గియున్న సమితి _____

   అ) ఐక్యరాజ్య సమితి ఆ) ఆసియాన్ ఇ) OAC ఈ) ఓపెక్

2. 2010లో భారతదేశము రష్యాలకు మధ్య సంతకం అయిన ఒప్పందం

   అ) శాంతి, స్నేహ మరియు సహకార ఒప్పందం

   ఆ) స్నేహంకైన క్రొత్త ఒప్పందం

   ఇ) వ్యూహాత్మక భాగస్వామ్య ప్రకటన

   ఈ) ప్రత్యేక మరియు ప్రాధాన్యత సహకారం

S749E

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 208 11-03-2023 13:05:44

3. ఆఫ్రికాలో భారతదేశము– జపాన్ సంయుక్త సహకార ఒడంబడిక పేరేమి?

అ) భారతదేశము – ఆఫ్రికా కూటమి ఉన్నత మహా సమావేశం

ఆ) అలీన విధానం

ఇ) ఆసియా ఆఫ్రికాభివృద్ధి మార్గం

ఈ) ఆసియా – ఆఫ్రికా దేశముల మహా సమావేశం

4. సార్క్ శాసనం సంతకమైన నగరం

అ) న్యూఢిల్లీ ఆ) కొలంబో ఇ) ఇస్లామాబాద్ ఈ) ఢాకా

5. పంచశీల సిద్ధాంతములను అనుసరించిన దేశములు

అ) భారతదేశము – చైనా ఆ) భారతదేశము – పాకిస్తాన్

ఇ) భారతదేశము – శ్రీలంక ఈ) ఇవన్నియూ

6. అలీన విధానమును ఉపదేశించిన నాయకుడు ఎవరు?

అ) నెహ్రు ఆ) టిటో ఇ) నాజర్ ఈ) వీరందరూ

7. 123 ఒప్పందాలలో సంతకము చేసిన దేశములు

అ) ఇండో – రష్యా ఆ) ఇండో – అమెరికా

ఇ) ఇండో – పాకిస్తాన్ ఈ) ఇండో –

8. క్రింది వాటిని జతపరుచుము

1) SCO	అ) 2015
2) సార్క్	ఆ) 2001
3) నూతనాభివృద్ధి బ్యాంక్	ఇ) 1985
4) ప్రవాసి భారతీయ దివాస్	ఈ) 2003

1) ఆ ఇ అ ఈ 2) ఆ ఈ అ ఇ

3) ఇ ఆ అ ఈ 4) అ ఈ ఆ ఇ

9. 1962లో ఈ క్రింది రెండు దేశముల మధ్య యుద్ధం ఏర్పడినది.

అ) భారతదేశము – చైనా ఆ) భారతదేశము – రష్యా

ఇ) భారతదేశము – శ్రీలంక ఈ) భారతదేశము – పాకిస్తాన్

10. క్రింది వాటిపై మీ అభిప్రాయము.

I. దక్షిణాసియా ప్రజల శ్రేయస్సును పరామర్శించుట మరియు వారి యొక్క జీవిత స్థాయిని పెంచుట.

II. దక్షిణాసియా దేశముల మధ్య సంయుక్త ఆత్మనమ్మకములు పెంచుట.

III. ప్రజల శ్రేయస్సులో కనబడు వ్యవహారములు అంతర్జాతీయ సంస్థలు పరస్పర సహకారమును బలపరుచుట.

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 209 11-03-2023 13:05:44

పై చెప్పబడిన వాటిలో సార్క్ శాసనములో ముఖ్యత్వం పొందియుండు అంశము

అ) ఒకటి సరైనది ఆ) రెండవది మాత్రమే సరైనది

ఇ) ఒకటి మరియు మూడవది సరైనది ఈ) 1,2 మరియు3 సరైనవి

II. క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులిమ్ము.

1. అలీన విధానమును తెల్పుము.
2. డయోస్పరా (వలస వెళ్ళుట) గురించి లఘు టిప్పణము వ్రాయుము.
3. సరళీకరణ, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ అనగానేమి?
4. భారతదేశ విదేశాంగ విధాన సిద్ధాంతములేవి?
5. ప్రవాస భారతీయులను ఏ విధముగా వర్గీకరించవచ్చును?
6. బ్రిక్స్ యొక్క లక్ష్యాలేవి?

III. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులిమ్ము

1. భారతదేశము – అమెరికా దేశముల మధ్య అణు వ్యవహారముల ఒప్పందము గూర్చి జ్ఞాపిక రాయండి.
2. ప్రపంచంనందలి ప్రవాస తమిళులను గూర్చి జ్ఞాపిక రాయండి.
3. భారతదేశము – ఐరోపా సంబంధములు గూర్చి జ్ఞాపిక రాయండి.
4. భారతదేశము – జపాన్ సంబంధములు గూర్చి జ్ఞాపిక రాయండి.
5. అలీన విధానం ఏర్పాటుకు ఆఫ్రికా యొక్క భాగస్వామ్యం ఏమి?

IV. క్రింది ప్రశ్నలకు వివరముగా జవాబులిమ్ము.

1. సార్క్ సంస్థను గూర్చి ఒక వ్యాసం రాయండి.
2. 21 వ శతాబ్దంలో భారతదేశము – అమెరికా సంబంధముల గూర్చి ఒక వ్యాసం రాయండి.
3. భారతదేశము – ఆసియాన్ అమరికలకు మధ్య గల సంబంధమును వివరముగా రాయండి.
4. స్వాతంత్ర్యమునకు తరువాత భారతీయ విదేశాంగ విధానం పరిణామమును వివరించుము.

పరిశీలనా గ్రంథాలు

- Jain, Dinesh Kumar, Amb. “India’s Foreign Policy.” Ministry of External Affairs, Government of India. February 25, 2014. Accessed July 25, 2019.
- Sharma, JC, Amb. “India’s Foreign Policy, National Security and Development.” Ministry of External Affairs, Government of India. December 03, 2013. Accessed July 25, 2019.

అంతర్జాల సంధానాలు

- https://mea.gov.in/Portal/ForeignRelation/India_US_brief.pdf
- https://shodhganga.inflibnet.ac.in/bitstream/10603/52023/7/07_chapter%201.pdf

12th_Political Science_Telugu Meduim_Unit_9.indd 210 11-03-2023 13:05:44

అధ్యాయము 10

భారతదేశము – పొరుగుదేశాలు



అభ్యసన లక్ష్యాలు

- నవీన ప్రపంచంలో భారతదేశం యొక్క ఉనికి మరియు పాత్రను గూర్చి అర్థము చేసుకొనుట.
- భారతదేశము యొక్క శాంతి సంబంధమైన కార్యకలాపాలను తెలుసుకొనుట.
- విదేశములతో భారతదేశము యొక్క సంబంధాలను గూర్చి తెలుసుకొనుట.
- ఒక శాంతి కాముక దేశముగా భారతదేశం యొక్క శక్తివంతమైన పాత్రను గుర్తించుట.
- భారతదేశము యొక్క అణు ఆయుధ ఉనికిని గుర్తించుట.
- ఆర్థిక మరియు వాణిజ్యపరమైన సంబంధాలను తెలుసుకొనుట.
- 21 వ శతాబ్దములో భారతదేశము ఒక శక్తివంతమైన దేశంగా ఆవిర్భవించుటను గురించి తెలుసుకొనుట.

పరిచయం



భారతదేశం పొడవైన సముద్ర తీరాన్ని మరియు భూభాగాన్ని కలిగియున్నది. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్, భూటాన్, చైనా, మియన్మార్, మాల్దీవులు, నేపాల్, శ్రీలంక మొదలగు దేశాలు భారతదేశంలో సరిహద్దులు కలిగిన దేశాలగును. తటస్థ విధానం మరియు ఇతర దేశాల వ్యవహారాలలో తలదూర్చకుండుట అను రెండు సిద్ధాంతములను భారతదేశ విదేశాంగ విధానం కలిగియున్నది.

భౌగోళిక పరమైన సరిహద్దులకు సంబంధించిన అనేక సమస్యలను భారతదేశం ఎదుర్కొనుచున్నది మరియు విదేశ విధానములో భారత విదేశాంగ విధాన నిర్మాతలు ఎల్లప్పుడూ పొరుగుదేశాలతో స్నేహ పూర్వక వాతావరణాన్ని కలిగియుండుటకు అత్యధిక ప్రాముఖ్యతను ఇచ్చారు. స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి భారతదేశం పొరుగుదేశాలతో మంచి సంబంధాలను ఏర్పరచుకొనుటకు చేయు యత్నము ప్రశంసనీయం. అయిననూ కొన్ని పొరుగుదేశాలు శత్రుత్వ ధోరణి అవలంబించుటచే యుద్ధాలు, సరిహద్దు సమస్యలు తరుచుగా ఏర్పడుచున్నవి.

విదేశాలతో సంబంధాలు కొరకు ఐదు అంశాలతో కూడిన పంచశీల సిద్ధాంతమును భారతదేశం అనుసరించుచున్నది.

10.1 భారతదేశం – ఆఫ్ఘనిస్తాన్ సంబంధాలు

ఆఫ్ఘనిస్తాన్‌తో స్నేహ పూర్వక సంబంధాలను పెంపొందించుటకు 1947కు ముందు నుండియే భారతదేశం తన యొక్క విధానమును అనుసరించుచున్నది. 1950లో భారతదేశం మరియు ఆఫ్ఘనిస్తాన్ స్నేహపూర్వకమైన ఒప్పందంను ఏర్పాటు చేసుకొన్నది.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 211 11-03-2023 13:09:06





కింగ్ జాహిర్ షా

ఆఫ్ఘనిస్తాన్ రాజు జాహిర్‌షా యొక్క పరిపాలన కాలములో భారతదేశముతో స్నేహ సంబంధాలు చాలా మంచిగా వుండినవి. 1979లో సోవియట్ రష్యా ఆక్రమణకు ముందుగా, అనేక ఒడంబడికల ద్వారా విధి విధానాల మూలముగాను రష్యాకు ఆదరణగా ఏర్పడిన ప్రభుత్వాలతో భారతదేశం స్నేహపూర్వక సంబంధాలను అభివృద్ధి చేసుకొనెను. 1979 నుంచి 1989 వరకు సోవియట్ వ్యతిరేక జిహాద్ కాలంలో ఆఫ్ఘనిస్తాన్‌తో సంబంధాలు





మంచిగా లేకుండిననూ, భారతదేశం అనేక అభివృద్ధి కార్యకలాపములైన పారిశ్రామిక, నీటి పారుదల మరియు జలవిద్యుత్ పథకాలపై దృష్టి సారించి ఆ దేశము యొక్క మంచి గౌరవమును సంపాదించినది.

ఆఫ్ఘనిస్తాన్ 1990 మధ్యలో ఉగ్రవాద తాలిబాన్ల పాలన వశమయిన పిదప, తాలిబన్లకు వ్యతిరేక సంస్థలతో భారతదేశం స్నేహపూర్వకమైన సంబంధములను కలిగియుండినది. ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతిని నెలకొల్పుటకు భారతదేశం అహర్నిశలు పాటుపడి ఒక మంచి గౌరవమును సంపాదించినది. కానీ, ఆఫ్ఘనిస్తాన్‌లో వున్న రాజకీయ అనిశ్చతి పరిస్థితుల కారణంగా భారతదేశం యొక్క విధానాలు, భావనలు మరియు కార్యకలాపాలు నిషేధించబడినవి. పైగా పశ్చిమ దేశముల సమాఖ్యతో, ఆ ప్రాంత దేశములతో కలసి తాలిబాన్ల దురాక్రమణను ఆపుటకు భారతదేశము ఎంతగానో శ్రమించినది. ఇరాన్, రష్యా, తజకిస్తాన్ మొదలగు దేశాలతో చేతులు కలిపి భారతదేశం పశ్చిమ దేశాల కూటమికి కావలసిన వనరులను ఒసగి బలపరచినది. 2001 నుంచి అనేక అభివృద్ధి కార్యకలాపములలో మానవతా దృక్పథముతో ఆఫ్ఘనిస్తాన్ యొక్క అభివృద్ధి పనులలో భారతదేశం పాలుపంచుకొనెను. ఇవి మాత్రమే కాక ఆఫ్ఘనిస్తాన్ పౌరులు మరియు సైన్యానికి ఆయుధ శిక్షణ శిబిరాలను ఒసగియూ, తన బంధమును ఇంకనూ బలోపేతము చేసినది. ఆఫ్ఘనిస్తాన్‌లో భారతదేశము మరియు పాకిస్తాన్ మధ్య ఏర్పడిన పోటి "గొప్పక్రీడ" (Great Game)గా ప్రపంచాదేశాలలో భావించబడినది.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 212 11-03-2023 13:09:07

మీకు తెలుసా?

2005వ సంవత్సరంలో భారతదేశం సార్క్ మండలి సమావేశములో ఆఫ్ఘనిస్తాన్ సార్క్ సభ్యదేశముగా చేరుటకు ప్రతిపాదించెను. 2007వ సంవత్సరం ఏప్రిల్ 3వ తేదిన ఆఫ్ఘనిస్తాన్ సార్క్ సభ్యత్వమును పొందినది.

భారతదేశం – ఆఫ్ఘనిస్తాన్ : వ్యూహాత్మక ఆసక్తులు

ఆఫ్ఘనిస్తాన్, భారతదేశము యొక్క సహజమైత్రి దేశం. ఎందువలననగా పాకిస్తాన్ యొక్క కోర్కెలను, తక్షణ కార్యకలాపాలను తెలుసుకొనుటకు ఆఫ్ఘనిస్తాన్ యొక్క సహాయమును కోరని ఒక స్నేహ దేశముగా భారతదేశం పొగడబడినది. ఆఫ్ఘనిస్తాన్‌తో విశిష్ట భాగస్వామ్యానికి భారతదేశం కృషి చేస్తుండగా, దానిని అడ్డుకొనుటకు పాకిస్తాన్ అనేక ప్రయత్నములను చేయుచున్నది.

ఇది మాత్రమే కాకుండా మానవతా సహాయం చేయుట ద్వారా నిష్పక్షపాతమైన సంబంధమును భారతదేశము పొందియున్నది. పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ యొక్క ఇస్లాం మతోన్మాదం భారతదేశ సామాజిక వ్యవస్థలో అనేక వినాశకర కార్యకలాపములను సలుపుటకు మార్గదర్శకమైనది.

భారతదేశం – ఆఫ్ఘనిస్తాన్ : ఆర్థిక సంబంధాలు

ఆఫ్ఘనిస్తాన్‌లో గల ఇనుపధాతువు, లిథియం, క్రోమియం, సహజవాయువు మరియు పెట్రోలియం గనుల ఆర్థిక ఖనిజ వనరుల మొత్తం విలువ సుమారు ఒక ట్రిలియన్ నుండి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లు అగును.

ఆఫ్ఘనిస్తాన్‌లో మాత్రమే భారతదేశ పెట్టుబడి సుమారు మూడు బిలియన్ డాలర్లుగా వున్నందున, భారతదేశ ప్రజలను మరియు వారి యొక్క పెట్టుబడులను రక్షించడం ముఖ్య బాధ్యతగా వున్నది. ఆఫ్ఘనిస్తాన్‌కు భారతదేశం యొక్క ప్రధాన ఎగుమతులు పప్పుదినుసులు, విద్యుత్ పరికరాలు, పాల ఉత్పత్తులు, తేనె, రబ్బరు వస్తువులు, మందులు మరియు దుస్తులు, ఇతర యంత్రాలు. పండ్లు, కాయగూరలు, చమురు విత్తనాలు, విలువైన రాళ్ళు మొదలగునవి ప్రధాన దిగుమతులు. 2003లో భారత – ఆఫ్ఘనిస్తాన్ వాణిజ్యమును పురోభివృద్ధిపరచడానికి, ప్రోత్సహించడానికి వాణిజ్య ఒడంబడికలో ఈ రెండు దేశాలు సంతకం చేసినవి. దీని ద్వారా సుమారు 38 రకాలైన దిగుమతి వస్తువులకు 50 నుంచి 100 శాతము వరకు పన్ను మినహాయింపు భారతదేశము కల్పించినది. 2011 నవంబరులో భారతదేశం ఆఫ్ఘనిస్తాన్ దేశం నుండి దిగుమతి చేయబడు అన్ని వస్తువులకు (మత్తుపానీయములు మరియు పోగాకు వస్తువులు తప్ప) దిగుమతి పన్నును రద్దుపరచినది. దీని ద్వారా పైనచెప్పబడిన వస్తువులన్నింటిని భారతదేశ మార్కెట్‌లో సులభముగా విక్రయించుటకు మార్గదర్శకమైనది. ఆఫ్ఘనిస్తాన్ యొక్క ప్రధానమైన వస్తు విక్రయ కేంద్రంగా భారతదేశము వుండుట దీని మూలముగా మనం తెలుసుకోవచ్చును.



ఇరాన్‌లో వున్నటువంటి "సబహార్" నౌకాశ్రయం ద్వారా ఆఫ్ఘనిస్తాన్ నుండి భారతదేశమునకు, మిగతా ఇతర దేశములకు వాణిజ్యాన్ని సులభతరంగా చేయుటకు మార్గదర్శకమయ్యెను. ఇటీవలే భారతదేశము సబహార్ రేవు పట్టణములో 85 మిలియన్ అమెరికా డాలర్ల ఖర్చుతో వ్యాపార రవాణా కేంద్రము ఒక దానిని నిర్మించడం ఇంకొక మైలు రాయిగా చెప్పవచ్చును.

భారతదేశం – ఆఫ్ఘనిస్తాన్ : రక్షణ సంబంధాలు

ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబాన్లు వారి యొక్క తీవ్రవాద కార్యకలాపములు 1990లలో భారతదేశం ఒక గొప్ప సవాలును ఎదుర్కొనెను. పాకిస్తాన్

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 213 11-03-2023 13:09:07

లష్కర్ – ఎ – తైబా, హర్కత్ – ఉల్ – ముజాహిదీన్ / హర్ఫత్ – ఉల్ – వోల్ మరియు హర్ఫత్ – ఉల్ – జిహాద్ – అల్ ఇస్లామి మొదలగు తీవ్రవాద సంస్థలను పెంచి పోషించి భారతదేశములో వాటి కార్యకలాపములను సాగించుచుండెను. పైన పేర్కొన్నబడిన అన్ని తీవ్రవాద సంస్థలు ఆఫ్ఘనిస్తాన్‌లో శిక్షణపొంది, అల్ – ఖైదా యొక్క భాగస్వామిగా భారతదేశములో కొనసాగినవి. ఆఫ్ఘనిసాన్ ఉగ్రవాదమునకు స్వర్గభూమిగా మారి, భారతదేశమునకు ఒక సవాలుగా మారిపోయినది. ఇంకనూ ఉగ్రవాద విధానము మరియు కార్యకలాపాలు ఆఫ్ఘనిస్తాన్‌లో విస్తరించుట వలన భారతదేశ భద్రతకు ఇది సమస్యగా మారిపోయినది.

పాకిస్తాన్‌తో ఆఫ్ఘనిస్తాన్ సైన్యమునకు గల సంబంధమును పాకిస్తాన్ ఆదరించి, బలపరచి భారతదేశమును బలహీన పరుచుటకు యత్నించెను. ఆఫ్ఘనిస్తాన్‌లోని అనేక తీవ్రవాద సంస్థలును దాని సరిహద్దు ప్రాంతంలో ఎక్కడైనా తమ కార్యకలాపాలను పనిచేసేలా పాకిస్తాన్ యత్నించెను. ముఖ్యముగా "లోయ పాక్టియా" ప్రాంతంలో బంగారపు అర్ధ చంద్రాకారము బంగారు నెలవంక అనబడు ఇరాన్, ఆఫ్ఘన్ మరియు పాకిస్తాను కూటమి భారతదేశానికి చాలా పెద్దసమస్యగా తయారైనది. ముఖ్యంగా మాదక ద్రవ్యాల విషయంలో పంజాబ్ రాష్ట్రము ఎక్కువగా బాధించిబడినది. ఇస్లామిక్ రాజ్యమైన పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్‌ను ఆసియాలో తన బాహ్యస్థావరంగా ఏర్పరచుకొనెను. ఇది ఇరాక్ మరియు సిరియాలో అధిక ప్రభావం చూపసాగినది.

ఆఫ్ఘనిస్తాన్‌తో భారత విదేశాంగ విధానము

2011లో ఆఫ్ఘనిస్తాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం చేసుకొన్న మొదటిదేశము భారతదేశముగును. అమెరికా యొక్క ప్రార్థనను మన్నించి భారతదేశము ఆఫ్ఘనిస్తాన్‌తో పరిమితంగానే స్నేహబంధమును కొనసాగించెను. పాకిస్తాన్ ప్రమేయం లేని స్వేచ్ఛాయుత ఆఫ్ఘనిస్తాన్ కొరకు భారతదేశం ఒత్తిడి చేసింది. భారతము, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మూడుదేశాల స్నేహ సంబంధాలు పరస్పరం ప్రత్యేకతను సంతరించుకొన్న ఒక అంశముగా భారతదేశము నిర్ధారించినది. 1965 మరియు 1971లో భారతదేశానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ చేపట్టిన యుద్ధాలలో ఆఫ్ఘనిస్తాన్ తటస్థంగా నిలిచిపోయినది. కాశ్మీర్ సమస్యపై బహిరంగంగా భారతదేశానికి మద్దతు ఇవ్వడానికి ఆఫ్ఘనిస్తాన్ ఇష్టపడలేదు. డ్యూరాండ్ సరిహద్దు రేఖ చర్చలలో భారతదేశము జోక్యం చేసుకోలేదు.

అభివృద్ధి మరియు పెరుగుదల మొదలగు వాటిలో అన్ని దేశాల భాగస్వామ్యము వున్నట్లయితేనే ఆఫ్ఘనిస్తాన్‌లో స్థిరత్వము ఏర్పడుటకు సాధ్యపడును అని భారతదేశము భావించెను. ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రాంతీయ మరియు విదేశ పెట్టుబడులను ఆకర్షించు ప్రయత్నములను భారతదేశము చేపట్టినది. ఇది తీవ్రవాదము యొక్క ఆధిపత్యానికి ఒక ప్రత్యామ్నాయ అంశమగును. జూన్ 2012లో ఆఫ్ఘనిస్తాన్‌లో ఢిల్లీ పెట్టుబడుల శిఖరాగ్ర సమావేశము మొదలగు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆఫ్ఘనిస్తాన్ ప్రజలకు ఉద్యోగ అవకాశమును కల్పించినది. ఆఫ్ఘనిస్తాన్‌లో శాంతి స్థాపన కోసం తీర్మానమును కలిగియుండినది గ్రహించి, ఆసియా యొక్క హృదయ భాగమైన భారతము యొక్క హద్దులలోనికి ఈ ప్రక్రియ ద్వారా వ్యాపార నమ్మకమును అభివృద్ధి పరచు ప్రయత్నమును భారతదేశము అనుసరించుతూ వస్తున్నది. అనేక దేశాల ప్రయత్నము ద్వారా భారతదేశము, అమెరికా, ఆఫ్ఘనిస్తాన్ ముక్కూటమి మరియు ఆఫ్ఘనిస్తాన్, ఇండియా, ఇరాన్ మొదలగు దేశాలు చర్చల ద్వారా ఆఫ్ఘనిస్తాన్‌లో ఒక సమావేశమును ప్రారంభించుటకు భారతదేశము సహాయపడినది. అది సమాధానము, పురోభివృద్ధి, సాధారణ లక్ష్యమును సాధించుటకు అంతర్జాతీయ సంస్థలతో ఆఫ్ఘనిస్తాన్‌ను ఏకీకృతపరచుటకు భారతదేశము ప్రయత్నించుచున్నది. ఐక్యరాజసమితిలో ఆఫ్ఘనిస్తాన్ మీద నున్న సర్వదేశ సహకారమునకు, ఆఫ్ఘనిస్తాన్ భవిష్యత్‌ను కేంద్రముగా నుండు అనేక ప్రపంచదేశ మహాసభలకూ భారతదేశము తన మద్దతును తెలియజేసెను. దీనిలో జూలై 2012లో జరిగిన టోక్యో అభివృద్ధి మహాసభ మరియు 2014 డిసెంబర్‌లో జరిగిన లండన్ మహాసభలు గుర్తుంచుకోదగినవి.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 214 11-03-2023 13:09:07



తాలిబాన్ పాలనాకాలములో 1999లో పాకిస్తాన్ ఉగ్రవాదులు ఇండియన్ ఏర్‌లైన్స్ విమానము IC:814 ను హైజాగ్ చేసి ఆఫ్ఘనిస్తాన్‌లోని కాందహార్‌కు తీసుకు వెళ్ళిరి.

ఆఫ్ఘనిస్తాన్‌లో భారతదేశపు అభివృద్ధి పథకాలు

- స్టోర్ అంతఃపురమును అదే నగరములో పునఃస్థాపించుట.
- హబీబియా ఉన్నత పాఠశాలను రాజధానిలో నిర్మించుట దానికి కావలసిన ఆర్థిక సహాయం అందించుట.
- ఆఫ్ఘన్ జాతీయ వ్యవసాయ, విజ్ఞాన మరియు సాంకేతిక విశ్వవిద్యాలయమును (ANASTU) కాందహార్‌లో స్థాపించి దానికి ఆర్థిక సహాయం అందించుట.
- కాబూల్‌లో సిమ్‌టాలా ఉప విద్యుత్ కేంద్రమును స్థాపించుట.
- కాందహార్‌లో క్రికెట్ మైదానమును ఏర్పాటుచేయుట, ఆఫ్ఘన్ క్రికెటర్లు భారత మైదానమును తమ సొంత మైదానంగా వాడుకొనుటకు అనుమతించుట.
- కాందహార్‌లో శీతలీకరణ గిడ్డంగిని నిర్మించుట.
- టెలిఫోన్ సమాచార కేంద్రములను విస్తరించుట.
- జాతీయ దూరదర్శిని / ఆకాశవాణి కేంద్రములను స్థాపించుట.
- కొన్ని మండలాలలో భూగర్భజల బావులను త్రవ్వుట.
- భారతదేశము, బస్సులు, హెలికాప్టర్లు మరియు అంబులెన్స్‌లను కూడా ఉచితంగా సమర్పించినది.

2015లో ఆఫ్ఘనిస్తాన్ యొక్క సైన్యమునకు మూడు Mi25 రకపు యుద్ధ హెలికాప్టర్లను భారతదేశము బహుమతిగా ఒసగినది. తత్ఫలితంగా పాకిస్తాన్ యొక్క శత్రుత్వమును పొందినది. భారతదేశము – ఆఫ్ఘనిస్తాన్ యొక్క సైనిక సంబంధాలపై ఒడంబడిక ఆధారంగా ఆఫ్ఘనిస్తాన్ యుద్ధ వీరులకు శిక్షణ యిచ్చుటకు భారతదేశం సమ్మతించినది.

భవిష్యత్ సహకారము

భారతదేశ అభివృద్ధి పరమైన మార్గదర్శకాలు, ఆఫ్ఘనిస్తాన్ ప్రజల మధ్యలో మంచి ఆదరణ, సహకారమును రూపొందునట్లు చేసెను. అయినను, ఒక శక్తివంతమైన అదే సమయంలో సున్నితమైన దేశము అని పేరును పొందియుండుటచే ఒక చట్రములోపలే వుండవలసి వచ్చినది. కొన్ని సమయాలలో సున్నితమైన దేశముగానే కొనసాగుటయా లేక ఉగ్రరూపమును చూపించుటయా అనుదానిలో భారతదేశమునకు అనుమానాలు వున్నవి.

తాలిబాన్లతోటి ఎప్పుడూ ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకోలేని పరిస్థితిలుండినను, ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వముతో చేసుకొన్న అన్ని ఒడంబడికలనూ భారతదేశము నిస్సంకోచముగా ఆచరించెను. అనేక ఆఫ్ఘన్ కూటమిలతో బలమైన గూఢచార సంస్థల ద్వారా ఒక మార్గమును ఏర్పరచి దాని ద్వారా భారతదేశ అభిష్టాలు, అభివృద్ధి పనులు మరియు అక్కడున్న ప్రజలకు రక్షణ కల్పించబడినది.

ఆఫ్ఘన్ ప్రజలతో సత్‌ప్రవర్తన కలిగి ఎల్లప్పుడూ భారతదేశము అభివృద్ధికి పాటుపడవలెను. ప్రపంచవాణిజ్యము మరియు ప్రాంతీయ సంస్థలు (సంఘాలు) చర్చల ద్వారా తాలిబాన్ మరియు ఆఫ్ఘన్ ప్రజల మధ్య యున్న సమస్యలను పరష్కరించు విధముగా అభివృద్ధి కార్యకలాపాలను రూపొందించవలెను. ప్రభుత్వ విధానము, ప్రజాస్వామ్యబద్ధమైన పాలన, స్త్రీలు మరియు అల్పసంఖ్యాక వర్గ ప్రజల కొరకు హక్కుల స్థాపనకు భారతదేశము యత్నించవలెను. తాలిబాన్ల యొక్క సమస్యలపైన భారతదేశము తన దృష్టిని సారించవలెను. రష్యా, ఇరాన్ మొదలగు దేశాలతో కలసి ఆలోచించి తాలిబాన్ల కోరికలపై దృష్టిపెట్టడం మరియు వారు తమ స్వీయ రక్షణకు ముప్పును కలిగించు విషయాన్ని బోధపరచుట మొదలగునవి భారతదేశం యొక్క బాధ్యత అని చెప్పవచ్చును.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 215 11-03-2023 13:09:07

10.2 భారతదేశము – పాకిస్తాన్ సంబంధాలు



భారతదేశం – పాకిస్తాన్‌లు గత 70 సంవత్సరాలుగా, భౌగోళికం, సంస్కృతి, మతం, భాష మరియు తత్వము మొదలగు అంశాలన్నింటిలోనూ భాగస్వాములుగా వుండు రెండు పురాతనమైన నాగరిక దేశాలు. భారతదేశము – పాకిస్తాన్ విభజన సమయంలో పెద్ద సంఖ్యలోని మతకలహాలు, హింసల మధ్య సామూహిక వలసలు జరిగినపుడు, లక్షల సంఖ్యలో ముస్లిమ్‌లు పాకిస్తాన్‌కు; అదే సంఖ్యలో సిక్కులు, హిందువులు భారతదేశమునకు వచ్చి చేరిరి. విభజన అనంతరము ఈ రెండు దేశాలు అనేక యుద్ధాలు చేయడం, దాని మూలముగా తీవ్రవాదం, వ్యతిరేకత రూపొంది శత్రుత్వ దేశములుగా మారిపోయినవి.

కాశ్మీర్ సమస్య

ఈ రెండు దేశాల మధ్య సమస్యకు ముఖ్యమైన కారణం కాశ్మీర్. 1947లో స్వాతంత్రమునకు తర్వాత జరిగిన మూడు యుద్ధాలలో రెండు యుద్ధాలకు కాశ్మీర్ ముఖ్య కారణముగా వున్నది. భారతదేశ స్వాతంత్ర్య చట్టం ప్రకారము తీసుకోబడిన విభజన ప్రకారము కాశ్మీరు మాగాణము భారతదేశములోనైన లేక పాకిస్తాన్‌లోనైనా విలీనమగుటకు పూర్తి స్వేచ్ఛ కల్పించబడినది. ఆరంభకాలములో స్వతంత్ర మాగాణముగా వుండుటకు ఆసక్తిని కనబరచిన కాశ్మీరు మహారాజు హరిసింగ్, అక్టోబర్ 1947లో పాకిస్తాన్ గిరిజనులు దాడి చేయుటచే భారతదేశముతో విలీనమగుటకు సమ్మతించెను. అప్పుడు ప్రారంభమైన యుద్ధములో ఇండియా ఐక్యరాజ్యసమితి యొక్క జోక్యమును కోరినది.

కృత్యము



సౌజన్యం: ద హిందు కార్టూన్

చైనా – భారతదేశపు యొక్క అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండగలిగితే, భారతదేశం – పాకిస్తాన్ శతృత్వము ఉండేది కాదుకదా? ప్రజలు మరియు మూలధనము ఎటువంటి ఆటంకము లేకుండా పరివర్తన జరిగినట్లయితే కాశ్మీరు సమస్యను లేకుండా చేయవచ్చుగదా! చర్చించండి.



మహారాజా హరిసింగ్

ఈ యుద్ధము జనవరి 1, 1949లో ఐక్యరాజ్యసమితి జోక్యము చేసుకొనుటవలన ముగిసింది. ఐక్యరాజ్యసమితి రక్షణదళ సహాయంతో "యుద్ధ విరమణ" గైకొనబడినది. ఇదియే భారత – పాకిస్తాన్ మొదటి యుద్ధమగును. కాశ్మీరు కోసం జరిగిన ఈ యుద్ధం సుధీర్ఘపోరాటంగాను, ఖర్చు తక్కువైన యుద్ధంగాను పేర్కొనబడినది. ఎందువలనగా ఈ రెండు దేశాలు కూడా ఉపయోగించిన తుపాకులు ఆయుధాలు చాలా తక్కువ. దీని అనంతరం కాశ్మీర్‌లో సరిహద్దు నియంత్రణ ఒప్పందం అమలు చేయబడి, రెండు దేశాల సైన్యము కూడా గౌరవించు సరిహద్దు 'నియంత్రణ రేఖ' నిర్మించబడినది. కాశ్మీర్‌లో మూడింట ఒక భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించెను.

ఐక్యరాజ్యసమితి "ప్రజాభిప్రాయసేకరణ"కు సిపారసు చేసినది. ఈ ప్రజాభిప్రాయ సేకరణ కాశ్మీరు భారతదేశములో లేక పాకిస్తాలో చేరుటకు ఇష్టపడుతున్నదాయని తెలుసుకొనుటకు ఉద్దేశించింది. అలా జరగడానికి ముందే రెండు దేశాలు "సైన్యరహిత ప్రాంతముగా" కాశ్మీరును వుంచుటకు సమ్మతించ లేదు. జూలై 1949లో భారతదేశము – పాకిస్తాన్ యుద్ధమును నిలుపుటకు ఒప్పందంలో సంతకం చేసి, ఐక్యరాజ్యసమితి చేసిన ప్రతిపాదనలను అంగీకరించాయి. ఇండియా – పాకిస్తాన్‌కు మధ్యరెండవ యుద్ధము 1965లో జరిగినది. ఇండియా–పాకిస్తాన్‌లకు

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 216 11-03-2023 13:09:08

ప్రకటిత యుద్ధం 1971లో రూపొందెను. ఈ మధ్యకాలంలో ఉభయదేశాల మధ్య జరిగినవి సరిహద్దు సంఘర్షణలే. స్వాతంత్ర్యం పొందిన నాటి నుండి ఉభయదేశాలు ప్రయత్నిస్తున్నది శాంతి స్థాపనకేగాని, యుద్ధానికి కాదు.



1971 లో ఇండియా – పాకిస్తాన్ యుద్ధము

(లెఫ్టినెంట్ జనరల్ జగ్జీత్ సింగ్ అరోరా సమక్షంలో లొంగుబాటు పత్రముపై సంతకం చేస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ఎ.ఎ.కె నయాజి)

దాని తర్వాత 1999లో భారతదేశము పాకిస్తాన్ సైన్యముతో వీరోచితముగా కార్గిల్ యుద్ధము జరిపినది. ఆ సమయంలో ఈ రెండు దేశాలు కూడా అణు ఆయుధములను కలిగిన దేశాలుగా తమను ప్రకటించుకొన్నవి. 1989 నుంచి విభజనవాదులు భారతదేశానికి వ్యతిరేకముగా తీవ్రవాదంలో పాల్గొనుటచే కొన్ని వేల సంఖ్యలో ప్రజలు చంపబడిరి.

ప్రస్తుతం ఇండియా – పాకిస్తాన్ సంబంధాలు "మూడు ప్రధాన సమస్యల చుట్టూ తిరుగుతాయి. కాశ్మీర్, తీవ్రవాదం మరియు ఆర్థిక లావాదేవీలు. ఈ మూడు సమస్యలు కూడా ఒకదానితో ఒకటి సంబంధమును కలిగియున్నను దక్షిణాసియా శాంతి స్థాపనలో ముఖ్యభాగమును వహించుచున్నవి. 1971లో భారతదేశం జోక్యం చేసుకోవడం వల్ల కాశ్మీర్ ఆక్రమించుటకు వీలుకాక పోవడం వలన, బంగ్లాదేశ్‌ను పొగొట్టుకోవటం వలననూ, ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ద్వారా భారతదేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నములను పాకిస్తాన్ చేయుచూనే వున్నది.



జిన్నాతో నెహ్రూ



ఇండియా నుండి పాకిస్తాన్‌కు, పాకిస్తాన్ నుండి ఇండియాకు భారీగా తరలిన శరణార్థులు.

సిమ్లా ఒప్పందం 1972:



ఇందిరాగాంధీతో జుల్ఫికర్ అలీ భుట్టో

ఇండియా – పాకిస్తాన్‌ల మధ్య 1972 జూలై 2వ తేది హిమాచల్‌ప్రదేశ్ రాజధానియైన సిమ్లాలో ఈ శాంతి ఒడంబడిక ఇరుదేశాల మధ్య సంతకం చేయబడినది. 1971లో జరిగిన బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటము తర్వాత ఈ సంఘటన జరిగినది. బంగ్లాదేశ్ పూర్వము "తూర్పు పాకిస్తాన్"గా పాకిస్తాన్ యొక్క ఒక భాగముగా వుండినది. ఇండియా – బంగ్లాదేశ్ యొక్క మిత్ర దేశముగా చేరినది. ఆ సమయంలో ఇండియా – పాకిస్తాన్ యుద్ధముగా 1972 పిలువబడినది. రెండు దేశాల ప్రభుత్వాలు కూడా వారి శాసనసభ సహాయంతో అమోదింపబడినవి. ఈ ఒప్పందము పాకిస్తాన్ అధ్యక్షుడు అలీభుట్టో మరియు భారతదేశ ప్రధాని ఇందిరాగాంధీచే సంతకం చేయబడినది. ఈ ఒడంబడిక ద్వారా బంగ్లాదేశ రాయబార సంబంధములను బలపరుచుకొను విధముగా పాకిస్తాన్ సంతకం చేసినది.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 217 11-03-2023 13:09:08

370 – వ ఆర్టికల్‌ను రద్దు పరుచుట

2019 ఆగష్టు 5న భారతదేశ అధ్యక్షుడు ఆర్టికల్ – 370 (1) (జమ్ము మరియు కాశ్మీర్‌కు సంబంధించినది) రద్దుకు అనుమతినిచ్చిరి. దీని ప్రకారము భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370లో వున్న అన్ని అధికారములు రద్దు పరచబడినవి. అయిననూ భాగం 370(1)లో కొన్ని మార్పులు చేయబడినవి. ఈ మార్పులు భారత రాజ్యాంగ నిర్మాణములోని అన్ని అంశములు జమ్ము మరియు కాశ్మీరు రాష్ట్రానికి వర్తించేలా సవరించబడ్డాయి.

ఇండియా – పాకిస్తాన్ సంబంధాల్లోని ప్రధాన సమస్యలు

1. సియాచిన్ వివాదం



1984వ సం॥ నుండి ఇండియా–పాకిస్తాన్ సైన్యాలు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన యుద్ధభూమి అగు కారకోరం పర్వతశ్రేణిలోని "సియాచిన్" మంచు పర్వతంపై వారివారి దేశ సరిహద్దుల పరిరక్షణకై, పరస్పరం ఘర్షణకు దిగుతున్నాయి. ఈ ప్రాంతంలో ఉభయ దేశాలు తమ సైన్యాన్ని ఉపసంహరించుకొనిననూ, సియాచిన్ వివాదం ఇంకనూ అపరిష్కృతంగానే మిగిలి ఉన్నది.



సర్జికల్ / సైనిక దాడులు (Surgical Strikes)

సరిహద్దు రేఖ మరియు నియంత్రణ రేఖ వద్ద తరచుగా పాకిస్తాన్ చేపడుతున్న చొరబాట్లు మరియు ఉగ్రదాడులకు ప్రతిస్పందనగా, పాకిస్తాన్ భూభాగముపై భారతదేశం చేపట్టిన ఆకస్మిక సైనిక దాడులను 'సర్జికల్ స్ట్రైక్స్' అని పిలుస్తారు.

సర్జికల్ స్ట్రైక్స్ అంటే ఏమిటి?

- నిర్ధిష్ట శత్రు స్థావరాలపై ఆకస్మికంగా దాడి చేయుట.
- శత్రు స్థావరాలతోపాటు పౌర నివాసాలలో సైతం కనీస స్థాయి విధ్వంసం సృష్టించుట.
- పూజ్య స్థాయి / కనీస స్థాయిలో శత్రు సైనికుల మరణాల లక్ష్యాన్ని సాధించుట.

2. జల వివాదం

కాశ్మీరులో ఉద్భవించిన నదులు పాకిస్తాన్‌లోకి ప్రవహించి సింధు నదిలో కలియుచున్నది. ఈ నదీ జలాల పంపకంలో ఇండియా పాకిస్తాన్‌లకు అభిప్రాయ భేదాలు ఏర్పడెను. 1960వ సం॥ సింధు నదీ జలాల ఒప్పందం ఏర్పడింది. దీని ప్రకారం తూర్పు దిక్కులలోని నదుల నీటిని భారతదేశం; పశ్చిమ దిక్కులోని నదీజలాలను పాకిస్తాన్ వినియోగించుకోవాలని నిర్ణయింపబడింది. అయితే, భారతదేశం నదీ ప్రవాహాలకు అడ్డంగా పలు ఆనకట్టలను నిర్మించుచున్నదని పాకిస్తాన్ ఆరోపిస్తున్నది. ఈ ఆరోపణను భారతదేశం నిర్ద్వందంగా తోసిపుచ్చింది..

3. సర్‌క్రీక్ వివాదం



దక్షిణాసియాలోని రెండు అణ్వస్త్ర దేశాల మధ్య ఉన్నది ఒక కాశ్మీర్ మరియు సియాచిన్

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 218 11-03-2023 13:09:10

ఇండియా-పాకిస్తాన్ సంబంధాల కాలరేఖా పట్టిక
దక్షిణాసియాలో రెండు ఇరుగుపొరుగు అణ్వస్త్ర దేశాల మధ్య గల సంబంధాలను సూచించెడి కాలరేఖ

క్ర. సంఖ్య	సంవత్సరము	ముఖ్య సంఘటనలు
1.	1947	ఆంగ్లేయులు భారత ఉపఖండమును లౌకికత్వ భారతదేశం (హిందూ మతం ప్రధాన మతం) మరియు ముస్లిం మతాధిపత్య పాకిస్తాన్‌లుగా క్రమముగా 1947, ఆగష్టు 15 మరియు 14న విభజించారు.
2.	1947/48	1947 అక్టోబరులో కాశ్మీరుపై వాయువ్య పాకిస్తాన్ సరిహద్దు మాగాణానికి (ప్రస్తుత పేరు కైబర్-పక్తున్ఖ్వా) చెందిన గిరిజనులు ఆయుధాలతో దాడి చేయడంతో భారతదేశం తొలిసారి పాకిస్తాన్‌ను ఎదుర్కొనింది.
3.	1954	ప్రాంతీయ శాసన చట్టం ద్వారా జమ్ము-కాశ్మీర్ సంస్థానం సమాఖ్య భారతదేశంలో విలీనం చెందెను.
4.	1963	ఇండియా-చైనా యుద్ధానికి (1962) తర్వాత భారతదేశ విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ మరియు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్ఫికర్ అలీ భుట్టోలు ఆంగ్లేయ మరియు అమెరికన్ ప్రతినిధుల సమక్షంలో కాశ్మీరు సమస్యపై చర్చించారు.
5.	1964	1963 సం॥ శాంతి చర్చలు విఫలం చెందడంతో, పాకిస్తాన్ కాశ్మీరు సమస్యను ఐక్యరాజ్యసమితి దృష్టికి తీసుకెళ్ళింది.
6.	1965	రెండవ ఇండియా- పాకిస్తాన్ యుద్ధము జరిగింది.
7.	1966	1966, జనవరి 10న తాష్కండ్ (ప్రస్తుతం ఉజ్బెకిస్తాన్‌లో ఉంది) శాంతి ఒప్పందంపై భారత ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి మరియు పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్‌లు సంతకం చేసిరి. ఆగష్టులోగా ఇరు దేశాల బలగాల ఉపసంహరణ, ఆర్థిక మరియు దౌత్య సంబంధాల పునరుద్ధరణకు సమ్మతించిరి.
8.	1971	తూర్పు పాకిస్తాన్ (బంగ్లాదేశ్) వివాదంలో ఇండియా-పాకిస్తాన్ మూడవసారి యుద్ధంలో పాల్గొన్నాయి.
9.	1972	పాకిస్తాన్ ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టో మరియు భారత ప్రధాని ఇందిరాగాంధీ "సిమ్లా ఒడంబడిక"పై సంతకం చేశారు.
10.	1974	కాశ్మీరు భారతదేశంలో అంతర్భాగమని కాశ్మీరు మాగాణ శాసనసభ తీర్మానం చేసింది. దీనికి పాకిస్తాన్ అభ్యంతరం తెల్పింది.
11.	1988	ప్రత్యర్థి దేశానికి చెందిన అణ్వస్త్ర నిలయాలు లేదా అణ్వాయుధాలపై దాడిచేయబోమని ఉభయ దేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి.
12.	1989	కాశ్మీరు లోయలో సైనిక నియంత్రణ ప్రారంభం.
13.	1992	న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో ఉభయ దేశాలు రసాయనిక ఆయుధాల నిషేధం చేయుటకు ఉమ్మడి ప్రకటన.
14.	1998	ఇండియా పోఖ్రాన్‌లో ఐదు అణుబాంబులను పరీక్షించింది. పాకిస్తాన్ చాగై పర్వతాలలో ఆరు అణుబాంబులను పరీక్షించెను.
15.	1999	భారత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయి పాకిస్తాన్ అధ్యక్షుడైన నవాజ్ షరీఫ్‌తో పాకిస్తాన్‌లో గల లాహోర్ అధికారిక నివాసంలో సమావేశమయ్యెను. దీని తర్వాత అదే సంవత్సరం ఇండియా-పాకిస్తాన్‌లకు మధ్య కార్గిల్ యుద్ధము జరిగెను.
16.	2001	శ్రీనగర్ నందలి కాశ్మీరు శాసనసభపై జరుపబడిన ఉగ్రవాదుల దాడిలో 38 మంది మరణించిన ఫలితంగా, ఎన్నడూలేనంతగా నియంత్రణ రేఖ వద్ద అత్యధిక ఉద్రిక్త వాతావరణం రూపొందింది.
17.	2007	ఫిబ్రవరి 18న ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య ప్రయాణించెడి సంజౌతా ఎక్స్‌ప్రెస్ రైలులో న్యూఢిల్లీకి ఉత్తరంగా గల పానిపట్టు వద్ద బాంబు పేలిన ఘటనలో 68 మంది చనిపోయారు, కొన్ని డజన్ల మంది గాయాలపాలయ్యారు.
18.	2012	దేశ ఆర్థిక రాజధాని ముంబైలో జరిగిన తుపాకీ కాల్చివేత ఘటనలో పట్టుబడిన పాకిస్తాన్ ఉగ్రవాది 'కసబ్'కు (ఈ సంఘటన జరిగిన నాలుగు సంవత్సరాల్లోగా) నవంబరులో ఉరిశిక్షను అమలు చేసిరి. 2008లో జరిగిన ఈ దుర్ఘటనలో 166 మంది చంపబడిరి.
19.	2016	సెప్టెంబరు నెలలో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరులో పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం "సర్జికల్ స్ట్రైక్స్" పేరుతో ఆకస్మిక దాడి జరిపెను. ఇది జరిగిన రెండు వారాల్లోపలే భారతీయ సైనిక శిబిరాలపై ఉగ్రవాద దాడి జరుపబడి 19 మంది సైనికులు మరణించిరి.
20.	2019	ఫిబ్రవరి 26 తెల్లవారుజామున పాకిస్తాన్‌లోని 'జైష్-ఇ-మొహమ్మద్' ఉగ్రవాద సంస్థకు చెందిన అతిపెద్ద స్థావరంపై, భారతదేశం వైమానిక దాడులను నిర్వహించెను. ఈ దాడిలో భారీ సంఖ్యలో ఉగ్రవాదులు మరణించిరి.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 219 11-03-2023 13:09:10

సమస్య మాత్రమే కాదు, సర్‌క్రీక్ వివాదం కూడా గత 70 సంవత్సరాలుగా అపరిష్కృతంగానే ఉంది. సర్‌క్రీక్ అనునది ఇండియా-పాకిస్తాన్ దేశాల మధ్య రూపొందిన 90 కిలోమీటర్ల నీటి పారుదల సమస్య. ఇది కచ్ జలసంధి భాగంలో ఉంది. దీని అసలు పేరు "బాన్‌గంగా" అనునది 'సర్‌క్రీక్'గా మార్చబడింది. ఇది గుజరాత్ తీరంలోని అరేబియా సముద్రమునందలి కచ్ భూభాగాన్ని, పాకిస్తాన్‌లోని సింధు మైదాన ప్రాంతం నుండి విభజించుచున్నది. ఈ విభజన సరిహద్దు ప్రాంతమే క్రీక్ వివాదానికి ప్రధాన కారణం. ఇది స్వాతంత్ర్యానికి మునుపు ఆంగ్లేయ ఆధిపత్యంలోని బొంబాయి మాగాణంలో ఉండెను. అయితే స్వాతంత్ర్యానంతరం (1947) సింధ్ ప్రాంతం పాకిస్తాన్‌లో, కచ్ ప్రాంతం ఇండియాలో భాగమయ్యాయి. ఇది ఉనికికి సంభవించినది మాత్రమే కాకుండా, అధిక మత్స్య వనరులు కలిగిన ప్రాంతంగా ఉండెను. ఇది మాత్రమే కాకుండా సర్‌క్రీక్ ప్రాంత భూగర్భం మరియు సముద్ర గర్భాల్లో సహజ వాయువు మరియు ఇందన వనరులు పుష్కలంగా ఉన్నాయని విశ్వచించుటచేత, ఉభయ దేశాలు ఈ వివాదంపై వెనుకకు తగ్గలేదు.

ఒక శతాబ్దకాల వివాదం

1908
సర్‌క్రీక్ ప్రాంతంలో వంటచెరకు సేకరించుటలో కచ్ పాలకుడు రావు మరియు సింధ్ ప్రభుత్వానికి మధ్య వివాదం తలెత్తింది.

1914
ముంబాయి మాగాణ ప్రభుత్వ పటము నందు క్రీక్ తూర్పు తీరంపై దేశ సరిహద్దు చూపబడింది. అందులోకి 10వ పంక్తిలో కాలువ మధ్య భాగం సరిహద్దుగా చెప్పబడింది.

ఏప్రిల్ -మే 1965
ఇండియా, పాకిస్తాన్‌ల సైనిక దళాలు రాణాకచ్ ప్రాంతంలో పరస్పర దాడికి దిగాయి.



ఫిబ్రవరి 1968
భారత్-పాకిస్తాన్ ట్రిబ్యునల్ కచ్ సరిహద్దును సృష్టీకరించెను. అందులో 90% భూభాగము భారతదేశానికే చెందునని తెల్పెను. అయితే, అందులో సర్‌క్రీక్ ప్రాంతం చేర్చబడలేదు.

1997
ఇండియా - పాకిస్తాన్‌లు పరస్పరం చర్యలను చేపట్టాయి. దీని ప్రధానాంశం సర్‌క్రీక్ వివాదం.

2005-2007
సర్‌క్రీక్ ప్రాంతంలో ఇండియా-పాకిస్తాన్ ఉమ్మడి కార్యాచరణ సంస్థ తరపున రెండుసార్లు ఇరుదేశాలుగా సరిహద్దుల సర్వే నిర్వహించాయి.

2008
ఇస్లామాబాద్‌లో జరిగిన నాల్గవ విదేశ చర్చల్లో సమైక్యంగా చిత్రపటమును రూపొందించడానికి ఇరుదేశాలు ఆమోదించాయి.

జూన్ 2012
సర్‌క్రీక్ వివాదంపై చర్చించుటకు న్యూఢిల్లీలో ఉభయదేశాలు సమావేశమయ్యాయి. ఈ సమస్యకు శాంతిపూర్వక పరిష్కారాన్ని ఉభయదేశాలూ ఆకాంక్షించాయి.

భారతదేశముపై చొరబాటుదారుల (ఉగ్రవాదుల) ప్రధాన దాడులు:

- జమ్ము-కాశ్మీరు అసెంబ్లీపై ఉగ్రవాద దాడి: 2001 అక్టోబరు 1వ తేదీన జమ్ము-కాశ్మీర్ అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనలో 27 మంది ప్రజలు చంపబడిరి. ఇది కాశ్మీర్ విభజనవాదుల దుశ్చర్య. 2001 డిసెంబరులో ఇండియన్ పార్లమెంటు భవనంపై చేసిన దాడి వలె, కాశ్మీర్ అసెంబ్లీ దాడి భారతదేశముపై జరుపబడిన అత్యంత ప్రాముఖ్యత చెందిన ఉగ్రవాద దాడి.
- అబ్దుల్ ఘనీలోనే హత్య: ప్రముఖ అఖిలపక్ష హురియత్ కాన్ఫరెన్స్ నాయకుడు అబ్దుల్ ఘనీలోనే శ్రీనగర్‌లో జరిగిన ఒక స్మారక ప్రదర్శనలో ఒక అగంతకునిచే తుపాకితో కాల్చి చంపబడెను. లోనేకు తగినంత భద్రతను కల్పించడంలో భద్రతా దళాలు విఫలమైనాయనెడి నిందను ఈ హత్య అందించింది.
- 2008 నవంబరులో ముంబై నగరంలో వరుస బాంబు పేలుళ్ళు సంభవించాయి: (వీటికి 26/11 అని కూడా పేరు) పాకిస్తాన్‌కు చెందిన లష్కర్-ఇ-తాయిబా ఉగ్రవాద సంస్థ 10 మంది ఉగ్రవాదులను ఉపయోగించి, నాలుగు రోజులలో ముంబై నగరంలోని 12 చోట్ల బాంబు దాడులు మరియు తుపాకీ దాడులను చేపట్టింది. అత్యంత పకడ్బందీగా జరుపబడిన ఈ దాడులు నవంబరు 26, బుధవారం రోజు ప్రారంభమై, నవంబరు 29 శనివారం వరకు కొనసాగాయి. ఈ దుర్ఘటనలో మొత్తం 174 మంది (9 మంది ఉగ్రవాదులతో సహా) చనిపోగా, 300 కంటే ఎక్కువ మంది గాయాలపాలైరి.
- ఉరీ దాడి 2016: 2016 సెప్టెంబరు 18న జమ్ము-కాశ్మీరులోని 'ఉరీ' అను చోట భారీ ఆయుధాలు ధరించిన ఉగ్రవాదులు చొరబడి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 18 మంది చంపబడగా, 20 కంటే ఎక్కువ మంది గాయపడిరి. ఇది "రెండు దశాబ్దాల్లో కాశ్మీరు భద్రతా దళాలపై చేయబడిన అత్యంత క్రూరమైన ఉగ్రవాద దాడి"గా చెప్పబడింది.
- పుల్వామా ఘటన 2019 : 2019, ఫిబ్రవరి 14న జమ్ము-కాశ్మీరులోని పుల్వామా జిల్లా, అవంతిపురకు సమీపంలో గల లెత్‌పోరా

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 220 11-03-2023 13:09:10

జాతీయ రహదారి వద్ద సైనికులను తీసుకెళుతున్న భద్రతా బలగాల వాహనాలను, ఒక ఆత్మాహుతి ఉగ్రవాది బాంబు అమర్చిన వాహనంతో ఢీకొట్టి, పేల్చివేసెను. ఈ దుర్ఘటనలో 38 మంది CRPF సైనికులు మరణించిరి. ఈ సంఘటనకు తానే కారణమని పాకిస్తాన్‌కు చెందిన ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థ 'జైష్-ఇ-మొహమ్మద్' బాధ్యత వహించింది.

10.3 ఇండియా - బంగ్లాదేశ్ సంబంధాలు



భారతదేశానికి అత్యంత సన్నిహితమైన పొరుగు దేశము 'బంగ్లాదేశ్'. దక్షిణాసియా ప్రాంతంలో భారతదేశానికి అత్యంత కీలక భాగస్వామి బంగ్లాదేశ్. ఈశాన్య ప్రాంతంలో స్థిరశాంతికి మరియు ఆగ్నేయాసియా ప్రాంతానికి వారధిగా ఈ ఉభయ దేశాలు ప్రముఖపాత్రను పోషిస్తున్నాయి. భారతదేశ తూర్పు విధానమునకు (Look East policy) బంగ్లాదేశ్ అత్యంత కీలకమైన దేశము.

1970వ సం॥ జరిగిన పాకిస్తాన్ జాతీయ ఎన్నికలలో అవామిలీగ్ పార్టీ మెజారిటీ సాధించింది. అయితే, ఈ విజయాన్ని జీర్ణించుకోలేని పశ్చిమ పాకిస్తాన్ అవామిలీగ్ పార్టీని అమానుషంగా అణగదొక్కింది. దీని పర్యవసానంగా తూర్పు పాకిస్తాన్‌లో యుద్ధ వాతావరణం రూపొంది, "ముక్తిబాహిణి" (స్వాతంత్ర్య శక్తి) ఉద్యమం ప్రారంభమైంది. ఈ ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో పెద్ద సంఖ్యలోని ప్రజలు భారతదేశంలోకి శరణార్థులుగా శరణుజొచ్చిరి. ఇందువలన భారతదేశము తన శాయశక్తులా బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కొరకు ఉద్యమ శిక్షణ మరియు ఆయుధసాయం అందించింది. పాకిస్తాన్ సైన్యం దాడిచేయుటతో, భారతదేశం తూర్పు పాకిస్తాన్‌కు మద్ధతుగా నిలిచింది. ఎట్టకేలకు 1971 డిసెంబరులో బంగ్లాదేశ్ స్వతంత్ర రాజ్యంగా అవతరించింది.



రవీంద్రనాథ్ ఠాగూరు

భారతదేశం - బంగ్లాదేశ్ యొక్క చారిత్రక సంబంధమునకు 1947 ముందునాటి ఉమ్మడి భారతదేశ భూభాగమును ఆధారంగా చెప్పవచ్చును. ఈ రెండు దేశాల ప్రజాజీవనం, సంస్కృతీ సాంప్రదాయాలు, మతము మరియు భాష మొదలగు అంశాలలో బహుళైక ఐక్యతను చూడవచ్చును. వీటన్నింటికంటే ముఖ్యమైన అంశం ఈ ఉభయదేశాల జాతీయ గీతాలను రచించిన ఒకే వ్యక్తి రవీంద్రనాథ్‌ఠాగూర్. భారతదేశం యొక్క సంపూర్ణ మద్ధతుతో 'బంగ్లాదేశ్ అవతరణ' జరగడం దక్షిణాసియా చరిత్రలో ఒక మరుపురాని మైలురాయి.

బంగ్లాదేశ్ స్వతంత్రదేశంగా అవతరించడం దానితో స్నేహపూర్వక సంబంధాలను మరింతగా బలోపేతం చేయడానికి భారతదేశానికి గొప్ప అవకాశం కలిగింది. 1972 జనవరిలో బంగ్లాదేశ్ ప్రధానమంత్రిగా 'ముజిబుర్‌రెహ్మాన్' పదవినిచేపట్టెను. ఇతని పరిపాలనా కాలం ఇండియా-బంగ్లాదేశ్ సంబంధాల్లో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోయింది. ఇండియా-బంగ్లాదేశ్‌ల మధ్య ఒక సుహృద్భావ మైత్రీ ఒడంబడిక సంతకం చేయబడింది.



షేక్ హసీనా మరియు బేగం ఖలీదాజియా

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 221 11-03-2023 13:09:10

ఇండియా-బంగ్లాదేశ్ సంబంధాల్లోని ప్రధాన వివాదాలు:

1. ఫరక్కా ఆనకట్ట (The Farakka Barrage): ఇండియా-బంగ్లాదేశ్ సంబంధాలు క్షీణించుటకు పలు కారణాలున్నప్పటికీ, అందులో అత్యంత ప్రధానమైంది ఫరక్కా బ్యారేజ్ వివాదం. బంగ్లాదేశ్ సరిహద్దు నుండి 11 మైళ్ళ దూరంలో పశ్చిమ బెంగాల్ నందున్న ఈ ఆనకట్ట అంతర్జాతీయ ప్రాముఖ్యతను సంతరించుకుంది. హుగ్లీ నదిని శుభ్రపరచిన నీటిని విడుదల చేయుటకు, కలకత్తా నౌకాశ్రయ కార్యకలాపాలకు, కలకత్తాలో పారిశ్రామిక మరియు నిత్యజీవన అవసరాల కొరకు మరియు పశ్చిమ బెంగాల్‌నందు నీటి పారుదల ఉపయోగాల కొరకు భారతదేశం ఫరక్కా బ్యారేజ్‌పై ఆధారపడి ఉండినది. 1970వ సం॥ నుండి పలు విడతలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు చర్చలు జరిగినప్పటికీ, ఈ ఉభయదేశాలు ఫరక్కా బ్యారేజ్ సమస్యను ఇంకనూ పరిష్కరించుకోలేదు.

2. తీస్తా నదీ జలాల వివాదం: కాంగ్సే మంచు కొండలందు 7,068మీ (23,189 అడుగులు) ఎత్తులో ఉద్భవించెడి తీస్తా నది, దక్షిణ వైపుగా సిక్కిం, పశ్చిమ బెంగాల్ మరియు బంగ్లాదేశ్‌ల గుండా ప్రవహిస్తుంది. బంగ్లాదేశ్‌లో ప్రవేశించిన సమయంలో ఈ నది బ్రహ్మపుత్ర నదిలో కలుస్తుంది. చివరగా బంగాళాఖాతములో కలుస్తుంది. 1979వ సం॥లో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నీటిపారుదల ప్రయోజనాల నిమిత్తం, తీస్తా నదిపై అక్కడక్కడా పలు ఆనకట్టల నిర్మాణం ప్రారంభించడంతో వివాదం తలెత్తింది. దీనిపై బంగ్లాదేశ్ ప్రభుత్వం అభ్యంతరం తెల్పింది. బంగ్లాదేశ్‌లోని వరి ఉత్పత్తి ప్రాంతాలు, ప్రధానంగా 'వరి ధాన్యాగారం'గా పిలువబడు రంగాపూర్ ప్రాంతం తీస్తా మరియు బ్రహ్మపుత్ర నదీ పరివాహ ప్రాంతంలో ఉండుట వలన, ఆ ప్రాంతాలకు సాగునీరు అందదని బంగ్లాదేశ్ వాదించింది. తత్ఫలితంగా 1983వ సం॥ ఉభయదేశాలూ నదీ జలాల పంపకంపై ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. అయితే, బంగ్లాదేశ్‌కు కేటాయించిన నదీజలాలను పూర్తిస్థాయిలో అందించడానికి భారతదేశానికి సాధ్యపడలేదు. ఈ నదీజలాల పంపిణీ సమస్య రాజకీయంగా రెండు దేశాల మధ్య అగ్నిని రాజేస్తున్నది.

3. న్యూమూర్ దీవి లేదా దక్షిణ తాల్‌పట్టి (బంగ్లాదేశ్‌లో పిలిచెడి పేరు): న్యూమూర్ దీవి అనునది గంగ-బ్రహ్మపుత్ర నదీ మైదాన ప్రాంతంలో అమరియున్న దీవి. మానవ నివాస రహితమైన ఈ దీవి బంగాళాఖాత తీరంలోని ఇసుక దిబ్బల ప్రాంతం. 1970వ సం॥ రూపొందిన 'భోళా' తుఫాను ఫలితంగా ఈ దీవి బంగాళాఖాతంలో ఏర్పడింది. 30 సంవత్సరాలుగా ఈ దీవిపై హక్కు కొరకు ఇండియా-బంగ్లాదేశ్‌ల మధ్య రూపొందిన వివాదం, 2010వ సం॥ సముద్ర నీటి మట్టం పెరుగుదలతో ఉపశమించింది. తత్ఫలితముగా ఈ దీవి సుందరవనములోకి (సుందర్‌బాన్స్) పూర్తిగా చేరిపోయింది. న్యూమూర్ దీవి పూర్తిగా కనుమరుగైన విషయాన్ని ఉపగ్రహ ఛాయాచిత్రాలు మరియు సముద్రపు గస్తీ ద్వారా ధృవీకరించారు. గత దశాబ్దకాలంలో బంగాళాఖాతంలోని నీటి మట్టం ప్రమాదకర స్థాయిలో పెరిగిందని సముద్రశాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. ఈ దీవిలో ఎలాంటి జనసంచారం మరియు నివాసాలు లేకపోయినప్పటికీ, అక్కడ పుష్కలమైన చమురు మరియు సహజ వాయు నిక్షేపాల వలన ఇండియా-బంగ్లాదేశ్‌లు, ఆ దీవిపై తమ సార్వభౌమత్వాన్ని నిలుపుకొనుటకు పోటీపడుతున్నాయి.

పరిష్కారం (The Resolution): శాశ్వత వివాద పరిష్కార న్యాయస్థానం (పర్మనెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ - PAC) 2014, జూలైలో న్యూమూర్ దీవిపై బంగ్లాదేశ్‌కు అనుకూలంగా తీర్పునిచ్చెను. దీని ప్రకారం ఇండియాలోని బంగాళాఖాతంలో ఉన్న 25,000 చ.కి.మీ వివాదాస్పద ప్రాంతము నందు 19,467చ.కి.మీ బంగ్లాదేశ్‌కు చెందునని తీర్పునిచ్చెను. అయితే, న్యూమూర్ దీవి భారత భూభాగములో అమరియుంది.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 222 11-03-2023 13:09:10



ఇండియా - బంగ్లాదేశ్‌లు భూసరిహద్దు

ఇండియా మరియు బంగ్లాదేశ్‌లు 2,979 కి.మీ భూసరిహద్దును మరియు 1,116 కి.మీ జలసరిహద్దును పంచుకొనుచున్నవి. ఈ రెండు దేశాలు బ్రహ్మపుత్రతో పాటు 54 నదులను ఉమ్మడిగా కలిగి ఉన్నాయి. భారతదేశపు పశ్చిమబెంగాల్, మేఘాలయ, మిజోరం, అస్సాం మరియు త్రిపుర రాష్ట్రాలు బంగ్లాదేశ్‌తో 4.096 కి.మీ సరిహద్దును పంచుకొనుచున్నాయి.

త్రిపురతోపాటు ఇతర ఈశాన్య రాష్ట్రాలకు చుట్టూ మూడు వైపులా బంగ్లాదేశ్, మియన్మార్, భూటాన్ మరియు చైనా దేశాలు అమరియున్నవి. ఇండియాలోని అస్సాం మరియు పశ్చిమ బెంగాల్ ద్వారా సిలిగురి (చికెన్స్ నెక్ కారిడార్) అనెడి భూమార్గంలో మాత్రమే ఈ రాష్ట్రాల్లోకి ప్రవేశించుటకు వీలగును.

4. చక్మా శరణార్థుల సమస్య: చిట్టగ్యాంగ్ పర్వత సానువుల్లో నివచించెడి చక్మా మరియు హేజాంగ్ జాతిప్రజలు 1964-65 కాలమునందు తూర్పు పాకిస్తాన్ నుండి శరణార్థులుగా వచ్చి స్థిరపడిరి. కర్ణపులి నదిపై, కప్తాయ్ ఆనకట్ట నిర్మాణం చేపట్టుట వలన వారు తమ భూములను కోల్పోయి నిరాశ్రయులైరి. వీరు ముస్లింలు కాకపోవడం మరియు బెంగాళీ భాషను మాట్లాడకపోవడం వలన మతపరమైన సమస్యలను కూడా ఎదుర్కొనసాగిరి. తత్ఫలితంగా వీరు భారతదేశములోనికి శరణార్థులుగా వచ్చిరి. భారతదేశ ప్రభుత్వం వీరిని అరుణాచలప్రదేశ్ నందలి శరణార్థి శిబిరంలో ఉంచెను. వీరిలో అధిక సంఖ్యాకులు నేటికీ దాదాపుగా ఐదు దశాబ్దాలుగా శరణార్థి శిబిరాల్లోనే నివసిస్తున్నారు. 2011 సం॥ జనాభా లెక్కల ప్రకారం అరుణాచల ప్రదేశ్‌లో మాత్రమే 47,471 మంది చక్మా శరణార్థులు ఉన్నారు.

5. సరిహద్దు సమస్య: బంగ్లాదేశ్ మరియు భారతదేశాలు పశ్చిమ బెంగాల్, అస్సాం, మేఘాలయ, త్రిపుర మరియు మిజోరం మొదలగు అయిదు రాష్ట్రాల మీదుగా 4,096 కి.మీ ఉమ్మడి సరిహద్దును కలిగి ఉన్నాయి. బంగ్లాదేశ్ మరియు ఇండియాకు మధ్యలో 162 అక్రమ నివాస ప్రాంతాలున్నాయి. సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాల నుండి ఉగ్రవాద చొరబాట్లు, అక్రమ వాణిజ్యం, మానవ అక్రమ సరఫరా వంటి చీకటి కార్యకలాపాలకు సరిహద్దు ప్రాంతాలు స్వర్గధామంగా తోడ్పడుతున్నాయి. కావున, సరిహద్దు యాజమాన్యం ఉభయదేశాలకు పెనుసవాలుగా ఉంది.

ఇండియా-బంగ్లాదేశ్‌లు చర్చలు చేపట్టడం వలన, 50 నివాసాలు ఇండియాలోకి, 111 నివాసాలు బంగ్లాదేశ్‌లోకి తరలింపబడినవి. అయిననూ, అక్రమ ఆయుధాల రవాణా, మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల రవాణా మరియు సరిహద్దు ఉగ్రవాదం వంటి సమస్యల వలన ఇండియా-బంగ్లాదేశ్‌ల సరిహద్దులో వివాదాలు తలెత్తుతూనే ఉన్నాయి.

వాణిజ్యం మరియు రవాణా అనుసంధానం

- గత 5 సంవత్సరాలుగా ఈ రెండు దేశాల మధ్య 17% స్థిరమైన వాణిజ్య అభివృద్ధి జరిగింది.
- కలకత్తా మరియు ఢాకాల మధ్య ఒక బస్సు రవాణా మరియు ఒక రైలు రవాణా ప్రారంభమైంది.
- కుశియార నదిలోని అశుగంజ్-జాకిగంజ్ ప్రాంతం విస్తరణ మరియు జమునా నది యొక్క సిరాజ్‌గంజ్-దైఖావా ప్రాంత విస్తరణ పథకంపై పరస్పర అవగాహనా ఒప్పందం (MoU) సంతకమయ్యెను. దీని ద్వారా ఇరు దేశాల మధ్య రవాణా అనుసంధానం పెరుగుటతోపాటు, ఈశాన్య భారతదేశానికి సరకుల రవాణా సులభంగా జరుగును. దీని వలన సిలిగిరి చికెన్స్ నెక్ కారిడార్ మార్గంలో రద్దీని తగ్గింపవచ్చును.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 223 11-03-2023 13:09:11

- రవాణా అనుసంధానంపై ఇరుదేశాలూ చొరవ చూపాయి. దీని ద్వారా బంగ్లాదేశ్ మరియు ఉత్తర భారతదేశానికి ప్రయాణీకులు మరియు వస్తువుల చేరవేత వలన ఇరు దేశాలూ లాభపడును.
- ఉప ప్రాంతీయ సహకార అభివృద్ధికి భూటాన్, బర్మా, ఇండియా, నేపాల్‌తోబాటు ఢాకా కూడా కీలకపాత్ర పోషించగలదు. ఇది తూర్పు ఆసియాకు భూ వారధిగాను, భవిష్య బంగాళాఖాత సమాజానికి ఆధారంగా రూపొందగలదు.
- సమకాలీన ఆసియా భౌగోళిక రాజకీయాల్లోని ప్రధాన వివాదాంశం రవాణా మరియు అనుసంధానం. 2016లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ బంగ్లాదేశ్‌ను పర్యటించినపుడు "బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (BRI)" ప్రాజక్టులో చేరడానికి బంగ్లాదేశ్ సమ్మతించెను.
- చైనా దేశం బంగ్లాదేశ్‌లో ఇంతకుముందే చిట్టగాంగ్ 'డీప్ సీ పోర్ట్' నిర్మాణంతోపాటు, అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులను చేపట్టియుండెను. ఈ ప్రాజెక్టులన్నియూ BRI ప్రాజెక్టు క్రింద అమలు చేయబడినవి. తత్ఫలితంగా ఇండియా–బంగ్లాదేశ్ సంబంధాల్లో వెనుకడుగు వేయబడింది.

విద్యుత్తు సహకారం

- 2013వ సం॥ మొదలుకొని పశ్చిమబెంగాలు నుండి 500 మెగావాట్లు విద్యుత్తును బంగ్లాదేశ్ పొందుచుండెను. దీనితోపాటు అదనంగా 160 మెగావాట్ల విద్యుత్తును త్రిపుర నుండి సరఫరా చేయబడుట వలన ఉభయ దేశాల మధ్య విద్యుత్తు సహకారం సానుకూలంగా ఉంది.
- బంగ్లాదేశ్ తన విద్యుత్తు సంక్షోభం నుండి బయటపడుట కొరకు భారతీయ అధికార వర్గంతో చర్చలు జరిపి, ఇంకనూ 100 మెగావాట్ల విద్యుత్తును కోరుతున్నది.

రక్షణ సహకారం

- ఇండియా–బంగ్లాదేశ్‌ల మధ్య దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చగల్గిన రక్షణ సహకార ఒప్పందం ఏర్పరచుటకు పలు చర్చోపచర్చలు జరుపబడెను. తద్వారా రక్షణ సహకారం, సమాచార పరివర్తన, సంయుక్త సైనిక విన్యాసాలు, శిక్షణలు వంటి ప్రయోజనాలు చేకూరగలవు. అయితే బంగ్లాదేశ్ యొక్క అతిపెద్ద రక్షణ భాగస్వామ్య దేశం చైనా కావడంతో, ఈ విషయంలో భారతదేశం అత్యంత జాగురుకతతో వ్యవహరించాల్సి ఉంది.
- ఇండియా–బంగ్లాదేశ్‌ల రక్షణ సహకారం వలన ఢాకాకు భౌగోళికంగా లాభదాయకం. అదేవిధముగా, తూర్పు ఉపఖండమునందు శాంతి సంపదల అభివృద్ధి కొరకు భారతదేశానికి లాభదాయకంగా రూపొందగలదు.
- ఈ రెండు దేశాల మధ్య సార్వభౌమ సమానత్వం మరియు భౌగోళిక వాస్తవాంశాల ప్రాతిపదికగా రక్షణ ఒప్పందం రూపొందినచో, అది దీర్ఘకాలిక ప్రయోజనాలను అందింపగలదు.

ఇండియా–బంగ్లాదేశ్ సంబంధాల ప్రాతిపదిక అంశాలను సంక్షిప్తంగా మూడు "T" లుగా వర్ణింపవచ్చును. అవి: 1. సరిహద్దు తీవ్రవాదం (Tackling Terrorism), 2. వాణిజ్యం + రవణా (Trade + Transit), 3. తీస్తా ఒప్పందం (Teesta Treaty). ఈ మూడు దీర్ఘకాలిక వివాదాలు పరిష్కారం చెంది, ఢిల్లీ మరియు ఢాకాల మధ్య పరస్పర విశ్వాసం మరియు రాజకీయ సానుకూలత రూపొందగలదని ఆశిద్దాం. ఇది ఈశాన్య భారతదేశ శ్రేయస్సుకు అవసరం కూడా.

10.4 ఇండియా–చైనా సంబంధాలు



1949 తర్వాత అనగా చైనా కమ్యునిస్టు దేశంగా అవతరించిన పిదప ఆధునిక ఇండియా–చైనా దేశాల సంబంధాలు ప్రారంభమయ్యాయి. చైనా ప్రజాతంత్ర రిపబ్లిక్‌ను ఆదరించిన మొట్టమొదటి దేశం ఇండియా. అయితే, చైనాతో ప్రారంభమైన ఇండియా సంబంధాలు చిరకాలం కొనసాగలేదు. దీనికి ప్రధాన కారణం 1950వ సం॥ చైనా సైనిక బలగాలు 'టిబెట్' ను

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 224 11-03-2023 13:09:11

ఆక్రమించుకోవడం. 1950లోని 'హిందీ-చీనీ భాయ్‌భాయ్' (హిందువులు, చైనీయులు సహోదరులు) అనెడి విశ్వాస భావన, 1962లో రూపొందిన ఇండియా-చైనా యుద్ధముతో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఇండియా-చైనా సంబంధాలను మూడు ప్రధాన శీర్షికలుగా వివరింపవచ్చును. అవి: సరిహద్దు వివాదం, ఆర్థిక ఆసక్తులు మరియు అంతర్జాతీయ సమస్యలపై పరస్పర సహకారం.

ఇండియా-చైనా దేశాలు అత్యంత ప్రాచీనమైన చారిత్రక నేపథ్యాన్ని కలిగిన నాగరిక దేశాలు. ఇండియా నుండి బౌద్ధమతం చైనాకు వ్యాప్తి చెందింది. దీంతోపాటు పలు భౌద్ధ రచనలు, సంస్కృతి కూడా. ప్రాచీనకాలంలో చైనా యాత్రికులగు ఫాహియాన్ మరియు యువాన్ త్సాంగ్ భారతదేశాన్ని సందర్శించి, అధ్యయనం చేశారు. సాంస్కృతిక సంబంధాలతోపాటు, సన్నిహిత ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయుటలో 'సిల్క్ రోడ్డు' (పట్టు మార్గము) దోహదం చేసింది.

సరిహద్దు వివాదం:



ఇండియా-చైనా దేశాలు దాదాపు 4056కి.మీ ఉమ్మడి సరిహద్దును కలిగి ఉన్నాయి. ఈ సరిహద్దులు మూడు విభాగాలుగా వర్గీకరింపబడినవి. అవి: తూర్పు భూటాన్ సరిహద్దు; ఉత్తరప్రదేశ్, పంజాబు మరియు హిమాచల్ ప్రదేశ్‌లందలి కేంద్ర సరిహద్దు; చైనా భూభాగాలగు సింకియాంగ్ మరియు టిబెట్‌ల నుండి జమ్ము-కాశ్మీరును విభజించెడి సరిహద్దు.



ఇండియా-చైనా దేశాల సరిహద్దు రేఖకు 'మెక్‌మేహన్ రేఖ' (McMahon Line) అని పేరు. బ్రిటిష్ కాబినేట్‌లో ఇండియా కార్యదర్శిగా పనిచేసిన ఆర్థర్ హెన్రీ మెక్‌మేహన్ జ్ఞాపకార్థం ఈ పేరు పెట్టబడెను. 1914వ సం॥ సిమ్లాలో జరిగిన బ్రిటిష్ ఇండియా, టిబెట్ మరియు చైనా దేశాల ప్రతినిధుల సమావేశంలో ఈ నిర్ణయం చేయబడింది. ఉత్తరంలోని టిబెట్ పీఠభూమి మరియు దక్షిణంలోని భారతదేశ పర్వతాల మధ్య గల సహజ సరిహద్దును ఆధారంగా చేసుకొని మెక్‌మేహన్ రేఖ నిర్ణయింపబడింది. తొలుత అన్ని దేశాల ప్రతినిధులు ఈ రేఖను ఆమోదించిరి. కొంత కాలానికి తర్వాత ఇది ఒక సామ్రాజ్యవాద రేఖ (imperialist line) అంటూ చైనా ఆక్షేపించింది. అయితే, భారతదేశం మాత్రము దీనిని ఇండియా-చైనాల సరిహద్దు రేఖగా నేటికీ గుర్తిస్తున్నది.



అంతర్యుద్ధం ముగిసిన తర్వాత 1949 సం॥ చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది. చైనా ఎప్పటినుంచో టిబెట్‌ను తన స్వంత భూభాగముగానే భావిస్తూ, పన్నులను వసూలు చేస్తోంది. కమ్యూనిస్టు ప్రభుత్వం కూడా టిబెట్ చైనా యొక్క స్వయంప్రతిపత్తి మాగాణముగానే పరిగణించింది. అయితే, మతాధిపత్య టిబెట్ కమ్యూనిస్టు దేశమైన చైనా తనపై పెత్తనం చేయడాన్ని వ్యతిరేకించెను. ఈ టిబెట్ సమస్య ముఖ్యంగా టిబెట్ మతాధిపతి దలైలామాకు ఇండియా ఆశ్రయం కల్పించడం మరియు దలైలామా యొక్క అనుచరులు ఇండియా-చైనా దేశాల మధ్య వివాదానికి కేంద్ర బిందువయ్యెను.

ఇండియా-చైనాల మధ్య శతాబ్దాలుగా సరిహద్దు సమస్య బలంగా ఉన్నప్పటికీ, 1950లో టిబెట్‌ను చైనా దురాక్రమణ చేయడం ఈ సమస్యకు తక్షణ కారణమని చెప్పవచ్చు. చారిత్రక సంబంధాలు మరియు సైద్ధాంతిక భావాల ఆధారంగా టిబెట్ ఆక్రమణ సబబేనని చైనా సమర్థించుకొంటున్నది.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 225 11-03-2023 13:09:12

చైనా టిబెట్‌ను ఆక్రమించుకొన్నప్పటి నుండి కొన్ని భారతదేశ భూభాగాలు తనదేనంటూ వివాదాలను లేవదీస్తోంది. 1950 నుండి జరిగిన తీవ్ర చర్చలు ఎలాంటి ఫలితాలను ఇవ్వలేదు. దీంతోపాటు సరిహద్దులో రహస్య చొరబాట్లు ప్రారంభమయ్యాయి. 1961వ సం॥ భారతదేశం "ముందు చూపు విధానమును" (forward policy) రూపొందించి, వివాదస్పద ప్రాంతాలలో సైనిక పహారాను ఏర్పాటు చేసింది. ఈ చర్య రుచించని చైనా, 1962 అక్టోబరు 20న అరుణాచలప్రదేశ్ మరియు లడాఖ్‌పై దాడి చేసింది. 31 రోజులు జరిగిన ఇండో–చైనా యుద్ధంలో ఇండియా భారీ నష్టాన్ని చవిచూసింది.

ఇండియా – చైనా యుద్ధం 1962

- టిబెట్‌ను ఆక్రమించుకుంటానని చైనా ప్రకటించడంతో, టిబెట్ సమస్యపై చర్చలు జరపాలనెడి ప్రతిపాదనను ముందుంచి ఇండియా ఉత్తరం వ్రాసింది. అయితే, చైనా వెంటనే తన బలగాలను అక్సాయి చిన్ సరిహద్దులో మోహరించెను.
- 1954వ సం॥ చైనా మరియు భారతదేశం శాంతిస్థాపనకైన ఐదు సూత్రాలను సంయుక్తంగా రూపొందించాయి. దీని ప్రకారం టిబెట్‌లో చైనా పాలనను భారతదేశం ఆమోదించింది.
- చైనా దేశ పటములందు 1,20,000 చ.కి.మీ భారత భూభాగాన్ని చైనాకు చెందిన ప్రాంతాలుగా సూచింపబడియుండెను. దీనిని ఉటంకిస్తూ, చైనా రూపొందించిన దేశపటాలను మరోమారు పునఃసమీక్ష చేయాల్సిందిగా 1954వ సం॥ భారత ప్రధాని నెహ్రూ లేఖ వ్రాసెను. దీనిపై స్పందించిన రిపబ్లిక్ చైనా దేశపు తొలి అధ్యక్షుడు జో ఎన్‌లై (Zhou Enlai) వాటిలో కొన్ని దోషాలున్నట్లు అంగీకరించెను.
- 1959 మార్చి నెలలో టిబెట్ నుండి తప్పించుకొన్న దలైలామాకు భారతదేశం ఆశ్రయాన్నివ్వడం ద్వారా తనను అవమానపరిచెనని చైనా అధ్యక్షుడు మావో జెడాంగ్ తలచెను. టిబెట్‌లో రూపొందిన లాసా తిరుగుబాటుకు భారతీయులే కారణమని అతడు వ్యాఖ్యానించడంతో, ఉభయ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.
- టిబెట్‌నందు చైనా పాలనకు ప్రధాన అడ్డంకి భారతదేశమే అనెడి భావనయే ఇండో–చైనా యుద్ధానికి ప్రధాన కారణము.
- కోంగ్‌ఖా కనుమ వద్ద ఉభయ దేశాల సైనికుల మధ్య ఏర్పడిన ఉద్రిక్తత కారణంగా, తొమ్మిది మంది భారతదేశ పోలీసులు చంపబడిరి. ఈ సంఘటనకు దేశం నైతిక బాధ్యతను వహిస్తూ, 1959 అక్టోబరులో ప్రకటన చేసింది. దీనితో వివాదస్పద సరిహద్దు ప్రాంతాల్లోని సైనిక పహారాను ఉపసంహరణ గావించింది.
- 1962, అక్టోబరు 20న చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన బలగాలు భారత భూభాగమైన లడఖ్‌లోకి మరియు ఈశాన్య సరిహద్దు నందలి మెక్‌మేహన్ సరిహద్దును దాటి లోపలికి చొరబడ్డాయి.
- యుద్ధం ప్రారంభమయ్యేంత వరకు, భారతదేశం యుద్ధం జరగదు అనెడి ప్రగాఢ విశ్వాసంతో, కొద్దిపాటి యుద్ధ సన్నద్ధతను మాత్రమే కలిగి ఉండినది. వివాదస్పద భూ ప్రాంతంలో భారతదేశం రెండు విభాగాల (డివిజన్స్) సైన్యాన్ని మాత్రమే వినియోగించగా, చైనా మూడు పటాలాలను (రెజిమెంట్స్) మోహరించెను.
- 1962వ సం॥ ప్రపంచములోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు యుద్ధంలో తలపడ్డాయి. సముద్ర మట్టానికి 4270 మీటర్ల (14,000 అడుగులు) ఎత్తులో కారకోరం పర్వతాల్లో జరిగిన ఇండో–చైనా యుద్ధమునందు దాదాపు 2,000 మంది మరణించారు.
- ఇంకా కొన్ని వందల మంది మరణించిన పిదప, అమెరికా జోక్యం చేసుకోవడంతో, 1962 నవంబరు 19న ఉభయ దేశాలు యుద్ధ విరమణను ప్రకటించాయి. "మెక్‌మేహన్ రేఖకు ఉత్తరాన గల సైనిక శిబిరాలను తొలగిస్తున్నానని" చైనా ప్రకటించింది.
- దీంతో ఇండియా – చైనా యుద్ధం 1962 ముగిసింది. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు, అలీన దేశాల ఆధ్వర్యంలో కొలంబో సమావేశము (శ్రీలంక) ఏర్పాటు చేయబడింది.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 226 11-03-2023 13:09:12



ఇండియా–చైనా యుద్ధం, 1962

ఆరు దేశాల కొలంబో సమావేశం (1962, డిసెంబరు 10)

ఇండియా–చైనాల మధ్య ఉద్రిక్తతను, యుద్ధ వాతావరణాన్ని ఉపశమింపజేయు ఉద్దేశ్యంతో, 1962 డిసెంబరు 10న శ్రీలంక అధ్యక్షురాలు శ్రీమతి సిరిమావో బండారనాయకే నాయకత్వంలో బర్మా, కంబోడియా, ఈజిప్టు, ఘనా మరియు ఇండోనేషియా దేశాల నాయకులు శ్రీలంకలోని కొలంబో సమావేశంలో పాల్గొన్నారు. ఇండియా–చైనాల మధ్య రూపొందిన వివాదాన్ని పరిష్కరించడానికి తగిన మార్గాలు, వ్యూహాలను గురించి చర్చించారు. కొలంబో సమావేశ సూత్రాలను భారతదేశం యథాతథంగా ఆమోదించగా, చైనా సూత్రప్రాయంగా మాత్రమే అంగీకరించింది.

1962లో జరిగిన ఇండియా–చైనా యుద్ధం నేటికీ విరివిగా చర్చింపబడు అంశము. ఈ యుద్ధ ఫలితంగా ఇండియా–చైనా దేశాల మధ్య "వాస్తవాధీన రేఖ" (LAC) అనెడి నూతన సరిహద్దు రేఖ నిర్ణయింపబడెను. 1993వ సం॥ భారత ప్రధాని పి.వి.నరసింహారావు చైనా దేశానికి అధికారిక పర్యటన చేపట్టిన సమయములో ఉభయదేశాల వాస్తవాధీన సరిహద్దు రేఖ వెంబడి శాంతి మరియు ప్రశాంత వాతావరణం నెలకొనెడి ఒప్పందంపై రెండు దేశాలు సంతకం చేశాయి. అయితే, ఈ రెండు దేశాల జల వివాదాలకు వాస్తవాధీన రేఖ కేంద్ర బిందువుగా ఉన్నది.

ఆర్థిక లావాదేవీలు

1980 సం॥ మధ్యకాలం వరకు ఇండియా–చైనా దేశాలు అత్యంత సన్నిహిత ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను కలిగి ఉండెను. ఉభయ దేశాల చర్చల ప్రక్రియ పరస్పర వాణిజ్య కార్యకలాపాలకు దోహదం చేశాయి. 1984వ సం॥ ఇండియా, చైనా దేశాలకు మధ్య జరిగిన ఒక వాణిజ్య ఒప్పందం ప్రకారం, ఇరు దేశాలూ వాణిజ్యం చేయడానికి "అత్యంత అనుకూలమైన దేశము" (MFN – Most Favoured Nation) లుగా గుర్తింపును పొందాయి. 1992 వరకు ఈ రెండు దేశాలు ద్వైపాక్షిక వాణిజ్యంలో సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్నాయి.

చైనా వస్తువుల ఎగుమతికి 7వ అనుకూల దేశము ఇండియా. చైనాకు వస్తువులను ఎగుమతి చేయు దేశాల్లో భారతదేశం 27వ స్థానం పొందియున్నది. భారతదేశము చైనాకు ఎగుమతి చేయు ప్రధాన వస్తువులు వజ్రాలు, నూలు, ఇనుప ఖనిజం, రాగి మరియు సేంద్రియ రసాయనాలు. చైనా భారతదేశానికి చేయు ప్రధాన ఎగుమతులు ఎలక్ట్రికల్ యంత్రాలు, విద్యుత్పరికరాలు, ఎరువులు, చైనీయుల క్రిమినాశకాలు మరియు చైనీయుల సేంద్రియ రసాయనాలు. భారతదేశములో చైనా దేశపు సంచిత పెట్టుబడి 2017 మార్చి నాటికి 4.91 బిలియన్ల అమెరికన్ డాలర్లు. చైనాలో భారతదేశం యొక్క సంచిత పెట్టుబడుల విలువ 2017 మార్చి నాటికి 705 మిలియన్ల అమెరికన్ డాలర్లు.

కృత్యము



12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 227 11-03-2023 13:09:12

మార్గదర్శక చర్చ: ఉపాధ్యాయుడు తరగతిని రెండు సమూహాలుగా వర్గీకరించాలి. వారు 'ద హిందు' వార్తాపత్రిక (The Hindu) – ప్రతిని (27-1-2018 – ద హిందూ ఎక్స్‌ప్లెయినర్) మరియు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వార్తాపత్రిక (Indian Express) – ప్రతిని (28-08-2018 డోక్లాం వివాదానికి సంవత్సరం తర్వాత) చదవమని చెప్పాలి. విద్యార్థులు పై రెండు పత్రికల్లోని నిర్ధిష్ట అంశాలను చదివిన తర్వాత, ఉపాధ్యాయుడు క్రింది ప్రశ్నలను సంధించాలి.

1. **డోక్లాం వివాదం దేనికి సంబంధించినది?**
2. **ఈ సమస్య ఎలా ప్రారంభమైంది?**
3. **ఇది ఒక సమస్యగా ఎందుకు మారెను?**
4. **భూటాన్ చైనాతో ఈ సమస్యను నివేదించునా?**
5. **ఎప్పుడు, ఎందుకు ఈ వివాదం ప్రారంభమైంది?**
6. **ఈ విషయంలో భారతదేశం యొక్క అభిప్రాయమెట్టిది?**
7. **డోక్లాం వివాద పరిష్కారము కొరకు ఇండియా, చైనాల మధ్య చర్చలు ఎప్పుడు ప్రారంభమయ్యాయి?**
8. **ఈ చర్చలందు భారతదేశం యొక్క వాదన ఏమిటి?**
9. **చొరబాటు ఎలా సాధ్యపడింది?**
10. **ఇంతకు ముందు కాలంలో చైనా డోక్లాంలోకి చొరబడిందా?**

అంతర్జాతీయ సమస్యలపై సహకారం

అంతర్జాతీయ స్థాయిలో వనరుల పరంగా ఇండియా, చైనాలు పరస్పర పోటీదారులు. ఈ రెండు ఆసియా దేశాల్లో విదేశీ పెట్టుబడుల వలన ఆర్థిక అవసరాలు పెంపొందుతున్నాయి. పోటీతత్వం ఉన్నప్పటికీ పరస్పర ప్రయోజనాలకు సంబంధించి ఈ రెండు దేశాలు సంయుక్తంగా పనిచేయుచున్నవి. ఈ రెండు దేశాలు బహుళ-ధ్రువ ప్రపంచ క్రమమునకు మద్ధతును అందించుచుండిననూ, తమ దేశాల్లో విదేశీ విధాన శక్తుల జోక్యాన్ని నిర్ద్వందంగా అడ్డుకొంటున్నాయి. ఇందులో ప్రధానమైంది అమెరికా. దీనితోపాటు ఇండియా, చైనా దేశాలు శీతోష్ణస్థితి మార్పులు, వాణిజ్య చర్చలు, విద్యుచ్ఛక్తి, రక్షణ, ప్రపంచ ఆర్థిక సమస్యలు వంటి అంశాల్లో కార్యాచరణను పంచుకొంటున్నాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) మరియు ప్రపంచ వాణిజ్య సమావేశాల్లో పాల్గొనడం ద్వారా, అభివృద్ధి చెందిన, అత్యంత ప్రగతిశీల దేశాలతో వాణిజ్య సంబంధాలను మరింత పటిష్టం చేసుకొనుటలో ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయి.

ఇలాంటి పెద్దన్నల పాత్ర పోషణ చేయుటతోపాటు, ఇండియా, చైనా దేశాలు కొన్ని అంతర్జాతీయ సంస్థలకు భాగస్వాములుగా వ్యవహరిస్తున్నాయి. అవి: బ్రిక్స్ (BRICS), ఆసియాన్ (ASEAN), EAS (తూర్పు ఆసియా సదస్సు), SCO (షాంగై సహకార సంస్థ) మొదలగునవి.

10.5 ఇండియా – శ్రీలంక సంబంధాలు:



ఇండియా 1947వ సం॥, శ్రీలంక 1948వ సం॥ స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్నాయి. ఇలాంటి సన్నిహిత సంబంధాలు ఉండిననూ, శ్రీలంక చేపట్టే ప్రతీ స్వదేశీ అభివృద్ధి పథకమూ ఉభయదేశాల సంబంధాలపై ప్రతికూల ప్రభావాన్ని కలుగజేస్తున్నవి. ఈ ప్రతికూల భావనకు ప్రధాన కారణం తమిళులు మరియు సింహళీయుల మధ్య రగులుతున్న జాతీయతా సంక్షోభం మరియు ఈ సమస్యపై భారత ప్రభుత్వం యొక్క ప్రతిస్పందన. రక్షణ ప్రయోజనాలు దక్షిణ భారతదేశములోని తమిళుల స్వజాతీయ భావనలు మరియు ఉత్తర శ్రీలంక,

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 228 11-03-2023 13:09:12

తూర్పు శ్రీలంకలోని తమిళుల స్వజాతీయ భావన అనెడి రెండు ప్రధాన కారకాలు ఇండియా–శ్రీలంక సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి.

స్వజాతి సంయోజనం (Ethnic Composition)

1921వ సం॥ జనాభా లెక్క ప్రకారం, శ్రీలంకలో (సిలోన్ అని కూడా పిలుస్తారు) దాదాపు 10 ప్రధాన తెగలున్నాయి. ఇందులో మూడు తెగలు పలు భారీ సమూహాలుగా (ఉప తెగలుగా) విభజింపబడి ఉన్నాయి. పైన పేర్కొన్న వాటిలో ప్రధానమైన మూడు తెగలు: 1. స్వదేశీ మరియు కాండ్యన్ సింహళీయులు 2. సిలోన్ మరియు భారతీయ తమిళులు 3. సిలోన్ మరియు భారతీయ మూర్ జాతీయులు. గుర్తింపు పొందిన ఇతర నాలుగు జాతులు బర్గర్స్, యురేషియన్స్, మలాయిస్ మరియు వెడ్డాస్.

జనాభాలో నాల్గింట మూడొంతులు ఉన్న సింహళీయులు బౌద్ధ మతస్థులు. వీరి భాష 'సింహళం'.

శ్రీలంకలో నివసిస్తున్న భారతీయ తమిళులు అత్యధిక శాతం హిందువులు. తమిళ మూలాలకు చెందిన ముస్లింలు తమిళం మరియు సింహళ భాషలను మాట్లాడుతారు.

ఇండియా – శ్రీలంక సంబంధాల్లోని ప్రధాన సమస్యలు:

శ్రీలంక–ఇండియా సంబంధాలలో మొట్టమొదటి ప్రధాన సమస్య సిలోన్ పౌరసత్వ చట్టం–1948తో ప్రారంభమైంది. దీని వలన శ్రీలంకలోనే స్థిరపడిన తమిళులు (మలాయ్ తమిళగర్) పౌరసత్వం లేకుండా బాధపడిరి.

శ్రీలంకలో రూపొందిన జాత్యహంకార వివాదం ఇండియా–శ్రీలంక సంబంధాలపై పెను ప్రభావాన్ని చూపింది. దక్షిణ భారతదేశ తమిళ జాలర్లపై శ్రీలంక ప్రభుత్వం చేపడుతున్న దురాగతాలు ఒకవైపు జరుగగా, మరోవైపు శ్రీలంకలోని తమిళ ప్రాంతాల్లో భారతదేశ సాయంతో మౌళిక సదుపాయాల కల్పన ద్వారా ఇండియా–శ్రీలంక సంబంధాలను సమతుల్యం గావించెడి కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మరోవైపు పాశ్చాత్య దేశాలు మరియు చైనా యొక్క సైద్ధాంతిక ఒత్తిడి కూడా దీనికి కారణం. భారతీయ తీర ప్రాంత రక్షణ మరియు హిందూమహాసముద్ర ప్రాంతంలో కార్యకలాపాలు వంటి అంశాలు శ్రీలంకకు శరాఘాతంగా రూపొందాయి. బాహ్య శక్తుల వలన రక్షణ మరియు సైనిక ప్రభావాలు రూపొందించుచున్నవి. నాల్గవ తమిళ ఈలం యుద్ధానంతరం, ఇండియా శ్రీలంక సంబంధాలు మరింత నిర్మాణాత్మకంగా రూపొందాయి. సమీప కాలంగా ఈ ఉభయదేశాల ద్వైపాక్షిక వాణిజ్యం పలురెట్లు అధికరించెను. అయిననూ ఈ రెండు దేశాలూ చర్చించి పరిష్కరించుకోవాల్సిన కొన్ని సమస్యలు ఉన్నాయి.

శ్రీలంక శరణార్థులు మాతృదేశానికి తిరిగివెళ్ళు సమస్య అలాగే కొనసాగుతోంది. శరణార్థులు తిరిగి వచ్చిన పక్షంలో శ్రీలంక రాజకీయ పరిస్థితులు అనుకూలంగా ఉండవు. భారతీయ మత్స్యకారులపై శ్రీలంక సైన్యం దాడిచేయడం నిత్యకృత్య సమస్యగా ఉన్నది. ఈ సమస్యను పరిష్కరించుటకు సముద్రపు లోతుల్లో చేపల వేట, కచ్చదీవిని కౌలుకు ఇచ్చుట, ఇండియా–శ్రీలంక మత్స్యకారులు రోజు మారి మరో రోజు చేపలు పట్టుట వంటి ప్రత్యామ్నాయ మార్గాలు సూచింపబడినవి. కానీ, నేటికీ ఈ పరిష్కారాలేవీ అమలుకు నోచుకోలేదు.

శ్రీలంక తమిళ శరణార్థుల వివాదం

1948వ సం॥ శ్రీలంక స్వాతంత్ర్యం పొందిన వెంటనే, వివాదస్పదమైన "సిలోన్ పౌరసత్వ చట్టము"ను అమలుచేసెను. దీని వలన దక్షిణ భారతదేశ మూలాలు కలిగిన శ్రీలంక తమిళులకు పౌరసత్వము ప్రశ్నార్థకం అయ్యెను. వీరి పూర్వీకులు 19 మరియు 20వ శతాబ్దాల్లో భారతదేశం నుండి శ్రీలంకకు వలస వచ్చి యుండిరి. ఈ చట్టం వలన 7,00,000 మంది (శ్రీలంక దేశపు జనాభాలో 11% మంది) శ్రీలంక తమిళులకు పౌరసత్వం నిరాకరింపబడిరి. తద్వారా వారు జాతీయతను కోల్పోయి నిరాశ్రయులైరి. 1964వ సం॥ శ్రీలంక అధ్యక్షురాలు శ్రీమతి. బండార నాయకే మరియు భారత ప్రధానమంత్రి లాల్ బహదూర్‌శాస్త్రిల మధ్య ఒక అవగాహనా ఒప్పందం సంతకమైంది. దీని

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 229 11-03-2023 13:09:12

ప్రకారం, తర్వాతి 30 సంవత్సరాలలో 3,00,000 మంది శ్రీలంక తమిళ శరణార్థులను విడతల వారీగా మాతృదేశానికి తిరిగి రప్పించుకోవలెను. అయితే, 2003 నాటికి కూడా ఇది పూర్తిగా సాధ్యపడలేదు. 2003లో శ్రీలంక ప్రభుత్వానికి, తమిళులకు మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ముగియగా, అప్పటికి దేశ జనాభాలో 5 శాతం మాత్రమే ఉన్న తమిళులకు శ్రీలంక ప్రభుత్వం పౌరసత్వం ప్రకటించింది. భారతదేశానికి తిరిగి వచ్చిన శ్రీలంక తమిళ శరణార్థులకు భారత పౌరసత్వం అందిన పిదప, ప్రాంతీయ పౌరసత్వం కల్పించబడును.

తమిళనాడు రాష్ట్రంలో 107 శిబిరాల్లో తలదాచుకుంటున్న 62,000 మంది శ్రీలంక శరణార్థుల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పునరావాస చర్యలు చేపట్టాయి. దీనితో పాటు సమీపకాలంలో శ్రీలంక శరణార్థులైన యువతీ యువకులు వృత్తి విద్యను (ప్రధానంగా ఇంజినీరింగ్) అభ్యసించడానికి తమిళనాడు ప్రభుత్వం అవకాశాలను కల్పించింది. దీని వలన రాష్ట్ర శిబిరాల్లో నివసించని 36,800 మంది శరణార్థులు లబ్ధిని పొందియున్నారు.

యుద్ధ పూర్వ స్థితిలో మార్పు (Change in status quo)

ప్రస్తుతము ఇండియా–శ్రీలంక దేశాలకు ప్రాధాన్యమైన విషయం శరణార్థులను మరలా వారి స్వదేశానికే పంపించడం. శ్రీలంక శరణార్థులు భారతదేశమునందలి తమిళనాడునందు అత్యధికంగా ఆశ్రయం పొందియున్నారు. శరణార్థుల సమస్యపై ఉభయ దేశాలూ చొరవ చూపాలి. శాశ్వత పరిష్కారాన్ని పొందాలి. తద్వారా భారతదేశం యొక్క దీర్ఘకాలిక సమస్య సమిసిపోవును; జాతి సమన్వయంలో శ్రీలంకది ఒక ముందడుగు కాగలదు. శ్రీలంక శరణార్థుల ప్రతినిధులైన తమిళనాడు ప్రభుత్వం మరియు శ్రీలంక ఉత్తర మాగాణ మండలితో ఇండియా–శ్రీలంక ప్రభుత్వాలు చర్చించి, శ్రీలంక శరణార్థులు స్వచ్ఛందంగా స్వదేశానికి మరలడానికి తగిన సమగ్ర కార్యాచరణతో ముందుకు రావలెను.

ఒకవేళ శరణార్థులు ఎవరైనా స్వదేశానికి తిరిగి వెళ్ళుటకు ఇష్టపడకపోతే, అలాంటి వారికి భారత ప్రభుత్వం భారతీయ పౌరసత్వాన్ని కల్పించాలి. దీనిని పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చిన శరణార్థులకు కూడా వర్తింపజేయాలి. బాహ్యశక్తులు, సాంఘిక విరోధ శక్తులు ప్రవేశించకుండా కట్టుదిట్టం గావించడం, తమిళనాడులోని ప్రధాన శరణార్థ శిబిరాల మూసివేత ద్వారా దీనిని సాధించవచ్చును. ఇలాంటి ప్రక్రియ అమలు జరిగిన సందర్భంలో శ్రీలంకలోని దీర్ఘకాలిక అంతర్యుద్ధం ముగింపు పొందగలదు.

కచ్చదీవు (కచ్చ దీవి) (Katchatheevu)

నిజానికి కచ్చదీవు రామనాథపురం రాజులుకు చెందిన భూభాగం. ఇది తమదంటూ తెలిపే ఎలాంటి పటమునూ శ్రీలంక ముద్రించలేదు. అయితే, ఉనికి ఆధారంగా వ్యూహాత్మకంగా కచ్చదీవు తమదేనంటూ శ్రీలంక చెప్తోంది. ఈ విషయాన్ని గురించి ఇండియా–శ్రీలంక నాయకులు కొన్ని సార్లు చర్చించారు. అయితే, 1974లో శ్రీలంకకు కచ్చదీవు ఇవ్వబడిందనెడి ఒప్పందముపై అప్పటి బారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సంతకం చేసిరి. ఇండియా, శ్రీలంకకు మధ్య మన్నార్ సింధుశాఖలో అమరియున్న 285 ఎకరాల మానవ నివాసంలేని భూభాగమే 'కచ్చదీవు'. ఇక్కడ ఒక క్రైస్తవ ఆలయం ఉండడం వలన, ఈ స్థలాన్ని పవిత్ర భూమిగా శ్రీలంక ప్రకటించెను. ఈ క్రైస్తవ ఆలయం ఉభయ దేశాల యాత్రికులను ఆకర్షిస్తుంది. 1974లో రూపొందిన ఒప్పందం భారతీయ మత్స్యకారులు తమ చేప వలలను అరబెట్టుకోవడానికి అనుమతించింది. అయితే, 1976లో UNCLOS ఆధ్వర్యంలో అంతర్జాతీయ సముద్ర సరిహద్దు రేఖ (IMBL) నిర్ణయింపబడింది. దీని వలన 1974 ఒప్పందం రద్దు కావడంతో, భారతీయ మత్స్యకారులు పొంది యుండిన పూర్వ హక్కులను (ఎండబెట్టుట, మత ప్రార్థనలు చేయుట) కోల్పోయిరి. అప్పటి నుండి భారతీయ మత్స్యకారులు శ్రీలంక నావికాదళం నుండి పలు ఇబ్బందులను, సమస్యలను ఎదుర్కొంటున్నారు.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 230 11-03-2023 13:09:12



నెహ్రూ - కొత్తెవాలా ఒడంబడిక (1954)



1954 జనవరి 18న భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మరియు శ్రీలంక ప్రధాని జాన్ కొత్తెవాలా మధ్య ఏర్పడిన ఒప్పందానికి 'నెహ్రూ–కొత్తెవాలా ఒప్పందం' అని పేరు. ఇది సిలోన్‌లో నివసించెడి ప్రవాస భారతీయుల పరిస్థితి మరియు భవిష్యత్తుకు సంబంధించిన ఒప్పందం. ఆంగ్లేయుల కాలంలో మద్రాసు సంస్థానం నుండి తేయాకు, కాఫీ మరియు కొబ్బరి తోటల్లో పనిచేయడానికి వీరి పూర్వీకులు ఆంగ్లేయులచే సిలోన్‌కు తరలింపబడిరి.

ఈ ఒప్పందం ప్రకారం, సిలోన్‌లో నివసిస్తున్న ప్రవాస భారతీయులను తిరిగి రప్పించుకోవడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది. అయితే, స్వచ్ఛందంగా మాతృదేశానికి తిరిగి రావడాన్ని జవహర్‌లాల్ నెహ్రూ మాత్రమే మద్దతు పలికాడు. అయితే, శ్రీలంక పౌరసత్వం నిరాకరింపబడిన ప్రవాస భారతీయులందరికీ భారతీయ పౌరసత్వం కల్పించాలనెడి శ్రీలంక కోరికను భారత ప్రభుత్వం నిర్ద్వందంగా తోసిపుచ్చింది.

మత్స్యకారుల సమస్య (Fishermen Issue)

- మత్స్యకార సంయుక్త కార్యాచరణ బృందం (JWGF) దత్తాంశాల ప్రకారం, 2019వ సం॥ శ్రీలంక ఉత్తర మాగాణ ప్రాంత పరిధిలో తమిళనాడుకు చెందిన 111 మత్స్యకార పడవలు మరియు 51 మంది మత్స్యకారులు చెరపట్టబడెను.
- కచ్చదీవు ఒప్పందాన్ని అతిక్రమించడం, ఆర్థిక మరియు పర్యావరణ హాని కలిగించడమే కారణాలుగా చెప్పబడెను.

శాస్త్రి - సిరిమావో ఒడంబడిక - 1964



1964లో శ్రీమతి సిరిమావో బండారునాయకే భారతదేశాన్ని సందర్శించి, పలు చర్చలను జరిపిన అనంతరం, లాల్ బహదూర్‌శాస్త్రి మరియు సిరిమావో బండారునాయకేల మధ్య ఒక ఒప్పందం సంతకం చేయబడింది. ఈ ఒప్పందంలోని ముఖ్యాంశాలు:

- 9,75,000 మంది పౌర హక్కులేని ప్రజల (శరణార్థులు) సమస్య క్రింద పేర్కొన్న సూత్రాల ఆధారంగా పరిష్కరించబడును.
- 3 లక్షల మందికి శ్రీలంక పౌరసత్వం లభించును.
- 5,25,000 మందికి భారతీయ పౌరసత్వం లభించును. వీరు 15 సం॥ లోగా భారతదేశానికి తరలి వెళ్ళాలి.
- మిగిలిన 1,50,000 మంది భవితవ్యం గురించి తర్వాత నిర్ణయింపబడును.

- సముద్ర జలాల్లో కొన్ని రోజుల వరకు చేపలు పట్టగల సమర్థత, సౌలభ్యం ఉండడం చేత, భారతీయ మత్స్యకారులు బంగాళాఖాతము నుండి తీరప్రాంతాల వైపు మళ్ళడం లేదు.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 231 11-03-2023 13:09:12

- భారతీయ సముద్ర జలాల్లో తీవ్రంగా చేపలు పట్టుట ఫలితంగా చేపలు ఆశించినంతగా లభించకపోవడంచేత, భారతీయ మత్స్యకారులు శ్రీలంక జలాల్లోకి ప్రవేశిస్తున్నారు.
- 2016 నవంబరులో సంయుక్త కార్యాచరణ బృందం ఏర్పాటు కొరకు ఉభయ దేశాల మంత్రుల స్థాయి చర్చలు ఏర్పాటు చేయాలని నిర్ణయింపబడెను. అయితే, మరో మూడేండ్లు కాల వ్యవధి కావాలని కోరిన భారతదేశ కోరికను శ్రీలంక నిరాకరించింది. కాబట్టి, ఉపరితల మత్స్య వేట పద్ధతిని విడనాడి, స్థిరమైన సమర్ధవంతమైన అంతరజలాల మత్స్య వేట పద్ధతిని అవలంభించాలని ప్రభుత్వం సూచించెను.

రాజీవ్ - జయవర్ధనే ఒప్పందం (ఇండో-శ్రీలంక ఒడంబడిక) 1987



భారత ప్రధాని రాజీవ్‌గాంధీ మరియు శ్రీలంక అధ్యక్షుడు జె.ఆర్.జయవర్ధనేల మధ్య జాతీయతా సమస్యను పరిష్కరించుటకై దౌత్య ఒప్పందం కుదిరెను.

- శ్రీలంకలో స్వయం ప్రతిపత్తి కలిగిన ఉత్తర మరియు తూర్పు మాగాణములను (తమిళులు అధికంగా నివసించే ప్రాంతాలు) ఏర్పాటు చేయాలి.
- భారతీయ పరిశీలకుల ఆధ్వర్యంలో 1987 డిసెంబరు 31లోగా నిర్ణీత మాగాణాల్లో ఎన్నికలు నిర్వహించాలి.
- ఉత్తర మరియు తూర్పు మాగాణాల్లోని అత్యవసర పరిస్థితిని (ఎమర్జెన్సీ) రద్దు చేయాలి.
- శ్రీలంక అధికార భాషలుగా తమిళం, సింహళం మరియు ఇంగ్లీషు భాషలు ప్రకటించాలి.
- IPKF శాంతి బలగాలను వెనుకకు పంపాలి. శ్రీలంక సైన్యం మరియు తమిళ మిలిటెంట్ల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని రూపొందించాలి.

ఈ ఒప్పందాన్ని శ్రీలంక దేశస్థులు తీవ్రంగా వ్యతిరేకించిరి. ఫలితంగా గౌరవ అతిధియైన రాజీవ్‌గాంధీపై కొలంబో విమానాశ్రయంలో దాడి జరిగింది.

శ్రీలంక తమిళుల కొరకు భారతదేశ పునరావాస చర్యలు (India's rehabilitation measures for Sri Lankan Tamils)

2010 జూన్‌లో శ్రీలంక అధ్యక్షుడు మహిందా రాజపక్సే భారతదేశాన్ని అధికారికంగా సందర్శించిన సమయంలో, భారత ప్రభుత్వం శ్రీలంక ఉత్తర మరియు తూర్పు మాగాణాల్లో 50,000 ఇళ్ళను నిర్మించి ఇచ్చునని అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ మాట ఇచ్చెను. భారత అభివృద్ధి పథకంలో (USD) భాగంగా పునరావాసం మరియు పునరుద్ధరణ కొరకు ఉద్దేశించిన ఈ గృహ నిర్మాణ పథకంలో తొలుత 43,000 ఇళ్ళు నిర్మింపబడి, 2018 నాటికి 47,000 ఇళ్ళ నిర్మాణం పూర్తయ్యాయి. దీని కొరకు భారతదేశం అత్యధికంగా 350 మిలియన్ అమెరికన్ డాలర్ల నిధిని కేటాయించింది. ప్రచ్ఛన్న యుద్ధానికి తర్వాత ఇండియాకు అత్యంత సమీపంలో నున్న వాయువ్య శ్రీలంకకు చెందిన తలైమన్నార్ నగరమునందు భారత ప్రధాని రైలు సేవను జెండా ఊపి ప్రారంభించారు. ఇది మిగిలిన ఉత్తర మాగాణమంతటకీ అనుసంధాన రైలుమార్గము. శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేనతో కూడి భారత ప్రధాని నరేంద్ర మోడీ తలైమన్నార్ 1650 వంతెన రైల్వే నిలయానికి పునాది వేసిరి.

265 కి.మీ పొడవు కలిగిన ప్రతిష్ఠాత్మక ఉత్తర మాగాణం రైల్వే పునర్నిర్మాణం పథకంలో భాగంగా, 63 కి.మీ నూతన రైలు మార్గాన్ని భారత ప్రభుత్వ సంస్థయగు ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (IRCON) నిర్మించింది.

లాల్‌బహదూర్ శాస్త్రి హయాంలో ఉభయ దేశాల మధ్య ప్రవాస భారతీయ సమస్యపై ఒక ఒప్పందం కుదుర్చుకోబడింది.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 232 11-03-2023 13:09:13

ప్రవాస భారతీయుల్లో (శ్రీలంక శరణార్థులు) మూడింట రెండొంతుల మందికి భారతీయ పౌరసత్వం ఇవ్వడానికి భారతదేశం అంగీకరించింది. అయితే, స్థానిక తమిళుల (ఈలం తమిళులు) మరియు సింహళీయుల మధ్య రూపొందిన పౌర యుద్ధం వలన, భారీ సంఖ్యలో శ్రీలంక తమిళ శరణార్థులు భారతదేశంలోకి ఆశ్రయం కోరి వచ్చిరి.

భవిష్యత్ సహకారము

- భారతదేశము కచ్చదీవిని 'శాశ్వత కౌలు'కు తీసుకోవాలి లేదా చర్చలు జరపాలి.
- భారతీయ మత్స్యకారులు శ్రీలంక జలాల్లో నిర్దిష్ట ప్రదేశం (విస్తీర్ణం) వరకు, అదేవిధంగా శ్రీలంక మత్స్యకారులు భారతీయ జలాల్లో నిర్దిష్ట ప్రదేశం వరకు చేపల వేట కొనసాగించడానికి, అధికారికంగా అనుమతించాలి.
- భారతీయ జలాల్లో చేపల వేటను పెంపొందించేందుకు భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలి. తద్వారా మత్స్యకారుల ప్రాణాలను నిలబెట్టాలి.
- పాక్ అఖాతము నందు భారతీయ మత్స్యకారులు ఆధారపడుటను తగ్గించుట కొరకు, భారత ప్రభుత్వం ఒక సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయాలి.

పైన పేర్కొన్న ఉమ్మడి సమస్యలను పరిష్కరించుకొన్నచో, ప్రాంతీయ రాజకీయాల్లో ఇండియా– శ్రీలంక దేశాలు ప్రధాన శక్తులుగా ఎదగగలవు.

10.6 ఇండియా– నేపాల్ సంబంధాలు



ఇండియా, నేపాల్ దేశాలు భౌగోళికంగా అత్యంత సన్నిహిత దేశాలు. నేపాల్ యొక్క లోతట్టు ప్రాంతాలు గంగా మైదానంలోని ఒక భాగము. ఇది చైనా మరియు దక్షిణ ఆసియాల మధ్య వ్యాపించియున్న హిమాలయ పర్వతాలు మరియు పర్వత పాదాలకు కేంద్ర భాగముగా ఉంది. నేపాల్ మరియు ఇండియాలు తూర్పు, దక్షిణ మరియు పశ్చిమ దిశల్లోని సిక్కిం, పశ్చిమ బెంగాల్, బీహారు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖాండ్ మొదలగు ఐదు రాష్ట్రాలందు 1850కి.మీ సరిహద్దును కలిగి ఉన్నాయి. ప్రపంచంలోని ఏకైక హిందూ రాజ్యము నేపాల్. అయితే, నేపాల్ జనాభాలో 1/8వ వంతు జనాభా బౌద్ధులు. అతి తక్కువ సంఖ్యలో ముస్లింలు మరియు క్రైస్తవులు నివసిస్తున్నారు.

నేపాల్ ఒక సార్వభౌమదేశమనియూ, అదే సమయములో భారతదేశ రక్షణ వ్యవస్థలో ఒక భాగమనియూ నెహ్రూ అభిప్రాయపడేవారు. 1951లో టిబెట్‌పై చైనా ఆక్రమణ భారతదేశ రక్షణ ఛత్రములో నేపాల్ యొక్క ప్రాధాన్యతను స్పష్టం చేసింది. "నేపాల్ వలన హాని ఎన్నడూ లేదు. కానీ నేపాల్‌కు హాని భారత్‌కు కూడా హాని" అని భారత్ విశ్వసించేది. 1950 జూలై 31న ఇండియా మరియు నేపాల్ దేశాల మధ్య రూపొందిన "శాంతి మరియు మైత్రీ ఒప్పందం (Treaty of Peace and Friendship)" ఉభయ దేశాల అవగాహనకు ఒక ముందడుగు చర్య.

భారతదేశం నేపాల్‌తో సైనిక అవగాహన కలిగి ఉంది. శాంతి మరియు మైత్రీ ఒప్పందం జరిగినరోజే, ఉభయ దేశాలు వర్తకం మరియు వాణిజ్య ఒప్పందాన్ని కూడా (Treaty of Trade and Commerce) కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ఉభయదేశాల సన్నిహిత ఆర్థిక సంబంధాలకు ఒక కలికితురాయి వంటిది.

రాజకీయ సంబంధాలు

ఇండియా మరియు నేపాల్‌లు స్వాతంత్ర్యాన్ని పొందిన అనంతరం నేపాల్ రాజు మరియు రాణా మధ్య (నేపాల్ ప్రధానమంత్రి వారసుడు) ఏర్పడిన రాజకీయ పోరాటంలో పరిభ్రమించుచుండెను. 1950 చర్చల్లో ఒప్పందం ఏర్పడిన తర్వాత భారతదేశము "రాజకీయ వ్యవస్థను సరళీకృతం

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 233 11-03-2023 13:09:13

గావించడం ద్వారా, మరింత ప్రజాస్వామికంగా రూపొందించాలని, రాజకీయ హక్కులు మరియు రాజకీయ స్వాతంత్ర్యం కొరకు పోరాడుతున్న వర్గాన్ని కూడా కలుపుకోవాలని" నేపాల్ యొక్క రాణా పాలకులను కోరింది. అయితే, భారతదేశ విజ్ఞప్తిని రాణా పెడచెవిన పెట్టెను. తద్వారా న్యూఢిల్లీ ప్రభుత్వం నేపాల్ రాజకీయాల్లో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడానికి, ముందడుగు వేయడానికి కారణమయ్యెను.

నెహ్రూ అనంతరం భారతదేశం నేపాల్ సంబంధాలు నిశ్చలంగా(స్థిరంగా) ఉండినవి. నెహ్రూకు అనంతరం భారత ప్రధానులైన లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, వి.పి.సింగ్ మరియు చంద్రశేఖర్ మొదలగువారు కూడా నేపాల్ విషయంలో నెహ్రూను అనుసరించిరి. ఉభయ దేశాల మధ్య సంబంధాలు పటిష్టం చేయడానికి ఇరు దేశాల ప్రధానులూ అసంఖ్యాక పర్యటనలు చేపట్టిరి.


లాల్ బహదూర్ శాస్త్రి


ఇందిరాగాంధీ


రాజీవ్‌గాంధీ


వి.పి.సింగ్


చంద్రశేఖర్


నేపాల్ విప్లవము 2008

1990కి తర్వాత బహుళ పార్టీ వ్యవస్థ రూపొందే వరకు నేపాల్‌తో భారతదేశం రెండు స్తంభాల విధానాన్ని (Twin pillar policy) అనుసరించెను. రాజ్యాంగ సామ్రాట్టు మరియు బహుళ పార్టీ ప్రజాస్వామ్య సుస్థిరత్వం అనేది పైన పేర్కొనిన రెండు స్తంభాలగును. అయితే, రాచరిక విధాన మార్పులు మరియు మావోయిస్టు ప్రాబల్యం పెరుగుదల అనెడి రెండు కారణాల వలన ఎదురగు అడ్డంకులను అధిగమించడానికి భారత ప్రభుత్వం రెండు స్తంభాల విధానాన్ని అనుసరించాల్సి వచ్చెను.

మీకు తెలుసా?

దక్షిణ ఆసియాలో వలసాధిక్యత రూపొందని ఏకైక దేశం నేపాల్. దక్షిణాసియాలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన రెండు దేశాల మధ్య ఉన్న నేపాల్, ఆ దేశాల్లాగానే హిమాలయ ప్రాంతంలో ప్రత్యేకతను కలిగి ఉంది.

ఇండియా-నేపాల్ సంబంధాలలోని వర్తమాన సమస్యలు

సందర్భం (Context)

- నేపాల్ మరియు చైనా దేశాలు పరస్పర వాణిజ్యం మరియు రవాణా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.
- భారతదేశం చేపట్టిన 'బిమ్స్‌టెక్ (BIMSTEC) / సైనిక విన్యాసాల్లో (MILEX 2018) నేపాల్ పాల్గొనలేదు.

సంబంధాల నేపథ్యము

- భారతదేశము మరియు నేపాల్ దేశాలు పరస్పరం ప్రత్యేకమైన సన్నిహిత సంబంధాలను కలిగియున్నాయి. ఈ రెండు దేశాలు ఒకే సంస్కృతి, హిమాలయాలకు దక్షిణ వైపున భూభాగ ఉనికిని కలిగి ఉన్నాయి. భాషలు, మతాలు, వివాహ బంధాలు, పురాణగాథలందు ఉభయ దేశాలు అవినాభావ సంబంధాన్ని కలిగి ఉన్నాయి.
- ఉభయ దేశాల ప్రజల మధ్య కూడా ఇతర ఏ దేశంతోనూ లేనివిధంగా అన్యోన్య బంధం ఉంది.
- ఉభయ దేశాల గణతంత్ర ప్రభుత్వాలు మధ్య 1950 సం॥ నేపాల్ శాంతి మరియు మైత్రీ ఒప్పందం ద్వారా అధికారిక బంధం ప్రారంభమైంది. నేపాల్‌తో మన సంబంధాలకు శాంతి ఒప్పందం ఒక మైలురాయి వంటిది.

నేపాల్ వ్యూహాత్మక సంబంధాల ప్రాముఖ్యత

- నేపాల్ యొక్క భౌగోళిక ఉనికి అత్యంత ప్రత్యేకం. ఇది ఇండియా మరియు చైనా దేశాల మధ్య సహజ రక్షణ గోడ వలె అమరియున్నది.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 234 11-03-2023 13:09:14

❖ నేపాల్ నాల్గు వైపులా భూభాగముచే ఆవరింపబడి ఉన్నందున, అది విదేశీ సంబంధాలను నిర్వహించుటకు భారతదేశం మీదనే ఆధారపడాల్సి ఉంది.

మీకు తెలుసా?

2018, మే నెలలో భారత ప్రధాని నరేంద్రమోడీ గారు నేపాల్‌ను సందర్శించినపుడు, ఉభయ దేశాల సంబంధాల కొరకు '5T' అనెడి నూతన సూత్రమును ఆవిష్కరించెను. 5T అనునది వారసత్వం (Tradition), వాణిజ్యం (Trade), పర్యాటకం (Tourism), సాంకేతికత (Technology) మరియు రవాణా (Transport).

రాజకీయ సంబంధాలు

❖ నేపాల్ భారతదేశముతో ప్రత్యేకమైన చారిత్రిక బంధాన్ని కలిగి ఉంది.

❖ 1950వ సం॥ భారతదేశం నేపాల్‌తో 'శాంతి మరియు మైత్రీ ఒప్పందం' కుదుర్చుకొంది..

❖ ఉభయ దేశాల మధ్య సన్నిహిత సహకారానికి ఈ ఒప్పందం ప్రధానంగా ఉపకరిస్తోంది.

❖ భారతదేశము దక్షిణాసియాను తన ప్రాబల్యం యున్న మండలముగా భావిస్తున్నది.

సాంస్కృతిక సంబంధాలు:

❖ నేపాల్ మరియు భారతదేశ ప్రజలు పరస్పరం ఒకే సంస్కృతిని, దీర్ఘకాలిక చరిత్రను కలిగియున్నారు.

❖ ఉభయ దేశాల ప్రజలు పరస్పరం ఆధ్యాత్మిక యాత్రల కొరకు ఒకరి దేశాన్ని మరొకరు సందర్శించెదరు. నేపాల్ నందలి ప్రధాన పుణ్యక్షేత్రాలు పశుపతి మరియు జనక్‌పూర్. అదేవిధంగా భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు వారణాసి మరియు చార్‌ధామ్స్. (బద్రీనాథ్(ఉ), రామేశ్వరం (ద), పూరిజగన్నాథ్ (తూ), ద్వారక (ప)).

❖ బౌద్ధమత పునాదులు రెండు దేశాల్లోనూ ఉన్నాయి. అవి: నేపాల్‌లో లుంబినీ వనం; ఇండియాలో కుశీనగర్, గయ, సారనాథ్.

❖ ఇండియా–నేపాల్‌ల బంధం "ఆహారం–కుటుంబ నేపథ్య బంధం" (రోటీ–బేటీ కా రిస్తా) అనబడుచున్నది.

ఇండియా–నేపాల్ దేశాల శాంతి మరియు మైత్రీ ఒప్పందం–1950

దక్షిణాసియాలో రెండు ఇరుగుపొరుగు దేశాలైన ఇండియా మరియు నేపాల్‌ల మధ్య వ్యూహాత్మక సంబంధాలను పెంపొందించుకొనుట కొరకు, ఉభయ దేశాలూ కుదుర్చుకొనిన ద్వైపాక్షిక ఒప్పందమే ఇండియా–నేపాల్ శాంతి మరియు మైత్రీ ఒప్పందం 1950. 1950, జూలై 31న నేపాల్ రాజధాని ఖాట్మండులో నేపాల్ ప్రధాని సంషేర్ జంగ్ బహదూర్ రాణా మరియు నేపాల్‌లో భారతీయ దౌత్యాధికారి చంద్రేశ్వర్ నారాయణ్‌లు ఈ ఒప్పందంపై సంతకం చేసిరి. ఉభయ దేశాల మధ్య ప్రజలు మరియు సరకుల స్వేచ్ఛా రవాణా (స్వేచ్ఛా వాణిజ్యం) మరియు సైనిక, విదేశాంగ వ్యవహారాల్లో పరస్పర సహకారం మరియు సన్నిహిత సంబంధాల బలోపేతమునకు ఈ ఒప్పందం దారి చూపింది.

సహకార రంగాలు (Areas of Cooperation)

1. వాణిజ్యం మరియు ఆర్థికాంశములు (Trade and Economic)

❖ నేపాల్ ఇతర దేశాలతో పలు వాణిజ్య సంబంధాలను ఏర్పరచుకొన్నప్పటికీ, భారతదేశమే నేపాల్ యొక్క అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగాను, అత్యధిక విదేశీ పెట్టుబడులకు ప్రధాన వనరుగాను ఉన్నది.

2. నేపాల్‌లో భారతదేశ పెట్టుబడులు (Indian Investment in Nepal)

❖ నేపాల్‌నందు మొత్తం విదేశీ పెట్టుబడులలో 40% పెట్టుబడులతో భారతదేశ వాణిజ్య సంస్థలు ప్రథమ స్థానం వహిస్తున్నాయి.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 235 11-03-2023 13:09:14

3. నీటి వనరులు మరియు విద్యుచ్ఛక్తి సహకారం (Water Resources and energy cooperation)

- 2008లో జరిగిన ద్వైపాక్షిక చర్చల ఫలితంగా నీటి వనరులు మరియు జల విద్యుత్తు సహకారంలో భాగంగా మూడంచెల కార్యాచరణ ప్రక్రియ అమలుచేయబడెను.
- అధిక వేగంతో ప్రవహించెడి నదులను కలిగియున్నందున జల విద్యుదుత్పాదనకు నేపాల్ స్వర్గధామంగా ఉంది. నేపాల్ 700 మెగావాట్ల జల విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నది. నిజానికి నేపాల్ 80,000 మెగావాట్ల జల విద్యుత్పత్తి సామర్థ్యం కలిగియుంది.
- ఇటీవలే 900 మెగావాట్ల అరుణ్ – III జల విద్యుత్ ప్రాజక్టు ప్రారంభించబడెను.
- "విద్యుచ్ఛక్తి వాణిజ్యం, సరిహద్దు సరఫరా, అంతర అనుసంధానం మరియు విద్యుత్ కేంద్రాల సంధానము" అనెడి ఒప్పందం 2014వ సం॥ ఇండియా, నేపాల్‌ల మధ్య కుదిరింది.
- 2035 సం॥ వరకు ప్రణాళిక చేయబడిన దీర్ఘకాలిక విద్యుత్ అనుసంధాన ప్రక్రియలను నిర్వహించుట కొరకు ఉభయ దేశాల భాగస్వామ్యంతో 'సంయుక్త సాంకేతిక బృందం (JTT)' ఏర్పాటు చేయబడెను.

4. సైనిక సహకారం (Defense Cooperation)

- నేపాల్‌లోని అటవీ జిల్లాలందు భారత సైన్యానికి చెందిన గూర్ఖా రెజిమెంట్లకు పాక్షిక నియామకాలు చేయబడుతున్నాయి.
- 1950 నుండి ఇండియా–నేపాల్ ప్రభుత్వాలు, మిత్రదేశ సర్వ సైనాధ్యక్షుడు 'గౌరవ జనరల్' హోదాను పరస్పరం అందించుచున్నాయి.
- ద్వైపాక్షిక సైనిక సహకారం ద్వారా భారతదేశం నేపాల్ సైన్యానికి శిక్షణ, సామగ్రి అందజేత మరియు ఆధునీకరణకు తోడ్పడుతున్నది.
- భారతదేశమునందలి వివిధ సైనిక శిబిరాల యందు 250 నేపాలీ సైనికులకు శిక్షణ తరగతులు అందించబడుతున్నది.
- ఇటీవలే (2020) ఇండియా మరియు నేపాల్ సైన్యాలు ఉత్తరాఖండ్‌నందు సూర్యకిరణ్ XIII అనెడి సంయుక్త సైనిక విన్యాసాలను మే 30 నుండి జూన్ 12 వరకు నిర్వహించాయి.

5. మౌలిక సదుపాయాలు మరియు రవాణా సంధానం (Infrastructure and connectivity)

- ఇటీవలే రక్సాల్–ఖాట్మండు రైల్వే మార్గమునకు సంబంధించి ఉభయ దేశాలూ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఒక పోస్టల్ హైవే ప్రాజక్టు కూడా చేపట్టబడింది.
- ఉభయ దేశాలూ స్వదేశీ జలమార్గాల సంధానంపై దృష్టి నిలిపాయి.

6. పరస్పర ప్రజా సహకారం (People to People cooperation)

- ఇండియా మరియు నేపాల్ ప్రభుత్వాలు ఇరు దేశాల్లోని అత్యంత ప్రాధాన్య నగరాలను నిర్మించెడి విధంగా మూడు "సోదరి – నగరాలు" ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఖాట్మండు – వారణాసి; లుంబిని–బుద్ధగయ; జనక్‌పూర్–అయోధ్య అనునవి మూడు సోదరి నగరాలు.
- రామాయణానికి సంబంధించిన పౌరాణిక నగరాలగు జనక్‌పూర్ మరియు అయోధ్యల మధ్య ప్రత్యక్ష బస్సు సేవను అందించెడి స్వదేశ్ దర్శన్ పథకము ప్రారంభింపబడెను.
- ఇండియా, నేపాల్ దేశాలు హిందూ మరియు బౌద్ధ వారసత్వాన్ని కలిగియున్న దేశాలు. బుద్ధుని జన్మస్థలం 'లుంబిని' నేపాల్‌లో ఉంది. బుద్ధుడు జ్ఞానోదయం పొందిన "బుద్ధగయ" ఇండియాలో ఉంది. అదేవిధంగా హిందూ పుణ్యక్షేత్రాలు ఇరుదేశాల్లోనూ ఉన్నాయి.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 236 11-03-2023 13:09:14

కృత్యము



సౌజన్యం: ద హిందూ కార్టున్

నేపాల్ రాజు జ్ఞానేంద్ర భూస్వామ్య ఏకాధిపత్యం మరియు చక్రవర్తి పాలన ప్రజాస్వామ్య గణతంత్రముగా మారుటను ఎందుకు అంగీకరించలేదో రెండు కారణాలను తెల్పుము.

సవాళ్ళు (Challenges)

1. సరిహద్దు వివాదాలు (Border issues):

- సుస్తా మరియు కాలాపాణి (ఇండియా–చైనా–నేపాల్ దేశాల త్రిభువన కూడలి) అనెడి రెండు ప్రాంతాల భూభాగ హక్కు వివాదం.
- ఈ మూడు దేశాలు విదేశీ కార్యదర్శుల స్థాయి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాలని భావించాయి. అయితే, 2015వ సం॥ ఒక్కసారి మాత్రమే చర్చలు జరిపాయి.

2. అంతర్గత భద్రత (Internal Security)

- ఇండియా, నేపాల్ దేశాల మధ్య గల బహిరంగ సరిహద్దు వలన, అక్రమ వలసలు మరియు అక్రమ మానవ రవాణా జరుగుతున్నది.
- ఇండియా –నేపాల్ సరిహద్దు మావోయిస్టులు, తీవ్రవాదులు మరియు అక్రమ మాదక ద్రవ్యాల రవాణా చేయడానికి సురక్షిత నిలయముగా మారియున్నది.

3. వాణిజ్యము (Trade)

- సమీప కాలంలో భారతదేశము నేపాల్ నుండి దిగుమతులను తగ్గించి, అధిక ఎగుమతులను చేయడం వలన, నేపాల్ వాణిజ్యంలో తగ్గుదల ఏర్పడింది.
- భారతదేశానికి అనుకూలించెడి విధంగా ఇండో–నేపాల్ వాణిజ్యము కొనసాగుతున్నది.

4. శాంతి మరియు మైత్రీ ఒప్పందం (Peace and Friendship Treaty)

- ఇండియా–నేపాల్ శాంతి మరియు మైత్రీ ఒప్పందము–1950 అనునది సమానత్వం లేని ఒప్పందమని నేపాల్ రాజకీయ వర్గాలు విమర్శించాయి.
- ఇతర దేశాల నుండి సైనిక సామగ్రిని కొనాలనెడి పక్షంలో నేపాల్ భారతదేశానికి ముందస్తుగా తెలియజేయవలెను. ఈ షరతును మార్చాలని నేపాల్ కోరుతున్నది.
- ఇండియా, నేపాల్‌ల ద్వైపాక్షిక ఒప్పందాలన్నింటినీ పునఃసమీక్ష గావించి, నివేదించుట కొరకు "ఇండియా–నేపాల్ ఎమినెంట్ పర్సన్స్ గ్రూప్ (EPG)" ఏర్పరచబడెను.

5. చైనాతో నేపాల్ సాన్నిహిత్యం పెరుగుట (Nepal's growing proximity to China)

- నేపాల్ వ్యవహారాల్లో భారతదేశం యొక్క అపరిమిత జోక్యాన్ని తగ్గించుట కొరకు, మరో పొరుగు దేశమైన చైనాతో నేపాల్ దోస్తీని అధికరించెను. ఈ చర్యల వలన భారతదేశ భద్రతకు ముప్పు వాటిల్లగలదు.
- చైనా టిబెట్ నుండి నేపాల్‌లోకి ప్రవేశించెడి పలు రహదారులను నిర్మించుచున్నది. ఇవన్నియూ నేపాల్ నుండి తూర్పు–పడమరలుగా ప్రయాణించెడి రహదారులు.
- రాబోవు కొన్ని సంవత్సరాల్లో సరిహద్దు మీదుగా టిబెట్ రైల్వే మార్గాన్ని ఖాట్మండు వరకు పొడిగింపు చేయాలని ప్రణాళిక రచిస్తోంది.
- నేపాల్ గత సంవత్సరంలో చైనాతో "బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (BRI)" రూపకల్పన ఒప్పందాన్ని కుదుర్చుకొనెను.
- స్థానిక ఉద్వేగాలను రెచ్చగొట్టడం ద్వారా నేపాల్‌తో ఇండియా సంబంధాలను నీరుగార్చాలని, చైనా ప్రయత్నిస్తోంది. ఇందువలన నేపాల్‌తో చైనా సంబంధాలను మరింతగా పెంచుకొంటున్నది.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 237 11-03-2023 13:09:14

చుట్టూ భూభాగం ఆవరించియున్న నేపాల్ దేశం సమీపకాలంలోనే ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పరచుకొంది. అయితే, ఇది సాధ్యపడగలదా?



- నేపాల్, చైనాల మధ్య కుదిరిన ట్రాన్సిట్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ ఒప్పందం ప్రకారం నేపాలీ వ్యాపారులు నౌకాశ్రయాలను చేరుకోవడానికి రైలు మార్గం లేదా రోడ్డు మార్గాలను ఉపయోగించుకోవచ్చును.
- టిబెట్ నందలి జిగాట్సేకు రావడానికి, అక్కడ నుండి నేపాల్ వెళ్ళడానికి నేపాల్‌కు చెందిన సరకుల వాహనాలను (ట్రక్కులు, కంటెయినర్లు) అనుమతించెను.
- చైనా భూభాగము నుండి సరిహద్దులోకి గల ఆరు నిఘా కేంద్రాలను (చెక్ పాయింట్స్) నేపాల్ ఆమోదించింది.

రహదారి అడ్డంకులు

- నేపాల్ నుండి అతిసమీపంలోని చైనా నౌకాశ్రయానికి చేరుకోవడానికి 2,000 కి.మీ ప్రయాణించాల్సి రావడం ఒక ప్రధాన సమస్య.
- నేపాల్ నుండి అనుగుణమైన రహదారులు మరియు మౌలిక సదుపాయాలు లేకపోవడం వ్యాపారులకు పెద్ద సవాలుగా ఉంది.

వాణిజ్యం మరియు రవాణా ఒప్పందం (Transit and Transport deal)

- నేపాల్ మరియు చైనా దేశాలు "వాణిజ్యం మరియు రవాణా ఒప్పందం" షరతులను ఖరారు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం చైనాకు చెందిన నాలుగు క్రియాశీల ఓడరేవులను, మూడు శుష్క ఓడరేవులను సరకుల రవాణా కొరకు నేపాల్ ఉపయోగించుకోవచ్చును. తద్వారా నేపాల్ భారతదేశంపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చును.
- చైనా మరియు నేపాల్ దేశాల మధ్య రూపొందిన రహదారి మరియు రైలు మార్గ ప్రాజక్టుల ఒప్పందాల వలన, చైనా–ఇండియా సరిహద్దుల్లో చైనా బలమైన ప్రాజెక్టుల నిర్మాణానికి నడుం బిగించింది.

నేపాల్‌కు బదులు భారతదేశముతో చైనా ఎందుకు దోస్తీ చేయడం లేదు? (Why China cannot replace India vis-à-vis Nepal?)

- భారతదేశం భౌగోళికంగా బలంగా ఉంది. చైనీయుల రైలు మరియు నౌకాశ్రయ రవాణా భారత భూభాగములో చేపట్టడం అత్యంత కఠినం.
- అత్యంత సమీప చైనా ఓడరేవులు 3000కి.మీ దూరంలో ఉండగా; కలకత్తా, విశాఖపట్నం ఓడరేవులు ఇంకనూ సమీపంలో ఉండుట వలన, వాణిజ్యానికి అనుకూలంగా ఉన్నాయి.

10.7 ఇండియా – భూటాన్ సంబంధాలు (India – Bhutan Relations)



భూటాన్ భారతదేశంతో ప్రత్యేక అనుబంధాన్ని కలిగిన దేశము. చుట్టూ భూభాగముతో ఆవరించియున్న భూటాన్ దేశము ఉత్పత్తి మరియు ఆర్థిక మద్దతు కొరకు ఇండియాపై అధికంగా ఆధారపడియున్నది. భారతదేశం కూడా తనకు వీలైనంత మేరకు అన్ని రకాలుగా సాయపడుట వలన, ఉత్తమ స్నేహ సంబంధాలకు ఇండియా, భూటాన్‌లు నిదర్శనంగా ఉన్నాయి.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 238 11-03-2023 13:09:14



తండ్రి ఉజ్యేన్ వాంగ్‌చుక్‌తో భూటాన్ రాజు జిగ్మీ వాంగ్‌చుక్

సంఘటనల కాలరేఖ:

1. **పునక్షా ఒడంబడిక (1910):** భూటాన్ ఆంగ్లేయుల ఆధిపత్యంలోని ఇండియాలో సంరక్షిత రాజ్యంగా అవతరించింది. అనగా భూటాన్‌కు స్వదేశీ స్వయంప్రతిపత్తి ఉంటుంది. కానీ, విదేశీ స్వయంప్రతిపత్తి ఉండదు అని అర్థం.

2. **మైత్రి మరియు సహకార ఒప్పందం (1949):** 1949, ఆగష్టు 8న డార్జిలింగ్‌నందు ఇండియా–భూటాన్‌లు స్నేహం మరియు సహకార ఒప్పందం చేసుకొన్నాయి.

❖ ఇది 1910 సం॥ నాటి ఆంగ్లో–భూటానీస్ ఒప్పందానికి పొడిగింపు. దీని ప్రకారం హిమాలయాలు భారతదేశం యొక్క కాపలాదారు అగును.

❖ భూటాన్ యొక్క విదేశాంగ విధానంలో ఇండో–భూటాన్ స్నేహ ఒప్పందం ఒక మలుపురాయిగా పరిగణింపబడుతున్నది.

1968వ సం॥ థింపూలో భారతీయ ప్రతినిధి నియామకంతో, ఇండియా–భూటాన్‌ల మధ్య దౌత్య సంబంధాలు ప్రారంభమయ్యాయి. అంతకు ముందు భూటాన్‌తో భారతదేశ సంబంధాలను సిక్కింలోని భారతీయ ప్రతినిధి గమనించుచుండెను.

భారతదేశం యొక్క ప్రోద్బలంతో 1965వ సం॥ కొలంబో ప్రణాళికలో భూటాన్ సభ్యదేశం అయ్యింది. 1969వ సం॥ సార్వజనీక తపాలా సేవల్లో చేరిన భూటాన్‌కు భారతదేశం 1971లో సభ్యత్వాన్ని కల్పించింది. అలీనోద్యమ దేశాలతో (NAM) భూటాన్ సంబంధాలు నెరుపుటకు భారతదేశం యొక్క గట్టి ప్రయత్నాలే కారణము.

	భూటాన్ - 1949
అంతర్గత విషయాల్లో జోక్యం లేకుండుట	ఆర్టికల్ – 2: భారతదేశ మార్గదర్శకాల ప్రకారం విదేశాంగ విధానం రూపొందెను.
రక్షణ	ఆర్టికల్ – 6: భారతదేశానికి వ్యతిరేకంగా లేనంతవరకు ఆయుధాల దిగుమతి మరియు ఎగుమతులపై భూటాన్‌కు స్వేచ్ఛ కలదు.
విదేశీ సంబంధాలు	ఆర్టికల్ – 2

సవరించబడిన ఒప్పందం (2007) (Revised treaty (2007)

❖ భూటాన్ అభ్యర్థన మేరకు మైత్రి మరియు సహకార ఒప్పందాన్ని భారతదేశం సవరించింది.

❖ సవరణ ఒప్పందం ప్రకారం, ఇండియా–భూటాన్‌కు 'మార్గదర్శక భాగస్వామి పాత్ర నుండి "అత్యంత సన్నిహిత సమాన భాగస్వామి' పాత్రగా అవతరించెను.

❖ ఆయుధాల దిగుమతికి ఇండియా ఆమోదం కొరకు చాలాకాలం పాటు భూటాన్ వేచిచూడాల్సిన పనిలేదు.

❖ భూటాన్ ఇతర దేశాలతో సంబంధాలను కొనసాగించుటకు ఎలాంటి పరిమితులూ ఉండవు. అయితే, భారతదేశ భద్రతకు ముప్పు కల్పించెడి ఎలాంటి కార్యకలాపాలకూ భూటాన్ తన భూభాగాన్ని ఉపయోగింపకూడదు.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 239 11-03-2023 13:09:14

3. **ఇండియా–భూటాన్ వాణిజ్యం మరియు రవాణా ఒప్పందం (1972):** భారత భూభాగం మీదుగా భూటాన్ ఉత్పత్తులను ఎగుమతి చేయుటకు సుంక–రహిత అనుమతి.

❖ **జల విద్యుత్తు మరియు ప్రోటోకాల్ సహకార ఒప్పందం (2006):** దీని ప్రకారం భూటాన్ ప్రభుత్వం 10,000 మెగావాట్ల జల విద్యుదుత్పత్తి పథకానికి ఇండియా సహకారమందించును. అదే సమయములో మిగులు విద్యుత్తును 2020వ సం॥ వరకు భారతదేశం దిగుమతి చేసుకొనును.

సహకార రంగాలు

జల విద్యుత్తు సహకారం

❖ భారతదేశము 1416 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మూడు జల విద్యుత్తు ప్రాజెక్టులను (HEPs) భూటాన్‌లో నిర్మించెను.

❖ భూటాన్ యొక్క స్వదేశీ ఆదాయంలో 40 శాతం జల విద్యుత్తు ఎగుమతుల వలన లభిస్తోంది. ఇది భూటాన్ స్థూల దేశీయోత్పత్తిలో 25%.

❖ ప్రస్తుతం భూటాన్‌లో మూడు అంతర–ప్రభుత్వ (IG) నమూనాలు నిర్మాణంలో ఉన్నాయి.

రక్షణ సహకారం (Security Cooperation)

❖ తిరుగుబాటుదారులకు భీతిని కల్పించేలా ఉభయ దేశాలు కలిసి సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తున్నాయి. ఇందులో అత్యంత ప్రాముఖ్యత కలిగిన విన్యాసం 'ఉల్ఫా (ULFA) యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం)పై భూటాన్ సైన్యము చేపట్టినదగును.

దౌత్య సహకారం (Diplomatic Cooperation)

❖ ఉభయ దేశాల ఉన్నత ప్రభుత్వాధినేతలు, అధికారులు పరస్పరం మిత్రదేశాన్ని సందర్శించడం ఆనవాయితీగా వస్తోంది. ఉదాహరణ: 2014 ఎన్నికలలో గెలుపొందిన ప్రధానమంత్రి (నరేంద్రమోడీ) తన తొలి అధికారిక పర్యటన కోసం ఎంపిక చేసిన దేశం భూటాన్.

❖ మంచి దౌత్య సంబంధాల నిమిత్తం భారతదేశం విదేశాంగ అధికారులను భూటాన్‌కు పంపుతున్నది.

❖ దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంస్థ (SAARC) యొక్క వ్యవస్థాపక సభ్య దేశాల్లో భూటాన్ ఒకటి. బిమ్స్‌టెక్, వరల్డ్ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి, గ్రూప్ ఆఫ్ 77 మరియు ఇతర సంస్థలందు కూడా భూటాన్ సభ్యత్వాన్ని కలిగి ఉంది.

ఆర్థిక సహకారం (Economic Cooperation)

❖ భూటాన్ కరెన్సీ నుల్‌ట్రమ్ (Nu.) భారతీయ రూపాయితో (Rs.) సమాన విలువగా స్థిరీకరింపబడింది.



❖ భూటాన్‌తో దీర్ఘకాలిక వాణిజ్య భాగస్వామిగా ఉన్న ఏకైక దేశము ఇండియా.

❖ 2016వ సం॥ ఉభయ దేశాల మధ్య క్రొత్త వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఇది వాణిజ్య సంబంధిత ప్రమాణ పత్రీకరణను తగ్గించుట మరియు భూటాన్‌లో మరిన్ని వాణిజ్య కేంద్రాలను నెలకొల్పుటపై దృష్టిని సారించింది.

❖ మూడవ దేశాలతో (ఇతర దేశాలు) వాణిజ్యాన్ని నిర్వహించుట కొరకు భూటాన్‌కు ఇండియా పన్ను రహిత రవాణాను అనుమతించింది.

విద్య మరియు సాంస్కృతిక సహకారం (Educational and Cultural cooperation)

❖ భూటాన్‌కు చెందిన ఎందరో విద్యార్థులు భారతదేశంలోని విశ్వవిద్యాలయాల్లో స్వయం పోషకత్వం ప్రాతిపదికన పట్టభద్ర విద్యను అభ్యసించుచున్నారు.

❖ సంస్కృతి, విద్య మరియు పర్యావరణ పరిరక్షణలో ఉభయదేశాల ప్రజల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించడానికి అనుగుణంగా 2003వ సం॥ "ఇండియా–భూటాన్ ఫౌండేషన్"" ఏర్పరచబడింది.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 240 11-03-2023 13:09:15

స్థూల జాతీయ ఆనందం

మీకు తెలుసా?

భూటాన్ నాల్గవ రాజైన జిగ్మే సింగ్యే వాంగ్‌చుక్ 1972వ సం॥లో 'స్థూల జాతీయ ఆనందము' (GDH) అను భావనను వ్యక్తీకరించాడు. ఇది స్థూల జాతీయోత్పత్తి కంటే చాలా ముఖ్యమైన అంశమని అతడు స్పష్టీకరించాడు.

వివాదస్పద రంగాలు (Areas of Contentions)

- 2015వ సం॥ బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా మరియు నేపాల్ (BBIN) దేశాల మధ్య కుదిరిన మోటారు వాహనాల ఒప్పందాన్ని పర్యావరణ సమస్యను సాకుగా చూపి భూటాన్ దేశపు ఎగువ సభ నిలిపివేసింది.
- అసమానమైన అస్థిర వర్తక పురోభివృద్ధి భారతదేశానికి అనుకూలంగా ఉన్నది. భారతదేశపు వస్తుసేవల పన్ను (GST) వలన భూటాన్‌కు చేయు ఎగుమతులకు తక్కువ సుంకము, భూటాన్ నుండి దిగుమతి చేసుకొను వస్తువులకు అధిక సుంకం విధించబడుచున్నది. దీని వలన భూటాన్‌కు వాణిజ్య లోటు ఏర్పడుతున్నది.
- ఉత్పత్తి వ్యయం కంటే ఆదాయం తక్కువగా లభించుట వలన, ఇండియాకు ఎగుమతి చేయు వస్తువులపై ఎగుమతి సుంకాన్ని పెంచాలని భూటాన్ భావిస్తున్నది.
- భూటాన్ భూభాగం నుండి నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఫర్ బోడోల్యాండ్ (NDFB), ఉల్ఫా (ULFA) మరియు కంతాపూర్ లిబరేషన్ ఆర్గనైజేషన్ (KLO) యొక్క కార్యకలాపాలు ఎక్కువగుట వలన, ఈశాన్య భారతదేశ ప్రాంతంలో అంతర్గత భద్రత మరియు శాంతికి విఘాతం తలెత్తగల అవకాశాలున్నాయి.

డోక్లాం వివాదం (Doklam Issue)

ఇండియా, భూటాన్ మరియు చైనా దేశాల సరిహద్దు భూభాగాలు కలిసే స్థలంలో 100చ.కి.మీ విస్తీర్ణంలో వ్యాపించియున్న ఎడారి మరియు లోయ కలగలిసిన చైనాకు చెందిన ప్రాంతమే డోక్లాం లేదా డోంగోలాంగ్. దీని చుట్టూ టిబెట్ యొక్క చుంబిలోయ, భూటాన్ యొక్క హా లోయ మరియు సిక్కిం ఆవరించి ఉన్నాయి.

చైనా – భూటాన్ ప్రభుత్వాలు పలు విడతలు సమావేశమై చర్చలు జరిపిననూ డోక్లాం వివాదం పరిష్కరించబడలేదు. అయితే, 2017వ సం॥ ఆ వివాదస్పద ప్రాంతంలో రహదారి నిర్మించడానికి చైనా ప్రయత్నించినపుడు, భారతదేశం భూటాన్‌కు బాసటగా నిల్చి చైనా చర్యను వ్యతిరేకించెను. తత్ఫలితంగా చైనా–ఇండియాల మధ్య వివాదం రాజుకొనెను. ఈశాన్య భారతదేశ ప్రాంతాలను భారతదేశ ప్రధాన భూమితో అనుసంధానించెడి సిలిగురి కారిడార్ వ్యూహాత్మకంగా డోక్లాంకు సమీపంలోనే ఉన్నది. 'చికెన్స్ నెక్ (కోడిపిల్ల మెడ) అని పిలువబడే సిలిగురి కారిడార్ భారతదేశంలోకి చొరబాటు యోగ్య నిలయంగా ఉన్నది. ఇటీవలే చుంబిలోయలోకి అక్రమంగా ప్రవేశించిన చైనా సైనిక బలగాలకు తీవ్రమైన ఎదురుదెబ్బ తగిలింది. చుంబి లోయకు చుట్టూ ఇండియా మరియు భూటాన్‌ల సైనిక బలగాలు అనునిత్యం కాపలా కాస్తున్నాయి.



జల విద్యుత్తు ప్రాజెక్టుల వివాదం (Issue with Hydropower projects)

- భూటాన్ భారతదేశానికి అతి తక్కువ ధరకే విద్యుత్తును అందించుచున్నది.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 241 11-03-2023 13:09:15

- భూటాన్ నందలి ఉమ్మడి భాగస్వామ్యంలోని జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్వహణలో భారతదేశం అధిక భాగస్వామ్యాన్ని పొందడానికి ఆశిస్తోందని భూటాన్ సందేహించుచున్నది.
- భారతదేశ విద్యుత్ మంత్రిత్వశాఖ గుత్తాధిపత్య లక్ష్యంతో ఏర్పాటు చేసిన సరిహద్దు దాటిన విద్యుత్తు వాణిజ్యం (CBTE) భూటాన్ మార్కెట్‌ను శాసిస్తున్నది. భూటాన్‌లోని జల విద్యుత్తు ప్రాజెక్టులకు స్థానిక పెట్టుబడులను నిషేధించెను.
- జల విద్యుత్తు కేంద్రాలు కొన్ని పర్యావరణ సమస్యలకు దారి తీస్తున్నాయి.

సంబంధాలను పెంపొందించుటకు చేపట్టిన చర్యలు (Steps taken to boost relations):

- ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి ఉభయ దేశాల నాయకులు పరస్పరం సందర్శిస్తున్నారు.
- భూటాన్‌లోని 20 జిల్లాలను అనుసంధానించెడి ఇ-ప్రాజెక్టు వ్యవస్థాపనకు భారతదేశం సాయాన్ని, తోడ్పాటును అందిస్తున్నది.
- క్రియాశీలక ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుటకు భారత ప్రధానమంత్రి 'భారత్ టు భూటాన్ (B2B)' భావనను రూపొందించెను.
- ఇటీవలే భూటాన్ దేశం భారతదేశం నుండి భారీ ఆర్థిక సాయాన్ని (విదేశీ సాయం) పొందినది.
- భారతదేశానికి చెందిన 1000 మంది గల సమర్థ సైనిక శిక్షణా బృందం (IMTRAT), రాయల్ భూటాన్ సైన్యానికి శిక్షణ అందించుట కొరకు పశ్చిమ భూటాన్‌లో శాశ్వతంగా ఉంది. ఇతర భారతీయ సైనిక విభాగాలు కూడా రాయల్ భూటాన్ సైన్యానికి అవసరమైనప్పుడు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నాయి.

భవిష్యత్ సహకారము (Way Ahead)

1 ఇండియా-భూటాన్‌ల సంబంధాలు "పాలు-నీళ్ళ బంధం" లాంటిది. దీనిని విడదీయుటకు వీలుకాదు. కావున, భూటాన్‌తో బంధాలను తెంచుకోడానికి ఎలాంటి క్లిష్ట సమయంలోనూ భారత్ ప్రయత్నించదు.

2 ఆర్థిక నిధులు లేకపోవడం వలన అర్ధంతరంగా ఆగిపోయిన కొన్ని జలవిద్యుత్తు ప్రాజెక్టులను భారతదేశం పూర్తిచేయాల్సిన అవసరం ఉంది.

3. ఇండియా భూటాన్‌తో అన్యోన్య సంబంధం కలిగివుండగా, చైనా భూటాన్‌తో సరిహద్దు వివాదాలను కలిగి ఉంది. భూటాన్ భూభాగాన్ని తనకు వ్యూహాత్మకంగా మార్చుకోవాలని తలంచుచున్న చైనా అంచనాలను భూటాన్‌తో గల సంబంధాలను వినియోగించి భారతదేశం అడ్డుకోవాల్సి ఉంది.
4. ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధి కొరకు భూటాన్‌తో ఈశాన్య భారతదేశ ప్రాంతాలను అనుసంధానించాల్సిన అవసరం భారత్‌కు కలదు.
5. ఉభయ దేశాల మధ్య గౌరవ మర్యాదలు మరియు బంధాలను కొనసాగించుట కొరకు భూటాన్ యొక్క స్థూల జాతీయ ఆనందమును, దాని ఆర్థిక అభివృద్ధితో జత చేయడానికి ఇండియా కృషి చేయాలి.

10.8 ఇండియా-మయన్మార్ సంబంధాలు (India – Myanmar Relations)



తమ జీవిత కాలంలో ఒక్కసారైనా భారతదేశానికి వెళ్ళి బుద్ధగయను దర్శించాలన్నదే ప్రతి బర్మా బౌద్ధ భిక్షువుల చిరకాల వాంఛ. చాలాకాలానికి ముందు వరకు ఇండియా, మయన్మార్ (పూర్వ నామము బర్మా) దేశాలు స్వతంత్ర ఉమ్మడి రాజ్యాలుగాను, విభిన్న జాతులకు చెందిన ప్రజలను కలిగియుండెను.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 242 11-03-2023 13:09:15

ఉభయదేశ సరిహద్దు ప్రాంతాల్లో నివసించిన మిజోస్, నాగాస్, కుకిస్, ఢాంగ్‌కుల్ మరియు పైతే అనబడు ఈ విభిన్న జాతులు కుటుంబం, భాష, మతం మరియు సాంస్కృతికంగా దగ్గరి సంబంధాలను కలిగి జీవించారు. ఆంగ్లేయుల రాకకు తర్వాత సరిహద్దులు ఏర్పరచబడి, రెండు దేశాలు ఆవిర్భవించాయి.

ఇండియా–మయన్మార్‌ల బంధం 2500 సంవత్సరాల నాటిది. బౌద్ధ మూలాలు ఇండియా–బర్మాల మధ్య గట్టి బంధాన్ని ఏర్పరచెను. స్వీడగన్ పగోడా (స్వీడగన్ బౌద్ధ దేవాలయం) స్థల పురాణం ప్రకారం – గుడి యొక్క హృదయ భాగము (కేంద్రం) బుద్ధుని వెంట్రుకలు కాల్చబడిన చోటులో ఉన్నదనియూ, ఇద్దరు బర్మా వ్యాపారులకు బుద్ధుడే స్వయంగా తన శిరోజాలను అందించెననియూ విశ్వసింపబడుతున్నది. ఈ విశ్వాసమే బర్మాలో పగోడాలను (బౌద్ధ దేవాలయాలు) నిర్మించి, బుద్ధ మతాన్ని వ్యాప్తి గావించుటకు పురిగొల్పెనని భావింపబడుతున్నది.

జాతి కూర్పు



"బర్మా రక్షణ నిజానికి భారతదేశ రక్షణయే. దీని వలన భారతదేశం తన సంపూర్ణ దృష్టిని బర్మాపై ఉంచడం ద్వారా సరిహద్దులు ప్రశాంతంగా ఉండగలవు. మయన్మారును రక్షించడం కంటే వేరు ఇతర కార్యము భారతదేశానికి ముఖ్యము కాదు."

–కె.యం. ఫణిక్కర్

ఆధునిక యుగము (Modern Era)

ఇండియా మరియు మయన్మార్ సన్నిహిత చారిత్రక సంబంధాలు ఆంగ్లేయుల కాలంలో క్షీణదశకు చేరాయి. బ్రిటీష్ సైన్యంలో చేర్చబడిన భారతీయ సైనికులు బర్మా స్వాతంత్ర్య సైన్యమును (BIA) ఎదిరించి పోరాడిన ఫలితమే ఈ క్షీణతకు కారణం. భారతీయ అధికారులు మరియు సిబ్బందిని ఆంగ్లేయులు వాడుకొనిరనుటను బర్మా గ్రహించియుండెను.

పరిచయం (Introduction)

భారతదేశము మయన్మారుతో అత్యంత పొడవైన 1600 కి.మీ భూసరిహద్దును, బంగాళాఖాతమునందు సముద్ర సరిహద్దును కలిగియున్నది. భారతదేశపు ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచలప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్ మరియు మిజోరం మొదలగు నాలుగు రాష్ట్రాలు మయన్మారుతో సరిహద్దును పంచుకొంటున్నాయి. ఈ భౌగోళిక వాస్తవికత భారతదేశాన్ని హిందూ మహాసముద్ర ప్రాంతంపై ఆసక్తి చూపడానికి ప్రేరేపించింది. ఉభయ దేశాలూ మతం, భాష మరియు జాతుల పరంగా వారసత్వ బంధాన్ని కలిగియుండెను.

భారతదేశానికి ప్రక్కనే ఉన్న ఒకే ఒక ఆసియాన్ దేశము మయన్మార్. అదేలాగ భారతదేశం యొక్క తూర్పువైపు దృష్టి (లుక్ ఈస్ట్) విధానాలను అమలుచేయడానికి ఆగ్నేయాసియా ముఖద్వారముగా మయన్మార్ కలదు. మయన్మారులో పెరుగుతున్న వాణిజ్య అవకాశాలు కూడా ఇండియా మయన్మారుతో దోస్తీ చేయడానికి ప్రోత్సహిస్తున్నాయి.

1. భారతదేశపు తూర్పు దృష్టి విధానము

ఆగ్నేయ ఆసియా దేశాలతో భారీ ఆర్థిక మరియు వ్యూహాత్మక సంబంధాలను నెలకొల్పుట ద్వారా ప్రబల ప్రాంతీయ శక్తిగా ఎదుగుట మరియు ఆగ్నేయాసియాలో రిపబ్లిక్ చైనా యొక్క పరపతిని ధీటుగా ఎదుర్కొనుట కొరకు భారతదేశం రూపొందించిన విధానమే "లుక్ ఈస్ట్ పాలసీ".

ఆగ్నేయ ఆసియా ప్రాంతాలను అనుసంధానించెడి రెండు జాతీయ రహదారుల నిర్మాణంలో ఇండియాతోపాటు మయన్మారు కూడా జతచేరియున్నది.

2) ఇండియా–మయన్మార్–థాయిలాండ్ స్నేహపూర్వక రహదారి

ఇండియా, మయన్మార్ మరియు థాయిలాండ్‌ను సంధానం గావించెడి 320 కి.మీ పొడవు కలిగిన నాలుగు మార్గాల (4లేన్) ముక్కోణపు రహదారి నిర్మాణానికి ఇండియా, మయన్మారు దేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. భారతదేశపు ఈశాన్య

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 243 11-03-2023 13:09:16

రాష్ట్రాల మీదుగా మయన్మారు వెళ్ళే ఈ రహదారిలో, ఇప్పటికే 1600 కి.మీ రహదారి నిర్మాణం ముగిసింది. ఈ రహదారి నిర్మాణం 2021 ఏప్రిల్‌కు పూర్తవుతుందని అంచనా.



3. ఈశాన్య ప్రాంతములోకి ప్రవేశము



కళదాన్ బహుళ నమూనా రవాణా అనుసంధాన ప్రాజెక్టు అనునది తూర్పుతీరంలోని కలకత్తా ఓడరేవును మయన్మారులోని సిట్వే ఓడరేవుతో అనుసంధానించెడి సముద్ర మార్గము. ఈ ప్రాజెక్టు సిట్వే ఓడరేవును కళదాన్ నదీ మార్గం ద్వారా మయన్మారులోని లాషియోను; లాషియోను రహదారి మార్గం ద్వారా ఇండియాలోని మిజోరంతో అనుసంధానం చేయుచున్నది.

మయన్మార్ సంబంధాలు – భారతదేశపు వివిధ ఆకాంక్షలు

రక్షణ మరియు భద్రతా సహకారం

1. రక్షణ మరియు భద్రతా సహకార రంగాన్ని బలోపేతంచేయు చర్యలు పలు సంవత్సరాలుగా జరుగుతున్నాయి. ఉన్నత స్థాయి అధికారిక పర్యటనలు, సరిహద్దు సహకారంలో అవగాహన ఒప్పందాలు, సైనిక శిక్షణ, వైమానిక దళం మరియు నావికాదళ సిబ్బంది శిక్షణ వంటివి సహకార రంగంలో ముందడుగు సూచికలు.
2. మయన్మార్ భూభాగంలో భారత వ్యతిరేక కార్యకలాపాలను సమర్థంగా అడ్డుకొనుటకు భారతదేశానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని మయన్మార్ ప్రభుత్వం హామీ కల్పించింది.

వాణిజ్య సహకారం (Commercial Cooperation)

1. 1970లో ఇండియా, మయన్మారుల మధ్య ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరింది.
2. మయన్మారుతో భారీ వాణిజ్య భాగస్వామిగా ఉన్న ఐదవ దేశము ఇండియా. ఈ వాణిజ్యం పరిమితంగానే ఉన్నది.
3. భారతదేశం చక్కెర, ఔషధాలు మొదలగువాటిని మయన్మారుకు ఎగుమతి చేయుచున్నది.
4. 740.64 మిలియన్ల అమెరికన్ డాలర్ల పెట్టుబడితో మయన్మారులో భారతదేశం 10వ అతిపెద్ద అధికారిక పెట్టుబడిదారుగా ఉన్నది.
5. భారతదేశం మయన్మారులో అధికంగా చమురు మరియు సహజ వాయువు రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నది. మయన్మారులోని ప్రధాన పెట్టుబడి సంస్థలుగా భారతీయ సంస్థలు ఉంటున్నవి.
6. సాధారణ వర్తకం ఒకవైపు సాగుతున్ననూ, భూ సరిహద్దు మార్గ వాణిజ్యంపై ఉభయదేశాలు చర్యలు చేపడుతున్నవి. బ్యాంకింగ్ రంగంలో సహకారం భారీ పెట్టుబడులను, వాణిజ్యాన్ని ఆకర్షిస్తోంది. భారతీయ యునైటెడ్ బ్యాంకు (UBI) ద్వైపాక్షిక వాణిజ్య కల్పనకు తోడ్పడు విధంగా మయన్మారు బ్యాంకులతో (MFTB, MICB, MEB మరియు 9 ప్రైవేటు బ్యాంకులు) ద్వైపాక్షిక ఒప్పందాలను కుదుర్చుక్కునది.
7. దక్షిణాసియా ప్రాంతంలో భారతదేశంతో ముఖ్యమైన శక్తి సంబంధాలను (విద్యుత్తు

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 244 11-03-2023 13:09:16

సరఫరా) కలిగిన దేశాల్లో మయన్మారు ముఖ్య భాగస్వామి.

సాంస్కృతిక సంబంధాలు (Culture relations)

ఇండియా, మయన్మారు దేశాలు సన్నిహిత సాంస్కృతిక సంబంధాలను కలిగి ఉన్నాయి. భారతదేశపు బౌద్ధ వారసత్వము మయన్మారుతో లోతైన బంధాన్ని కలుగజేసినది.

1. బాగన్‌లో ఆనంద దేవాలయ ప్రతిష్టాపనం
2. భారత ప్రభుత్వం కానుకగా అందజేసిన సారనాథ్‌లో ఉన్న విధంగా రూపొందించిన 16 అడుగుల బుద్ధుని విగ్రహము యాంగోన్ నందలి స్వేడగాన్ పగోడాలో ప్రతిష్టింపబడినది.
3. 2017 ఆగస్టు 6-7న యాంగోన్ నందు 'సంవాద్ - II' ఆధ్యాత్మిక సమావేశం జరుపబడెను.
4. భారతీయ సాంస్కృతిక సంబంధాల కమిటీ (ICCR) మరియు చిటాగు ఇంటర్నేషనల్ బుద్ధిస్ట్ అకాడెమీలు కలిసి, బౌద్ధ సాంస్కృతిక వారసత్వముపై ఒక అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేసెను.
5. భారతదేశములోని బుద్ధగయలో మయన్మారు రాజులైన కింగ్‌మిండన్ మరియు కింగ్ థైగ్యిదా నిర్మించిన రెండు చారిత్రక బౌద్ధ దేవాలయాల పునఃస్థాపన మరియు పునరుద్ధరణ చేయాలన్న మయన్మార్ కోరికను ఇండియా మన్నించింది. ప్రస్తుతం ఈ దేవాలయాలు, అందులోని శిలాశాసనాల "భారత పురావస్తు సంస్థ" యొక్క సహకారంతో ద్వైపాక్షిక స్నేహ పథకం క్రింద పునరుద్ధరణ చేయబడి, పరిరక్షింపబడుతుంది.

భారతీయుల ప్రవాసము (Indian diaspora)

1. మయన్మారులో నివసించెడి భారతీయ సమాజ మూలాలు 19వ శతాబ్దపు మధ్యకాలానికి చెందినవి. పూర్వ బర్మాలో1852వ సం॥ ఆంగ్లేయుల పాలన రూపొందిన కాలానికి చెందినది.
2. ఆంగ్లేయుల పాలనా కాలంలో బర్మాలోని యాంగోన్ మరియు మండాలే అనెడి రెండు నగరాల్లో నివసించిన భారతీయులు పౌరసేవ (సివిల్ సర్వీసెస్), విద్య, వర్తక వాణిజ్యాలందు ఆధిక్యత కలిగియుండిరి.

ప్రాంతీయ / ఉప ప్రాంతీయ వ్యవహారాల్లో ద్వైపాక్షిక సహకారం (Bilateral Cooperation in Regional/Sub-regional context)

ఆసియాన్ (ASEAN): భారతదేశముతో భూ సరిహద్దును కలిగియున్న ఆసియాన్ సభ్య దేశము మయన్మార్. ఇది భారతదేశానికి, ఆసియాన్‌కు వంతెన వలే పనిచేయుచున్నది.

బిమ్స్‌టెక్ (BIMSTEC): బిమ్స్‌టెక్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలో మయన్మారు సంతకం చేసియున్నది. శక్తి రంగంలో మయన్మారు ముందంజ వేయుచున్నది. బిమ్స్‌టెక్ పరిధిలోని థాయిలాండ్ మరియు ఇండియాలో మయన్మారు అధిక వాణిజ్య బంధాలను కలిగివుంది. మయన్మారు భారతదేశానికి బీన్స్, పప్పు దినుసులు, మొక్కజొన్న మొదలగు వ్యవసాయ ఉత్పత్తులను; టేకు మరియు గట్టి కలప మొదలగు అటవీ ఉత్పత్తులను ఎగుమతి చేయుచున్నది. అదేలాగ ఇండియా నుండి రసాయన ఉత్పత్తులు, ఔషధాలు, విద్యుత్ పరికరాలు మరియు రవాణా సాధనాలను దిగుమతి చేసుకొంటున్నది.

మెకాంగ్- గంగా సహకారం: 2000 సం॥ నవంబరు నుండి మయన్మారు మెకాంగ్-గంగా కోపరేషన్ (MGC)లో సభ్యదేశంగా ఉన్నది. పర్యాటకం, విద్య, సంస్కృతి, రవాణా మరియు సమాచార రంగంలో పరస్పర సహకారం కోసం, ఇండియా, కంబోడియా, లావోస్, మయన్మార్, థాయిలాండ్, వియత్నాం మొదలగు ఐదు ఆసియాన్ దేశాల సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పరచబడిన సంస్థ 'MGC'. MGC సంస్థకు అక్షర క్రమంలో సభ్యదేశాలే ఒక్కొక్కటిగా అధ్యక్షత వహిస్తాయి.

సార్క్ (SAARC): 2008, ఆగష్టునందు మయన్మారుకు 'సార్క్' పరిశీలకుడు (SAARC Observer) హోదా ఇవ్వబడింది.

1. భారతదేశమునందు మయన్మారును "తూర్పు ముఖద్వారం" అని తరచుగా చెబుతాము. అయితే, ఉభయ దేశాల మధ్య సంబంధాలు మరింత ముందుకు సాగాల్సి ఉంది. సుదీర్ఘ భూ మరియు

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 245 11-03-2023 13:09:16

సముద్ర సరిహద్దులందు ఈ మిత్రదేశాలు భౌగోళికంగా అత్యంత సాన్నిహిత్యాన్ని కలిగి ఉన్నాయి.

2. మయన్మార్ యొక్క సాంఘిక, ఆర్థిక స్వరూప నిర్మాణంలో 1960 నుండి భారతదేశం చారిత్రాత్మక పాత్రను పోషిస్తుంది. మయన్మారులో సైనిక నియంతృత్వం మరియు దాని ఆర్థిక విధానాల కారణంగా భారతదేశం మయన్మారు సంబంధాలు కాస్త సన్నగిల్లాయి.
3. మయన్మారులో రాజకీయ అధికార పరివర్తన ప్రారంభమైనప్పటి నుండి పరస్పర సహకారానికి నూతన అవకాశాలు రూపొందాయి.

10.9 ఇండియా–మాల్దీవుల సంబంధాలు (India – Maldives Relations)



మాల్దీవుల ద్వీప సమూహములో 1192 ద్వీపాలు ఉన్నాయి. ఇందులోని 200 ద్వీపాలందు 4,30,000 మంది ప్రజలు నివసిస్తున్నారు. 80 ద్వీపాలు పర్యాటక కేంద్రాలుగా ఉన్నాయి. మల్దీవుల రాజధాని మాలి (Male). అధికారిక, పరిపాలనా కేంద్రమైన 'మాలి'లో జనసాంద్రత చాలా ఎక్కువ. సున్నీ ముస్లిముల దేశమైన మాల్దీవులందు 'ఇస్లాం' జాతీయ మతముగా ఉంది. అయితే, వ్యక్తిగతంగా వేర్వేరు మతాలను అనుసరించుట గృహములకే పరిమితం.

1974వ సం॥ మొట్టమొదటిసారిగా ఇండియాను అధికారికంగా పర్యటించిన మాల్దీవుల ప్రధానమంత్రి 'అహ్మద్ జాహి'.

1965వ సం॥ నవంబరులో మాల్దీవులకు స్వాతంత్ర్యం ప్రకటింపబడిన తర్వాత ఇండియా–మాల్దీవుల సంబంధాలు లాంఛనంగా ప్రారంభమయ్యాయి. మాల్దీవులను ఒక దేశంగా అంగీకరించిన తొలిదేశం ఇండియా. దానికి తర్వాతి కాలంలో ఉభయ దేశాల అధినేతలు, అధికారులు పరస్పరం అధికారిక పర్యటనలు చేపట్టిరి. ఈ పర్యటనలు మాల్దీవులకు ఆర్థికంగా దోహదపడినాయి.

ఈ సన్నిహిత సంబంధాలు 'మాల్దీవులు' అధ్యక్షుడుగా 'నజీద్' ఉండినంత కాలం వరకు కొనసాగాయి. నజీద్ అధ్యక్షుడైన తర్వాత తొలిసారిగా 2008వ సం॥ ఇండియాను అధికారికంగా పర్యటించెను. ఈ పర్యటనలో మాల్దీవుల పర్యాటక రంగం అభివృద్ధికి 100 మిలియన్ డాలర్ల ఋణాన్ని అందజేస్తానని ఇండియా హామి ఇచ్చెను. దీనికి తర్వాత 2012వ సం॥ నజీద్ అధ్యక్ష పదవి నుండి తొలగింపబడిన కాలం వరకు మాల్దీవుల అధికార గణం తరచుగా అధికారిక న్యూఢిల్లీ పర్యటనలు చేస్తుండేవారు.



మహమ్మదు నజీద్

ఇండియాకు మాల్దీవుల ప్రాముఖ్యత : రక్షణ రంగం (Maldives importance to India: Security)

- **వ్యూహాత్మక భౌగోళిక ఉనికి:** మాల్దీవులు భారతదేశానికి చెందిన లక్షద్వీప్ దీపాల నుండి వ్యూహాత్మకంగా 700కి.మీ దూరంలోను, ప్రధాన భూభాగం నుండి 1,200కి.మీ దూరంలోనూ అమరి ఉంది. అయితే, ఈ ద్వీప సమూహంలో పెరుగుతున్న చైనా ఉనికి భారతదేశానికి తీవ్రమైన రక్షణాత్మక సమస్యలను కలిగించుచున్నది.
- **హిందూ మహాసముద్ర ప్రాంత ఆధిపత్యం:** మాల్దీవులందు చైనా యొక్క అధిక జోక్యం వలన, హిందూ మహాసముద్ర ప్రాంతముపై ఆధిపత్యం మరియు నియంత్రణ సాధించడానికి చైనాకు అవకాశాలు లభించును. అదే సమయములో గల్ఫ్ దేశాల నుండి ఈ ప్రాంతం ద్వారానే భారతదేశం ఇంధనమును (శక్తి వనరును) పొందుతుండడం కూడా ఆందోళన కలిగించే అంశం.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 246 11-03-2023 13:09:17

- **ప్రాంతీయ అసమతుల్యత:** హిందూమహాసముద్ర ప్రాంతంలోని మాల్దీవులు, సీచెల్స్, మారిషస్ వంటి ద్వీపాలపై ఇండియా కలిగియున్న పలుకుబడి మరియు అసాధారణ ఆమోదం వంటి అంశాలు, చైనాకు సమస్యగా పరిణమించును. ఈ ప్రాంతంలో ఇండియా పలుకుబడికి చైనా–మాల్దీవుల చెలిమి సమస్యగా మారి, పలు ఇబ్బందులను ఏర్పరచును.

ఆర్థిక సంబంధాలు (Economic relations)

- **ప్రవాస భారతీయులు:** మాల్దీవుల్లో దాదాపుగా 25,000 మంది ప్రవాస భారతీయులు పలు వృత్తులందు నిమగ్నమై ఉన్నారు. వీరి భద్రత భారతదేశానికి ఆందోళన కలిగించెడి అంశం.
- **నీలి/సముద్ర ఆర్థిక వ్యవస్థ (బ్లూ ఎకానమీ):** భారతదేశపు సముద్ర వనరుల రక్షణ మరియు స్థిర అభివృద్ధిలో ప్రధాన వనరుగా ఉన్న హిందూ మహాసముద్ర నీలి ఆర్థిక వ్యవస్థకు మాల్దీవులు సంఘటిత సహాయకారి పాత్రను పోషించుచున్నది.
- **పర్యాటక రంగం:** ఇండియా మరియు మాల్దీవులు పరస్పరం పర్యాటక రంగం ద్వారా లాభపడుతున్నాయి. ఒక సంవత్సరంలో భారతదేశాన్ని సందర్శించెడి పర్యాటకులలో మాల్దీవుల పర్యాటకులు 6 శాతం మంది.
- **ఆరోగ్య రంగం:** భారతేదశము మాల్దీవుల పౌరులకు నిర్ణీత గమ్యం మేరకు వైద్య, ఆరోగ్య సేవలను అందిస్తున్నది. తద్వారా భారతీయ వైద్య, ఆరోగ్య రంగం అభివృద్ధి పథంలో పయనిస్తున్నది.

రాజకీయ సంబంధాలు

- **రాజకీయ సంక్షోభము:** రాజకీయ అనిశ్చితి వలన మాల్దీవులు ఉగ్రవాదం, మతోన్మాదం, అక్రమ వాణిజ్యం మరియు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పుట్టినిల్లుగా మారుతోంది. ఇస్లామిక్ స్టేట్ (ఐ.ఎస్.ఉగ్రవాద సంస్థ) మరియు లష్కర్–ఇ–తొయిబా వంటి ఉగ్రవాద సంస్థలు కూడా మాల్దీవులలో స్థావరాలను ఏర్పరచుకున్నాయని సమాచారం.

10 కారణాలు భారతదేశం మాల్దీవులకు ముఖ్యత్వం ఎందుకు ఇస్తున్నది.



1 హిందూ మహాసముద్ర ప్రాంతంలో వ్యూహాత్మకంగా అమరియున్న మాల్దీవులందు 1200 పగడపు దీవులున్నాయి. ఇవి చైనా, జపాన్ మరియు ఇండియాకు శక్తి వనరులను సరఫరా చేయు సముద్ర మార్గానికి సమీపంలో అమరి ఉంది.

2 10 సంవత్సరాల క్రితం సముద్రపు దొంగల ఆట కట్టించడానికి హిందూ మహాసముద్రంలోని ఏడెన్ సింధుశాఖకు చైనా ఒక నౌకాదళాన్ని పంపడంతో – మాల్దీవుల ప్రాముఖ్యత పెరిగి, నేడు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాలకు మాల్దీవులు హృదయంగా నిలిచి ఉంది.

3 ప్రఖ్యాతిగాంచిన దక్షిణ ఆసియా శక్తిగా హిందూ మహాసముద్ర ప్రాంతంలో స్థిర రక్షణ కవచంగా రాణించడానికి, భారతదేశానికి రక్షణ మరియు భద్రతా రంగాల్లో మాల్దీవుల సహకారం అత్యంత అవసరం.

4 మాల్దీవులలో చైనా యొక్క అధిక పెత్తనం భారతదేశానికి ప్రధాన సమస్యగా ఉన్నది. మాల్దీవులు ఇతర (బాహ్య) దేశాల నుండి పొందిన రుణసాయంలో చైనా వద్ద నుండి మాత్రం 70% పొందియున్నది. ప్రస్తుత మాల్దీవుల రాజకీయ సంక్షోభము భారతదేశానికి ఒక గొప్ప అవకాశమని విశ్లేషకులు భావిస్తున్నారు.

5 నజీద్‌కు చెందిన MDP పార్టీకి మద్దతిస్తున్న మాల్దీవుల అధిక జనాభా 'యామీన్'కు వ్యతిరేకంగా చర్యలు చేపట్టమని భారతదేశాన్ని కోరుకుంటున్నారు.

6 మాల్దీవులు 'సార్క్'లో సభ్యత్వం కలిగి ఉంది. దక్షిణాసియా ప్రాంతంలో తన నాయకత్వాని స్థిరపరుచుకొనుట కొరకు ఇండియా మాల్దీవులను ఆదరించాల్సి ఉంది. ఉరి ఉగ్రదాడికి (ఇండియా) తర్వాత పాకిస్తాన్‌లో జరిగిన సార్క్ సమావేశాన్ని భారతదేశం బహిష్కరించగా, దానికి మద్దతుగా నిల్చి తాను కూడా సమావేశాన్ని బహిష్కరించిన ఏకైక సార్క్ దేశం మాల్దీవులు.

7 యామీన్ పాలనలోని మాల్దీవులందు తీవ్రవాదం అమాంతంగా పెరిగింది. ఈ ద్వీప సమూహం ప్రస్తుతం సిరియా తీవ్రవాదులను కలిగియున్న తలసరి దేశంగా మారి ఉంది. ఇస్లామిక్ తీవ్రవాదాన్ని తుడిచిపెట్టటలో విఫలమైన మాల్దీవులు పట్ల పొరుగుదేశమైన ఇండియా తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తోంది.

8 భారతదేశం మరియు మాల్దీవులు జాతి, భాష, సంస్కృతి, మతం మరియు వాణిజ్య సంబంధాలను పరస్పరం పరివర్తన చేసుకొనుచున్నది. 1965లో మాల్దీవులు స్వాతంత్ర్య దేశంగా అవతరించినపుడు, మాల్దీవులను ఒక దేశంగా అంగీకరించిన దేశం భారతదేశం మాత్రమే. తదనంతరం 1972లో మాలితో భారతదేశం తన దౌత్య కార్యాకలాపాలను ప్రారంభించింది.

9 మాల్దీవులలో 25,000 ప్రవాస భారతీయులు (అతిపెద్ద రెండవ ప్రవాసం) నివసిస్తున్నారు. మాల్దీవులను ప్రతియేటా సందర్శించెడి మొత్తం పర్యాటకుల్లో భారతీయుల శాతం 6గా ఉంది.

10 భారతదేశం మాల్దీవులందు విద్య, వైద్య సదుపాయాలు, పర్యాటకం మరియు వాణిజ్య అభివృద్ధికి నిర్ణీత లక్ష్యాలను కలిగి ఉంది. MEA ప్రకారం, భారతదేశం ఉన్నత విద్యాభ్యాసం మరియు వైద్య సేవలను పొందుట కొరకు మాల్దీవుల వాసులు భారతదేశానికి దీర్ఘకాలిక వీసాలను పొంది వస్తున్నారు.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 247 11-03-2023 13:09:17

సార్క్ కారణి (SAARC factor)

- భారతదేశమునకు 'సార్క్ సంస్థ' ప్రాముఖ్యతను ఇచ్చుటకు కారణం చైనా తప్ప తక్కిన భారతదేశ ఇరుగుపొరుగు దేశాలన్నియూ సార్క్‌తో సభ్యత్వం కలిగి ఉండుటయే. అయితే, సార్క్ దేశాలన్నింటితో చైనా సంబంధాలను ఏర్పరచుకొన్న ఫలితంగా ఇండియా పలుకుబడి తగ్గనారంభించింది. ఉదా॥ పాకిస్తాన్ యొక్క CPEC, చైనా యొక్క హాంబన్ టోటా ఓడరేవు మరియు మాల్దీవులు మొదలగునవి చైనా యొక్క తర్వాతి లక్ష్యాలు.

ఇండియా-మాల్దీవుల సంబంధాల్లో సమీపకాల అభివృద్ధి: ఉభయదేశాల రాజకీయ పరిస్థితులు మరియు కొన్ని బాహ్య శక్తుల ఒత్తిడి కారణంగా, ఇండియా మాల్దీవుల సంబంధాలలో పలు హెచ్చుతగ్గులు రూపొందుతున్నాయి. మాల్దీవులందు 2013లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో మహమ్మద్ నజీద్ అధ్యక్షుడు కాకుండా అబ్దుల్లా యామీన్ అడ్డుకొనెను. యామీన్ కాలంలో ఇండియాతో మాల్దీవుల సంబంధాలు తగ్గుదల చెంది, చైనాతో గణనీయంగా సంబంధాలు పెరిగాయి. దీని నిదర్శనాలు:

- జి.ఎమ్.ఆర్ ప్రాజక్టు 2012 రద్దు: మాలికు సమీపంలో ఆధునిక అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి భారతదేశానికి చెందిన జిఎంఆర్ సంస్థతో చేసుకొన్న ఒప్పందం రద్దు చేయబడి, చైనా కంపెనీకి అప్పగించబడెను.
- 2015 భారత ప్రధాని పర్యటన రద్దు: మాల్దీవుల్లోని రాజకీయ సంక్షోభం కారణంగా భారత ప్రధానమంత్రి తన అధికారిక మాల్దీవుల పర్యటనను రద్దు చేసుకొనెను.
- చైనా మాల్దీవుల స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA) 2017: 2017లో చైనా మాల్దీవుల మధ్య స్వేచ్ఛా ఒప్పందం కుదిరింది. ఒక దక్షిణాసియా దేశంతో చైనా ఏర్పరచుకొన్న రెండవ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఇది. (మొదటిది పాకిస్తాన్‌తో) దీనికి తర్వాత ఇండియా, మాల్దీవుల మధ్య ఎలాంటి వాణిజ్య ఒప్పందం కుదరలేదు.
- పాకిస్తాన్‌తో ఉమ్మడి సైనిక పహారా ఒప్పందం 2018: పాకిస్తాన్ సైనాధ్యక్షుడు మాల్దీవులను పర్యటించిన నేపథ్యంలో, పాకిస్తాన్ సైన్యంతో కలిసి, మాల్దీవియన్ ఎక్స్‌క్లూజివ్ ఎకనమిక్ జోన్‌నందు ఉమ్మడి సైనిక పహారా చేపడుతామని ప్రకటించింది. ఈ చర్యతో ఇండియా వలన ఈ ప్రాంతంలో తనకు ఆపద కలిగే అవకాశమున్నట్లు మాల్దీవులు పరోక్షంగా సూచించింది.

ఇలాంటి వ్యతిరేక కార్యకలాపాలు అన్నింటినీ భారతదేశం భరిస్తూ, తన సహన గుణమును విడనాడక దౌత్యపరంగా సంబంధాల బలోపేతానికి కృషి చేస్తోంది. అయితే, 2018లో జరిగిన ఎన్నికల్లో సోలిహ్ (Solih) మాల్దీవుల అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత ఇండియా, మాల్దీవుల సంబంధాల్లో మరింత పెరుగుదల ఏర్పడింది. దీనికి పలు కారణాలున్నాయి. అవి:

- హిందు మహాసముద్ర రిమ్ అసోసియేషన్ (IORA) వ్యతిరేకించినప్పటికీ, దాని ఉన్నత స్థాయి అధికారులను 'మాలి (మాల్దీవులు)తో చర్చింపజేసి, మాల్దీవులకు IORA లో సభ్యత్వం లభించునట్లు చేసెను.
- మాల్దీవులు డోర్నియర్ విమానం కావాలని భారతదేశాన్ని కోరింది. ఈ కోరికకు MEA కూడా అనుకూలంగా స్పందించింది.
- చైనాతో చేసుకొన్న ఒప్పందం ఏకపక్షంగా ఉన్నదని గ్రహించిన మాల్దీవుల నూతన ప్రభుత్వం, చైనాతో చేసుకొన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందము (FTA)ను రద్దు చేసుకుంది.

మాల్దీవులు మరియు ఇండియాల మధ్య మనస్పర్ధలు (Concerns between India and Maldives):

- **చైనా జోక్యం :** మాల్దీవులయందు చైనా చేపడుతున్న మౌలిక సదుపాయాల ప్రాజక్టులు, భారతదేశ కంపెనీలకు ప్రత్యక్ష పోటీగా రూపొందుతున్నాయి.
- **చైనా-మాల్దీవుల స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం:** చైనా వస్తువులను మాల్దీవుల గుండా

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 248 11-03-2023 13:09:17

ఇండియాకు తరలించుటకై చైనా, మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. భవిష్యత్తులో చైనా పెట్టుబడుల గురించి నేటికీ ఎలాంటి స్పష్టత లేకపోయినప్పటికీ, మాల్దీవులు చైనాతో గట్టి బంధాన్ని కొనసాగిస్తోంది.

- **అల్ప ద్వైపాక్షిక వాణిజ్యం:** ఇండియా, మాల్దీవుల మధ్య అత్యంత అల్ప స్థాయిలో ఒక సంవత్సరానికి 200 మిలియన్లు అమెరికన్ డాలర్ల విలువ కలిగిన ద్వైపాక్షిక వాణిజ్యం మాత్రమే జరుగుతున్నది.

2018వ సం॥ మాల్దీవులలో జరిగిన అధ్యక్ష ఎన్నికల తర్వాత మాల్దీవులతో ఇండియా సంబంధాలు పెరుగుటకు ప్రారంభించెను. మాల్దీవుల నూతన అధ్యక్షుడు 'ఇబ్రహింసోలిహ్' విజయం ఇండియా, మాల్దీవుల సంబంధాల్లో నూతన అధ్యాయానికి దారి తీసింది. సోలిహ్ ప్రమాణ స్వీకారానికి హాజరైన భారత ప్రధాని నరేంద్ర మోడీ, భారతదేశము మాల్దీవులతో శాంతి మరియు స్నేహాన్ని ఆశిస్తోందని ఉద్ఘాటించారు. 2018 డిసెంబరు 16-18 తేదీల్లో మాల్దీవుల అధ్యక్షుడు హెచ్.ఇ.ఇబ్రహీం మహమ్మద్ సోలిహ్ భారతదేశాన్ని పర్యటించడం ద్వారా ఇండియా-మాల్దీవులకు మధ్య ఇంతవరకులేని అత్యంత సన్నిహిత సంబంధాలకు మంచి అవకాశం లభించింది. ఉభయదేశాల సంబంధాల అభివృద్ధిలో తొలి ముందడుగుగా, మాల్దీవుల సామాజిక - ఆర్థిక అభివృద్ధి కొరకు, భారతదేశం 1.4 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది.

భవిష్యత్ సహకారము: మాల్దీవుల ప్రభుత్వం యొక్క సమీపకాల ఆలోచనా వైఖరి వలన, భారతదేశం మాల్దీవుల ఆర్థికాభివృద్ధికి ఆర్థిక సాయాన్ని అందించుట ద్వారా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకొనే అవకాశాలు అపారంగా ఉన్నాయి. ఈ మార్గంలో విశ్వాసమును కల్పించెడి పలు రంగాలు నిర్మాణాత్మక చర్యలు:

- మాల్దీవులతో పెట్టుబడుల సహకారం పెంచుకోవడానికి, మదుపరులకు మార్గదర్శనం ఇవ్వడానికి ఒక సలహా సంఘమును ఏర్పరచాలి. ఉదా॥ అంతర్జాతీయంగా పెట్టుబడులు పెడుతున్న భారతీయ సంస్థలు మరియు భారతీయ మదుపరులు స్థానిక పరిస్థితులను అర్థం చేసుకోవడం ద్వారా పెట్టుబడుల సాహసం చేయనగును.
- మాల్దీవులందు చైనా యొక్క భారీ పెట్టుబడులను ఆకర్షించాలన్నచో, అవసరమైతే భారతదేశం ఫ్రీ-పర్స్ (Free-Purse) విధానము ద్వారా మాల్దీవులకు ఆర్థిక సాయం చేపట్టాలి.
- తీవ్రవాద నిరోధక సహకారం, మాల్దీవుల జాతీయ రక్షణ సైన్యం మరియు మాల్దీవుల పోలీస్ సర్వీసు శిక్షణ మరియు సామర్థ్య నిర్మాణంలో పరస్పర సహకారం అందజేతలో భారతదేశం భాగస్వామ్యం పొందాలి.
- రక్షణ సహకార పరిధులను మరింత పొడిగించాలనెడి ఉద్దేశ్యంతో ఉభయ దేశాల అధికార ప్రతినిధుల మధ్య నిరంతర ద్వైపాక్షిక రక్షణ చర్చలు చేపట్టబడాలి. ఈ చర్చలు ట్రాక్ II మరియు ట్రాక్ 1.5 నమూనాలో చేపట్టవలెను.
- మాల్దీవులులాంటి చిన్న పొరుగు దేశాల వ్యవహారాల్లో భారతదేశం అధిక ఆత్మవిశ్వాసాన్ని అందించెడి, "గుజ్రాల్ నమూనా" (Gujral Doctrine) ను అనుసరించాలి.
- SAARC మరియు IORA ల ద్వారా సమస్యల పరిష్కార వేదికలకు కృషి చేయాలి. ఇండియా, మాల్దీవులు మరియు శ్రీలంక దేశాలు తమ మూడు దేశాల పరస్పర సంబంధాల అభివృద్ధికి చర్యలను చేపట్టుట ఎంతైనా అవసరం.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 249 11-03-2023 13:09:17

భారతదేశం యొక్క 'తూర్పు దృష్టి విధానం'

1991వ సం॥ భారతదేశం యొక్క మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు గారిచే 'లుక్ ఈస్ట్ పాలసీ' పరిచయం చేయబడింది. ఈ విధానం యొక్క ప్రధానోద్దేశ్యము భారతదేశపు వాణిజ్య దృష్టిని పశ్చిమ మరియు ఇరుగు పొరుగు దేశాల నుండి ఆగ్నేయాసియా దేశాలవైపు మళ్ళించుట. 2014వ సం॥ మయన్మారులో జరిగిన తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశమునందు భారతదేశ NDA ప్రభుత్వం 'తూర్పు దృష్టి విధానము"ను 'తూర్పు కార్యాచరణ విధానము'గా అభివృద్ధి గావించెను.

"పొరుగు దేశాల ప్రాధాన్య విధానము" అంటే ఏమిటి?

- పొరుగు దేశాల ప్రాధాన్య విధానము (India's foreign policy) అనునది, భారతదేశ విధానాల్లో ఒక అంశము. ప్రసార మాధ్యమాల్లో పొరుగు దేశాల / సన్నిహిత దేశాల ప్రాధాన్య విధానముగా చెప్పబడునట్టి ఇరుగు పొరుగు దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకొనెడి విధానము.
- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొలిసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసినపుడు దక్షిణాసియా దేశాల అధిపతులు / ప్రభుత్వ ప్రతినిధులందరూ ఆహ్వానింపబడి, ఈ విధానం లాంఛనంగా ప్రారంభమైంది. దీనికి తర్వాత ఒక్కోదేశంతోనూ ద్వైపాక్షిక చర్చలు జరుపబడెను. ఈ చర్చలకు 'సూక్ష్మ సార్క్ సమావేశం' అని పేరు.
- ఈ విధానంలో భాగంగా భారత ప్రధానమంత్రి భూటాన్ దేశానికి తన తొలి పర్యటనను చేపట్టెను.

ఆపరేషన్ కాక్టస్: ఇండియా మాల్దీవులను రక్షించిన రోజు

1988వ సం॥ "పీపుల్స్ లిబరేషన్ ఆర్గనైజేషన్ ఆఫ్ తమిళ్ ఈలం" (PLOTE) అనబడు శ్రీలంక తీవ్రవాదుల 80-200 మంది సమూహము మాల్దీవుల వాణిజ్యవేత్త అబ్దుల్లా లుతుఫి సాయంతో, నవంబరు నెలలో మాల్దీవుల్లోకి రహస్యంగా చొరబడిరి. మాల్దీవుల రాజధాని 'మాలి'ని హస్తగతం చేసుకొన్న తర్వాత, అధ్యక్షుడు అబ్దుల్ గయూంను హతమార్చుట కొరకు నగరమంతటా వ్యాపించారు. అయితే, అబ్దుల్ గయూం మాల్దీవుల జాతీయ రక్షణ సంస్థ యొక్క ప్రధాన కార్యాలయంలో తలదాచుకొని, విదేశాలను సాయం కోరెను. మాల్దీవుల నుండి తప్పించడానికి అబ్దుల్ గయూం ఇండియా, పాకిస్తాన్, అమెరికా, బ్రిటన్, మలేషియా, శ్రీలంక ఇంకనూ పలు ఇతర దేశాల రక్షణను కోరెను. ఈ విషయంలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోడానికి ఇష్టపడని అమెరికా, బ్రిటన్ దేశాలు ఇండియాతో సమన్వయం చేయడానికి ప్రయత్నించాయి. తత్ఫలితంగా భారతదేశ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా భారతప్రభుత్వం తక్షణమే స్పందించింది.

అధ్యక్షుని సందేశం అందిన కొన్ని గంటల్లోనే భారతీయ బలగాలు మాల్దీవుల్లోకి ప్రవేశించాయి. 1988, నవంబరు 3వ తేదీ 15:30 గంటలకు భారత బలగాలు మాల్దీవులను చేరాయి. అధ్యక్షుని పిలుపు అందిన (SOS call) 16 గంటల్లోగానే భారత బలగాలు ఆగ్రా వైమానిక స్థావరం నుండి ఇల్యూసిన్ Il - 76 రకపు విమానం ద్వారా బయల్దేరాయి, 2500 కి.మీ ప్రయాణించిన పిదప ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన 44 స్క్వాడ్రన్ విమానం మాల్దీవుల రాజధానికి ఒక కిలోమీటరు దూరంలో ఉన్న "హుల్‌హులే విమానాశ్రయము (Hulhule Airport)" నందు దిగింది. దిగిన వెంటనే భారత బలగాలు తమ కార్యాచరణను ప్రారంభించాయి.

శ్రీలంక తీవ్రవాదులు మాలి నగరానికి దగ్గరగా ఉన్న అన్ని ముఖ్య కేంద్రాలను చుట్టుముట్టినప్పటికీ, హుల్‌హులే విమానాశ్రయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఈ ప్రవేశం వద్ద ఎలాంటి పహారా లేకపోవుట వలన,

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 250 11-03-2023 13:09:17

దిగిన వెంటనే భారత బలగాలు విమానాశ్రయాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. క్రమంగా రాజధానిలోకి ప్రవేశించిన బలగాలు మాల్దీవుల అధ్యక్షుడిని శ్రీలంక మిలిటెంట్ల బారిన పడకుండా సురక్షితముగా రాజధాని నుండి తరలించారు.

ఈ ఆపరేషన్‌లో ఇండియా వైపున ఎవరూ బాధింపబడలేదు. ఆపరేషన్ కాక్టస్ ఆసియా రక్షణలో భారతదేశం యొక్క కీలక భాగస్వామ్యానికి ఒక వాస్తవిక ఆధారము. భారతదేశము యొక్క ఈ స్పందనా చర్యకు అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ మొదలుకొని, మార్గరెట్ థాచర్ వరకు అంతర్జాతీయ సమాజము భారతదేశాన్ని ప్రశంసించెను.



10.10 భారతదేశ విదేశాంగ విధానంలో నూతన ఆవిష్కరణలు

గుజ్రాల్ అన్యోన్యభావ సిద్ధాంతము (Gujral Doctrine of Reciprocity)



ఐ.కె.గుజ్రాల్

గుజ్రాల్ అన్యోన్యభావ సిద్ధాంతమనునది భారతదేశం తన ఇరుగుపొరుగు దేశాలతో విదేశాంగ సంబంధాలకు తక్షణం పాటించాల్సిన ఐదు సూత్రాల నియమావళి. తొలుత భారతదేశ విదేశాంగ మంత్రిగా, ఆ తర్వాత ప్రధానమంత్రిగా పనిచేసిన ఐ.కె.గుజ్రాల్ ఈ సిద్ధాంతాన్ని సూచించెను. మిగతా వాటికంటే, గుజ్రాల్ చెప్పిన ఐదు సూత్రాల వలన పొరుగు దేశాలతో భారతదేశ సంబంధాలు సుస్థిరత్వం మరియు సమర్థత వంటి ప్రామాణికతను కలిగి ఉంటాయి. దీని ప్రధానోద్దేశ్యం పొరుగు దేశాలతో స్నేహపూర్వకమైన, అన్యోన్య సంబంధాలను కలిగి యుండుటయే. గుజ్రాల్ అన్యోన్యభావ సిద్ధాంతములోని ఐదు అంశాలు:

- మొదటిది: బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులు, నేపాల్ మరియు శ్రీలంక వంటి మిత్రదేశాల నుండి భారతదేశం ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించదు. అయితే, మంచిదని, నమ్మదగినదని భావించిన అంశాలకు తానే చేతనైనంత సాయం అందించును.
- రెండవది: దక్షిణాసియాలోని ఏ దేశము కూడా తన భూభాగములో ఇతర దేశాల కార్యకలాపాలను అనుమతింపరాదు.
- మూడవది: దక్షిణాసియా దేశాలు తమ మిత్రదేశాల అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోరాదు.
- నాల్గవది: అన్ని దక్షిణాసియా దేశాలు తమ ప్రాంతంలోని ఇతర దేశాల సమగ్రతను, సార్వభౌమత్వమును గౌరవించాలి.
- ఐదవది: దక్షిణాసియా దేశాల మధ్య రూపొందెడి వివాదాలను ద్వైపాక్షిక చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలి.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 251 11-03-2023 13:09:17

గుజ్రాల్‌గారి పంచ సూత్రాలను నిశితంగా గమనించినచో, అవి దక్షిణాసియా దేశాల మధ్య ప్రాంతీయ సంబంధాలను ద్విగుణీకృతం చేయుననుట విస్పష్టము. ఈ సూత్రాల పాటింపు వలన ఇండియా–పాకిస్తాన్ మధ్య గల శత్రుత్వం అంతమొంది, మిత్రత్వం మరియు సహకారం పెంపొందగలవు.

'తూర్పు దృష్టి విధానం' మరియు 'తూర్పు కార్యాచరణ' విధానాలకు మధ్య గల కీలకమైన వ్యత్యాసాలు

తూర్పు దృష్టి విధానం(లుక్ ఈస్ట్ పాలసీ) అనునది ఆగ్నేయాసియా దేశాలతో ఆర్థిక బంధాన్ని బలోపేతం చేసుకోవాలనెడి భారత విదేశాంగ విధానము. ఇది ఆగ్నేయాసియా ప్రాంతానికే పరిమితం. తద్భిన్నంగా, ఆగ్నేయాసియాతోపాటు తూర్పు ఆసియా దేశాలతో కూడా ఆర్థిక మరియు రక్షణ బంధాన్ని బలోపేతం చేసుకొను భారత విదేశాంగ విధానమును 'తూర్పు కార్యాచరణ విధానము (ఆక్ట్ ఈస్ట్ పాలసీ)' అని అంటారు.

తూర్పు కార్యాచరణ విధానం యొక్క లక్ష్యాలు:

1. ప్రాంతీయ, ద్వైపాక్షిక మరియు బహుపాక్షిక స్థాయిలోని నిరంతర చర్చల ద్వారా ఆసియా–పసిఫిక్ ప్రాంతాల్లోని దేశాలతో ఆర్థిక సహకారం, సాంస్కృతిక బంధం మరియు వ్యూహాత్మక బంధాలను పెంపొందించుకొనుట.
2. భారతదేశ ఈశాన్య రాష్ట్రాలు ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలను పెంపొందించుకొనుట.
3. పసిఫిక్ దేశాలతోపాటు ఆగ్నేయాసియా దేశాలతోటి సాంప్రదాయ వాణిజ్యానికి ప్రత్యామ్నాయాలను రూపొందించుకొనుట.

పదకోశము

- **అవగాహనా ఒప్పందం (MOU):** ఆర్థిక, సాంస్కృతిక మరియు వ్యూహాత్మక సంబంధాలను పెంచుకొనుట కొరకు రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాల మధ్య రూపొందెడి పరస్పర అవగాహనా ఒప్పందము.
- **వాయువ్య సరిహద్దు మాగాణము (NWFP):** ఆంగ్లేయుల పాలనా కాలమునందు భారతదేశములో సంయుక్త / సమాఖ్య పరిపాలన అమలు చేయబడిన ప్రాంతము.
- **రాజనీతి / దౌత్యం (Diplomacy):** దేశాల మధ్య సంబంధాలను పరిరక్షించెడి ప్రభుత్వ వ్యవస్థ.
- **ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO):** ప్రపంచ దేశాల మధ్య వాణిజ్యం మరియు ఆర్థిక వ్యవహారాల కొరకు మార్గదర్శకాలను అందించెడి సంస్థ.
- **సార్క్ (SAARC):** దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార సంస్థ అనునది దక్షిణాసియా దేశాల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించుట కొరకు ఉమ్మడిగా ఏర్పాటు చేయబడిన ఒక ప్రాంతీయ సంస్థ.
- **విశ్వాస లోపము (Trust Deficit) :** దేశాల మధ్య సంఘర్షణల ఫలితంగా రూపొందెడి దౌత్యపరమైన సమస్య.
- **అలీనోద్యమము (NAM):** ఇతర దేశాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా తటస్థంగా వ్యవహరించాలని నిర్ణయించిన మూడవ ప్రపంచ దేశాల వ్యవస్థను 'అలీనోద్యమము' అని పిలుస్తారు.
- **స్టేట్ పీస్ అండ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (SPDC):** బర్మాదేశపు సైనిక ప్రభుత్వం యొక్క అధికారిక నామము.
- **బ్రెట్టన్ వుడ్స్ సిస్టం (Bretton Woods System):** ప్రపంచ దేశాల వాణిజ్య మరియు ఆర్థిక సంబంధాల కొరకు నిర్ణీత నిర్ణయాలను రూపొందించిన వ్యవస్థ.
- **అగ్రగామి శక్తి (Super Power):** ఆర్థికంగా, సైనికపరంగా అధునాతన అభివృద్ధి సాధించిన దేశాలకు 'అగ్రగామి శక్తులు' అని పేరు.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 252 11-03-2023 13:09:17

మూల్యాంకనము

I. సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. 'తూర్పు వైపు కార్యాచరణ విధానము'ను పరిచయం చేసినవారు

   అ) నరేంద్రమోడీ ఆ) ఇందిరాగాంధీ

   ఇ) నరసింహారావు ఈ) రాజీవ్‌గాంధీ

2. భారతదేశము భారత శాంతి-పరిరక్షణ దళమును (IPKF) ఏ దేశానికి పంపెను?

   అ) బంగ్లాదేశ్ ఆ) మాల్దీవులు

   ఇ) శ్రీలంక ఈ) మయన్మారు

3. 'ఆధునిక భారతదేశ రూపశిల్పి' ఎవరు?

   అ) ఎం.ఎన్.రాయ్ ఆ) బి.ఆర్.అంబేద్కర్

   ఇ) జవహర్‌లాల్ నెహ్రూ ఈ) రాజా రామ్ మోహన్‌రాయ్

4. కచ్చదీవు ఉన్న చోటు

   అ) శ్రీలంక ఆ) బర్మా

   ఇ) భూటాన్ ఈ) మాల్దీవులు

5. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన సమయంలో కాశ్మీరు రాజుగా ఉండినదెవరు?

   అ) గుర్మీత్‌సింగ్ ఆ) అమరీందు సింగ్

   ఇ) కరణ్ సింగ్ ఈ) హరిసింగ్

6. భారతదేశం ---------- దేశ పునర్నిర్మాణం (పునరావాసం) కొరకు కృషి చేసింది.

   అ) ఆఫ్ఘనిస్తాన్ ఆ) వెనిజులా

   ఇ) క్యూబా ఈ) చైనా

7. సిమ్లా ఒప్పందములో సంతకం చేసిన వ్యక్తి

   అ) ఇందిరాగాంధీ ఆ) జవహర్‌లాల్ నెహ్రూ

   ఇ) లాల్‌బహదూర్ శాస్త్రి ఈ) వి.పి.సింగ్

8. సిమ్లా ఒప్పందం కుదుర్చుకున్న ఉభయదేశాలు

   అ) ఇండియా-పాకిస్తాన్ ఆ) ఇండియా-అమెరికా

   ఇ) ఇండియా-రష్యా ఈ) ఇవి ఏవీకావు

9. 9/11 ఉగ్రదాడి జరిగిన దేశం

   అ) అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఆ) పాకిస్తాన్

   ఇ) స్పెయిన్ ఈ) ఇండియా

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 253 11-03-2023 13:09:17

10. ఐక్యరాజ్య సంస్థ స్థాపించబడిన సంవత్సరం

అ) 1945 ఆ) 1946

ఇ) 1919 ఈ) 1944

11. క్రింది కథనమును సరిచూడుము.

1) తూర్పు దృష్టి విధానము ఆగ్నేయాసియా దేశాల మధ్య ఆర్థిక బంధాన్ని పెంచుటకు ఉద్దేశించినది. ఇది ఆగ్నేయ ఆసియా ప్రాంతానికి మాత్రమే పరిమితం.

2) తద్భిన్నంగా 'తూర్పు కార్యాచరణ విధానము' అనునది ఆగ్నేయాసియా దేశాలతోపాటు తూర్పు ఆసియా దేశాలతో ఆర్థిక మరియు రక్షణ సంబంధాల బలోపేతానికి సంబంధించినదగును.

ఐచ్ఛిక జవాబులు

అ) 1 మాత్రమే సరి ఆ) 2 మాత్రమే సరి

ఇ) 1 మరియు 2 రెండునూ సరియే ఈ) 1 మరియు 2 రెండునూ సరికావు.

12. జతపరుచుము

1. నేపాల్ నూతన రాజ్యాంగం – ఎ) 2014
2. తూర్పు కార్యాచరణ విధానం – బి) 1988
3. ఆపరేషన్ కాక్టస్ – సి) 2007
4. సంజౌతా ఎక్స్‌ప్రెస్ బాంబు దాడి – డి) 2015

అ) డి ఎ బి సి ఆ) బి డి ఎ సి

ఇ) సి బి ఎ డి ఈ) ఎ డి బి సి

II. క్రింది ప్రశ్నలకు అత్యంత క్లుప్తంగా జవాబులిమ్ము.

1. 'సియాచెన్ వివాదం' గురించి తెల్పుము.
2. 'ఫరక్కా బ్యారేజ్ వివాదం' అంటే ఏమిటి?
3. ఇండియా–ఆఫ్ఘనిస్తాన్ సంబంధాల ముఖ్యత్వాన్ని వ్రాయుము.
4. రాజీవ్ – జయవర్ధనే ఒడంబడిక గురించి వ్రాయుము.

III. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులిమ్ము.

1. ఇండియా–భూటాన్ సంబంధాలను సంక్షిప్తంగా వర్ణించుము.
2. 'ఆపరేషన్ కాక్టస్' గురించి వివరించుము.
3. 'తూర్పు కార్యాచరణ విధానము' యొక్క లక్ష్యాలు ఏవి?

IV. క్రింది ప్రశ్నలకు వివరంగా జవాబులిమ్ము.

1. ఇండియా–పాకిస్తాన్ మధ్య గల 'కాశ్మీరు వివాదం' గురించి వివరించుము.
2. 'ఇండియా–చైనా సరిహద్దు సంఘర్షణ' అంటే ఏమిటో వర్ణించుము.

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 254 11-03-2023 13:09:17

3. ఇండియా–నేపాల్ సంబంధాలను పటిష్టం చేయగల్గిన సహకార అంశాలేవి?

4. చైనా యొక్క బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ పాలసీ (BRI) గురించి విశదీకరించుము.

5. "21వ శతాబ్దంలో ఇండియా–బంగ్లాదేశ్ సంబంధాలు" గురించి ఒక టిప్పణము వ్రాయుము.

6. ఇండియా–మయన్మారు దేశాల మధ్య గల రక్షణ, భద్రత మరియు సాంస్కృతిక సహకారమెట్టిది?

పరిశీలనా గ్రంథాలు

- David M. Malone, eds, The Oxford Handbook of Indian Foreign Policy, Oxford University Press, United Kingdom, 2015.
- Harsh V. Pant, Indian foreign policy: An Overview, Manchester University Press, Manchester, 2016
- David M. Malone, Does the Elephant Dance? Contemporary Indian Foreign Policy, Oxford University Press, Oxford, 2011
- V N Khanna, Foreign Policy of India, Vikas Publishing House, New Delhi, 2010
- Mohanan B Pillai and L Premashekhara, eds., Foreign Policy of India: Continuity and Change, New Century Publications, New Delhi, 2010
- J. N Dixit, Across Borders: Fifty Years of India's Foreign Policy, Picus Books, New Delhi, 1998.
- Satish Kumar, eds., India's National Security, Annual Review 2009, Routledge, New Delhi, 2010
- Satish Kumar, eds., India's National Security, Annual Review 2011, Routledge, New Delhi, 2012

అంతర్జాల సంధానాలు

- https://blog.forumias.com/article/india-pakistan-relations
- https://blog.forumias.com/article/india-bhutan-relations-2
- https://www.civilsdaily.com/indo-myanmar-relations/
- https://www.jagranjosh.com/general-knowledge/meaning-and-objectives-of-the-act-east-policy-of-india-1527251668-1
- https://forumias.com/portal/india-bangladesh-relations/
- https://blog.forumias.com/article/india-nepal-relation
- https://blog.forumias.com/article/india-maldives-relations-2

12th_Political Science_Telugu_Medium_Unit_10.indd 255 11-03-2023 13:09:18

అధ్యాయము 11

అంతర్జాతీయ సంస్థలు



అభ్యసన లక్ష్యాలు

- అంతర్జాతీయ సంస్థలను గురించి తెలుసుకొనుట.
- అంతర్జాతీయ సంస్థల ఆవిర్భావ మూలాలను కనుగొనడం.
- ఐక్యరాజ్య సమితి ఆవిర్భావముకైన నేపథ్యాన్ని విద్యార్థులకు తెలియజేయడం.
- విద్యార్థులు అంతర్జాతీయ సంస్థల విధులను ముఖ్యంగా ఐ.రా.స మరియు దాని వివిధ శాఖల విధులను తెలుసుకొనుట.
- అంతర్జాతీయ ఆర్థిక సంస్థల పాత్రను విద్యార్థులు తెలుసుకొనుట.
- మానవ హక్కుల పరిరక్షణ మరియు దానిని అభివృద్ధి చేయు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘపు పాత్రను గురించి తెలుసుకొనుట.

11.1 పరిచయం

మనం అంతర్జాతీయ సంస్థలను గురించి ఆలోచించు సమయంలో అవి 20వ శతాబ్దమునకు చెందిన చారిత్రక సంఘటనలుగాను, ముఖ్యంగా 1919వ సం॥ ఏర్పరచిన నానాజాతి సమితికి పిదప రూపొందినవిగా పరిగణించుచున్నాము. వాస్తవానికి 19వ శతాబ్దపు ద్వితీయార్థంలోనే నిర్దిష్ట సమస్యలను పరిష్కరించుటకుగాను ప్రపంచ దేశములచే ఈ సంస్థలు ఏర్పరచబడినవి. అవి: 1865 లో ఏర్పరచబడిన అంతర్జాతీయ తంతి సంఘముగా పిలువబడిన అంతర్జాతీయ దూర ప్రసార సమాచార సంఘము (ITU) మరియు 1874లో రూపొందించబడిన అంతర్జాతీయ తపాలా సంఘము. ఈ రెండు సంస్థలు ప్రస్తుతము ఐక్యరాజ్య సంస్థ యొక్క అంగములుగా ఉన్నవి. 1899 సం॥ "ది హేగ్" నగరములో జరిగిన శాంతి సమావేశము, శాంతియుతముగా యుద్ధమును నివారించు పద్ధతులను మరియు యుద్ధ సంబంధిత చట్టములను నిర్వచించినది. అంతర్జాతీయ సమస్యలను శాంతియుతముగా పరిష్కరించుకొనవలెనను తీర్మానమును ఆమోదించిన ఈ సమావేశము, దేశములకు మధ్యగల సమస్యలను పరిష్కరించుటకుగాను ఒక శాశ్వత ధర్మాసనమును 1902లో ఏర్పాటు చేసినది. ఈ సంస్థయే నేటి అంతర్జాతీయ న్యాయస్థాన ఏర్పాటుకు మూలకారణముగా ఉండినది. అయితే, 1914వ సం॥ ఆగష్టులో ప్రారంభమైన మొదటి ప్రపంచ యుద్ధము, దానివలన ఏర్పడిన మారణహోమం ఈ సంస్థల స్వల్ప అధికార పరిధిని బహిర్గతం చేసినవి. అంతేగాక దీనితోబాటు ఐరోపా దేశముల మధ్యగల సహకార సంఘము కూడా ముగింపుకు వచ్చినది. నెపోలియన్ దండయాత్రల అనంతరం ఎటువంటి చెప్పుకోదగిన యుద్ధములు జరగకపోవడమే ఈ సంస్థ యొక్క సాధనగా చెప్పవచ్చును. మొదటి ప్రపంచ యుద్ధము జరిగిన 1914వ సం॥ నుండి 1918వ సం॥ మధ్యకాలంలో ఐరోపా అతిపెద్ద మానవ నష్టమును చవిచూసినది. రెండు కోట్ల కంటే అధికమైన ప్రజలు తమ ప్రాణములను కోల్పోయిరి.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 256 06-05-2022 12:41:35

సామ్రాజ్యముల పతనం, (ఓట్టోమన్, ఆస్ట్రో – హంగేరియన్, తాత్కాలికంగా రష్యా సామ్రాజ్యము) చెకోస్లోవేకియా, ఎస్తోనియా మరియు ఫిన్లాండు వంటి కొత్త దేశముల ఆవిర్భావము, ప్రగతిశీల విప్లవకారులు రష్యాను జయించడం మరియు జర్మనీ పతనం వంటి ఒక నూతన ప్రపంచ క్రమం ఉద్భవించినది.

11.2 నానాజాతి సమితి (League of Nations)

ఉడ్రో విల్సన్ యొక్క 14 సూత్రములు (1918)



1) బహిర్గత దౌత్యం
2) సముద్రాలపై స్వేచ్ఛ
3) స్వేచ్ఛా వాణిజ్యం
4) ఆయుధాల తగ్గింపు
5) వలసరాజ్య హక్కులపై గల సర్దుబాటు
6) రష్యాలోని నియంత్రిత భూభాగములను విడిపించడం.
7) బెల్జియం సార్వభౌమాధికారాన్ని సంరక్షించడం.
8) ఫ్రెంచ్ భూభాగములను విడిపించడం.
9) ఇటలీ సరిహద్దుల పునర్నిర్మాణం
10) ఆస్ట్రియా–హంగేరి విభజన
11) బాల్కన్ సరిహద్దుల పునర్నిర్మాణం
12) టర్కీ అధికారమును తగ్గించుట
13) పోలాండ్‌ను స్వతంత్ర రాజ్యంగా మార్చుట
14) అంతర్జాతీయ దేశముల కూటమియైన నానాజాతి సమితిని స్థాపించడం.

మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు సమయంలో అమెరికా అధ్యక్షుడైన ఉడ్రో విల్సన్ 1918వ సం॥ జనవరిలో నానాజాతి సమితిని గూర్చిన తన ఆలోచనను వ్యక్తపరచెను. ఇతని అభిప్రాయమునకు గొప్ప మద్దతు లభించినది. అంతేగాక, మొదటి ప్రపంచ యుద్ధం ఏర్పరచిన మారణహోమం ఇతని అభిప్రాయమునకు మరింత బలం చేకూర్చినది. ప్రజలు, సైనిక సంఘర్షణలు జరుగక మునుపే సమస్యలను తీర్చుటకు అంతర్జాతీయ సంస్థలు అవసరమను అభిప్రాయమునకు వచ్చిరి. నానాజాతి సమితిలో అమెరికా సభ్యదేశంగా చేరనప్పటికి, ఉడ్రో విల్సన్ వర్సైల్స్ శాంతి సమావేశమునకు అధ్యక్షత వహించి నానాజాతి సమితిని ఏర్పరచెను. విల్సన్ అమెరికా కాంగ్రెస్ యొక్క ద్వి సభల ఉమ్మడి సమావేశములో క్రింది ప్రకటనను ప్రకటించెను.

"ఇది శాంతికైన హామీ. ఆక్రమణలకు వ్యతిరేకమైన పదములను కలిగియున్నది, నాగరిక ప్రపంచమును దాదాపు పతనమునకు తీసుకువెళ్ళడానికి ఇది విరోధమయినది. దీని లక్ష్యములు అందరికీ ప్రకటించబడినవి మరియు దీని అధికారములందు ఎటువంటి నేరమును కనుగొన లేము. ఈ సంఘము ఎటువంటి అంతర్జాతీయ సమస్యనైననూ పరిష్కరించగలదు".

ఈ సంఘము మొదట తాత్కాలికంగా లండన్‌లో ప్రారంభించబడినది. పిదప 1920 నుండి స్విట్జర్లాండులోని జెనీవా నగరం నుండి తన కార్యకలాపములను కొనసాగించినది. ఈ సంస్థ, ఆరంభంలో కొన్ని సమస్యలను పరిష్కరించుటలో విజయము సాధించినది. అందులో ఫిన్లాండు మరియు స్వీడన్ మధ్య నెలకొనిన ఆలెండ్ దీవి సమస్య, జర్మనీ మరియు పోలాండ్ మధ్య నెలకొనియుండిన ఎగువ సైలేసియా సమస్య, ఇరాక్ మరియు టర్కీ మధ్య నెలకొనియుండిన మొసూల్ నగర సమస్యలు ప్రధానమైనవి. అంతేగాక ఈ సమితి మరికొన్ని సమస్యలను, ప్రాముఖ్యంగా రష్యా శరణార్థుల సమస్యను మరియు అంతర్జాతీయ నల్లమందు వ్యాపారమును తుదముట్టించుట వంటి సమస్యలను పరిష్కరించుటలో విజయము సాధించినది. అంతర్జాతీయ కార్మిక సంఘము మరియు అంతర్జాతీయ శాశ్వత న్యాయస్థానములు ఈ సమితి ఆధ్వర్యంలో కొనసాగినవి. నేటి ఐక్యరాజ్యసమితికి ఇది నమూనాగా ఉండినది.

నానాజాతి సమితి మొదటి ప్రపంచ యుద్ధములో గెలుపొందిన దేశముల ఆధిక్యతలో ఉండినది. ప్రాముఖ్యంగా ఫ్రాన్స్, ఇంగ్లాండుతోపాటు శాశ్వత సభ్యులగు జపాన్ మరియు ఇటలీ దేశములు

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 257 06-05-2022 12:41:35

ఆధిపత్యము చెలాయించినవి. ప్రారంభంలో 28 సభ్యులు ప్రతినిధులుగా ఉండిన సాధారణ సభలో, ఎక్కువమంది ఐరోపా మరియు లాటిన్ అమెరికాకు చెందినవారు ఉండిరి. అందువలన ఈ సమితి కార్యకలాపములు ఐరోపా దేశములలోనే కేంద్రీకృతమైనవిగా ఉండినవి. ఆ సమయమునందు ఆఫ్రికా, ఆసియా మరియు మధ్యప్రాచ్య దేశములు ఐరోపా వలస శక్తుల ఆధిపత్యములో ఉండినవి. వలసరాజ్యములు స్వాతంత్ర్యము పొందుటకు, స్వయం ప్రభుత్వములను ఏర్పరచుకొనుటకు సమితి కొన్ని విధానములను ఏర్పరచి ఇచ్చినది. అయితే, ముందు చూపులేని ఈ విధానాలు సంస్థ విఫలమగుటకు కారణమయ్యెను.

నానాజాతి సమితి వైఫల్యమునకు గల కారణములు

ఈ సమితిలో అమెరికా సభ్యత్వం లేకపోవడం సమితి బలహీనమగుటకు ముఖ్య కారణము. జర్మనీ మరియు సోవియట్ యూనియన్‌లు ఎటువంటి ముఖ్య బాధ్యతలు స్వీకరించక నామమాత్రపు సభ్య దేశములుగానే ఉండినవి. జర్మనీ 1926లో సమితిలో చేరి, నాజీలు పరిపాలనా అధికారమును పొందిన పిదప సమితి నుండి 1933లో వైదొలిగినది. 1933లో రష్యా సమితిలో సభ్యత్వం పొందినది. కానీ, 1939లో ఫిన్లాండుపై దాడి చేసినందులకుగాను సమితి నుండి తొలగించబడినది. నానాజాతి సమితి నుండి తొలగించబడిన ఏకైక దేశము రష్యా.

మంచూరియాపై ఆక్రమణకు పాల్పడినందుకుగాను సమితి జపాన్‌ను విమర్శించిన కారణంగా 1933లో జపాన్ కూడా సమితి నుండి వైదొలిగినది. ఇథియోపియాపై దాడి జరిపి ఆక్రమించిన కారణంగా ఇటలీ యొక్క సభ్యత్వ కోరికను సమితి నిరాకరించినది. ఇట్టి ఆక్రమణలను సమితి కట్టడి చేయలేకపోయినది. 1930లో సంభవించిన ఆర్థిక మాంద్యము ఈ సమస్యలను మరింత జటిలపరిచినవి. అంతేగాక ఫ్రాన్స్ మరియు ఇంగ్లాండు ఈ దురాక్రమణలను వ్యతిరేకించలేదు. ఎందుకనగా ఈ దేశములు తమ జాతీయ రక్షణకు భంగము కలిగించని సుదూర యుద్ధములపై మొగ్గు చూపలేదు. ఈ దేశములు నానాజాతి సమితిని తృప్తి పరచు విధముగా చేసిన ప్రయత్నములు కూడా విఫలమైనవి.

1938లో జరిగిన మ్యూనిచ్ సమావేశములో జరిపిన సంప్రదింపుల ప్రకారం హిట్లర్ చెకోస్లోవేకియాను ఆక్రమించి, సుడటన్‌లాండ్‌ను తన రాజ్యములో విలీనము చేయదలచిన విషయమును బ్రిటన్ మరియు ఫ్రాన్స్ అంగీకరించినవి. 1939లో జర్మనీ సోవియట్ యూనియన్‌తో ఒడంబడిక చేసుకొన్న తర్వాత పోలాండ్‌పై దాడి చేసినది. ఈ సంఘటన సమితిపై గల అన్ని నమ్మకములను తొలగించినది. దురాక్రమణలకు పాల్పడు దేశములపై ఈ సమితి ఎటువంటి కఠిన చర్యలు తీసుకొనలేకపోయినది. అంతేగాక ఆ దేశములపై ఎటువంటి సైనిక చర్యలు చేయక, నామమాత్రపు ఆర్థిక ఆంక్షలను మాత్రము విధించినది.

సమితిలో సభ్యత్వం పొందిన దేశములను ఈ సమితి కట్టడి చేయలేకపోయినది. కావున, సమితి సభ్యత్వం పొందని దేశాలతో, సభ్య దేశములు వర్తక లావాదేవిలు సాగించాయి. సమితికి ప్రత్యేక సైన్యం లేకపోవడం వలన, సైనిక చర్యలయందు సభ్య దేశములు ముఖ్యముగా ఫ్రాన్స్ మరియు బ్రిటన్ తమ సైన్యములను పంపించవలసిన పరిస్థితి ఏర్పడినది.

చర్చావేదిక



శీర్షిక: నానాజాతి సమితి ప్రపంచ శాంతిని ఎందులకు ఏర్పరచలేకపోయినది?

క్రింది అంశములను ఆధారముగా చేసుకొని వివాదించుము.

అ) ఐరోపీయుల ఆధిక్యత

ఆ) వర్ణ వివక్షను వ్యతిరేకించలేకపోయినది.

ఇ) సమితిపై బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ మరియు జపాన్ దేశములు ఆధిపత్యం చూపినవి.

ఏదేమైనా, అత్యంత ఖర్చుతో కూడిన ఆఫ్రికా మరియు ఆసియా సమస్యలలో జోక్యము కలిగించుకొనుటకు ఏదేశము కూడా మొగ్గు చూపలేదు. ఇటువంటి సమయములోనే 1939లో సమితి నుండి సోవియట్ యూనియన్ తొలగించబడినది. ఈ

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 258 06-05-2022 12:41:35

సంఘటన నానాజాతి సమితి వైఫల్యమునకు ముఖ్య కారణముగా పరిగణించబడినది. గతంలో అమెరికా అధ్యక్షుడైన విల్సన్ పేర్కొనిన "శాంతికైన శాశ్వత రక్షణ" అను హామి అర్థరహితముగా మారినది. ఇలాంటి సందర్భములలో మరొక ప్రపంచ యుద్ధము సంభవించుటకైన సూచనలు కనిపించినవి. అలాంటి యుద్ధములు జరుగకుండా చేసి ప్రపంచ శాంతిని పరిరక్షించు, సమర్థవంతమైన అంతర్జాతీయ సంస్థల అవసరం ఉండినది. కానీ, ఆ పరిస్థితులయందు అదే సమయంలో నానాజాతి సమితిలాంటి మరో అసమర్థ సంస్థలా ఉండకూడదు అనుట అందరి ఏకాభిప్రాయంగా ఉండెను.

కృత్యము

మీ అభిప్రాయమును ఇతరులతో పంచుకొనుము

అమెరికా నానాజాతి సమితిలో సభ్యదేశంగా చేరకపోవుటయే దీని వైఫల్యమునకు ముఖ్య కారణమని నీకు తోచుచున్నదా?

11.3 ఐక్యరాజ్య సమితి (The United Nations)



నానాజాతి సమితి తన ముఖ్య లక్ష్యములను సాధించుటలో విఫలమగుటవలన, ప్రపంచ శాంతిని పరిరక్షించు అంతర్జాతీయ సంస్థ విధులు ఒక నెరవేరని కలగానే మిగిలిపోయినది. రెండవ ప్రపంచ యుద్ధము ఏడు కోట్లకు పైబడిన వారిని బలిగొనినది. ఐక్యరాజ్యసమితి ఆవిర్భావముకైన అభిప్రాయము, ప్రపంచ నాయకులను ఏకీకరించి యుద్ధమును ముగింపుకు తీసుకొని రావడంతోపాటు శాంతిని పరిరక్షించి, భవిష్యత్తులో యుద్ధములు ఏర్పడకుండుటకైన ఒక గొప్ప వ్యవస్థను ఏర్పరచినది. మరియు విడిపోయిన దేశములను సమగ్ర పరచి ఒక అంతర్జాతీయ వ్యవస్థను ఏర్పరచుటకైన కార్యకలాపములను కొనసాగించినది.

అమెరికా అధ్యక్షుడైన ఫ్రాంక్లిన్ డి రూజ్ వెల్ట్ చే రూపకల్పన చేయబడిన "ఐక్యరాజ్యసమితి" అను పేరు మొట్టమొదటగా 1942వ సం॥లో 26 దేశముల ప్రతినిధులు సంతకము చేసి అంగీకరించిన ఐక్యరాజ్యసమితికైన ఒప్పందములో ప్రస్తావించబడినది. మరియు ఈ పక్షము, అక్ష దేశముల ఆధిపత్యమునకు వ్యతిరేకముగా పోరాడి శాంతిని నెలకొల్పుటకు పోరాడుచుండినది. నానాజాతి సమితి వలె కాక, ఈ సమితి అన్ని దేశముల కూటమిలో ప్రారంభమయినది. జపాన్ యొక్క పెరల్ హార్బర్ దాడి 1941 డిసెంబరులో జర్మనీ దేశం అమెరికాపై యుద్ధం ప్రకటించిన తర్వాత ఈ ప్రయత్నాలు ముమ్మరమయ్యెను. 1944వ సం॥ ఆగస్టు నెలలో చైనా, సోవియట్ యూనియన్, ఇంగ్లాండు మరియు అమెరికా దేశముల ప్రతినిధిలు డంబార్టన్ ఓక్స్‌లో సమావేశమై నూతన అంతర్జాతీయ సంస్థకైన ప్రాథమిక సిద్ధాంతములను రూపొందించిరి. ఫలితంగా అక్టోబర్ మాసమునందు ఐక్యరాజ్యసమితి శాసనానికి తుదిరూపం ఏర్పడింది.

ఐ.రా.స యొక్క నాలుగు ముఖ్య లక్ష్యములు

- సైనిక భద్రత
- ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి
- మానవ హక్కులను రక్షించడం
- అంతర్జాతీయ న్యాయ వ్యవస్థ

1945వ సంవత్సరము జర్మనీ శరణు కోరటంచే, 50 దేశముల ప్రతినిధులు సాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో 1945 సం॥జూన్ 26న సమావేశమై ఐ.రా.స శాసనంలో సంతకం చేసిరి. 1945వ సం॥ అక్టోబర్ 24న పసిఫిక్ యుద్ధము ముగింపుకు రావడంతో అమెరికా అధికారికంగా సమితిలో చేరినది. ఇంతలో శాసనమును రూపొందించుటలో నానాజాతి సమితి ఎటువంటి సమస్యలను ఎదుర్కొనెనో అదే సమస్యలను ఐక్యరాజ్యసమితి కూడా ఎదుర్కొనినది.

ఈ ప్రధాన గందరగోళము ఎటువంటి మార్పు లేకుండా కొనసాగినది. ఒక

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 259 06-05-2022 12:41:36

కృత్యము - సామూహిక చర్చ

ఐక్యరాజ్య సమితికైన నూతన మార్గ నిర్దేశకములు

ఇది అందరికి శోధనలతో నిండిన కాలముగా ఉన్నది. ప్రపంచమంతటా గల ప్రజలు అధిక ఉద్రిక్తతతోను మరియు భయంతోను జీవించుచున్నారు. వీరు, సంస్థలు మరియు నాయకులపై నమ్మకమును కలిగియున్నారు.



బాన్ కి మూన్

ఈ అనిశ్చిత పరిస్థితులలో, మనందరి భవిష్యత్తు ఐక్యరాజ్యసమితిపైన ఆధారపడియున్నది. ఎందుకనగా, ఈ సభ అనేక దేశములను ఏకీకరించుచున్నది. అచ్చట నామమాత్రపు సంప్రదింపులు, చర్చలు మాత్రమే కాక క్రియాత్మక చర్యలు కూడా జరుగుచున్నవి. పౌర సమూహములను, వర్తకులను, దాతలను, సాధారణ ప్రజలను ప్రపంచ దేశములకు సహాయపడుటకుగాను, ప్రస్తుత సమస్యలను తీర్చుటకుగాను ఈ సభ సమగ్ర పరుచుచున్నది. అంతేగాక, శాంతిని నెలకొల్పుచున్నది. అభివృద్ధి, మానవ హక్కులు మరియు ప్రజలందరి శ్రేయస్సు మొదలగు వాటిలో ప్రతి దేశమునకు, ప్రపంచ ప్రజలందరికి గల ఏకైక నమ్మకముగా ఐక్యరాజ్యసమితి విలసిల్లుచున్నది.

సౌజన్యం: ఐక్యరాజ్యసమితికైన నూతన మార్గ నిర్దేశకములు: ఐక్యరాజ్యసమితి మాజీ సెక్రటరి జనరల్.

సామూహిక వివాదముకైన శీర్షిక: ఐక్యరాజ్య సమితి ఎంత విజయవంతముగా తన కర్తవ్యమును నిర్వర్తించుచున్నది?

దేశపు సార్వభౌమత్వమునకు, అంతర్జాతీయ అభిప్రాయములకు మధ్య ఎటుల సమతా స్థితిని సాధించుట; అసమాన స్థాయిలో గల దేశములు కలిగిన స్థితిలో ఏ విధంగా అందరికి సమమైన, అనుకూలమైన శాసనమును రూపొందించుట, ఐ.రా.స నిర్ణయాలలో ఏకాభిప్రాయం లేని సమయంలో, ఒక దేశమును సమితి నుండి సులభంగా వైదొలగకుండా చేయుట (1930లో జపాన్ ఈ విధముగా వైదొలగినది) వంటి సమస్యలన్నింటికి పరిష్కారముగా "వీటో" చట్టమును శాసన రూపకర్తలు రూపొందించిరి. ఈ వీటో అధికారము ఐక్యరాజ్యసమితి యొక్క వ్యవస్థాపక సభ్య దేశములైన చైనా, ఫ్రాన్స్, ఇంగ్లాండు, అమెరికా మరియు సోవియట్ యూనియన్‌కు ఇవ్వబడినది. ఈ దేశములు 5-శాశ్వత సభ్య దేశములుగా పరిగణించబడుచున్నవి (P-5). అంతేగాక ఐక్యరాజ్య సమితి రూపకర్తలకు నానాజాతి సమితి యొక్క వైఫల్యములను గురించిన అవగాహన ఉండుటవలన, ఆ అనుభవముతో ఐ.రా.స శాసనముకైన ముఖ్యాంశములను రూపొందించిరి. ఇందులకు ముఖ్య ఉదాహరణముగా ఐ.రా.స శాసనము, నానాజాతి సమితి ముఖ్య లక్ష్యములైన అంతర్జాతీయ భద్రతను అభివృద్ధి పరచడం మరియు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం వంటి అంశములను కలిగియుండుటను చెప్పవచ్చును.

దీనిని ప్రతిబింబించు విధముగా ఐ.రా.స నానాజాతి సమితి శాసన అధికరణం 23 వలే సాంఘిక మరియు ఆర్థిక అభివృద్ధిని ప్రాథమిక లక్ష్యముగా కలిగియున్నది. సాంఘిక మరియు ఆర్థిక అభివృద్ధిని నామమాత్రముగాకాక, యుద్ధములకు మధ్యగల సంవత్సరముల అనుభవమును ప్రధానంగా చేసుకొనియున్నది. చాలా మంది అభిప్రాయం ప్రకారం 1920 మరియు 1930 సం॥లలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం కారణంగా ప్రపంచ రాజకీయములలో గొప్ప జాతీయవాద భావనలు ఏర్పడినవి. తద్వారా ఏర్పడిన దురాక్రమణలే రెండవ ప్రపంచ యుద్ధము

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 260 06-05-2022 12:41:36



ఏర్పడుటకు ముఖ్య కారణమైనవి. ఇది ఐక్యరాజ్య సమితి ఆవిర్భావమునకు మరియు ప్రపంచ సమస్యలను సమర్థవంతముగా ఎదుర్కొనుటకు దారి తీసినది.

11.3.1 ఐక్యరాజ్యసమితి నిర్మాణము

1945 వ సం॥ ఐ.రా.స 6 ముఖ్య అంగములను కలిగియుండినది. అవి: (i) సాధారణ సభ (ii) భద్రతా మండలి (iii) ఆర్థిక మరియు సాంఘిక మండలి (iv) ధర్మకర్తృత్వ మండలి (v) అంతర్జాతీయ న్యాయస్థానం (vi) సచివాలయము. ఇందులో ధర్మకర్తృత్వ మండలి వలసవాద నిర్మూలనకైన వాస్తవ అంశములను కలిగియుండినది.

వలసవాద నిర్మూలనకు పిదప ఈ మండలి సేవలు అవసరమయ్యెను. అయినప్పటికీ ఇది ఐ.రా.స ముఖ్య అంగములలో ఒకటిగాయున్నది. ఐ.రా.స యొక్క అన్ని మండలిలు క్రమంగా సమావేశమై ముఖ్య సమస్యలను గూర్చి చర్చించుచున్నవి. సభ్య దేశముల ఓట్లను ఆధారముగా చేసుకొని ముఖ్య నిర్ణయములు, నివేదికలు ప్రకటించబడుచున్నవి. అయినప్పటికీ దీని ప్రతి మండలి ఒకదానితో ఒకటి భిన్నంగా ఉండును. ప్రత్యేకించి సాధారణ సభ ఐ.రా.స యొక్క శాసనసభగాను, భద్రతామండలి కార్యనిర్వాహణ మండలిగాను, సచివాలయం ఐ.రా.స పరిపాలనకు సంబంధించి అన్ని కార్యక్రమములను నిర్వర్తించును.

11.3.2 సాధారణ సభ (General Assembly)

ఐ.రా.స సాధారణ సభయందు సభ్య దేశములు సమావేశమై సమస్యల నిమిత్తం చర్చించును. సభ్య దేశములు విస్తీర్ణంలో పెద్దవిగా ఉన్నను, పలుకుబడి అధికముగా ఉన్నను, అన్ని దేశములకు సమానముగా ఒక ఓటు మాత్రమే ఇవ్వబడినది. ఇచ్చట ఐ.రా.స శాసనములయందు గల సమస్యలు వివాదించబడుచున్నవి. ముఖ్యముగా అంతర్జాతీయ శాంతి మరియు భద్రతా; నూతన సభ్య దేశముల ప్రవేశం, ఐ.రా.స బడ్జెట్ మొదలగు అంశములకు మూడింట రెండు వంతుల మెజారిటీతో ఒక దేశమునకు ఒక ఓటు అను నిబంధనల ఆధారంగా నిర్ణయాలు తీసుకొనబడుచున్నవి. సభ్య దేశములు ప్రతిపాదించు సమస్యలపై సాధారణ సభలో తీర్మానములు నెరవేర్చబడుచున్నవి. సాధారణ సభలో నెరవేర్చబడు తీర్మానములు ప్రపంచ జనాభాలో ఎక్కువమంది అభిప్రాయములను ప్రతిబింబించెడి విధముగా ఉండుట వలన, ఆ ప్రతిపాదనలు గౌరవించు విధముగా ఉన్నవి.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 261 06-05-2022 12:41:36

దీని ఆధారంగా అంతర్జాతీయ ఒడంబడికలు, ఒప్పందములు మరియు చట్టాలు పలు దేశాల మధ్య రూపొందును. సాధారణ సభ సమావేశం ప్రతి సంవత్సరం సెప్టెంబరు మాసమున జరుగుచున్నది. మెజారిటీ తీర్మానములు సెప్టెంబరు మరియు డిసెంబరు మాసములకు మధ్యనెరవేర్చబడుచున్నవి. ఈ సభ ప్రత్యేక సమావేశములకైన అభ్యర్థనలు భద్రతా మండలి లేదా మెజారిటీ సభ్యులచే ప్రతిపాదించబడవలెను. సాధారణ సభ యొక్క సాధారణ సమావేశములయందలి మొదటి రెండు వారములు సభ్య దేశముల అభిప్రాయములను తెలుసుకొనుటకుగాను ఇవి సాధారణ చర్చలుగా జరుపబడుచున్నవి. దీనిలో దేశాధినేతలు తీవ్రవాదం, యుద్ధం, పేదరికం, ఆకలి మరియు వ్యాధులు వంటి విస్తృత అంశాలపై తమ అభిప్రాయములను వెల్లడించుదురు. సాధారణ సభ యొక్క విధులు 6 కమిటీల ద్వారా నిర్వహించబడుచున్నవి.

ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ కార్యకలాపాల జాబితా

వ. సంఖ్య	ఖండములు	ఆపరేషన్ పేరు	ప్రాంతము	సమస్య	చర్య తీసుకొనబడిన సంవత్సరము
1	ఆఫ్రికా	కాంగోలో ఐ.రా.స కార్యకలాపం (ONUC)	కాంగో గణతంత్ర రాజ్యం	కాంగో సంక్షోభం	1960-1964
2	ఆసియా	ఐ.రా.స భారతదేశం – పాకిస్తాన్ పర్యవేక్షణ (UNIPOM)	భారతదేశం, పాకిస్తాన్	1965 భారతదేశం – పాకిస్తాన్ యుద్ధం	1965-1966
3	ఐరోపా	ఐ.రా.స పర్యవేక్షణ దళాల ఉపసంహరణ (UNDOF)	ఇజ్రాయేల్, సిరియా, లెబనాన్	యోమ్ కీపుర్ యుద్ధములో ఇజ్రాయేల్ మరియు సిరియా దళాల ఉపసంహరణ	1974
4	ఆఫ్రికా	సోమాలియాలో ఐ.రా.స ఆపరేషన్ 1 (UNOSOM I)	సోమాలియా	సోమాలియా అంతర్యుద్ధం	1992-1993
5	ఆఫ్రికా	రువాండా ఐ.రా.స కార్యకలాపం (UNAMIR)	రువాండా	రువాండా అంతర్యుద్ధం	1993-1996
6	అమెరికా	హైతీలో ఐ.రా.స కార్యకలాపం	హైతీ	హైతీలో తిరుగుబాటు మరియు సైనిక పాలన, 1991	1993-1996
7	అమెరికా	బోస్నియా మరియు హెర్జ్‌గోవినాలో ఐ.రా.స కార్యకలాపం (UNMIBH)	బోస్నియా మరియు హెర్జ్‌గోవినా	బోస్నియా యుద్ధము	1995-2002
8	ఐరోపా	కోసావాలో ఐ.రా.స తాత్కాలిక పరిపాలన కార్యకలాపం (UNMIK)	కొసావో	కొసావో యుద్ధం	1999

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 262 06-05-2022 12:41:36

9	ఆఫ్రికా	సియెర్రా లియోన్ లో ఐ.రా.స మిషన్ (UNAMSIL)	సియెర్రా లియోన్	సియెర్రా లియోన్ అంతర్యుద్ధం	1999-2006
10	ఆఫ్రికా	ఇథియోపియామరియు ఇరెత్రియాలో ఐ.రా.స మిషన్ (UNMEE)	ఇరెత్రియా ఇథియోపియా	ఇరెత్రియా ఇథియోపియా యుద్ధం	2000-2008
11	ఆఫ్రికా	సూడాన్‌లో ఐ.రా.స మిషన్ (UNMIS)	సూడాన్	రెండవ సూడాన్ అంతర్యుద్ధం	2005-2011
12	ఆసియా	తైమూర్-లెస్టేలో ఐ.రా.స సంఘటిత మిషన్ (UNMIT)	తూర్పు తైమూర్	2006 తూర్పు తైమూర్ సంక్షోభం	2006-2012
13	ఐరోపా	సిరియాలో ఐ.రా.స పర్యవేక్షణ మిషన్ (UNSMIS)	సిరియా	సిరియా అంతర్యుద్ధం	2012
14	అమెరికా	హైతీలో ఐ.రా.స న్యాయ మద్దతు కొరకైన చర్యలు (MINUJUSTH)	హైతీ	2004 హైతీ తిరుగుబాటు	2017

ఐ.రా.స భద్రత మండలిలో శాశ్వత సభ్యత్వం కొరకైన భారతదేశ ఆసక్తి

భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారతదేశ ఆసక్తి ఈ సభలో గల చారిత్రక సంబంధమును వెల్లడించునదిగా ఉన్నది. స్వాతంత్ర్యము పొందిన ప్రారంభ సంవత్సరములలో కాశ్మీర్ సంబంధిత పాకిస్తాన్ యొక్క ఆయుధ దాడులను భారతదేశం తన సిద్ధాంతముల ఆధారంగా ఐ.రా.స దృష్టికి తీసుకువెళ్ళినది. ఇందులకుగాను భారతదేశం భారీ మూల్యం చెల్లించవలసి వచ్చినది. ప్రచ్ఛన్న యుద్ధం ఉచ్ఛ స్థాయిలో ఉండిన మరియు సమ అధికారంలేని ఆ సమయంలో ఈ చర్యలే కాశ్మీర్ వివాదంలో అమెరికా జోక్యమునకు కారణమైనవి. ఇవి ఆ పరిస్థితులలో ప్రతికూల ప్రభావములను ఏర్పరచినవి. భద్రతామండలిలో భారతదేశం శాశ్వత సభ్యత్వం పొందలేని పెద్ద సమస్యగా మార్చినవి. ప్రధానంగా, శాశ్వత సభ్య దేశమైన చైనా పాకిస్తాన్ పక్షము వహించి భారతదేశము యొక్క ప్రయత్నములకు అవరోధము కలిగించుచున్నది.

భారతదేశ ఈ ఆసక్తి భద్రతామండలిలో భారత విదేశంగ విధానంపై సుదీర్ఘ చర్చకు దారి తీసినది. ఇది ఉదార స్వభావంతో అంతర్జాతీయ సంస్థకు బాధ్యతాయుతంగా ఉండు దేశమా? లేక అంతర్జాతీయ కార్యకలాపముల సాంప్రదాయాలను మార్చు అవకాశం గల దేశమా? అను అంశంపై చర్చలు జరిగినవి. ప్రస్తుతం ఆచరణలో గల అంతర్జాతీయ వ్యవస్థను కూలదోయకుండా, భారతదేశం ఒక మితమైన సంస్కర్తగా ప్రపంచ వీక్షణతో అంతర్జాతీయ వ్యవస్థలలో వశ్యతను మరియు రూపకల్పనను ఏర్పరచుచున్నదని పలు రాజకీయ మేధావులు అభిప్రాయపడుచున్నారు.

అభివృద్ధి చెందుతున్న మూడవ ప్రపంచదేశమగు భారతదేశం తనను తాను ఒక విజేతగా, నైతిక శక్తిగా భావిస్తున్నది. అభివృద్ధి చెందిన దేశాల పట్ల ఐ.రా.స అజెండా రూపకల్పనలో భారతదేశం అత్యంత విశిష్టమైన పాత్రను పోషించెనని ఐ.రా.స. మాజీ ప్రధాన కార్యదర్శి 'కోఫి అన్నన్' పేర్కొనెను. "అభివృద్ధి, రక్షణ మరియు మానవ హక్కులు విస్తృత స్వాతంత్ర్యానికి (విశాల స్వేచ్ఛ) ప్రత్యామ్నాయం కాబోవని భారతీయ ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకొని ఉన్నారు. తద్వారా బహుళైక ప్రజాస్వామ్యం ద్వారా మాత్రమే విస్తృత స్వాతంత్ర్యం సాధ్యపడగలదని ఏక దృక్పథమును పొందియున్నారు," అని న్యూఢిల్లీ సమావేశంలో కోఫి అన్నన్ ఉద్ఘాటించెను.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 263 06-05-2022 12:41:36

భద్రతా మండలియందు వీటో అధికారముపై గల విమర్శలు

ఈ అధికారం, ప్రజాస్వామ్య లక్షణములు లేనందువలనకుగాను విమర్శించబడుచున్నది. ఇది భద్రతామండలి మెజారిటీ దేశముల నిర్ణయమును ఒక వ్యక్తిగత దేశము అడ్డుకొనుటను సూచించుచున్నది. ఉదాహరణగా అమెరికా తన వీటో అధికారమును వరుసగా ఇజ్రాయెల్‌కు వ్యతిరేకమైన తీర్మానములపై ఉపయోగించుచున్నది. అంతేగాక శాశ్వత సభ్య దేశములు తమకు వ్యతిరేకమైన విమర్శల తీర్మానములపై ఈ అధికారమును ప్రయోగించుట వాడుకగా ఉన్నది. 2014లో క్రిమియా విలీనాన్ని ఖండిస్తూ తెచ్చిన తీర్మానంపై రష్యా తన వీటో అధికారమును ఉపయోగించినది. ఐదు శాశ్వత సభ్య దేశములు కూడా తమ వీటో అధికారమును ప్రజల అభీష్టాన్ని కాపాడటంకు బదులుగా తమ స్వంత రాజకీయ ప్రయోజనముల కొరకు లేదా భౌగోళిక ప్రయోజనముల కొరకు ఉపయోగించిరని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆరోపించినది.

కొందరు విమర్శకులు భద్రతామండలిలోని ఐదుగురు శాశ్వత సభ్యుల వీటో అధికారమును న్యాయరహితమైనదిగా విమర్శించుచున్నారు. 21వ శతాబ్దములో ఈ వీటో అధికారమును అంతర్జాతీయ దృష్టిలో చూసినట్లయినచో, అది అసమగ్ర అధికారముగా మరియు అంతర్జాతీయ సమస్యలకైన నడవడికలలో అవరోధముగా పరిగణించబడుచున్నది. ఈ విస్తృత వీటో అధికారము ఐక్యరాజ్యసమితిని మారణహోమం, అల్లర్లు మరియు మానవ హక్కుల ఉల్లంఘనల సమయములలో వాటిని అడ్డుకొనుటకు మరియు సంబంధిత సభ్య దేశములను వాటికి బాధ్యత వహించునట్లు చేయుటలోను శక్తిహీనముగా చేయుచున్నది. ఈ ఐదు శాశ్వత సభ్య దేశములు మినహాయించి, మిగిలిన అన్ని దేశములు ముఖ్యంగా అలీనోద్యమ సిద్ధాంత దేశములు మరియు ఆఫ్రికా యూనియన్ వీటో అధికార పరిధిని తగ్గించమని కోరుచున్నవి.

"శాంతి కొరకైన ఐక్యత"అను తీర్మానమును నెరవేర్చునపుడు జరిగిన వివాదంలో క్రమమైన ఐ.రా.స చట్టముల ప్రకారం సాధారణ సభ అధికారం, భద్రతా మండలి యొక్క "వీటో" సమస్యతో అనుసంధానమగును. 1950వ సం॥ నవంబర్ 3వ తేదీన ఐ.రా.స సభ్య దేశములలో 2/3 వంతుల మంది సభ్యులచే అంగీకరించబడిన A/RES/377 A తీర్మానము సూచించునదేమనగా, ఐ.రా.స శాసనం ప్రకారం ఒకవేళ భద్రతామండలి తన ప్రథమ లక్ష్యమైన శాంతిని పరిరక్షించుటలో విఫలమైనచో, ఆ పరిస్థితులలో అంతర్జాతీయ శాంతిని పరిరక్షించుటకుగాను సాధారణ సభ చేపట్టు చర్యలను భద్రతా మండలి అడ్డుకొనలేదు. ఈ వివరణ ద్వారా అంతర్జాతీయ శాంతి భద్రత పరిరక్షణలో సాధారణ సభ ద్వితీయ బాధ్యతను పొందియున్నది అనుట కంటే అంతిమ బాధ్యతను పొందియున్నదని తెలియుచున్నది. "శాంతి కొరకైన ఐక్యత" అను తీర్మానము ఐ.రా.స సాధారణ సభ చర్యలను మీరి భద్రతామండలి వీటో అధికారము చెల్లుబాటు కాదు అని తెలియజేయుచున్నది.

సాధారణ సభ యొక్క ఆరు ప్రధాన కమిటీలు

- నిరాయుధీకరణ మరియు అంతర్జాతీయ భద్రతా కమిటీ
- ఆర్థిక మరియు నిధుల కమిటీ
- సామాజిక, మానవతావాద మరియు సాంస్కృతిక కమిటీ
- ప్రత్యేక రాజకీయ మరియు వలసరాజ్యాల ఉపసంహరణ కమిటీ
- పరిపాలక మరియు బడ్జెట్ కమిటీ
- న్యాయ కమిటీ

11.3.3 భద్రతా మండలి (Security Council)



ఐక్యరాజ్యసమితి శాసనం ప్రకారం అంతర్జాతీయ శాంతి మరియు భద్రతలను రక్షించాల్సిన బాధ్యత భద్రతా మండలికి కలదు. ఇది

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 264 06-05-2022 12:41:36

సాధారణ సభ వలె తరుచుగా సమావేశం కాదు. కానీ, అంతర్జాతీయ శాంతి భద్రతలకు భంగం వాటిల్లినప్పుడు ఏ సమయంలోనైనా సమావేశములు జరుగును. శాంతి భద్రతలకు చట్టబద్ధంగా కట్టుబడి ఉండు భద్రతామండలి నిర్ణయాలను సభ్య దేశములు పాటించవలెను. శాంతికి ముప్పు వాటిల్లినప్పుడు ఈ సభ సంబంధిత దేశములలో పరస్పర చర్చలు జరిపి శాంతియుతంగా ఒప్పందములు చేయుటకు మరియు దాడులను అడ్డుకొనుటకు ప్రయత్నించును. అంతేగాక పరస్పర చర్చల ద్వారా యుద్ధ విరమణ ప్రకటనను వెల్లడించుటకు, ఆర్థిక ఆంక్షలు విధించుటకు, లేక ఐ.రా.స సభ్య దేశముల అంగీకారముతో సైనిక చర్యలను ఉపయోగించుటకు ఈ సభకు అధికారము కలదు.

భద్రతా మండలి శాంతిని నెలకొల్పుటకుగాను శాంతి పరిరక్షణ కార్యకలాపాలను కొనసాగించును. భద్రతా మండలిలో 15 మంది సభ్యులు గలరు. ఇందులో 5 శాశ్వత సభ్యులు మరియు ఇతర పది మంది సభ్యులు వంతుల వారిగా సాధారణ సభచే రెండు సంవత్సర కాలమునకు ఎన్నుకోబడుదురు. ఈ మండలిలో ఒక నిర్ణయం తీసుకొనవలెననుచో మొత్తం గల 15 ఓట్లలో 9 ఓట్లు అవసరమగును. అయినప్పటికీ 5 శాశ్వత సభ్యులలో ఎవరైనను ఆ తీర్మానమునకు వ్యతిరేకముగా "వీటో" హక్కును ఉపయోగించినచో ఆ తీర్మానము నెరవేర్చబడదు. ప్రస్తుతం మరింత శాశ్వత సభ్యులను భద్రతామండలిలో చేర్చుటకు ప్రతిపాదనలు జరుగుచున్నవి. ఇందు నిమిత్తముగా ఐ.రా.స సభ్యత్వ దేశములతో చర్చలు జరుగుచున్నవి.

11.3.4 ఆర్థిక మరియు సాంఘిక మండలి (Economic and Social Council)



ఐ.రా.స యొక్క ఆర్థిక మరియు సాంఘిక మండలికైన 54 సభ్యులు అన్ని ఖండములకు ప్రాతినిధ్యపరచు ఉద్దేశ్యముతో 3సం॥ల కాలమునకు ఎంపిక చేయబడుచున్నారు. ఈ మండలి ఐ.రా.స యొక్క కేంద్ర వ్యవస్థగా ఆర్థిక మరియు సాంఘిక బాధ్యతలను సమగ్రంగా నిర్వర్తించుచున్నది. ఐ.రా.స యొక్క 70% పథకములు జీవన ప్రమాణమును పెంచుట, పేదరికమును నిర్మూలించు దిశగా పూర్ణ ఉపాధి ఏర్పాటు, ఆర్థిక మరియు సాంఘిక అభివృద్ధిని సాధించడం వంటి అంశముల ఆధారితముగా రూపొందించబడినవి. ఇది అభివృద్ధి చెందు దేశముల ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించుట, మానవ హక్కుల పరిరక్షణ, పేదరిక నిర్మూలనకు ప్రపంచ సహకారాన్ని పెంపొందించుట వంటి విధులను నిర్వర్తించును. మండలి ఈ కార్యకలాపములను కొనసాగించుటకుగాను మూడు ప్రత్యేక సంస్థలను తన ఆధ్వర్యంలో కలిగియున్నది అవి: ఆహార మరియు వ్యవసాయ సంస్థ (FAO), ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO), ఐక్యరాజ్యసమితి విద్య, వైజ్ఞానిక మరియు సాంస్కృతిక సంస్థ (UNESCO), ఐ.రా.స యొక్క అభివృద్ధి పథకములు (UNDP), ఐక్యరాజ్యసమితి బాలల అత్యవసర నిధి (UNICEF) మరియు ఐ.రా.స యొక్క శరణార్థుల కొరకైన ఉన్నత కమిషనర్ (UNHCR).

11.3.5 ధర్మకర్తృత్వ మండలి (Trusteeship Council)



ఐ.రా.స శాసనం ప్రకారం ధర్మకర్తృత్వ మండలి, మునుపటి 11 వలసరాజ్యాల భూ ప్రాంతముల నిర్వహణను పర్యవేక్షించుచున్నది. రెండవ ప్రపంచ యుద్ధం ముగింపు సమయంలో, ఈ ప్రాంతముల ప్రజల అభివృద్ధి కొరకు స్వయంపాలన, లేక స్వాతంత్ర్యము పొందునట్లు చేయుటకైన ఒక నూతన పద్ధతిగాను ఇది రూపొందించబడినది.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 265 06-05-2022 12:41:37

ఈ 11 ప్రాంతములు మరియు 70కి పైబడిన వలస ప్రాంతములు స్వాతంత్ర్యం పొందుటకు ఐ.రా.స సహాయపడినది. 1994లో చివరి వలస ప్రాంతమైన పలావ్ (Palau) విడుదల పొందడంతో ధర్మకర్తృత్వ మండలి, తన విధులను నిలిపివేయుటకు మరియు అవసరమైనప్పుడు మాత్రము ఈ మండలి సమావేశమగుటకు తీర్మానించినది. ఐ.రా.స భద్రతామండలిలో శాశ్వత సభ్యులుగా ఉన్న చైనా, ఫ్రాన్స్, ఇంగ్లాండు, రష్యా మరియు అమెరికా దేశములచే ధర్మకర్తృత్వ మండలి రూపొందినది. ఒక సభ్యునికి ఒక ఓటు అను నిష్పత్తిలో సాధారణ మెజారిటీతో నిర్ణయాలు తీసుకొనబడును. వలసరాజ్యాల నిర్మూలన కార్యకలాపములు పూర్తయిన ఈ కాలములో ధర్మ కర్తృత్వ మండలి ప్రధానము కానిదిగా పరిగణించబడుచున్నది.

11.3.6 అంతర్జాతీయ న్యాయస్థానము (International Court of Justice)

ఐ.రా.స ముఖ్య అంగముగా అంతర్జాతీయ న్యాయస్థానము విలసిల్లుతున్నది. ఇది నెదర్లాండులో గల "ది హేగ్" నగరంలో అమరియున్నది. అంతర్జాతీయ న్యాయస్థానము (ICJ) లేదా ప్రపంచపు న్యాయస్థానము 1945లో రూపొందించబడి 1946వ సం॥ నుండి తన విధులను నిర్వర్తించుచున్నది. ఇంతకు పూర్వం ఇది ఒక శాశ్వత మధ్యవర్తిత్వ న్యాయస్థానముగా ఉండెను. ఈ న్యాయస్థానము అంతర్జాతీయ చట్టముల ప్రకారము దేశములకు మధ్య ఏర్పడు సమస్యలను పరిష్కరించుచున్నది. కానీ, ఈ న్యాయస్థానము వ్యక్తిగత దావాలను విచారించదు. ఏదైనా దేశము ఈ న్యాయస్థాన విచారణ అనవసరమని అభిప్రాయపడినచో తనంతట తాను వైదొలగవచ్చును. దీనికంటూ ప్రత్యేక ఒప్పంద నియమ నిబంధనలు లేవు. ఈ న్యాయస్థాన విచారణను కోరు దేశము, తప్పనిసరిగా ఈ న్యాయస్థాన తీర్పులను ఆచరణలోనికి తీసుకొనవలెను.



1946వ సం॥ నుండి ఈ న్యాయస్థానము 150కి పైబడిన కేసులను విచారించి తీర్పు ఒసగియున్నది. అందులో ప్రధానంగా ఆర్థిక హక్కులు, పర్యావరణ పరిరక్షణ, రవాణా హక్కులు, సైన్యమును ఉపయోగించకుండా ఉండుటకు, దేశముల అంతర్గత వ్యవహారములలో జోక్యం చేసుకొనకపోవుటకు, దౌత్య సంబంధములు, బంధీలను విడిపించడం, ఆశ్రయం మరియు జాతీయత వంటి సమస్యలను పరిష్కరించుచున్నది. ఈ న్యాయస్థానపు 15 న్యాయమూర్తులు వేర్వేరు దేశములకు చెందినవారు మరియు వీరు 9 సంవత్సరముల కాలమునకు ఎన్నుకొనబడుచున్నారు. ఈ న్యాయమూర్తులను సాధారణ సభ మరియు భద్రతామండలి కలిసి ఎన్నుకొనుచున్నవి. ఈ న్యాయస్థానము మరియు దాని కార్యాలయము "శాంతి భవనము"గా విలసిల్లుతున్నది. ఈ భవనము కార్నేట్ ట్రస్టు అనబడు లాభాపేక్షలేని సంస్థచే అంతర్జాతీయ శాశ్వత న్యాయస్థానపు ప్రధాన కార్యాలయంగా నానాజాతి సమితికి ఒసగబడినది. ఐ.రా.స ఈ భవనమును ఉపయోగించుటకైన వార్షిక నిధిని ఈ ట్రస్టుకు ఇచ్చుచున్నది. భద్రతామండలి ఈ న్యాయస్థానమునకు కేసులను సిఫార్సు చేయుచున్నది.

కృత్యము

అంతర్జాతీయ న్యాయస్థానమునకు సిఫార్సు చేయబడిన అతి ప్రాముఖ్యమైన కేసులను గురించి తెలుసుకొనుము.

11.3.7 సచివాలయము (The Secretariat)

ఐ.రా.స. యొక్క సచివాలయ నిర్వాహకులు ఐ.రా.స యొక్క ఇతర ప్రధాన అంగములకైన ప్రణాళికలను మరియు విధానములను రూపొందించుచున్నారు. ఈ కార్యాలయముకైన

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 266 06-05-2022 12:41:37

ప్రధాన కార్యదర్శిని సాధారణ సభ, భద్రతా మండలి సిఫార్సు మేరకు నియమించును. ప్రధాన కార్యదర్శి 5 సం॥ల కాలమునకు నియమింపబడును. అతను పదవి కాలము పూర్తయిన పిదప కూడా మరలా ఆ పదవికి నియమింపబడవచ్చును. ప్రధాన కార్యదర్శి ఐ.రా.స.కైన ప్రధాన నిర్వహణ అధికారిగా ఇతర అంగములను వాటి అధికారులను నిర్వహించవచ్చును. వీరు అంతర్జాతీయ పౌర సేవకులుగా పిలువబడుచున్నారు.

ప్రధాన కార్యదర్శిల జాబితా

1) ట్రిగ్వే లి (నార్వే), 1946 – 1952
2) డేగ్ హామర్స్‌కిజి ఓల్డ్ (స్వీడన్), 1953 – 1961
3) యూ–తాండట్ (బర్మా, ప్రస్తుతం మియన్మార్), 1961 – 1971
4) కుర్ట్ వల్డీం (ఆస్ట్రియా), 1972 – 1981
5) జేవియర్ పెరస్ డి కుల్లర్ (పెరూ), 1982 – 1991
6) బూట్రోస్ బూట్రోస్ ఘలీ (ఈజిప్టు), 1992 – 1996
7) కోఫి అన్నన్ (ఘనా), 1997 – 2006
8) బాన్–కీ–మూన్ (కొరియా గణతంత్రం), 2007 – 2016
9) ఆంటోనియో గుట్‌రస్ (పోర్చుగల్), 2017 నుండి

ఒక నిర్ధిష్ట దేశపు ప్రతినిధిగా ఉండు రాయబారి వలె కాక, 193 సభ్యదేశములలోను పౌర సేవకులుగా వీరు సేవలందించుచున్నారు. మరియు వారు పనిచేయు ప్రభుత్వముల నుండి కాక, ప్రధాన కార్యదర్శి నుండి ఆదేశాలు తీసుకొందురు. సచివాలయపు ప్రధాన కార్యాలయము న్యూయార్క్ నగరములో కలదు. దీని ఇతర కార్యాలయములు జెనీవా, వియన్నా, నైరోబి, అడిస్ అబాబా, బైరూట్, శాంటియాగో మరియు బ్యాంకాక్ నగరములలో కలవు. సభ్య దేశముల నుండి పొందిన 16,000 సిబ్బందితో సచివాలయపు అధికారులు రోజువారి విధులను నిర్వహించుచున్నారు.

ఈ విధులు చాలా విస్తృత స్థాయిలో ఉన్నవి. శాంతి పరిరక్షణ నుండి, అంతర్జాతీయ వివాదములకైన మధ్యవర్తిగా, సాంఘీక మరియు ఆర్థిక స్థాయి గురించిన సమాచారముల సేకరణ, అంతర్జాతీయ ఒప్పందములకైన ప్రధాన పనులను చేయడం మరియు అంతర్జాతీయ సమావేశములను ఏర్పాటు చేయడం వంటివి ఇందులో కలవు. సచివాలయం యొక్క విధులు బహుముఖమైనవి. అందులో గల జాతీయ ప్రభుత్వముల ఒత్తిళ్ళను మీరి తన అంతర్జాతీయ లక్ష్యాలను సాధించడం దీని ప్రధాన కర్తవ్యం.

ప్రధాన కార్యదర్శి భద్రతా మండలి వ్యవహారములలో దృష్టి సారించి, అంతర్జాతీయ శాంతి భద్రతలకు భంగము కలిగించు వ్యవహారములలో తన అభిప్రాయమును తెలియజేయవచ్చును. ప్రధానంగా వివాదములను పరిష్కరించుటకు లేక సంబంధిత దేశముల వివాదములను శాంతియుతంగా పరిష్కరించుటకు ఇతడు తన కార్యాలయమును ఉపయోగించవచ్చును. అంతేకాక మానవతా సమస్యలు లేదా ప్రాముఖ్యత కలిగిన సమస్యలకైన నడవడికలను చేపట్టవచ్చును.

ఐ.రా.స కుటుంబము అతి పెద్దది. ఇందులో 15 ఏజెన్సీలు, పలు పథకములు మరియు సంస్థలు యున్నవి. ఇందులో కొన్ని నానాజాతి సమితి కాలములోనే ఏర్పడినవి. ప్రత్యేకంగా అంతర్జాతీయ కార్మిక సంస్థ మరియు కొన్ని సంస్థలు స్థాపించబడి గుర్తించదగిన సమస్యలను మరియు వివాదములను పరిష్కరించు వ్యవస్థగా ఐ.రా.స స్థాపించబడిన నాటి నుండి ఉన్నవి. ఇందువలన ఐ.రా.స. వైవిధ్యభరితంగా విలసిల్లుచున్నది. ఈ సంస్థలు స్థాపించబడిన కాలము నాటి నుండి తదుపరి వచ్చిన పది సంవత్సరములలో వీటి సేవ అత్యధికముగా విస్తరించినది. ఐ.రా.స ఈ సంస్థలకు ఆధ్వర్యం వహించి విధులను కొనసాగించుచున్నది. తత్ఫలితంగా పలు నూతన సంస్థలు రూపొందించబడి శాశ్వతముగాను, తాత్కాలికంగాను తమ కార్యకలాపములను కొనసాగించుచున్నది. ప్రత్యేకించి ఐ.రా.స యొక్క

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 267 06-05-2022 12:41:37

శరణార్థుల హై కమిషనర్ వంటివి చెప్పుకోదగినవి. ఈ సంస్థలు శాశ్వత సంస్థలుగా తమ సేవలందించ పోవుటలేదు. ఐ.రా.స చరిత్రలో ఇటువంటి పలు సంస్థలతో కలిసి పనిచేయటం మనము చూడవచ్చును. ప్రస్తుతం ఐ.రా.స 3000కు పైబడిన ప్రభుత్వేతర సంస్థలతో కలసి పనిచేయుచున్నది.

దూరదృష్టితో 1945లో రూపొందించబడిన ఐ.రా.స శాసనం ఆర్టికల్ 77, ప్రభుత్వేతర సంస్థలతో కలిసి పనిచేయుటకు కావలసిన ఏర్పాటులను చేసింది. ఐ.రా.స నూటికి పైబడిన సంస్థల ద్వారా మానవతావాద సేవలను కొనసాగించగలుగుచున్నది. ఉదాహరణ ఐ.రా.స దౌత్య కమిటీ బోస్నియా మరియు హెర్జ్‌గోవినాల మధ్య 1995 –2002 సంవత్సరములకు మధ్య తన కార్యకలాపములను కొనసాగించినది. 32 ప్రభుత్వేతర సంస్థలు ఐ.రా.స కార్యదర్శికి ఒక లేఖను 2007వ సంవత్సరము వ్రాసిరి. అందులో ఐ.రా.స శాంతి పరిరక్షించు దళాలను యుద్ధ ప్రాంతములకు పంపించుటకు అనుమతించని సూడాన్‌పై చర్య తీసుకోమని కోరిరి.

ఆర్థిక మరియు సాంఘీక మండలి (ECOSOC) ఐ.రా.స కుటుంబ వ్యవస్థగా ఆ పనులను సమగ్రపరచుచున్నది. దీని ముఖ్య బాధ్యత అభివృద్ధికైన అంతర్జాతీయ ఐక్యతను ఏర్పరుచుటయే. భద్రతామండలి ఏవిధముగా సైన్య భద్రతను ఒసగుచున్నదో, అదేవిధముగా ఆర్థిక మరియు సాంఘీక మండలి ఆర్థిక భద్రతను ఒసగుచున్నది. అయినప్పటికీ, 1930లో ఏర్పడిన ఆర్థిక మాంద్యము కారణముగా రెండవ ప్రపంచ యుద్ధము సంభవించిన పరిస్థితిని ఐ.రా.స. శాసనకర్తలు తేలికగా తీసుకొనలేరు. ఈ మండలి ఐ.రా.స యొక్క అంగము, ఐ.రా.స యొక్క అనేక విదేశీ వ్యవహారాలు మరియు ప్రాంతీయ కమిటీలతో పోలిస్తే తక్కువ అధికారములను కలిగియున్నది. ప్రపంచ వ్యాప్తముగా మానవ హక్కులను పరిరక్షించుటకు మరియు పర్యవేక్షించుటకు మానవ హక్కుల కమిషన్ పనిచేస్తున్నది. ఐ.రా.స ఇతర సంస్థలు సాంఘీకాభివృద్ధిని ప్రధానముగా చేసుకొను విధముగా మహిళాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, నేరాల నివారణ మరియు మాదక ద్రవ్యాల నిర్మూలన వంటి సమాజ అభివృద్ధి పథకాలపై దృష్టి పెట్టుచున్నది. అయినప్పటికీ ఆర్థిక మరియు సాంఘీక మండలి లక్ష్యము నెరవేరని కలగానే యున్నది. వాస్తవానికి దీని అధికారము మూడు సోదరిమణుల సంస్థల ద్వారా కట్టడి చేయబడుచున్నది. అవి: (i) ప్రపంచ బ్యాంకు, (ii) అంతర్జాతీయ ద్రవ్య నిధి, (iii) ప్రపంచ వాణిజ్య సంస్థ.

11.4 ప్రపంచ బ్యాంకు (The World Bank)



వాషింగ్‌టన్ నగరములో గల ప్రపంచ బ్యాంకు వాస్తవానికి పునర్నిర్మాణ మరియు అభివృద్ధికైన అంతర్జాతీయ బ్యాంకు. (IBRD) ప్రపంచ బ్యాంకు లేదా బ్యాంకుల సమూహము 1945లో రూపొందించబడి అభివృద్ధి చెందుచున్న దేశములకు గణనీయమైన నిధులను మరియు సలహాలను అందించుచున్నది. "ప్రపంచ బ్యాంకు" అను పేరు పునర్నిర్మాణ మరియు అభివృద్ధికైన అంతర్జాతీయ బ్యాంకు యొక్క ఆర్థిక చట్ట విభాగం ద్వారా 1944వ సం॥ జూలై 22న బ్రెట్టన్ ఉడ్స్ సమావేశములో అందించిన నివేదికలో మొట్టమొదట ఉపయోగించబడినది. ఈ బ్యాంకు యొక్క ప్రధాన ఉద్దేశ్యము పేద ప్రజల అభివృద్ధి పేద దేశములలో తన ఐదు సంస్థల ద్వారా పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించుట, జీవన ప్రమాణమును పెంచుట వంటి కార్యకలాపములలో తన నిధి ఆధారములను, అంతులేని అనుభవమును ఉపయోగించుచున్నది. ప్రపంచ బ్యాంకు నిర్వహణ సభ్య దేశములచే కొనసాగించబడుచున్నది. సభ్య దేశములే ఋణములిచ్చువారుగాను, ఋణములు పుచ్చుకొనువారుగాను, దాతలుగాను ఉన్నవి.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 268 06-05-2022 12:41:37

చర్చా వేదిక



ప్రపంచ బ్యాంకు ప్రస్తుతం రాజకీయ ఆధిపత్యం కల్గియున్నదా? ఇది పక్షపాతియా? నిష్పక్షపాతియా?

ప్రపంచమునందలి దాదాపు అన్ని అభివృద్ధి చెందుచున్న దేశములు ప్రపంచ బ్యాంకు యొక్క సహాయమును రుణాలు మరియు మాన్యములు, సాంకేతికత సహాయం మరియు విధాన రూపకల్పన సలహాల రూపములో పొందుచున్నవి. ఈ బ్యాంకు విస్తృతంగా కార్యకర్తలను కలిగియున్నది. ప్రధానంగా ప్రభుత్వ సంస్థలు, పౌర సాంఘీక వ్యవస్థలు, ఆర్థిక సహాయము పొందు ఇతర సంస్థలు మరియు ప్రైవేటు రంగములకు చెందిన వారి ద్వారా పనిచేస్తున్నది. ప్రపంచ బ్యాంకు యొక్క ప్రధాన లక్ష్యమైన పేదరిక నిర్మూలన మరియు జీవన ప్రమాణాభివృద్ధి మొదలగునవి ఏ మార్పులు లేకుండా కొనసాగుచున్నవి. కానీ, ప్రస్తుత నూతన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తన విధానములలో మార్పులను తెచ్చుచున్నది. అభివృద్ధి బాటలో ఏర్పడు సవాళ్ళను ఎదుర్కొనుటకుగాను సంస్థలు ప్రజలతో సన్నిహితముగా ఉంటే మాత్రము సరిపోదు. అవి అంతర్జాతీయ సవాళ్ళను ఎదుర్కొనే విధముగా ప్రభుత్వ రంగము, ప్రైవేటు మరియు పౌర సమాజములో గల సమర్థవంతులను విలీనం చేయవలెను. ఈ సవాళ్ళను ఎదుర్కొను విధముగా వ్యూహాత్మక ప్రాధాన్యతలపై దృష్టి నిలిపి, వాణిజ్య నమూనాలో సంస్కరణలు రూపొందించి, పాలనా విధానాన్ని మెరుగుపరచెను. ఈ సంస్కరణలు స్వాలంబనమైనవి, వినూత్నమైనవి, సమర్థవంతమైనవి, ప్రభావవంతమైనవి మరియు పారదర్శకమైనవి. ఇవి క్రింద పేర్కొన్న ఐదు ప్రధాన రంగాల్లో అమలుచేయబడినవి.

రుణాల పద్ధతులలో సంస్కరణలు: అత్యంత ఆధునిక సేవలు మరియు రుణ పద్ధతుల ద్వారా ఈ బ్యాంకు రుణగ్రహీతల అవసరములకు అనుగుణముగా సమర్థవంతముగా బాధ్యతలను నిర్వహించుచున్నది. క్షుణ్ణమైన పర్యవేక్షణ ద్వారా స్థిరమైన ప్రయోజనములను పొందుటకు మార్గమును సుగమం చేయుచున్నది. అనురక్షిత పెట్టుబడులపై ప్రత్యక్ష చర్యలను బలోపేతం చేయడం వంటి కార్యకలాపములను కొనసాగించుచున్నది.

పలుకుబడి మరియు భాగస్వామ్య ప్రగతి: డైరక్టర్ల బోర్టులో అదనపు సీట్లను అభివృద్ధి చెందని ఉప-సహారా ఆఫ్రికా దేశములకు కేటాయించడం వలన, అభివృద్ధి చెందుతున్న దేశాల ఓటు అధికారమును పెంచుతున్నది. కావున, అభివృద్ధి చెందుతున్న మరియు పరివర్తన దేశముల ప్రాతినిధ్యం మరియు వాటి ప్రభావమును ఈ బ్యాంకు పర్యవేక్షించుచున్నది.

బాధ్యతాయుతమైన, మంచి ప్రభుత్వమును ఏర్పాటుచేయటం : ఇందులో కీలకమైన భాగంగా బ్యాంకు అన్ని శాఖలలో మరియు దేశములలో అవినీతికి వ్యతిరేకమైన చర్యలను చేపట్టును. పేదరిక నిర్మూలన కొరకు సమర్థవంతమైన మరియు బాధ్యాతాయుతమైన ప్రభుత్వ అభివృద్ధికైన అన్ని అవకాశాలను ఏర్పరచడం దీని ప్రధాన లక్ష్యం.

ప్రపంచ బ్యాంకు ఐదు సంస్థలు

- పునర్నిర్మాణం మరియు అభివృద్ధికైన అంతర్జాతీయ బ్యాంకు
- అంతర్జాతీయ అభివృద్ధి సమాఖ్య
- అంతర్జాతీయ విత్త సంస్థ
- బహుళజాతి పెట్టుబడులకైన భద్రతా హామి సంస్థ
- పెట్టుబడి వివాదాల పరిష్కారానికైన అంతర్జాతీయ కేంద్రం

అత్యంత పారదర్శకమైన, బాధ్యతాయుతమైన సమాచారము అందించడం: ఈ బ్యాంకు సమాచార విధానం ఇందులకైన అవకాశమును ఏర్పరచుచున్నది. బ్యాంకు తన సమర్థతను మరియు అనుభవాన్ని విస్తృతంగా అందరికి తెలియజేసే విధంగా, మునుపెన్నడూ లేనంతగా తన ప్రణాళికలు మరియు కార్యక్రమములను గురించిన సమాచారములను అందించును.

ఆధునీకరించబడిన వ్యవస్థ : అభివృద్ధికైన ఉన్నత భాగస్వామిగా బ్యాంకు అనేక సంస్కరణలను

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 269 06-05-2022 12:41:37

పరిచయం చేయును. ఈ సంస్కరణలు మూడు ప్రధాన రంగాల్లో రూపొందాయి. అవి:

(i) వినియోగదారులకు ఆధునిక రుణాలు, మేథోపరమైన సహాయం మరియు సేవలను అందిస్తుంది. ప్రధానంగా పేదరిక నిర్మూలన కార్యకలాపములలో సహాయపడుచున్నది. (ii) అనుభవాన్ని బ్యాంకు తన సంస్థలయందు మరియు బాహ్యంగాను పంచుకొనును. (iii) బ్యాంకు నిర్మాణం, ప్రక్రియలు మరియు వ్యవస్థలను ఆధునీకరించుచున్నది.

38 మంది సభ్యులతో 1946లో ప్రపంచ బ్యాంకు కార్యకలాపాలు ప్రారంభమైనప్పటి నుండి, సభ్య దేశములు మరియు ప్రపంచస్థితిలో నాటకీయ మార్పులను తెచ్చినది. వలస రాజ్యాల ఆధిక్యత నుండి విముక్తి పొందిన పలు దేశములు ఈ బ్యాంకులో సభ్య దేశములుగా చేరినవి. దానితోబాటు బ్యాంకు మరియు సభ్యదేశము అభివృద్ధికైన అవసరములు మరింత పెరిగినవి.

ప్రపంచ బ్యాంకునందు ఐదు సంస్థలు కలవు. అవి: (i) అంతర్జాతీయ అభివృద్ధి మరియు పునర్నిర్మాణ బ్యాంకు, (ii) అంతర్జాతీయ అభివృద్ధి సమాఖ్య, (iii) అంతర్జాతీయ విత్త సంస్థ సంస్థ, (iv) బహుపాక్షిక పెట్టుబడుల హామీ సంస్థ (v) పెట్టుబడి వివాదాల పరిష్కారానికైన అంతర్జాతీయ కేంద్రము.

అంతర్జాతీయ అభివృద్ధి మరియు పునర్నిర్మాణ బ్యాంకు (IBRD) : IBRD ముఖ్య లక్ష్యము మధ్య ఆదాయము పొందు దేశములు మరియు తక్కువ ఆదాయముకైన రుణములను పొందు దేశములలో పేదరిక నిర్మూలన మరియు స్వాలంబనమైన అభివృద్ధిని ఏర్పరచడం, హామి ఇవ్వడం, విశ్లేషణ మరియు సలహాలను అందించుట అగును. 1945వ సం॥లో ఏర్పాటైన ఈ బ్యాంకునందు 184 సభ్య దేశములు కలవు. దీని నికర ఆదాయం మరియు ఆర్థిక సంవత్సరములో పొందు ఆదాయముగా 2018 సం॥ జూన్ మాసమునందు 698 బిలియన్ అమెరికన్ డాలర్లను కలిగియుండినది.

అంతర్జాతీయ అభివృద్ధి సంఘం (IDA) : సభ్యదేశముల సహకారముతో పేద నిర్మూలనకైన వడ్డీలేని రుణములు, మాన్యములను సభ్యుల నుండి ఆర్థిక సహాయముగా పొంది, పేద దేశములకు సహాయము చేయుచున్నది. 1960వ సం॥లో స్థాపించబడిన ఈ సంఘము 24 మిలియన్ల అమెరికా డాలర్లను జూన్ 2018వ ఆర్థిక సంవత్సరములో నిర్వహించినది.

అంతర్జాతీయ విత్త సంస్థ (IFC): అభివృద్ధి చెందుచున్న దేశాలలో ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించుటకుగాను అవసరమగు రుణాలను ప్రైవేటు రంగమునకు ఇచ్చుచున్నది. 1956వ సం॥ స్థాపించబడిన ఈ సంస్థయందు 176 సభ్యదేశములు కలవు. 2018వ ఆర్థిక సంవత్సరములో 23.3 బిలియన్ల అమెరికా డాలర్లను పెట్టుబడిగా పెట్టినది.

బహుపాక్షిక పెట్టుబడుల హామీ సంస్థ (MIGA): ఈ సంస్థ అభివృద్ధి చెందుతున్న దేశములలో ప్రైవేటు రంగ పెట్టుబడులను పెంచుచున్నది మరియు ఒప్పందములు, వివాదములు, యుద్ధములు మరియు ద్రవ్య అస్థిరత వలన ఏర్పడు సమస్యల నుండి పెట్టుబడికైన హామీ ఇచ్చును. 1988 సం॥లో స్థాపించబడిన ఈ సంస్థయందు 164 సభ్యులు కలరు. ఈ సంస్థ నికర వ్యాపారం రికార్డు స్థాయిలో 5.3 బిలియన్ డాలర్లకు చేరుకొన్నది.

పెట్టుబడుల వివాదాలను తీర్చుటకైన అంతర్జాతీయ కేంద్రము (ICSID): ఈ సంస్థ అభివృద్ధి చెందుచున్న దేశములయందు విదేశీ పెట్టుబడులను ఆదరించుచున్నది. అంతేగాక పెట్టుబడి సంబంధిత వివాదాలను పరిష్కరించుచున్నది. 1966లో స్థాపించబడిన ఈ సంస్థయందు 140 సభ్యులు కలరు.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 270 06-05-2022 12:41:37

11.5 అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (IMF)



అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రపంచమునందలి అతి పెద్ద ఆర్థిక సంస్థ. 1930లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం కారణంగా, 1944లో బ్రెటన్ ఉడ్స్ సమావేశములో ఈ సంస్థ స్థాపించబడింది. ఈ సంస్థ ఏర్పాటైన పిదప దేశములు తమ పొరుగు దేశముల వద్ద రుణములు అభ్యర్థించడం తగ్గింపబడెను.

సభ్యదేశముల శ్రేయస్సు మరియు అవసరములకు అనుగుణంగా స్వల్ప మరియు మధ్యంతర నిధులను అందిస్తుంది. దానితోబాటు ఆ దేశముల ఆర్థిక విధానములు సరళత్వమును ఏర్పరచి, ద్రవ్య విలువ తగ్గించి, పోటీని అడ్డగించి వర్తకమును రక్షించుచున్నది.

అంతర్జాతీయ ద్రవ్య నిధి ఆవశ్యకత:

ఇది ఒక స్వతంత్ర సంస్థయగును. ఇందులో 185 సభ్యదేశములు కలవు. ఆర్థిక స్థిరత్వమును ఏర్పరచి అభివృద్ధిని సాధించడం దీని ప్రధాన లక్ష్యం. ఇందులో భాగస్వామ్యంగా ఉన్న సభ్య దేశములు సహకార పద్ధతులు, కేటాయింపు ఆధారితముగా నిధులను అందించుచున్నది. దీనికి బదులుగా IMF తన సభ్యదేశముల స్థూల ఆర్థిక విధాన సలహా, మిగులు చెల్లింపు, సమాన ఆర్థిక సహాయం, సాంకేతిక సహాయం మరియు జాతీయ ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరచుటకైన శిక్షణను ఒసగుచున్నది. ఐ.రా.స యొక్క అనేక స్వయంప్రతిపత్తి సంస్థలలో IMF ఒకటి. మరియు ఐ.రా.స యొక్క ప్రత్యేక, శాశ్వత పర్యవేక్షకునిగా ఉన్నది. ఈ సంస్థ యొక్క ఆర్టికల్ 1 క్రింది ప్రధాన లక్ష్యములను సూచించుచున్నది.

- ఒక శాశ్వత సంస్థగా అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక సహకారమును ఏర్పరచుచున్నది మరియు అంతర్జాతీయ ఆర్థిక సమస్యలను తీర్చుటకై ఆలోచనలను మరియు సమగ్ర కార్యకలాపములకైన పద్ధతులను రూపొందించుచున్నది.
- విస్తృత స్థాయిలో సమతుల్యమైన అంతర్జాతీయ వాణిజ్య అభివృద్ధికైన అవకాశములను ఏర్పరచుచున్నది. అంతేగాక అధిక ఉపాధి మరియు ఆదాయాన్ని రక్షించి ఉత్పాదక శక్తుల అభివృద్ధిని లక్ష్యముగా గల ఆర్థిక విధానాన్ని అనుసరించాలని సభ్య దేశములకు సలహానిచ్చుచున్నది.
- ద్రవ్య మార్పిడి రేట్లలో స్థిరత్వం, సభ్య దేశాల మధ్య క్రమబద్ధమైన పరివర్తనలకైన పద్ధతులను రూపొందించుట మరియు పోటీ కారణముగా ఏర్పడు ద్రవ్య మారకపు విలువ తగ్గింపును నిరోధిస్తుంది.
- సభ్య దేశములకు మధ్య జరుగు లావాదేవీల ద్వారా బహుళజాతి విదేశీ మారకద్రవ్యాలను ఏర్పరచును మరియు ప్రపంచ వాణిజ్య అభివృద్ధికి అడ్డంకిగా గల విదేశీ మారకద్రవ్య నిష్పత్తిపై గల అవరోధములను తొలగించుచున్నది.
- తన సాధారణ వనరులను సభ్యదేశములకు తాత్కాలికంగా ఉపయోగించి తమను రక్షించుటకుగాను నమ్మకమును కలిగియున్నది. తద్వారా వారి మిగులు చెల్లింపులలో ఏర్పడు హెచ్చుతగ్గులు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో బాధింపులు ఏర్పరచని విధముగా శ్రద్ధ వహించుచున్నది.
- సభ్యదేశముల మధ్య చెల్లింపులు సమయంలో ఏర్పడు అస్థిరత్వ ప్రభావమును మరియు దాని కాల పరిధిని తగ్గించుచున్నది.
- ప్రధానముగా ఈ సంస్థ ఒక అంతర్జాతీయ సంస్థగా దూరదృష్టితో తన బాధ్యతాయుతమైన కార్యకలాపముల ద్వారా అంతర్జాతీయ అభివృద్ధి మరియు పరివర్తనా పద్ధతులను నిర్వహించుచున్నది.

అంతర్జాతీయ ద్రవ్య నిధి విధులు :

ఈ సంస్థ విస్తృత స్థాయిలో గల విధులను వాటి ముఖ్యత్వం అనుసరించి నిర్వర్తించుచున్నది.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 271 06-05-2022 12:41:37

సభ్యుల ఆర్థిక విధానాన్ని పర్యవేక్షించుట:

ఇందులో సభ్యత్వం పొందిన దేశములు ఈ సంస్థ లక్ష్యమునకు తగినట్లుగా తమ ఆర్థిక విధానమును రూపొందించుకొనవలయును. ఈ సంస్థ ప్రపంచమునందలి అన్ని దేశముల ఆర్థిక విధానమును పర్యవేక్షించు ప్రధాన సంస్థగా ఉన్నది.

చెల్లింపు అవసరములకైన తాత్కాలిక నిధిని మంజూరు చేయుట:

చెల్లింపు అవసరములకైన రుణాలను ఈ సంస్థ సభ్యదేశములకు తాత్కాలికంగా అందించును. అదనంగా ఇది సభ్యదేశాలకు ప్రత్యక్ష నిధులను అందిస్తుంది. అంతేకాక చెల్లింపులకు అవసరమగు నిధిని ఇతర మార్గముల ద్వారా సేకరించి, పేద దేశములకు షరతులులేని రుణములు మంజూరు చేసి, ఆ దేశములలో పేదరికమును అంతము చేయుటకైన ప్రయత్నములు చేయుచున్నది.

అల్పాదాయ పేదరిక నిర్మూలనం: ఈ ప్రయత్నములయందు ప్రపంచ బ్యాంకు ఇతర అభివృద్ధికైన భాగస్వాములతో కలసి పనిచేయుచున్నది. అదనంగా రుణ భారముల నుండి దేశములు విముక్తి చెందుటకై రెండు అంతర్జాతీయ ప్రయత్నములు చేయుచున్నది. అవి: 1) అధిక రుణ భారములో గల పేద దేశములు (HIPC) 2) బహుళజాతి రుణ విముక్తి యత్నం, (MDRI).

బాహ్య నిధులను సమీకరించడం:

ఈ సంస్థ సభ్య దేశముల ఆర్థిక విధాన ఆచరణకు అవసరమైన నిధిని పలు అంతర్జాతీయ ఋణదాతల నుండి సమీకరించుచున్నది. సభ్యదేశముల ఆర్థిక భవిష్యత్తును తెలుసుకొనుటకైన ముఖ్య సమాచారములను ఈ సంస్థ విధాన అధ్యయనములు మరియు ప్రతిపాదనల ద్వారా పెట్టుబడిదారులు మరియు ఆర్థిక మార్కెట్లకు అందిస్తుంది. ఇందు మూలముగా ఆర్థిక విధానముపై పెట్టుబడిదారులు మరియు మార్కెట్ల నమ్మకమును పెంచుచున్నది.

అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థను బలోపేతం చేయటం:

ఈ సంస్థ అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థకైన కేంద్రముగా ఉన్నది. తన సభ్య దేశములకు అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థ సంబంధిత ఆలోచనలను మరియు సహాయములను అందించుచున్నది. ఈ సంస్థ తన ముఖ్య కర్తవ్యముగా ఇతర బహుళ జాతి ఆర్థిక సమస్యలను పరిష్కరించు విధముగా అంతర నిబంధనల సహాయముతో వాటిని నియంత్రించడం మరియు మెరుగుపరచడం వంటి విధులను కలిగియున్నది.

అంతర్జాతీయ ద్రవ్య సరఫరాను ప్రపంచ స్థాయిలో పెంచడం:

ప్రపంచ అవసరాలకుగాను ఈ సంస్థ తన సార్వత్రిక నిల్వలను అందించుచున్నది. దీనిని ప్రత్యేక డ్రాయింగ్ హక్కు (SDR) అని పిలుచుదురు. ఈ ప్రత్యేక హక్కుల ద్వారా సభ్యదేశాలు తమ సార్వత్రిక నిల్వలను మారదగిన ద్రవ్యముతో మార్పిడి చేయవచ్చును.

సాంకేతిక సహాయం మరియు శిక్షణల ద్వారా సమర్థతను పెంచడం:

ఈ సంస్థ సభ్య దేశములకు ఉన్నత శిక్షణ మరియు సాంకేతిక సహాయములను, ఆర్థిక విధానములకైన నమూనాలను మరియు ఆర్థిక నిర్వహణలకైన నైపుణ్యము పెంచు విధముగా అందించుచున్నది. ఈ శిక్షణ మరియు సహాయముల ద్వారా విధానములు విఫలము చెందుట మరియు వ్యతిరేక ప్రభావములను ఏర్పరచుట వంటి వాటిని నిరోధించు విధముగా ప్రణాళికలైన నమూనాలు మరియు నిబంధనలను ఒసగుచున్నది. ఈ కార్యకలాపములు ప్రధానముగా అభివృద్ధి చెందు దేశములకు తమ వనరులను పరిరక్షించుటకు మరియు సంస్థలు విఫలము చెందకుండా ఉండుటకు సహాయపడును.

సమాచార మార్పిడి మరియు పరిశోధనలు:

అంతర్జాతీయ ద్రవ్య నిధి, దాని సభ్య దేశాల ఆర్థిక విధానాలను గురించి ఆర్థిక విశ్లేషణలు మరియు గణాంకాలు పొందుటకైన ప్రధాన మూలం. ఈ సంస్థ

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 272 06-05-2022 12:41:37

తన సమాచారములను వెల్లడించు విధముగా లెక్కలేనన్ని నివేదికలు అధ్యయనాలు మరియు ప్రత్యేకమైన గణాంక వివరములను ప్రకటించుచున్నది. ప్రత్యేకించి తన ఆర్థిక విశ్లేషణ మరియు సభ్య దేశములకు అందించు సలహాలను, ఆలోచనలను మెరుగుపరచు విధంగా, పలు పరిశోధనలను వాటి ప్రాముఖ్యత మరియు విధానములను అనుసరించి కొనసాగించుచున్నది. దీని ప్రకటనలను పత్రికలయందు వ్యాసాలుగాను, పరిశోధనా నివేదికలుగాను క్రియాచరణ పత్రాలు, అధికారిక పత్రాలు మరియు అంతర్జాలముయందును చూడవచ్చును.

అయినప్పటికీ, సేవా రంగములను వాణిజ్యమయం చేయుట ద్వారా కార్పొరేట్ సంస్థలకు సంస్థల ఆదరణ చూపుచున్నదని IMF విమర్శలను ఎదుర్కొనుచున్నది. ప్రత్యేకించి విద్య, వైద్య రంగము, ప్రజా సంక్షేమ పథకములు వంటి వాటిని లాభదాయకమైన వ్యాపార ఎంపికగా చేయుచున్నది మరియు అంతర్జాతీయ కార్పొరేట్ వ్యాపారానికి అనుకూలంగా పనిచేయడానికి సార్వభౌమ ప్రభుత్వములను బలవంతం చేయుచున్నదని ఈ సంస్థ విమర్శలను ఎదుర్కొనుచున్నది.

11.6 ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB)

అంతర్జాతీయ ద్రవ్యనిధి దాదాపు స్వీయ నిధులపై ఆధారపడియున్నది. కానీ, బహుళజాతీయ అభివృద్ధి బ్యాంకులు (MDB) తమ సేవలకు ఎక్కువగా వాటాదారుల సహకారంపై ఆధారపడుతాయి. ప్రత్యేకించి వారి ఆర్థిక కార్యకలాపాలలో తక్కువ వడ్డీ ఋణములను అందించడం, సబ్సిడీలు మరియు పేద దేశాలకుగాను వడ్డీలేని ఋణములు ఇమిడియున్నవి.

బహుళ జాతీయ అభివృద్ధి బ్యాంకులను మూడు విధములుగా వర్గీకరించవచ్చును. అవి: (i) ప్రపంచవ్యాప్త, (ii) ప్రాంతీయ మరియు (iii) ఉప ప్రాంతీయబ్యాంకులు. ఈ బ్యాంకుల విభజన వాటి ప్రాదేశిక పరిధిని నిర్ణయించును. తద్వారా బాహ్య అంచనాలతో మాత్రమే కాకుండా, సాధారణ కొలమానాల ద్వారా కూడా వాటి మధ్య గల సారూప్యత మరియు తేడాలను సులభముగా గుర్తించవచ్చు.

బహుళ జాతీయ అభివృద్ధి బ్యాంకులు పైన ప్రస్తావించిన మూడు విభాగములను కలిగియున్న ఒక ఖండము నందు మాత్రము ప్రత్యక్షంగా తమ కార్యకలాపములు కొనసాగించుచున్నవి. అవి: ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB), ఆఫ్రికా అభివృద్ధి బ్యాంకు (AfDB), ఆసియా మౌలిక సదుపాయముల మరియు పెట్టుబడుల బ్యాంకు (AIIB), నూతన అభివృద్ధి బ్యాంకు (NDB), అంతర అమెరికా అభివృద్ధి బ్యాంకు (IADB), ఇస్లామిక్ అభివృద్ధి బ్యాంకు (IDB), ఐరోపా పెట్టుబడుల బ్యాంకు (EIB). 1930వ సం॥ చివరలో మరియు 1940 ప్రారంభంలో బహుళ జాతి బ్యాంకులు సమకాలీన ఆర్థిక వృద్ధి కొరకు ఏర్పరచబడినవి. ఇవి ప్రధానంగా ప్రఖ్యాత ఆంగ్లేయ ఆర్థికవేత్త అయిన జాన్ మేనార్డ్ కీన్స్ ప్రస్తావించినట్లుగా యుద్ధానంతర పరిస్థితుల ఆర్థిక మరియు సాంఘీక అవసరములకుగాను రూపొందించబడినవి. దీనిని బలోపేతం చేయు విధంగా అమెరికా ఆర్థిక నిపుణులైన హారిడెక్సటర్ వైట్ దూరదృష్టితో కొన్ని సంస్థలను ఏర్పరచెను.

వైట్ 1942వ సంవత్సరము ఇందులకైన మార్గమును ఏర్పరచు విధముగా అభివృద్ధిని ప్రధాన లక్ష్యముగా చేసుకొని ఒక విన్నపమును ఐ.రా.సకు అందించెను. ఐక్య మరియు సహకార దేశములకైన అంతర్జాతీయ ద్రవ్య సంస్థకు పునర్నిర్మాణ మరియు అభివృద్ధికైన బ్యాంకును రూపొందించమని కోరెను. ఇది యుద్ధానంతర అంతర్జాతీయ ద్రవ్యసంస్కరణలకైన ప్రాథమిక సిద్ధాంతములను ఒసగినది. ఈ విన్నపము యుద్ధానంతర సమస్యలను ఎదుర్కొను విధముగా రెండు సంస్థలను అధికారము, వనరులు మరియు మౌలిక సౌకర్యములను కలిగియుండు విధముగా రూపొందించమని కోరినది.

ప్రపంచ బ్యాంకు బహుళజాతి బ్యాంకులు మరియు ఆసియా అభివృద్ధి బ్యాంకు వంటి సభ్యదేశ ప్రభుత్వాల నిధులతో అభివృద్ధికి బాధ్యత వహించును. క్యూబా మరియు ఉత్తర కొరియా మినహా, ప్రపంచములోని దాదాపు అన్ని దేశాలు బహుళజాతి బ్యాంకుల్లో సభ్యత్వం

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 273 06-05-2022 12:41:37

పొందినవి. వీరు తమ భాగస్వామ్యమును బ్యాంకు స్థాపించబడిన నాటినుండి అందించుచున్నారు. అంతేగాక ఋణములను పొందుచున్నారు. జల విద్యుత్ ఆనకట్టలు, నీటి పారుదల ప్రాజెక్టులు, రవాణాభివృద్ధి, చమురు మరియు గ్యాస్ ప్రాజెక్టులు వంటి పెద్ద స్థాయి అభివృద్ధి పథకములు, పేదరికమును తగ్గించే మరియు అభివృద్ధి లక్ష్యంగా ఉండే ఆర్థిక కార్యకలాపాలను పెంచే సామర్థ్యాన్ని కలిగియున్నవని బహుళ జాతీయ బ్యాంకులు పేర్కొనినవి. అయినప్పటికీ, వీటికి వ్యతిరేకంగా విమర్శలు కూడా వచ్చినవి. బ్యాంకులు ప్రస్తావించిన విధముగాకాక ఈ పథకములు పర్యావరణము, మరియు ఆ ప్రాంతము నందలి ప్రజల జీవితమును నాశనము చేయుచున్నవని విమర్శలు వచ్చినవి. పలువురు ఈ బ్యాంకు ప్రణాళికను ఆ ప్రాంత ప్రజల సంక్షేమమునేకాక సాంఘీక, ఆర్థిక మరియు పర్యావరణము బాధింపునకు గురిచేసి, ప్రతికూల ఫలితములను ఏర్పరచినవని వాదించిరి.

ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB) ఒక ప్రాంతీయ బహుళజాతి ఆర్థిక సంస్థ. ఇది ఆసియా మరియు ఫసిఫిక్ దేశములయందు పేదరికమును తగ్గించుటకైన కార్యకలాపములను కొనసాగించుచున్నది. 1966లో రూపొందించబడిన ఈ బ్యాంకులో 62 సభ్యదేశములు కలవు. వాటిలో ఎక్కువ భాగం ఆసియా–పసిఫిక్ ప్రాంతానికి చెందినవి. ఈ బ్యాంకు పెట్టుబడి వాటాగా 44 బిలియన్ల అమెరికా డాలర్లను మరియు నిల్వగా 7.9 బిలియన్ల అమెరికా డాలర్లను కలిగియున్నది. 1966లో ప్రారంభమైనప్పటి నుండి 2002వ సంవత్సరం వరకు ఈ బ్యాంకు 98.831 బిలియన్ల డాలర్ల రుణములను ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగములకు ఒసగినది. అంతేగాక 5 బిలియన్ల డాలర్ల రుణములను ప్రాజెక్టులకు పంపిణీ చేసినది. దాని నుండి 500 మిలియన్ల డాలర్లను వార్షిక ఆదాయముగా పొందియున్నది.

ఆసియా అభివృద్ధి బ్యాంకు యొక్క "పేదరిక తగ్గింపు వ్యూహము"ను (PRS) ప్రధాన లక్ష్యముగా చేసుకొని దీర్ఘకాల వ్యూహాత్మక ముసాయిదా (LTSF 2001 - 2015) ఏర్పాటైనది. ఆసియా అభివృద్ధి బ్యాంకు యొక్క ఈ పదిహేను సంవత్సరముల ప్రణాళిక, ప్రపంచ వ్యాప్తంగా పేదరికంలో నివసించే వారి సంఖ్యను సగానికి తగ్గించే లక్ష్యాన్ని సాధించుటకుగాను ఐ.రా.స మిలినియం అభివృద్ధి లక్ష్యాలకు ఎంపికయినది. ఈ బ్యాంకు ప్రస్తావించిన విధముగా, దాని అభివృద్ధి పథకములు ఆసియా మరియు పసిఫిక్ దేశములయందలి ప్రజల జీవన ప్రమాణమును, ప్రత్యేకించి ఆసియా ఒక రోజుకు ఒక డాలర్ కంటే తక్కువ ఆదాయము పొందు 900 మిలియన్ల ప్రజల జీవన ప్రమాణమును పెంచడం తమ ప్రథమ లక్ష్యమని తెలిపినది. అంతేగాక దీని ప్రధాన లక్ష్యములుగా ఆర్థికాభివృద్ధి, మానవ అభివృద్ధి, మహిళా సంక్షేమము, మంచి ప్రభుత్వము, పర్యావరణ పరిరక్షణ, ప్రైవేటు రంగ అభివృద్ధి మరియు ప్రాంతీయ సహకారమును కలిగియున్నది. ఈ బ్యాంకు ప్రస్తుతము ప్రపంచ దేశములను ఐదు భౌగోళిక భాగములుగా విభజించి, వాటికి తగినట్లుగా కార్యకలాపములను కొనసాగించుచున్నది. అవి: 1) తూర్పు మరియు మధ్య ఆసియా 2) మెక్కాంగ్ 3) పసిఫిక్ 4) దక్షిణ ఆసియా 5) ఆగ్నేయ ఆసియా. ఈ ప్రాంతీయ రంగములు వాటి దేశములకైన ప్రణాళికలు మరియు కార్యక్రమాలను చేపట్టుచున్నది. ఇతర బ్యాంకుల వలే ఆసియా అభివృద్ధి బ్యాంకు కూడా తన నిధులను వాటాదారుల నుండి పొందుచున్నది. 62 సభ్యదేశాలలో జపాన్ మరియు అమెరికా దేశములు అత్యధికంగా 15.9 శాతము వాటాను కలిగియున్నవి.

షాంగై సహకార సంస్థ
క్విండావో తీర్మానము యొక్క కీలక నిర్ణయములు

- ప్రతిష్టాత్మకమైన చైనా పట్టు రహదారికైన చొరవలయందు (BRI) విలీనమవుటకు భారతదేశము నిరాకరించినది.
- షాంగై సహకార ప్రాంతంలో సమగ్ర భద్రత కోసం భారతదేశము సురక్షిత వ్యూహాన్ని రూపొందించినది.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 274 06-05-2022 12:41:37

షాంగై సహకార సంస్థ (SCO)

- ఇది ఒక ఐరోపియ – ఆసియా ప్రాంతపు రాజకీయ, ఆర్థిక మరియు భద్రతా సంస్థగా 2001లో ప్రారంభించబడినది. దీని ప్రధాన కార్యాలయం బీజింగ్‌లో కలదు.
- దీని ఆవిర్భావమునకు కారణముగా "షాంగై ఫైవ్" అనబడు ఐదు దేశములు ఉండినవి. (1996లో చైనా, రష్యా, కజికిస్తాన్, కిర్గిస్తాన్ మరియు తజికిస్తాన్ దేశములను కలిగిన బహుళజాతి సంస్థగా ఇది షాంగై నగరములో ప్రారంభించబడినది.)
- దీని క్రియాత్మక సిద్ధాంతము "షాంగై ఉత్సాహము" అని పిలువబడుచున్నది. ఇది సయోధ్య, మంచి ఆలోచనలు, ఇతర సంస్కృతుల పట్ల గౌరవం, ఇతర దేశముల అంతర్గత విషయాలలో జోక్యం చేసుకోకపోవడం మరియు అలీనోద్యమం వంటి లక్షణములను కలిగియున్నది.
- షాంగై సహకార సంస్థ ఎనిమిది సభ్యులను కలిగియున్నది. అవి: భారతదేశం, కజికిస్తాన్, చైనా కిర్గిస్తాన్, పాకిస్తాన్, రష్యా, తజికిస్తాన్ మరియు ఉజ్బెకిస్తాన్.
- 2018వ సంవత్సరములో జరిగిన సమావేశమునందు మొదటిసారిగా భారతదేశము శాశ్వత సభ్యదేశముగా కలుసుకొనినది. 2017 జూన్‌లో తజికిస్తాన్‌లో జరిగిన అట్లాంటా శిఖరాగ్ర సమావేశములో ఇండియాతోపాటు పాకిస్తాన్ కూడా శాశ్వత సభ్య దేశంగా చేరినది.
- వీటితో పాటు షాంగై సహకార సంస్థ పర్యవేక్షణకు 4 దేశాలు, చర్చా సమావేశాల నిర్వహణకు 6 దేశాలు బాధ్యత వహిస్తున్నాయి.

పెట్రోలియం ఎగుమతి దేశముల సంస్థ (OPEC)

ఆసియా ప్రీమియం (Asian Premium)

- ఇది చమురు విక్రయ సమయంలో ఒపెక్ [OPEC] దేశములు ఆసియా దేశములపై అదనపు ధరలను వసూలు చేయుటను సూచించును.
- ఇది 1986లో మార్కెట్ ఆధారిత ముడి చమురు ధరల స్థాపనలో మూలాలను కలిగియున్నది.
- ప్రపంచ మార్కెట్‌లో ఆసియా ప్రాంతముకైన చమురు ధరలను మూడు ముఖ్య మార్కెట్లు తీర్మానించుచున్నవి. అవి:
  బ్రెంట్: ఐరోపా మార్కెట్ యొక్క లైట్ స్వీట్ చమురు ప్రతినిధిత్వ సంస్థ.
  అమెరికా మార్కెట్ ప్రతినిధియైన వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (WTI).
  దుబాయ్ /ఓమెన్: మధ్య తూర్పు మరియు ఆసియా మార్కెట్‌కైన దేశములు.
- ముడి చమురు యొక్క ధరల స్థాయిని, భవిష్యత్ వర్తక ధరలను ఆధారముగా చేసుకొని, దానికైన మార్కెట్ ధరను తీర్మానించుటలో అమెరికా మరియు ఐరోపా ప్రధాన పాత్రను పోషించుచున్నవి. ఆసియా దేశములైన దుబాయ్ / ఓమన్ దేశముల వర్తక భాగస్వామ్యం ముడిచమురు ధరలను మరియు మార్కెట్‌ను తీర్మానించుట లేదు.
- ఇందువలన ఐరోపా దేశములు మరియు అమెరికాతో పోల్చినప్పుడు ఆసియా దేశములు పెట్రోలు ఉత్పత్తులకు ఒకటి నుండి రెండు డాలర్ల వరకు అధిక ధరను చెల్లించవలసియున్నది. ఈ ధర వ్యత్యాసమునే "ఆసియా ప్రీమియం" అందురు.

ఒపెక్ (OPEC) సమాఖ్య

- ఇది కొన్ని దేశాల ఉమ్మడి చమురు సంస్థ. సభ్య దేశములకు మధ్య ఒకే విధమైన సమగ్ర పెట్రోలియం విధానమును ఏర్పరచటం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. తద్వారా పెట్రోలియమును ఉపయోగించు దేశములకు పెట్రోలియం ఉత్పత్తుల ధరలను స్థిరమైనవిగా మరియు సురక్షితమైనదిగా నిరంతరం ఇవ్వటం జరుగుచున్నది. దానితోపాటు ఈ వృత్తిలో పెట్టుబడి పెట్టిన మూలధనమునకు మంచి లాభమును అందివ్వడం కూడా దీని ముఖ్య ఉద్దేశం.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 275 06-05-2022 12:41:37

- దీని ప్రధాన కార్యాలయం ఆస్ట్రియాలోని వియన్నా నగరములో కలదు.
- ఈ సంస్థ 1960వ సం॥లో జరిగిన బాగ్దాద్ సమావేశము ద్వారా ఇరాన్, ఇరాక్, కువైట్, సౌదీ అరేబియా మరియు వెనిజులా దేశములను సభ్య దేశములుగా చేర్చుకొని ప్రారంభించబడినది.
- ఈ దేశములు ప్రపంచ చమురు ఉత్పత్తిలో 44 శాతాన్ని మరియు ప్రపంచపు నిర్ధారిత చమురు వనరులలో 81.5 శాతమును కలిగియున్నది.

అంతర్జాతీయ అణుశక్తి సంఘము (International Atomic Energy Agency)

- ఇది ప్రవంచదేశాల మధ్య అణుశక్తికైన సాంకేతికత మరియు నైపుణ్యముల సహకారానికి ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ.
- ఇది 1957 జూలైలో ఐ.రా.సచే అంతర్జాతీయ స్వయంప్రతిపత్తి సంస్థగా స్థాపించబడినది. ఈ సంస్థ తన స్థానాన్ని కొనసాగించుటకు ప్రత్యేక అంతర్జాతీయ ఒప్పందమును కలిగియున్నది.
- ఈ సంస్థ ఐ.రా.స యొక్క సాధారణ సభ మరియు భద్రతా సమితికి తన నివేదికలను సమర్పించుచున్నది.
- ఇది అణు విజ్ఞాన పరిజ్ఞానాన్ని సురక్షితంగా మరియు శాంతియుతంగా ఉపయోగించుటకైన విధులను నిర్వర్తించుచున్నది.
- ఇది ఐ.రా.స యొక్క అంతర్జాతీయ శాంతి మరియు భద్రతలకైన, స్థిరమైన అభివృద్ధికిగాను ఏర్పరచబడిన గమ్యాలను చేరుకొనుటకు తన వంతు కృషి చేస్తున్నది.
- ఈ సంస్థ ప్రధాన కార్యాలయము ఆస్ట్రియాలోని వియన్నా నగరములో కలదు. (IAEA)లో భారతదేశము సభ్యత్వము పొందియున్నది.
- ఈ సంస్థ అణు ఆయుధ వ్యాప్తిని అడ్డుకొనుచున్నది. అంతేకాక, అణుశక్తి సంబంధిత వస్తువులు మరియు సాంకేతికత దుర్వినియోగమును అడ్డుకొనుచున్నది.
- 2009వ సం॥ భారత ప్రభుత్వము మరియు అణుశక్తి సంఘముల మధ్య పౌర అణు సౌకర్యాల ఒక ఒప్పందం సంతకం చేయబడినది. తరువాత 2014లో భారతదేశము దానిని సవరించి అదనపు నిబంధనగా (అమెరికా, భారతదేశ అణుఒప్పందములో భాగంగా) ఒక భద్రతా ఒప్పందమును అణుశక్తి సంఘముతో చేసుకొనినది.
- అదనపు నిబంధన (Additional Protocol) అనునది సర్వదేశ అణుశక్తి సంఘము యొక్క ముఖ్య ఉపకరణము. భద్రతా నిబంధనల ప్రకారము, ఒక దేశపు అణుశక్తి పథకములు మరియు అన్ని అణుశక్తి వస్తువుల వినియోగమును శోధించు అధికారము ఈ సంస్థకు కలదు.

బంగాళాఖాత బహుళరంగ సాంకేతిక ఆర్థిక సహకార మండలి (BIMSTEC)

- ఇది ఒక ప్రాంతీయ మండలి. దీని ఏడు సభ్య దేశములైన బంగ్లాదేశ్, భూటాన్, భారతదేశము, నేపాల్, శ్రీలంక, మయన్మార్ మరియు థాయ్‌లాండ్ భౌగోళికపరంగా దగ్గరైన బంగాళఖాత ప్రాంతములో అమరియున్నవి.
- ఇది ఒక ఉపమండల సమాఖ్యగా 1997వ సం॥ జూన్ 6లో బ్యాంకాక్ తీర్మానము ప్రకారము స్థాపించబడినది.
- దీని సచివాలయము ఢాకాలో కలదు.

దక్షిణ - దక్షిణ సహకారము (SSC)

- దక్షిణ - దక్షిణ సహకారము, ప్రపంచము నందలి దక్షిణ ప్రాంతములో గల దేశములు తమలో అభివృద్ధికైన సాంకేతికతను మార్పిడి చేయబడుటను సూచించును.
- 1955లో జరిగిన బాండూంగ్ సమావేశము SSC ఏర్పడుటకు కారణమైనది.

భారతదేశము, బ్రెజిల్, దక్షిణాఫ్రికా సమాఖ్య (IBSA)

- ఇది ఒక సర్వదేశ త్రైపాక్షిక సంస్థ. భారతదేశము, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశముల మధ్య అంతర్జాతీయ సహకారం పెంపొందుట కొరకు రూపొందించబడినది.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 276 06-05-2022 12:41:37

❖ ఇది 2003 జూన్ 6న జరిగిన బ్రెజిలియా తీర్మానము ప్రకారం, భారతదేశము, బ్రెజిల్ మరియు దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రులచే అధికారికంగా స్థాపించబడినది.

అభివృద్ధికైన IBSA సహకార యంత్రాంగము– పేదరికము మరియు ఆకలిచావులను నిర్మూలించుటకుగాను IBSA నిధులు.

❖ ఇది తన ముఖ్య ఉద్దేశముగా మానవ అభివృద్ధికైన పథకములను అభివృద్ధి చెందుచున్న దేశములలో ప్రవేశపెట్టి పేదరికము మరియు ఆకలిచావులకు వ్యతిరేకముగా పోరాడుచున్నది.

❖ ఇందులకుగాను సభ్యదేశములు వ్యక్తిగతముగా ఒక సంవత్సరమునకు ఒక మిలియన్ డాలర్లను ఒసగుచున్నది.

❖ ఈ నిధిని ఐ.రా.సలో గల దక్షిణ – దక్షిణ సహకార సంఘపు కార్యాలయం (UNOSSC) నిర్వహించుచున్నది.

ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సమాఖ్య (NATO – 1949)

ఈ సమాఖ్య 1949లో అమెరికా, కెనడా మరియు పలు ఐరోపీయ దేశములు సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకముగా ఏర్పరచినదగును.



నాటో ఒప్పందము సంతకమగుట

ఇది యుద్ధేతర కాలంలో పశ్చిమ దేశాలతో అమెరికా చేసుకొన్న మొదటి శాంతియుత సైనిక ఒప్పందము. ఈ ఒప్పందం సంతకం చేయటం ద్వారా, ఆ దేశములయందు ఏదైనా సైనిక దాడులు జరుగు సమయంలో అమెరికా తనంతటతాను సహాయమందించవలెనని సభ్యదేశములు ఆశించినవి. సుదీర్ఘ చర్చల అనంతరం 1949వ సం॥ ఈ ఒప్పందం సంతకం చేయబడినది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా, బెల్జియం, డెన్మార్క్, ఫ్రాన్స్, కెనడా, ఐస్‌ల్యాండ్, పోర్చుగల్, ఇటలీ, లక్సంబర్గ్, నెదర్‌లాండ్స్, నార్వే మరియు ఇంగ్లాండు దేశములు తమలో ఏ ఒక్కరైనను బెదిరింపు మరియు భద్రతా సమస్యలను ఎదుర్కొన్నచో మిగిలిన దేశములు సమిష్టిగా సహాయపడవలెనని తీర్మానము చేసుకొనిరి. ఈ నాటో (NATO) ఒప్పందము ద్వారా పశ్చిమ ఐరోపా ప్రాంతం అమెరికా యొక్క ఏకఛత్రాధిపత్యం (One Umbrella) క్రిందకు తీసుకురాబడినది. ఏదేమైనను ఇది ప్రచ్ఛన్న యుద్ధమునకు దారితీసినది. ఈ సమస్య పరిష్కరింపబడిన పిదప, పలు సోవియట్ దేశములను సభ్యదేశములుగా చేసుకొని NATO విస్తరణ చెందినది. ప్రస్తుతం ఇది ప్రపంచ శాంతి కొరకు ఏర్పరచబడిన అతి పెద్ద సైనిక కూటమిగా ఉన్నది.

ఐ.రా.స యొక్క ప్రపంచ తీవ్రవాద నిరోధక సహకార ఒప్పందం:

❖ ఐ.రా.స ప్రధానకార్యదర్శి, ఇంటర్‌పోల్ అనబడు అంతర్జాతీయ రక్షక దళ వ్యవస్థ మరియు ప్రపంచ సుంక వ్యవస్థ మొదలగు 36 వ్యవస్థాపక సంస్థలు ఐ.రా.స ఆధ్వర్యంలో అంతర్జాతీయ తీవ్రవాదమును ఎదుర్కొను దేశములకు సహాయపడుటకు ఒప్పందం చేసుకున్నాయి.

లక్ష్యము

❖ సభ్య దేశముల విన్నపములకు అనుగుణముగా ఐ.రా.స యొక్క అంతర్జాతీయ తీవ్రవాద వ్యతిరేక చర్యల యుక్తులు మరియు ఇతర తీర్మానముల ప్రకారం సభ్య దేశముల మధ్య అనుసంధాన నైపుణ్యమును పెంచుకొనుటకైన పద్ధతులను ఆచరణలో పెట్టుచున్నది.

❖ భద్రతా మండలి యొక్క అనుబంధ సంస్థలు మరియు ఇతర ఐ.రా.స వ్యవస్థల మధ్య సన్నిహిత సహకారం పెంపొందింపబడెను.

❖ ఐ.రా.స యొక్క అంతర్జాతీయ తీవ్రవాద అడ్డుచర్యల సమగ్ర మండలి అనునది తన పర్యవేక్షణ మరియు నిర్వహణా చర్యలను

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 277 06-05-2022 12:41:38

ఐ.రా.స తీవ్రవాద నిరోధక చర్యల ఉప కార్యదర్శి ఆధ్వర్యములో జరిపించుచున్నది.

❖ ఇది 2005లో రూపొందించబడిన తీవ్రవాద వ్యతిరేక దళమునకు ప్రత్యామ్నాయంగా ఏర్పరచబడినది.

అంతర్జాతీయ ఒప్పందములు

సమగ్ర అణు పరిశోధన నిషేధ ఒడంబడిక (CTBT- Comprehensive Nuclear Test Ban Treaty)

అణు పరిశోధన నిషేధ ఒప్పందం అనగానేమి?

❖ ఇది అన్ని విధములైన సైనిక మరియు పౌర సంబంధిత అణు పరిశోధనలను నిషేధించు ఒక బహుళజాతి ఒప్పందం.

❖ ఇది జెనీవాలో జరిగిన అణు ఆయుధ తగ్గింపు సమావేశమునందు ఆమోదించబడి, 1996 సెప్టెంబరు 24వ తేదీన ఐ.రా.స సాధారణ సభయందు ఈ ఒప్పందము సంతకమైనది.

❖ 183 దేశముల సంతకము మరియు 163 ఆమోదములను పొందిన CTBT ఒప్పందం ప్రపంచంలోనే అత్యధిక ఆదరణతో ఏర్పరచబడిన ఆయుధ తగ్గింపు ఒప్పందం అగును. ఇది అణుసాంకేతిక పరిజ్ఞానమును కలిగియున్న దేశములైన చైనా, ఈజిప్టు, భారతదేశము, ఇరాన్, ఇజ్రాయెల్, ఉత్తర కొరియా, పాకిస్తాన్ మరియు అమెరికాల ఆమోదం పొందిన పిదప ఆచరణకు వచ్చినది.

❖ ఈ ఒప్పందము పూర్తిస్థాయి అణుఆయుధ పరిశోధనా నిషేధ సంస్థను (CTBTO) ఏర్పరచినది. ఆస్ట్రియాలోని వియన్నాయందు దీని ప్రధాన కార్యాలయం కలదు. ఈ సంస్థ ఒడంబడిక యొక్క నిబంధనలను సభ్య దేశములు అనుసరించుటను దృఢపరచుచున్నది.

CTBT లో భారతదేశ స్థానము

❖ ఈ ఒప్పందానికి 1996లో భారతదేశము ఆదరణ తెలియజేయలేదు. ఈ ఒప్పందము అణ్వాయుధాలను పూర్తిగా తగ్గించు ఉద్దేశ్యమును కలిగియుండలేదు మరియు భద్రతా సమితిలో శాశ్వత సభ్యత్వం గల దేశములకు అనుకూలంగా, ఆ దేశముల ఆయుధ కొనుగోలు విషయములను పట్టించుకొనలేదనెడి కారణము వలన భారతదేశము ఈ ఒప్పందమునకు ఆమోదం తెలుపలేదు.

❖ మరొక సమస్య అయిన తప్పనిసరి అంతర్గత జోక్యము (EIF) ను భారతదేశపు హక్కుల ఉల్లంఘింపుగా భావించుట వలన, ఈ అంతర్జాతీయ ఒప్పందము నుండి తన భాగస్వామ్యాన్ని ఉపసంహరించుకొనినది. దేశముల అంగీకారమును పొంది, ఈ ఒప్పందము ఏర్పరచబడినపుడే, అందులో భాగంగా అంతర్జాతీయ పర్యవేక్షణా వ్యవస్థ యొక్క (CTBT's) ముఖ్య నిబంధన అయిన తప్పనిసరి అంతర్గత జోక్యము అంగీకరించబడినది. ఈ కారణము వలననే భారతదేశము అంతర్జాతీయ పర్యవేక్షణా వ్యవస్థ నుండి తన భాగస్వామ్యమును ఉపసంహరించుకొనినది.

అణు ఆయుధ వ్యాప్తి నిషేధ ఒప్పందము (NPT) 1968

❖ అణుఆయుధములు మరియు అణు ఆయుధ సాంకేతికత వ్యాప్తిని అడ్డుకొనడమే దీని లక్ష్యం. అంతేగాక అణుశక్తిని శాంతియుతంగా ఉపయోగించడం, తద్వారా సంపూర్ణ అణ్వాయుధ నిషేధ లక్ష్యమును సమగ్రపరచడం దీని ముఖ్య ఉద్దేశ్యముగా ఉన్నది.

❖ ఈ ఒప్పందములో భారతదేశం, ఇజ్రాయెల్, ఉత్తర కొరియా, పాకిస్తాన్ మరియు దక్షిణ సూడాన్‌లు పాలుపంచుకొనలేదు.

11.7 అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థలు

అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థల సంఖ్య పెరగడం ప్రపంచముపై పెద్ద ప్రభావాన్ని చూపినది. వీటి క్రియాత్మక పరిమితి, పరిమాణం, సభ్యుల సంఖ్య మరియు ప్రదేశానికి సంబంధించి చాలా తేడాలు ఉండును. ఉదాహరణగా అమ్నెస్టీ ఇంటర్నేషనల్, మానవ హక్కుల పర్యవేక్షణ సంస్థ, మెడిసిన్స్ సాన్స్ ఫ్రాంచియర్స్ (MSF అనునది ఎల్లలులేని వైద్యులుగా గుర్తింపు పొందినది). ఈ సంస్థలు విధాన రూపకల్పనయందు మరియు దాని యంత్రాంగాలను నిర్ణయించడంలో ప్రధాన పాత్ర పోషించుచున్నవి.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 278 06-05-2022 12:41:38

ఇవి దేశీయ విధాన రూపకర్తల మధ్య భారీ ప్రభావాన్ని ఏర్పరచుటకు మద్ధతును సమీకరించడము మరియు సమాచార ప్రచారములో పాల్గొనడం వంటి పనులను చేయుచున్నవి. అంతేగాక అంతర్జాతీయ కార్యక్రమాల్లో అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థలు ప్రభుత్వ అంతర సంస్థలు మరియు దాతృత్వ సంస్థలకు మధ్య తమ కార్యకలాపముల ద్వారా నిర్ధిష్ట విధానముపై గొప్ప ప్రభావాన్ని చూపుతాయి. ఇటీవలి కాలంలో ఈ సంస్థల ప్రభావం వర్తక మరియు పెట్టుబడి పద్ధతులలో మార్పును ఏర్పరచు విధముగా, విధాన తీర్మానములపైన మానవతావాద జోక్యం, ఆర్థిక అవరోధం మరియు నిధుల కేటాయింపును చేయుచున్నవి.

1945లో ఐ.రా.స శాసనం ఆమోదం పొందునంతవరకు ఈ ప్రభుత్వేతర సంస్థలు అను పదమే వాడుకలో లేకుండెను. 1910వ సంవత్సరం, 132 సంస్థలు కలిసి అంతర్జాతీయ సంస్థలకైన సంఘమును ప్రారంభించినవి. 1929లో కొన్ని సంస్థలు అంతర్జాతీయ సమావేశాలలో వరుసగా కలుసుకొనినవి. మరియు జెనివాయందు ప్రైవేటు మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సంస్థల కూటమి ఏర్పడినది. శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో ఐ.రా.స శాసనం ఆమోదం పొందిన పిదప అంతర్జాతీయ సంస్థలు మరియు ప్రైవేటు సంస్థలు అధికారికంగా గుర్తింపు పొందినవి. అంతేగాక, ఆర్థిక మరియు సామాజిక మండలితో (ECOSOC) సంబంధాలు ఏర్పరచుకొనుటకైన నియమ నిబంధనలు చేసినవి. అయినప్పటికీ, ఈ రెండు సంస్థల సభ్యులు ఒకే అర్హతలతో ప్రస్తావించబడుటను ఇష్టపడలేదు. ఆర్టికల్ 57 ప్రభుత్వ అంతర సంస్థలను సూచించుటకుగాను ప్రత్యేక ప్రత్యేక సంస్థలు అను పదాన్ని వాడెను. ఆర్టికల్ 71, రెండవ క్రొత్త నిర్వచనమైన ప్రభుత్వేతర సంస్థలు అను పదమును పరిచయం చేసినది.

ఐక్యరాజ్యసమితిని ప్రపంచ ప్రభుత్వములకైన సంస్థగా భావించబడు సమయంలో, ప్రభుత్వేతర సంస్థలు ప్రపంచమునందలి అన్ని దేశములలోని ప్రజల ప్రతినిధులుగా భావించబడుచున్నవి.

ఆర్టికల్ 71

ఆర్థిక మరియు సాంఘిక మండలి, ప్రభుత్వేతర సంస్థలు తమకు సంబంధం గల విధులలో నైపుణ్యతను పెంచుకొనుటకైన ఏర్పాట్లను చేయుచున్నది. ఈ ఏర్పాట్లు అంతర్జాతీయ సంస్థలు మరియు వాటి అవసరములకైనవి. దేశీయ సంస్థలతో సంప్రదించిన పిదపే ఐ.రా.స వీటికి సభ్యత్వం ఒసగుచున్నది.

కృత్యము

భారతదేశములో ప్రపంచ బ్యాంకు సహాయముతో ఏర్పాటైన పథకములను విద్యార్థులు విచారించి తెలుసుకొనండి.

11.8 అమ్నెస్టీ ఇంటర్‌నేషనల్

ఇది అతిపెద్ద అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థలలో ఒకటి. ప్రపంచ స్థాయిలో మానవ హక్కులను పరిరక్షించడం ఈ సంస్థ యొక్క ముఖ్య విధి. ఇది తన కార్యకలాపములకుగాను అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటన (UDHR) మరియు ఇతర అంతర్జాతీయ మానవ హక్కుల యంత్రాంగముతో కలసి అన్ని విధములైన మానవ హక్కులను పెంపొందించుటకైన ప్రచారమును చేయుచున్నది. ఈ సంస్థ ప్రపంచమునందలి 150కి పైబడిన దేశములలో 2.2 మిలియన్ల ప్రజలను తన సభ్యులుగాను, సంతకము చేసినవారిగాను మరియు తన కార్యకర్తలుగా కలిగియున్నది. ఈ సభ 1961లో తన వ్యవస్థాపకుడైన పీటర్ బెన్‌సన్‌చే లండన్‌లో ప్రారంభించబడినది. ఈ సభ, 1977వ సంవత్సరములో చిత్రవధలకు వ్యతిరేకముగా చేసిన ప్రచారములకుగాను నోబుల్ పురస్కారం పొందినది. అమ్నెస్టీ ఇంటర్‌నేషనల్ యొక్క ముఖ్య లక్ష్యములు కొన్నింటిని దిగువ పరిశీలించెదము.

- మహిళా పరిరక్షణ
- బాలల రక్షణ
- చట్ట వ్యతిరేకమైన చిత్రవధలు మరియు హత్యలను ముగింపుకు తెచ్చుట.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 279 06-05-2022 12:41:38

- ఖైదీల ఆత్మప్రబోధ పరిరక్షణ (స్వేచ్ఛాయుత భావప్రకటన మరియు ఆత్మసాక్షి, పశ్చాతాపం చెందిన ఖైదీల విడుదల)
- ఖైదీల మరణదండనలు, చిత్రవధలు మరియు భయంకరమైన దండన పద్ధతులను నిర్మూలించుట.
- రాజకీయ ఖైదీలకు న్యాయమైన మరియు త్వరిత విచారణ.
- శరణార్థులను రక్షించడం.
- భౌతిక మరియు మానసిక శిక్షలు వంటి మానవ హక్కుల ఉల్లంఘనల నుండి రక్షణ కల్పించడం.
- అన్ని విధములైన వివక్షలను నిర్మూలించడం. ప్రధానంగా లింగ, జాతి, మతం, భాష, రాజకీయ భావనలు, జాతీయత లేదా సామాజిక మూలం మరియు ఇతరులు
- ప్రపంచ ఆయుధాల వాణిజ్యం – క్రమబద్ధీకరణ

మానవ హక్కుల పర్యవేక్షణా సంస్థ (Human Rights Watch)

1978లో ప్రారంభించబడిన ఈ సంస్థ, ప్రారంభములో ఐరోపా మరియు ఆసియా ప్రాంతములలో 'హెల్‌సింకీ వాచ్'గా పిలువబడినది. ఇది లాభాపేక్షలేని అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థ. దీని సిబ్బందిలో వివిధ దేశాల ప్రఖ్యాత మానవ హక్కుల కార్యకర్తలు, ప్రపంచవ్యాప్తంగా గల మేధావులు, న్యాయవాదులు, విలేఖరులు మరియు విద్యావేత్తలతో సహా వివిధ నేపథ్యాల నుండి కార్యకర్తలు కలరు. ఈ సంస్థ యొక్క అతి తుల్యమైన పరిశోధనలు మరియు నిష్పాక్షిక నివేదికలు ప్రసార మాధ్యమాలకు మరియు స్థానిక మానవ హక్కుల రక్షణా సంఘములకు అత్యంత ఉపయోగకరముగా ఉన్నవి. ఈ సంస్థ ప్రపంచమునందలి 90కి పైబడిన దేశముల మానవ హక్కుల కార్యకలాపములకు సంబంధించి నూటికి పైబడిన నివేదికలను ప్రచురించినది. ఈ సంస్థ ప్రపంచ స్థాయిలో మానవ హక్కులను పరిరక్షించును. మానవ హక్కుల పర్యవేక్షణా సంస్థ క్రింది ప్రకటనను చేసినది. "మేము మానవ హక్కుల ఉల్లంఘనను గూర్చిన బాధ్యతాయుతమైన పరిశోధనను చేసి వాటికైన కారణములను విస్తృతంగా బహిర్గతము చేస్తాము. ఈ నడవడికలకైన ఉద్దేశ్యము మానవ హక్కులను గౌరవించి న్యాయమును కాపాడుటకైన అధికారిక ఒత్తిడి చేయడమే".

మానవ హక్కుల పర్యవేక్షణా సంస్థ సాధనలు

ఐ.రా.స పురస్కారం గెలుచుకొన్న మానవ హక్కుల పర్యవేక్షణ సంస్థ: మానవ హక్కుల ఉద్యమాలలో పాలుపంచుకోవడం మరియు దారుణాలను ముగింపుకు తీసుకురావటం వంటి పనులలో 60 సంవత్సరాలు ఉన్నత సేవలు అందించినందుకుగాను HRWకు ఐ.రా.స పురస్కారము లభించినది. ఐదు సంవత్సరములకు ఒకసారి ఇవ్వబడు ఈ పురస్కారము, అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటన యొక్క 60వ వార్షిక వేడుకలయందు 2008వ సంవత్సరము డిసెంబరు 10వ తేదిన అమెరికా యొక్క న్యూయార్క్ నగరములో ఈ సంస్థకు ఇవ్వబడినది.

మానవ హక్కుల పర్యవేక్షణా సంస్థ స్వయంప్రతిపత్తి కలిగిన అంతర్జాతీయ సంస్థ. ఈ సంస్థ ముఖ్యవిధి ఏమనగా, వ్యక్తిగత ఆత్మగౌరవాన్ని కాపాడటం మరియు అందరికైన మానవ హక్కులను మెరుగుపరచడం. మానవ హక్కులు మరియు మానవతా చట్టం యొక్క అంతర్జాతీయ ప్రమాణాల ద్వారా మార్గనిర్దేశకం చేయబడిన ఆత్మగౌరవాన్ని గౌరవించడం దీని విలువైన లక్ష్యం. ఈ సంస్థ తన స్వాతంత్ర్యమును కాపాడుటకుగాను ప్రభుత్వపు ప్రత్యక్ష లేదా పరోక్ష సహాయములను లేక ఇతర ఆర్థిక సంస్థల సహాయమును పొందుటకై తన ముఖ్య ఉద్దేశ్యములలో రాజీపడదు. అంతేగాక ఇది ఏ రాజకీయ సంబంధము లేకుండా మరియు ఎలాంటి వివక్ష లేకుండా సాయుధ సంఘర్షణలు జరిగే ప్రాంతాల్లో న్యాయంగా ఉంటుంది.

మానవ హక్కుల పర్యవేక్షణా సంస్థ అత్యంత ఉన్నత పారదర్శక స్థాయిని అవలంభించుచున్నది. ప్రధానంగా బహుళార్థ సాధక దృష్టిని పెంపొందించు విధంగా సమస్యలను అత్యంత లోతుగా పరిశీలించి విశ్లేషించుచున్నది. బాధితులకు బాధ్యతాయుతమైన సాక్షిగా, సంస్థ తన అనుభవాలను పంచుకోవడము

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 280 06-05-2022 12:41:38

ఆమోదయోగ్యమైనది. అంతేగాక ఈ సంస్థ చర్యల ఉద్దేశంతో తన ప్రభావాన్ని వెల్లడిస్తుంది. ప్రస్తుతము ఈ సంస్థ ఆయుధ వ్యాపారం మరియు మానవ హక్కులు, బాలల హక్కులు, దివ్యాంగుల హక్కులు, పర్యావరణం మరియు మానవ హక్కులు, పారిశుద్ధ్యత, అంతర్జాతీయ న్యాయం, స్వలింగ సంపర్కులు, లింగ మార్పిడిదారులు, తీవ్రవాదం మరియు తగ్గింపు చర్యలు, మహిళా హక్కులు మరియు ఆపత్కాల సమస్యలు మొదలగు పలు భావనల సంబంధిత రంగములు లేక ప్రణాళికల ద్వారా పనిచేయుచున్నది.

ఐక్యరాజ్య మానవ హక్కుల కమిషన్ (UNHRC)

- ఈ సంస్థ ప్రపంచ స్థాయిలో మానవ హక్కులను పరిరక్షించుటకు, మెరుగుపరుచుటకు 2006వ సంవత్సరములో ప్రారంభించబడిన ఐ.రా.స నందలి ఒక ప్రత్యేక సంఘము.
- ఈ సంస్థ 47 సభ్యులను కలిగియున్నది. ఈ సభ్యులు సాధారణ సభచే సంవత్సరమునకు ఒకసారి ప్రత్యక్షంగా, రహస్య ఎన్నిక ద్వారా ఎంపిక చేయబడుదురు. వీరి పదవి కాలము 6 సంవత్సరములు.
- ఐ.రా.స సాధారణ సభలో అధిక ఓట్ల మెజారిటీతో ఆమోదం లభించుట వలన, భారతదేశం UNHRC సంస్థకు ఎంపిక చేయబడింది.
- ఈ సంస్థ సభ్యులందరూ, భౌగోళికపరమైన సమాన వంతులవారిగా ఐక్యరాజ్యముల "మండల సమూహముల విధానము" ద్వారా ఎన్నుకొనబడుదురు.
- సభ్య దేశములు రెండు పర్యాయములకు పైబడి వరుసగా 3 సంవత్సరములు పదవిలో ఉండలేవు.

కృత్యము

మానవ హక్కుల పర్యవేక్షణా సంస్థ కార్యకలాపములు ప్రపంచ స్థాయిలో మానవ హక్కులను పరిరక్షించుచున్నదని వివాదించుము.

గ్రీన్‌పీస్ సంస్థ

ఇది ఒక ప్రభుత్వేతర పర్యావరణ సంస్థ. ఈ అంతర్జాతీయ సహకార సంస్థ ప్రధాన కార్యాలయం నెదర్లాండులో గల అమ్‌స్టర్‌డామ్‌లో కలదు. ఈ సంస్థ 39 దేశములలో తన కార్యాలయములను కలిగియున్నది. పర్యావరణ కార్యకర్తలైన కెనడాకు చెందిన ఇర్వింగ్ స్టావే మరియు అమెరికాకు చెందిన డోరతి స్టావేలచే 1971వ సం॥ ఈ సంస్థ ప్రారంభించబడినది. జీవ వైవిధ్యం మరియు మొక్కల వృద్ధికి భూసంభావ్యతను కాపాడటం దీని ప్రధాన ఉద్దేశ్యముగా ఈ సంస్థ ప్రకటించినది. ప్రపంచమంతటా అటవీ నిర్మూలన, ఋతువుల మార్పు, పరిధికి మించిన సముద్ర వనరుల ఉపయోగం మరియు అణు ఆయుధములు వంటి వాటికి వ్యతిరేఖంగా ఈ సంస్థ ప్రచారము చేయుచున్నది. తన లక్ష్యములను సాధించుటకుగాను ప్రత్యక్షంగా రంగంలోకి దిగడం, పరిశోధన మరియు ప్రచారం మొదలగు పద్ధతులను అనుసరించుచున్నది. ఈ సంస్థ ఏ ప్రభుత్వమునుండియూ, రాజకీయ పార్టీల నుండి, వాణిజ్య సంస్థల నుండి నిధులను పొందుటలేదు. దానికి బదులుగా ప్రపంచమంతటా గల ముప్పై లక్షలకు పైబడిన మద్ధతుదారుల నుండి, ట్రస్టుల నుండి నిధులను పొందుచున్నది. ఐ.రా.స యొక్క ఆర్థిక మరియు సాంఘిక మండలికి సలహాలను అందించు సమూహములోను, అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థల సభ్యునిగాను ఈ గ్రీన్‌పీస్ సంస్థ ఉన్నది. ఈ సంస్థ తన ప్రత్యక్ష కార్యక్రమాలకుగాను ప్రశంసించబడినది. ఇది విశ్వమంతటా గుర్తింపు పొందిన అతిపెద్ద పర్యావరణ సంస్థ.

ముగింపు

అంతర్జాతీయ సంస్థలు అంతర్జాతీయ జీవితమునకైన ప్రజాభావజంగా గుర్తింపు పొందినవి. ఈ సంస్థల విస్తరణ మరియు దేశముల ప్రతినిధుల మధ్య ఒప్పందములు ఏర్పడటం అంతర్జాతీయ రాజకీయాలలో ఒక సాధారణ సంఘటనగా పరిగణించబడుతున్నది. ఇది మరింత నిర్మాణాత్మకంగా మారుచున్నది.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 281 06-05-2022 12:41:38

గత 10 సంవత్సరములుగా సైద్ధాంతిక పరంగా అంతర్జాతీయ సంస్థలు ఎందుకు కలవవనెడి ప్రశ్నకు సమాధానమును, తన కార్యకలాపములను, ప్రపంచ రాజకీయాలను క్రమంగా వ్యవస్థీకరించుటకుగాను ఎటువంటి ప్రభావములను ఏర్పరచియున్నవనెడి తన అనుభవంతో మరింతగా విశ్లేషించుచున్నది. అదనంగా ఇతర విశ్లేషణల సహాయంతో అంతర్జాతీయ సంస్థలను అధ్యయనం చేయుటకు క్రొత్త పరిశోధన నమూనాలను రూపొందించుచున్నది. రాబోవు కాలములో విద్యార్థులకు, మార్పు చెందుచున్న అంతర్జాతీయ సంస్థల సంప్రదాయాలు మరియు పద్ధతులను గూర్చిన అవగాహన అవసరమగుచున్నది. అంతేగాక ఈ సంస్థల విధానము మరియు సమర్థతలు మార్పు చెందుతున్న ప్రపంచపు సవాళ్ళను ఎదుర్కొనుచున్నది.

పదకోశము

❖ **అంతర్జాతీయ సమాచార ప్రసార సంఘం (The International Telecommunication Union (ITU):** ఇంతకు మునుపు అంతర్జాతీయ తంతి సంస్థగా పిలువబడినది. 1865వ సం॥ మే 17న పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ తంతి సంస్థ సమావేశములో ITU రూపొందించబడినది.

❖ **అంతర్జాతీయ తపాలా సంఘము (The Universal Postal Union (UPU)):** 1874లో బ్యారెన్ ఒప్పందం ప్రకారం రూపొందించబడిన ఈ సంస్థ, ప్రస్తుతము ఐ.రా.స ప్రత్యేక సంస్థగా సభ్య దేశముల మధ్య తపాలా విధానమును, అంతర్జాతీయ తపాలా సేవలను సమగ్రపరచుచున్నది.

❖ **అంతర్జాతీయ శాంతి సమావేశం లేదా పారిస్ శాంతి సమావేశం (International Peace Conference originally The Paris Peace Conference):** ఇది 1919వ సంవత్సరం జనవరి 18న మొదటి ప్రపంచ యుద్ధ ముగింపు సమయంలో మిత్రదేశముల పక్షమున ప్రపంచ శాంతిని ముఖ్య లక్ష్యముగా చేసుకొని, జరిగిన పారిస్ శాంతి సమావేశమును సూచించును. ఇది వర్సయిల్స్ సమావేశముగాను పిలువబడుచున్నది.

❖ **అంతర్జాతీయ న్యాయస్థానం (The International Court of Justice - ICJ) :** ఇది ప్రపంచ న్యాయస్థానం అని కూడా పిలువబడుచున్నది. ఈ న్యాయస్థానము ఐ.రా.స యొక్క ప్రధాన అంగముగా ఉంది.

❖ **శాశ్వత పరిష్కార న్యాయస్థానం (The Permanent Court of Arbitration - PCA):** నెదర్లాండులో గల 'ది హేగ్' నగరములో గల ఈ సంస్థ దేశములకు మధ్య గల సమస్యలను పరిశీలించుటకు ఏర్పడిన ఒక మధ్యవర్తిత్వ సంస్థ.

❖ **ఐక్యరాజ్య సమితి (The United Nations - UN) :** ఇది దేశములకు మధ్య ఏర్పడిన ఒక సంస్థ. తన లక్ష్యములుగా అంతర్జాతీయ శాంతి మరియు భద్రతలను పరిరక్షించడం, దేశములకు మధ్య స్నేహభావాన్ని పెంపొందించేయడం, అంతర్జాతీయ సమగ్రతను ఏర్పరచడం వంటి కార్యకలాపాలను కొనసాగించుచున్నది.

❖ **నానాజాతి సమితి (The League of Nations):** మొదటి ప్రపంచ యుద్ధ ముగింపు సమయంలో జరిగిన పారిస్ శాంతి సమావేశము ఫలితంగా 1920 జనవరి 10న ఈ సంస్థ ప్రారంభించబడినది. ప్రపంచ శాంతి పరిరక్షణను ముఖ్య ఉద్దేశ్యముగా కలిగిన దేశముల మధ్య ఏర్పడిన తొలి అంతర్జాతీయ సంస్థ.

❖ **ఐరోపా సమితి (The Concert of Europe):** ఇది 1815 – 1848 మధ్యలో జరిగిన ఐరోపా అధికార సమానత్వమును సూచించును.

❖ **అంతర్జాతీయ కార్మిక సంస్థ (ILO):** మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన నానాజాతి సమితిలోని ఒక అంగము.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 282 06-05-2022 12:41:38

❖ **అంతర్జాతీయ ద్రవ్య నిధి (The International Monetary Fund (IMF)):** 'ఫండ్' అని కూడా పిలువబడు ఈ అంతర్జాతీయ సంస్థ ప్రధాన కార్యాలయం వాషింగ్‌టన్ DC లో కలదు.

❖ **ప్రపంచ బ్యాంకు (World Bank - WB):** పునర్నిర్మాణం మరియు అభివృద్ధికైన అంతర్జాతీయ బ్యాంకుగా పిలువబడుచున్నది. ఇది ఒక అంతర్జాతీయ సంస్థ. వడ్డీలేని ఋణములను మరియు సబ్సిడీలను పేద దేశములకు మూలధన ప్రాజెక్టుల రూపంలో ఇచ్చుచున్నది.

❖ **ఆసియాన్ బ్యాంకు (The Asian Infrastructure Investment Bank - AIIB):** ఇది ఒక బహుళ జాతీయ అభివృద్ధి బ్యాంకు. ఆసియా ఫసిఫిక్ ప్రాంతపు అంతర్గత నిర్మాణమును అభివృద్ధి చేయుట దీని ముఖ్య ఉద్దేశ్యము.

❖ **ఆసియా అభివృద్ధి బ్యాంకు (The Asian Development Bank - ADB):** మండల అభివృద్ధి బ్యాంకుగా 1966వ సంవత్సరము డిసెంబరు 19న ప్రారంభింపబడిన ఈ బ్యాంకు ఫిలిప్పైన్స్ మెట్రోమనీలాలో గల మండల్‌యంగ్ నగరములో ఆర్టిగాస్ కేంద్రమునందు తన ప్రధాన కార్యాలయమును కలిగియున్నది.

❖ **అమ్నెస్టీ ఇంటర్‌నేషనల్ (Amnesty International):** మానవ హక్కులకైన ప్రభుత్వేతర సంస్థ. సాధారణంగా దీనిని 'అమ్నెస్టీ' లేదా 'AI' అని పిలుస్తారు.

❖ **మానవ హక్కుల పర్యవేక్షణా సంస్థ (Human Rights Watch - HRW):** ఇది ఒక అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థ. 1978లో ప్రారంభించబడిన దీని ప్రధాన కార్యాలయము న్యూయార్క్ నగరంలో కలదు. ఈ సంస్థ మానవ హక్కుల సంబంధిత పరిశోధనలను మరియు న్యాయ ప్రక్రియలను చేపట్టుతున్నది.

❖ **నానాజాతి మండలి (The League Council) :** ఇది నానాజాతి సమితి యొక్క ముఖ్య అంగములైన శాసన సభ, శాశ్వత సచివాలయము మొదలగువాటిలో సమితి నిర్ణయాలను ఆచరణలో పెట్టు ఒక నిర్వాహక సంస్థ.

❖ **సాధారణ సభ (General Assembly - UNGA or GA):** ఐ.రా.స యొక్క ఆరు ముఖ్య అంగములలో సాధారణ సభ ఒకటి. ఈ సభ మాత్రమే అన్ని సభ్యదేశములకు సమాన ప్రాతినిధ్యాన్ని ఇచ్చుచున్నది.

❖ **మ్యూనిచ్ సమావేశం (Munich Conference):** ఈ సమావేశం 1938వ సంవత్సరము సెప్టెంబరు 28 మరియు 28వ తేదీలలో మ్యూనిచ్ నగరంలో జరిగినది. ఈ సమావేశములో కలుసుకొనిన బ్రిటన్, ఫ్రాన్స్ మరియు ఇటలీ దేశములకు చెందిన నాయకులు చెకోస్లేవియా లోని కొన్ని ప్రాంతాలను జర్మనీ ఆక్రమించుటను ఒప్పుకొనిరి.

❖ **ధర్మకర్తృత్వ మండలి (Trusteeship Council):** ఐ.రా.స యొక్క ఆరు ముఖ్య సంస్థలలో ఒకటిగా, అంతర్జాతీయ శాంతి మరియు భద్రతలను ధృవీకరించు విధముగా మునుపటి వలస ప్రాంతములలో ఉత్తమ నిర్వాహకం ఏర్పడుటకు సహాయపడినది.

❖ **అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థలు (International non-governmental Organisation - INGO):** ప్రభుత్వేతర సంస్థల వలె అంతర్జాతీయ సంస్థగా ప్రపంచ స్థాయిలో పలు దేశములలో ఏర్పడు నిర్ధిష్ట సమస్యల పరిష్కారమునకైన విధులను నిర్వర్తించుచున్నది.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 283 06-05-2022 12:41:38

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. మొదటి తపాలా వ్యవస్థ ఏ విధముగా పిలువబడుచున్నది?

   అ) అంతర్జాతీయ తంతి సంస్థ

   ఆ) అంతర్జాతీయ సమాచార సంఘము

   ఇ) అంతర్జాతీయ తపాలా సంఘము

   ఈ) అంతర్జాతీయ సమాచార సంఘము

2. అంతర్జాతీయ సమస్యలకైన పసిఫిక్ ఒప్పందము 1902 ప్రకారము ఏర్పరచబడిన సంస్థ ఏది?

   అ) అంతర్జాతీయ న్యాయ స్థానము

   ఆ) శాశ్వత పరిష్కార న్యాయస్థానము

   ఇ) అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానము

   ఈ) అంతర్జాతీయ న్యాయముకైన శాశ్వత న్యాయస్థానము

3. నానాజాతి సమితి రూపొందుటకు కారణమెవరు?

   అ) ఎలీనార్ రూజ్‌వెల్ట్ ఆ) ఉడ్రో విల్సన్

   ఇ) ఫ్రాంక్లిన్ డి రూజ్‌వెల్డ్ ఈ) థియోడోర్ రూజ్‌వెల్ట్

4. 1938లో జరిగిన మ్యూనిచ్ సమావేశం దేనిని విభజించినది?

   అ) యుగోస్లేవియా ఆ) జెకోస్లేవియా

   ఇ) ఆస్ట్రియా ఈ) పోలాండ్

5. ఐక్యరాజ్య సమితి అను పేరును రూపకల్పన చేసినదెవరు?

   అ) ఎలీనార్ రూజ్‌వెల్ట్ ఆ) ఉడ్రో విల్సన్

   ఇ) ఫ్రాంక్లిన్ డి రూజ్‌వెల్డ్ ఈ) థియోడోర్ రూజ్‌వెల్ట్

6. ఐక్యరాజ్యసమితి యొక్క వీటో అధికారమును క్రింది ఏ ఐదు దేశములు కలిగియున్నవి?

   అ) చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, జపాన్

   ఆ) చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, రష్యా

   ఇ) చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, జర్మనీ

   ఈ) చైనా, ఫ్రాన్స్, గ్రేట్ బ్రిటన్, అమెరికా, సోవియట్ యూనియన్

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 284 06-05-2022 12:41:38

7. క్రింది వాటిని జతపరుచుము.

1) సాధారణ సభ	అ) ఘాన
2) ఆర్థిక మరియు సాంఘిక మండలి	ఆ) ఐ.రా.స యొక్క ముఖ్య చర్చా వేదిక
3) కోఫి అన్నన్	ఇ) చైనా, ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా, సోవియట్ యూనియన్
4) భద్రతా మండలి	ఈ) యునెస్కో

1) ఆ అ ఈ ఇ
2) ఆ ఈ అ ఇ
3) ఇ ఆ అ ఈ
4) అ ఈ ఆ ఇ

8. క్రింది వాటిని జతపరుచుము

1) కుర్ట్ వాల్డీం	అ) ఈజిప్టు
2) కోఫి అన్నన్	ఆ) పోర్చుగల్
3) బుట్రోస్ బుట్రోస్ -ఘలీ	ఇ) ఘాన
4) ఆంటానియో గుటరస్	ఈ) ఆస్ట్రియా

1) అ ఈ ఆ ఇ
2) ఆ ఈ అ ఇ
3) ఇ ఆ అ ఈ
4) అ ఈ ఆ ఇ

9. మానవ హక్కులను ప్రోత్సహించు మరియు పరిరక్షించు ప్రభుత్వేతర అంతర్జాతీయ సంస్థల పేర్లను తెల్పుము.

అ) మానవ హక్కుల పర్యవేక్షణా సంస్థ ఆ) అమ్నెస్టీ ఇంటర్‌నేషనల్
ఇ) ప్రపంచ బ్యాంకు ఈ) ఆసియా అభివృద్ధి బ్యాంక్

II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానములిమ్ము.

1. అంతర్జాతీయ సంస్థలను నిర్వచింపుము.
2. అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థలను నిర్వచింపుము.
3. 1946వ సంవత్సరము నుండి ఐ.రా.స ప్రధాన కార్యదర్శిల పేర్లను జాబితా పరచుము.
4. ECOSOC యొక్క ప్రత్యేక సంస్థలను జాబితాపరచుము.
5. ఐ.రా.స యొక్క ఆరు అంగములేవి?
6. CTBT ని నిర్వచింపుము.

III. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానములిమ్ము.

1. ధర్మకర్తృత్వ మండలి గురించి ఒక లఘు టిప్పణము వ్రాయుము.
2. సాధారణ సభనందలి 6 ముఖ్య మండలిలను తెలుపుము.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 285 06-05-2022 12:41:38

3. అంతర్జాతీయ సంస్థలు ప్రపంచ శాంతిని ధృవీకరించుటకు ఏర్పరచబడినవి. చర్చించుము.

4. ప్రపంచ బ్యాంకు యొక్క ఐదు సంస్థలేవి?

IV. క్రింది ప్రశ్నలకు విపులముగా సమాధానములిమ్ము.

1. అంతర్జాతీయ సంస్థలు అనగానేమి? ఆ సంస్థల అభివృద్ధిని మరియు ప్రపంచమునందలి సమస్యలపట్ల వాటి విధులను తెలుపుము.

2. నానాజాతి సమితి ఆవిర్భావము గురించి ఒక వ్యాసము రచించి అది తన లక్ష్యములందు విఫలమైనందుకు గల కారణములను చర్చించుము.

3. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి మరియు దాని భాగస్వామ్యమును పరిశీలించుము.

4. ఆర్థిక మరియు సాంఘీక మండలి (ECOSOC) పాత్రను విపులముగా చర్చించుము.

పరిశీలనా గ్రంథాలు

- Hanhimaki, Jussi (2008) 'The United Nations: A Very Short Introduction', Oxford: Oxford University Press.
- Fleming, D. (1935) 'The League of Nations and Sanctions' Proceedings of the Annual Session (southern Political Science Association), 8(1): 20-23.
- Baer, George W. (1973) 'Sanctions and Security: the League of Nations and the Italian Ethiopian War, 1935-1936, International Organisation, 27(2): 165-179.
- Doxey, Margaret P. (1980) 'Economic Sanctions and International Enforcement', London: Palgrave Macmillan.
- Ristuccia, Cristiano Andrea (2000) 'The 1935 Sanctions Against Italy: Would Coal and Oil Have Made the Difference?', European Review of Economic History, 4(1):85-110.

అంతర్జాల సంధానాలు

- https://www.pubdocs.worldbank.org/en/19721534167878770/financial-statements-ida-mda-2018-06.pdf. Accessed: 20/12/2018.
- https://www.miga.org/sites/default/files/2018/MIGA_Managements_Discussions_and_Financial_Statements_ 06302018.pdf. Accessed 21/12/2018.
- https://visit.un.org/sites/visit.un.org/files/FS_This_is_the__UN_2013.pdf.Accessed:20/12/2018.
- https://www.pubdocs.worldbank.org/en/474791538065340369/211296v2.pdf. Accessed: 20/12/2018.

12th_Political_Science_Telugu_Medium_Unit_11.indd 286 06-05-2022 12:41:38

అధ్యాయము 12

పర్యావరణ ఆందోళనలు మరియు ప్రపంచీకరణ



అభ్యసన లక్ష్యాలు

- ప్రపంచ పర్యావరణ రక్షణ యొక్క ఆవశ్యకతను అర్థం చేసుకోవడం.
- వివిధ పర్యావరణ వ్యవస్థల ఆవిర్భావం, అభివృద్ధి పాత్ర మరియు ప్రాముఖ్యతలను గూర్చి తెలుసుకొనుట.
- అంతర్జాతీయ పర్యావరణీకరణంపై భారతదేశ వైఖరిని అంచనా వేయుట.
- స్వదేశీయత, దేశవాళీ ప్రజల హక్కులు, భావనలను విద్యార్థులకు పరిచయం చేయడం.
- ప్రత్యేకంగా భారతదేశంపై అభివృద్ధి చెందుతున్న ప్రపంచీకరణ యొక్క ప్రభావాన్ని గూర్చి వివరించుట.

దృష్టాంత వ్యాఖ్య

" సహజ వనరుల సంరక్షణ
సరియైన మార్గంలో జరగనిచో,
ఏదీ సరియైన మార్గంలో వెళ్ళదు"
– ఎం.ఎస్. స్వామినాధన్

12.1 ప్రపంచ పర్యావరణ సంరక్షణ (Protection of Global Environment)

పారిశ్రామీకరణ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా అవసరమైన మరో అంశం పర్యావరణ పరిరక్షణ. అటవీ నిర్మూలన, పారిశ్రామిక కాలుష్యం, హరిత వాయు ఉద్గారాలు (GHG), ఓజోన్ పొర క్షీణత, భూతాపము (global warming) మరియు సముద్ర మట్టం పెరుగుదల మొదలైనవి ప్రధాన పర్యావరణ సమస్యలుగాను, తక్షణమే జోక్యం చేసుకోవలసిన అంశాలుగాను, లేనిచో అత్యంత తీవ్రమైన ప్రభావాలను కలుగజేయునదిగాను ఉన్నది. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 1982లో "ప్రకృతికైన ప్రపంచ శాసనం" (World Charter for Nature) అను ప్రకటనను విడుదల చేసెను. ఇది మానవులంతా ప్రకృతిలోని ఒక భాగమని మరియు జీవితం ప్రకృతిపై ఆధారపడినదని ప్రకటించెను. వనరుల సుస్థిర అభివృద్ధి అనే భావన ఆధారంగా పర్యావరణవాదం గూర్చి సమకాలీన చర్చలు ముందుకొస్తున్నాయి. ఇది పర్యావరణ కాలుష్య నివారణ, చిత్తడి నేలల సంరక్షణ మరియు ఆవరణ సమతుల్యత మొదలైన జీవ వైవిధ్య సంరక్షణపై తీవ్రంగా దృష్టిని కేంద్రీకరిస్తున్నది. ఐ.రా.స. ప్రపంచ స్థాయిలో పర్యావరణ పర్యవేక్షణకు బాధ్యత వహిస్తున్నది. దీనికై ఐ.రా.స అంగాలు మరియు అనేక ప్రత్యేక సంస్థలు (agencies) పనిచేస్తున్నాయి.

ప్రపంచ ఉద్గారిత దేశాల్లో తొలి పది స్థానాలు

1) చైనా
2) అమెరికా సంయుక్త రాష్ట్రాలు
3) ఐరోపా
4) భారతదేశం
5) రష్యా
6) జపాన్
7) జర్మనీ
8) ఇరాన్
9) సౌదీ అరేబియా
10) దక్షిణ కొరియా

సంస్థాగత పర్యావరణ సంరక్షణ వ్యవస్థను సృష్టించుట (Genesis of Institutional Protection of Environment)

పర్యావరణ బాధ్యత మరియు సంరక్షణ అనే అంశాలు మానవ జీవితానికి మరియు ఆవరణ వ్యవస్థల మధ్య గల సంక్లిష్ట సంబంధాల నుండి ఏర్పడినవి. ప్రకృతి దాని సామర్థ్యంతో ఒక జీవిత

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 287 01-02-2023 10:13:09

సహాయక వ్యవస్థ అనే స్థాయిలో ఆవరణ వ్యవస్థ, శాంతి, సంఘర్షణ, మానవ హక్కులు మరియు భద్రత వంటి అనేక దశలలో దాడులను ఏర్పరచుచున్నది. జీవన వ్యవస్థను సుస్థిర పరుచుటలో ప్రకృతి పోషిస్తున్న పాత్రకు ప్రత్యామ్నాయం లేదు. కనుక పర్యావరణ పరిరక్షణకు సంస్థాగత విధానం అత్యంత ఆవశ్యకమైనదిగా భావింపబడుచున్నది. దీని కొరకు ఒకే ఎంపిక ద్వారా పర్యావరణ చట్టము రూపొందినది.

ఆవరణ సమతాస్థితి కొరకు చేపట్టవలసిన కార్యక్రమాలు ఈ చట్టం ద్వారా నెలకొల్పబడును. పర్యావరణాన్ని రక్షించుటలో ప్రపంచ స్థాయిలో ఆసక్తి ఏర్పడడం వలన, చట్ట నిర్దేశాలు మరియు సంస్థాగత కార్యకలాపాలు 20వ శతాబ్దంలో ఏర్పడినప్పటికీ, పర్యావరణాన్ని రక్షించుటలో సంస్థాగత విధానం అనే ఆలోచన బీజం 1872వ సంవత్సరమునకు ముందే వేయబడినది. ఆసక్తి గల కొంతమంది పౌరులచే ప్రభుత్వేతర సమితి దీని ఉద్దేశ్యంగా రూపొందినది. ఇది తర్వాత కాలంలో బెర్నె (Berne) నగరంలో సంప్రదింపుల కమీషన్ (consultative commission)గా విస్తరిల్లి అంతర్జాతీయ ప్రకృతి రక్షణ బాధ్యతలను చేపట్టెను. అయినప్పటికీ, మొదటి ప్రపంచ యుద్ధం వల్ల ఈ కమీషన్ కనుమరగయ్యెను. అయితే, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత దేశాల మధ్య మొదటి పర్యావరణ సంరక్షణ సంస్థ పునఃనిర్మాణం చెంది, తనకైన చట్ట అంగీకారాలతో నిర్వహించబడినది.

స్విస్‌లీగ్ (Swiss League) అనే సంస్థచే ఏర్పాటు చేయబడిన ప్రకృతి రక్షణ కొరకై బ్రూనెన్ సమావేశము (draft constitution) 1947న జరిగెను. అందులో ప్రకృతి రక్షణ కొరకు అంతర్జాతీయ సమితి (International Union) అను క్రొత్త సంస్థను ఏర్పాటు చేయుటకు చట్టం ఆమోదించబడెను. దీనిలో పర్యావరణ కార్యక్రమాల వ్యవహారాల కొరకు అదనపు సంస్థాగత వ్యవస్థలు ఏర్పడినవి. ఐ.రా.స.కి సంబంధించినంత వరకు ఆర్థిక మరియు సామాజిక మండలి (ECOSOC) మాత్రమే పర్యావరణ సంస్థలలో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి వున్నది. దీనితో పాటు ఐ.రా.స. పరిధిలో ఏర్పడిన స్వతంత్ర ప్రతిపత్తి గల ఎనిమిది అంగాలు పర్యావరణ సమస్యలలో ప్రత్యక్షంగా పాల్గొనుచున్నవి. ఐక్యరాజ్యములు విద్య, వైజ్ఞానిక మరియు సాంస్కృతిక సంస్థ (UNESCO) 1945వ సంవత్సరములో ఏర్పడడంతోపాటు యుద్ధ అనంతర కాలంలో పర్యావరణ సమస్యలతో ప్రపంచ దేశాల మధ్య ఐక్య భావనను ఏర్పరచడంలో మంచి అభివృద్ధిని సాధించినది. ఈ అభివృద్ధి మార్పుకు క్రమముగా 1948న స్థాపించబడిన ప్రకృతి సంరక్షణకైన అంతర్జాతీయ సమితి (International Union for Conservation of Nature) (IUCN) ఒక మలుపుగా ఉండెను. ఈ సంస్థ ప్రపంచ వ్యాప్తముగా పర్యావరణ అవగాహనను ఉన్నత స్థాయికి తీసుకెళ్ళెను.

అప్పటి నుండి పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంతర్జాతీయ చట్టాలను రూపొందించుటకు ప్రయత్నాలు ముమ్మరం చేయబడ్డాయి. పర్యావరణ చట్టము అనునది వాటి విధి విధానాలకు సంబంధించినంత వరకు ఒప్పందాలు, ప్రత్యేక సమావేశాలు, ప్రకటనలు విధానాలు, మధ్యవర్తుల అభిప్రాయాలు, పర్యావరణ హక్కులు, చర్యలపై దేశాల మధ్య గల పరస్పర ఒప్పందాలు మొదలైనవి కలిసి ఉంటాయి. పర్యావరణ చట్టము యొక్క విజయం ఒక నిర్దిష్ట విధి విధానానికి లోబడి పర్యావరణ సమస్యల గూర్చి అంతర్జాతీయ ప్రభుత్వాల మధ్య సహకారం మరియు సమన్వయం కొరకు ప్రణాళికను ఏర్పరచునదిగా ఉన్నది.

12.2 బహు పాక్షిక పర్యావరణ సమావేశాలు (Multilateral Conferences on Environment)

పర్యావరణ దౌత్యం (Environmental diplomacy) 1970లో అంతర్జాతీయ వాదం యొక్క ముఖ్య ఉప అంగంగా మారినది. అంతర్జాతీయ స్థాయిలో పర్యావరణాన్ని పరిరక్షించడానికి అధికారికంగా మరియు అనధికారికంగా అనేక ప్రయత్నాలు జరుగుచున్నవి. ఈ దిశలో పర్యావరణ సమస్యలను ముందుంచి సమన్వయం చేయటంలో ఐక్యరాజ్య సమితి కీలక పాత్ర పోషించుచున్నది.

పర్యావరణ పరిరక్షణపై జరిగిన వరుస సమావేశాలు:

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 288 01-02-2023 10:13:10

రామ్సర్ సమావేశము 1971
(Ramsar Convention, 1971)

చిత్తడి నేలల పరిరక్షణ కొరకు జరిగిన సమావేశాన్ని రామ్సర్ సమావేశం అని కూడా అంటారు. స్థానిక మరియు జాతీయ కార్యాచరణ ద్వారా అన్ని చిత్తడి నేలలను సమర్థవంతంగా ఉపయోగించుట మరియు పరిరక్షించుట, ప్రపంచ వ్యాప్తంగా సుస్థిర అభివృద్ధిని సాధించుటకు ఒక అంతర్జాతీయ ఒప్పందాన్ని కుదుర్చుకొనుటకు పిలుపునిచ్చినది. 1971వ సంవత్సరం ఇరాన్‌లోని రామ్సర్ వద్ద జరిగిన సమావేశములో ఆమోదించబడి, 1975వ సంవత్సరములో అమలుకు వచ్చెను. ఈ ప్రత్యేక సమావేశము కొరకు నిధులను యునెస్కో (UNESCO) అందించెను. స్విట్జర్లాండులోని గ్లాండ్ (Gland) నగరంలో అంతర్జాతీయ ప్రకృతి సంరక్షణ సమితి (IUCN) ప్రధాన కార్యాలయములో రామ్సర్ సమావేశ సచివాలయం విధులను నిర్వహిస్తున్నది.

2015వ సంవత్సరం ఆగస్టు 21వ తేది జరిగిన రామ్సర్ సమావేశములో పాల్గొన్నవారు రామ్సర్ కార్యాచరణ ప్రణాళికలోని నాలుగు అంశాలను 2016–2024 కాలావధిలో అమలుచేయడానికి అంగీకరించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదిని ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవంగా కొనియాడుచున్నారు. మాంట్రియాక్స్ పత్రము (Montreux Record) నందు అంతర్జాతీయ ముఖ్యత్వం కలిగిన చిత్తడి నేలల్లో సాంకేతిక అభివృద్ధి, కాలుష్యము లేక ఇతర మానవ జోక్యం కారణంగా బాధింపులకు గురైన చిత్తడి నేలలను గుర్తించి నమోదు చేయబడును. దీనిని రామ్సర్ ఒప్పందము యొక్క ఒక భాగముగా నిర్వహించుతున్నారు. ఈ సమావేశము యొక్క క్రింది మూడు ప్రధాన అంశాలపై సహకరిస్తామని ప్రతిపక్ష పార్టీలు ప్రతిజ్ఞ చేశాయి.

కృత్యము

పర్యావరణాన్ని మెరుగ్గా సంరక్షించడానికి కృత్రిమ మేధస్సు ఏ విధముగా సహాయపడుతుందో అన్వేషించండి.

1) తమ చిత్తడి నేలలు అన్నింటిని సమర్థవంతంగా ఉపయోగించడం.
2) రామ్సర్ జాబితా (Ramsar List)లో చేర్చడానికి అర్హత కలిగిన అంతర్జాతీయ ముఖ్యత్వం కలిగిన చిత్తడి నేలలను గుర్తించి, వాటి సమగ్ర నిర్వహణను నిర్ధారణ చేయుట.
3) సరిహద్దు చిత్తడి నేలలు, భాగస్వామ్య చిత్తడి నేల వ్యవస్థలు మరియు జీవరాశుల భాగస్వాములపై అంతర్జాతీయంగా సహకరించుట.

ప్రపంచ వారసత్వ సమావేశం
(The World Heritage Convention, 1972)

ప్రపంచంలోని సహజ మరియు సార్వత్రిక వారసత్వాన్ని గుర్తించి రక్షించు ధ్యేయంతో ప్రపంచ వారసత్వ సమావేశం 1972లో జరిగెను. ఈ ప్రత్యేక సమావేశం సహజ మరియు సాంస్కృతిక ప్రదేశాలను గుర్తించి, వాటిని యునెస్కో వారసత్వ జాబితాలో చేర్చడానికైన నిబంధనలు మరియు మార్గదర్శకాలను నిర్వహిస్తుంది. ప్రపంచ వారసత్వ నిధి (World Heritage Fund) ఆధ్వర్యంలో అంతర్జాతీయ నిధిని పొందుటకు, పురాతన వస్తువులను నిర్వహించుట, అంతరించి పోతున్న పురావస్తు చిహ్నాలను జాబితా పరుచుట, పురావస్తు ప్రదేశాల సంరక్షణ మరియు క్రొత్త శిలాశాసనాల నిర్వహణపై ఇది మార్గదర్శకాలను అందిస్తుంది. యునెస్కో ప్రపంచ వారసత్వ కేంద్రం, (UNESCO World Heritage Centre) ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ చిహ్నములు ఈ కమిటిచే నిర్వహించబడుచున్నది. దీని సచివాలయం పారిస్ నగరంలో గలదు. ఈ కమిటీకి మూడు సాంకేతిక సలహా కమిటీలు IUCN, ICOMOS మరియు ICCROM సహకరిస్తాయి.

కృత్యము

నీలి ఆర్థిక భావన (Blue Economy concept) మరియు దాని సంబంధాన్ని అన్వేషించండి.

మానవ పర్యావరణంపై ఐ.రా.స సమావేశం – 1972 (UN Conference on the Human Environment (1972))

స్టాక్ హోం సమావేశం అని కూడా పిలువబడే ఈ మానవ పర్యావరణంకైన (ఐ.రా) UN సమావేశం

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 289 01-02-2023 10:13:10

పర్యావరణ సమస్యల కొరకు జరిగిన మొదటి ప్రధాన బహుపాక్షిక సమావేశం. ఇది 1972వ సం॥ జూన్ 5 నుండి 16 వరకు స్వీడన్‌లో గల స్టాక్‌హోం నగరంలో జరిగినది. 114 ప్రభుత్వాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రపంచ దేశాల సహకారం ఆధారంగా ఒక ప్రపంచ స్థాయి పర్యావరణ పరిపాలన ఏర్పాటుకు పునాదిని రూపొందించుటకు అవసరమైన చర్చలు ఈ సమావేశంలో చోటు చేసుకున్నాయి. దీని ద్వారా పర్యావరణ రాజకీయం కొరకు ఒక క్రొత్త పునాది ఏర్పడినది. ఈ విధంగా ఈ సమావేశం పర్యావరణ సంరక్షణలో ఒక మైలురాయిగా భావింపబడుచున్నది. ఐక్యరాజ్య పర్యావరణ కార్యక్రమం (The United Nations Environment Programme) UNEP అనే సంస్థాగత ఆవిష్కరణ ఈ సమావేశం ద్వారా రూపొందెను.

అంతరించిపోతున్న వన్య జీవులు మరియు మొక్కల కొరకు అంతర్జాతీయ వర్తక సమావేశము – 1973 (Convention on International Trade in Endangered Species of Wild flora and fauna (CITES), 1973)

అంతర్జాతీయ ప్రకృతి సంరక్షణ సమితి (IUCN) 1973న వాషింగ్టన్ లో జరిగిన తీర్మానం ఫలితంగా అంతరించిపోతున్న జీవజాతులు లేదా వాటి నుండి ఉత్పన్నమైన ఉత్పత్తులపై జరుగుతున్న అంతర్జాతీయ వర్తకాన్ని నియంత్రించడానికి మరియు నిర్మూలించడానికి ప్రపంచదేశాలకు పిలుపునిచ్చెను. ఇది అంతరించిపోతున్న జాతులను రక్షించడానికైన ప్రత్యక్ష చర్య కాదు. కానీ, వాణిజ్య ప్రయోజనాల కోసం అంతరించిపోతున్న అరుదైన జాతుల వేట మరియు వాటి ఆవాసములను నాశనం చేయుటను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నది. వినియోగదారుల డిమాండ్‌ను తగ్గించడం ద్వారా అక్రమ మార్కెట్లను తొలగించాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది. వాషింగ్టన్ సమావేశంగా పిలువబడే ఈ సమావేశం తీర్మానాలు 1975లో అమలులోనికి వచ్చెను.

వలస వెళ్ళే జీవజాతుల సమావేశం, 1979 (Convention on Migratory Species, 1979)



వలస వెళ్ళే వన్య జీవుల సంరక్షణ సమావేశం లేక బాన్ సమావేశం అని పిలువబడే వలస జాతుల సమావేశం (1979) ఆమోద తీర్మానం 1983 నుండి అమలులోనికి వచ్చెను. అంతరించిపోతున్న భూచర, జలచర మరియు వాయుచర జీవ జాతులను రక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పిన ఈ సమావేశం, వలస జాతుల రక్షణ కొరకు కఠిన నిబంధనలను ప్రతిపాదించినది. వలస జాతుల నిర్వహణ మరియు సంరక్షణ కొరకు బహుళపక్ష ఒప్పందాలు, సహకార పరిశోధన కార్యకలాపాలు దీని ఏకీకృత చట్టపరమైన అంశములు. ఈ సమావేశ తీర్మానం యొక్క అనుబంధ జాబితా Iలో వలస వెళ్ళే జీవజాతులలో తక్షణ అంతర్జాతీయ సహకారం అవసరమయ్యే అంతరించిపోవుచున్న అరుదైన జాతులను వర్గీకరించి జాబితా పరచబడినది. అనుబంధ జాబితా IIలో ప్రత్యేక శ్రద్ధ అవసరమైన జాతులను జాబితా పరచడమైనది.

ఓజోన్ పొర సంరక్షణ కొరకు వియన్నా సమావేశం 1985 (Vienna Convention for the Protection of Ozone Layer, 1985)

ఓజోన్ పొర సంరక్షణ కొరకు జరిగిన వియన్నా సమావేశం ఒక బహుళపక్ష పర్యావరణ ఒప్పందం. భూమి యొక్క ఓజోన్ పొర రక్షణ గూర్చి ప్రపంచవ్యాప్త సహకారాన్ని ఈ సమావేశం ప్రారంభించినది. ఈ తీర్మానాన్ని 1985 మార్చి 22న స్వీకరించడమైనది. దీని తర్వాత ఓజోన్ పొరను క్షీణింపచేయు పదార్థాల

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 290 01-02-2023 10:13:10

గూర్చిన మాంట్రియల్ ఒప్పందం (Montreal Protocol) 1987 సెప్టెంబర్ 16న స్వీకరించబడి 1989లో అమలుకు వచ్చెను. ఈ సమావేశం ఓజోన్‌ను క్షీణింపచేయు పదార్థాలను (ODS) బహిష్కరించు కార్యకలాపాలను పర్యవేక్షించును. కెన్యాలోని నైరోబీలో గల దీని సచివాలయం వియన్నా సమావేశం మరియు మాంట్రియల్ ఒప్పందాల రెండింటికి సచివాలయంగా కొనసాగుతున్నది.

ప్రపంచ పర్యావరణ అభివృద్ధి కమిషన్, 1987

ప్రపంచ పర్యావరణ అభివృద్ధి కమిషన్ (WCED) యొక్క మొదటి చైర్మన్‌గా పనిచేసిన వారు గ్రో హార్లెం బ్రుండిట్ లాండ్. పర్యావరణ పరిరక్షణ మరియు స్థిర అభివృద్ధి కొరకు వ్యూహాలను రూపొందించిన కారణంగా ఈ కమిషన్‌ను బ్రుంట్ లాండ్ (Brundt land) కమిషన్ అని కూడా అంటారు. "మన సాధారణ భవిష్యత్తు" అని దాని తుది నివేదిక 1987లో ప్రచురించెను. అది పర్యావరణ సంరక్షణ అనునది ఆర్థికాభివృద్ధి మరియు శక్తి ఉత్పత్తి లాంటి ఇతర అంశాలతో ముడిపడి ఉన్నదని నొక్కి చెప్పినది. ఈ పత్రాన్ని నేటికీ అంతర్జాతీయ పర్యావరణ చట్టంలో అనుసరిస్తున్నారు. సుస్థిర అభివృద్ధి అనే భావన మొదట అధికారికంగా నిర్దేశించబడినది.

హాని కలిగించే వ్యర్థాల సరిహద్దులు దాటిన కదలికను సూచించు బాసెల్ సమావేశం, 1989

1992లో అమలుకు వచ్చిన బాసెల్ సమావేశం అభివృద్ధి చెందిన దేశాలు చేపట్టిన "నా పెరట్లో కాదు" (NIMBY - Not in My Back Yard) అనే లక్షణానికి ప్రతిస్పందన. 1980లలో అధిక ఉత్పత్తి కారణంగా హానిని కలిగించే రసాయన వ్యర్థాలను తమ దేశాలలో నిల్వవుంచుటను వదలి, దానిని మార్కెట్‌గా చేసుకొన్న పర్యావరణ అవగాహనలేని దేశాలలో (LDC) పారవేయడం అధికమయ్యెను. దీనిని వ్యతిరేకించు ప్రజల పోరాటం అధికమవ్వడం కారణంగా ఈ సమస్య ప్రపంచ దృష్టికి వచ్చెను. ఇది లాభదాయకమైన పరిశ్రమగా మారడం వల్ల అభివృద్ధి చెందిన దేశాలలో ఉత్పత్తి అయిన హానికలిగించే వ్యర్థాల కొనుగోలులో పేద దేశాల మధ్య పోటీ ఏర్పడెను. దీని వల్ల అభివృద్ధి చెందిన దేశాలలో దీని కొరకు ఖర్చులు తగ్గెను. ఈ విధమైన వ్యర్థాల ఉత్పత్తులను తగ్గించుటకు చర్యలను చేపట్టుట మరియు అభివృద్ధి చెందిన దేశాల నుండి పేద దేశాలకు ఈ వ్యర్థాల రవాణాను చట్టపూర్వకంగా నిషేధించుట వంటి చర్యలను బాసెల్ సమావేశం ప్రకటించెను.

పర్యావరణ అభివృద్ధిపై ఐ.రా.స సమావేశం - 1992 (United Nations Conference on Environment and Development, 1992)

ధరిత్రీ శిఖరాగ్ర సమావేశం (Earth Summit) అని పిలువబడే పర్యావరణ అభివృద్ధిపై ఐ.రా.స సమావేశం రియో-డి-జెనీరో నగరంలో 1992 సం॥ జూన్ 3 నుండి 14 వరకు జరిగెను. అంతర్జాతీయ సమావేశాల చరిత్రలో ఈ శిఖరాగ్ర సమావేశం అతిపెద్ద అంతర్జాతీయ సమావేశంగా పేరుగాంచెను. పర్యావరణ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం, ప్రత్యామ్నాయ శక్తి వనరులు మరియు ప్రజా రవాణా నుంచి ఉత్పత్తి విధానాల వరకు అనేక ముఖ్య సమస్యలపై ఈ సమావేశం దృష్టి సారించెను. ఈ రెండు వారాల సమావేశం ఫలితంగా ఎజెండా 21, పర్యావరణం మరియు అభివృద్ధి గురించి రియో ప్రకటన, అటవీ సూత్రాల ప్రకటన, శీతోష్ణస్థితి మార్పులపై ఐక్యరాజ్యసమితి ముసాయిదా సమావేశం మరియు జీవవైవిధ్యం (Bio Diversity)పై ఐక్యరాజ్య సమితి సమావేశం ఫలితంగా ముఖ్యమైన సమావేశాలు మరియు పత్రాలు రూపొందించారు. ఈ రియో సమావేశం ఫలితంగా సుస్థిర అభివృద్ధి కమిషన్, సుస్థిర అభివృద్ధి పై ఇంటర్ ఏజెన్సీ కమిటీ మరియు సుస్థిర అభివృద్ధిపై ఉన్నత స్థాయి సలహా బోర్డ్ వంటి సంస్థలు ఏర్పడ్డాయి. ఈ సమావేశం ప్రపంచ పార్లమెంట్‌గా ప్రసిద్ధి చెందెను.

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 291 01-02-2023 10:13:10



కృత్యము

తప్పక చూడాల్సిన డాక్యుమెంటరీ చిత్రం



భూతాపం గూర్చి " An Inconvenient Truth " అనే డాక్యుమెంటరీ చిత్రానికి డెవిస్ కన్నింగ్ హం అనే దర్శకుడు దర్శకత్వం వహించెను. అమెరికా మాజీ అధ్యక్షుడైన అల్‌గోర్ భూతాపం ప్రభావం నుండి బయటపడుటకు చేసిన జీవన పోరాట చరిత్రయే ఈ డాక్యుమెంటరీ చిత్రం. ఈ చిత్రం విడుదలైన సంవత్సరమే ఉత్తమ చిత్రంగా ఎంపికయ్యెను. ప్రేక్షకుడు మరియు విమర్శకుడైన ఒక వ్యక్తి ఈ క్రింది విధంగా పలికెను.

"భూతాపం గూర్చిన మొత్తం సమాచారాన్ని ఈ చిత్రం తెలుపుతున్నది. నిజంగా మానవ చర్యల ద్వారా కలిగే భూతాపం వల్ల జరగబోవు పరిణామాలను ఇప్పుడు నిర్మూలించకపోయినచో ఇకపై ఎప్పటికీ నిర్మూలించలేము అనే ప్రత్యక్షసత్యాన్ని ఈ చిత్రం తెలియజేస్తున్నది". "హాస్యభరితమైన భావోద్వేగంతో తన అనుభవాలను, భూతాపమును గూర్చి అనేక వాస్తవాలను ప్రదర్శించడంతో పాటు వాటిని నిర్మూలించుటకు అనేక ఆలోచనలను ప్రదర్శించెను. ఈ చిత్రం అన్ని గొప్ప చిత్రాల వలె ప్రేక్షకులను కదిలించి, ప్రేరణను కలిగిస్తున్నది.

ఎడారీకరణ నివారణకైన ఐక్యరాజ్య సమావేశం, 1994 (UN Convention to Combat Desertification, 1994)

ఎడారీకరణ నివారణకైన ఐక్యరాజ్యముల సమావేశం 1994లో పర్యావరణం మరియు అభివృద్ధి రెండింటిని స్థిరమైన భూ నిర్వహణలో అనుసంధానిచ్చే చట్టపరమైన అంతర్జాతీయ చర్యగా జరిగెను. చాలా దుర్భరమైన ఆవరణ వ్యవస్థలను ముఖ్యంగా పొడి ప్రదేశాలు అని పిలువబడే పొడి, పాక్షిక పొడి మరియు పొడి ఉప తేమ ప్రాంతాలను రక్షించడం లక్ష్యంగా పెట్టుకొనెను. దీని కొరకు 2018 – 2030 వ్యూహాత్మక ప్రణాళికను నిర్మించి ఈ సమావేశంలో ఆమోదించబడెను. దీనిలో భూ క్షయ తటస్థత (LDN) పై మార్గదర్శకాలను రూపొందించబడెను. భూసారమును పునరుద్ధరించి ఆ ప్రాంత ప్రజల జీవనాధారాన్ని పెంపొందించు ప్రయత్నంలో ఈ మార్గదర్శకాలు అమరి ఉన్నాయి. జర్మనీలోని బాన్ నగరంలో దీని సచివాలయం 1999 నుండి పనిచేస్తున్నది. 2001 నుండి ఉన్నత నిర్ణయాలను తీసుకునే సమావేశ పార్టీలు (COP) రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్నది. ఇంతవరకు 13 సమావేశాలు జరిగాయి. అంకారా మరియు చాంగ్వోన్ UNCCD ద్వారా ఇటీవల జరిగిన సమావేశాలు.

కృత్యము

దేశీయ మరియు రాష్ట్ర స్థాయిలో జరిగిన ముఖ్యమైన ఉద్యమాల గురించి చదవండి.

పర్యావరణంపై సాధారణ సభ ప్రత్యేక సమావేశం, 1997

ధరిత్రీ శిఖరాగ్ర సమావేశం అనంతరం ఎజెండా 21 అమలు మరియు దాని పురోగతిని సమీక్షించే ప్రయత్నంలో ఐక్యరాజ్య సమితి సాధారణ సభ (UNGA) ప్రత్యేక సమావేశం 1997 జూన్ 23 – 27 తేదీలలో ఏర్పాటు చేసెను. ఈ ప్రత్యేక సమావేశంలో ఎజెండా 21 కార్యాచరణ ప్రణాళికను ప్రపంచ దేశాలు ఎట్లు అనుసరించెనో పరిశీలించడంతోపాటు పర్యావరణ సంరక్షణను తీవ్రతరం చేసెను. ఈ ప్రత్యేక సమావేశాన్ని "ధరిత్రీ శిఖరాగ్ర సమావేశం +5" అని కూడా అంటారు. ఎజెండా 21 అమలు ప్రక్రియ కొరకైన ప్రతిజ్ఞతో కార్యాచరణ ప్రణాళికను ఈ సమావేశము ఆమోదించింది.

కృత్యము

హరితగృహ వాయువులను (green house gases) తగ్గించడానికి అంతర్జాతీయ ఒప్పందాలు ఎందుకు అవసరమో చర్చించండి.

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 292 01-02-2023 10:13:11

క్యోటో ఒప్పందం (Kyoto Protocol, 1997)

క్యోటో ఒప్పందం 1997 డిసెంబర్ 11న స్వీకరించబడినది. ఇది UNFCCC (1992) పరిధిని విస్తరింపచేయు అంతర్జాతీయ పర్యావరణ ఒప్పందం. దీనిలో సంతకం చేసిన సభ్యదేశాలు హరితగృహ వాయు (GHG) ఉద్ఘారాలను సూచించిన స్థాయికి తగ్గించే చట్టపరమైన బాధ్యతకు అంగీకరించినవి. ఇది 2005 ఫిబ్రవరి 16 నుండి అమలుకు వచ్చెను. హరితగృహ వాయువుల నియంత్రణ గూర్చి అభివృద్ధి చెందిన దేశాల బాధ్యతను ఈ ఒప్పందం నొక్కి చెబుతున్నది. అధిక హరితగృహ వాయువులు అభివృద్ధి చెందిన దేశాల నుండి విడుదలవుతున్నాయి అనే వాస్తవం ఆధారంగా "సాధారణమైన కానీ విభిన్నమైన బాధ్యతలు" అనే సూత్రం క్రింద అభివృద్ధి చెందిన దేశాలు జవాబుదారీగా ఉన్నాయి. దీనిని మొదటి ప్రతిజ్ఞ అంటారు. మొరాకోలోని మర్రకేష్‌లో జరిగిన ' COP7 ' ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించినది. దీనిని మర్రకేష్ పత్రాలు (Marrakesh Records) అని పిలుస్తారు. 2008లో ప్రారంభమైన కార్యాచరణను ఖతార్ రాజధాని దోహాలో 2012 డిసెంబర్ 8న జరిగిన సమావేశంలో ఈ ఒప్పందాన్ని విస్తరించారు.

దోహా సవరణను రెండవ ప్రతిజ్ఞ అంటారు. దీని ప్రకారం షెడ్యూల్ 1 (Annex I) లో చోటు చేసుకొన్న దేశాలు 2013 జనవరి 1 నుండి 2020 డిసెంబర్ 31 వరకు రెండవ ప్రతిజ్ఞను అమలు చేయాలి. ఒప్పందంలోని అనేక నిబంధనలకు సవరణలు కూడా చేశారు. దీని ప్రకారం జాబితాలో గల దేశాలు హరితగృహ వాయువుల ఉద్ఘార నియంత్రణపై నివేదికను సమర్పించాలి. మొదటి ప్రతిజ్ఞ ప్రకారం హరితగృహ వాయువుల ఉద్ఘారం 1990లలో ఉన్న స్థాయి కంటే ఐదు శాతం తగ్గించాలి. కానీ, రెండవ ప్రతిజ్ఞ ప్రకారం ఇంకా 8 శాతం తగ్గించాలి. ఈ లక్ష్యాలను సాధించడానికి మూడు మార్కెట్ ఆధారిత యంత్రాంగాలను గుర్తించారు. అంతర్జాతీయ ఉద్ఘారాల వాణిజ్యం (International Emissions Trading), స్వచ్ఛమైన అభివృద్ధి యంత్రాంగం (Clean Development Mechanism) మరియు ఉమ్మడి అమలు (Joint Implementation) అనే ఈ మూడు సంస్థలు హరిత పెట్టుబడి (Green investment) కి మద్ధతును తెలిపి కాలుష్య ఉద్ఘారాల లక్ష్యాలను సాధించుటకు ఖర్చులేని మార్గాలను సూచించినది.

సుస్థిర అభివృద్ధిపై ప్రపంచ సమావేశం, 2002 (World Summit on Sustainable Development, 2002)

సుస్థిర అభివృద్ధి పై ప్రపంచ సమావేశం (World Summit) 2002 ఆగస్టు 26 నుండి సెప్టెంబరు 6 వరకు దక్షిణాఫ్రికా ముఖ్య పట్టణం జోహాన్నెస్ బర్గ్‌లో జరిగెను. పర్యావరణ వ్యవస్థను ప్రభావితం చేసే క్రొత్త సవాళ్ళు మరియు ఆందోళనలను జాబితా చేయడంపై దృష్టి సారించడం వల్ల ఈ సమావేశం ధరిత్రీ శిఖరాగ్ర సమావేశం అని పిలువబడుతున్నది. క్రొత్త ఆకృతిలో నవీకరించబడిన ఈ పర్యావరణ సవాళ్ళ సహస్రాబ్ది (millennium)ని పరిష్కరించడానికి ఒక స్థిరమైన రోడ్ మ్యాప్‌ను అందించినది. ఈ సమావేశంలో ఆమోదించిన సుస్థిర అభివృద్ధి గూర్చి జోహాన్స్ బర్గ్ ప్రకటన గతంలో జరిగిన బహుముఖ ప్రయత్నాల యొక్క ప్రాథమిక సిద్ధాంతాలను మరింత నొక్కి చెప్పింది. ఎజెండా 21తో సహా పలు ఒప్పందాలపై సభ్య దేశాలు పరిమిత సంఖ్యలో కార్యకలాపాలు నిర్వహించాల్సిన అవసరాన్ని ఈ ప్రకటన సూచించెను. అంతే కాకుండా ఒక కొత్త స్వీయ ఏర్పాట్లు రూపొందించడంలో అనేక వర్గాల నుండి తలెత్తిన తీవ్ర అభిప్రాయ భేదాల వల్ల ఈ సమావేశం ఏకాభిప్రాయానికి చేరలేకపోయెను.

సుస్థిర అభివృద్ధిపై ఐక్యరాజ్యముల సమావేశం, 2012 (UN Conference on Sustainable Development, 2012)

రియో +20 అని కూడా పిలువబడే సుస్థిర అభివృద్ధిపై UN సమావేశం బ్రెజిల్‌లోని రియో-డి-జెనీరోనందు 2012 జూన్ 20 - 22 తేదీలలో జరిగెను. ఒక ప్రతిష్టాత్మక సుస్థిర అభివృద్ధి ప్రణాళికను రూపొందించడంలో రాజీపడకుండా ఉన్నందున సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (SDGs) సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాల (MDGs) తో అనుసంధానించే ప్రక్రియను రూపొందించడంలో

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 293 01-02-2023 10:13:11

దృష్టిని సారించెను. హరిత ఆర్థిక విధానాల (green economy policies) కు మార్గదర్శకాలను అనుసరించడం రియో +20 సమావేశం యొక్క ఒక మలుపు. పైగా UN సాధారణ సభ కింద అనంతరం ప్రభుత్వ ప్రక్రియను రూపొందించడంలో ఈ సమావేశం విజయాన్ని సాధించెను. ఈ సమావేశం ఆర్థిక మరియు సుస్థిర అభివృద్ధి కొరకు ఒక కార్యాచర ప్రణాళికను రూపొందించే ఉద్దేశ్యాన్ని కలిగి ఉండెను. సుస్థిర అభివృద్ధి కొరకు ఉన్నత స్థాయి రాజకీయ సంస్థను రూపొందించడానికి ఒక ఒప్పందానికి చేరుకోవడంలో విజయాన్ని సాధించెను. "మనము కోరే భవిష్యత్తు" (The Future We Want) అనే అంశంపై సమావేశ నివేదికను తయారు చేశారు.

ఐక్యరాజ్యముల సుస్థిరాభివృద్ధి శిఖరాగ్ర సమావేశం, 2015

ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో ఉన్నతస్థాయి ప్లీనరీ సమావేశంగా కూడిన ఈ సమావేశం 2015 సెప్టెంబరు 25 – 27 తేదీలలో న్యూయార్క్‌లో గల ఐ.రా.స ప్రధాన కార్యాలయంలో జరిగెను. ఈ సమావేశంలో 2015 తర్వాత ఎజెండా ఆమోదించబడి "రూపాంతరం చెందుతున్న మన ప్రపంచం; సుస్థిరాభివృద్ధి కొరకు ఎజెండా 2030" అనే అంశంతో ప్రకటనను వెలువరచెను. ఈ ప్రకటనలో 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు (SDGs) మరియు 169 ఉప లక్ష్యాలున్నాయి. ఈ లక్ష్యాలు 2016లో అమలుకు వచ్చెను. 2030 వరకు సుస్థిరాభివృద్ధి కార్యక్రమాలను ఈ లక్ష్యాలు నడిపిస్తాయి.

కృత్యము

ఎనిమిది రకాల సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను పేర్లతో పూరించి చిత్రపటాన్ని తయారుచేయుము



చర్చించుము – అభివృద్ధి స్థిరంగా ఉండడం భావితరాల వారికి అత్యంత ముఖ్యమైనది, ఎందుకు?

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు	
లక్ష్యం 1	అన్ని ప్రాంతాలలో, అన్ని రూపాలలో దారిద్ర్యాన్ని నిర్మూలించుట.
లక్ష్యం 2	ఆకలిని అంతం చేయుట, ఆహార భద్రతను సాధించుట, సూక్ష్మ పోషకాలను అభివృద్ధి చేయుట మరియు సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించుట.
లక్ష్యం 3	ఆరోగ్యకరమైన జీవితాన్ని దృఢపరచుట మరియు అన్ని వయస్సులకు సంబంధించిన వ్యక్తుల శ్రేయస్సును అభివృద్ధి చేయుట.
లక్ష్యం 4	అందరికీ సమానమైన, న్యాయమైన విద్యను దృఢపరచుట మరియు అందరికీ జీవిత కాలమంతా విద్యా అవకాశాలను ప్రోత్సహించుట.
లక్ష్యం 5	లింగ సమానతను సాధించుట, స్త్రీలు మరియు బాలికలందరికీ అధికారం ఇవ్వడం.
లక్ష్యం 6	అందరికీ త్రాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాల లభ్యత మరియు స్థిర నీటి నిర్వహణను నిర్ధారించుట.
లక్ష్యం 7	అందరికీ నమ్మకమైన, స్థిరమైన మరియు ఆధునిక శక్తి లభ్యతను నిర్ధారించుట.
లక్ష్యం 8	నిరంతర, సమగ్ర మరియు స్థిరమైన ఆర్థిక వృద్ధి, సంపూర్ణమైన మరియు ఉత్పాదకతను సంబంధించిన ఉద్యోగావకాశాలు, అందరికీ నాగరికమైన ఉపాధి మొదలగువాటిని ప్రోత్సహించుట.

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 294 01-02-2023 10:13:11

లక్ష్యం 9	అనువైన మౌలిక సదుపాయాలను నిర్మించడం, సమగ్ర మరియు సుస్థిర పారిశ్రామికీకరణను ప్రోత్సహించడం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించుట.
లక్ష్యం 10	స్వదేశంలో మరియు దేశాల మధ్య అసమానతలను తగ్గించుట.
లక్ష్యం 11	సురక్షితమైన, మన్నికైన నగరములను, మానవ స్థావరములను స్థిరంగా మార్చుట.
లక్ష్యం 12	సుస్థిర వినియోగాన్ని మరియు ఉత్పత్తిని నిర్ధారించుట.
లక్ష్యం 13	శీతోష్ణస్థితి మార్పులు మరియు దాని ప్రభావాలను ఎదుర్కోవడానికి అత్యవసర చర్యలను తీసుకోవడం.
లక్ష్యం 14	మహాసముద్రాలు, సముద్రాలు మరియు సముద్ర వనరుల సుస్థిరాభివృద్ధిని సంరక్షించుట మరియు పరామర్శించుట.
లక్ష్యం 15	భూ ఆవరణ వ్యవస్థల స్థిర ఉపయోగాన్ని రక్షించుట, పునరుద్ధరించుట (restore), అడవులను స్థిరంగా పరామర్శించుట, ఎడారీకరణను నిర్మూలించుట, భూ క్షయాన్ని అరికట్టి పునరుద్ధరించుట మరియు జీవవైవిధ్య నష్టాన్ని అరికట్టుట.
లక్ష్యం 16	సుస్థిర అభివృద్ధి కొరకు శాంతియుత మరియు సమగ్ర సమాజాలను ప్రోత్సహించుట, అందరూ న్యాయం పొందునట్లు చేయుట, అన్ని స్థాయిలలో బాధ్యతాయుత మరియు సమగ్ర సంస్థలను నిర్మించుట.
లక్ష్యం 17	సుస్థిరాభివృద్ధి అమలుకు మార్గాలను బలోపేతం చేయుట మరియు ప్రపంచ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించుట.

పారిస్ ఒడంబడిక 2016

పారిస్ ఒప్పందం (ఫ్రెంచ్‌లో L'accord de Paris) అనేది శీతోష్ణస్థితి మార్పులకైన ఐక్యరాజ్య సమితి రూపకల్పన పరిధిలో ఏర్పడిన (UNFCCC) బహుళపక్ష ఒప్పందం. ఇది హరితగృహ వాయువుల (GHG) తీవ్రతను తగ్గించుటకు విస్తారమైన కార్యాచరణ ప్రణాళికను అందిస్తుంది. 2016, ఏప్రిల్ 22వ తేదీన సంతకం చేయబడి, 2016 నవంబర్ 4న అమలుకు వచ్చెను. దీని ప్రకారం 2020వ సం॥ము నిధులు ప్రారంభమవుతాయి. పారిశ్రామికీకరణ కాలానికి ముందు ప్రపంచవ్యాప్త

పారిస్ ఒప్పందంపై భారతదేశం చేసిన ప్రతిజ్ఞలు

నీకు తెలుసా?

- ఈ కొత్త ప్రపంచస్థాయి ఒప్పందాన్ని అమలు చేయడానికి 2020 తర్వాత చర్యలు తీసుకుంటామని ప్రతి దేశం స్వచ్ఛందంగా ప్రతిజ్ఞ చేసింది. దీనినే జాతీయంగా నిర్దేశించబడిన సహకారాల ప్రణాళిక (Intended Nationally Determined contributions -INDC) అని అంటారు.
- దీని ఆధారంగా భారతదేశం తన సహకారాన్ని ప్రతిజ్ఞగా ఇచ్చినది. దీని ప్రకారం 2030 నాటికి GDP లో 30-35 శాతం పెరుగుదల చెందునట్లుగా, ఉద్ఘారాల స్థాయి 2005 సం॥ కంటే తక్కువ స్థాయికి నియంత్రించబడునని ప్రతిజ్ఞ చేసెను. అదే విధంగా 2030నాటికి శిలాజేతర విద్యుత్ ఉత్పత్తిని 40 శాతం పెంచుతామని హామీ ఇచ్చింది. తమ అడవుల పరిమాణం 2.5 నుండి 3.0 బిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడు వాయువును గ్రహించే స్థాయికి విస్తరించబడునని తెలిపినది. (భూతాపంకు కారణమగు ముఖ్య వాయువు కార్బన్ డై ఆక్సైడు)
- అదే సమయంలో వాతావరణ లక్ష్యాలను సాధించడానికి బహుళజాతి ఆర్థిక మరియు సాంకేతిక సహాయం అవసరమని భారతదేశం నొక్కి చెప్పింది. ఈ విషయంలో శీతోష్ణస్థితి మార్పుల కార్యకలాపాలను ఇప్పటి నుండి 2030 వరకు నిర్వహించడానికి కనీసం 2.5 ట్రిలియన్ డాలర్లు (జూలై 2014-15 ధరల ప్రకారం) ఆర్థిక సహాయం అవసరమని భారతదేశం పేర్కొంది.

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 295 01-02-2023 10:13:11

ఉష్ణోగ్రత 2 డిగ్రీ సెల్సియస్ (3.6 ఫారన్ హీట్) స్థాయి నుంచి 2050 నుండి 2100 మధ్య గ్లోబల్ వార్మింగ్‌ను నియంత్రించుటకు, వీలైతే 1.5 డిగ్రీ సెల్సియస్ కంటే తక్కువ చేయడాన్ని పారిస్ ఒప్పందం లక్ష్యంగా పెట్టుకున్నది. పైగా మానవ కార్యాల వల్ల ఉద్ఘారమయ్యే హరితగృహ వాయువుల స్థాయిని వృక్షాలు, మట్టి సహజంగా గ్రహించు స్థాయికి నియంత్రించుటలో ఈ ఒడంబడిక ఏకాభిప్రాయానికి చేరుకొన్నది. దీనిని సభ్య దేశాలు ఆచరణలోకి తెచ్చుట పై గల చట్టపరమైన సవరణలతో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి అంచనా వేస్తామని ఈ ఒడంబడిక నిర్ణయించినది. దీనితో పాటు శీతోష్ణస్థితి మార్పులకు అనుగుణంగా తమను మార్చుకొను అభివృద్ధి చెందని దేశాల పునరుత్పాదక శక్తి ఉత్పత్తికి కాలమంతయు అభివృద్ధి చెందిన దేశాలు "శీతోష్ణస్థితి నిధి" (climate finance) సహాయాన్ని కొనసాగించాలని ఈ ఒప్పందం నిర్ణయించినది. 197 సభ్య దేశాలలో ఇంతవరకు 184 సభ్యదేశాలు ఈ ఒప్పందంలో సంతకం చేసినవి.

కృత్యము

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పారిస్ ఒప్పందం నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ వాదనను దృష్టిలో ఉంచుకొని భూతాపం నివారించడానికి ఒప్పంద అనంతర పరిస్థితిలో ప్రపంచ బాధ్యత గురించి చర్చించండి.

12.3 పర్యావరణ సమస్యలపై భారతదేశము యొక్క వైఖరి (India's Stand on Environmental Issues)

ప్రపంచ స్థాయి పర్యావరణ పాలనలో భారతదేశం యొక్క సహకారం గుర్తించదగినది. 1972 స్టాక్‌హోం సమావేశం నుండి 2015 ఢిల్లీ COP21 వరకు భారతదేశం దౌత్యం మరియు పరిపాలనా మూలధన పెట్టుబడిలో అద్భుతమైన సహకారాన్ని అందించెను. స్టాక్‌హోం సమావేశంలో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేసిన ప్రసంగం ఈ సమస్యలో కొత్త రాజకీయ – పర్యావరణ అవగాహనను సృష్టించింది. అంటే పర్యావరణానికి ముప్పు కలిగించే అంశాలను నియంత్రించడంలో అభివృద్ధి చెందిన దేశాల బాధ్యతను భారతదేశం ఎత్తి చూపింది. ముఖ్యంగా శీతోష్ణస్థితి మార్పులపై భారతదేశ పర్యావరణ విధానాల యొక్క ప్రాథమిక సూత్రాలను 1992 రియో సమ్మిట్ జరిగిన కాలం నుండి చూడవచ్చును. "ఒక అసమానత ప్రపంచంలో భూతాపం" అనే ఆ సమావేశ ప్రకటనలో భూతాపమునకు ప్రధాన కేంద్రంగా కార్బన్ ఉద్ఘారంలో అధిక భాగస్వామ్యం పశ్చిమ దేశాలకే గలదని, దీనినే "కార్బన్ వలస రాజ్యం" (carbon colonialism) అని పశ్చిమ దేశాలను ప్రత్యక్షంగా నిందించెను. భారత విధానాల ప్రభావం దీనికి ప్రధానాంశం. హరితగృహ వాయువుల ఉద్ఘారాలను నియంత్రించడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలపై భారాలు విధించడాన్ని భారతదేశం తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చింది. ఎందుకంటే దక్షిణాది దేశాల కార్బన్ ఉద్ఘారాల సహకారం చాలా తక్కువ. భూతాపమునకు పాశ్చాత్య దేశాలే పెద్ద మొత్తంలో కారణముగా ఉన్నవి.



అదే సమయంలో దేశీయంగా పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి రాజ్యాంగ మరియు చట్టపరమైన స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారు. దీనికి సంబంధించి భారతదేశంలో అమలు చేయబడిన ముఖ్యమైన చట్టపరమైన పత్రాలు దిగువ తెలుపబడినవి. పర్యావరణ పరిరక్షణ చట్టం (1986), వన్య జీవ సంరక్షణ చట్టం (1972), వాయు కాలుష్య నిర్మూలన మరియు నియంత్రణ చట్టం (1981), భారతదేశ అటవీ చట్టం (1927), నీటి కాలుష్య నిర్మూలనం మరియు నియంత్రణ చట్టం (1974). దేశంలో పర్యావరణ విధానాలను రూపొందించి అమలు చేయు ప్రధాన సంస్థగా కేంద్ర పర్యావరణ అటవీ మరియు శీతోష్ణస్థితి మార్పుల మంత్రిత్వ శాఖ

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 296 01-02-2023 10:13:15

బాధ్యతలు నిర్వహిస్తున్నది. క్రియాశీలత ఆధారంగా ఎప్పటికప్పుడు పర్యావరణ సమస్యలపై జోక్యం చేసుకోవడం ద్వారా భారత న్యాయ వ్యవస్థ కూడా అసమానమైన సహకారం అందిస్తున్నది.

జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్

జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ 2010లో స్థాపించబడి పర్యావరణ ప్రాముఖ్యత కలిగిన అధిక కాలుష్య ఉద్ఘారాల కేసులను విచారిస్తున్నది.

పర్యావరణ సమస్యలపై భారతదేశం మరియు అంతర్జాతీయ సహకారం

పర్యావరణ సంబంధిత బహుపాక్షిక ప్రత్యేక సమావేశాలు, ఒప్పందాలు మరియు సంస్థలు మొదలైన వాటితో భారతదేశమునకు సభ్యత్వం కలదు. పర్యావరణ క్షీణతలో పాశ్చాత్య దేశాలకు గల చారిత్రాత్మక బాధ్యతను భారత ప్రభుత్వం ఎత్తిచూపడంతోపాటు, భారతదేశం అత్యంత తక్కువ స్థాయిలోనే ఉద్ఘారాలను వెలువరిస్తోందని చెప్పడానికి వెనుకాడలేదు. జాతీయ పర్యావరణ విధానంలో వివరించబడినట్లు శీతోష్ణస్థితి మార్పు అనేది అభివృద్ధికైన ఒక స్థానం అని తెలియుచున్నది. "తరాల మధ్య సమత్వం" (inter-generational equity) (పర్యావరణ రక్షణలో ఇది కీలక స్థానం) ఆధారంగా ప్రస్తుత తరం అభివృద్ధికి తక్షణ అవసరాలకు మాత్రమే ఉపయోగించి, తర్వాతి తరాలకు ఈ భూమిని శీతోష్ణస్థితి మార్పుల ప్రభావం లేకుండా అందించడం.

పారిస్ ఒప్పందాన్ని ఆమోదించిన దేశంగా ఒప్పంద సారాంశాన్ని అంగీకరిస్తున్నది. పైగా "సమత్వం" (equity) మరియు సామాన్యత (Common)లను భారతదేశం మళ్ళీ పునరుద్ఘాటించడంతో పాటు బాధ్యతలు మరియు నిబంధనల మధ్య తేడాలను తెలుసుకోవలసిన ఆవశ్యకతను (CBDR-RC) నొక్కి చెబుతున్నది. కార్బన్ ఉద్ఘారాలపై భారతదేశ నిబద్ధత కారణంగా, విద్యుత్ ఉత్పత్తిలో బొగ్గుపై ఆధారపడటాన్ని తగ్గించి పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ఆర్థిక వ్యవస్థను రూపొందించే ప్రాజెక్ట్‌ను స్వీకరించినది. పర్యావరణ వాదం యొక్క ప్రపంచ ఎజెండాలో భారతదేశం యొక్క పాత్ర 2016లో భారత ప్రభుత్వం ప్రతిపాదించిన అంతర్జాతీయ సోలార్ అలయన్స్ (International Solar Alliance) ఏర్పాటుతో కొత్త ఎత్తుకు చేరుకున్నది.

నగోయా నిర్వహణ నియమాలు (Nagoya Protocol)

నగోయా నిర్వహణ నియమాలు అనునవి 1992 జీవవైవిధ్య సమావేశం (CBD) యొక్క ఫలితాల ఆధారంగా 2010న ఆమోదించబడిన ఒక ఒప్పందం. ఇది జీవవైవిధ్యం యొక్క ఉపయోగం గురించి లేవనెత్తిన ప్రశ్నల ఆధారంగా జరిగిన ఒక ఒప్పందం. అనగా యాక్సెస్ మరియు బెనిఫిట్ షేరింగ్ (ABS) ఒప్పందం. దీనిని నగోయా నిబంధనలు / నగోయా ప్రోటోకాల్ అని కూడా అంటారు. జన్యు వనరులను (genetic resources) సులభంగా మరియు సమానంగా పొంది, ప్రయోజనాలను న్యాయంగాను మరియు సమానంగా పంపిణీ (share) చేయుటను గూర్చిన నిబంధనలను ఇది కలిగి ఉన్నది.

కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం

కేరళలోని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తిగా సౌరవిద్యుత్ శక్తితో నియంత్రించబడు ప్రపంచంలోని మొట్టమొదటి విమానాశ్రయం.

ఈ విధంగా మాటలలో గొప్పగా చెప్పుకోవడమే కానీ, భారతదేశం ప్రపంచంలో అత్యంత దుర్భరమైన పర్యావరణాన్ని కలిగిన దేశంగా ఉన్నది. ప్రపంచ దేశాలు ఉద్ఘారం చేయు పర్యావరణ కాలుష్యం గురించిన గ్లోబల్ కార్బన్ ప్రాజెక్ట్ 2018లో విడుదల అయినది. దీనిలో ప్రపంచంలో అధిక పర్యావరణ కాలుష్యం విడుదల చేయు దేశాల జాబితాలో భారతదేశం నాలుగవ స్థానంలో గలదు. 2017వ సం॥లో ప్రపంచమంతా విడుదల చేసిన కాలుష్యంలో 7 శాతం భారతదేశం విడుదల చేసినది. అదేవిధంగా పర్యావరణ సంరక్షణలో కీలక పాత్రను పోషించే దేశాల జాబితాను పర్యావరణ కార్యక్రమ సూచి (Environmental Performance Index (EPI)) 2018లో విడుదల చేసెను. 180 దేశాలు

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 297 01-02-2023 10:13:15

అంతర్జాతీయ సౌర కూటమి (International Solar Alliance)

మీకు తెలుసా?

- అంతర్జాతీయ సౌర కూటమి (ISA) భారతదేశం ప్రారంభించిన కూటమి. ఇందులో 122 దేశాలు గలవు. వీటిలో చాలావరకు ఉష్ణమండల దేశాలు. ఇవన్నీ కర్కట రేఖ మరియు అక్షాంశాల మధ్య ఉన్న దేశాలు. ప్రస్తుతం ఐ.రా.స సభ్య దేశాలు కూడా ఇందులో ఉన్నాయి.
- సౌరశక్తి ఉపయోగాన్ని పారిస్ ప్రకటన తన కూటమి దేశాలలో ప్రోత్సహిస్తున్నది.
- సౌరశక్తి ద్వారా 1000 GW విద్యుత్ శక్తి ఉత్పత్తి చేయడం అంతర్జాతీయ సౌర కూటమి (ISA) యొక్క లక్ష్యాలలో ఒకటి. 2030 లోగా దీని కొరకు మూలధనంగా 1000 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సేకరించుట దీని లక్ష్యం.
- అధిక సౌర శక్తి సామర్థ్యం గల దేశాలను ఏకం చేసి ప్రపంచ విద్యుత్ అవసరాలను పూర్తి చేయాలని, దీని ద్వారా విద్యుత్ ధరలను తగ్గించాలని యోచించినది. ఇప్పటికే ఉపయోగంలో ఉన్న సౌరశక్తి సాంకేతికతల ఉపయోగం ఉమ్మడి సౌరవిద్యుత్ ఉత్పత్తి పరిశోధన ప్రాజెక్టులు మరియు సామర్థ్య అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నది.
- అంతర్జాతీయ సౌర కూటమి (ISA) 2017 డిసెంబర్ 6 నుండి అమలుకు వచ్చెను. దీని అధికారిక ప్రధాన కార్యాలయం భారతదేశంలో గురుగ్రామ్ నగరంలో గలదు. ఇది ఒక అంతర్జాతీయ అంతర ప్రభుత్వ సంస్థగా బాధ్యతలు నిర్వహిస్తున్నది.

భారతదేశం సంతకం చేసిన అంతర్జాతీయ సమావేశాలు, ఒప్పందాలు మరియు సంస్థలు

మీకు తెలుసా?

- అంతరించిపోతున్న వన్య జీవులు మరియు మొక్కలపై అంతర్జాతీయ వర్తక సమావేశం
- ప్రకృతి మరియు సహజ వనరులను సంరక్షించే అంతర్జాతీయ సమితి
- ఐక్య రాజ్యముల విద్యా వైజ్ఞానిక మరియు సాంస్కృతిక సంస్థ
- వలస జాతుల సంరక్షణ సమావేశం
- అంతర్జాతీయ తిమింగల కమీషన్
- రామ్సర్ సమావేశం
- అటవీకరణ పై ఐక్యరాజ్య సమితి సమావేశం (United Nations on Forestry)
- అంతర్జాతీయ ఉష్ణమండల వృక్షాల సంస్థ
- జీవవైవిధ్య సమావేశం
- వెదురు మరియు రట్టన్ కొరకు అంతర్జాతీయ నెట్‌వర్క్
- ఆసియా–పసిఫిక్ అటవీ కమీషన్
- ఎడారీకరణ నిర్మూలన కొరకు ఐక్యరాజ్యముల సమావేశం
- శీతోష్ణస్థితి మార్పులపై ఐక్యరాజ్య సమావేశం
- క్యోటో ప్రోటోకాల్ (Kyoto Protocol)

చోటు చేసుకొన్న ఈ జాబితాలో భారతదేశం 177వ స్థానాన్ని వహించినది. వాయు కాలుష్యం వల్ల కలిగే మరణాల సంఖ్య పెరగడం ద్వారా మరియు పర్యావరణ ఆరోగ్య విధానం (environmental health policy) సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల భారత్ ఈ కనిష్ట స్థాయికి చేరుకొన్నది.

12.4 దేశవాళీ ప్రజలు మరియు వారి హక్కులు (Indigenous People and their Rights)

నిర్వచనం

ఒక విస్తారమైన విభిన్న సంస్కృతులను కలిగిన సామాజిక విభాగం దేశవాళీ ప్రజలు (స్వదేశీ

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 298 01-02-2023 10:13:15

ప్రజలు/ స్థానికులు) అని గుర్తించబడతారు. ఈ విధంగా సుమారు 5000 విభిన్న సంస్కృతులకు చెందిన 35 కోట్ల దేశవాళీ ప్రజలు 20 శాతం భూమిపై జీవిస్తున్నారు. దేశవాళీ ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సవాళ్ళలో ఒకటి దేశవాళీ ప్రజలకు నిర్వచనాన్ని రూపొందించడంలో ఏకాభిప్రాయం లేకపోవడం. స్వదేశీయత అనే పదం అర్థం చేసుకోవడం నుండి ప్రాథమిక తేడాలు తలెత్తుతున్నాయి. దేశవాళీ ప్రజల హక్కులకు పనిచేసే ఐక్యరాజ్యముల కార్య సమూహం కూడా దేశవాళీ ప్రజల నిజమైన గుర్తింపును నిర్వచించడంలో ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయింది. ఒక సమూహం యొక్క స్వదేశీయతను నిర్వచించుటకు ఒక సంపూర్ణమైన కొలమానాలను రూపొందించుటలో ఏర్పడు అభిప్రాయబేధాలు ముఖ్యమైన కారణంగా ఉన్నది.

స్వీయ గుర్తింపు (Self-Identification)

మీకు తెలుసా?

దేశవాళీ ప్రజల నిర్వచనానికి ఇంతవరకు ఎటువంటి ఒప్పందం లేదు. దేశవాళీ సామాజికతలే తమ స్వదేశీయతను నిర్ణయించుకోవాలి. దీనిని స్వీయ గుర్తింపు (Self-Identification) అని అంటారు.

తక్కువ జనాభాను స్వదేశీయతకు నిర్వచనంగా పరిగణించగలమా? లేదా వారి సొంత జీవన ప్రదేశంతో వారి సంబంధం, ఎంతకాలంగా జీవిస్తున్నారు, సాంప్రదాయక పారిశ్రామికేతర జీవనశైలి మొదలగునవి స్వదేశీయతకు గుర్తింపును ఇవ్వగలవా? ఇందులో ఉత్తర అమెరికా సమూహాల మధ్యలో ఉత్తర అమెరికా స్వజాతీయతలు/మొదట దేశం, అమెజాన్ అరణ్యాల నివాసితులు, ఉత్తరం నుండి దూరంగా గల ఇన్యూట్ దేశవాళీ సమూహాలు, పాపువా న్యూగినియా దేశవాళీ సమూహాల వంటి కొన్ని సమూహాలను నిర్వచించడంపై ఏకాభిప్రాయం సాధించబడినది. స్వదేశీయతను నిర్వచించడంలో ఒక ప్రపంచ గుర్తింపు పొందుటకు అనేక ప్రయత్నాలు జరిగాయి. వీటిలో ఐక్యరాజ్య సమితి ఉన్నతాధికారి జూలియన్ బెర్గర్ ప్రతిపాదించిన నిర్వచనం ముఖ్యమైనది. అతని ప్రకారం "ఒక ప్రత్యేక సంస్కృతి, విభిన్న అంశాలైన భాష, మతం, సమాజం, రాజకీయ వ్యవస్థలు, నైతిక విలువలు, వైజ్ఞానిక మరియు తాత్విక జ్ఞానం, నమ్మకాలు, ఇతిహాసాలు, చట్టాలు, ఆర్థిక వ్యవస్థలు, సాంకేతికత, కళ, దుస్తులు, సంగీతం, నృత్యం, వాస్తు శిల్పం వంటి విభిన్న అంశాలు ఉన్నప్పటికీ దేశవాళీ ప్రజలే తమ స్వదేశీయతను నిర్వచించుటకు సాధ్యమగును". దేశవాళీ ప్రజల నిర్వచనాలుగా అతను ఇంకనూ ఈ విధంగా తెలియజేస్తున్నారు.



1. దేశవాళీ ప్రజలను వారి పూర్వ భూములలోని ఆక్రమణదారులు తరిమివేసి ఉండవచ్చు.
2. సంచార మరియు సగం సంచార (semi-nomadic) ప్రజలుగా ఉండవచ్చు. ప్రాంతం వదిలి మరో ప్రాంతంలో సాగు చేయువారు, మందలు కాయువారు మరియు వేటగాళ్ళు, శారీరక శ్రమ చేయు వ్యవసాయ కార్మికులు, సేవకులుగా ఉండవచ్చు.
3. కేంద్రీకృతం కాని రాజకీయ సంస్థలు, సామాజికంగా సమీకరించబడని మరియు ఏకాభిప్రాయం లేని సమూహాలు కావచ్చు.
4. జాతీయ మైనారిటీ లక్షణాలను కలిగి ఉండవచ్చు. సాధారణ భాష, మతం, సంస్కృతి మరియు ఇతర గుర్తింపులు ఉన్నప్పటికీ ఒక నిర్దిష్ట భూభాగంలో ఒక ఆధిపత్య సమాజం మరియు సంస్కృతి ద్వారా లొంగి ఉంటారు.
5. భిన్న ప్రపంచ దృక్పథం ఉన్న వారిని దేశవాళీ ప్రజలు అని నిర్వచించవచ్చు. భూమి మరియు

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 299 01-02-2023 10:13:16

సహజ వనరుల ఆధారంగా సాంప్రదాయేతర ఆర్థిక విధానం వారికి ఉండవచ్చు. ఆధిపత్య సమాజ ప్రయోజనం కొరకు అభివృద్ధి పేరుతో ఒంటరిగా వదిలి వేయబడి ఉండవచ్చు.

6. కొంతమంది తమను తామే స్వజాతీయులుగా గుర్తించి, అంతర్గత కారణాల వల్ల తమను స్వజాతీయులుగా ప్రకటించుకొనియుండవచ్చు.

సాధారణంగా దేశవాళీ ప్రజలు వారి తక్కువ ఆధిపత్య భావన, రాజకీయ సామర్థ్యం లేకపోవడం మరియు సమాజంలో కలయిక లేకపోవడం ద్వారా నిర్వచించబడతారు. బయటి ప్రపంచంలోని ఆధిపత్యం లేదా జాతి ఆధిపత్యం కింద రెండవ తరగతి ప్రజలుగా జీవించేవారిని దేశవాళీ ప్రజలుగా నిర్వచించవచ్చు. ఇక్కడ గమనించవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే స్వజాతీయతను శక్తి హీనత ద్వారా మాత్రమే గుర్తించలేరు. బదులుగా వారి పూర్వీకుల కారణంగా తమ అధికారాన్ని కోల్పోయి ఉండవచ్చు. జాతి సమూహ విలువలు, సాంప్రదాయాల కారణంగా వారి సాంప్రదాయ జీవన విధానాన్ని వదలకుండా జీవించే ఇటువంటి సమూహాలు సామాజిక, రాజకీయ, ఆర్థిక సంస్థల సహాయంతో అభివృద్ధి చెందిన సమాజాల నుండి దూరంగా నివసిస్తున్నారు. ఈ "పురోగతిని తమకు ముప్పుగాను తమ జీవన విధానాన్ని మార్చగలిగేదిగాను భావిస్తున్నారు". దేశవాళీ ప్రజలు "సామాజిక స్థిరత్వం" లేదా స్థిర సమూహాలుగా ఉండవలసిన అవసరం లేదు. స్థూల సామాజిక వ్యవస్థల (Macro-Social Systems) పురోగతిని స్వీకరించడంలో చాలా వెనుకబడి ఉన్న కారణంగా దేశవాళీ ప్రజలను ఆదిమవాసులు అని ఆరోపించడం ప్రపంచంలో సర్వసాధారణంగా ఉన్నది.

ప్రపంచ దేశవాళీ ప్రజల దినం (World Indigenous People Day)



ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీని ప్రపంచ దేశవాళీ ప్రజల దినంగా కొనియాడతారు.

ప్రపంచంలో నివసించు ముఖ్యమైన దేశవాళీ సమాజాలను గురించి చూద్దాం.

సమూహం పేరు	నివాస ప్రాంతం
హైడా	కెనడా పశ్చిమ తీర ప్రాంతం
ఇన్యుట్/ఎస్కిమో	కెనడా / ఆర్కిటిక్/ అలస్కా / గ్రీన్‌లాండ్
యనోమమి	అమెజాన్ బేసిన్
బ్లాక్‌ఫుట్	కెనడా / అమెరికా
మోహాక్	కెనడా / అమెరికా
ఇన్ను	లాబ్రడార్/క్యూబెక్, కెనడా
మావొరి (Maori)	న్యూజిలాండ్
చిట్టగాంగ్ కొండ జాతి వారు	బంగ్లాదేశ్
సమి (Sami)	స్కాండినేవియా
బుష్ మెన్	దక్షిణ ఆఫ్రికా
అకా	మధ్య ఆఫ్రికా
ఒకియక్	కెన్యా
వెడ్డా	శ్రీలంక
జెరావా (Jarawas)	అండమాన్ దీవులు
అగ్టా (Agta)	ఫిలిప్పైన్స్
పెనాన్ (Penan)	బోర్నియో (Borneo)
జహాయ్	ఉత్తర మలేషియా
అబారిజినీస్	ఆస్ట్రేలియా
ఏక్ (Ache)	పరాగువే
యనమా	టియరాడెల్ ఫ్యూగో
ఐను	జపాన్
చుక్చి మరియు యుపిక్	తూర్పు సైబీరియా
నియా/గానసన్	ఉత్తర మధ్య సైబీరియా

భారతదేశంలో స్వదేశీయత (indigeneity) ను నిర్వచించడంలో సిద్ధాంతపరంగా మరియు అనుభవపరంగా వెనుకబాటుతనం నెలకొంటుంది. భారతదేశంలో ఇంతవరకు ఒక దేశవాళీ ప్రజలను కూడా అధికారపూర్వకంగా అంగీకరించలేదు. అయినప్పటికీ భారతదేశ దేశవాళీ గుర్తింపు సమస్యలకు సమాధానంగా నిపుణులు మూడు

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 300 01-02-2023 10:13:16

అంచనాలు వేశారు. అవి: అ) ఒక ప్రాంతం లేక దేశంలో వలస రాజ్యం లేక ఆక్రమణలకు ముందే అక్కడ నివసించిన ప్రజల సమూహాలు. ఆ) ఒక దేశం లేదా ప్రాంతంలో చేపట్టిన ఆక్రమణ లేక వలసరాజ్యం కారణంగా అణగారిన ప్రజల సమూహాలు. ఇ) సమాజం మొత్తం నిర్దేశించిన సాధారణ చట్టాలను పాటించకుండా తమ సొంత సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక సంస్థలను కలిగి, దాని ప్రకారం జీవించే సమూహాలను దేశవాళీ ప్రజలు అని నిర్వచించవచ్చు. భారతీయ స్వదేశీయత అను భావనకు వెనుక "గిరిజన చైతన్యం" కారణమని చెప్పవచ్చును. భారతదేశంలో అప్పుడప్పుడు దేశవాళీ ప్రజల గుర్తింపు అంశం గురించి వేదికలపై మాట్లాడిననూ, దానిని గురించిన జాతీయ స్థాయి చర్చలు మాత్రం శూన్యం.

భారతదేశంలో నివసించే దేశవాళీ సమూహాలను అనేక పేర్లతో పిలుస్తున్నారు. ఆదివాసులు అబారిజినీస్, ఆదిమ జాతి (ప్రాచీన తెగలు) లేక వనవాసిలు (అటవీ నివాసులు). రాజ్యాంగం ప్రకారం వారిని "షెడ్యూల్డ్ తెగలు" మరియు వారి నివాస ప్రాంతాలను "షెడ్యూల్డ్ ప్రాంతాలు"గా గుర్తించారు. భారత ప్రభుత్వం అధికారికంగా నిర్వచించలేక పోయినప్పటికీ, ఆదిమ లక్షణాలు, విలక్షణ సంస్కృతి, భౌగోళిక ఒంటరితనం, పెద్ద సమాజాలతో కలవడంలో సిగ్గు పడటం మరియు వెనుకబాటుతనం వంటి అంశాలను రూపొందించడం ద్వారా గిరిజనుల (Tribes) పై కొంతవరకు సడలింపుగా నిర్వచించుటలో చట్టపరమైన ఏకాభిప్రాయం ఏర్పడింది. గోండాస్‌ల వంటి మిలియన్ల సంఖ్యలో ఉన్న జన సమూహాల నుండి అండమాన్ దీవుల్లో నివసించే కేవలం డజన్ల సంఖ్య గల బిల్స్ (Bhils) గిరిజనుల వరకు ఈ వర్గం క్రిందికి తీసుకొచ్చారు. పైగా "భారత ఉపఖండంలో దేశవాళీ సమూహాలు" (1988) అనే గ్రంథంలో శరద్ కుల్‌కర్ణి ఈ విధంగా చెప్పారు:

"భారతదేశంలో నివసించు గిరిజన ప్రజలు వారి ప్రశాంతమైన ఆవాసాలను కోల్పోయారు. వారు వారి విశ్వాసం మరియు గుర్తింపును కూడా కోల్పోయారు. అణచివేత శక్తులు మరియు దోపిడీదారులచే గిరిజన జీవితం అధిక ఆక్రమణలకు గురై ప్రజలలో చాలా మంది తక్కువ జీవన ప్రమాణాలకు నెట్టబడ్డారు. వారి రక్షణ కొరకు నిర్దేశించిన చట్టాలు పనికి రాకుండా పోయాయి (నిద్రాణంగా ఉన్నాయి). అయినప్పటికీ, వారి జీవన ప్రమాణాలను పెంచడంలో చేసిన ప్రయత్నాలు కొంతవరకు ఫలించినవి. సామాజిక కార్యకర్తలు వారి హక్కుల కొరకు పోరాడటానికి వారిని సమీకరించడంలో విజయం సాధించారు. చిత్రం స్పష్టంగా లేనప్పటికీ, ఆశా కిరణాలు వెలువడడం ప్రారంభమయ్యాయి".

కృత్యము

తమిళనాడులో నివసించు దేశవాళీ ప్రజలను గుర్తించుము.

దేశవాళీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు సవాళ్ళు

- వివక్ష మరియు సంస్థాగత హింస
- స్థానిక భూమి నుండి బహిష్కరించడం వల్ల భూమి హక్కులను కోల్పోవడం
- సాంకేతిక వెనుకబాటుతనం కారణంగా పునరావాసం
- సాంప్రదాయ కళలు మరియు పురాణాలు వంటి మేధోసంపత్తి దోపిడి
- స్థానిక భూముల నుండి బలవంతంగా తొలగించుట
- సాంప్రదాయ వనరులను నిరాకరించడం
- విధ్వంస అభివృద్ధి మరియు బలవంతపు పునరావాసం
- స్వయం ప్రతిపత్తి మరియు స్వీయ నిర్ణయం ప్రశ్నార్థకంగా ఉండడం
- పౌర సమాజంచే తిరస్కరణ
- కొన్ని దేశాలు మాత్రమే దేశీయ ప్రజలను చట్టపరమైన సమూహాలుగా గుర్తించడం
- రాజకీయ భాగస్వామ్యం తక్కువగా ఉండటం
- పేదరికం
- ఆరోగ్య సమస్యలు
- నిరుద్యోగం

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 301 01-02-2023 10:13:16

స్వదేశీయత నిర్వచనంపై భారతదేశం యొక్క స్థానం ఇంచుమించు ప్రపంచ నిర్వచనానికి అనుగుణంగా ఉండడం గమనార్హం. వలసరాజ్య వ్యతిరేక సూత్రాల పరంగా ప్రపంచంలోని అట్టడుగు ప్రజలు నిర్వచించబడుతున్నారు. అంతేకాక భారతదేశంలో "స్వదేశీతత్వ" భావన 'ఆదిమ వాసులు' (Tribal Consciousness) అని పిలువబడే వాటికి చాలా పోలి ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా దేశవాళీ సమూహాలు అధిక మార్పులకు గురవుతున్నాయి. వారు దేశవాళీ ప్రజల 'స్రవంతి' అని పిలువబడుచున్నారు. దేశవాళీ ప్రజలు క్రింది సవాళ్ళను ఎదుర్కొంటున్నారు.

దేశవాళీ ప్రజల హక్కులు (Rights of the Indigenous People)

దేశవాళీ ప్రజల హక్కులపై ఐక్యరాజ్య ప్రకటన (The United Nations Declaration on the Rights of Indigenous Peoples - UNDRIP)) 2007 సెప్టెంబర్ 13న ఐక్యరాజ్య సమితి సాధారణ సభచే ఆమోదించబడినది. ఇది దేశవాళీ ప్రజల హక్కుల కొరకు ఏర్పాటు చేయబడిన సమగ్ర అంతర్జాతీయ సంస్థ. ఈ విధంగా ప్రపంచంలో నివసించే గిరిజన వర్గాల శ్రేయస్సు, ఆత్మ గౌరవం, కనీస జీవనోపాధిని ఈ ప్రకటనం ధృవీకరించును. దేశవాళీ ప్రజల కోసం కార్య సమూహం (Working Group) 1985 నుండి ప్రయత్నాలు చేసి ఆమోదించబడిన ఈ ప్రకటనలో (డిక్లరేషన్) 46 విభాగాలు ఉన్నాయి. గిరిజన వర్గాల హక్కులకు సంబంధించి ప్రపంచ దేశాలు అనుసరించుటకు మార్గదర్శకంగా ఇది ఉపయోగపడుతున్నది. శిశు హక్కుల ప్రకటన, ILO ప్రకటన 169 మరియు అనేక రూపాలలో గల మహిళ వివక్షల తొలగింపు ప్రకటన మొదలగునవి ఇందులో ఉన్నాయి.

మానవ హక్కులు, స్వీయ నిర్ధారణ మరియు జాతీయత	
ఆర్టికల్స్ 1 – 6	❖ అన్ని మానవ హక్కులను పొందు హక్కు ❖ స్వేచ్ఛ, సమానత్వం మరియు దోపిడి వ్యతిరేక హక్కు ❖ స్వీయ నిర్ణయాధికార హక్కు ❖ స్వయంప్రతిపత్తి హక్కు ❖ నిర్ధిష్ట రాజకీయ, చట్ట, ఆర్థిక, సామాజిక మరియు సంస్కృతి గుర్తింపు హక్కు ❖ జాతీయత హక్కు
జీవితం, విముక్తి, సంస్కృతి మరియు భద్రత (Life, Liberty, Culture and Security)	
ఆర్టికల్స్ 7 – 10	❖ జీవితం, విముక్తి మరియు భద్రతా హక్కు ❖ విధ్వంస సంస్కృతి వ్యతిరేక హక్కు ❖ సజాతీయ సమాజం లేక జాతీయతకు చెందిన హక్కు ❖ బలవంత తొలగింపు లేక పునరావాస వ్యతిరేక హక్కు
సంస్కృతి, మతం మరియు భాష	
ఆర్టికల్స్ 11-13	❖ సంస్కృతి కొరకు హక్కు ❖ ఆధ్యాత్మిక మరియు మత సాంప్రదాయాలు మరియు ఆచారాల హక్కు ❖ భాష, చరిత్ర, మౌఖిక సాంప్రదాయాలను తెలుసుకోవడం మరియు ఉపయోగించడంపై హక్కు

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 302 01-02-2023 10:13:16

విద్య, మాధ్యమం మరియు ఉపాధి	
ఆర్టికల్స్ 14-17	❖ విద్యా వ్యవస్థను స్థాపించే హక్కు మరియు సాంస్కృతికంగా సున్నిత విద్యను పొందే హక్కు ❖ విద్యలో దేశవాళీ సంస్కృతులను ఖచ్చితంగా ప్రతిబింబింప చేయు హక్కు ❖ సొంత భాషలో మాధ్యమాలను సృష్టించే హక్కు మరియు స్వదేశేతర మాధ్యమాలను పొందే హక్కు ❖ ఉపాధి హక్కు
పాల్గొనుట మరియు అభివృద్ధి	
ఆర్టికల్స్ 18-24	❖ విధాన రూపకల్పనలో పాల్గొను హక్కు ❖ చట్టాలు, విధానాల రూపకల్పనలో స్వేచ్ఛా అభిప్రాయం మరియు ముందస్తు ఆమోదం పొందే హక్కు ❖ తమ సొంత రాజకీయ, ఆర్థిక మరియు సామాజిక వ్యవస్థలను ఏర్పరచుకొనే హక్కు మరియు అభివృద్ధి చేసే హక్కు ❖ ఆర్థిక మరియు సామాజిక శ్రేయస్సు హక్కు ❖ దేశవాళీ పెద్దలు, స్త్రీలు, పిల్లలు, యువత, వికలాంగుల వివక్షను వ్యతిరేకించు హక్కు ❖ అభివృద్ధికై ప్రాధాన్యతలు మరియు వ్యూహాలను నిర్ణయించే హక్కు ❖ ఆరోగ్య హక్కు
భూమి మరియు మూల వనరులు	
ఆర్టికల్స్ 25-32	❖ భూమి మరియు పురాతన వనరులపై ఆధ్యాత్మిక సంబంధ హక్కు ❖ సాంప్రదాయ భూమి మరియు వనరుల యాజమాన్యం ఉపయోగం మరియు అభివృద్ధి హక్కులు ❖ భూమి మరియు వనరులపై దేశవాళీ చట్టాలు మరియు సాంప్రదాయాల హక్కు ❖ ముందస్తు అనుమతి లేకుండా భూ స్వాధీనాన్ని వ్యతిరేకించు హక్కు మరియు పరిహారం లేదా విముక్తిని పొందు హక్కు ❖ ముందస్తు అనుమతిలేకుండా సాంప్రదాయ భూమిని సైనీకరణం (Militarization) చేయడాన్ని వ్యతిరేకించు హక్కు ❖ సాంస్కృతిక మరియు మేధోసంపత్తి హక్కు ❖ భూమి మరియు వనరుల అభివృద్ధిపై నిర్ణయం తీసుకునే హక్కు
స్వపరిపాలన మరియు దేశవాళీ చట్టాలు (Self-Government and Indigenous Laws)	
ఆర్టికల్స్ 33-37	❖ గుర్తింపు, సభ్యత్వం మరియు పౌరసత్వ హక్కు ❖ వ్యక్తిగత సంస్థాగత నిర్మాణాల హక్కు, ఆచారాల హక్కు ❖ వ్యక్తిగత బాధ్యతల హక్కు ❖ పరిచయాలు, సంబంధాలు మరియు సహకార నిర్వహణ హక్కు ❖ ఒడంబడికలు మరియు ఒప్పందాలను గుర్తించు, పాటించు మరియు అమలు చేసే హక్కు

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 303 01-02-2023 10:13:16

అమలు (Implementation)	
ఆర్టికల్స్ 38-42	❖ ప్రకటనల లక్ష్యాలను సాధించుటకు ప్రభుత్వాలు చర్యలు తీసుకునే ముందు సంప్రదించు హక్కు. ❖ ప్రకటనల్లో ఇవ్వబడిన హక్కులను అనుభవించడానికి ప్రభుత్వాల నుండి ఆర్థిక మరియు సాంకేతిక సహాయాన్ని పొందే హక్కు. ❖ ప్రభుత్వం మరియు ఇతర పార్టీలతో సమస్యలు మరియు వివాదాలు తలెత్తినప్పుడు న్యాయమైన మరియు నిజాయితీతో కూడిన విచారణను కోరు హక్కు. ❖ ప్రకటనల అమలు కోసం UN వ్యవస్థ మరియు అంతర ప్రభుత్వ వ్యవస్థలు బాధ్యత వహించుట. ❖ ప్రకటన (Declaration) నిబంధనలన్నింటిని అమలు చేయడానికి ఐ.రా.స మరియు దేశవాళీ సమస్యల కోసం శాశ్వత సంస్థలతో సహా బాధ్యత వహించుట.
హామీ యొక్క స్వభావము (Nature of Guarantee)	
ఆర్టికల్స్ 43-44	❖ హామీ ఇవ్వబడిన హక్కులు దేశవాళీ ప్రజలు గౌరవంగా మరియు శ్రేయస్సుతో సహజీవనం చేయడానికి కనీస అవసరాలుగా భావించబడుతున్నది. ❖ దేశవాళీ పురుషులు మరియు స్త్రీలకు అన్ని హక్కులు సమానమే అని హామీ ఇవ్వబడింది.

12.5 సమకాలీన అభివృద్ధి ప్రాజెక్టులు మరియు అభివృద్ధి హక్కు యొక్క ఆవశ్యకత (Contemporary Development Projects and Necessity of Right to Development)

ప్రస్తుతం నెలకొన్న ప్రపంచవ్యాప్త సవాళ్ళు గురించి పైన వివరించినట్లుగా వర్తకం, పెట్టుబడి నిధి (finance) సహాయం, అప్పు (debt), ఆవిష్కరణ (innovation) మరియు ప్రపంచ పాలన ఇవన్నీ అభివృద్ధి హక్కును సాధించుటలో సవాళ్ళను కలిగి ఉన్నవి. ఈ విధంగా కష్టమైన మరియు విభిన్న సమస్యల భయం నుండి మరియు ప్రతి ఒక్కరి ఇష్టాయిష్టాల నుండి స్వేచ్ఛ మరియు రక్షణను ఇచ్చే ఉన్నత లక్ష్యాలను కలిగిన సమగ్ర, సమైక్య విధానాలతో వ్యవహరించాలి. అభివృద్ధి యొక్క ఈ ఉన్నత లక్ష్యం విభిన్న మరియు అభివృద్ధి చెందుతున్న విధాన రకాలలో విస్తృతంగా ప్రతిబింబిస్తుంది.

ఉదాహరణకు మర్రకేష్ ఒప్పందము ఏర్పరిచిన ప్రపంచ వర్తక ఒప్పందం (World Trade Organisation) ఇలా పేర్కొంది. "వర్తకం మరియు ఆర్థిక సహకార ప్రయత్నాలు సుస్థిర అభివృద్ధి లక్ష్యానికి అనుగుణంగా ప్రపంచ వనరులను అత్యంత సమర్థవంతంగా ఉపయోగించడాన్ని అనుమతించడంతో పాటు ప్రజల జీవనోపాధిని పెంపొందించే లక్ష్యంలో పూర్తి ఉపాధిని పొందేలా చేయాలి". అదేవిధంగా ఐక్యరాజ్యసమితి సాధారణ సభ దాని అభివృద్ధి హక్కుల వార్షిక తీర్మానంలో మానవ హక్కులను ధ్రువీకరించడంతోపాటు బహుళపక్ష వాణిజ్య చర్చల యొక్క మార్గదర్శకాల అనుగుణంగా మానవ హక్కులు మరియు మానవ అభివృద్ధిని నిర్ధారించాలని, అంతర్జాతీయ వర్తక సంస్థల అభివృద్ధిని లక్ష్యంగా కలిగిన ప్రపంచ వాటాదారులను బలోపేతం చేయాలని పట్టుబట్టారు. అంతేకాక తమ సభ్యదేశాలకు అభివృద్ధి హక్కును నిర్ధారించే దశలో తమ భాగస్వామ్యాన్ని పెంపొందించే రీతిలో ప్రపంచ వర్తక సంస్థ, బహుళజాతి అభివృద్ధి బ్యాంకులు, ప్రపంచ వర్తక పెట్టుబడి మరియు నిధి మొదలగు సంస్థల కోసం ఒక కార్యాచరణ ప్రణాళిక (Frame Work) నిర్వచనాన్ని ఈ తీర్మానం నిర్దేశిస్తున్నది.

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 304 01-02-2023 10:13:16



వాణిజ్య చర్చలు విస్తృతంగా జరుగుతున్న ఈ నేపథ్యంలో వాణిజ్య మరియు పెట్టుబడి ఒప్పందాల వల్ల మానవ హక్కులు ప్రభావితమవుతాయి. అవగాహన పెరిగేకొద్దీ ప్రభుత్వాలు క్రొత్త వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలపై సంతకం చేయునపుడు తమ మానవహక్కుల కట్టుబాట్లను నెరవేర్చు దశలో వాటి అభివృద్ధి హక్కులను చేర్చు ప్రయత్నాలు చేయాలి. అదేవిధంగా ఈ ప్రకటనలో నిర్వహించిన బాధ్యతలు దేశీయ వనరులను సమీకరించడంలో కూడా బలహీనంగా గల దేశాల మధ్య అధికంగా అవసరమయ్యే సమూహాలు, ప్రజలు మరియు దేశాలను లక్ష్యంగా చేసుకొని, అవసరమైన అధికారిక సహాయాలు మరియు ఆర్థిక సహాయంతో పాటు అంతర్జాతీయ సహాయాలు అవసరమయ్యే స్థాయికి పారదర్శకంగా, బాధ్యతాయుతంగా అందించడాన్ని కోరుతున్నది.

12.6 ప్రపంచీకరణ: భావన, కారణాలు మరియు పరిణామాలు (Globalisation: Concept, Causes and Consequences)

అర్థం (Meaning)

ప్రపంచీకరణ (Globalisation) ఒక సమగ్ర ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దారితీసే దేశాల మధ్య గల పరస్పర నిర్మాణాన్ని ప్రతిపాదిస్తుంది. ఈ పరస్పర చర్య అనేక రకాల వ్యక్తీకరణలపై పనిచేయును. సమాజం నుండి రాజకీయాల వరకు సంస్కృతి నుండి ఆర్థిక వ్యవస్థ వరకు ప్రసార వ్యవస్థలను మెరుగుపరిచే సాంకేతికతలు మౌలిక సదుపాయాలు మరియు రవాణా వంటి పలు రూపాలలో వ్యక్తమవుతాయి. ఒక సమగ్ర ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సృష్టించడంలో అంతర్జాతీయ వాణిజ్యం మరియు సరిహద్దు పెట్టుబడులు కీలకమైన కారకాలుగా అంగీకరించబడ్డాయి. దాని స్వాభావిక సంక్లిష్టత కారణంగా సమగ్ర ఆలోచనకు అదనపు అధ్యయనాలు అవసరమవుతున్నాయి. సిద్ధాంతపరంగా ఇది ప్రతికూల పరస్పర చర్య (negative integrity) మరియు సానుకూల పరస్పర చర్య (positive integrity) అను రెండు ఉప అంశాలను కలిగి ఉన్నవి. మొదటిది స్వేచ్ఛా వాణిజ్య విధానం, వాణిజ్య ఆటంకాలు మరియు దిగుమతి పరిమితులను తొలగించమని కోరుతాయి. రెండవది అంతర్జాతీయ ఆర్థిక చట్టాలు మరియు విధానాలను ప్రమాణీకరించడంపై దృష్టి పెడుతుంది.

ప్రపంచీకరణకు అనేక అర్థాలు ఇవ్వబడినప్పటికీ, దాని నిజమైన అర్థం ఏమంటే ఆర్థిక మరియు సామాజిక మార్గాలపై ఒక అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను రూపొందించడం. ప్రపంచీకరణ అను పదం మొట్టమొదట 1930లో విద్యలో మానవ అనుభవాన్ని గూర్చి అవలోకనం చేయు "క్రొత్త విద్య వైపు" (Towards New Education) అనే గ్రంథంలో ప్రచురించబడినది. 1897లో "కార్పొరేట్ జెయింట్స్" (corporate giants) అను మరో పదం చార్లెస్ రస్సెల్ టాజెల్ అనునతడు రచించిన ఆర్థిక సాహిత్యంలో ఉపయోగించబడినది. పెద్ద సంస్థలు మరియు పెద్ద ట్రస్టులను పిలుచుటకు ఈ పదం సృష్టించబడినది. ఈ రెండు పదాలు 1960 నుండి 1980 వరకు ఆర్థిక మరియు సాంఘిక శాస్త్ర రంగాలలోని నిపుణులచే మారి మారి ఉపయోగించబడుతున్నవి.

ప్రపంచ బ్యాంకు ప్రపంచీకరణను "ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలు మరియు సమాజాల మధ్య పెరుగుతున్న సమైక్యత"గా నిర్వచించినది. ప్రపంచీకరణ అనే పదం భావనాత్మక ఛత్రంలో మార్పు చెంది కొత్త ఆలోచనలను వేగవంతం చేసినది. ఇది ప్రపంచ ఆర్థిక కథనంపై కొత్త వివరణలు మరియు ఉపన్యాసాలకు దారితీసింది. ప్రచ్ఛన్న యుద్ధం (Cold War) ముగియడంతో, ఈ భావన దాని ఆర్థిక మరియు సమాచార కోణంలో క్రమంగా పరస్పరం ఆధారపడిన ప్రపంచాన్ని సూచించడానికి దారి తీసింది. ఒక వ్యక్తిగత ప్రపంచ

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 305 01-02-2023 10:13:17

ప్రక్రియ మార్పు యొక్క నమూనాగా వ్యవహరిస్తూ ప్రపంచీకరణ ఇప్పటివరకు అంతర్జాతీయ ఆర్థిక విధానాలను తిరిగి వ్రాసిన ప్రాథమిక రూపాంతరాన్ని విప్పుతున్నది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ప్రకారం "ప్రపంచీకరణ" లేదా ప్రజలు మరియు దేశాల యొక్క పరస్పర అనుసంధానం మరియు పరస్పరంగా ఆధారపడడం, సాధారణంగా పరస్పర సంబంధం ఉన్న అంశాల వల్ల అర్థం చేసుకోబడుతున్నది. వస్తువులు (goods), సేవలు, నిధి, ప్రజలు మరియు ఆలోచనలు అంతర్జాతీయ సరిహద్దులు దాటి స్వేచ్ఛగా వెళ్ళడాన్ని అనుమతించుట; ఈ విధంగా స్వేచ్ఛగా వెళ్లడాన్ని అధికము చేయు విధానాలు మరియు సంస్థాగత మార్పులను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహించుట. ప్రపంచీకరణ వల్ల సానుకూల ప్రభావాలే కాకుండా ప్రతికూల ప్రభావాలు కూడా అభివృద్ధి చెందునని అంగీకరించబడినది." సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ సాంకేతికంగా ప్రపంచీకరణ అనే భావనను నిర్వచించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ఒక సంపూర్ణ విధానాన్ని అందిస్తున్నది.

సిద్ధాంతం మరియు ప్రయోగం వ్యాపారం యొక్క ముఖ్య అంశంగా ప్రపంచీకరణ అనేక మార్గాల మధ్య సంధిని రూపొందిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) 2002లో ప్రపంచీకరణ యొక్క నాలుగు ప్రాథమిక సిద్ధాంతాలను గుర్తించినది. దీని ద్వారా ప్రపంచీకరణ అనే పదానికి గల అస్పష్టతలను చాలావరకు తగ్గించింది. అవి: వాణిజ్యం మరియు లావాదేవీలు; మూలధన కదలికలు మరియు పెట్టుబడి; ప్రజల వలస మరియు ఉద్యమాలు మరియు జ్ఞాన వ్యాప్తి మొదలగునవి.

ప్రపంచీకరణ యొక్క దిశా మార్గాలు (Vectors of Globalisation)

ప్రపంచీకరణ ప్రక్రియ వివిధ స్థాయిల నమూనాల శ్రేణిని (array of patterns) ప్రదర్శిస్తుంది.

ఆర్థిక పరిమాణం (Economic Dimension)

స్వేచ్ఛా వాణిజ్యం ప్రపంచీకరణకు మూలస్తంభం లాంటిది. ఇందులో ఇతర భావనలకు ఎటువంటి స్థానం లేదు. ఇదియే ప్రపంచీకరణ యొక్క అత్యున్నత స్థాయి. ఇటీవలి కాలంలో ఆర్థిక ప్రపంచీకరణ యొక్క ప్రక్రియలలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు (US), జపాన్ మరియు చైనా వంటి అభివృద్ధి చెందిన దేశాల సమూహం ఆధిపత్యం చలాయిస్తున్నదనుట స్పష్టంగా తెలుస్తున్నది. బహుళజాతి సంస్థలైన (MNCs) గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, మెక్ డొనాల్డ్ మొదలగునవి మరియు అంతర్జాతీయ సంస్థలైన అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) మరియు ప్రపంచ బ్యాంకు లాంటివి ప్రపంచ మార్కెట్‌ను నిర్ణయించడంలో ముందంజలో ఉన్నవి. బాటరీ (Bottery) ప్రకారం ఆర్థిక ప్రపంచీకరణ (Economic Globalisation) మూడు వేర్వేరు కారకాల కలయికగా తెలియజేయబడుతున్నది. అవి: 1) సమాచార మరియు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రపంచవ్యాప్తంగా మూలధన కదలికను పెంచుట. 2) ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO), ప్రపంచ బ్యాంకు మరియు అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) లాంటి అధునాతన సంస్థల ప్రాబల్యం. 3) దేశాల మధ్య సంస్థల ప్రభావం అధికమగుట (TNCs).

కృత్యము

ఒక రేఖాచిత్రమును రూపొందించి, ప్రతి ఒక శీర్షికకు రెండు లేక మూడు ఉదాహరణలు జతచేసి చిత్రమును పూర్తిచేయుము.



12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 306 01-02-2023 10:13:17

సాంస్కృతిక పరిమాణం (Cultural Dimension)

సంస్కృతులు మరియు ఆలోచనలను ప్రపంచవ్యాప్తంగా ప్రసారం చేయుటకు ప్రపంచీకరణ ఒక ప్రతినిధిగా వ్యవహరిస్తున్నది. ప్రపంచీకరణకు "ఆధునికత" (modernity) అనే పదం పర్యాయపదంగా అధికంగా వాడబడుతున్నది. చాలావరకు ఈ ప్రక్రియ యొక్క నమూనాలు అభ్యాసాల యొక్క "సజాతీయ" ప్రమాణాలు మరియు ఒకే నాగరిక ప్రపంచాన్ని సృష్టించడం, ఆలోచనలు మరియు విలువలను ప్రోత్సహించడం వైపు దృష్టి సాధించాయి. ప్రపంచ వాణిజ్య ప్రారంభము నుండే దీని జాడలను చూడవచ్చును. ప్రతి వినియోగ వస్తువు ఒకరి సంస్కృతిని వ్యక్తపరుస్తుంది. ఉదాహరణకు పాశ్చాత్య బహుళజాతి వస్త్ర పరిశ్రమలు మార్కెట్లోకి ప్రవేశించిన తర్వాత, భారతీయ వస్త్ర పరిశ్రమ "డెనిమ్" ను స్వీకరించింది. పైగా ప్రసారసాధనాల అభివృద్ధికి కృతజ్ఞత చెప్పాలి. ముఖ్యంగా ఫేస్‌బుక్, ట్విట్టర్ లాంటి సామాజిక మాధ్యమాలు వివిధ ప్రాంతాలు మరియు సంస్కృతులకు చెందిన వ్యక్తులను ఏకం చేయడం వల్ల ఈ మార్పిడి సులభతరం అవుతున్నది. ఈ విధంగా భౌతికంగా జరిగిన పరస్పర చర్యలు మార్పు చెంది, ప్రస్తుతం క్రొత్త కృత్రిమ మరియు విర్చువల్ (virtual) పరస్పర చర్యలు జరుగుతున్నాయి. ఇది ప్రపంచ ఉప సంస్కృతుల యొక్క కొత్త క్రమాన్ని మార్చి అమర్చుటకు చాలా సహాయపడుతుంది. ఈ కోణంలో కొందరు విమర్శకులు వాదించినట్లు ప్రపంచీకరణ అనునది అమెరికాకరణం లేదా పాశ్చాత్యీకరణ అని అర్థం చేసుకొనుటకు వీలుకాదు. సాంస్కృతిక పరంగా ఇది పరస్పరం ఇచ్చి పుచ్చుకోవడానికై ఒక చట్రాన్ని సూచిస్తున్నది. అందువల్ల పాశ్చాత్య తరహా సమాజాలు పశ్చిమ సాంస్కృతిక అంశాలను ఎలా స్వీకరిస్తాయనే దాని గూర్చి మాత్రమే కాక, పాశ్చాత్య వ్యవస్థ విదేశీ విలువలను ఎలా గ్రహిస్తాయి అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

రాజకీయ పరిమాణం (Political Dimension)

1945లో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసినప్పటి నుండి పౌర సంక్షేమాలపై ప్రభుత్వ నియంత్రణ క్రమంగా క్షీణించుటకు ప్రారంభమయ్యెను. అప్పటినుండి ప్రభుత్వేతర సంస్థలు (NGOs) మరియు అతి జాతీయ సంస్థలు (supranational) మానవ వ్యవహారాలలో భాగస్వామ్యం కావడం అధికమయ్యెను. ఈ కాలంలోనే ఐ.రా.స మరియు ఐరోపా యూనియన్ వంటి బహుళ పక్ష సంస్థల సభ్యత్వం పెరగడం ప్రారంభమయ్యెను. సోవియట్ యూనియన్ వంటి దేశాలలో కమ్యూనిజం క్షీణించడం మరియు ప్రాంతీయ సంస్థల పెరుగుదల ప్రారంభమయ్యెను. సిద్ధాంతపరంగా, జాతీయ భావాలకు ప్రతిస్పందనగా అంతర్జాతీయ సంస్కృతిని అందిస్తున్నది. ఒకే ప్రపంచ ప్రభుత్వం సాధ్యం కానప్పటికీ, వాస్తవానికి దేశాల మధ్య సహకారాన్ని గణనీయంగా పంచడం సాధ్యమవుతుంది. ప్రభుత్వేతర సంస్థల పాత్ర పెరుగుతుండటంతో, ఆర్థిక కార్యకలాపాలపై నియంత్రణ లేకపోవడంతో ప్రభుత్వ సంస్థలు తమ సార్వభౌమత్వాన్ని కోల్పోతాయని విమర్శకులు తెలియజేస్తున్నారు

ప్రపంచీకరణ యొక్క లాభాలు (Merits of Globalisation)

అ) ప్రపంచ దేశాలు ఆర్థిక, సామాజిక, రాజకీయ మరియు సాంస్కృతికంగా పరస్పరం సహకరించుకునే స్థాయి ఏర్పడుతుంది.

ఆ) స్వేచ్ఛా వాణిజ్యం వల్ల ఉపాధి అధికమగును. పోటీ పెరుగుతుంది. కార్మిక ఉద్యమం, ఆర్థిక శ్రేయస్సు, ఆర్థిక కార్యకలాపాలలో ప్రభుత్వ జోక్యం తగ్గుముఖం పడుతుంది.

ఇ) సాంకేతిక పరిజ్ఞానం మరియు విదేశీ మూలధన చొరబాటు వల్ల పేద దేశాలలో ఆర్థిక సమతుల్యత ఏర్పడుతుంది.

ఈ) ఇది పేదరికాన్ని నిర్మూలించడానికి మరియు ఆర్థిక శ్రేయస్సు పెంచడానికి సహాయపడుతుంది.

ఉ) దేశాల మధ్య సంస్కృతుల మార్పిడిని మరియు విశ్వజనీన సంస్కృతిని ప్రోత్సహిస్తుంది.

ప్రపంచీకరణ యొక్క లోపాలు (Demerits of Globalisation)

అ) "ధనికులు మరింత ధనికులుగాను మరియు పేదలు మరింత పేదలుగా మారుతారు"

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 307 01-02-2023 10:13:17

అనే ముఖ్యమైన ఆరోపణను ప్రపంచీకరణకు వ్యతిరేకంగా లేవనెత్తారు.

ఆ) మేథో సంపత్తి దొంగతనం జరిగే ప్రమాదం అధికమగుట.

ఇ) వనరుల అసమాన పంపిణీ.

ఈ) కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రభుత్వాలు లోబడి ఉంటాయి.

"మొదటి స్థానం కొరకైన పోటీ: ప్రపంచీకరణ యొక్క యదార్థ కథ" (The Race to the Top: The Real Story of Globalisation) అనే గ్రంథంలో ప్రపంచీకరణ అనునది ప్రపంచం కుదించుకుపోవడం, దూరాలను తగ్గించడం అనే ఒక స్థితిని సృష్టిస్తుంది. ప్రయోజనాల రీత్యా మాత్రమే ప్రపంచంలో ఒక మూలలో ఉన్న వ్యక్తి మరో మూలలో ఉన్న వ్యక్తితో సంప్రదించడాన్ని అనుమతించును" అని థామస్ లార్సన్ వాదించెను.

"'1960 నుండి 1998 వరకు ప్రపంచ వాణిజ్య పెట్టుబడులు వేగంగా వృద్ధి చెందుతున్న కాలంలో అంతర్జాతీయంగా మరియు దేశీయంగా అసమానతలు మరింత దిగజారినవి. ప్రపంచ జనాభాలో 20 శాతమున్న ధనవంతులు ప్రపంచ వనరులలో 86 శాతంను వినియోగిస్తున్నారు. కానీ, 80 శాతం పేదలు కేవలం 14 శాతం వనరులను మాత్రమే వినియోగిస్తున్నారు" అని UNDP నివేదిక పేర్కొన్నది.

12.7 భారతదేశం మరియు ప్రపంచీకరణ (India and Globalisation)

భారతదేశానికి సంబంధించినంత వరకు ప్రపంచీకరణ అనునది భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో సమైక్య పరచుట. కనుక భారతదేశం యొక్క అనేక ఆర్థిక కార్యకలాపాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు (FDI) అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించే దిశలో భారతదేశ ఆర్థిక వ్యవస్థను తెరవవలసిన అవసరం ఉన్నదనే అభిప్రాయాన్ని దృఢపరుస్తుంది. అందువల్ల దేశీయ మార్కెట్‌లోకి బహుళజాతి సంస్థల ప్రవేశానికి ఉన్న ఆంక్షలు అడ్డంకులను తొలగించాలని పిలుపునిచ్చెను.

కృత్యము

భారతదేశంలో ప్రముఖ స్థానంలో గల 10 బహుళ జాతీయ సంస్థలను (MNCs) జాబితాపరచుము

ఆర్థిక దిశలో భారతదేశం యొక్క ప్రస్తుత పెరుగుదల, 1991లో ఆర్థిక సంక్షోభం తర్వాత, భారీ స్థాయిలో ఆర్థిక సంస్కరణలను చేపట్టుటకు తీసుకురాబడిన నూతన ఆర్థిక విధానం (New Economic Policy - NEP) యొక్క పరిణామంగా సంభవించినది. ఇది సోషలిస్ట్ నమూనా నుండి భారత ఆర్థిక వ్యవస్థకు విముక్తి కలిగించి, భారత ఆర్థిక వ్యవస్థ పునాదులను మార్చి వేసినది. ఇది పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో సహాయపడింది. విదేశీ మూలధనానికి స్థానం కల్పించి, ఎగుమతి వాతావరణానికి మద్దతునిచ్చే విధానాలను కలిగిన ఒక దేశంలో ఆదాయవ్యయ సమత్వం (Balance of Payments) నూతన ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తాయి. సంవత్సరానికి ద్రవ్యోల్బణం 17 శాతానికి పెరిగినప్పుడు మరియు కరెన్సీ నిల్వలు ఒక బిలియన్‌కు చేరుకున్నప్పుడు సంక్షోభం ఏర్పడును. అంతేకాక ద్రవ్య లోటు పెరిగి, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది.

జూలై 1991 నుండి అనుసరించబడిన నూతన ఆర్థిక విధానం (NEP) సరళీకరణ, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ (LPG) గా ప్రసిద్ధి చెందినది. జాతీయ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెంది, ప్రపంచ పోటీకి అనుగుణంగా మారడం వల్ల ఆ విధంగా ప్రసిద్ధి చెందినది. దీనివల్ల ఏర్పడు అపారమైన మార్పులకు పారిశ్రామిక రంగం, వాణిజ్యం మరియు నిధులు కూడా లోబడి ఉంటాయి. స్వదేశం మరియు ప్రపంచంలో ఏర్పడు ఆర్థిక నిర్బంధాల కారణంగా ప్రపంచ మార్కెట్ వేగానికి సమానంగా మార్పులను తీసుకురావడం అవసరం అవుతున్నది. 1990లో LPG లో భాగంగా తీసుకొన్న అతి ముఖ్యమైన చర్యలను క్రింది విధంగా సంగ్రహించవచ్చును.

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 308 01-02-2023 10:13:17

ప్రభుత్వ రంగానికి కేటాయించిన 3 పరిశ్రమలు

1. ఆయుధాలు, ప్రేలుడు పదార్థాలు, సైనిక సామాగ్రి, సైనిక విమానం మరియు యుద్ధ నౌకలు
2. అణు శక్తి
3. రైలు రవాణా

అ) విలువ తగ్గింపు (Devaluation): 18 – 19 అనే స్థాయికి విదేశీ మారక మార్కెట్లో ప్రధాన కరెన్సీలకు వ్యతిరేకంగా జాతీయ కరెన్సీని తగ్గించడం ప్రపంచీకరణ దిశగా చేపట్టిన ముఖ్యమైన ప్రయత్నం. ఆదాయ వ్యయ సమత్వ (Balance of Payments) సంక్షోభం నుండి బయటపడటానికి ఇది సహాయ పడింది.

ఆ) పెట్టుబడుల ఉపసంహరణ (Disinvestment): ప్రైవేటీకరణను ప్రోత్సహించుటకు ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను (shares) ప్రభుత్వం ప్రైవేటు రంగాలకు అమ్మడం ప్రారంభమయ్యెను.

ఇ) లైసెన్స్ పరిమితులు తొలగింపు (Elimination of License Raj): స్వేచ్ఛా మార్కెట్ (liberal market) ను ప్రోత్సహించడానికి, పరిశ్రమలు ప్రారంభించుటకు విధించబడిన అనేక లైసెన్స్ పద్ధతులు తొలగించబడ్డాయి. దీని ద్వారా అనేక పరిశ్రమలు ప్రభుత్వ కట్టుబాట్ల నుండి మినహాయించబడినవి.

ఈ) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (Foreign Direct Investment (FDI)): విదేశ కంపెనీలు భారతదేశ మార్కెట్లలో ప్రత్యక్షంగా పెట్టుబడులు పెట్టడాన్ని ప్రోత్సహించుటకు విదేశీ పెట్టుబడులు స్వేచ్ఛగా (సులభంగా) అనుమతించబడినవి. 2018లో సింగల్ – బ్రాండ్ రిటైల్ మరియు నిర్మాణ రంగాలలో భారత ప్రభుత్వం 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించినది.

ఉ) గుత్తాధిపత్య వాణిజ్య నిషేధ చట్టం రద్దు (Abolition of MRTP Act): భారతదేశంలో అక్రమమైన వాణిజ్య పద్ధతులను మరియు పరిశ్రమల గుత్తాధిపత్యాన్ని నివారించడానికి గుత్తాధిపత్య వాణిజ్య నిషేధ చట్టం, 1969 (MRTP) ప్రవేశ పెట్టబడినది. సరళీకరణను ప్రోత్సహించుటకు భారత ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసినది. దీనికి బదులుగా అంటే గుత్తాధిపత్య వ్యతిరేక చర్యలకు బదులుగా పోటీని ప్రోత్సహించడానికి పోటీ చట్టం (Competition Act) 2002లో ప్రవేశ పెట్టబడింది.

తప్పనిసరిగా లైసెన్సింగ్ అవసరమయ్యే పరిశ్రమల జాబితా క్రింద ఇవ్వబడినది.

- మద్యపాన పరిశ్రమలు
- పొగాకు పదార్థాలు మరియు వాటి సంబంధిత తయారీలు
- అంతరిక్ష ఎలక్ట్రానిక్ మరియు రక్షణ పరికరాలు: అన్ని రకాలు
- ప్రేలుడు పదార్థాలు, ప్రేలుడు ఫ్యూజ్‌లు, భద్రతా ఫ్యూజ్‌లు, గన్ పౌడర్, నైట్రో సెల్యులోస్ మరియు అగ్గిపెట్టెలు.
- అపాయకరమైన రసాయనాలు
- ఔషధాలు (Drugs) మరియు ఔషధ పదార్థములు

కృత్యము

1. ప్రపంచీకరణ యొక్క ప్రస్తుత స్థితి, ప్రపంచ ఆందోళనలు, భారతదేశానికి సంబంధించి ప్రపంచీకరణ మొదలైన అంశాల గురించి చర్చించాలని విద్యార్థులను అభ్యర్థించవచ్చును.
2. ప్రపంచీకరణకు సంబంధించి ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు అర్థం చేసుకోవాలని అభ్యర్థించుట.
3. ప్రపంచ వాణిజ్య యుద్ధం (WTW) జరుగు ఈ సమయంలో ప్రపంచ వాణిజ్య దృశ్యాల గురించి విశ్లేషించవచ్చును.

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 309 01-02-2023 10:13:17

పదకోశము



- **తగ్గింపు (Abatement):** కాలుష్య పరిమాణమును తగ్గించుట లేక తొలగించుట.
- **గాలి నాణ్యత (Air Quality):** గాలిలో గల కాలుష్య కారకములను కొలుచు ప్రమాణము.
- **జీవ వైవిధ్యం (Biodiversity):** ఈ భూమిపై నివసించు అన్ని జీవజాతులు ఏ విధంగా తమ ఆవాసాలతో మరియు పర్యావరణంతో ప్రతిస్పందించునో అనుటను సూచించును. జీవవైవిధ్యం అనునది నేల మరియు నీటిలో నివసించే మొక్కలు, జంతువులు, సూక్ష్మజీవులన్నింటిని సూచించును.
- **జీవపదార్థం (Biomass):** ఒక నిర్దిష్ట ప్రాంతంలో గల సకల జీవరాశులు జీవపదార్థం అని పిలువబడుచున్నది. మొక్కలను సూచించుటకు కూడా ఈ పదం కొన్నిసార్లు ఉపయోగించబడుతున్నది.
- **కార్బన్ క్రెడిట్ (Carbon Credit):** హరితగృహ వాయువుల ఉద్గారమును తగ్గించు ప్రక్రియలో ఉపయోగించబడు కార్బన్ డై ఆక్సైడు యొక్క కొలమానము.
- **జీవావరణ వ్యవస్థ (Ecosystem):** జీవ సమాజం మరియు దాని చుట్టు యుండెడి పర్యావరణంలో గల నిర్జీవ పదార్థములు మధ్యలో జరుగు పరస్పర చర్యలను సూచించును.
- **పర్యావరణం (Environment):** ఒక జీవి యొక్క జీవనం, అభివృద్ధి మరియు మనుగడను ప్రభావితం చేయు బాహ్య పరిస్థితుల మొత్తం.
- **పర్యావరణ ప్రభావ ప్రకటన (Environmental Impact Statement):** నూతన రహదారి ప్రణాళికలు లేక నీటి శుద్ధీకరణ నిలయములు లేక పర్యావరణమును బాధించు పథకమును గూర్చి ఇవ్వబడు నివేదిక.
- **హరిత గృహ ప్రభావము (Greenhouse Effect):** కార్బన్ డై ఆక్సైడ్ లేక ఇతర వాయు ఉద్గారముల వలన, భూమి యొక్క వాయు మండలములో ఏర్పడు ఉష్ణమును హరితగృహ ప్రభావము అందురు. ఇందువలన సూర్యుని నుండి వెలువడు కాంతి భూమిని అధికముగా తాకి, ఉష్ణ సమతుల్యతను ప్రభావితం చేయునని శాస్త్రజ్ఞులు అభిప్రాయ పడుచున్నారు.
- **రేడియో ధార్మికత (Radioactive):** ఒక పదార్థం వికిరణములను ఉద్గారం చేస్తే దానిని రేడియోధార్మికత అని అందురు.
- **అటవీకరణ (Reforestation):** అడవిలోని నరికి వేయబడిన వృక్షముల స్థానంలో మరల మొక్కలను పెంచు ప్రక్రియ.
- **స్థిరమైన అభివృద్ధి (Sustainable Development):** భవిష్యత్ తరాల ఉపయోగమునకుగాను వనరులను ప్రస్తుత తరము సమర్థవంతముగా వాడి అభివృద్ధిని సాధించుట.
- **ఉష్ణ కాలుష్యం (Thermal Pollution):** పారిశ్రామిక కార్యకలాపముల ద్వారా వెలువడు వేడి నీటి వలన జల జీవరాసులకు ప్రభావం ఏర్పడినచో దానిని ఉష్ణ కాలుష్యం అంటారు.
- **శూన్య ఉద్గారాలు (Zero Emissions):** ఒక ఇంజన్, మోటార్ లేక ఇతర శక్తి వనరులను ఉపయోగించునపుడు వెలువడు రసాయనములు, ఆ ప్రాంతంలో నివసించు జీవరాశులను బాధించనిచో, వాటిని "శూన్య ఉద్గారాలు" అని అందురు.

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 310 01-02-2023 10:13:17

I. సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. ప్రపంచ వారసత్వ సభ సచివాలయం ఎక్కడ కలదు?
   (అ) న్యూఢిల్లీ (ఆ) పారిస్
   (ఇ) బెర్లిన్ (ఈ) వాషింగ్టన్

2. మానవ పర్యావరణం (1972) పై ఐ.రా.స సమావేశం ఎక్కడ జరిగినది?
   (అ) పారిస్ (ఆ) ఏథెన్స్
   (ఇ) స్టాక్ హోం (ఈ) మాస్కో

3. ప్రపంచ పర్యావరణ అభివృద్ధి కమిషన్ (WCED) 1987 యొక్క చైర్మన్ ఎవరు?
   (అ) గ్రో హార్లెం బ్రుండిట్ లాండ్ (ఆ) బాన్ కీ మూన్
   (ఇ) శశి థరూర్ (ఈ) వందనా శివ

4. ప్రపంచ దేశవాళీ ప్రజల అంతర్జాతీయ దినము _____ న కొనియాడతారు.
   (అ) ఆగస్టు 15 (ఆ) ఆగస్టు 9
   (ఇ) ఆగస్టు 26 (ఈ) ఆగస్టు 6

5. ప్రపంచంలో మొట్టమొదటగా సౌరశక్తితో నడిపించబడిన విమానాశ్రయం _____
   (అ) కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం
   (ఆ) చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయం
   (ఇ) ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
   (ఈ) ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయం

6. "భవిష్యత్తు మా కోరిక" (The Future We Want) అనే అంశం దేనిని సూచిస్తుంది?
   (అ) రియో+18 (ఆ) రియో +19
   (ఇ) రియో +20 (ఈ) రియో +21

7. మాంట్రియల్ ఒప్పందం దేని గురించి రూపొందినది?
   (అ) ఓజోన్ పొర (ఆ) మహాసముద్ర స్వచ్ఛత
   (ఇ) అడవులు (ఈ) ఎడారులు

8. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ _____ సంవత్సరమున స్థాపించబడినది.
   (అ) 2009 (ఆ) 2010
   (ఇ) 2014 (ఈ) 2019

9. జరవా గిరిజనులు ఎక్కడ నివసిస్తారు?
   (అ) అస్సాం (ఆ) లక్షదీవులు
   (ఇ) శ్రీలంక (ఈ) అండమాన్ దీవులు

10. ప్రపంచ చిత్తడి నేలల దినాన్ని _____ న కొనియాడతారు.
   (అ) ఫిబ్రవరి 2 (ఆ) మార్చి 3
   (ఇ) ఏప్రిల్ 2 (ఈ) జనవరి 2

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 311 01-02-2023 10:13:17

II. క్రింది ప్రశ్నలకు అతి లఘు సమాధానాలిమ్ము.

1. స్వదేశీయత అంటే ఏమి?
2. ప్రపంచీకరణ అంటే ఏమి?
3. క్యోటో ఒప్పంద నియమాలు ఏవి?
4. పర్యావరణీకరణమును నిర్వచింపుము.
5. పర్యావరణ చట్టం అనగా ఏమి?
6. పర్యావరణ క్రియాశీలతను నిర్వచింపుము.

III. క్రింది ప్రశ్నలకు లఘు సమాధానాలిమ్ము.

1. భారతదేశంలో సరళీకరణ, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ (LPG) ప్రారంభానికి దారితీసిన అంశాలను క్లుప్తంగా చర్చించుము.
2. భారతదేశంలో నివసించు గిరిజనుల (Scheduled Tribes) గూర్చి వివరింపుము.
3. భారతదేశములో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI) ప్రాముఖ్యతను గూర్చి సంక్షిప్తంగా చర్చించుము.
4. రామ్సర్ సమావేశం గూర్చి వ్రాయండి.
5. పారిస్ ఒప్పందము (2016) గూర్చి వివరించండి.

IV. క్రింది ప్రశ్నలకు వివరంగా సమాధానాలిమ్ము.

1. భారతదేశంలో పర్యావరణ ఉద్యమాల పరిణామం గురించి వివరించుము.
2. దేశవాళీ సముదాయాలు ఎదుర్కొంటున్న సవాళ్ళను గూర్చి పరిశీలించుము.
3. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ యొక్క వ్యవస్థాపన, అధికారాలు మరియు విధులను గూర్చి వివరింపుము..

పరిశీలనా గ్రంథాలు

- Michael Faure. Multilateral Environment Treaties, Elgar Encyclopedia of Environmental Laws, Edward Elgar Publishing, 2017.
- R. N. Pati and Jagannath Dash. Tribal and Indigenous People of India: Problems and Prospects, APH Publishing Corporation, 2002.
- Harihar Bhattacharyya and Lion König. Globalisation and Governance in India: New Challenges to Society and Institutions, Routledge Publications, 2015.
- D. D. Mishra, Fundamental Concepts in Environmental Studies, S. Chand & Company, 2010.
- Mahesh Rangarajan. Environmental Issues in India: A Reader, Pearson Education India, 2006.

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 312 01-02-2023 10:13:18

అంతర్జాల సంధానాలు

- Department of Economic and Social Affairs, UN. https://www.un.org/development/desa/indigenouspeoples/about-us.html
- Department of Environment, Government of Tamil Nadu. http://www.environment.tn.gov.in/
- Environment, UN Digital Library. https://research.un.org/en/docs/environment/treaties
- International Monetary Fund. https://www.imf.org/
- Ministry of Commerce and Industry. https://commerce.gov.in/
- Ministry of Environment, Forest and Climate Change, Government of India. http://www.moef.nic.in/index.php

అంతర్జాల కృత్యము

ప్రపంచ రక్షణ

క్రింది కృత్యము ద్వారా ప్రపంచ రక్షణ గురించి మీరు మరింత నేర్చుకోగలరు.



విధానము:

సోపానము - 1 బ్రౌజర్‌ను తెరచి https://play.google.com/store/apps/details?id=com. ను టైపు చేయుము లేదా QR కోడ్‌ను స్కాన్ చేయుము.

సోపానము - 2 ఆటను మొదలు పెట్టుటకు “continue” బటన్‌ను క్లిక్ చేయుము.

సోపానము - 3 ఇవ్వబడిన సూచనలను అనుసరించుము.

URL:

https://play.google.com/store/apps/details?id=com.zudigital.worldrescue

*చిత్రములు సూచనకు మాత్రమే.

12th_Political_Science_Telugu_Medium_Unit_12.indd 313 01-02-2023 10:13:18

అనుబంధం

I. భారతదేశ రాజ్యాంగ చట్ట సవరణలు (1 నుండి 103 చట్టములు వరకు)

సవరణ చట్టము	సంవత్సరం	ఉద్దేశములు
1వ సవరణ చట్టము	1951	భూసంస్కరణలు పరిరక్షించుటకై తొమ్మిదవ షెడ్యూలు చేర్చబడెను. బహిర్గతంగా మాట్లాడు స్వాతంత్ర్యం క్రమశిక్షణ పాశ్చాత్యదేశములుతో స్నేహబాంధవ్యాలు మరియు నేరమునకై పురికొల్పుట మొదలైన వాటిపై మూడు షరతులు విధించబడెను. సామాజిక మరియు ఆర్థిక రీతిగా వెనుకబడిన వారి పురోగమనమునకై ప్రత్యేక ఏర్పాట్లు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వమునకు అధికారము ఒసగుట.
2వ సవరణ చట్టము	1952	ఒక సభ్యుడిని 7,50,000 మించి అధికమైన వారికి ప్రాతినిధ్యం వహించునట్లు చేయవచ్చునని లోక్‌సభలో ప్రాతినిధ్యం కొలత చక్కబరచబడెను.
3వ సవరణ చట్టము	1954	ప్రజా సంక్షేమ ఉద్దేశమై ఆహారధాన్యములు, పశువుల మేత, పత్తి విత్తనములు మరియు జనపనార ముడిసరుకుల ఉత్పత్తి మరియు వితరణ చేయుటను నియమబద్ధ పరుచుటకు పార్లమెంటుకు అధికారం ఒసగబడెను.
4వ సవరణ చట్టము	1955	న్యాయస్థానముల జోక్యం లేకుండా బలవంతముగా ఆక్రమించుకొను వ్యక్తిగత ఆస్తులకు ఇవ్వబడు నష్టపరిహారపు ఎల్లను నియమించుట.
5వ సవరణ చట్టము	1955	రాష్ట్ర శాసనసభలకు కాల పరిమితిని నిర్ణయం చేయుటకు రాష్ట్రపతికి అధికారం నొసంగబడెను. లోక్‌సభ మరియు రాష్ట్ర శాసన సభల్లో SC మరియు ST కులాలకు, ఆంగ్లో ఇండియన్లకు ప్రత్యేక కేటాయింపులను (రిజర్వేషన్లు) 10 సంవత్సరముల వరకు అనగా 1970 వరుకు విస్తరించుట.
6వ సవరణ చట్టము	1956	వార్తా పత్రికలు మినహా కొనుగోలు మరియు అమ్మకం చేయు వస్తువులపై రాష్ట్రముల మధ్య జరుగు వాణిజ్యమునకు విధించు శిస్తు.
7వ సవరణ చట్టము	1956	రాష్ట్రముల పునఃనిర్మాణం

12th_Political Science_Annexure_Telugu Medium.indd 314 06-05-2022 12:33:19

8వ సవరణ చట్టము	1959	SC మరియు ST కులాలకు రిజర్వేషన్లు విస్తరించుట
9వ సవరణ చట్టము	1960	ఇది 1958 ఇండియా పాకిస్తాన్ ఒప్పందం ప్రకారం, పశ్చిమ బెంగాల్ నుండు నెలకొనియుండు భారత యూనియన్ ఎల్లలకు లోపల ఉన్నటువంటి బెరుబారి ప్రాంతమును పాకిస్తాన్‌కు వదిలివేయుటకు ఏర్పరచబడినది.
10వ సవరణ చట్టము	1961	భారత యూనియన్‌లో దాద్రా మరియు నాగర్‌హైవేలీ విలీనం చేయబడెను.
11వ సవరణ చట్టము	1961	పార్లమెంటు ఇరుసభలు సంయుక్త సమావేశమునకు బదులు ఒక ఎంపిక కమిటీ సహాయంతో ఉపాధ్యాక్షుడిని ఎన్నుకొను పద్ధతులలో మార్పు. దేశ అధ్యక్షుడు లేదా ఉపాధ్యక్షుల ఎన్నికలలో ఎంపిక కమిటీ ఖాళీ స్థలమును ఆధారంగా చేసుకొని వ్యతిరేకించుటకు వీలులేదని చెప్పబడెను.
12వ సవరణ చట్టము	1962	భారత యూనియన్‌లో గోవా, డయ్యూ, డామన్ విలీనం నొందెను.
13వ సవరణ చట్టము	1962	నాగాలాండ్‌కు రాష్ట్ర హోదాను ప్రదానం చేయుటతోపాటు, దానికి కావలసిన ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినవి.
14వ సవరణ చట్టము	1962	భారత యూనియన్‌లో పుదుచ్చేరి విలీనం నొందెను.
15వ సవరణ చట్టము	1963	ఉన్నత న్యాయస్థానముల న్యాయాధిపతులు పదవి విరమణ చెందు వయస్సు 60 నుండి 62 వరుకు పెంచబడెను.
16వ సవరణ చట్టము	1963	శాసనసభ సభ్యులు, మంత్రులు, న్యాయాధిపతులు మరియు భారతదేశ ప్రధాన లెక్కల తనిఖీ అధికారి (CAG) మొదలైనవారి ప్రతిజ్ఞ వాక్కులో సార్వభౌమత్వం మరియు సమగ్రతను చేర్చుట
17వ సవరణ చట్టము	1964	భూమి యొక్క మార్కెట్ విలువను నష్ట పరిహారముగా ఇవ్వని పరిస్థితులలో భూమిని ఆక్రమించుట నిరోధించబడెను.
18వ సవరణ చట్టము	1966	ఒక నూతన రాష్ట్రమును లేదా ఒక కేంద్ర పాలిత ప్రాంతం లేక ఒక రాష్ట్రము యొక్క కేంద్ర పాలిత ప్రాంతమును ఒకటిగా చేర్చి ఒక క్రొత్త రాష్ట్రమునో లేక ఒక కేంద్ర పాలిత ప్రాంతమును ఏర్పరుచుటకు పార్లమెంటుకు అధికారం నొసంగబడుట.

12th_Political Science_Annexure_Telugu Medium.indd 315 06-05-2022 12:33:19

19వ సవరణ చట్టము	1966	ఎన్నికల తీర్పు సంస్థలను రద్దు చేసి ఎన్నికలు నిర్వహించు అధికారం ఇవ్వబడింది.
20వ సవరణ చట్టము	1966	ఉత్తరప్రదేశ్ జిల్లా న్యాయాధిపతుల నియామకం చెల్లుబాటు కాదని అత్యున్నత న్యాయస్థానం ఒసగిన తీర్పును నిర్ధారణ చేయబడెను.
21వ సవరణ చట్టము	1967	ఎనిమిదవ జాబితాయందు సింధీ భాష 15వ భాషగా చేర్చబడెను.
22వ సవరణ చట్టము	1969	అస్సాం రాష్ట్రమునందు మేఘాలయా అను ఒక కొత్త స్వయంప్రతిపత్తి రాష్ట్రము ఏర్పరచబడెను.
23వ సవరణ చట్టము	1969	ఈ సవరణ ప్రకారం షెడ్యూల్డ్ కులములు, గిరిజన తెగలు మరియు ఆంగ్లో ఇండియన్‌లకు లోక్‌సభ మరియు రాష్ట్ర శాసన సభల్లో ప్రత్యేక ప్రాతినిధ్యం 10 సంవత్సరముల వరుకు (1980 వరుకు) పొడిగించుట.
24వ సవరణ చట్టము	1971	పౌరుల ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగమునందలి ఏ ఒక్క భాగమునైనను సవరించుటకు పార్లమెంటుకు అధికారం నిర్ధారించబడెను. రాజ్యాంగ సవరణ చట్టమును ప్రవేశపెట్టుటకు అధ్యక్షుని సమ్మతం పొందుట తప్పనిసరి చేసినది.
25వ సవరణ చట్టము	1971	ఇది ప్రభుత్వం మార్గదర్శకత్వంగా నుండు ధార్మిక పద్ధతులలో ఒకటైన 39 (b) మరియు (c) ప్రకరణలను అనుసరించుటకు తేబడు చట్ట ప్రకరణలు 14, 19 మరియు 31 మొదలైన వాటికి విరుద్ధంగా వుండినను చెలామణి కాగలదు అని తెలిపినది.
26వ సవరణ చట్టము	1971	ఇది స్వదేశీ సంస్థానముల మాజీ పరిపాలనాధికారుల యొక్క ప్రత్యేక రాయితీలు నిలిపివేయుటను తెలుపుచున్నది.
27వ సవరణ చట్టము	1971	కేంద్రపాలిత ప్రాంతాల నిర్వాహకులకు అత్యవసర చట్టము ప్రవేశపెట్టుటకు అధికారం ఈ సవరణ ద్వారా ఇవ్వబడినది.
28వ సవరణ చట్టము	1972	భారతదేశ ICS ఆఫీసర్లు అనుభవించుచుండిన ప్రత్యేక రాయితీలు తొలగించబడినవి మరియు వారి ఉద్యోగ నిబంధనలు రూపొందించెడి అధికారం పార్లమెంటుకు ఒసంగబడెను.
29వ సవరణ చట్టము	1972	ఈ సవరణ తొమ్మిదవ భాగంలో భూసంస్కరణలు గురించిన రెండు కేరళ రాష్ట్ర చట్టములును చేర్చినది.

12th_Political Science_Annexure_Telugu Medium.indd 316 06-05-2022 12:33:19

30వ సవరణ చట్టము	1972	20000/- రూపాయల లోపు విలువ గల్గిన సివిల్ కేసులకు సుప్రిం కోర్టు, పై అపీళ్ళకు అనుమతించిన పద్ధతిని తొలగించి, అందుకు బదులుగా అ చట్టమునకు సంబంధించిన ప్రశ్న వచ్చునపుడు పై అపీళ్ళు సుప్రిం కోర్టులో సమర్పించవచ్చునని ఈ సవరణ తెలుపుచున్నది.
31వ సవరణ చట్టము	1972	లోక్ సభ సభ్యుల సంఖ్యను 525 నుండి 545కు పెంచినది.
32వ సవరణ చట్టము	1973	ఆంధ్రప్రదేశ్ నందలి తెలంగాణ ప్రజల కోరికలను పూర్తిచేయుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడుటకుగాను ఈ సవరణ చేయబడింది.
33వ సవరణ చట్టము	1974	ఈ సవరణ ప్రకారం, లోక్‌సభ సభ్యులు మరియు రాష్ట్ర శాసనసభ్యుల పదవి విరమణను సభానాయకుడు మాత్రమే స్వీకరించగలడు. ఈ స్వీకరణ కూడా సభానాయకుని తృప్తి మేరకే జరుగును.
34వ సవరణ చట్టము	1974	తొమ్మిదవ షెడ్యూలునందు పలు రాష్ట్రముల ఇరవైకి మించిన భూభాగములు మరియు భూ సంస్కరణల నడవడిక చట్టములు ఈ సవరణ ద్వారా చేర్చబడెను.
35వ సవరణ చట్టము	1974	సిక్కిమ్ యొక్క సంరక్షిత హోదాను తొలగించి, దానికి భారత యూనియన్ యొక్క ఉపరాష్ట్ర హోదాను ఇవ్వబడుట. భారత యూనియన్‌తో సిక్కిమ్‌ను కలుపుటకుగాను నిబంధనలు మరియు విధివిధానాలు 10వ షెడ్యూలు నందు చేర్చబడినది.
36వ సవరణ చట్టము	1975	ఈ సవరణ సిక్కిమ్‌ను ఒక రాష్ట్రముగా మార్చి, 10వ షెడ్యూలును తొలగించినది.
37వ సవరణ చట్టము	1975	ఈ సవరణ ద్వారా అరుణాచలప్రదేశ్ కేంద్రపాలిత ప్రాంతమునకు శాసనసభ మరియు మంత్రుల సభ ఇవ్వబడినది.
38వ సవరణ చట్టము	1975	ఈ సవరణ ద్వారా ఒకే సమయంలో వేరు వేరు కారణముల ఆధారముతో, జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటన చేయుటకు అధికారం అధ్యక్షుడికి నొసంగబడెను.
39వ సవరణ చట్టము	1975	ఈ సవరణయందు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాని మరియు సభాధ్యక్షులు మొదలగు వారితో న్యాయశాఖ పరిధిని దాటి ఉండిన అభిప్రాయ భేధములు పొందుపరచబడినవి. వాటిని తీర్మానించు అధికారములను పార్లమెంటుకు ఇవ్వబడినది.
40వ సవరణ చట్టము	1976	ఈ సవరణ ద్వారా ఎప్పటికప్పుడు ప్రాదేశిక జలాలు, ఖండాంతర అంచులు, సముద్ర మండలాలు మరియు ప్రత్యేక ఆర్థిక మండలం మొదలైన వాటిని నిర్ణయించు అధికారం పార్లమెంటుకు ఇవ్వబడినది.

12th_Political Science_Annexure_Telugu Medium.indd 317 06-05-2022 12:33:19

41వ సవరణ చట్టము	1976	స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరియు జాయింట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల పదవి విరమణ వయస్సు 60 నుండి 62 వరుకు పెంచబడింది.
42వ సవరణ చట్టము	1976	ఇది ఉప రాజ్యాంగం అని పిలువబడెను. స్వరన్‌సింగు కమిటీ సిపారసు మేరకు కొన్ని మార్పులు తేబడెను. రాజ్యాంగ ప్రవేశిక నందు మూడు నూతన పదములు చేర్చబడినవి (సర్వసత్తాక, లౌకిక, సమగ్ర). పౌరుల ప్రాథమిక విధులను చేర్చినది. (IV A) మంత్రి సభ యొక్క ఆలోచనా తీర్మానము ద్వారా రాష్ట్రపతి కట్టుబడునట్లు చేసినది.నూతనంగా మూడు ఆదేశిక సూత్రాలుగా చేర్చబడెను. (సమాన నీతి, ఉచిత చట్ట న్యాయం, పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం). రాష్ట్ర జాబితా నుండి ఐదు విషయాలు ఉమ్మడి జాబితాకు మార్చబడెను. అవి: విద్య, అడవులు, వన్య జీవులు మరియు పక్షుల సంరక్షణ, కొలతలు మరియు తూనికలు, న్యాయ పరిపాలనలో భాగంగా అన్ని రకాల న్యాయస్థానాలకు రాజ్యాంగం మరియు వ్యవస్థీకరణ (సుప్రీం కోర్డు, హైకోర్డు మినహాయించి). దేశములో ఏదైనా ఒక ప్రాంతములో శాంతిభద్రతలకు భంగం కలిగిన, ఆ ప్రాంతమునకు సైన్యమును పంపి శాంతిభద్రతలను నెలకొల్పు అధికారం కేంద్రమునకు ఒసగబడినది.
43వ సవరణ చట్టము	1977	సుప్రీంకోర్టు మరియు ఉన్నత న్యాయ స్థానములు న్యాయ సమీక్ష చేయుటకు, రిట్‌ల విచారణకు మరలా అధికారం ఇవ్వబడెను.
44వ సవరణ చట్టము	1978	మంత్రి సభ ఆలోచనను మరు పరిశీలన చేయుటకై, ఆ బిల్లును త్రిప్పి పంపుటకు రాష్ట్రపతి అధికారం ఒసగినది. అయినను మరుపరిశీలనకు రాష్ట్రపతి కట్టుబడియుండును. జాతీయా అత్యవసర పరిస్థితికి సంబంధించి ఆయుధ తిరుగుబాటు పదమునకు బదులుగా దేశ "అంతఃకలహములు" అను పదము ప్రవేశపెట్టబడెను. మంత్రి సభ వ్రాతపూర్వకంగా ఇచ్చు తీర్మానము లేకుండా అత్యవసర పరిస్థితిని రాష్ట్రపతి ప్రకటించరాదు. ప్రాథమిక హక్కుల జాబితా నుండి ఆస్తి హక్కు తొలగించబడి దానిని చట్ట పూరితమైన హక్కుగా మార్చినది.
45వ సవరణ చట్టము	1980	ఇది లోక్ సభ మరియు రాజ్యసభ సమావేశములో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు మరియు ఆంగ్లో ఇండియన్‌ల కేటాయింపును ఇంకను 10 సంవత్సరాలకు పెంచెను. పంజాబ్‌నందు రాష్ట్రపతి పరిపాలనను ఒక సంవత్సరం పైగా పొడిగించుటకు తోడ్పడెను. ఇటువంటి పొడిగింపునకు ఎటువంటి ప్రత్యేక నిబంధనలు అవసరం లేదని ఈ సవరణ పేర్కొనినది.
46వ సవరణ చట్టము	1983	రాష్ట్రములకు మధ్య వాణిజ్య శిస్తు కేటాయింపు

12th_Political Science_Annexure_Telugu Medium.indd 318 06-05-2022 12:33:19

47వ సవరణ చట్టము	1984	అస్సాం, బిహార్, హరియానా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మొదలగు రాష్ట్రముల భూసంస్కరణలకు సంబంధించిన సవరణలు చేయబడినవి.
48వ సవరణ చట్టము	1984	పంజాబ్‌నందు సైనిక బలగాల రక్షణ రెండు సంవత్సరములకు పొడింగించబడెను.
49వ సవరణ చట్టము	1984	త్రిపురా రాష్ట్రము నందలి జిల్లా ప్రతిపత్తి సభకు రాజ్యాంగ అమరిక హోదా ఒసంగబడుట.
50వ సవరణ చట్టము	1984	సాయుధ దళాలు మరియు గూఢాచారు సంస్థలకుగాను ఏర్పరబడిన ప్రాథమిక హక్కుల షరతుల ద్వారా దర్యాప్తు సంస్థలు మరియు దూర ప్రసార మాధ్యమునందలి ఉద్యోగుల ప్రాథమిక హక్కులను కట్టడిచేయుటకు పార్లమెంటుకు అధికార మొసంగబడెను.
51వ సవరణ చట్టము	1984	మేఘాలయా, అరుణాచలప్రదేశ్, నాగలాండ్ మరియు మిజోరామ్ మొదలైన రాష్ట్రాల గిరిజన ప్రజలకు (STs) లోక్ సభలో కేటాయింపు, అదే విధముగా మేఘాలయా మరియు నాగలాండ్ వ్యక్తులకు శాసనసభలలో కేటాయింపు ఇవ్వబడెను.
52వ సవరణ చట్టము	1985	ఈ సంస్కరణము "పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టము"గా గుర్తింపు పొందినది. లోక్‌సభ సభ్యులు మరియు రాష్ట్ర శాసనసభ సభ్యులు ఒక పక్షము నుండి ఇంకొక పక్షమునకు మారిపోవుట వలన వారి పదవులను కోల్పోగలరు. దీనికి సంబంధించిన వివరములు క్రొత్త 10వ షెడ్యూలునందు చేర్చబడియున్నవి.
53వ సవరణ చట్టము	1986	మిజోరామ్‌కు సంబంధించి ప్రత్యేక నిబంధనలు రూపొందింపబడెను. తక్కువ పక్షము 40 మంది సభ్యులు గల శాసనసభ నిర్ధారణ చేయబడెను.
54వ సవరణ చట్టము	1986	సర్వోన్నత న్యాయస్థానం మరియు ఉన్నత న్యాయస్థానం న్యాయాధిపతుల జీతభత్యాలను అధికం చేసి, దానిని సాధారణ చట్టం ద్వారా పార్లమెంటే భవిష్యత్తులో మార్పిడి చేసుకొనుటకు సహాయపడెను.
55వ సవరణ చట్టము	1986	అరుణాచల ప్రదేశ్ రాష్ట్రమునకు ప్రత్యేక నిబంధనలు రూపొందింపబడి, తక్కువ పక్షం 30 శాసనసభ సభ్యులు వుండునట్లు నిర్ధారణ చేయబడెను.
56వ సవరణ చట్టము	1987	గోవా శాసనసభ సభ్యుల సంఖ్య 30 మందిగా నిర్ణయించబడెను.
57వ సవరణ చట్టము	1987	అరుణాచలప్రదేశ్, మేఘాలయా, మిజోరామ్ మరియు నాగలాండ్ రాష్ట్రముల శాసన సభలో గిరిజన ప్రజలకు (ST) రిజర్వేషన్లు కేటాయించబడినవి.

12th_Political Science_Annexure_Telugu Medium.indd 319 06-05-2022 12:33:19

58వ సవరణ చట్టము	1987	రాజ్యాంగం యొక్క అధికారిక ప్రసంగమునకు హిందీ భాష నిర్ణయించబడినది. మరియు రాజ్యాంగపు హిందీ ప్రతికి అదే రాజకీయ పవిత్రత (చట్ట బద్ధత) ఒసగబడినది.
59వ సవరణ చట్టము	1988	పంజాబ్ రాష్ట్రంలో అంతఃకలహముల కారణంగా జాతీయ అత్యవసర స్థితిని చాటుటకు అవకాశమిచ్చెను.
60వ సవరణ చట్టము	1988	ఉద్యోగము, వాణిజ్యము, ఆహ్వానము మొదలైన పనులకుగాను నిర్ణయించియుండిన వార్షిక శిస్తుల గరిష్ట పరిధిని 250 రూపాయుల నుండి 2500/- రూపాయల వరకు పెంచబడెను.
61వ సవరణ చట్టము	1989	లోక్‌సభ మరియు రాష్ట్రశాసన సభలకు పౌరులు ఓటు వేయు వయస్సు పరిమితిని 21 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాలకి తగ్గించబడెను.
62వ సవరణ చట్టము	1989	షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగలకు చెందిన ప్రజలకు మరియు ఆంగ్లో ఇండియన్లుకు రిజర్వేషన్లు ప్రత్యేక ప్రతినిధిత్వం ఇంకను 10 సంవత్సరములు అధికం చేయబడి (2000 వరకు), లోక్‌సభ మరియు రాష్ట్ర శాసన సభల సమావేశములను విస్తరింపు చేయబడెను.
63వ సవరణ చట్టము	1989	1988 సంవత్సరపు 59వ సంస్కరణ చట్టం ఆధారంగా చేసుకొని ప్రవేశ పెట్టబడిన మార్పులలో పంజాబ్‌కి సంబంధించిన అంశములు తొలగించబడినవి. ఇంకొక విధంగా చెప్పవలెనంటే అత్యవసర చట్టం ఇతర రాష్ట్రములలో ఉండునట్లుగా పంజాబ్ కూడా విధులను పాటించు విధంగా చేసెను.
64వ సవరణ చట్టము	1990	ఈ సవరణ పంజాబ్‌నందు రాష్ట్రపతి పరిపాలన కాలం $3^{1}/_{2}$ సంవత్సరముల వరుకు విస్తరింపచేయుటకు దోహదపడినది.
65వ సవరణ చట్టము	1990	SC, ST తెగలకు చెందిన ప్రజల కొరకు ఏర్పాటు చేయబడిన ప్రత్యేకాధికారికి బదులు పలు సభ్యులు కల్గిన జాతీయ కమిషన్‌ను విస్తరింపచేయుటకు ఈ సవరణ ప్రవేశ పెట్టబడెను.
66వ సవరణ చట్టము	1990	అనేక రాష్ట్రములకు చెందిన 55 భూసంస్కరణ చట్టములు ఈ సవరణ ద్వారా 9వ ప్రకరణలో చేర్చబడెను.
67వ సవరణ చట్టము	1990	పంజాబ్ నందు రాష్ట్రపతి పరిపాలన కాలం మొత్తం 4 సంవత్సరముల వరుకు పొడిగించబడుటకు దారి తీసెను.
68వ సవరణ చట్టము	1991	పంజాబ్‌నందు రాష్ట్రపతి పరిపాలన కాలం మొత్తం 5 సంవత్సరాలుగా పొడిగించబడెను.

12th_Political Science_Annexure_Telugu Medium.indd 320 06-05-2022 12:33:19

69వ సవరణ చట్టము	1991	ఢిల్లీని జాతీయ రాజధానిగా ప్రకటించిన కారణంగా ఢిల్లీ కేంద్రీయ ప్రాంతం పరిపాలనకు లోబడిన భాగముగా పరిగణించబడి, ప్రత్యేక స్థాయి ఇవ్వబడెను.
70వ సవరణ చట్టము	1992	ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతమునకు చెందిన శాసనసభ సభ్యులు మరియు పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభ్యులు రాష్ట్రపతిని ఎన్నుకొను కమిటీలో చేర్చుటకు ఈ సవరణ చేయబడినది.
71వ సవరణ చట్టము	1992	8వ షెడ్యూలునందు కొంకణీ, మణిపురి మరియు నేపాలీ భాషలు చేర్చబడెను. తద్వారా అంగీకరించిన భాషల మొత్తం సంఖ్య 18కి పెరిగెను.
72వ సవరణ చట్టము	1992	త్రిపుర శాశనసభలో గిరిజన ప్రజలకు (ST) ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వబడెను.
73వ సవరణ చట్టము	1992	పంచాయితీ రాజ్ సంస్థలకు ప్రభుత్వమును అమర్చు రాజ్యాంగ అర్హత మరియు రక్షణ అంగీకరించబడెను. ఇందుకై పంచాయితీలు అను శీర్షికతో కొత్త భాగం IX సవరణలో చేర్చబడింది మరియు పంచాయితీల 29 విధులు జాబితా కొత్తగా 11వ షెడ్యూలులో చేర్చబడింది.
74వ సవరణ చట్టము	1992	మున్సిపాలిటీలకు రాజ్యాంగ అర్హత మరియు రక్షణ ఇవ్వబడెను. ఈ ఉద్దేశంతో నగర పరిపాలన అను అంశము క్రింద ఒక క్రొత్త సంస్కరణ భాగం IX-A చేర్చబడి, నగర పరిపాలన యొక్క 18 కార్యనిర్వహణ విధులు 12వ షెడ్యూలులో చేర్చబడెను.
75వ సవరణ చట్టము	1994	ఇంటి కిరాయిదారులకు, అద్దెకు ఉండు వారికి మధ్య తలెత్తు సమస్యలను తీర్చుటకు, కట్టుబాట్లను మరియు క్రమశిక్షణ క్రిందికి తెచ్చుటకు అద్దె సంబంధిత న్యాయస్థానములు స్థాపించబడెను.
76వ సవరణ చట్టము	1994	తమిళనాడు కేటాయింపు చట్టము (ఇది ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ, విద్యాసంస్థలలోనూ 69 శాతం కేటాయించబడినది) 9వ షెడ్యూలులో చేర్చబడి, న్యాయ సమీక్ష నుండి కాపాడుటకు దారి చూపెను. 1992లో సర్వోన్నత న్యాయ స్థానం మొత్తము కేటాయింపు 50 శాతం మించి యుండకూడదని తీర్పు ఇచ్చియున్నది.
77వ సవరణ చట్టము	1995	ప్రభుత్వ ఉద్యోగాల్లో SC / ST ప్రజలకు పదోన్నతుల రిజర్వేషన్లను అనుమతించెను.
78వ సవరణ చట్టము	1995	9వ షెడ్యూలులో పలు రాష్ట్రములకు చెందిన 27 భూసంస్కరణ చట్టములు చేర్చబడినవి. దీనితో పాటు ఈ ప్రకరణలోని మొత్తం చట్టముల సంఖ్య 282గా అధికరించెను అయితే, చివరి నమోదు సంఖ్య 284గా ఉన్నది.

12th_Political Science_Annexure_Telugu Medium.indd 321 06-05-2022 12:33:19

79వ సవరణ చట్టము	1999	లోక్‌సభ మరియు శాసనసభలలో SC, ST మరియు ఆంగ్లో ఇండియన్లుకు ప్రత్యేక ప్రాతినిధ్యం 10 సంవత్సరములుగా అధికం చేయబడెను (2000 నుండి 2010 వరుకు).
80వ సవరణ చట్టము	2000	కేంద్ర ప్రభుత్వమునకు మరియు రాష్ట్ర ప్రభుత్వమునకు మధ్య ఆర్థిక రాబడులను అధికార వికేంద్రీకరణము (పంచుకొనుట) చట్టము ప్రవేశ పెట్టబడెను.
81వ సవరణ చట్టము	2000	వివిధ కులములకు విడివిడిగా కేటాయించబడిన రిజర్వేషన్లను ఒక సంవత్సరం వరకు భర్తీ చేయకపోయిన (నింపక పోయిన), ఆ ఖాళీ స్థలములు రాబోవు సంవత్సరంనందును, తదనంతర సంవత్సరాలనందును భర్తీ చేయు అధికారం రాష్ట్రములకు ఇవ్వబడెను.
82వ సవరణ చట్టము	2000	ఏ ఒక ఎంపికలోనూ అర్హత మార్కులను తగ్గించుట లేక మూల్యాంక స్థానముల అర్హతలను తగ్గించుట, కేంద్రపాలిత ప్రాంత మరియు రాష్ట్ర ప్రభుత్వ పనులకు ప్రోత్సాహం ఇచ్చు విషయాలలో రిజర్వేషన్లకై SC, ST ప్రజలకు ఆదరణ చూపు ఏ ఒక్క ఏర్పాటునైనా చేయుటకు ఈ సవరణ అవకాశము ఇచ్చినది.
83వ సవరణ చట్టము	2000	అరుణాచల ప్రదేశ్‌నందు నివసించు గిరిజన (SC) ప్రజలకు పంచాయితీలలో కేటాయింపు కల్పించనవసరం లేకుండా ఈ సవరణ చేయబడింది.
84వ సవరణ చట్టము	2001	జనాభా సంఖ్యను తగ్గించు వ్యవహారములలో ప్రోత్సాహం ఇచ్చు రీతిగా అదే ఉద్దేశంతో ఇంకనూ 25 సంవత్సరములకు (2026 వరకు) లోక్‌సభ మరియు రాష్ట్ర శాసన సభలో స్థలమును సంస్కరించుటకు ఉండిన అడ్డు అధికం చేయబడెను.
85వ సవరణ చట్టము	2001	1995 సంవత్సరం జూన్ నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న వెనుకబడిన జాతుల వారికి రిజర్వేషన్లు ద్వారా పదోన్నతులను అమలుపరచుట.
86వ సవరణ చట్టము	2002	ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా మార్చినది. ఇందులో క్రొత్తగా చేర్చబడి యుండు అధికరణ 21-A ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము 6 నుండి 14 వయస్సు గల పిల్లలందరికి ఉచిత మరియు నిర్భంద విద్యను ఇచ్చుటకు నిర్ధారణచేయబడెను. అధికరణ 51-A నందు ప్రాథమిక విధులను చేర్చియున్నది. అవి ఏవి అనగా భారత పౌరులైన ప్రతి తల్లిదండ్రులు మరియు సంరక్షకులు వారి పిల్లలకు (6 వయస్సు నుండి 14 వరుకు) విద్యను అభ్యసించు అవకాశమును నిర్భంధ పరచవలెనని చెప్పబడియున్నది.
87వ సవరణ చట్టము	2003	రాష్ట్రములలో వున్న నియోజక వర్గములను 2001వ సంవత్సరపు జనాభా గణాంకమును బట్టి సరి చూచుటకు, మార్చి అమర్చుటకును ఈ సవరణ ఏర్పాటు చేయబడియున్నది. ఇంతకు మునుపు 84వ సంస్కరణ చట్టము2001లో పేర్కొనిన విధంగా 1991 సం॥ జనాభా గణాంకాల ఆధారంగా కాదు.

12th_Political Science_Annexure_Telugu Medium.indd 322 06-05-2022 12:33:19

88వ సవరణ చట్టము	2003	(అధికరణ 268-A) కేంద్రము సేవలపై శిస్తును విధించును. అయినప్పటికీ ఈ రాబడి సేకరించబడి కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము మధ్య వితరణ చేసుకొనబడెను.
89వ సవరణ చట్టము	2003	SC, ST ల కొరకు స్థాపించబడిన పూర్వపు జాతీయ కమిషన్ రెండు శాఖలుగా విభజించబడినది. అవి: షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ (338 ప్రకరణ), రెండవది షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ (338-A ప్రకరణ). రెండు కమిషన్లు ఒక అధ్యక్షుని, ఒక ఉపాధ్యక్షుని మరియు 3 సభ్యులను కల్గియుండును. రాష్ట్రపతి వీరిని నియమింతురు.
90వ సవరణ చట్టము	2003	అస్సాంనందలి బోడోలాండ్ ప్రాంతాల జిల్లాకు (ప్రకరణ 332 – 6) చెందిన SC, ST ప్రతినిధులకు అస్సాం శాసనసభలో ప్రాతినిధ్యం ఇచ్చుటకు ఈ సవరణ ఏర్పరచబడినది.
91వ సవరణ చట్టము	2003	కేంద్ర మంత్రిమండలిలో మొత్తం మంత్రుల సంఖ్య ప్రధానితో సహా లోక్‌సభ సభ్యుల యొక్క మొత్తం సంఖ్యలో 15% కంటే అధికంగా ఉండకూడదు. (అధికరణ – 75 – 1A). ఒక రాష్ట్రము యొక్క మంత్రి మండలి మొత్త సంఖ్య (ముఖ్యమంత్రితో సహా) రాష్ట్రము యొక్క శాసన సభ్యుల మొత్తం సంఖ్యలో 15 శాతమునకు అధికమించకూడదు అయితే, ఒక రాష్ట్రము యొక్క మంత్రుల సంఖ్య (ముఖ్యమంత్రితో సహా 12 కి తక్కువగా వుండకూడదు. (అధికరణ164 – 1A)
92వ సవరణ చట్టము	2003	8వ షెడ్యూలులో నాలుగు భాషలు చేర్చబడినవి. అవి: బోడో, డోంగ్రీ (డోగ్రి), మైథిలీ (మైత్తిలీ) మరియు శాంతాళి. దీని ప్రకారం రాజ్యాంగబద్ధంగా అంగీకరించబడిన భాషల సంఖ్య 22గా పెరిగింది.
93వ సవరణ చట్టము	2005	ప్రభుత్వం మరియు ప్రభుత్వేతర విద్యా సంస్థలలో సామాజిక మరియు విద్యా రీతిగా వెనుకబడిన ప్రజలు (లేదా) SC, ST జాతుల వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేయుటకు అధికారము నొసంగబడును. ఇనామ్‌దార్ కేసులో, సర్వోన్నత న్యాయస్థానము ఇచ్చిన తీర్పును రద్దు చేయుటకు ఈ సవరణ చట్టము ఏర్పరచబడినది. అందులో మైనారిటీ మరియు మైనారిటీలుకాని ప్రభుత్వనిధిని పొందని ప్రైవేటు కళాశాలలు, వృత్తి ఆధారిత పాఠ్యాంశములను బోధించు కళాశాలలు వంటి వాటికి ఈ చట్టము వర్తించదని న్యాయస్థానము తీర్పును ఇచ్చినది.
94వ సవరణ చట్టము	2006	గిరిజనుల సంక్షేమశాఖ మంత్రి కోరిక ప్రకారం బిహార్‌కు మినహాయింపును విస్తరింపచేసి, ఆ షరతును జార్ఖండ్ మరియు చత్తీష్‌గడ్ రాష్ట్రములకు వర్తింపజేసినది. ప్రస్తుతం ఈ షరతు క్రొత్త రాష్ట్రములుగా మారిన మధ్యప్రదేశ్ మరియు ఒరిస్సాలకు వర్తించును.
95వ సవరణ చట్టము	2009	SC, ST ప్రజలకు మరియు ఆంగ్లో ఇండియన్లకు లోక్‌సభ మరియు రాష్ట్ర శాసన సభల్లో ఇచ్చియున్న ప్రత్యేక ప్రాతినిధ్య కాలాన్ని ఇంకా 10 సంవత్సరముల వరుకు విస్తరింపజేయుట (అనగా 2020 సంవత్సరం వరుకు) (అధికరణ 334).

12th_Political Science_Annexure_Telugu Medium.indd 323 06-05-2022 12:33:19

96వ సవరణ చట్టము	2011	'ఒడియా' అను పేరు 'ఒరియా'గా చెప్పబడునని 8వ ప్రకరణలో తొలుత చెప్పబడింది. ఇకపై ఒరియా భాష 'ఒడియా' అని ఉచ్చరింపబడవలెనని 8వ ప్రకరణ సవరణ తెలుపుచున్నది.
97వ సవరణ చట్టము	2011	సహకార సంఘములకు రాజ్యాంగ గుర్తింపు మరియు రక్షణను ఇచ్చుచున్నది. (19వ అధికరణ క్రింద సహకార సంఘములను ఏర్పరుచుట ఒక ప్రాథమిక హక్కు). ఇది అధికరణ 43-B ద్వారా సహకార సంఘముల అభివృద్ధికి, రాష్ట్రాల విధానాల్లో కొత్త మార్గదర్శకాలు చేర్చబడెను. 'సహకార సంఘములు' (అధికరణ 243--ZH నుండి 243-ZT) అను శీర్షికతో రాజ్యాంగమునందు క్రొత్త భాగము IX-B ని చేర్చియున్నది.
98వ సవరణ చట్టము	2013	హైదరాబద్ - కర్ణాటక మండలమును అభివృద్ధి చేయుటకై కర్ణాటక గవర్నర్‌కి అధికారం ఇవ్వబడినది.
99వ సవరణ చట్టము	2014	ఇది జాతీయ న్యాయ కమిషన్‌ను స్థాపించుటకు ఏర్పరచబడినది.
100వ సవరణ చట్టము	2014	ఈ సవరణ చట్టము భారతదేశము - బంగ్లాదేశ్‌కి మధ్య గల సరిహద్దు ఒప్పందమును సూచించును. (LBA).
101వ సవరణ చట్టము	2016	వస్తువులు మరియు సేవా పన్ను (GST)
102వ సవరణ చట్టము	2018	వెనుకబడిన జాతుల జాతీయ కమిషన్‌కు రాజ్యాంగ స్థాయినిచ్చుట.
103వ సవరణ చట్టము	2019	ఆర్థికంగా వెనుకబడినవారికి 10 శాతం రిజర్వేషన్లు

12th_Political Science_Annexure_Telugu Medium.indd 324 06-05-2022 12:33:19

పారిభాషిక పదాలు



Acquired Territories	–	సంపాదించిన ప్రాంతాలు
Administrative Reforms	–	పరిపాలనా సంస్కరణలు
Administrative Reforms Commission	–	పరిపాలనా సంస్కరణల సంఘం
All India Services	–	అఖిల భారత సేవలు
Amnesty International	–	ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్
Arthasastra	–	అర్థశాస్త్రము
Asian Development Bank	–	ఆసియా అభివృద్ధి బ్యాంక్
Asian Investment Infrastructure Bank	–	ఆసియా పెట్టుబడి మరియు మౌలిక వసతుల బ్యాంకు
Asserting Identity	–	గుర్తింపు అంగీకారం
Barbarism	–	అనాగరికం
Bicameral Legislature	–	ద్విశాసన సభ
Bicameralism	–	ద్విసభా పద్ధతి
Boycott	–	బహిష్కరణ
Budget	–	ఆదాయ వ్యయ ప్రణాళిక
Burdensome	–	భారము
Bureaucracy	-	ప్రభుత్వ నిర్వాహణాధికారులు
Business Advisory Committee	–	వాణిజ్య సలహా కమిటీ
Cabinet	–	మంత్రుల సభ
Capitalism	–	పెట్టుబడిదారీ విధానం
Carbon colonialism	–	కర్బన వలస రాజ్యము
Civil Disobedience	–	శాసన ఉల్లంఘనం
Collective responsibility	–	సమిష్టి బాధ్యత
Collegiate executive	–	సైద్ధాంతిక కార్యాచరణ
Colonial Regime	–	వలసాధిక్య పాలన
Committee of Privileges	–	హక్కుల కమిటీ
Committee on Delegated Legislation	–	చట్ట రూపకల్పన కమిటీ
Committee on Estimates	–	అంచనా కమిటీ
Committee on Government Assurances	–	ప్రభుత్వ హామీల కమిటీ
Committee on Public Accounts	–	ప్రజా పద్దుల సంఘం
Committee on Public Undertakings	–	ప్రభుత్వ సంస్థల కమిటీ
Committee on Rules	–	శాసన కమిటీ
Committee Stage	–	కమిటీ స్థాయి
Communal Violence	–	మతపరమైన హింస

12th_Political Science_Key Terms_Telugu_Medium.indd 325 06-05-2022 12:33:37

Communalism	–	మతతత్వం
Communism	–	సామ్యవాదం
Commutation	–	శిక్ష తగ్గింపు
Concert of Europe	–	ఐరోపా ఒప్పంద సమాఖ్య
Concurrent List	–	ఉమ్మడి జాబితా
Congeries of Races	–	జాతి సమూహాలు
Consolidated Fund of India	–	భారత ప్రభుత్వ సంచిత నిధి
Constitution	–	రాజ్యాంగం
Constitutional Democracy	–	రాజ్యాంగ ప్రజాస్వామ్యం
Conventions	–	సాంప్రదాయాలు
Co-operative Federalism	–	సహకార సమాఖ్య
Cosmopolitanism	–	విశ్వజనీన సంస్కృతి
Coterminous	–	సమాన సరిహద్దులు
Cottage Industries	–	కుటీర పరిశ్రమలు
Council of States	–	రాజ్యసభ
Covenanted Service	–	ఒప్పంద సేవ
Criminal Law	–	నేరముల చట్టము
Cultural diversity	–	సాంస్కృతిక భిన్నత్వము
Decentralization	–	వికేంద్రీకరణ
Defacto	–	ఆచరణాధికారము కల్గిన
Democratic Federalism	–	ప్రజాస్వామ్య సమాఖ్య పాలన
Democratic socialism	–	ప్రజాస్వామ్య సమధర్మం
Democratic state	–	ప్రజాస్వామ్య రాజ్యం
De-subsidization	-	ఆర్థిక సాయం నిలిపివేత
Dharma	–	ధర్మం
Diplomacy	–	దౌత్యం
Distribution of Powers	–	అధికార పంపిణీ
Division of powers	–	అధికార విభజన
Double ballot electoral system	–	రెండు వాక్కుల ఎన్నిక విధానం
Dual Citizenship	–	ద్వంద్వ పౌరసత్వం
Dyarchy	–	ద్వంద్వ ప్రభుత్వం
Economic Reforms	–	ఆర్థిక సంస్కరణలు
Election Commission	–	ఎన్నికల సంఘము
Electoral College	–	ఎలక్టోరల్ కాలేజి
Electors	–	ఎన్నుకొనువారు (ఓటర్లు)

12th_Political Science_Key Terms_Telugu_Medium.indd 326 06-05-2022 12:33:38

Embassies Abroad	–	విదేశాల్లోని దౌత్య కార్యాలయాలు
Embodiment	–	రూపొందించడం
Emergency	–	అత్యవసర పరిస్థితి
Environmental degradation	–	పర్యావరణ క్షీణత
Environmentalism	–	పర్యావరణీకరణం
Envisaged	–	చింతనాకర్త
Equality	–	సమానత్వం
European Colonization	–	ఐరోపా వలస రాజ్యముల ఏర్పాటు
Evolved Constitution	–	పరిణామ రాజ్యాంగం
External Aggression	–	పొరుగు దేశముల ఆక్రమణ
Extremism	–	తీవ్రవాదం
Fascist	–	నిరంకుశవాది
Federalism	–	సమాఖ్య విధానం
Feudal rule	–	భూస్వామ్య వ్యవస్థ
Finance Commission	–	ఆర్థిక సంఘము
Flexible Constitution	–	సరళ రాజ్యాంగం
Foreign exchange	–	విదేశీ మారకద్రవ్యం
Fraternity	–	సౌభ్రాతృత్వం
Gazette of India	–	భారత ప్రభుత్వ అధికార ప్రచురణ
General Assembly	–	సాధారణ సభ
Geographical Landscape	–	భౌగోళిక స్వరూపము
Globalization	-	ప్రపంచీకరణ
Glorious Revolution	–	ప్రఖ్యాత తిరుగుబాటు
Good and Services Tax (GST)	–	వస్తు సేవల పన్ను
Grants-in-Aid	–	ఆర్థిక సహాయం
Gun Salute	–	తుపాకీ గౌరవ వందనం
Hegemonic Usurpation	–	ఆధిపత్య శతృత్వం
Homogeneity	–	సజాతీయత
House of the People	–	లోక్‌సభ
Human Rights Watch	–	మానవ హక్కుల పర్యవేక్షణ సంస్థ
Humanity	–	మానవత్వం
Impartial Civil Services	–	నిష్పక్షపాత ప్రజాసేవ
Impeachment	–	అభిశంసన
Imperialism	–	సామ్రాజ్యవాదం
Indian Administrative Service (IAS)	–	భారత పరిపాలనా సేవ

12th_Political Science_Key Terms_Telugu_Medium.indd 327 06-05-2022 12:33:38

Indigenous People and their Rights	–	దేశవాళీ ప్రజల హక్కులు
Indologist	–	భారతీయవాది
Industrial pollution	–	పారిశ్రామిక కాలుష్యం
Industrialization	–	పారిశ్రామికీకరణ
Institutional Memory	–	సంస్థాగత చిహ్నము
Intellectual property	–	మేధోసంపద
Intensive Area Development Programme (IADP)	–	తీవ్ర ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళిక
Interim Constitution	–	మధ్యకాలపు రాజ్యాంగం
International Court of Justice	–	అంతర్జాతీయ న్యాయస్థానం
International Labour Organization	–	అంతర్జాతీయ కార్మిక సంస్థ
International Finance Commission	–	అంతర్జాతీయ విత్త సంస్థ
International Monetary Fund	–	అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ
International Non-Governmental Organizations	–	అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థలు
International organizations	–	అంతర్జాతీయ సంస్థలు
International Peace Conference	–	అంతర్జాతీయ శాంతి సమావేశం
International solar Alliance	–	అంతర్జాతీయ సౌర విద్యుత్ కూటమి
International Telecommunication Union	–	అంతర్జాతీయ దూర ప్రసార సంఘము
Internationalism	–	అంతర్జాతీయత
Inter-State Council	–	అంతర్రాష్ట్ర కమిటీ
Judicial Positions	–	న్యాయశాఖ ఉనికి
Jurisdiction	–	అధికార ఎల్ల
Large scale industries	–	భారీ పరిశ్రమలు
Lawful Intervention	–	చట్టపరమైన జోక్యం
League Council	–	అంతర్జాతీయ సంఘం
League of Nations	–	నానాజాతి సమితి
Legislature	–	శాసనసభ
Legitimacy	–	చట్టబద్ధత
Liberalism	–	సరళీకరణ (ధారాళత్వం)
Liberty	–	స్వేచ్ఛ
Manusmriti	–	మనుధర్మశాస్త్రం
Materialism	–	భౌతిక వాదం
Mixed Economy	–	మిశ్రమ ఆర్థిక విధానం
Mobilising Movements	–	సమీకృత ఉద్యమాలు
Monarch	–	చక్రవర్తి
Monarchic Lineage	–	చక్రవర్తుల పరిపాలన

12th_Political Science_Key Terms_Telugu_Medium.indd 328 06-05-2022 12:33:38

Money Bill	–	ద్రవ్య బిల్లు
Monopolistic	-	గుత్తాధిపత్యం
Monotheistic God	–	ఏక దైవారాధన
Morality	–	న్యాయ ప్రవర్తన
MRTP	–	ఎం.ఆర్.టి.పి
Munich Conference	–	మ్యూనిచ్ సమావేశం
Myriad	-	అనేకము (వేల సంఖ్య)
Nation	–	దేశం
National Dairy Development Board (NDDB)	–	జాతీయ పాడి అభివృద్ధి సంస్థ
National Development Council	–	జాతీయ అభివృద్ధి మండలి
National Emergency	–	జాతీయ అత్యవసర పరిస్థితి
National exchequer	–	ప్రభుత్వ కోశాగారం
National Fraternity	–	జాతీయ సౌభ్రాతృత్వం
National Milk Grid	–	జాతీయ పాల నియంత్రణ సంస్థ
Nationalism	–	జాతీయత
Nationalist	–	జాతీయవాది
Native Elites	–	దేశీయ ఉన్నత వర్గం
Natural Rights	–	ప్రాకృతిక హక్కులు
Nepotism	–	కావలసిన వారికి ఆదరణ చూపుట
NITI Aayog	–	నీతి ఆయోగ్
Non- profit non- Government organization	–	లాభాపేక్ష లేని ప్రభుత్వేతర సంస్థలు
Non-Money Bill	–	ద్రవ్యేతర బిల్లు
Non-tax Revenue	–	పన్నేతర ఆదాయం
Non-Violence	–	అహింస
Oath	–	ప్రతిజ్ఞ
Official Parlance	–	అధికారిక ప్రసంగం
Operation flood	–	పాల వెల్లువ (శ్వేత విప్లవం)
Ordinances	–	అవసర చట్టం
orthodox	–	సనాతన వాదం
Ozone layer	–	ఓజోన్ పొర
Parliamentary Constituencies	–	పార్లమెంట్ నియోజక వర్గాలు
Passive Resistance	–	సాత్విక తిరుగుబాటు
Patriotism	–	దేశభక్తి
Patronage	-	ఆదరణ
Permanent Court of Arbitration	–	శాశ్వత మధ్యవర్తిత్వ న్యాయస్థానము
Permanent House	–	శాశ్వత సభ (రాజ్యసభ)

12th_Political Science_Key Terms_Telugu_Medium.indd 329 06-05-2022 12:33:38

Personal Dignity	–	వ్యక్తిగత గౌరవం
Pluralistic Nation	–	బహుముఖ దేశం
Police State	–	సంరక్షణ రాజ్యము
Political Autonomy	–	రాజకీయ స్వపరిపాలన
Political Extremism	–	రాజకీయ తీవ్రవాదం
Political Fragments	–	రాజకీయ విభాగములు
Polity	–	రాజకీయ అమరిక
Polygamy	–	బహు భార్యత్వం
Polytheism	–	బహు దేవతారాధన
Portfolios	–	విభాగములు (శాఖలు)
Poverty Alleviation	–	దారిద్ర్య తొలగింపు (దారిద్ర్య నిర్మూలన)
Prerogative	–	ప్రత్యేక హక్కులు
Primary sector	–	ప్రాథమిక రంగం
Princely State	–	రాచరిక రాష్ట్రం
Private Member Bill	–	వైయుక్తిక సభ్యుల ముసాయిదా
Proclamation of Emergency	–	అత్యవసర పరిస్థితి ప్రకటన
Proletariat	–	భాగస్వాములు
Propaganda	–	ప్రచారం
Proportional Representation	–	దామాషా ప్రతినిధిత్వం
Proportional representation system	–	దామాషా ప్రతినిధుల పద్ధతి
Provincial Autonomy	–	ప్రాదేశిక స్వపరిపాలన
Quasi Sovereignty	–	పాక్షిక సార్వభౌమత్వం
Quota	–	స్థల కేటాయింపు
Radical Humanism	–	తీవ్ర మానవతావాదం
Ramification	–	పునఃవికాసం
Rationalism	–	హేతువాదం
Renaissance	–	పునరుజ్జీవనము
Renewable energy	–	పునరుత్పాదక శక్తి
Republic	–	గణతంత్రం
Republicanism	–	ప్రజా ప్రభుత్వ ధర్మము
Reputable Profession	–	గౌరవ వృత్తి
Resentment	–	ఆక్రోశం
Revenue Affairs	–	ఆదాయ వ్యవహారాలు
Rigid Constitution	–	దృఢ రాజ్యాంగం
Royal Entitlements	–	రాచరిక హోదా

12th_Political Science_Key Terms_Telugu_Medium.indd 330 06-05-2022 12:33:38

Rule of law	–	శాసన పరిపాలన
Salute States	–	తూటా వందనం పొందిన రాజ్యాలు
Sanatan Dharma	–	సనాతన ధర్మం
Sati	–	సతీసహగమనం
Satyagraha	–	సత్యాగ్రహం
Satyagrahi	–	సత్యాగ్రహి
Scheduled and Tribal Areas	–	షెడ్యూల్డు మరియు గిరిజన ప్రాంతాలు
Scientific Humanism	–	శాస్త్రీయ మానవతావాదం
Secondary sector	–	ద్వితీయ రంగం
Secular	–	లౌకిక
Secularism	–	లౌకికవాదం
Select Committee	–	ఎంపిక కమిటీ
Self determination	–	స్వీయ తీర్మాణం
Self-Realisation	–	స్వీయ అవగాహనం
Small scale industries	–	చిన్న తరహా పరిశ్రమలు
Social Justice	–	సమాజ న్యాయం
Social Revolution	–	సామాజిక విప్లవం
Social Stigma	–	సామాజిక కళంకము
Social Transformation	–	సామాజిక మార్పు
Socialist	–	సమధర్మవాది
Socialization	–	సాంఘికీకరణము
Sovereign	–	సార్వభౌమ
Sovereignty	–	సార్వభౌమత్వం
Speaker	–	సభాధిపతి
Standing Committee	–	నిర్ణయ సంఘము
State	–	ప్రభుత్వం (రాజ్యం/దేశం)
Statesman	–	రాజనీతిజ్ఞుడు
Statutes	–	చట్టములు
Statutory Bodies	–	చట్టబద్ధ సంస్థలు
Sustainable development	–	స్థిర అభివృద్ధి
Sustainable Development Goals	–	స్థిర అభివృద్ధి లక్ష్యాలు
Swaraj	–	స్వరాజ్యం
Swatch Bharat Abhiyan	–	స్వచ్ఛ భారత్ అభియాన్
Tax Revenue	–	పన్ను రాబడి
Tertiary sector	–	మూడవ రంగం (చివరి రంగం)

12th_Political Science_Key Terms_Telugu_Medium.indd 331 06-05-2022 12:33:38

The Chief Electoral Officer	–	ప్రధాన ఎన్నికల అధికారి
Traditional Leader	–	సాంప్రదాయ నాయకుడు
Transnational Forces	–	అంతర్జాతీయ శక్తులు
Trusteeship	–	ధార్మికత్వం
Trusteeship Council	–	ధార్మిక సంస్థ
Tyranny	–	నిరంకుశత్వము
Unethical	-	అనైతికత
Unified State	–	సంకీర్ణ రాజ్యం
Union Public Service Commission	–	కేంద్ర ప్రభుత్వ సేవకులను నియమించు సంస్థ
Union Government	–	కేంద్ర ప్రభుత్వము
Union Territories	–	కేంద్రపాలిత ప్రాంతములు
Unionised Organisation	–	కార్మిక సంస్థ
Unitary	–	ఏకస్వామ్య పాలన
United Nations	–	ఐక్యరాజ్యములు
Universal adult franchise	–	సార్వత్రిక వయోజన ఓటు హక్కు
Universal Declaration of Human Rights (UDHR)	–	మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన
Universal Postal Union	–	సర్వదేశ తపాలా సంస్థ
Universalism	–	సార్వత్రిక వాదం
Unlawful	-	చట్టవిరుద్ధమైన
Untouchability	–	అస్పృశ్యత (అంటరానితనం)
Varna	–	వర్ణం
Vernacular Languages	–	ప్రాంతీయ భాష
Veto	–	తిరస్కరణ అధికారం
Voluntary Associations	–	స్వచ్ఛంద సంస్థలు
Water Disputes Tribunal	–	నదుల నీటి సమస్య పరిష్కార సంస్థ
Welfare State	–	ప్రజా సంక్షేమ ప్రభుత్వం
World Bank	–	ప్రపంచ బ్యాంకు
Zonal Councils	–	ప్రాంతీయ సంస్థలు

12th_Political Science_Key Terms_Telugu_Medium.indd 332 06-05-2022 12:33:38

Higher Secondary - Class XII - Political Science
List of Reviewers & Translators
TELUGU MEDIUM

Academic Coordinators

Dr. M.Ethirajulu,
Senior Lecturer,
SCERT,
Chennai-6.

K.Chandrasekaran,
Lecturer, DIET,
Chennai.

Reviewers

Dr. M.Ethirajulu,
Senior Lecturer,
SCERT,
Chennai-6.

M. Sukanya,
B.T. (History)
Govt. High School, Nerigam,
Krishnagiri District.

V. Iyappa,
S.G.T.
PUP School, Medumuthukota,
Thally Block,
Krishnagiri District.

Translators

Dr. A. Venkatesulu P.G.T.
G.B.H.S.S,
Uthukottai, Tiruvallur District

P. Murali P.G.T.
G.B.H.S A.J.Pet,
Thiruvallur District

M. Latha P.G.T.
G.B.H.S. School,
Paradarami,
Vellore District

ICT

D. Vasuraj
P.GT. & H.O.D., (Maths),
KRM Public School, Chennai.

EMIS Technology Team

R.M. Satheesh
State Coordinator Technical,
TN EMIS, Samagra Shiksha.

K.P. Sathya Narayana
IT Consultant,
TN EMIS, Samagra Shikaha

R. Arun Maruthi Selvan
Technical Project Consultant,
TN EMIS, Samagra Shiksha

Wrapper Design

Kathir Arumugam

In-House QC

Ashok kumar S
Daniel A
Yuvaraj R
Gopinath Ragupathi
Rajesh Thangappan
Bala Subramanium
Porchelvan

Co-ordinator

Ramesh Munisamy

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.

Printed by offset at:

12th_Political Science_Key Terms_Telugu_Medium.indd 333 06-05-2022 12:33:38

Note

12th_Political Science_Key Terms_Telugu_Medium.indd 334 06-05-2022 12:33:38

Note

12th_Political Science_Key Terms_Telugu_Medium.indd 335 06-05-2022 12:33:38

Note

12th_Political Science_Key Terms_Telugu_Medium.indd 336 06-05-2022 12:33:38